7875

ఆంధ్రగ్రంథమాల—౩౦

శ్రీ పండితారాధ్య చరిత్ర

పాల్కురికి సోమనాథకవి ప్రణీతము



పరిష్కర్త:

డాక్టరు చిలుకూరి నారాయణరావు, ఎమ్. ఏ., పిహెచ్. డి.

[వెల రు 5



చెన్నపురి :

ఆంధ్రపత్రికా ముద్రాశాలయందు ముద్రితము.

౧౯౩౯.





కీ. శే. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

ప్రకాశకుల విజ్ఞప్తి

దాదాపు నాలుగైదేండ్ల పరిశ్రమ ఫలమును నేటికి బయట పెట్టగలుగుచున్నాము. ఈ ఆలస్యమునకు కారణమును సహృదయులైన పండితమహాశయులు ఊహించలేకపోరు.

ఆనాడు మేము దీని ప్రకటనకు ప్రారంభించినప్పుడు మా కాధారభూతమైనది దీని వ్రాత ముద్రిత ప్రతి ఒకటిమాత్రమే. అగుట కేమో ఇది అదివరకే ముద్రితమైయుండెను కాని అది అడుగడుగునకును సంస్కారాపేక్షముగానేయుండెను. ఇటువంటి ఉత్తమగ్రంథము అటువంటి అసంస్కృత రూపములో ఉండుటను చూచి సహింపలేకయే మేము దీని పునర్ముద్రణమునకు పూనుకొంటిమి. అందుచేత ఆ లభించిన ఒక ముద్రితప్రతిని ఆధారముగా పెట్టుకొని, వివిధ భాండాగారములందు లభించిన భిన్నభిన్నము లయిన వ్రాత ప్రతులతో దీనిని సరిచూచి, అనేక పాఠాంతరములను సేకరించి, యుక్తము లయిన పాఠములను గ్రహించి, అసలు గ్రంథమునకు దీటురాగల అమూల్యమైన పీఠికతో ఈ గ్రంథమును ఆంధ్రలోకమునకు సమర్పించవలయునని పూనుకొన్న మహోద్యమములో అనివార్యముగా ఈ ఆలస్యము సంభవించక తప్పినది కాదు. మా పరిశ్రమఫలితమును

పండితసోదరులు ఈగ్రంథములో ప్రత్యక్షముగా గ్రహింపగల రని మా దృఢవిశ్వాసము.

అడిగినదే తడవుగా మా ప్రార్థనమును మన్నించి, అనేక ప్రయాసలు కోర్చి, సొంతపనులను కూడ మాను కొని ఈగ్రంథమును శుద్ధముగా సంస్కరించి, పరిస్థితమైన పీఠికను రచించి మా యుద్యమమునకు సర్వ విధములుగా సహాయపడిన డా. చిలుకూరు నారాయణ రావు యం. ఏ., పి హెచ్. డి. గారికి ఈ సందర్భములో మా హృదయపూర్వకమైన కృతజ్ఞతావందనములను సమర్పించుచున్నాము.

ఈ గ్రంథ ప్రాశస్త్యమును గురించియు, దీని విశిష్టగుణములను గురించియు మేము ప్రత్యేకముగా పేర్కొనవలసిన అవసరము కానరాదు. శ్రీ నారాయణ రావుగారే ఆవిషయముల నన్నిటిని సమగ్రముగాను, విపులముగాను తమ పీఠికలో ప్రశంసించియున్నారు.

ఆంధ్రమహాజనులు మా గ్రంథమాలయందు యథాపూర్వమైన ఆదరాభిమానముల నుంచి, 30 వ కుసుమముగా ప్రకటితమైన ఈఅపూర్వగ్రంథరాజమునకుకూడ యథోచితముగా ప్రోత్సాహ మిచ్చినయెడల మా యుద్యమము చరితార్థము కాగల దని విన్నవించుచున్నాము.

చెన్నపురి :
4-12-39.

ప్రకాశకులు.



డాక్టరు చిలుకూరి నారాయణరావుగారు

పీ ఠి క

ఇంచుమించు పదేండ్ల క్రిందట కీర్తిశేషులైన దేశో ద్ధారక నాగేశ్వరరావు పంతులుగారు మా గురువు గారైన మ. రా. రా. రావుసాహేబు గిడుగు వేంకటరామ మూర్తిపంతులుగారితో పండితారాధ్యచరిత్రమును పరిష్కరించి ఇవ్వవలసినదనిన్ని, దానిని తా మచ్చు వేయిస్తామనిన్ని చెప్పిఉండిరి. వారికోరికప్రకారము శ్రీ రామమూర్తిపంతులుగారు పండితారాధ్యచరిత్రము అచ్చుపడిన గుజిలీప్రతినిన్ని, కొన్ని తాటిఆకుల ప్రతు లనున్ను, ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారము లోని వ్రాయుదార కొన్ని ప్రతులపాఠములను గుర్తించి ఉంచిన రెండు కాగితపు సంపుటములనున్ను దగ్గర పెట్టు కొని తమకుమారులు శ్రీ వెంకటసీతాపతిగారి సహా యముతో వివిధ పాఠములను గుర్తిస్తూఉండిరి. ౧౯౩౭ సం॥ము ఎండకాలపు సెలవులలో నేను పర్లాకిమిడికి పోయినప్పుడు శ్రీరామమూర్తిపంతులుగారితో ఒక నెల్లాళ్లుండడము తటస్థించినది. అప్పుడు మేము ముగ్గుర మున్ను కలిసి వాదప్రకరణములో కొంతభాగమును సరి చూచినాము. నే నింటికి రావలసినతొందర కలుగడము చేతను, మాగురువుగారికి నామీద నమ్మక ముండడము చేతను, పండితారాధ్య చరిత్రమును పరిష్కరించి అచ్చుకు సిద్ధము చేసే భారమును నామీద వేసి, తాము

ప్పటికి చేసిన కృషికి ఫలితముగా తేలిన సమస్తసామగ్రిని, తమవద్దనుండిన వ్రాతప్రతులను నా కిచ్చివేసిరి. వారి ఆజ్ఞప్రకారము నే నించుమించు మూడేండ్లు పని చేసి, ఎట్లో అచ్చుకు ప్రతిని సిద్ధముచేసి, శ్రీనాగేశ్వర రావుగారికి పంపినాను. వారు వెంటనే ముద్రణమున కారంభించినారు. నేను సరిచేసిన మహిమ, పర్వత ప్రకరణములను ఈలోగా శ్రీరామమూర్తి పంతులుగారు చూస్తే బాగుంటుందని వారికి పంపినాను.

నాగేశ్వరరావుపంతులుగారు శివైక్యము పొందడానికి పదిదినములకు ముందు వారిని దర్శించినాను. పండితారాధ్యచరిత్రము సంపూర్ణముగా అచ్చుపడడము చూడవలె నని ఉన్నదన్నారు. అప్పటికి అయిదు ఫారములుమాత్ర మచ్చు మిగిలినది. ఎంత తొందర పడినా వారికోరిక నెరవేరలేదు. వారి నిర్యాణానంతర మీ గ్రంథప్రకటనమును గురించిన ప్రస్తావన మరి రాలేదు. మొన్న ఏప్రిలు మాసాంతమున శ్రీవారి అల్లుళ్లయిన చిరంజీవి శివలెంక శంభుప్రసాదుగారు ప్రస్తావవశముగా గ్రంథమునకు శీఘ్రముగా పీఠిక వ్రాసి పంపవలసిన దని కోరినారు. వారి కోరిక ప్రకారము పీఠికను వ్రాయడాని కారంభించినాను. కాని, ఆపని సులభముగా కనబడలేదు. శ్రీ ప్రభాకరశాస్త్రిగారు బసవపురాణమునకు చక్కని పీఠికను వ్రాసినారు. కాని, వారి అభిప్రాయములను విమర్శిస్తూ అనేకు

లనేకవ్యాసములను వ్రాస్తూవచ్చినారు. మతవిషయము లలో ఉన్నదున్నట్లు నిరూపించవలసిన బాధ్యత నా కెక్కువగా తోచినది. భాషావిషయములో వారి అభిప్రాయములతో ఏకీభవించలేని కొన్ని పట్టులు కనబడినవి. పాల్కురికి గ్రామ మెక్కడ ఉన్నది? సోమనాథుని కాలమేమి? అతని కులగోత్రము లేమి? బసవేశ్వరుడు చారిత్రకపురుషుడా, కాడా? బసవేశ్వరునికి పూర్వపు శైవమతస్వరూప మెట్టిది? సిద్ధాంతవిషయములో వీరశైవ సిద్ధాంతమునకున్ను తక్కినవాటికిన్ని భేదమేమి? ఇటువంటి ఎన్నో సమస్యలకు సరియైన సమాధానములకోసము అనేక గ్రంథములను చూడవలసి వచ్చినది. నేనీ పీఠికలో తత్త్వైకదృష్టితో విలిఖించిన విషయములు కొన్ని కొందరికి సరిపడకపోవచ్చును. దానికి నేనేమిన్ని చేయలేను. నాకు తోచిన అభిప్రాయములను తెలిపినాను. నేను చేయవలసిన పని అంతే.

శ్రీ శంభుప్రసాదుగారు పీఠికను సాధ్యమయినంత సంగ్రహముగా వ్రాయవలసిన దని సెలవిచ్చినందువల్ల నేను చెప్పదలచిన విషయముల నన్నిటిని విపులముగా, వివరముగా తెలుపడానికి వీలయినది కాదు. ముందుముందా విషయములను గురించి ప్రత్యేక వ్యాసములలో తెలుపుకొంటాను. పాఠకు లిప్పటికీ చిన్న పీఠికతో తృప్తి పడవలసి ఉన్నది.

ఎంత కంటిలో కన్నుపెట్టి ప్రూఫులను దిద్దినా, కొన్ని తప్పులిట్లే నిలిచిపోయినవి. గ్రంథపరిష్కర్త ప్రూఫులు దిద్దడములోగల లోపమే ఇది. పొరపాటున గ్రంథములో మిగిలిన తప్పులను పాఠకులు సవరించుకో వలసిన దని ప్రార్థిస్తున్నాను. ముఖ్యములైన పొరపాట్లను తప్పొప్పులపట్టికలో చేర్చినాను.

ఈ మహాగ్రంథమును పరిష్కరించే భాగ్యము నాకు కలిగినది గదా అని సంతోషిస్తున్నాను. దీనినచ్చొత్తింప సంకల్పించి ఆంధ్రభాషకు మహోపకారము చేసిన శ్రీ దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారిని భక్తితో స్మరిస్తూ నా మీది శిష్యవాత్సల్యముతో ఈపనిని నాకు వదలిపెట్టిన మాగురువుగారికి నాకృతజ్ఞతాపూర్వకవందనముల నర్పిస్తున్నాను. తమమామగారి సంకల్పమును సఫలము చేసిన శ్రీ శివలెంక శంభుప్రసాదుగారు శ్రీ నాగేశ్వరరావుగారి వలె అజరామర యశస్కులై వాఙ్మయ సేవామూలమున దేశసేవా ధురంధరులై వర్ధిల్లునట్లు పరమేశ్వరు డనుగ్రహించునుగాక అని కోరుతున్నాను.

అనంతపురము,
ఆత్రేయాశ్రమము.
౨౮-౬-౧౯౩౮.

చిలుకూరి నారాయణరావు.

శ్రీ పండితారాధ్యచరిత్ర

ఉపోద్ఘాతమునకు విషయసూచిక పుట.

ఉ పో ద్ఘా త ము

౧

సోమనాథుని నివాసస్థానము

సోమనాథుడు గోదావరిజిల్లాలోని పాల్కురికి గ్రామములో పుట్టినా డని కీ. శే. ఆర్. నరసింహాచార్యులుగారు తమ కర్ణాటకకవిచరితెలో వ్రాసినారు. వీరేశలింగము పంతులుగారు సోమనాథుని జన్మస్థానవిషయమును కాని, పాల్కురికి గ్రామ ప్రశంసనుగాని ఎత్తకొనక 'ఈ కవి ప్రతాపరుద్రుని కాలమునం దుండెను' అని చెప్పి విడిచినారు. కాని వారి వ్రాతధోరణినిబట్టి అతఁ డోరుగంటి ప్రాంతపువా డయినట్లు ధ్వనిస్తున్నది. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు బసవపురాణమునకు వ్రాసిన పీఠికలో "అన్యవాదికోలాహల మని సోమనాథుని పేరిట 'సోమనాథలింగ' యను సంబోధనముతో సీసశతకము రచియించిన శైవుఁ డొకఁ డతఁడు పాల్కురికి గ్రామ వాస్తవ్యుఁ డని చెప్పెను. పాల్కురికి గ్రామము నేటి నైజాము రాష్ట్రమున నోరుగల్లుమండలమునఁ గలదఁట! పాల్కురికి గ్రామమున జనించుటచే సోమనాథుని కాయారి లింగమూర్తి పేర తలిదండ్రులు పెట్టియుండవచ్చును," అని వ్రాసినారు. ఇట్లుండగా శ్రీ బండారు తమ్మయ్యగారు సోమనాథుడు, "కాకతీయ రాజధాని యగు ఏకశిలానగరమునకు సమీపమం దున్న పాలకురికి గ్రామ వాస్తవ్యుఁ డయినట్లు తెలియవచ్చును" అని కాకతీయ సంచిక (పుట. ౨౦౮)లో వ్రాసినారు.

పాల్కురికి దక్షిణమహారాష్ట్రదేశములోని ఒకగ్రామమని కిట్టెలు వ్రాసినాడు.

'హుళికి,' 'గుళికి' అనేవి కన్నడములో గ్రామశబ్దమునకు పర్యాయపదములు. ఇవి తెనుగులోని 'కుఱ్ఱు, కుచ్చి,' తమిళము లోని 'కురిచ్చి' అనే గ్రామవాచక పదములతో సంబంధించినవి. 'కుఱ్ఱు' గోత్రశబ్ద భవము. 'హుళికి' కూడా అదే అర్థము గలది. హుళికి, గుళికి అంతమందు గల గ్రామనామములు సాధారణముగా కన్నడ దేశములో కనబడుతున్నవి. అట్టివి తెనుగుదేశములో ఉన్నట్లు కాన రాదు. గోదావరిజిల్లాలో లేవు; పాల్కురికి అసలే లేదు. కాబట్టి శ్రీ నరసింహాచార్యులవారి వ్రాతకు ఆధారము లేదు.

శ్రీ ప్రభాకరశాస్త్రులవారు చెప్పినట్లు పాల్కురికి ఓరుగంటి ప్రాంతములో ఉన్నదనడమునకు కూడా ఆధారమున్నట్లు కనబడదు. ఓరుగంటి ప్రాంతములో గాని, వరంగల్లుజిల్లాలో గాని పాల్కురికి అనే గ్రామమున్నట్లు తోచదు. నిజామురాష్ట్రపు గ్రామముల పట్టికలలో వరంగల్లుజిల్లాలోమాత్రము మట్టిగ్రామము లేదని నిశ్చయముగా చెప్పవచ్చును. వరంగల్లుకు ౩౦ మైళ్లదూరములో పాలకుర్తి ఉన్నదట. పాలకుర్తి పాలకురికి కాజాలదు.

కిట్టెలు చెప్పినట్లు దక్షిణమహారాష్ట్రములో పాల్కురికి ఉన్నదేమో తెలియదు. పాల్కురికిని గురించిన ప్రశంస కన్నడములో నీలకంఠుడు రచించిన 'వీరమాహేశ్వరసంగ్రహము' (ప. ౧౦), గుబ్బిమల్లణార్యుడు రచించిన 'భావచింతారత్న' (ప. ౯), భీమకవి రచితమైన 'బసవపురాణము'లలో (౧, ౧౯; ౮, ౩౬; ౬౧, ౯౯) ఉన్నదిగాని, దానినిబట్టి ఆ గ్రామపు స్థలనిర్దేశము చేయడానికి వీలు లేకున్నది.

'కుడికి' అంతమయిన పాలకుడికి గ్రామము కర్ణాటదేశము లోనో, కర్ణాట ప్రాంతదేశములోనో ఉండవలెను. శ్రీశైలయాత్రా వర్ణనసందర్భములో సోమనాథుడు కన్నడపురుష, అరెపురుషల నడకలను వర్ణిస్తూ, ఆ భాషలలో కొన్ని ద్విపదలను రచించినాడు. కాబట్టి అతని దేశము తెలుగు, కన్నడముల కూడలిలో ఉండవలెను. అరవపురుషను వర్ణించి అరవభాషలోకూడా కొన్నిద్విపదలను సోమనాథుడు రచించడము నిజమే; కాని, అతని కరవదేశముతో ఎట్టి సంబంధమున్నూ లేదు; అరవవాఙ్మయములో అతని ప్రసక్తి ఎక్కడను లేదు. వీరశైవ మతము దేశములోనికి నవీనముగా వ్యాపించినట్లు కనబడుతుంది. సోమనాథు డరవమును నేర్చుకొనడానికిమాత్రము ప్రమేయము లేకపోలేదు—వీరశైవము చాలావరకు దక్షిణదేశపు ఆగమిక శైవసిద్ధాంతముమీద ఆధారపడి ఉన్నది. దక్షిణదేశపు శైవభక్తులలో అనేకులు వీరశైవమతములోను అయివత్తు మూవురు మొదలయిన పేళ్లతో వెలసినారు. కాబట్టి సోమనాథు డరవము నభ్యసింపవలసిన అవశ్యకత ఉన్నది. అంతమాత్రముచేత అతడు అరవదేశపువాడు కాజాలడు. పాల్కుడికి అనే పేరు అరవదేశములో ఉండడాని కసలే అవకాశము లేదు.

సోమనాథుడు తెనుగులో మహాకవి, కన్నడములో కూడా అంత ప్రశస్తమైనకవి కాకపోయినా, కొన్ని గ్రంథములను రచించినాడు. బసవడు కన్నడమువాడు. కాబట్టి కన్నడములో అతడు కొంత ప్రజ్ఞను సంపాదించుకొన్నాడు. ఆంధ్రకర్ణాటకు లిద్దరున్నూ అతనిని గొప్ప కవిగాను, మతాచార్యునిగాను గౌరవిస్తున్నారు. పాలకుడికి అనే గ్రామమొకటి ఆంధ్రకర్ణాటకదేశముల కూడలిలో, అనంతపురముజిల్లాలోని మడకశిరా గ్రామమునకు ౨౦ మైళ్లదూరములో, మైసూరురాష్ట్రములోని తుమ్కూరుతాలూకాలో ఉన్నది. దీని

ఇప్పుడు పాల్కురికి అంటున్నారు. ఇదే సోమనాథుని జన్మస్థానమని నా అభిప్రాయము. పిడుపర్తి సోమన ఈతడు ప్రతాపరుద్రుని కాలమువాడని చెప్పినాడు.

"సీ. ఒకనాఁడు శివభక్తు లోరుగంటను స్వయం
భూదేవుమంటపమున వసించి
బసవపురాణంబు పాటించి విను వేళ
పారునిఁగొల్వ ప్రతాపుఁ డచటికేఁగి
యీసంభ్రమం బేమి యనుడు భక్తులు బస
వనిపురాణం బర్థి వినెద రనిన,
విని యాపురాణంబువిధ మెట్లొకో యన్న
ధూర్తవిప్రుఁ డొకండు భర్తఁ జేరి
పాలకురికి సోమపతితుఁ డీనదుమను
పెనచె మద్యవల్లు పెట్టి ద్విపద,
యప్రమాణ మిది యనాద్యంబు పద మన్న
నరిగె రాజు; భక్తు లది యెఱింగి,"—

పాల్కురికి సోమనాథుని కరిగింపగా, అతడు శిష్యులతో ఓరుగంటికి బయలుదేరి వస్తూ ఉండగా, ఆధూర్తవిప్రులు కొంతమంది అల్లరిగాండ్లకు శైవవేషములు వేసి అతని కెదురుగా పంపినారని, సోమనాథుని మహిమచేత వారందరున్నూ వీరశైవభక్తు లయినారని పిడుపర్తి సోమన రచించిన బసవపురాణములో ఉన్నది. ఈ విషయమే కొండవీటిచరిత్రములో కూడా చెప్పబడినది. కొండవీటి చరిత్రము చాలా అర్వాచీనమైనది. పిడుపర్తి

సోమన్న కొంత పూర్వుడయినా, సోమనాథుని తరువాత మున్నూరేండ్ల కున్నవాడు—అతడు తెలిపినవిషయములు కేవలము వినికిడివల్ల తెలుసుకొన్నవి— అయినా, పాల్కురికి సోమనాథుడు ప్రతాపరుద్రునికాలములో ఉన్నవాడని సిద్ధపత్తి సోమన్న చెప్పిన దానిని మనము త్రోసిపుచ్చనక్కరలేదు. కాని, అతడు ప్రతాప రుద్రునికాలమువాడవడానికి పాల్కురికి ఓరుగంటికి సమీపములోనే ఉండనక్కరలేదు.

సోమనాథుడు బసవపురాణమును రచించేసందర్భము నీక్రింది విధముగా చెప్పినాడు:

"సకలతీర్థములకు జనయిత్రి యగుచుఁ
బ్రకటింప నొప్పు శ్రీపర్వతేంద్రంబు;
ఉర్విఁ దత్పర్వతసార్వభౌమునకుఁ
బూర్వ వక్త్రాంకవిస్ఫురణఁ దనర్చు
నొప్పి కుమారశైలోత్తంసలీలఁ
దిలకించి పొంపారుఁ ద్రిపురాంతకంబు"

(బస. పు. పుట. ౨.)

ఆ త్రిపురాంతకములో కవిస్థలి సోమనారాధ్యులగారు, నియమముల మల్లినాథుడు, కెంటాల మల్లినాథుడు, దోచమాంబ, గోడగి త్రిపురారి మొదలయిన అసంఖ్యాతమాహేశ్వరులు కూర్చుండి ఉండగా, సోమనాథకవి తనకు బసవపురాణము రచించవలెనని ఉన్నదనిన్ని, బసవని 'వరకథామాత్రంబు విరచించి, చరితార్థు' ని చేయవలసినదనిన్ని ప్రార్థించిన ట్లున్నది.

పండితారాధ్యచరిత్ర రచనాసందర్భ మీవిధిగా చెప్పబడినది:

"కర మొప్పదక్షిణకైలాస మనఁగఁ
జను సర్వపర్వత సార్వభౌమాఖ్య-
తను బేర్చు శ్రీగిరీంద్రంబు దానదియు ;
... ...
... ...ఆ శ్రీశైలశిఖర
కలితత్రిలోకవిఖ్యాతయశఃప్ర-
ప్రాప్తియౌ శ్రీస్వయంభూలింగచక్ర-
వర్తి... ... ...శ్రీమల్లికార్జునలింగ-
మూర్తి యొప్పును సమున్నతమహిమ.
... ...
"మానితాసంఖ్యాతమాహేశ్వరులు, శి-
వానందనిలయులై యం దొక్కనాఁడు,
అరుదుగ శ్రీమల్లికార్జున దేవు
నురుమంటపస్థలి నొడ్డోలగమున
శివభక్తివిద్వద్గోష్ఠీప్రసంగమునఁ
దవిలి సనాతనపురాతనభక్త మహిమ
లంకించుచును నిజాపాంగ హస్తాస్త్ర
కంకణాంగులు దాల్చఁ గరుణ సఁజూచి
... ...మున్ను
'బసవపురాణ' మొప్పుగ రచించితివి
... ...

వరవీరభక్తి సద్వైదికంబుగను
విరచించితివి 'సతుర్వేదసారము'న
... ... వీను
లారంగ గురుమల్లికార్జున 'పండి-
తారాధ్యులచరిత్ర' మభివర్ణింపు," అని.

పైదానినిబట్టి సోమనాథుడు తన బసవపురాణ పండితారాధ్య చరిత్రముల రెంటింటిని శ్రీశైలప్రాంతమం దున్నప్పుడే రచించినాడని తెలుస్తున్నది.

పైదానినిబట్టి సోమనాథుడు నేటి మైసూరురాజ్యములోని తుమ్కూరుజిల్లాలో తెలుగు కన్నడదేశములకు కూడలిలో ఉన్న పాలకురికి గ్రామములో జన్మించినాడనిన్ని, చిన్నతనములోనే శ్రీశైలప్రాంతమునకు వచ్చి చేరుకొన్నాడనిన్ని, పాల్కురికిలో జన్మించడముచేత ఆ గ్రామము పేరే ఆతని కింటిపే రయినదనిన్ని, వృద్ధాప్యమువరకున్ను శ్రీశైల ప్రాంతములోనే ఉండి, సిద్ధిపొందే కాలానికి స్వదేశము పోయి కరెక్క మనే గ్రామములో చేరి, అక్కడనే సమాధిని పొందినాడనిన్ని నిర్ణయింపవచ్చును.

సోమనాథుని కాలము

సోమనాథుని నివాసస్థాననిర్ణయముకంటె అతని కాలనిర్ణయము మరింత కష్టముగా ఉన్నది. అట్టినిర్ణయము చేయడానికింతవరకున్న పరిశోధకులు (౧) కన్నడ శివకవులు సోముని గురించి చేసిన ప్రస్తావన (౨) పిడుపర్తి సోమన్న బసవపురాణము లోను, కొంపకిటేచరిత్రములలో సోమనాథుని గురించి చెప్పబడిన విషయములు, (౩) సోమనాథుడు తన గ్రంథములలో తెలిపిన విషయములు, అనే వాటిని ముఖ్యాధారములుగా తీసుకొన్నారు. కాని ఈ విషయములన్నీ సందేహములతో కూడుకొని ఉన్నవి.

కర్ణాటకకవి అయిన సోమరాజు తన 'ఉద్భటకావ్యము'లో..

"ప్రమథాళికకథాగ్రవేదహరిదే
వాచార్యనం ధైర్యనం,
వాసముదంచద్వ్యాపధిస్త్రవామరమహీ
జారామనం సోమనం,
విమలజ్ఞానసుదీపికాస్ఫురితచే
తస్సద్మనం పద్మనం,
క్రమదిందంబలగొండు పేళ్వెనొసెదా
నీకావ్యమం సేవ్యమం"

అని వ్రాసినాడు.

పై పద్యములో వ్యస్తముగా 'ధైర్యవం' = ధైర్యాని'; ఒసెదానీ కావ్యమం = ఒసెను + అన్ + ఈ కావ్యమం (దీనిలో 'అన్'కు అర్థము లేదు) అనే ప్రయోగములమాట నటుంచగా హరిదేవాచార్య, సోమ, పద్మ, అనేవారి పేర్లు కనబడుచున్నవి. గిరిజాకల్యాణాది కావ్యములను వ్రాసిన హరీశ్వరునికి హరిదేవ అని కూడా నామాంతర మున్నదట. పద్మ డనగా దీక్షాబోధను వ్రాసిన కెరెయపద్మరసట. హరీశ్వరుని గురించిన వృత్తాంతము కన్నడ చెన్నబసవపురాణ, పద్మరాజ పురాణములలో ఉన్నది. అది అద్భుతవిషయములతో నిండి ఉన్నది. పద్మరాజ పురాణమును రచించిన పద్మణాంకుడు ౧౪౦౦ సం॥ర ప్రాంతమువాడు; చెన్నబసవపురాణ కర్త అయిన విరూపాక్షుడు ౧౫౮౫ ప్రాంతమువాడు. వీరిద్దరును హరీశ్వర పద్మరసులు నరసింహ బల్లాళునికాలమువారనిన్ని, పద్మరసు బల్లాళునికి మంత్రి అనిన్ని. హరీశ్వరుడు 'కరణికరకులతిలక' మనిన్ని, హరీశ్వరునికి పద్మరసు మేనల్లు డనిన్ని చెప్పినారు. ఈ విషయములను గురించి హరీశ్వరపద్మరసులు తా మేమిన్ని చెప్పుకొనలేదు. తెలుగుబసవపురాణమును కన్నడించినభీమకవి, ౧౩౬౯ సం॥ర ప్రాంతమువాడు పద్మరసును స్తుతించడముచేత వీరు ౧౩౬౯ సం॥మునకు పూర్వు లని మాత్రము స్థిరపడుచున్నది. హరీశ్వర పద్మరసులకున్ను నరసింహ బల్లాళునికిన్ని గల సంబంధమును గురించి చారిత్రకాధారము లేవిన్ని లేవు.

ఇక సోమరాజు స్తుతించిన సోము డెవరు? పాల్కురికి సోముడే అని అందరున్ను అన్నారు. సోమరాజు తన గ్రంథమున

"జననాథోత్తమసోమరాజనుసిద్ధ
కావ్యంవలంశాలివా-
హనశాకాబ్దమదెద్దె సాసిరదనూఱుం నంద
నాల్వత్తునా

లక్షణే ధ్యూరంజితచిత్రభానువ వరాశ్వీజోత్సి
తైకాదశీ
వనజారాతితనూజవాసరదొళాదత్తల్లమంగర్పితం"

అనే పద్యమువల్ల శక సం|| ౧౧౪౪, చిత్రభాను సం||ర, ఆశ్వయుజ శుద్ధైకాదశి బుధవారమునాడు ముగింపబడినదని తెలుస్తున్నది.

సోమరాజు స్తుతించిన సోముడు పాల్కురికి సోమనాథుడే అని శ్రీ ప్రభాకరశాస్త్రిగారన్నారు. వృషభస్తుతి చేసిన సోముడు మరొకడు లేడనే కారణముచేత వీరిట్లన్నారు. కాని, బసవేశ్వరునికి పూర్వము వృషభేశ్వరమహిమను గురించిన స్తుతులు లేకపోలేదనే వైవాదము నిలుస్తుంది. బసవనికి పూర్వము నందికేశ్వరారాధనము లేకపోలేదు.

అది అట్లా ఉంచినివ్వండి. పైపద్యములోని 'సాసిరదనూతీం' అనేదానికి బదులుగా తాముచూచిన అన్ని వ్రాతప్రతులలోను 'సాసిరదనానూర్' అని కనబడుచున్నది గాని నరసింహాచార్యులుగా రుదాహరించిన 'సాసిరదనూతీం' అనేపాఠము లేదనిన్ని, కాబట్టి సోమరాజుకాలము శక. ౧౧౪౪ సం||రము, అనగా క్రీ. శ. ౧౨౨౨ సం||ర మవుతుందనిన్ని డాక్టరు ఎ. వెంకటసుబ్బయ్య, ఎమ్.ఎ. పి. హెచ్.డి.గారు వ్రాసినారు. నేనుచూచిన ఉద్భటకావ్య ప్రతుల లోను వెంకటసుబ్బయ్యగారు తెలిపినపాఠమే ఉన్నది. కాబట్టి సోమరాజు క్రీ.శ ౧౨౨౨ ప్రాంతము వాడనియే నేను వ్రాస్తున్నాను. 'సావాల్' అనే ప్రయోగము వ్యాకరణవిరుద్ధము కాబట్టి ఆపాఠము తప్పని నరసింహాచార్యులుగారు దానిని త్రోసివేసినారు. 'నూతీం' అనేపాఠమే ప్రతిలో ఉన్నదో తెలుపుమంటే తెలుపలేదు.

'నానూట్' అనేది శబ్దమని దర్పణము ప్రకారము తప్పయినా, అట్టి ప్రయోగములను కర్ణాటక కవులు చేయకపోలేదు. అందుచేత సోమరాజు పాల్కురికి సోమునే తన పద్యములో స్మరించి ఉంటే సోమనాథుడు క్రీ. శ. ౧౨౨౨ సం॥రమునకు పూర్వుడనిమాత్రము తేలుతుంది.

ఇక పిడుపర్తి సోమన్న సోమనాథుని గురించి చెప్పిన విషయముల నాలోచింతము. పిడుపర్తి సోమనాథుడు ౧౨౮౦ సం॥రమునకు తరువాతివాడు. ఎంతతరువాతివాడో తెలియదు. ఇతడు తాను పాల్కురికి సోమనాథుని శిష్యుడయిన శివరాత్రి కొప్పయ్య కారో తరమువాడ నని చెప్పకొన్నాడు. అయితే సోమనాథుని కాలము నిర్ణయమయితేనేకాని, ఇతనికాలము నిర్ణయము కాదు. ఇతని కాలము నిర్ణయ మయితేనే కాని పాల్కురికి సోమనాథునికాలము నిర్ణయము కాదు. ఆ నిర్ణయము నతడు సోమనాథుని గురించి తెలిపిన కథనుబట్టి చేయవలసి ఉన్నది. ఓరుగంటిలో బసవపురాణమును కొందరు చదువుతూ ఉండగా ప్రతాపరుద్రుడా దారినంట పోతూ వారేమి చదువుతున్నా రని అడుగగా "పాల్కురికి సోమపతితుండు రచించిన ద్విపద బసవపురాణము చదువుతున్నా" రని చెప్పినారట. పిడుపర్తి సోమునకాలమునకు కాకతీయ సామ్రాజ్య మంతరించి ఇన్నూరేండ్లయినది. కాకతీయరాజుల పేర్లు జనుల స్మరణలోమాత్రమున్నవి. వారిలో ప్రతాపరుద్రదేవుడు ముఖ్యుడు.

రెండో ప్రతాపరుద్రుడు క్రీ. శ. ౧౨౯౧ నుంచి ౧౩౩౦ వరకు ఉన్నట్లు శాసనములు తెలుపుతున్నవి. ఇతడుకాక ప్రతాపరుద్రదేవుడనే పేర రుద్రాంబ (౧౨౬౦-౧౨౯౧) రాజ్యముచేసినది. మొదటి ప్రతాపరుద్రుడని పిలువబడేవాడు మరొకడున్నాడు. ఇతడు ప్రోలరాజుకొడుకు. ఇతనికి క్రీ. శ. ౧౧౬౩ సంవత్సరము జనేవరి ౨౬ తేదీని అనుమకొండలో పట్టాభిషేకము జరిగినది.

(ఇండియన్ ఆంటిక్వేరి ౧౮౮౨, పు. ౯; ఎపిగ్రాఫియా ఇండికా IX. పు. ౨౫౬); కాని, క్రీ. శ. ౧౧౬౩ ప్రాంతములోనే బసవేశ్వరుఁ డున్నాఁడని పరిశోధకులు చెప్పుచున్నారు కాబట్టి పిడుపర్తి సోమన్న చెప్పిన ప్రతాపు డితఁడు కాఁడు. ఇతఁడు క్రీ. శ. ౧౧౯౯ దాకా రాజ్యము చేసినాఁడు. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రులుగారు క్రీ. శ. ౧౧౩౨ నుండి ౧౧౯౮ దాక రాజ్యమేలినవాఁడు కాకతీయ రుద్రదేవుఁడు వేరొకఁ డున్నాఁ డనిన్ని, అతఁడు ప్రతాపరుద్రదేవుని అమ్మమ్మ తండ్రి అయిన గణపతిదేవునికి పెద్దతండ్రి అనిన్ని చెప్పినారు. ఈతనికి రుద్రదేవుఁడు అనే పేరే కాని, ప్రతాపరుద్ర నామము లేదని వారే చెప్పినారు. గణపతిదేవుని పెద్దతండ్రి పైని వివరించిన క్రీ. శ. ౧౧౬౩ లో పట్టాభిషిక్తుఁ డయిన ప్రతాపరుద్రదేవుఁడే; ౧౧౩౨ లో ప్రతాపరుద్రుఁ డెవ్వఁడున్ను పట్టాభిషిక్తుఁడు కాలేదు. ౧౧౩౨ లో రెండవ ప్రోలరాజు రాజ్యము చేస్తున్నాఁడు.

పై దానినిబట్టి పిడుపర్తి సోమన్న చెప్పిన ప్రతాపరుద్రాంబ మనుమఁ డయిన వాఁడో ప్రతాపరుద్రుఁడే అని నిర్ణయించవలెను. 'కొంచెము కాలములో రాజ్యమును తురుష్కు లాక్రమిస్తా' రని సోమనాథుఁ డన్నట్లుగా పిడుపర్తి సోమన్న చెప్పినమాటకే నిర్ణయము సరిపోతుంది. కాని, పిడుపర్తి సోమన్న ఓరుగంటిని పరించిన్ని ప్రతాపుని గురించిన్ని చెప్పినమాటలు తనకు పితరములకు పూర్వపువాటివని మరచిపోకూడదు.

ఇంతవరకు చెప్పినది బహిస్సాక్ష్యము; ఇక అంతస్సాక్ష్యము ఎత్తుకొందాము:

(౧) సోమనాథుఁడు బసవపురాణాదిలో పండితారాధ్య కృపాసముద్రుఁడయిన కరస్థలి సోమనాథయ్యగారిని, నియమముల మల్లినాథుని, కుమారాద్రికి తూర్పు దెసను సోపానములు

కట్టించిన రెంటాల మల్లినాథుడు, దోచమాంబ, మున్నయ దేవయోగీశు కూరిమి శిష్యుండు వాఁయాంకునకుఁ బుత్త్రుండు నీలకంఠాగ్రజుండును అయిన గోడగి త్రిపురారి, కర్ణాటభూమికిని గోటీరమై యొప్పు గొబ్బూరికి విభుడయిన సంగనామాత్యుడును తన కాలమువారుగా చెప్పినాడు. ఇదిగాక తాను "విష్ణురామిదేవుడును శ్రీయాదేవియమ్మయును గారవింపఁగ నొప్పు గాదిలిసుతుఁడ" ననిన్ని, "వడగాము రామేశు వరశిష్యుఁ డనఁగఁబడు చెన్నరాముని ప్రాణసఖుండ"ననిన్ని, 'కలకట్టకూరి పోతిదేవర పదాంబుజషట్పదుండ' ననిన్ని, 'కరస్థలివిశ్వనాథు ప్రకటవర ప్రసాదకవిత్వయుతుఁడ'ననిన్ని కూడా చెప్పుకొన్నాడు.

(౨) పండితారాధ్యచరిత్రములో "పేరెక్కఁడగిన శ్రీ శెలి కేవి వేమనారాధ్యులను పరమారాధ్యదేవు మనుమ శిష్యుండ"ననిన్ని, "మారనామాత్య విమలితామాత్య, కీరపోచేశ్వర విప్రుతాచార్య కారుణ్యహస్తాబ్జ గర్భసంభవుఁడైన పచినాగ్రణ్యుఁడు మారాధ్యుఁడు" తనకు 'అనుగులంబు,' 'ముద్దుమఱఁది', 'నెచ్చెలికాఁడు' అనిన్ని చెప్పినాడు.

(3) "అంతలోనన పండితారాధ్యునాత్మ-
సంతతియును గులసతిసమేతముగ
లింగోదరమునంద లీనమై రట్లు
సంగతంబగు శివాజ్ఞాపత్త్రసరణి
శివగణప్రార్థనఁ జిక్కిన సకల-
భువనపావనుని యపూర్వతనూజుఁ
దరితసంసారుఁ గేదారయ్యఁ బుణ్యా-
భరితు లోకారాధ్య పట్టంబుఁగట్టి

ప్రస్తుతశంభుఁడై పండితారాధ్య-
హస్తాగ్రజుండు దోనయ్యయు భక్త-
వర్గంబు గొనియాడ వసుధఁ దగ్గరుఁ డ-
నర్గళభక్తి రాజ్యము సేయుచుండె,
నంతఁ గేదారయ్యగారాధ్యసంతాన-
సంతతియును శైవసంతానసంత
తియు భువనారాధ్యతేజోవిభాతిఁ
శ్రియఁగొని యాత్మసంభాగీరథీ తీర్థ-
భావన లోకముల్ దరిమహానసము
గాపింప మఱియు యాళ్లు గాక నాదయ్య-
కేదారదేశికు గీతచరిత్రు
గావలి సుతచతుష్టముఁ జెప్ప నొప్పు
మనుమఁడు పండితాఁడు శ్రీమానపండితయ్య
యును మహాదేవయ్యయునుఁ జెన్నవిభుఁడు
ననఁగ గుణచతుష్టమాన్య సంతాన
తనయపరంపరోత్తరపరంపరలుఁ
బరిచితగురుపరంపర దేజరిల్లు
ధర వృషభేంద్రపాదచతుష్టసరణి
... ...
సముదితమహిమఁ దద్భవసంతాన-
విమలాంబునిధిమధ్య పక్రమానర్ఘ్య-
నాయకరత్నంబు నాలోకగురు స-
మాయత్తప్రీతి నొప్పా రివటూరి

సోమనాథయ్య విశ్రుతవీరభక్తి
భూమాభిరామ విస్ఫురణవెలుంగ
వారిపుత్త్రులు భక్తివర్ధనపరులు
సూరీశ్వరుండు లోకారాధ్యపద స-
హారుండు విశ్వనాథప్పయ్యగారు
కారుణ్యనిధులు సింగణమంచిగారు
ననఁగ గురుత్రితయాన్వయ తనయ-
తనయపరంపరోత్తరపరంపరలుఁ
బ్రభవతరగురుపరంపర దేజరిల్లె"—అని.

అని పండితారాధ్య చరిత్రము ముగిస్తూ సోమనాథుడు చెప్పినాడు.

పైని వివరించినవారిలో తెలిసేవి వేమనారాధ్యు డొకడు. మల్లికార్జునపండితారాధ్యులకు సమకాలికు డని సోమనాథుడు వర్ణించిన వేమనారాధ్యులును ఇతడును ఒకడు కానట్లు తోస్తుంది. ఒక్కరే అయినా, అతనికి సోమనాథుడు మనుమని శిష్యుడు కాబట్టి వారిద్దరికిని పదునైదేండ్లకంటె ఎక్కువ ఎడముండదు. అందుచేత బసవనిగురించిన్ని, అతనికి సమకాలికులయిన మల్లికార్జున పండితారాధ్య, తెలిసేవి వేమనారాధ్యుల గురించిన్ని సోమునికి కొంత కాకపోతే కొంత అయినా బాగా తెలిసి ఉండవలెను. బసవపురాణపండితారాధ్యచరిత్రలనుబట్టి సాక్ష్యముగా విచారిస్తే సోమునికి వారిని గురించిన విషయములు పెద్దలవలన విన్నవిన్ని, అత్యద్భుతములయినవిన్ని తప్ప ఇతరములు తెలియనట్లే తేలుతుంది. సోమునికి బసవనిగురించి బొత్తిగా స్వయముగా తెలియ దన్నమాట స్పష్టము.

"అసదృశంబై యొప్పు బసవపురాణ
మెనకంబుతోఁ జెప్ప నిష్ట యయ్యెడిని
వరకథాసూత్రంబువెర వెఱిఁగించి
చరితార్థుఁజేయరే కరుణతో" ననుచు

పెద్దలకు విన్నవింపగా వారు సోమనకు చెప్పిన బసవని కథలనుబట్టి అతడు బసవపురాణమును రచించినట్లు చెప్పుకొన్నాడు. అట్లే పండితారాధ్యచరిత్రలోని విషయములుకూడా అతడు పెద్దల వల్ల తెలుసుకొన్నవే. పండితారాధ్య చరిత్రోపసంహారసందర్భమును పురస్కరించుకొని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిట్లు వ్రాసినారు:

"మఱియుఁ బండితారాధ్యులవారు లింగైక్య మందిన పిదప వారి శిష్యుఁ డయిన దోనమయ్య, వారి ప్రథమపుత్త్రుఁ డయిన కేదారయ్యకు లోకారాధ్య పట్టమును గట్టి తా నవర్గళముగా భక్తిరాజ్య మేలుచున్నట్లును కేదారయ్యయు నలుగురు పుత్త్రులఁ గాంచి వంశాభివృద్ధితో నున్నట్లును పండితారాధ్య చరిత్రమునఁ గలదు. పాల్కురికి సోమనారాధ్యుని పండితారాధ్య చరిత్ర రచనాకాలమునకుఁ బండితారాధ్యులవారి శిష్యుఁడును బుత్త్రుఁడును పరిపూర్ణులై యున్నారని, మనుమలు పేర్వెలయుచున్నారని దీని వలన నేర్పడు చున్నది" అని (చూ. బ.పు. పీఠిక ౬) శ్రీ బండారు తమ్మయ్యగారు కూడా ఇట్టి అభిప్రాయమునే వెలిబుచ్చినారు. (చూ. కాకతీయ సంచిక, పుట ౨౧౨) ఇట్లు చెప్పడము సమంజసము కాదని తోస్తుంది. పండితారాధ్య చరిత్రోపసంహారవాక్యము లలో కేదారయ్య పుత్త్రులు నలుగురి 'అక్షసంతాన తనయ పరంప రోత్తర పరంపరలుఁ బరిచిత గురుపరంపర దేజరిల్ల" అని చెప్పబడి ఉన్నది. అంటే, వారి తరువాత అనేకతరములు గడచిన దని

అర్థము వస్తుంది గాని, సోముని కాలములో వారున్నారని చెప్ప వీలులేదు. అట్టి "శైవసంతాన విమలాంబునిధి మున్య విభ్రమానర్ఘ శ్రీ నాయకరత్న" మై ఒప్పారు ఇవటూరి సోమనాథయ్యగారి ముగ్గురు పుత్రులయిన సూరేశ్వరుడు, విశ్వనాథప్పయ్యగారు, పింగణమంచిగారు గురుత్రితయముగా పేరు పొందినారు. ఆ "గురు త్రితయాన్వయ తనయతనయ పరంపరోత్తర పరంపరలు ప్రభూతర గురుపరంపర జేజరిల్లె" అంటే సోమనాథునికిన్నీ పండితారాధ్యునికిన్నీ మధ్య చాలాచాలా తరముల అంతర మున్నదని సుస్పష్ట మవుతున్నది. కాబట్టి సోమనాథుని గురువు తాత అయిన బెలిదేవి వేమనారాధ్యులు పండితారాధ్యునికి సమకాలికు డయిననాడు కాడు. అట్లే, బసవపురాణావతారికాసందర్భమున ఉండిన కరస్థలి సోమనారాధ్య "పండితారాధ్య కృపాసముద్గతు" అని చెప్పినప్పుడు "పండితారాధ్యకు మల్లికార్జున పండితారాధ్యుడే" అని సందేహము లేకుండా చెప్పడమునకు కూడా వీలులేదు. అట్లే "కరస్థలి" శబ్దము నాధారముగా చేసుకొని సోమనాథుని కవితాగురు వయిన కరస్థలి విశ్వనాథయ్య, సోమనకు బసవపురాణకథను చెప్పినవారిలో ఒకడయిన కరస్థలి సోమనారాధ్యులకు సోదరు డని చెప్పడముకూడా తగదు.

సోమనాథుడు తనకు సమకాలికులుగా ఉదాహరించిన యితరులు చరిత్రప్రసిద్ధి కలవారు కారు. తమ కాలములో వారు వీరశైవ దీక్షాపరులుగా ప్రఖ్యాతిని పొంది ఉంటారు; కాని, వారిని గూర్చిన శాసనాధారము లేవిన్నీ లభ్యములు కాలేదు. అయినా ఈ క్రింది విషయములను గురించి పరిశోధకు లాలోచింతురుగాక అని కోరుతున్నాను. కల్నూలు జిల్లా మార్కాపురము తాలూకాలోని త్రిపురాంతకము శ్రీశైలమునకు తూర్పుగవని అని ప్రసిద్ధి కెక్కినది.

ఈ త్రిపురాంతకములోనే సోమనాథుడు బసవపురాణము రచించి నది. అక్కడి శాసనములు రెండింటిలో కాకతీయ గణపతిదేవుని కాలములో క్రీ. శ. (౧౧౯౯-౧౨౬౦) రాజాజ్ఞ ననుసరించి "విశ్వేశాచార్యుని" కొడుకయిన "శాంతిశంభుడు" దేవాలయగర్భ గృహమును రాతితో శక ౧౧౭౭ సంవత్సరము అనగా క్రీ. శ. ౧౨౫౫ లో కట్టించినట్లున్నది. (ఎపి. రిపోర్టు ౧౯౦౫ సం. ౧౬౯, ౧౭౧) ఉత్తరార్కాటుజిల్లా, ఆరిణి తాలూకా, దేవికాపుర గ్రామములోని బృహదంబాలయములో ఈ విశ్వేశ్వరాచార్యుని నుతించిన ఒక శాసన మున్నది. అతడు శ్రీగిరీశ్వరము వాడనిన్ని శైవభక్తాగ్రేసరు డనిన్ని దానిలో ఉన్నది. (ఎపి. రిపోర్టు ౧౯౧౨ సం||రము, నం. ౩౯౩) త్రిపురాంతకేశ్వరాలయములోనే మరొక శాసనములో గణపతిదేవుని రాజ్యకాలములోనే శక ౧౧౭౪ సంవత్సరము క్రీ. శ. ౧౨౫౨) పరీధావిలో గోళకిమఠాధ్యక్షు డయిన ధర్మశివాచార్యుని శిష్యు డయిన విశ్వేశ్వరశివదేశికుడు కొంత సువర్ణము సమర్పించిన ట్లున్నది. (ఎపి. రిపోర్టు ౧౯౦౫, నం. ౨౨౩.) మరొకశాసనములో పై ధర్మశివాచార్యుడు గోళకిమఠాధ్యక్షుడయిన భీమశివాచార్యుని శిష్యుడనిన్ని, గోళకి మఠము 'నవలక్షదాహళ త్రిపురి'లో ఉన్నదనిన్ని, ధర్మశివాచార్యుడు ఈశ్వరుని భండారమునకుగాను ఒకమఠమును కట్టించినా డనిన్ని ఉన్నది. ఈ శాసనము శకసం. ౧౧౬౯, ప్లవంగలో (క్రీ. శ. ౧౨౪౭) చెక్కబడినది. అట్లే ఆ ఆలయములోనే సోమాచార్యుని శిష్యుడయిన సిద్ధమరాజుకొడుకు నారప శక సం. ౧౧౮౯ రము, ప్రభవ (క్రీ. శ. ౧౨౬౭) లో దీపములకుగాను ఆవులను దానము చేసిన ట్లొక శాసన మున్నది. (ఎపి. రిపోర్టు. ౧౯౦౫, నం. ౨౯౭) ఆ ఆలయములోనే కాకతీయ గణపతిదేవమహారాజు వేయించిన ఒక అసంపూర్ణ శాసనములో (శక సం. ౧౧౭౪ రము, పరీధావి,

క్రీ. శ. ౧౨౫౩) గోళగిమఠాధ్యక్షు డయిన ఒక శైవగురుని ప్రస్తావన ఉన్నది. గోళగిమఠమునకు సూదులతిక్షుల గ్రామముల మీద అధికార మున్నదట. (ఎపి. రిపోర్టు. ౧౯౦౫, నం. ౧౯౫-) పైని వివరించిన శాసనములోని 'విశ్వేశాచార్య' 'విశ్వేశ్వరాచార్య అనే పేరు గలవా రొక్కరే అనిన్ని, కరస్థలి విశ్వనాథయ్యగారి పేర్లే అవి అనిన్ని నే ననుకొంటున్నాను. సోమాచార్యుడే కరస్థలి సోమనాథయ్య అని నా అభిప్రాయము. గణపతిదేవుని శక సం॥ ౧౧౬౮ రపు శాసనములోని గోళగిమఠాధ్యక్షు డయిన శైవాచార్యుడు గోడగి త్రిపురారి అని చెప్పవచ్చు నేమో! నా అభిప్రాయము సరియైతే. పైవారికి సమకాలికు డయిన పాల్కురికి సోమనాథుడు మొదటి ప్రతాపరుద్రుని కాలమువాడు కాని, రెండో ప్రతాపరుద్రునికాలమువాడు కాని కాక కాకతీయగణపతిదేవ మహారాజు కాలమువా డనిన్ని, క్రీ. శ. ౧౨౩౬-౮౦ సంవత్సరములకు మధ్య కాలమున ప్రసిద్ధి కెక్కినవా డనిన్ని తేలుతుంది. క్రీ. శ. ౧౨౭౬ కరస్థలి సోమనాథయ్యగారి కాలము గనుకను, అతడు పెద్దవాడై ఉండగా, అతని అనుమతిచొప్పునను, ఇతరులైన పెద్దల అనుమతి చొప్పునను బసవపురాణమును సోమనాథుడు రచించడముచేత బసవపురాణరచనాకాలము క్రీ. శ. ౧౨౭౬ అని యిప్పటికి నిర్ణయించవచ్చును. అప్పటికి సోమనాథుడు చిన్నవాడై ౨౫-౩౦ సంవత్సరములకు మధ్యవయస్సు వాడై ఉంటాడు. బసవపురాణమును రచించిన తరువాత 'చతుర్వేదసారము,' 'గద్యపద్యాదికృతులు', 'బసవవర్ణనలు,' మొదలయిన అనేక గ్రంథములు రచింపబడినవి. బసవపురాణ రచనాకాలమున సోమనాథుడు వీరశైవసంప్రదాయానుసారముగా 'ఈశ్వరకులజుడను' 'గురులింగవరకరోదరజనితుండను' ('గురులింగ' అనేది ఒక వ్యక్తి పేరు కాదు. వ్యక్తిపేరని పండితారాధ్యచరిత్రము సంస్కృతీకరించిన గురురాజకవితో బాటు వీరేశలింగముపంతులుగా

రున్నూ, ప్రభాకర శాస్త్రులుగారున్నూ పొరపాటు పడ్డారు.) 'భక్తి గోత్రుఁడను' అని చెప్పుకొన్నా, అతనికి తన కన్న తలిదండ్రులమీద మక్కువ పోలేదు. "భ్రాజిష్ణుఁడగు విష్ణురామిదేవుండుఁ, జేజిష్ణు వగు శ్రియాదేవి యమ్మయును, గారవింపఁగనొప్పు గాదిలిసుతుఁడ' నని వారిని గురించి గౌరవముగా చెప్పుకొన్నాడు. తన విద్యాగురువైన పోతిదేవరను స్మరించినాడు. కవితాగురువైన విశ్వనాథయ్యను పేర్కొన్నాడు. తన ప్రాణసఖుడైన చెన్నరాముని పేర్కొన్నాడు. అంటే ఐహికసంబంధముల నప్పటి కింకా సంపూర్ణముగా త్రెంపివేసకోలేదన్నమాట. "భవిజన సమాదరణ సంభాషణాది సంసర్గదూరగుఁడ" నని చప్పదప్పగా చెప్పినాడే కాని, ఇంకా అప్పటికి తీవ్రమైన మాతనికి ముదురలేదు. అప్పటి కింకా అతడు 'సర్వవేదపారగుఁడు' కాడు. పండితారాధ్యచరిత రచనాకాలమున కాతనికి తీవ్రశైవావేశము నిండుకొన్నది. ఆ గ్రంథములో తన గురువు పేరినికూడా స్మరించలేదు. ఆ గురువు తాతపేరిని మాత్రము స్మరించినాడు. బసవేశ్వరుని పేరెత్తితే అతని కప్పుడావేశము వస్తుంది.

"మును బసవపురాణమున నెన్నఁదగిన
పెనుపారు జనులకుఁ బెంపుడుఁగొడుక;
బసవపురాణప్రబంధ మర్థి పేరి
బసవగోత్రుండను బసవని కరుణ
బసవేశు శ్రీపాదపద్మసేవకుఁడ;
బసవన్నఁ బొగడఁ బాల్పడుకవీంద్రుఁడను;
బసవన్నఁ బొగడఁ బాల్పడుపాఠకుండ;
బసవన్నదూత, నే బసవన్నబంట

బసవన్న లెంక, నే బసవన్న లెంగి,
బసవన్న యిలువుట్టుబానిసకొడుక,
బసవన్న పన్నలపన్న; గావునను
బసవేశుపేరిడఁ బ్రాప్తవ్య మగుట
మసలక మా చెన్నమల్లికార్జునుని
బసవనామం బిడి భక్తిపెక్కువను
బసవలింగం బని ప్రణుతించువాఁడ;"

అని చెప్పినాడు. ఇక భవులంటే అతనికి సరిపడదు. పూర్వమువలె వారినుంచి దూరదూరముగామాత్రము తిరుగడముతో సరిపోలేదు:

"భవికృతారంభసంభవధాన్యనిచయ,
భవినిరీక్షణరసపాకవితాన,
భవిహస్తగతఫలపత్రశాకాది
భవిగృహక్షేత్రాంఘ్రిప ధనవర్జితుఁడ;
భవిజనదర్శనస్పర్శనాలాప
వివిధదానాదానవిషయదూరగుఁడ"—

భవులు పండించిన ధాన్యమును తా నుపయోగించడు; తన ఆహారము భవులకంటబడితే మరి తినడు; ఫలములు, పత్రములు, కూరగాయలు భవులు ముట్టుకొన్నారని తెలుస్తే వాటిని సేవించడు; తుదకు భవుల యింటిచెట్లను పండినవని తెలుస్తే చాలు కాయలు పండ్లు తినడు. భవులు కంటబడితే కళ్లు మూసుకొంటాడు. భవులు తన్ను తాకుతే మైల పోయినదాకా తోముకొంటాడు. వారిమాట వినబడుతుందేమో అని చెవిలో దూది పెట్టుకొంటాడు. భవులకు

తానేమీ ఇవ్వడు, వారిస్తే పుచ్చుకోడు. ఇప్పటికి 'సద్ధభక్తిస్థల శ్రుతిమతాచార, సిద్ధ వీరవ్రతశీలాన్వితుఁ' డయినాడు. చతుర్వేద పారగు డయినాడు. ఒక శ్రుతులా, ఒక స్మృతులా, ఒక ఉపనిషత్తులా, ఒక దర్శనములా, ఒక ఆగమములా, పురాణములా, శాస్త్రములా, ఇవీ అవీ ఏమిటి, అన్నిటిలోను అసమాన ప్రజ్ఞను సంపాదించినాడు. అపారమయినపాండిత్యము, హిమాలయముమీదినుంచి దుముకుతూ, ఉరుకుతూ వచ్చే గంగాఝురీసదృశమైన కవితాప్రవాహము, సమస్త లోకమును తిరస్కరించే ఔద్ధత్యము, అతనికి కుదిరినవి. అతడు భక్తిసామ్రాజ్య పట్టభద్రుడై వీరశైవలోకమునకు శాసకు డయినాడు. శ్రీనాథునకు కాశీఖండరచనాకాలమున నుండినవయస్సిప్పుడు సోమనాథుని కుంటుంది. ప్రౌఢనిర్భర వయఃపరిపాకావస్థ దాటినది. "ప్రాయ మింతకు మిగులఁ గైవ్రాలకుండఁ గాశికాఖండమును" శ్రీనాథుడు రచించినట్లే, అదే వయస్సులో శ్రీనాథునికంటె ఎక్కువ ప్రతిభతో పండితారాధ్యచరిత్ర రచనమును సాగించినాడు. కాబట్టి అతడు పండితారాధ్యచరిత్రమును క్రీ. శ. ౧౨౦౦ సం॥ర ప్రాంతమున రచించి ఉంటా డని నిశ్చయించ వచ్చును. అందుచేత సోమనాథుడు కాకతీయ గణపతిదేవుని కాలములోను, రుద్రాంబ కాలములోను, రెండో ప్రతాపరుద్రుని కాలములోను కూడా ఉన్నవాడవుతాడు. పిడుపర్తి సోమన బసవపురాణములో చెప్పిన ప్రతాపుని కాలమున కాతడు వృద్ధాప్యమును సమీపిస్తూ, శిష్యులతో దేశసంచారము చేస్తూ ఉండేవా డన్న విషయము యథార్థ మవుతుంది.

పాల్కురికి సోమనాథుని కాలము నిర్ణయించడానికి ఇతరాధారములను పరిశీలింతాము. సోమనాథుడు పండితత్రయ మనబడే వారిలో ఒక డయిన శ్రీపతిపండితుని గురించి బసవపురాణ పండితారాధ్యచరిత్రముల రెండింటిలోను ప్రస్తావించినాడు.

బసవపురాణము

సంగమేశ్వరుడు బసవని మహిమను పరీక్షించడానికి జంగమ రూపముతో రాగా, బసవ డాతని గుర్తించి అతనియెదుట అద్దము చూపగా అందులో శివుని మూడో కన్ను కనబడినది. దానికి శివుడు లజ్జించి నిరాకారుడు కాగా, బసవన్న ఈశ్వరుని నిలువరిస్తూ, పూర్వభక్తుల పేళ్లను, వర్తమానభక్తుల పేళ్లను వివరించినాడు.

"హర మీనగరి మాలకరి పుష్పదంతుఁ
డరిదిపుజారి కన్నప్ప దేవయ్య
... ...
నెట్టణ సేవించి సేకు విభూతిఁ
బెట్టెడువాఁడు మా పిళ్లనైనారు.

వరకీర్తి మీఁగంటవాఁ డోహిళయ్య
... ...
శ్రీపతిపండితుల్ శివుఁడ! మీకవులు;
నాపండితయ్యగా రనుఁగుఁబండితులు.

(బస. పు. ౭౫-౬)

శివనాగుమయ్యా అనే అంత్యజభక్తుని బసవన్న పూజించడము చూచి బ్రాహ్మణులు రాజువద్దకు పోయి 'కల్యాణకటకమంతా మాలలపాలైన' దని చెప్పగా రాజు బసవని మందలించినప్పు డాతడన్నమాటల లోనివి :

“శివనాగుమయ్యతోఁ జెనటి యాద్విజులు
నవనీశ! సరియుగా రది యెట్టు లనిన,
భక్తుండు శ్రీపతిపండితుం ‘డీశు
భక్తుని కిలఁ గోటి బ్రాహ్మణు లైన
నెన యన్న నాలుక నేఁ గోసివైతు’
ననుచు ననంతపాలుని సభాస్థలిని
నెక్కొనఁగాఁ జంద్రనిష్ఠలు గాదె
చక్కన పౌత్త్రిపచ్ఛడమున ముడిచెఁ
దా నేమిచెప్ప భక్తాసికమిండ్ల
శ్వానంబులకు ద్విజుల్ సరిరాని వినవె?”
(బస. పు. ౨౧౧)

పండితారాధ్యచరిత్రము

ఈ క్రిందిది సోమనాథుడు చెప్పిన శ్రీపతికథలోనిది :

కడు నర్థి నుత్పత్తికర్తనా బ్రహ్మ
వడి బ్రహ్మమను బ్రహ్మవాదులఁ ద్రుంచి
హరభక్తియుత్పత్తి కధిపతినాఁగఁ
బరగెఁ దాఁ దొల్లి శ్రీపతిపండితయ్య
(పండి. చ. I. ౭)

ఈ క్రిందిది ఓహిళునకు సమకాలికుఁ డయిన రుద్రపాల ఘూర్జరుడు తనభార్యతో చెప్పినది :

వెండియు శ్రీపతిపండితుల్ భువి న-
ఖండితైశ్వర్యవికస్వరలీల

వర్తింపుచును బరవాదుల కెల్లఁ
గర్తలు భర్తలుఁగాఁ బ్రతిష్ఠించి
తొడఁగి పైహత్తిపచ్చడమున నిప్ప
లడరంగ ముడిచిన నద యేమిసేసె?

(పండి. చ. I. ౪౦౮.)

మల్లికార్జునపండితారాధ్యుడు నవ్యగణసహస్ర నామ స్తవము చేస్తున్నాడు :

శ్రీపతిపండితుల్ సింధుబల్లహుఁడు

....

మడివాలుమాచయ్య మాదిరాజయ్య

మహాదేవి, శివనాగుమయ్య, బెద్దవి-
వేమనారాధ్యులు... ... ...

....

శివలెంక మంచయ్య సివుసు చందయ్య

(పండి. చ. II. ౫౬, ౯౩.)

ఈ క్రిందివి ఆంధ్రదేశముపరుసమాటలు :

పండితారాధ్య శ్రీపతిపండితయ్య
బండారుబసవయ్యఁ బాయక కొలుతు;

శంకరదాసయ్య, లెంకమంచయ్య,
బంకయ్యకు, శివరాత్రి సంకయ్య శరణు.

(పండి. చ. II. ౩౭౫.)

పండితారాధ్యుడు తన శివతత్త్వసారములో:

"ఒక్కఁడె దైవము శివుఁడని
నిక్కము సేయుటకు ముడిచె నిప్పులు చీరన్
స్రుక్కక శ్రీపతిపండితుఁ
డక్కజముగ విజయవాడ నలజను శివా"

అని వ్రాసినాడు.

ఈ క్రిందిది బెజవాడ మల్లికేశ్వరాలయములోని ఒక శిలాశాసనమునుంచి ఉద్ధృతము. చాళుక్యవంశకాలపు మహామండలేశ్వర పల్లకేతుని శాసన మిది. పల్లకేతుడు కాదునట్టి రాజవంశమువాడని దీనిలో ఉన్నది.

స్వస్తి విస్తృతేనాపి సర్వైర్వస్తులిత తేజసా
పీతాశేషాబ్ధితోయేన కుంభజేనాప్యగస్తినా;
పూర్వం కృతం జయేశాననామాపి తదనంతరం
ఆరాధ్య మల్లయుద్ధేన ఫల్గునేన కృతాభిధః;
మల్లేశ్వర ఇతి ఖ్యాతః సన్నిధత్తే మహేశ్వరః
శ్రీమద్విజయవాటాఖ్యపురే కృష్ణావిభూషణే;
కలౌ శ్రీమచ్ఛకాబ్దేఽబ్ధి శశిసాయకసమ్మితే
రాజా మాధవవర్మాఽభూద్విఖ్యాతో ధరణీతలే;

తతః స్వపుత్రేణ హతే తింత్రిణీజీవినీసుతే
ధర్మసంరక్షణార్థాయ స్వపుత్రమవధీత్ సరాట్;
తతో మల్లేశ్వరః ప్రీతః స్వర్ణవృష్టిం వవర్ష చ
శిశుపుత్రకయోః ప్రాణం దత్తవాంస్తస్యకీర్తయే;
తతః శ్రీపండితారాధ్యనామ్నా భక్తోత్తమేనచ,
శివభక్త ఏవ నూనం దేవర్షిభ్యోఽధిక ఇతి;
చీనాంబరేఽగ్నిం సంస్థాప్యశమీకోమలశాఖయా
బద్ధే మల్లేశ్వరః ప్రీతః ప్రత్యక్షః సమజాయత;
ఈదృగ్విధం మహాదేవం భక్తవత్సల మవ్యయం
మల్లేశ్వరం సమారాధ్య రేజిరే పృథివీభుజః.

పై నుదాహరించినవాటిప్రకారము (౧) బసవన్న శ్రీపతి పండితుని పుష్పదంతుడు, కన్నప్ప, పిళ్లనైనారు, ఓహిళయ్య, మొదలగు పూర్వభక్తులతో కలిపి చెప్పడముచేత అతడు బసవన్న కంటె పూర్వు డని తెలుస్తున్నది. (౨) అల్లే శివనాగమయ్య కథలో బసవన్న శ్రీపతిపండితు "అనంతపాలుని సభాస్థలి"లో తనకు పూర్వమందుండినవాడుగా పేర్కొన్నాడు. అనంతపాలుని గురించి ఈక్రింద (౪) లో ప్రస్తావిస్తాను.

(3) సోమనాథుడు పండితారాధ్య చరిత్ర పీఠికలో శ్రీపతి పండితుని గురించ 'తొల్లి' ఉన్నవాడుగా చెప్పినాడు. 'తొల్లి' అనే పదమువల్ల శ్రీపతిపండితుడు సోమనాథునికి చాలాపూర్వుడని ధ్వనిస్తున్నది.

(౪) కుమారపాల ఘూర్జరుడు శ్రీపతిపండితుడు తనకు పూర్వుడుగా చెప్పినట్లు సోమనాథుడు వ్రాయడమువల్ల సోమనాథుని అభిప్రాయములో శ్రీపతిపండితుడు కుమారపాలునికి పూర్వపువాడు.

(౫) ఆంధ్రదేశపు పరుసమాటలలో 'పండితారాధ్యా, శ్రీపతి పండితయ్యా, బండారు బసవయ్యా' అని మూడు పేళ్లను కలిపి చెప్పడమువల్ల ఈ ముగ్గురున్ను సమకాలీనులేమో అని స్ఫురిస్తుంది. కాని, ఇక్కడ చెప్పబడిన పండితారాధ్యుడు మల్లికార్జున పండితారాధ్యుడు కాజాలడు: మల్లికార్జునపండితారాధ్యు డాపరుస వెనువెంటనే ఉన్నాడు. (౩) లో చెప్పినప్రకారము సోమనాథుడు శ్రీపతి పండితుని 'తొల్లింటి' వానినిగా చెప్పి, ఆతరువాతివానినిగా మల్లికార్జునపండితారాధ్యుని పేర్కొని, ఇప్పుడు శ్రీపతి పండితుని మల్లికార్జున పండితారాధ్యునికి తరువాతి వానినిగా చేసి ఉంచెను. ఆంధ్ర దేశపుపరుస యిచ్చట పురాతన భక్తులను సంస్మరిస్తున్నది.

(౬) మల్లికార్జునపండితారాధ్యుడు తన శివతత్త్వసారములో తెలిపిన శ్రీపతిపండితు డాతనికి ప్రాగ్భవుడని చెప్పుతున్నది. 'అలజమ్మి' అనడముచేత శ్రీపతిపండితుడు పట్టుపచ్చడములో అంత్ర నిప్పులను గట్టినకథ మల్లికార్జున పండితారాధ్యుని కాలమునకు సుప్రసిద్ధముగా ఉన్నదని మాత్రము తెలుపుతున్నది. ఆవృత్తాంతము జరిగి చాలాకాలము కాలేదనిమాత్రము అందువల్ల తెలుస్తుంది.

(౭) బెజవాడ మల్లికేశ్వరాలయశాసనములో తెలుపబడిన పల్లకేత ఎవడో, ఏకాలపువాడో ఆశాసనమువల్ల స్పష్టము కాదు. పల్లకేత' అనే పదములో 'పల్ల' అని ఉండడము చేత అతడు పల్లవరాజని రంగాచారిగారు చెన్నరాజధాని శాసన సంపుటములలో సూచించడము తప్ప. అతడు పశ్చిమచాళుక్యులకు సామంతుడనిన్ని, పశ్చిమచాళుక్యుల శాసనములు పండ్రెండో శతాబ్దము తరువాత

శానరావు కాబట్టిన్ని, బెజవాడ శాసనములు సాధారణముగా పండ్రెండో శతాబ్దములోనివే కాబట్టిన్ని, పల్లికేతడు పండ్రెండో శతాబ్దపువాడే అయిఉంటాడనిన్ని, అత డుదాహరించిన శ్రీపతి పండితుడతనికి పూర్వుడై పదకొండో శతాబ్దమువాడై ఉంటాడనిన్ని, శ్రీపతి రచిత మని చెప్పబడే శ్రీకరభాష్యమునకు పీఠికను వ్రాసిన శ్రీహాయవదనరావుగారి అభిప్రాయములను ఖండిస్తూ నాగనూరు బృహన్మఠాధ్యక్షులయిన పండిత శ్రీకాశీనాథ శాస్త్రిగారు వ్రాసినారు. పశ్చిమ చాళుక్యులు వేంగీదేశమును పాలించలేదు. దానిని పాలించినవారు పూర్వచాళుక్యులే. పూర్వచాళుక్యుల అనంతరము చోళులున్ను, తరువాత కాకతీయులున్ను, తరువాత గజపతులున్ను, తరువాత రెడ్డిరాజులున్ను వేంగీదేశమును పాలించినారు. ద్రాక్షారామములో పశ్చిమచాళుక్యరాజయిన ఆరో విక్రమాదిత్యుని శాసనములు కొన్ని కలవు. ఇవి ౧౧౨౦—౧౧౨౫ సం॥రములకు మధ్య కాలపువి. వీటిని బట్టి విక్రమచోళుడు దక్షిణ దేశమునకు పోగా వేంగీదేశము నాలుగు సంవత్సరములు విక్రమాదిత్యుని ఏలుబడిలో ఉండిన దని కొందరంటున్నారు కాని, విక్రమాదిత్యుడీరాజ్యము నెప్పుడెట్లు జయించినాడో తెలియదు.

ఈరీతిగా పల్లికేతని కాలము నిర్ణయము కానప్పుడు తత్పూర్వుడయి యెప్పుడో ఉండిన అతని శాసనములో ఉదాహృతుడయిన శ్రీపతి పండితుని కాలమునుకూడా నిర్ణయింప వీలులేదు గదా. ఇట్లుండగా ఈమధ్య శ్రీపతి పండితారాధ్య విరచిత మని చెప్పబడే శ్రీకరభాష్యమును బెంగుళూరు వాస్తవ్యులయిన సి. హాయవదనరావుగారు దేవాంగసంఘము పక్షమున ప్రకటిస్తూ, ఆ గ్రంథమంత పెద్దదయిన ఒక సంపుటము నింగ్లీషుభాషలో పీఠికగా వ్రాసి ప్రచురించినారు. దానిలో శ్రీపతిపండితుడు క్రీ. శ. ౧౪౦౦

సం॥ర ప్రాంతముహా వని నిశ్చయించినారు. కాని, తొలుత ఈ నిశ్చయమును ముందుగా మనస్సులో చేసుకొని, తరువాత దానికి ప్రమాణములకోసము వారు తంటాలు పడినట్లు వారి వ్రాతధోరణివలన కనుగొనవచ్చును. ఇది శాస్త్రీయమైన పరిశోధనపద్ధతి కాదు. తమ నిశ్చయమును సమర్థించుకొనడానికి ఏవేవో పోలుపొందుటలేని శాసనముల నుదాహరించి, వాటికి అర్థములు కుదురనప్పుడు మాటలను తారుమారుచేసి ఏవేవో అవస్థలు పడినారు. వారు చూపిన ముఖ్యమైన ప్రమాణ మొక్కటి కనబడుతున్నది. శ్రీకరభాష్యములో మధ్వాచార్యోపదిష్టమయిన ద్వైతమత ఖండన మున్నది కాబట్టి, శ్రీపతి పండితుడు ఆనందతీర్థులవారికి తరువాతి వాడు కావలసి ఉంటాడు ఆనందతీర్థులకాలము పదమూడో శతాబ్దము కాబట్టి, శ్రీపతిపండితుడు పద్నాలుగోశతాబ్దాంతము వాడు కావలె నని వీరి వాదము. హయవదనరావుగారచ్చువేయించిన శ్రీకరభాష్యములో "మధ్వద్వైత క్షపణక తార్కికాదయో జీవానాం విభుత్వాంగీకారాత్", అని ఒకచోటను, "భాగవత పాంచరాత్ర మధ్వాది వైష్ణవానాం జగత్కారణేశ్వరస్య శరీరత్వ పరిగ్రహాత్" అని ఒకచోటను రెండువాక్యము లున్నవి. మొదటివాక్యములో 'మధ్వద్వైత' మంటే ఏమిటో దుర్గ్రాహ్యముగా ఉన్నది. మధ్వోపదిష్ట ద్వైతము ప్రత్యేకముగా తత్పూర్వ ద్వైతమునకు భిన్నమైన దున్నదా? ఆవాక్యములో 'మధ్వ' శబ్దము లేకుండానే సరిపోతుందే! రెండో వాక్యములో భాగవత పాంచరాత్రము లనే మతవాచక శబ్దములతో మధ్వాచార్యు డనే వ్యక్తిపేరును శ్రీపతిపండితుడు చేర్చి ఉండడు. 'మధ్వ' అనేది భాగవత పాంచరాత్రములవలె ఒక మతము కాదు. ఆవాక్యములలో 'మధ్వ' శబ్ద మప్రస్తుతము, అసంబద్ధమునని తలచి, హయవదనరావుగారచ్చువేయడమునకు మూల ప్రతి నిచ్చిన దేవిడీ జమీందారుగారికి జాబు వ్రాయగా వారు

మూలమును చూచి అందులో ఆస్థలములలో 'మధ్వ' శబ్దము లేదని వారు వ్రాసినారు. కాబట్టి శ్రీపతిపండితుని కాలము క్రీ. శ. ౧౪౦౦ అని నిర్ణయించడానికి సాధకముగా ఉంటుందని కాబోలు తత్పరిష్కర్తలా పదమును చేర్చిఉంటారని నిశ్చయించుకొన్నాను. శంకర భాష్యములో ద్వైతమతఖండనము లేకపోలేదు. ద్వైతము ఆనందతీర్థోపజ్ఞము కాదు. ఆనందతీర్థుడు ద్వైతమతపు పునఃప్రతిష్ఠాపకుడుమాత్రము.

"శంకరభాష్యము శ్రీపతిపండిత విరచితము కాదనియే నా నమ్మకము" అని ప్రభాకరశాస్త్రులవారు వ్రాసి, తమ నమ్మకమునకు కారణముగా, "శంకరాద్వైతము ప్రబలిన పిదప నాగమతంత్రములవారుగూడఁ దమ మతములు బ్రహ్మసూత్రాభిప్రేతములే యని నిరూపించుటకు యత్నించిరి. స్వసిద్ధాంతానుసారముగా బ్రహ్మసూత్రములకు భాష్యములు రచించిరి. ఈ పూనిక శంకరులకుఁ బూర్వకాలమున నున్నట్లు గానరాదు" అని తెలిపినారు. ఈ కారణము సరిగా లేదు. రామానుజానందతీర్థులు స్వసిద్ధాంతానుసారముగా భాష్యములు వ్రాయుటకు లేని అభ్యంతరము శ్రీపతిపండితుని కేల ఉండవలెనో తెలియదు. వీరశైవము వైదికమతము కాదనే అభిప్రాయము కలవారు కాబట్టి ప్రభాకరశాస్త్రులవారట్లు వ్రాసి ఉంటారు. వీరశైవము వైదికమతమా, కాదా అనే విషయము గురించి మున్ముందు చర్చిస్తాను.

శంకరభాష్యమును శ్రీపతిపండితుడే రచించిఉంటాడని నా నమ్మకము. అతడు రామానుజునికి పూర్వుడని నేననుకొంటున్నాను; పండ్రెండో శతాబ్దమువాడుమాత్రము కాడని నా నమ్మకము. శంకరభాష్యములో అద్వైతసిద్ధాంతవిమర్శయే ఎక్కువగా ఉన్నది.

ఇతరసిద్ధాంతములంవిమర్శకూడా ఉన్నా, ఆ సిద్ధాంతములు రామానుజానందతీర్థులు ప్రతిపాదించినవే అని చెప్పడానికి వీలు లేదు.

అది అట్లా ఉండనివ్వండి. కాశీనాథుని వీరారాధ్య రచితమయిన 'ధర్మగుప్తాభ్యుదయము'లో శ్రీపతిపండితుని గూర్చిన నిప్పును పట్టుపచ్చడములో కట్టిన మహిమవర్ణన మున్నది. ఆ కావ్యము నవీనమయినది. దానివల్ల ప్రత్యేకముగా శ్రీపతిపండితుని కాలమును సాధించడమునకు సాధనములు కానరావు.

ఇక శ్రీపతిపండితుడు తన మహిమను అనంతపాలుని సభలో చూపినా డన్న ఐతిహ్య మున్నది గనుక దానివిషయమై ఆలోచింతాము. అనంతపాలుండనే నాయకుడు త్రిభువనమల్లుని కొలువులో ఉన్నవాడు ఇతడు ద్రాక్షారామములోను, చేబ్రోలులోను, నాదెండ్లలోను శాసనములు వేయించినాడు. త్రిపురాంతకములోని ఒక శాసనములోకూడా ఇతనిపే రున్నది. ఇతడు క్రీ. శ. ౧౧౩౬-౩౭ ప్రాంతమువాడు. కాని, ఈతని శాసనములో శ్రీపతిపండితుని గురించిన ప్రస్తావన లేదు. శ్రీపతిపండితుడు తన మహిమను చూపినదీ అనంతపాలుని ఆస్థానములోనే అయితే, శ్రీపతిపండితుని కాలముకూడా క్రీ. శ. ౧౧౩౬-౩౭ ప్రాంతమని నిర్ణయించవచ్చును. కాని, పాల్కురికి సోమనాథు డనంతపాలునిగురించి తెలిసి వ్రాయలేదని నా విశ్వాసము. కుమారపాల ఘూర్జరుని వృత్తాంతమువంటిదే అనంతపాలునివృత్తాంతము కూడాను. గుజరాతు నేలిన కుమారపాలుడు పండ్రెండవ శతాబ్దమువాడు. చాలా సుప్రసిద్ధు డయిన చారిత్రకపురుషుడు. అతనిని సోమనాథుడు పరమ వీరశైవునిగా, ఓహిళునికంటె గొప్ప భక్తునిగా వర్ణించినాడు. ఓహిళుడు తా నొక్కడే గంటవాయించుకొంటూ కైలాసానికి పోతూఉంటే, అతని ఒంటెత్తుతనము నాక్షేపించి తనఊరిలోని ప్రజలనందరిని పిలిపించు

కొని వారి అందరితోను కైలాసమునకు పోయిన, భక్తాగ్రేసరునిగా సోమనాథు డాతనిని వర్ణించినాడు. కాని, చారిత్రక పురుషు డయిన కుమారపాలఘూర్జరుడు శైవుడు కాడు; పరమజైనుడు. జైనమత ప్రధానధర్మ మైన అహింసాతత్త్వమును తనరాజ్యములో శాసనమూలముగా వ్యాపింపజేసినవాడు. అహింసాధర్మము నతిక్రమించినవారి నాతడు ఘోరముగా దండిస్తూ వచ్చినాడు. ఒక నాడొక సెట్టి తలలోని పేనును గోళ్లతో నొక్కి చంపినాడట. అందు కాతనిని ప్రత్యేకధర్మసభకు పిలిపించి, అతని ధనమునంతటిని లాగుకొని, దానితో ఒక జినాలయమును కట్టించినాడట. మరొకడు పచ్చి మాంసమును పట్టణములోనికి తేగా, వానితల దీయించినాడట. ఇట్టి జినభక్తుని వీరశైవునిగా వర్ణించడము బుద్ధిపూర్వకముగా కాదు. లోకములో కథల గతి అంతా ఇట్లే ఉంటుంది. కథలు జనులలో వ్యాపించినకొద్దీ వాటిలో ఎన్నో తబ్బిబ్బులు కలుగుతూఉంటవి. వాటికి చారిత్రకసత్యముతో సంబంధము లేదు. ఇందువల్ల కుమారపాలఘూర్జరుడు పాల్కురికి సోమనాథునికి చాలా పూర్వుడనిన్ని, కుమారపాలునికి పూర్వుడయిన శ్రీపతిపండితుడింకా పూర్వుడనిన్ని, తేలుతున్నది.

కాని, శ్రీపతిపండితుని కాలమునుగురించినచర్చనుబట్టి పాల్కురికి సోమనాథునికాలమును నిర్ణయించడాని కేమిన్ని వీలులేకున్నది. సోమనాథుడు పేర్కొన్న మరికొంతమంది చారిత్రకపురుషులనుబట్టి యేమయినా నిర్ణయింపవచ్చునేమో ఆలోచింతాము:

౧. కుమారపాలఘూర్జరుడు భార్యతో చెప్పుతున్నాడు:

"ధరణీశు లన మున్ను గరికాలచోడుం,
గరచూరిచోడు విక్రమచోడు వీర

చోడుం నయ్యుత్తుంగచోడు, నరేంద్ర
చోడు, నారాజేంద్రచోడు, నీశ్వరుఁడు
దవులక నిర్ధనతనువంచకులను
దవిలెనే ? భక్తికి ధరణిపుల్ వెలియె ?" అని

(పండి. చ. I ౪౧౨)

౨. పండితారాధ్యుడు చెప్పుతున్నాడు:

"స్తుతియింప నుత్తుంగచోడనిపగిది
భూసురుల కగునె భూతయజ్ఞంబు ?"

(పండి. చ. I. ౧౪౨.)

శివద్విజుడు సంబెన్న భార్యతో సంవితరుణి పరమనాని ఉత్తుంగచోడనిచేత పిండము రుద్రపాదముపై పెట్టించి పితాళ్లను రప్పించిన కథను పండితారాధ్యుడు చెప్పినాడు.

(పండి. చ. II. ౧౪౦—౧౫౪.)

ఉత్తుంగదేవుడు శివైక్యమును పొందిన విషయమును పండితారాధ్యుడు స్మరించినాడు. (పండి. చ. II. ౨౧౬.)

౩. గురుభక్తాండారి వేశ్యతో అన్నమాట:

"వీరచోడనిభంగి మారారిపురికిఁ
బోయెదే ?"............

(పండి. చ. I. ౩౩౭.)

వీరచోడుడు పండితారాధ్యునిచేత యోగాచార్యగణములో కీర్తింపబడ్డాడు. (పండి. చ. II. ౭౩.)

శ్రీశైలయాత్రలో పిచ్చుకగుంట్లు వీరచోడని స్మరించినారు.
(పండి. చ. II. ౩౮౭.)

౮. పండితారాధ్యుడు కల్యాణకటకమునకు పోతూ, పానుగంటిలో విడిసి ఉన్నప్పుడు గోవిందప్రెగడ అతనికి సకలోపచారములున్ను చేస్తున్నాడు. రాజుపే రుదయావనీసుడు. అతనిలెంక ధవళేసనామయ్య. నామయ్య శైవభక్తిని పరిపాలిస్తూఉంటే తోడి లెంకలు రాజుతో చెప్పినారు. రాజు తనతమ్ము లిరు మలి ఇచ్చినాడు. అతడు నిరాకరించినాడు. రా జంటున్నాడు:

"పానలొండేల మీాబసన రాజాది
గా నడవరె సేవకప్రకారమున ?"

అని ఇట్లు బసవనిదూషిస్తే "మృతుండకునింబ, కంటకాసురుం డనంగా నొక్క దివిజకంటకుం బ్రతిపక్షుగాం బంప నసుర పృథివిపై జనియించి బిజ్జలుం డనంగం బ్రథితబల్లహపట్టభద్రుండై ... కప్పడి సంగమేశ్వరంబేంగి, బసవయ్యం దోడ్తెచ్చి బండారు విచ్చి, యసమసకల నియోగాధ్యక్షుం" జేయగా అతడు బండారువును మిండజంగములకు చూరవిడువడము చూచి బిజ్జలుడు బసవని దండింపబంపుతే, బసవన్న 'చాళుక్యులను పేరు హరుంకవిలియందుడిపించి', కల్యాణకటకము పాడుగా శపించినాడు. జగదేవ, మొల్లబ్రహ్మాయలు బిజ్జలుని పొరిగొన్నారు. (పండి. చ. II. ౧౭౮—౯౦.)

నామయ్య ఉదయావనీశుని దూషణను సహింపక తనతల కోసుకొన్నాడు. పండితారాధ్యుడు రాజును శపిస్తే, రాజు తన వంశముతోకూడా నాశనమైనాడు. (పండి. చ. II. ౧౯౭.)

పైని చెప్పినరాజులు చారిత్రకపురుషులు. వీరుకాక కరికాలచోడ, కరయూరిచోడుల పేళ్లుకూడా బసవపురాణ పండితారాధ్య చరిత్రములలో స్మరింపబడినవి. వీరిలో కరికాలచోడుడు క్రీ. శ. ౧౫౦ నుంచి ౧౯౦ సం॥ రము వరకున్ను రాజ్యముచేసినాడని తమిళ చరిత్రకారు లంటున్నారు గాని తగినసాక్ష్యము చూపలేరు. కరయూరిచోడ డెవడో తెలియదు. త్రిభువనచక్రవర్తి కోనేరిన్ మై కొండాన్ అనే మూడో కులోత్తుంగచోడుడే (౧౧౭౮—౧౨౧౮) కరయూరిచోడుడని కొందరంటున్నారు. రాజేంద్రచోడులలో ఒకడు ౧౦౧౨-[illegible] ఏలినాడు [illegible]; (అధి-రాజేంద్రుడు [illegible]); మూడోవాడు ([illegible]) వరకు రాజ్యముచేసినాడు. [illegible] తేల్చుకున్న రాజేంద్రచోడుడు మొదటి యిద్దరిలో ఒకడై ఉంటాడు. కులోత్తుంగచోడులు కూడా ముగ్గురున్నారు. వీరిలో మొదటివాడు [illegible] ల మధ్యను, రెండోవాడు [illegible] నుంచి [illegible] వరకును, మూడోవాడు [illegible] వరకున్ను రాజ్యముచేసినారు. సోమనాథుడు తెలిపిన ఉత్తుంగచోడు ఈముగ్గురిలో ఎవడైనా కావచ్చును. వీరచోడుడు మొదటి కులోత్తుంగుని కొడుకు. ఇతడు ౧౦౭౮ నుంచి [illegible] వరకున్ను, [illegible] ౦౯౨-౩ వరకున్ను రెండుసార్లు వేంగీదేశములో తండ్రిపరిపాలనకాలములో మహామండలేశ్వరుడుగా ఉన్నాడు. విక్రమచోడుడు కూడా మొదటి కులోత్తుంగునికొడుకే.

ఇతడు తండ్రికాలములో ౧౦౯౨-౩ నుంచి ౧౧౧౮ వరకు వేంగీదేశమును మహామండలేశ్వరుడుగా పరిపాలించి, తండ్రితరువాత సింహాసనమునకు వచ్చినాడు. ఇతనికి 'అకలంక', 'త్యాగసముద్ర' అనే బిరుదము లుండేవి. ఇతనికొడుకే రెండో కులోత్తుంగుడు.

నరేంద్రచోడు డెవరో తెలియదు. తూర్పు చాళుక్యుల వంశములోని ఒక శాఖవారు పిఠాపురము రాజధానిగా పరిపాలనము చేసినారు. వారిలో మూడో విజయాదిత్యునికొడుకు నరేంద్రు డనేవాడు ౧౧౭౬ లో ఒకదానముచేసిన శ్లోకశాసన మున్నది. శత్రుమల్లబిరుదాంకితు డయిన పల్లవరాజు ఒకనరేంద్రు డున్నాడు. ఇతడే మొదటి మహేంద్రవర్మ అని పరిశోధకులంటారు. ఇతడు ౬౦౦ నుండి ౬౩౦ వరకు రాజ్యముచేసినాడు; శత్రుమల్లేశ్వరాలయము మొదలయిన అనేకశైవసహాలయములను నిర్మించినాడు. ఇతడు చోళులనుజయించి నట్లు తెలియవస్తుంది కాబట్టి సోమనాథుడు స్మరించిన నరేంద్రచోడుడు పిఠాపురపు తూర్పుచాలుక్యరాజు కాక ఇతడే అయి ఉంటాడేమో! ఇక ఉదయారవనీశుడనేవాడు ఉదయాదిత్యుడై ఉంటాడా? అయితే, హొయ్సళవంశములో ఒక ఉదయాదిత్యు డున్నాడు. ఇతడు మొదటి బల్లాళునకు (?౧౧౦౦-౧౧౦౬) సోదరుడు. రాజ్యము చేయలేదు. ౧౧౨౨ లో చనిపోయినాడు. పశ్చిమచాళుక్యులకు సామంతులై బళ్లారి కడపమండలములో రాజ్యముచేసిన నొళంబపల్లవులలో 'జగదేకమల్లనొళంబ' బిరుదాంకితుడయిన ఉదయాదిత్యు డొకడున్నాడు. ఇతడు పదకొండో శతాబ్దము మధ్యకాలమువాడు. ఇతని శక ౯౮౦ సం॥రమునాటి (క్రీ. శ. ౧౦౧౭) శాసన మొకటి బళ్లారిజిల్లా హరపనహళ్లి తాలూకా బాగలిగ్రామములో ఉన్నది. ఇదిగాక సోమిదేవునికిని, కాంచెలాదేవికిని కొడుకయిన ఒక ఉదయాదిత్యుని శాసనము శక. ౧౧౨౦ సం॥రమునాటిది అనంతపురముజిల్లా తాడిపత్రితాలూకా, తాడిపత్రిగ్రామములోని రామేశ్వరాలయములో ఉన్నది. ఈ ఉదయాదిత్యుడు జైనుడు. ధరశేసునామయ్యను బాధపెట్టినవాడు కాబట్టి ఉదయారవనీశు డితడయిఉంటాడేమో. ఈతనిశాసనపురాతి నెక్కడినుంచియో తెచ్చి తాడిపత్రిఆలయములో చేర్చిఉంటారని హుల్ట్ష్‌పండితు

డన్నాడు. ఉదయాశావనీశుడు పానుగంటిప్రభు వని పండితారాధ్య చరిత్రము చెప్పుతున్నది. పానుగల్లుల ఒకటి చిత్తూరుజిల్లాలో ఉన్నది. ఒకటి ధార్వారుజిల్లాలో కర్ణాటకదేశములో ఉన్నది. ఇది చాలా ప్రసిద్ధమైన స్థలము. హొయ్సళరాజులలో అనేకు లిక్కడికోటను పట్టుకొన్నవారుగా వర్ణించుకొన్నారు. పండితారాధ్యచరిత్రములోని పానుగల్లు అమరారామమునుంచి పండితరాధ్యుడు బయలుదేరిఇ(ని?)రు *గుడుముల గ్రామములోవిడిసి,అక్కడనుంచి కల్యాణకటకమునకు పోతూ ఉన్నదారిలో ఉన్నది. కాబట్టి సోమనాథుడు చెప్పిన పానుగల్లిదే అయిఉంటుంది. పానుగంటి నేలినవారిలో ఉదయచోడుడు లేక చోడోదయుడు అనేరాజు శక. ౧౦౮౫ (క్రీ. శ. ౧౧౬౭) ప్రాంతపు వాడుండినట్లు కీ. శే. కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు జడచర్లశాసనమును అనుమకొండశాసనమును తమ శివతత్త్వసారపీఠికలో ఉదాహరించినారు.

ఇక చరిత్రపురుషులయి ఉంటారేమో అని సందేహము పుట్టించే చాలాపేర్లు బసవపురాణపండితారాధ్యచరిత్రములలో కనబడుతున్నవి.

(౧) అజగన్న (ప. (౨)౫౧౬); అజగవు (ప. (౧) ౧౪౩); అజగమదేవయ్య (ప. (౨) ౩౭౬);

బనవాసినేలిన కదంబవంశపురాజులలో అజవర్మ ఒకడున్నాడు. ఇతడు ౫౫౦-౬౫ సంవత్సరములమధ్య రాజుగా ఉన్న కృష్ణవర్మ కొడుకు.

(౨) అజ్జదాసయ్య (ప (౨) ౨౧౪); ఆజ్జిదాసయ్య (ప(౨)౯౨)
నిజామురాష్ట్రములోని ఎరంబరిగె (నేటియెల్బర్గా)లో రాజ్యము చేసిన సిందరాజులలో 'దాస'నాము డొకడున్నాడు. ఇతడు ౧౧౦౦ ప్రాంతమున రాజ్యపాలనము చేసిన, పశ్చిమచాలుక్యుల సామంతు డయిన మొదటి ఆచుగికి తమ్ముడు.

(3) అక్కవ్వ (బ. ౨33; ప. (౨) 3౭౮):

మైసూరురాష్ట్రములోని శివమొగ్గజిల్లాలోని పత్తిపొంబుచ్చ (నేటి హుమ్చ)లో రాజ్యముచేసిన సాంతరరాజులలో 'రాయ' అనే రాజు (౯౫౦ సం.) భార్య 'అక్క'.

(౪) అంగరాయుడు: ప. (౨) ౯౦:

బొంబాయిరాజధానిలోని సౌందత్తి రాజధానిగా పాలనము, చేసిన రట్టరాజులలో 'అంకరాజు' ౧౦౪౮ సం॥రమువాడున్నాడు.

(౫) అదిభర్త: బ. ౧3౬; ప. (౨) ౮౪:

ఇతఁడధిరాజేంద్రదేవుఁడై ఉంటాడు. ఇతఁడు వీరరాజేంద్ర చోళుని కొడుకు. పశ్చిమచాలుక్యరాజయిన ఆరోవిక్రమాదిత్యునికి బావ.

(౬) అణువమూర్తి: బ. ౪౫; ప. (౧) ౧3౮, ౪౦౦; ఎణువమూర్తి బ. ౧3౪:

పశ్చిమచాలుక్యరాజయిన రెండోజగదేకమల్లుని (౧౧3౮-౫౦) కాలములో వీరపాండ్యదేవుని సేనానాయకుఁడయిన వీరపాండ్య-అణుక-పల్లవరాయ డొకఁడున్నాడు.

(౭) అన్నబెరసి: ప. (౨) ౮౫:

అనంతపురముజిల్లాలో ౯3౬ సంవత్సరప్రాంతమున అన్నయ్య అనే ఒకనొళంబరాజు రాజ్యముచేసినాడు. ఇతఁడు రాష్ట్రకూటరాజయిన మూడోకృష్ణునితో పోరి ౯౪౦ సం॥రములో ఓడిపోయినాడు.

(౮) అమరనీతి: ప (౨) ౮3:

చెంగల్పట్టుజిల్లా, సైదాపేటతాలూకా, తిరువొట్రియూరిలోని అధిపురీశ్వరాలయములోని ఒకశాసనములో గంగపల్లవవంశజు

డయిన కో-విజయకంప విక్రమవర్మ కాలములో పల్లవదియరైయన్ అనే అపరనామముగల కంజరన్ - అమరనీది అనే శివయోగి దీప ములకునూగాను బంగారము దానముచేసినట్లున్నది. ఇతడు తమిళ పెరియ పురాణములో చెప్పబడిన అమరనీది అనే శివభక్తుడై ఉంటాడు.

(౯) అమరసింహుడు: ప (1) ౬౧౫:

సుప్రసిద్ధ నిఘంటుకారుడు. కాళిదాసుకు సమకాలికు డంటారు గాని, ఇతడు పదకొండో శతాబ్దమువా డని విమర్శకు లభిప్రాయపడుతున్నారు.

(౧౦) ఆముగిదేవుడు; చిక్కలముగిదేవుడు: ప. (౨) ౮౭:

కాలచూరివంశమువాడు. మొదటి బిజ్జలుని తమ్ముడయిన 'రాజ' లేక 'రాజులు'ని తమ్మునికొడుకు. ౧౧౦౦ సం॥రము ప్రాంతమువాడు.

(౧౧) అరియమ: ప (౨) ౫౬; అరియమరాజయ్య:

ప (౨) ౯౧; అరియమరాజు. బ. ౧౨౭, ౧౯౬, ౧౯౭;
ప. (౧) ౫౪౩, ప (౨) ౧౪౬, ౩౪౭:

ఇతడు 'ఎరెయంగ' అయియుండవచ్చును. ఇతడు హొయ్సళ రాజయిన మొదటి బల్లాళుని(౧౧౦౦-౬?) తంత్రి. రాజ్యము చేయలేదు.

(౧౨) అల్లడదేవి ప (౨) ౩౭౮:

సాంతరరాజయిన కామదేవుని కూతురు. గంగవంశరాజయిన హొన్నయ్యను పెండ్లాడినది. ఈమె పేరు అళియాదేవి.

(౧౩) అహుతిమల్లిదేవయ్య: ప (౨) ౨౨౬:

ఇత డాహవమల్లుడై (౧౦౪౨-౧౦౮౮) ఉంటాడు. ఇతడు దీర్ఘజ్వరముతో బాధపడి, గొప్పశైవభక్తుడై తుంగభద్రలో పడి ప్రాణత్యాగము చేసినాడు.

(౧౪) ఇచ్ఛపంట సోయ్దేవుడు: ప (౧) ౨౩౩ :

బనవాసి ౧౨౦౦౦ లకు రాజయి 'హంగల్' లేక పానుగల్లు రాజధానిగాగల కదంబరాజు సోయిదేవుడు కాలచూరి బిజ్జలునికి సామంతుడు. ఇతని శాసనములు ౧౧౬౦ ప్రాంతములో ఉన్నవి.

కాలచూరి రాజయిన సోమేశ్వరునికి సోయిదేవుడని కూడా పేరు. ఇతనిశాసనములు ౧౧౭౨ ప్రాంతములో ఉన్నవి.

సోమేశ్వరుడనే పేరుగల రాజులు పశ్చిమచాళుక్యులలోను, హొయ్సళులలోనుకూడా ఉన్నారు.

(౧౫) ఇడువమూరదేవుడు ప (౧) ౭౬; ఇడుమూరడను చోడనృపతి: ప (౧) ౫౯౭ :

'ఇడుమూర' అనేమాట 'ఇరుమడి' అనేదానికి తెనుగులో కలిగిన రూపమై ఉంటుంది. రాజేంద్రచోళదేవుడు (౧౦౫౫) తన పినతండ్రి అయిన గంగైకొండ చోళునికి ఇరుమడిచోడ బిరుదము నిచ్చినాడు.

ఇట్లే తనతమ్ముఁడయిన ముమ్మడిచోళునికి చోళకొండ డని, ఉరైయూరు లేక కోళిరా జయిన వీరచోళునికి కరికాళచోళు డని, మదురాంతకునికి చోళగంగు డని బిరుదముల నిచ్చినాడు.

(౧౬) ఉడుతడి మహాదేవి: ప (౨) ౭౭ :

ఈమె పిరుదిమహాదేవియర్ అనే నామాంతరము గల 'ఉరుత్తి రక్-అరుమొళి' అయి ఉంటుంది. ఈమె మొదటి రాజరాజదేవుని రాణి. (౯౮౫-౧౦౧౩.)

(౧౭) ఉద్భటుడు : ప (౨) ౭౭, ౨౧౬ ;

ఇంచుమించు తొమ్మిదో శతాబ్దములో అలంకార గ్రంథములను,

కుమారసంభవమును సంస్కృతమున రచించిన ఉద్భటు డొక డున్నాడు.

(౧౮) ఉరగరాయుడు : ప (౨) ౯౧:

ఇతడు ఉఱైయూర్-వోళుడై ఉంటాడు. ఇతనికి కూరా శ్వార్ కట్టిక్కేవన్ అని మరి ఒకపేరు. ఇతని కూతురున్ను, రాజరాజ పట్టె పిద్దరసు భార్యయున్ను అయిన ఇరుమడి శ్రీయాదేవి మహాదో కుళోత్తుంగుని రాజ్యప్రముఖ్యాబ్దో సం|| రములో ఇచ్చిన దానపు శాసనము నెల్లూరు జిల్లా, గూడూరు తాలూకా, రెడ్డిపాలెము-పాంత్రం గములో ఉన్నవి.

(౧౯) ఏకాంతరామయ్య : ప (౧) ౨౩౧, ౫౯౧; ప (౨) ౫౬, ౯౨, ౨౧౫,—

బొంబాయిరాజధాని, ధార్వారుజిల్లా, అబ్బలూరు గ్రామము లోని ౧౨౦౦ సం|| ర ప్రాంతమునాటి శాసనములో ఏకాంత రామయ్యకును జైనులకును గలిగిన సంఘర్షణమును, దానిలో రామయ్య తన తలను కోసుకొని ఏడోనాడు తిరిగి తలతో సజీవుడయి తన ప్రతిజ్ఞను నిర్వహించుకొన్న విషయమును చెప్పబడినది.

(౨౦) ఏణాదినాథుడు : ప (౧) ౧౪౩, ౫౧౯; ప (౨) ౮౩, ౩౪౭; బ. ౪౬, ౧౨౨, ౧౩౭ :

'ఏణాది మేక్కాడైయన్ పెరియనాయన్' లేక 'ప్రాత్తపి రాయన్' అనేవాడు సుందరపాండ్యదేవుని పుణ్యముకోసము చేసిన దానము చెంగల్పట్టుజిల్లా, సైదాపేటతాలూకా, తిరువొత్రియూ రిలో ఉన్నది.

(౨౧) కన్నరసి : ప (౨) ౮౬ :

మొదటి బిజ్జలుని తమ్ముడయిన రాజలుని కొడుకు 'కన్నర'.

(౨౨) కాళివెట్టి: ప (౨) ౧౧౪-౯:

నొళంబాధిరాజు క్రిందసామంతుడు. తలకాడును జయించినాడు. ఇతనికిని రాష్ట్రకూట రాజయిన బల్లహనామముగల మూడో గోవిందునికిని యుద్ధము జరిగినది.

(౨౩) కాచిరాజయ్య: ప (౨) ౭౬.

ఇతడు పాండ్యరాజు (౬౪౫ సం॥రము) అరికేసరి-పరాంకుశ-మారవర్మకు తండ్రి అయిన కోచ్చడైయన్ అయివుంటాడు.

(౨౪) కాళవ: ప (౨) ౭౪; కాళవ్వ. ప (౧) ౨౧౧, ౨౧౫; ప (౨) ౭౩, ౧౯౩; కుడుబెకాళవ్వ. ప (౧) ౨౧౩, ౨౩౨; సురజకాళవ్వ. బ. ౫౯, ౨౨౪, ౨౩౩.

హొయ్సళరాజయిన వినయాదిత్యుని (౧౦౪౦-౧౧౦౦) భార్య 'కెలయబ్బె' ఒకతె ఉన్నది.

(౨౫) కూనపాండ్యుడు: ప (౧) ౫౯౪.

ఇతడు చారిత్రికపురుషుడు కాడని కొంతమంది అంటారు. కాని, ఇతని పేరుగల ఒకనాణెము దొరకినది. అరికేసరి-పరాంకుశ-మారవర్మయే (సుమారు ౭౦౦ సం॥రము) ఇతడని నీలకంఠశాస్త్రిగారన్నారు. ఇతడు తిరుజ్ఞానసంబందన్, శిరుత్తొండన్ అనే శైవభక్తులకు సమకాలికుడు.

(౨౬) కొండగుడికేశిరాజు:

ప (౧) ౨౩౩, ౨౫౫; ప (౨) ౧౦; ఇతడొక కన్నడకవి, శైవభక్తుడు. షడక్షరకంద, కొండగూలికేశిరాజయ్య వచనగళు అనే కన్నడగ్రంథములను వ్రాసినాడనిన్ని, ౧౧౬౦ ప్రాంతమువాడనిన్ని కర్ణాటకకవిచరిత్రకారులు చెప్పుతున్నారు. మైసూరురాజ్యములోని

శికారపురజిల్లా ౧౯౯,౧౩౩ శాసనముల ప్రకారము ఈతడు బిజ్జలుని వద్ద దండనాయకుడై ప్రసిద్ధిపొందినట్లు తెలియవస్తున్నది కాని. ఈవిషయ మాశాసనములో జనశ్రుతిగామాత్రము వివరింపబడి ఉన్నది.

(౨౭) గుగ్గులు కళియూరు: ప (౧) ౩౯౯; దీపదకళియూరు ప (౧) ౪౦౦; హావినహాల్లి కల్లిదేవయ్య: ప (౨) ౧౪౨; చెంగల్పట్టు జిల్లా, సైదాపేట తాలూకా, తిరువొత్రియూరిలోని ఒకశాసనములో చోళరాజయిన త్రిభువనచక్రవర్తిరాజాధిరాజదేవుని కాలములో కళియన్-తండై-తిరునట్టపెరుమాళ్ (విక్కిరమ-శోళ-పదువూర్నాడాళ్వాన్) అనేవాడు ఆదిపురీశ్వరాలయమునకు కావలివాడుగా ఉండి, ఆలయమున కొకదానము చేసినట్లున్నది.

(౨౮) గొగ్గయ్య: బ. ౨౨౭; ప (౨) ౩౭౫.

మైసూరులోని పత్తిపొంబుచ్చ (నేటిహుమ్చ) రాజధానిగా రాజ్యముచేసిన సాంతరరాజులలో గొగ్గిగ లేక గొగ్గియ అనేవాడున్నాడు. ఇతడు రెండో తైలపుని (౧౦౭౭) తమ్ముడు.

(౨౯) గుండచక్రవర్తి: ప (౨) ౯౦; గుండయ్య. ప (౧) ౨౮౦; కుమ్మరగుండయ్య: బ. ౪౫-౬, ౬౮, ౧౨౦, ౧౩౯, ౨౦౫, ౨౨౫; గుండయ్యప్రభువు: ప (౨) ౧౦; గుద్దయ్య: ప(౨) ౯౩:

సాళువవంశములో ముగ్గురు గుండరాజు లున్నారు. కాని, వారికిని పైపురుషులకున్నూ సంబంధము లేదు. తూర్పు గాంగులలో ఇద్దరు గుండమరాజు లున్నారు. వీరిలో మొదటివాడు ౯౫౧ నుంచి ౯౫౮ వరకున్నూ, రెండోవాడు, ౧౧౦౧ నుంచి ౧౦౧౯ వరకున్నూ రాజ్యము చేసినారు. కాని, వీ రిద్దరున్నూ అంత ప్రసిద్ధులు

కారు ఒకవేళ పండితారాధ్యచరిత్రములో పేర్కొనబడ్డకుండ చక్రవర్తి పై రెండో సుండనురాజై ఉంటే ఉండ వచ్చును. ఇతని తమ్ముడయిన అగోమనుకామార్ణవుడు హైదుంబవంశపు రాజకుమారి అయిన వినయామహాదేవిని పెండ్లాడినాడు.

౮౮౮ నుండి ౯౧౮ వరకు గలకాలములో రాష్ట్రకూటుల దండనాయకు డయిన గుండయ్య ఒక డున్నాడు. ఇతనిని చాళుక్య భీముడు యుద్ధములో చంపినాడు.

(౩౦) గుడ్డలదేవి: బ. ౨౨౩; గుడ్డవ: ప (౨) ౫౬, ౮౬, ౩౯౯, గుడ్డవ్వ: ప (౧) ౧౪౯, ౧౫౦; ప (౨) ౨౯౬; బ.౬౨, ౧౯౫, ౨౨౩-౫:

సుండాంబిక వెలనాటి చోడవంశమువాడయి, తూర్పు చాలుక్య రాజయిన మొదటి రాజరాజుకు దండనాయకుడుగా ఉండిన నన్ని భార్య ఒకతె ఉన్నది. మొదటి రాజేంద్రచోడుని (౧౧౧౫-౩౦) భార్య పేరు కూడా సుండాంబిక. సుడ్డవ్వ ఈమెయే అయిఉంటుంది.

(౩౧) గోయిదేవయ్య: ప (౨) ౯౩; (బండరువ్రు) గోవింద ప్రెగడ: ప (౨) ౧౪౯, ౧౮౦, ౧౮౨, గోవిందభట్టారకుడు: జ. ౧౪౧; ప (౧) ౨౩౫, ప (౨) ౮౪, ౨౧౪:

రాయసాంతర బిరుదము గల గోయిందు (౧౦౯౬) మూడో తైలపుని తమ్ము డున్నాడు.

రాష్ట్రకూటరాజయిన మూడో గోవిందుడు సుప్రసిద్ధుడు.

(౩౨) చట్టయ్యగారు: ప (౨) ౯౧:

బళ్లారిజిల్లా హడగల్లితాలూకాలోని హరాలలు అనేగ్రామము లోని ఒకశాసనములో చాలుక్యవిక్రమసం॥ ౨ రములో చట్టియయ్య అనేవాడు దేవాలయమునకు దానముచేసినట్లున్నది.

అదేతాల్లూకా మోరిగెరిగ్రామములో శక సం. ౯౬౭ (క్రీ. శ. ౧౦౪౫) నాటి పశ్చిమ చాలుక్యరాజు మొదటి సోమేశ్వరుని శాసనములో సామంతిగరుడుని సామంతరాజయిన చట్టరసులేక ఘట్టియరసు అనేవాడు దేవాలయమునకు దానములు చేసినట్లున్నది.

(33) చాదలదేవి: బ. ౨౩౩; ప (౨) ౮౯,౪౬౧:

మొదటి బల్లాలుని (౧౧౦౦-౬) భార్య 'నవలాదేవి' అనే పేరి కిది తెనుగురూపమేమో!

(34) చామయ్య: బ. ౨౩౭; ప (౧) ౨౫౫, ౪౫౯, ౫౧౬.

సైజామురాజ్యములోని ఎరంబరిగె (నేటియెల్బర్గా) రాజధానిగనేలిన సిందరాజవంశములోనివాడు. ఆచుగి తమ్ముడు. ౧౧౦౦ ప్రాంతమువాడు. 'చావ' అని యితని పేరు.

(35) చాళుక్య భీమయ్య: ప (౨) ౯౧:

పశ్చిమచాళుక్యరాజులలో ౮౫౦ సం॥ర ప్రాంతములవాడు రెండో భీము డున్నాడు. తూర్పుచాలుక్యులలో ముగ్గురు భీములున్నారు. మొదటితూర్పు చాలుక్యభీములలో ఒకడు ౮౮౮ నుంచి ౮౧౮ వరకు రాజ్యముచేసినాడు. ఇతనికి 'ద్రోహార్జున' అనేది బిరుదము. ఇతనినే రెండో భీము డంటారు. మరొక్క భీముడు మొదటి అమ్మరాజుకొడుకు, ౯౩౬-౭ సం॥ రములో ఎనిమిదినెలలుమాత్రము రాజ్యముచేసినాడు. సోమనాథుడు పేర్కొన్న చాళుక్య భీమయ్య ఇతడే అయిఉంటాడు.

దేవరసు: ప (౨) ౮౫, ౯౩:

(36) సైజామురాజ్యములోని ఎరంబరగె (నేటి యెల్బర్గా)లో రాజ్యముచేసిన సిందవంశమువాడయిన 'దామ' లేక 'దావ' అనే పేరుగలవా డితడే అయిఉంటాడు.. ఇతడు సుమారు ౧౧౨౦ ప్రాంతమువాడు.

(౩౭) నాకయ్య: ప (౨) ౮౮–

ఎరంబరగెలో రాజ్యముచేసిన సిందవంశమువాడు. ఇతనిపేరు 'నాక'; ౧౧౨౦ ప్రాంతమువాడు.

(౩౮) నిమ్మవ్వ: ప (౧) ౧౩౯, ౨౮౬, ౪౫౯, ౪౭౩; ప (౨) ౯౮, ౩౭౮.

విరాటదేశములోని తలైగ్రామవాసి అయిన ఇండళదేవుని భార్య నింబలాదేవి పరకేసరివర్మ మొదటి రాజేంద్రచోళదేవుని రాజ్యకాలములో (౧౩ సంవత్సరము) చెంగల్పట్టుజిల్లా, సైదాపేట తాలూకా, తిరువొట్రియూరిలోని ఆదిపురీశ్వరాలయములో ఒక దానశాసనము వేయించినది. తలైగ్రామ మనగా ధార్వాడజిల్లాలోని హాంగల్లు లేక పానుగల్లు. నిమ్మవ్వ ఈమెయే అయిఉంటుంది.

(౩౯) నైమలి(నేమద): ప (౨) ౨౧౬–

కాకతీయగణపతిదేవుని చెల్లెలు మైలాళమహాదేవి. ఈమెకు మేలాంబిక అని కూడా పేరున్నది ఈమెయే సోమనాథుడు చెప్పిన మైలి అయితే అతనికాలమును రెండో ప్రతాపరుద్రునికాలము లోనికే తీసుకొని రావలసి ఉంటుందేమో!

(౪౦) పాండ్యనాయుడు: ప (౨) ౮౪–

ఉచ్ఛంగి రాజధానిగా నొళంబవాడిని పరిపాలించిన పాండ్య రాజులలోని వీరపాండ్యుడో (౧౧౬౨), విజయపాండ్యుడో (౧౧౬౩-౧౮౩) అయిఉంటాడు.

(౪౧) బంకిదేవయ్య: ప (౨) ౧౩.

మైసూరురాజ్యము, నగరతాలూకాలో పట్టిపొంబుచ్చ లేక హుమ్మపట్టణములో రాజ్యముచేసిన అళుప (అళ్వ, అళువ) రాజు

లలో బంకిదేవుడొకడు ౧౩౦౩ సంవత్సరమునాటివాడున్నాడు. సోమనాథుడితనికి తాత తాత అయియుంటాడు.

(౪౨) బల్లవరాయుడు ప (౨) ౯౦; బల్లహుడు: బ ౪౬, ౫౧, ౧౦౧, ౧౨౩, ౧౯౧-౨, ౧౯౬, ౯౯౯; ప (౧) ౧౩౭, ౧౭౨; ప (౨) ౫౭, ౧౯౯, ౪౮౨, ౪౭౩, ౫౩౧.—

మూడో రాజేంద్రచోళునికి 'బల్లహా' అని బిరుద మున్నది.

(౪౩) బాచలదేవి: ప (౨) ౯౫, ౩౭౯: బైచలమాయి, ప (౨) ౯౨:

బళ్లారిజిల్లా, హడగల్లి తాలూకా, హిరేహడగలి గ్రామములోని ఒకశాసనములో విక్రమపాండ్యుడు తనభార్య బాచలదేవికిన్ని, కుమార్తె మహాదేవియరసికిన్ని పుణ్యముగా చేసిన దానమును గురించి ఉన్నది. శాసనకాలము శకసం. ౧౦౦౦ (క్రీ. శ. ౧౦౭౮.)

రెండో సోమేశుని భార్య బైచలాదేవి మరి ఒకతె ఉన్నది. ఈమె క్రీ. శ. ౧౦౭౭ సంవత్సరమునాటిది. సోమనాథుడు చెప్పిన బాచలదేవి ఈమె అయియుండును.

(౪౪) ఐజ్జమహాదేవి ప (౨) ౯౭;

నెల్లూరుజిల్లా, వెంకటగిరితాలూకా, చాపలపల్లిగ్రామములో శకసం. ౧౧౭౨ రమునాటి రెండు శాసనములలో యాదవరాయ భుజబలసిద్ధరసు భార్య ఐజ్జదేవి దానము చేసినట్లున్నది.

(౪౫) బొంతాదేవి: ప (౨) ౯౬.—

పశ్చిమచాళుక్యరాజు నాలుగో విక్రమాదిత్యునిభార్య బొంతాదేవి. ఈమె చేదిరాజయిన లక్ష్మణుని కూతురు.

(౪౬) బొప్పలదేవి: ప (౨) ౯౫; బొప్పవ్వ: ప (౨) ౩౭౯:

మొదటి బల్లాళుని భార్యలలో ఒకతె అయిన బొప్పాదేవి ఈమెయే అయియుంటుంది.

(४६) బొప్పయ: ప (౨) ८०, ३६५.—

బళ్లారిజిల్లా, హడగల్లి తాలూకాలోని సోగి గ్రామములోని కల్లేశ్వరాలయములో ధవళచ్ఛత్రాధికారి అయిన బొప్పయదణ్ణాయకుని అనుమతిని కొన్ని దానములు చేయబడినవి. కాలము క్రీ. శ. ౧౧౬౬ సంవత్సరము.

కర్ణాటకశాసనసంపుటము VIII. Sb. ३४६ లో సోయిదేవుని పూర్వులలో బొమ్మరాజు, అతనికొడుకు బొప్పరాజు ఉన్నారు. సోయిదేవుని కూతురు లచహాలాదేవి ఒక బొప్పదేవుని పెండ్లాడినది. సోయిదేవుని శాసనములు ౧౧౬౦ సంవత్సర ప్రాంతములలో కనబడుతున్నవి.

(४७) బ్రహ్మదేవయ్య (కన్నద): ప (౧) ౨३౨; బ్రహ్మదేవయ్య (కిన్నర) ప (౧) ౨३०.—

మైసూరురాజ్యము, పత్తిపొంబుచ్చలో రాజ్యముచేసిన సాంతర ప్రభువులలో ఇద్దరు బర్మ (బమ్మ) దేవు లున్నారు. రెండో బమ్మదేవుడు మొదటివాని అన్న అయిన రెండోశిరుని (బీరుగ) కొడుకు. ఇత డించుమించు ౧౧౦౦ సంవత్సర ప్రాంతములో ఉండేవాడు.

(४८) భల్లట : ప (३) ౧०४.

ఇతడు కాశ్మీరరాజయిన శంకరవర్మ (క్రీ. శ. ७७४-८०३) ఆస్థానములోనివాడు. ఇతనిపేరు మల్లభట్టనిన్ని భట్టమల్ల అనిన్ని కూడా ఉన్నట్లు తెలుస్తున్నది:

(५०) మల్హణ : ప (౧) ३५७; (౨) ४३౨ —

ఇత డేకాలపువాడో తెలియదు. కల్హణ బిల్హణ జల్హణులవలె కాశ్మీరమువాడై ఉంటాడు. ఇతడున్ను క్రీ. శ. పదోశతాబ్దమునకు పూర్వుడే అయియుండవలెను.

(౫౧) మల్లిదేవుడు : ప (౨) ౮౯.

సిందవాడివంశమువాడు. చత్తరసుకొడుకు. ౧౧౫౦ సం॥ ర ప్రాంతమువాడు. ఆదేవంశమువాడొక మల్లిదేవుడున్నాడు. అతని శాసనములు ౧౧౭౪, ౧౧౯౫, ౧౨౦౦టి సం॥రముల నాటివి కన బడుతున్నవి.

(౫౨) మల్లెబొమ్మ, మొల్లెబ్రహ్మయ : ప (౨) ౧౨, ౯౦ ౯౯ :

మైసూరురాజ్యములో ఉత్తరమున నిడుగల్లు రాజధానిగా ఏలిన 'చోళమహారాజు' లున్నారు. వీరు కరికాలచోడుని వంశమువార మని చెప్పుకొన్నారు. వీరి కొరయూరిపురవరాధీశ్వర అని బిరుద మున్నది. పశ్చిమచాలుక్యరాజ్యమును కాలచూరిబిజ్జలుడు నాశనము చేసినప్పుడీ రాజులు స్వతంత్రులయినారు. వీరిలో మల్లిదేవుడనే రాజు శాసనములు ౧౧౬౪, ౧౧౬౯, ౧౧౪౬ సం॥రములనాటివి కనుబడు తున్నవి. ఇతనికొడుకు బ్రహ్మనృపాలుడు లేక బమ్మిదేవుడు. ఇతడే బిజ్జలుని చంపినవాడయి ఉంటాడు.

(౫౩) మాచిదేవ: ప (౧) ౨౪౪, ౨౪౯—

సిందవాడిరాజు. సిందవంశజుడు. రెండో చిత్తరసుకొడుకు ౧౧౩౦ సం॥ర ప్రాంతమువాడు-రాష్ట్రకూటరాజయిన మూడోకృష్ణనికి లోబడి బనవాసినేలిన ఒక మాచియరసున్నాడు. (౯-౩౭.)

(౫౪) మహాదేవి: ప (౧) ౪౬౩; మహాదేవియక్క : ప (౧) ౩౩౭;

మాదేవి: ప (౧) ౪౫౯—

బళ్లారిజిల్లా, హడగల్లితాలూకా, హిరేహడగల్లి గ్రామములోని

భీమేశ్వర - దేమేశ్వరాలయములోని శాసనము, శక ౧౦౭౯ సం॥రము (క్రీ. శ. ౧౧౫౭)లో వీరపాండ్యదేవుని పినతండ్రి విక్రమపాండ్యుని కూతురు మహాదేవియరసి పేర్కొనబడినది.

చిత్తూరుజిల్లా, కాళహస్తితాలూకా, గుడిమల్లంగ్రామములోని పరశురామేశ్వరాలయములోని శాసనము, శక. ౭౨౦ సం॥రము (క్రీ. శ. ౭౯౮) లో బాణరాజయిన విజయాదిత్యమహాబలి బాణరాయని, తల్లి మహాదేవి అడిగాళ్ పేర్కొనబడినది.

సిందవంశస్థుడు రెండో ఆచుగిభార్య మాదేవి (౧౧౨౨) ఒకతె ఉన్నది.

మైసూరురాజ్యములో నొళంబవాడిసేలిన ఉచ్చంగి - పాండ్య రాజులలో ఇరుక్కపాలుని (క్రీ. శ. ౧౦౯౭) కూతురు మహాదేవి హొయ్సలరాజయిన ఎఱెయంగను వివాహమాడినది.

(౫౫) మాదవ్వ: ప (౨) ౩౭౪; మాదాంబ: ప (౧) ౨౦౭.

గుంటూరుజిల్లా, ఒంగోలుతాలూకా, కొప్పోలు గ్రామము లోని భీమేశ్వరాలయములో ఒకరాజు శక ౧౧౪౬ లో తనతల్లి మాదాంబకు పుణ్యముగా దానముచేసినట్లున్నది.

(౫౬) మారయ్య:

పశ్చిమగంగరాజు మూడో మారసింహుడు (౯౬౧-౭౪) ఇతడు జైనుడు. ౯౭౪ సంవత్సరములో ఇతడు సల్లేఖనముచేసి అర్హంతులలో చేరినాడు.

(౫౭) మైళిగ: ప (౨) ౭౫

కాలచురివంశస్థుడు, రెండో బల్లాళుని తమ్ముడయిన మైలుగిదేవు ఇతడై ఉంటాడు.

(౫౮) రాచమల్లి: ప (౨) ౯౩—

ఇతడు సిందవాడినేలిన సిందరాజులలోని రెండో రాచమల్లుడై ౧౧౭౩, ౧౧౮౧ ఉంటాడు.

౮౭౭-౭౮ ప్రాంతమువాడు గంగరాజు రాచమల్లుడు, ౯౦౪ లో రేమియవద్ద యుద్ధముచేసిన గంగరాజు మరొక రాచ మల్లుడున్నాడు.

౧౧౩౮ ప్రాంతములో సిందరాజయిన ఒకరాచమల్లుడు ఉన్నాడు. పశ్చిమచాళుక్యరాజులలో నలుగురు రాచమల్లులు ఉన్నారు. వీరిలో నాలుగోరాచమల్లుడు ౯౭౪ నుంచి ౧౦౦౪ వరకు రాజ్యముచేసినాడు. ఇతనిమంత్రి చాముండుడు శ్రవణబెళ్గోళలోని గొప్ప జినవిగ్రహమును ప్రతిష్ఠించినాడు.

(౫౯) వెలనాటిచోళ: ప (౧) ౫౦౪; ప (౨) ౧౮, ౫౭.—

ఇతడు రెండో రాజరాజచోళునికి లోబడి వెలనాటినేలిన రెండో రాజేంద్రచోళుడై ఉంటాడు. ౧౧౬౩ నుంచి ౧౧౮౦ వరకు ఇతని శాసనములు కనబడుతున్నవి. ఇతనితరువాత వెలనాటివంశము క్షీణించిపోయినది.

(౬౦) శాంతిదేవయ్య: ప (౨) ౩౭౭.—

ఇతడు సాంతరరాజయిన సాంతెయదేవు (౧౧౮౯) డై ఉంటాడు.

(౬౧) శివకుమారయ్య: ప (౩) ౯౦, ౨౧౬.—

ఇతడు పశ్చిమచాళుక్యరాజయిన రెండో శివమారు (౮౦౫-౧౦) డై ఉంటాడు.

(౬౨) సంకయ్య: ప (౨) ౩౭౫—

కాలచూరివంశపు మొదటి బిజ్జలుని తమ్మునికొడు కొకసం కముఁడున్ను, రెండో బిజ్జలుని (౧౧౫౬-౬౭) కొడు కొకసంకము

దున్న ఉన్నారు. సోమనాథుడు పేర్కొన్న సంకయ్య పైవారిలో రెండోవాడయి ఉండవచ్చును—

(౬౩) సాంతవ్వ: ప (౨) ౩౭౫—

హొయ్సళ రాజయిన మొదటి బల్లాళునితమ్ముడు విష్ణువర్ధనుని (౧౧౦౬–౧౧౪౧)భార్య సాంతలాదేవియే ఈమెయై ఉండవచ్చును–

(౬౪) సింగణమంచి: ప (౨) ౫౩౨—

రెండోబిజ్జలుని కొడుకు సింగణ శాసనములు ౧౧౫౩, ౧౧౮౪ సం॥రములనాటి వున్నవి—

(౬౫) సిరియక: ప (౧) ౨౮, సిరిదేవి: ప (౨) ౩౭౯–

రెండోబిజ్జలుని కూతురు సిరియాదేవి ఎరంబరగెరాజయిన యాదవవంశస్థుడు చాముండుని పెండ్లాడినది—

హుమ్చలో రాజ్యమేలిన సాంతరరాజవంశస్థుడు నన్నిరాజు (౯౨౫) భార్య సిరియాదేవి ఒకతె ఉన్నది.

పొత్తపి రాజధానిగా నేలిన కొట్యకోన శాఖవారైన తెనుగు చోళులలోని కాముని భార్య శ్రీయాదేవి. శాసనము ౧౧౩౭ నాటి దున్నది. ఈమె శాసనములు ౧౧౬౭ వరకు ఉన్నవి.

(౬౬) సోయ్దేవుడు: ప (౧) ౨౩౩—

రెండోబిజ్జలునికొడుకు సోమేశ్వరుడు. ఇతనికి సోయిదేవ, సోయి, రాయమురారి, అనికూడా పేర్లున్నవి. (౧౧౬౭–౭౫) సోమనాథుడు పేర్కొన్నవాడితడై ఉండడు.

రెండో బిజ్జలునికి సామంతుడైన సాంతనృపుని కొడుకు సోయిదేవుడు (౧౧౬౧) హాంగలు (పానుగల్లు) రాజధానిగా రాజ్యము చేసినాడు.

(౬౭) సోమవ్వ: ప (౨) ౩౭౮.—

పశ్చిమచాళుక్య రాజయిన రెండో బూతుగుని కూతురు సోమిదేవి (౯౬౧ ప్రాంతము) ఒకతె ఉన్నది.

పశ్చిమచాలుక్య రాజు మూడో జగదేకమల్లునికి లోబడి నొళంబవాడి నేలిన విజయపాండ్యుని (౧౧౬౩) తల్లి సోవలాదేవి ఒకతె ఉన్నది.

సిందరాజయిన మొదటి రాచమల్లునిభార్య సోవలాదేవి ఒకతె ఉన్నది. (౧౧౪౭.)

(౬౮) హలాయుధుడు: ప (౧) ౬౧౫.—

నిఘంటుకారుడు-రాష్ట్రకూట రాజయిన మూడో కృష్ణుని కాలమువాడు. (౯౪౦-౯౫౬.) ఇత డభిధానరత్నమాలను రచించినాడు-కవిరహస్యమును రచించిన హలాయుధు డితడే అని కొందరును, కాడని కొందరును అంటారు. అభిధానరత్నమాలాకారుడు పదకొండో శతాబ్దాంతమువా డని వీబరు అభిప్రాయము.

(౬౯) సొచవ్వ: ప (౨) ౩౭౮.—

హొయ్సలరాజు జగదేకమల్లబిరుదాంకితు డయిన మొదటి నరసింహుని (౧౧౪౧-౭౩) భార్య ఏచలాదేవి ఒకతె ఉన్నది.

సిందరాజయిన మొదటి రాచమల్లునికి సోమలాదేవివల్ల పుట్టిన ఇరుంగోలుని భార్య ఏచలాదేవి ఒకతె ఉన్నది. (౧౧౬౫ ప్రాంతము.)

(౭౦) హొన్నయ్య: ప (౧) ౩౯౨; ప (౨) ౮౬.—

సాంతరరాజయిన మూడో తైలపుని మనుమరాలు, కామదేవుని కూతురు ఆళియాదేవి గంగవంశపు ప్రభువయిన హొన్నయను పెండ్లాడినది. (౧౧౬౦ ప్రాంతము.)

పైని చెప్పినవారున్ను చారిత్రకపురుషు లని యుంటా రనియే నా అభిప్రాయము. వీరందరున్ను చాలావరకు సుమారు ౧౧౦౦ నుంచి ౧౧౭౦ వరకు ఉన్నవారుగా కనబడుతున్నారు. తొమ్మిదో శతాబ్దమునకు పూర్వమందున్న ఒక్క పేరున్ను పైవాటిలో కానరాదు. సోమనాథుడు తనకు సుమారు నూరు నూటయాభై సంవత్సరముల క్రిందట జరిగిన సంగతులను గురించి తెలుపుతున్నా డని ఇందువల్ల స్పష్ట మవుతున్నది. కాని, జనుల వ్యవహారములో ఆ యా పేళ్ల స్వరూపము కొంతవరకు మారినది. చారిత్రకముగ పౌర్వాపర్యము లేక అన్ని పేళ్లును గుదిగ్రుచ్చబడినవి. అంతమాత్రముచేత అవి చారిత్రకవిషయములు కా వని కొట్టివేయరాదు. సోమనాథుడు శాస్త్రీయమయిన చరిత్రమును వ్రాయ సంకల్పించలేదు. అతడు వ్రాసినది కావ్యము. ఆకావ్యము వీరశైవ వ్యాప్తి కుపకరించవలె నని అతని ఉద్దేశము. అతని కాలమునాటికి సహజముగా ఆయావిషయములగూర్చిన జ్ఞానము విస్తరింపబడుతూ ఉన్నది. మతావేశమువలన ఆయావ్యక్తుల కతిమానుషములు, అద్భుతములు నయిన చర్య లంటగట్టబడినవి. అట్టి అద్భుతములు జరిగి ఉండునా అని నేటి భౌతికచక్షువులతో మనము సందేహించడములో ఆశ్చర్యములేదు. కాని, యిప్పుడుకూడా ఈదేశములో వ్యక్తులను గూర్చిన అద్భుతవృత్తాంతము లెంతశీఘ్రముగా వ్యాపిస్తున్నవో ఆలోచిస్తే, ఆకాలములో జను లాయా అద్భుతకార్యములను సంపూర్ణముగా విశ్వసించి ఉండడములో అబ్బుర మేమిన్ని లేదు.

కాని, ఇంతమంది చారిత్రకవ్యక్తులపేళ్లు మనకు కనబడుతూ ఉండగా, ఆ వ్యక్తుల కందరికిన్ని కేంద్రమం దుండెనని చెప్పబడి ప్రధానపురుషుడైన బసవేశ్వరుడు నిరాకారుడై మనకుచిక్కకుండడమే అద్భుతములలో అద్భుతము. బసవేశ్వరుని పే రుదాహరింపబడిన ఒక్క

శాసనమున్ను కానరాదు. బలదేవదండనాయకుని శాసనముకానరాదు. చెన్నబసవనిగురించిః ఏమిన్ని తెలియదు. పండితారాధ్యుడూ, బెల్దేవి వేమనారాధ్యులు మొదలయిన అనేకశైవభక్తులచరిత్ర తెలియరాదు. వారినిగురించి తెలుసుకొనడానికి తరువాత చాలాకాలమునకు రచింపబడిన వీరశైవగ్రంథములే ప్రమాణములుగా నున్నవి. ఈగ్రంథములు రచింపబడేసరి కాయా పురుషులు పురాణపురుషులై, అనేక మాహాత్మ్యములతో కూడిన కథలలో చేరిపోయినారు. తుద కాపురుషులు నిజమైనవారేనా, ఎప్పుడైనా జీవించిఉన్నారా అన్న సంశయమూ వస్తకు వచ్చినారు. ఒకబసవణదండనాయకుని పేరుగల శాసనము బళ్లారి జిల్లా బళ్లారితాలూకా, ఒగవాయి(వోరవాయి) గ్రామములో ఉన్నది. (ఎపి. రిపోర్టు ౧౯౦౪ సం. ౭౮ రు) అది లిఖింపబడినశిల ఆఊరిలోని చెణకప్పఆలయము గర్భగుడిద్వారమునకు కుడిప్రక్క నిలువబెట్టబడి ఉన్నది. దాని కొకప్రక్క కురుగోడులో రాజ్యముచేస్తూఉన్న సిందవంశస్థుడయిన ఇమ్మడి రాచమల్లుని కాలములో ఆనందసంవత్సరములో ఆ విఘ్నేశ్వరాలయము కట్టబడినట్లు తెలిపే ఒకశిలాశాసనమున్నది. శిలకు వెనుకభాగమున హొయ్సళవీరబల్లాళుని దండనాయకుడయిన బసవణ ఈశ్వరసంవత్సరములో ఒకదానముచేసిన వృత్తాంతము చెప్పబడినది. కురుగోడులో రాజ్యముచేసిన సిందవంశమువారిలో ఇద్దరు రాచమల్లు లున్నారు. ఒకడు 'పిరియ' రాచమల్లుడు. ఇతనిశాసనములు ౧౧౪౧, ౧౧౪౭ సంవత్సరములలోనివి దొరకినవి. రెండో రాచమల్లు డితని మనుమడు, ఇరుంగోళుని కొడుకు; ఇతని శాసనములు ౧౧౭౩, ౧౧౮౧ సం॥రములవాటి వున్నవి. శిలవెనుకనున్న శాసనములోని వీరబల్లాళు డెవడై ఉంటాడు? హొయ్సళవంశస్థులు ముగ్గురుబల్లాళు లున్నారు. వీరిలో మూడోవాడు ౧౨౯౨ సం॥రములో పట్టాభిషిక్తుడై ౧౩౪౨ సం॥రములో మర

ణించినాడు. శాసనములోని వీరబల్లాళుడితడయితే శాసనములోని బసవణదండనాయకుడు బసవేశ్వరుడు కాజాలడు. మొదటి బల్లాళుడు ౧౧౦౦-౧౧౦౬ సం॥రములమధ్య రాజ్యముచేసినాడు. ఇతడు దోరసముద్రమనేపేరుగల హళేబీడు రాజధానిగా ఏలిన మైసూరురాజ్యమును విడిచి బళ్లారివరకు జయించినట్లు కానరాదు. ఇక రెండో బల్లాళుడు ౧౧౭౩ సం॥రములో పట్టాభిషిక్తుడయినాడు, ౧౨౨౦ సం॥రప్రాంతములలో చనిపోయినాడు. ౧౧౮౩ సం॥రములో కాలచురి రాజ్యములోని కొన్ని ప్రదేశములను జయించినాడు. శాసనములోని బల్లాళుడు మొదటి బల్లాళుడయితే రెండోబిజ్జళుని దండనాయకుడని చెప్పబడే బసవేశ్వరునికాలమువాడు కాడు. రెండో బల్లాళుడయితే బళ్లారిమండల మాకాలములో బిజ్జలుని రాజ్యములో ఉండేదా అనేప్రశ్న కలుగుతుంది. బళ్లారి గెజటీరును వ్రాసినవారు బళ్లారిలోని కోటను కాలచురి బిజ్జలుడు కట్టించినాడని వ్రాసినారు. కాలచురిరాజయిన శంఖవర్మ కాలములో శక ౧౦౯౯ (క్రీ. శ. ౧౧౭౭) హేమలంబసంవత్సరములో సింహవంశస్థుడయిన రాచమల్లుడు చేసిన దానశాసన మొకటి బళ్లారితాలూకా కురుగోడుగ్రామములో ఉన్నది. రెండో బిజ్జలుని కొడుకయిన సంకమరాజుకు 'శంఖవర్ణ' అనికూడా పేరున్నదికాని 'శంఖవర్మ' అని పేరులేదు– అది శాసనలేఖకుని తప్పయి ఉంటుంది- రాచమల్లుడు సంకముని అన్న అయిన సోయిదేవుడు సోయి, రాయమురారి,అనేపేళ్లుగల సోమేశ్వరుని (౧౧౬౭–౭౫) కి సామంతరాజుగా ఉండేవాడని తెలుస్తున్నది. అతడు సంకముని (౧౧౭౫–౧౧౮౦) క్రిందకూడా సామంతుడై ఉన్నాడని పైశాసనము తెలుపుతున్నది. రాచమల్లుని శాసనము ౧౧౭౭ లోనిది ఉన్నదికాబట్టి ౧౧౭౩లో రాజ్యమునకువచ్చిన రెండో వీరబల్లాళుడు రాచమల్లుని జయించి బళ్లారి మండలములో

హొయ్సళరాజ్యమును స్థాపించి ఉంటాడని అనుకోవలెను. అయితే, బసవేశ్వరుడు బిజ్జలునివద్ద కనతికాలములోనే లింగైక్యము పొందినాడు కాబట్టిన్ని, బిజ్జలుడు ౧౧౬౭లో చనిపోయినాడు కాబట్టిన్ని, బసవేశ్వరుడు ౧౧౬౮ లో లింగైక్యము పొంది ఉంటాడని చరిత్రకారు లంటున్నారు. పై ఒరువాయిశాసనములోని బసవణదండనాయకుడు బసవేశ్వరుడే అని మనమనుకొంటే బసవేశ్వరుడు ౧౧౬౮ లో లింగైక్యమును పొందలేదనిన్ని, హొయ్సళరాజులవద్ద చేరి కాలచురివంశనాశనమునకు తోడ్పడినాడనిన్ని నిశ్చయించ వచ్చును. బసవేశ్వరుడు లింగైక్యము నొందిన కాలము ౧౨౧౭ నకు తరువాతనయి ఉంటుంది. బసవేశ్వరుడు బిజ్జలుని కొడుకయిన సోమేశ్వరునికి భయపడి పారిపోయి కొంతకాలమువరకు ప్రచ్ఛన్నముగా ఉండడముచేత అతడు చనిపోయినాడన్న వదంతి కాలచురిరాజ్యములో ప్రబలి ఉంటుంది. కాని, బసవేశ్వరుడు కాలచురిరాజ్యము సంపూర్ణముగా నశించినతరువాత మరి 33 ఏండ్లు బ్రతికి ఉన్నాడని చెప్పవచ్చును. కాలచురిరాజులలో కడపటివాడు సింగణుడు. ఇతని తుదిశాసనము ౧౧౮౪ సంవత్సరములోనిదున్నది. ఆ తరువాత బిజ్జలుని వంశముపేరు వినబడదు.

బసవేశ్వరుడు బిజ్జలుని కొలువున చేరేసరికి ౨౫-౩౦ సంవత్సరముల వయసువాడయితే అతడు లింగైక్యమందేసరికి ౭౫ సంవత్సరముల వృద్ధయి ఉంటాడు. బసవడు బిజ్జలుని మంత్రిగా ఉన్నప్పుడు పిన్నవయసువాడే అని చెప్పడానికి బసవపురాణములోని (పుట. ౧౫౫.)

"శివభక్తుఁ డని విశ్వసించుట యెల్ల
వఱిలిపాలుగఁ జేసెఁ, జెఱుతవాఁ డనక
యఱలేక మన్నించు టంతయుఁ గంటి"

అని బిజ్జలు డన్న మాటలవల్ల స్పష్టమవుతుంది.

బిజ్జలునికిని బసవేశ్వరునికిని గల సంబంధము బిజ్జలుని శాసనములలో కనబడదు. అంతమాత్రముచేత బిజ్జలుని కొలువులో బసవేశ్వరుడుండెనా అని సందేహింప వీలులేదు. పైశాసనము ప్రకారము బసవణదండనాయకుడు బిజ్జలునికాలమువా డని స్థిర మవుతున్నది. బసవేశ్వరునికి కల్యాణకటకములో సమకాలికులని వీరశైవగ్రంథములన్నీ ఏకకంఠముతో చెప్పుతూఉన్న వ్యక్తులలో అనేకులు చారిత్రక పురుషులే అయిఉంటారని పైని చూపినాను. అయితే, బిజ్జలుని కాలములో బసవనిపేరు ప్రసిద్ధముగా శాసనములలో కనబడకపోవడమునకు కారణ మేమై ఉంటుంది? దానిని తెలుసుకొనడానికి బిజ్జలుని కాలమునాటి చారిత్రక పరిస్థితులను స్మరింపవలెను.

బిజ్జలుని తండ్రి పేర్మాడి పశ్చిమచాళుక్యుడయిన మూడో సోమేశ్వర భూలోకమల్లుని క్రింద బీజాపూరు చుట్టుపట్లప్రదేశమయిన తార్దవాడిసహస్రమునకు మహామండలేశ్వరుడుగా ఉండేవాడు. బిజ్జలుడు తండ్రి అనంతరము మహామండలేశ్వరుడై రెండో జగదేకమల్లునికి (౧౧౩౮–౪౯) లోబడి ప్రఖ్యాతికి వచ్చినాడు. ఆకాలములో హొయ్సళులు గంగవాడి నాక్రమించుకొన్నారు. వారు బనవాసిని నొళంబవాడిని ఆక్రమించుకోజూచినారు. వారి ప్రయత్నములు సాగకుండా ఒకప్రక్క పశ్చిమచాళుక్య చక్రవర్తియున్ను, ఒకప్రక్క అతని మహామండలేశ్వరులున్ను కాచుకోవలసివచ్చినది.

కాని, వీరి అందరికిన్ని చోళుల ఒత్తిడి ఎక్కువ అయినది. ఇట్లుండగా బిజ్జలునికి లోబడి నొళంబవాడి నేలుతూఉన్న పాండ్యరాజులు ప్రబలుతూ వచ్చినారు. ఇట్లా యా వంశములవా రధికారముకోసము పెనుసలాడుతూఉండిన సమయములో బిజ్జలుడు పశ్చిమ

చాళుక్యచక్రవర్తికి బాసటయై నిలిచి, తన శక్తిసామర్థ్యములను చూపి, చాళుక్యసామ్రాజ్యమునకు భంగము కలుగకుండా దక్షిణదేశమును సామ్రాజ్యములో నిలిపినాడు. ఇంతలోగా ఉత్తరమున కాకతీయులు ప్రబలులౌతూ వచ్చినారు. ప్రోలరాజు ౧౧౧౭ లో పశ్చిమచాళుక్యుల నోడించినాడు. వారినుండి ఉపద్రవము కలుగకుండా చేయుడానికి బిజ్జలుడు చక్రవర్తికి సహాయపడినాడు. కాని, సామ్రాజ్యములో అంతఃకలహము లారంభ మయినవి. దేశములోని పరిస్థితులను గమనించి మహామండలేశ్వరులు స్వతంత్రులు కావడమునకు ప్రయత్నిస్తున్నారు. ఇంతలో విక్రమాదిత్యుడు మృతి పొందినాడు. ఇట్టిపరిస్థితులలో దక్షిణమునుంచి హొయ్సళుల ఒత్తిడిని ఉత్తరమునుంచి కాకతీయుల ఒత్తిడిని అరికట్టి సామ్రాజ్యమును సంరక్షించడానికి బిజ్జలుడు తాను చేసిన ప్రయత్నములవల్ల గొప్పప్రసిద్ధిని పొందినాడు. అతని శక్తిసామర్థ్యములను గుర్తించి తక్కిన మహామండలేశ్వరు లతనికి లోబడినారు. సామ్రాజ్యమును సరిగా పాలించడమునకు తగినవాడు లేకపోవడముచేత బిజ్జలుడే చక్రవర్తి పదవి నాక్రమించినాడు. ఇది అన్యాయాక్రమణ మని చరిత్రకారులంటారు కాని, అప్పటి పరిస్థితులలో దేశము ఛిన్నాభిన్నము కాకుండా ఉండడానికి మరొకమార్గము లేకుండాపోయినది. బిజ్జలుడు కాలచురివంశమువాడయినా, చాళుక్యవంశమువాడుగనే బసవపురాణములో చెప్పబడి ఉండడమునుబట్టి చూస్తే అతడు చాళుక్య సామ్రాజ్యము నిలుపవలె ననే ఉద్దేశముతోనే సామ్రాజ్యమునకు పట్టము కట్టుకొన్నాడని తెలుసుకొనవచ్చును.

బిజ్జలుడు చక్రవర్తి కాగానే సామ్రాజ్యకోశము నభివృద్ధి చేయడానికి పూనుకొన్నాడు. ఆకార్యమునకు కశ్యపు డనేవానిని మంత్రిగాను కోశాధ్యక్షునిగాను నియమించినాడు. అతని అనుజ్ఞకు

లోబడి బమ్మరసు బనవాసెనాటిలో మహామండలేశ్వరుడుగా ఉండే వాడు.

కళ్యాపు డైదుగురు కరణములను నియమించినాడు. శ్రీధర నాయకుడు, అచణనాయకుడు, చట్టిమయ్యనాయకుడు, మల్లియణ నాయకుడు, తిక్కమయ్యనాయకుడు అని వారి పేళ్లు. "వీ రైదుగురున్ను బిజ్జలునికి పంచేంద్రియములవలె ఉండేవారు. వీరు దయామయులు, సముద్రగంభీరులు, అసదృశామాత్యకార్యధురీణులు, సింహధైర్యులు, మోసములను కనుగొనడములో అసమానులు, అజాతశత్రులు. తూర్యముల మ్రోతవలె వారికీర్తి దిగంతములకు వ్యాపించినది. వీరందరున్ను అగణ్యపుణ్యశీలులై, నిరుపమాన శివభక్తులై ఉండేవారు," అని ఒక శాసనములో వ్రాయబడి ఉన్నది. (ఎపిగ్రాఫియా కర్నాటికా, ఏడో సంపుటము, షికార్‌పూరు శాసనము నం ౭ ౮) బిజ్జలుడు బళగాంవెలో విడిసిఉండగా కళ్యపనాయకుని కోరికపైని గౌతమాచార్యుని శిష్యుడయిన వామశక్తిమునీశ్వరాచార్యు డధ్యక్షుడుగా ఉన్న దక్షిణకేదారేశ్వరాలయమునకు చేరిన మఠమునకు చాలా దానములు చేసినట్లు ఆశాసనమే చెప్పుతున్నది.

బిజ్జలుని కోశాధ్యక్షుడు బండారు బసవన్న అని వీరశైవగ్రంథములు చెప్పుతున్నవి. బసవన్న శైవభక్తుల కెంతధనము పంచిపెట్టినా కోశాగారము నిండుగా ఉండేదనిన్ని, తనమీద ఎంత రెంత చెప్పినా, తన మహిమచేత కోశమున కట్టిలోపమును కలుగకుండా రాజుకు బసవన్న చూపుతూఉండేవా డనిన్ని గ్రంథము లన్నీ చెప్పుతున్నవి. కళ్యపుడే బసవేశ్వరుడై ఉంటాడా అని సందేహము కలుగుతున్నది. అయితే అయిఉండవచ్చును.

ఎపిగ్రాఫియా ఇండికా, అయిదో సంపుటము (౧౮౯౮-౯౯) లో బొంబాయిరాజధాని, బిజాపూరు జిల్లాలో బసవనిజన్మస్థల మని

శైవగ్రంథములలో చెప్పే బాగేవాడికి వాయవ్యముగా పదకొండు మైళ్లదూరములో ఉన్న మనగోలిఅనే గ్రామములోని ఒకగోడలో చేర్చ బడిన శాసనము గల ఒక శిల ఉన్నది. అది బిజ్జలుని రాజ్యకాల ములో ఆరోసంవత్సరము క్రీ. శ. ౧౧౬౧ సంllరమునాటిది. దానిలో బసవడు లేక బసవయ్య అనేవాడా దేవాలయమును కట్టిం చినవాడని ఉన్నది. దానిలోనే మాదిరాజనేవాడా గ్రామమునకు మహాప్రభువని కూడా చెప్పబడిఉన్నది. దానిలో ఆలయనిర్మాత అయిన బసవని గురించి ఉన్న వృత్తాంత మిది:—మనిగవల్లి ఏనూరి లో కశ్యపగోత్రాబ్ధి చంద్రు డయిన గోవర్ధను డుండేవాడు. అతని కొడుకు రేవదాసు. రేవదాసుకు నలుగురు కొడుకులు. వారిలో కడపటివాడు మహాప్రఖ్యాతి వహించిన చంద్రముడు. అతని కొడుకు బసవడు. అతడు సాటిలేని మహేశ్వరభక్తుడు. ఆ బసవ భాస్కరునివల్ల మనిగవల్లిలోని ఏనూరు బ్రాహ్మణుల హృదయాబ్జము లును వికసించినవి. ప్రపంచ మంతా అతనికి 'తండ్రీ' అని ఫాల ములమీద దోసిలొగ్గి నమస్కరించడముచేత అతడు లోకపిత అయి నాడు. "మూడు వేదముల సార మితడే; అవ్యంతరహితు డితడే; జ్యోతిర్లింగస్వరూపు డితడే" అని అందరున్ను జయపెట్టుతూ ఉండగా అతడు మనిగవల్లికి కీర్తిప్రతిష్ఠలను తెచ్చినాడు ;—అని.

ఇక ఆ శాసనములోనే మాదిరాజునుగురించిన వృత్తాంత మిది:- చాలుక్యరాజయిన తైలుని (రెండో తైలపుడు) వంశములో మాధ వుడు పుట్టినాడు. అతడు మనిగవల్లి గ్రామమునకు మహాప్రభువు, ప్రఖ్యాత హారీతగోత్రమునకు విష్ణువుకంటివాడు,—అని. ఈ మాధ వుడే శాసనములో మాదిరాజనికూడా పేర్కొనబడినాడు.

ఈ శాసనము బసవనికాలమునాటిది కాబట్టి విశ్వాసపాత్ర మని చెప్పవలెను. కాని, బసవనిది కాశ్యపగోత్ర మనిన్ని, అతని

తండ్రి మాదిరాజుది హారీతగోత్ర మనిన్ని ఉన్నది. బసవడు మాది రాజుకొడుకు కాడు; చంద్రమసుని కొడుకు. 'మరొక్క-చిక్క- బసవడు బ్రాహ్మణమతమును ధిక్కరించినా డని వీరశైవపురాణములు చెప్పతూఉంటే ఈశాసనము మనిగవల్లిలోని ఏనూర్గురు బ్రాహ్మణుల హృదయాబ్జములకున్ను అతడు సూర్యునివలె ఉన్నాడని చెప్పు తున్నది.

పైశాసనములోని విషయములే సత్యములు కావచ్చును. రాను రాను జనశ్రుతిలో తార్మారులు కలిగిఉండవచ్చును. మనిగోలి శాసనము లోని కాశ్యపగోత్రుడైన బసవడు షికార్ పూరు శాసనములో కశ్యపు డని వ్యవహరింపబడ్డాడని నా అభిప్రాయము. జనశ్రుతిలో మనిగవల్లి మహాప్రభువైన మాదిరాజు బసవనికి తండ్రి అయినాడు. షికారు పూరుశాసనములోని 'బెళగావె' గ్రామమే 'బెలిదేవి' గాను, వీర శైవగాథలలో మారి ఉండవచ్చు నని అనుకొనడానికి అవకాశ మున్నది. కశ్యపుడు (బసవేశ్వరుడు) నియమించిన అయిదుగురు కరణములలోను ఇద్దరి పేర్లుకూడా బసవని సమకాలికులుగా వీరశైవ గ్రంథములలో చెప్పబడ్డ ఇద్దరు శైవభక్తులవిగా ఉన్నవి. చట్టి మయ్యనాయకుడు చట్టయ్యగారు [ప (2) 91] గాను, మల్లియణ నాయకుడే అమాత్య మల్లయ్య [ప (2) 91] గాను పరిణమించి ఉంటారు.

పైదానినిబట్టి బండారు బసవన్న బిజ్జలుని కోశాధ్యక్షుడుగా ఉన్నా డన్న విషయ మంత సులభముగా తోసివేయదగినది కాదని చెప్పవచ్చును అతడు. పరమశైవుడు. శివభక్తులు, శివాలయములు అంటే అతనికభిమాన మెక్కువ. అందుచేతనే పరమశైవులనే కరణములుగా ఏర్పాటు చేసినాడు. వారు రాజుకోశాగారము నెప్పటికప్పుడు నింపుతూ ఉండేవారు. మొదట గుప్తముగా శివభక్తులకు చేస్తూ

ఉండినదానములే నానాటికిన్ని బహిరంగము లయినవి. దానముల కోసము కల్యాణకటకమునకు వచ్చే జంగములసంఖ్య అమితమయి పోయినది. తక్కిన మతములవారికి బసవన్న ప్రవర్తనము సహింప రానిదైనది. బిజ్జలుడు శైవమతద్వేషి కాడు. బిజ్జలరాయచరిత్రము మొదలైన వీరశైవగ్రంథములలో చెప్పబడిన ట్లతడు జైనుడును కాడు. అత డన్ని మతములయెడలను సమబుద్ధి కలిగి, అన్ని మతముల వారి దేవాలయములకును సమానముగా దానములు చేసినా డని అతని శాసనములు ఘంటాఘోషముగా చాటుతున్నవి. ప్రజ లేమతమువా రయినా వారి నందరి నొకటేవిధముగా ఆదరిస్తేనే కాని, రాజ్యమునకు క్షేమముకాదని అతని అభిప్రాయము. కాని, బసవన్న కేవలము శైవమత పక్షపాతియై, ధనమును శైవభక్తులకే ఎట్టి ఆటంకమును లేక పంచిపెట్టుతూ, ఇతరమతస్థులను సరిగా చూడకపోవడము బిజ్జలుని కసహ్యమయి బసవేశ్వరుని నిరోధించి ఉంటాడు. ఇదే రాజుకున్ను మంత్రికిన్ని గలిగిన వైరమునకు ముఖ్యకారణము. ఇట్లు కనకవిషయములోనే కాక కాంతావిషయములోను వీరిద్దరికిన్ని మనస్పర్థ లేర్పడిఉంటవి. బసవని చెల్లెలిని బిజ్జలుడు పెండ్లాడినా డని జైనగ్రంథములు, బిజ్జలుని చెల్లెలు గుప్తాలకాపరితో వ్యభిచరించిన దని వీరశైవగ్రంథములు చెప్పిన విషయములను బట్టి బిజ్జలుని మృతికి స్త్రీవాంఛకు సంబంధించిన దేదోకారణమై ఉంటుం దని ఊహించవచ్చును.

బసవని గురించి ఇక చాలును. బసవని మహిమలు దేశములో వ్యాపింపసాగినవి. బసవనిపేర ఊళ్లు లేచినవి. పిల్లలకు బసవని పేళ్లు పెట్టుకోజొచ్చినారు. మరికొంతకాలానకు బసవేశ్వరాలయములు కూడా లేచినవి. బసవని గురించి గీతములు, బసవవర్ణనలు, బసవరగడలు, బసవసూక్తములు రచింపబడినవి; జనుల నాలుకల

మీద తాండవింప నారంభించినవి. పాల్కురికి సోమనాథునికాల మునకే, అనగా, బసవేశ్వరుడు లింగైక్యము పొందిన ఏభై ఏండ్ల లోపుగానే ఇది అంతా జరిగినది. బసవనికి సమకాలికుడుగా పాల్కురికి సోమనాథుడు వర్ణించిన పండితారాధ్యుడే బసవని మహిమను గురించి తన శివతత్త్వసారములో ఉగ్గడించినాడు.

బసవేశ్వరుడు కన్నడములో షట్‌స్థలవచన, కాలజ్ఞానదవచన, మంత్రగోప్య, అనే గ్రంథములను రచించినాడట. ఈ రెండున్ను వచనరూపమున ఉన్నవి. ఈతని వచనరచనాస్వరూపమును తెలుపడానికి రెండు మూడుదాహరణములు:—

షట్‌స్థలవచన

"నరె కెన్నె గె, తెర గల్లకె శరీరగూడ వగదమున్న;
హల్లు హోగి, బెన్ను బాగి, అన్యరిగె హంగాగదమున్న;
కాలుమేలె కయ్యూ నూరి కోల హిడియదమున్న;
ముప్పిం దొప్ప వళియదమున్న; మృత్యు ముట్టదమున్న;
పూజిసు నమ్మ కూడలి సంగమదేవరా."

నర చెంపకు, తరి గల్లమునకు, శరీరము గూడుకాకమున్న; పల్లు త్రుంగి, వెన్ను వంగి, యన్యులకు హంగు కాకమున్న; కాలి మీఁద చేతినూఁది కోల పిడికిలింపకమున్న; ముప్పుచే నొప్పుడఁగకమున్న; మృత్యువు ముట్టకమున్న; పూజించు మన కూడలి సంగమ దేవరను.

"ఉళ్ల వరు శివాలయ మాడిసియరు; నా నేమాడవె బడవనయ్యా; ఎన్న కాలే కంభ, దేహవే దేగుల, శిర హొన్న కళస, నోడయ్యా; కూడలి సంగమదేవయ్యా, కేళయ్యా, స్థావర క్కెడి వుంటు జంగమ క్కెడివుంటె?"

కలవారు శివాలయమును కట్టింతురు; నే నేమి కట్టింపఁగలను, బడవఁడను? నా కాలే కంబము, దేహమే దేవళము, శిరము పొం

గలళము, చూడవయ్యా; కూడల సంగమదేవయ్యా, వినవయ్యా, స్థావర మున కడఁగుట యుండు, జంగమమున కడఁగుట యుండునే?

"జాతివిడిదు సూతకవ నరసువరె? జ్యోతివిడిదు కత్తలెయ నరసువరె? ఇదేతకొ మరుళు, మానవా? జాతియల్లి అధికవెంబె విప్రశతకోటియొళిద్దల్లి ఫలవేను, భక్తశిఖామణి యెందుదు వచన నమ్మ కూడల సంగన శరణర పరుషవ నంబు, కెడబేడ మనుజ!"

జాతి విడిచి సూతకము నరయుదురె? జ్యోతి విడిచి చీకటి నరయుదురె? ఇదేటికో మరులు, మానవా! జాతిలో అధికమంటే, విప్రశతకోటిలోనుండి ఫలమేమి? భక్తశిఖామణి యనియెడి వచన మును మన కూడల సంగని శరణుల పరుసను నమ్ము, చెడిపోకు మనుజా!

కాలజ్ఞానవచన

"సృష్టియొళిరుతిహ భ్రష్టమనుజరు ఎల్ల; కెట్ట పాపవు హారివుదకె హొట్టె హోడెసి, ఘట్టి యుడిసువ దక్కె శివబిట్టు కళహువను మారియను; మళెయిల్ల, కెరెయిల్ల, నెలవిల్ల, ఉదకమున్నిల్ల, మొళెయిల్ల, సూర్యనకళెయిల్ల, గెలవిల్ల, ఉడివిల్ల ఆపాపిగళిగె."

సృష్టిలో నున్నవారెల్ల భ్రష్ట మనుష్యులు; చెడ్డ పాపము తొలఁగ పొట్టు నెగురగొట్టి; గట్టిపోకుండుటకు శివుడు విడిచిపంపును మారిని; వాన లేదు, పంటలేదు, చెఱువు లేదు, నీరు లేదు, నీరు మున్నె లేదు, మొలక లేదు, సూర్యుని కళ లేదు, గెలుపులేదు, రక్షణ లేదు, ఆ పాపులకు.

బసవనికి సమకాలికు లని వీరశైవ గ్రంథములలో పేర్కొన బడ్డ అనేకుల విషయమును గురించి యింతకుముందు తెలిపినాను. ఇంకా కొంతమందిని గురించి శాసనాధారములు లేకపోయినా,

వారు కన్నడ వాఙ్మయకర్తలుగా ఉన్నారు. వారిలో చెన్నబసవ, మడివాళ మాచయ్య, సిద్ధరామ, షాడ్డళబాచరస, శాళప్ప, ఏదయక్కి మారయ్య, నింబాళద గణేశ్వర, శివయోగిదేవ, అనేవారు ముఖ్యులు. కాని, వీరు రచించిన గ్రంథములు, వచనములు, కాలజ్ఞానములు, మొదలయినవే కాని, పెద్ద వేవిన్ని లేవు.

ఇక, పండితత్రయమని చెప్పబడే శ్రీపతిపండితుడు, పండితారాధ్యుడు, శివలెంక మంచణ్ణ, అనేవారు బసవనికి సమకాలికు లని చరిత్రకారు లంగీకరున్నా అంటున్నారు. వారిలో శ్రీపతిపండితుడు పండితారాధ్యునికంటె చాల పూర్వుడని యింతకుముందు సూచించినాను శివలెంక మంచణ్ణను గురించి సోమనాథుడు బసవపురాణములో స్మరించనేలేదు. విమపువిందులో పాల్గొన్నవారిలో లెంక మంచయ్యపే రున్నది గాని, అతడు శివలెంక మంచణపండితు డయి ఉండడు. పండితారాధ్యచరిత్రలో ఆతని ప్రశంస ఉన్నది. పండితారాధ్యుడు రచించినాడని చెప్పబడే శివతత్త్వసారములో శ్రీపతిపండితుని గురించి తెలుపబడినది గాని, మంచణ్ణను గురించి తెలుపబడలేదు. మంచణ్ణ పండితారాధ్యునికి తరువాతివాడున్నూ, పాల్కురికి సోమనాథునికి పూర్వుడున్నూ అయిఉంటాడు. కాబట్టి పండితత్రయమనేవారు సమకాలికులు కారని తోస్తుంది. కాని సోమనాథుడు మంచణ్ణను గణసహస్రములో చేర్చి కీర్తించినాడు.

పండితారాధ్య చరిత్రమును, బసవపురాణమును ప్రకటించి ప్రచారములోనికి తేసంకల్పించిన శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు శ్రీపతిపండితుని వంశమువారు. పండితారాధ్య చరిత్ర ప్రకటనమునకు శ్రీ నాగేశ్వరరావుగారు చేసిన సంకల్పమును వారి అనంతరము నెరవేర్చిన శ్రీ శివలెంక శంభుప్రసాదుగారు, శ్రీ నాగేశ్వరరావుగారి అల్లుళ్లు ధన్యులు. చిరకాలము నుంచిన్ని ఇట్టి శివవసంబంధము గలిగిన ఈ రెండు పండితవంశముల సంకల్ప సమ్మేళన మీ గ్రంథప్రకటనమువల్ల ధన్యత పొందిన దని వేరే చెప్పనక్కరలేదు. శ్రీపతి మంచణ పండితుల వంశవృక్షముల నీక్రింద పొందుపరుస్తున్నాను.


శ్రీపతిపండితవంశవృత్తము

గోకర్ణుడు (పంచముని ద్విజునిగా చేసినవాడు)
|
మల్లికార్జునుడు (శిష్యునికోసము కృష్ణాజలము నింకించినవాడు)
|
చిన మల్లికార్జునుడు
(ఎనభైయేళ్ల వృద్ధపుణ్యస్త్రీకి సంతానము కలిగించినాడు)
|
పండితుడు
|
గోకర్ణుడు
|
మల్లికార్జునుడు (ఇతని పరంపరలో)
|
లింగన
|
అనంతన
|
కాశీనాథుడు
|
పెద సోమేశ — చిన సోమేశ — లింగయ్య — బసవన్న — కోటిపల్లీశ్వగుడు

పెద సోమేశ
|
కాశీనాథ — తిమ్మన — పండితుడు

అనంతుడు — పండితుడు

మల్లికార్జునుడు
|
లింగన
|
కాశీనాథుడు
|
అనంతుడు — గౌతముడు



ఉపోద్ఘాతము
గౌతముడు
గౌతముడు
అనంతుడు
చంద్రశేఖరుడు
వీరభద్రుడు
గౌతముడు
అఘోరమూర్తి
వీరేశ
గౌతమ
ఇంద్రశేఖర
శరభ
వీరమల్లు
నాగయ్య
సాక్ష్యపతి
బ్రహ్మయ్య
బాపయ్య
మల్లయ్య
బుచ్చయ్య
వియ్యన్న
నాగలింగం
నాగేశ్వరరావు
సాంబశివరావు
(అల్లుడు) శంభుప్రసాదు
శరభ
అయ్యన
నాగ
శరభ
కాశినాథ
అయ్యన్న
వీరభద్ర
నాగేశ
అయ్య
సదాశివ
ఇంద్రశేఖర
బుచ్చన


శివలెంక మంచనపండితుని వంశవృక్షము


సకలాగమాచార్యుడు
శివలెంక మంచనపండితుడు
ఉరిలింగదేవ దేశికుడు
ఉరిలింగ పెద్ది
విశ్వేశ్వర పెద్దణాచార్యుడు
విభూతి సిద్ధాచార్యుడు
సోమనాథార్యుడు
అనంత పెద్దన్న దేశికుడు
వారణాసి బల్లణార్యుడు
నాగనాథార్యుడు
నీలకంఠాచార్యుడు
విశ్వనాథార్యుడు

శరభనారాధ్యులు
శంభులింగం అయ్యగారు
…న్న అయ్యగారు   శివరాత్రిలింగము
శంభులింగము   …న్న   లింగయ్య   మల్లయ్య (దత్తత)
శివరాత్రిలింగము   …మలింగము   శివయ్య (దత్తత)   శివరాత్రిలింగం (నిస్సంతు)   …చ్చయ్య
…య్యశాస్త్రి   …బస్వయ్య   …య్య   లింగయ్య   మల్లయ్య   పిచ్చయ్య   పున్నయ్య
శంభులింగము
…చ్చయ్య
శివబ్రహ్మం బాచ్చయ్య (దత్తత)   కోటయ్య (పాలకపుత్రుడు)








మఘుమహేశ్వరుడు
నీలకంఠాచార్యుడు
విశ్వనాథ దేశికుడు
నీలకంఠాచార్యుడు
(క్రీ. శ. 1485)
శివరాత్రిలింగము
శంభులింగము
మల్లికార్జునరావు
శంభుప్రసాదు
రాధాకృష్ణ
మల్లికార్జునరావు
సాంబశివరావు
సదాశివరావు
చంద్రమౌళీశ్వర ప్రసాదు
శివలీలాప్రసాదు
వీరభద్రశాస్త్రి
బుచ్చయ్య
శివరాత్రి లింగము
మల్లయ్య
దుర్గాప్రసాద్
ఉమామహేశ్వరం
విద్యాసాగరం
బుచ్చయ్య
దక్షిణామూర్తి
మృత్యుంజయులు
వీరభద్రయ్య
ఓంనమశ్శివాయ
సాంబమూర్తి
భావయ్య
కోటయ్య
కూతురు
భైరవానందం
లింగయ్య
శంభులింగం
బ్రహ్మయ్యలింగం
మల్లేశ్వరం
కూతురు
పన్నయ్యశాస్త్రి
కూతుళ్లున్ను
ప్రసాదు
ఒక కుమారుడు
బుచ్చయ్య
ఒక కుమారుడు

కన్నడ గ్రంథములలో శివలెంక మంచణను గురించిన యీక్రింది విషయములు తెలియవస్తున్నవి. ఈతని తాత సోమశంభు దేశికుడు. తండ్రి “కామికాద్యఖిల శివకథిత తంత్రావళికి ప్రేమతో వృత్తిదీపికలను త్తరించి సోమధరసమయమును ధరణిలో నిలిపిన సకలాగమాచార్యుడు.” ఇతడు కాశీక్షేత్రములో శివుడే సర్వదేవతలకంటె పూజ్యుడని స్థాపించి, బిందుమాధవుని విశ్వేశ్వరుని సన్నిధానమునకు రప్పించి, శత్రుపక్షమును విచ్ఛేదము చేసినాడనిన్ని, కల్యాణమునకువచ్చి బసవని చూచెననిన్ని ఆగ్రంథములో చెప్పబడినది. ఇతడు తన పదిగ్రోళ్లను విశ్వనాథునికి సమర్పించి, ముక్తి పొందినాడట. ఇతడు కన్నడ గ్రంథములనుగాని, తెనుగు గ్రంథములనుగాని వ్రాసినట్లు కాన్పించదు. కాని, కన్నడములో ‘మంచణ్ణగళ వచన’ అనే ఒకగ్రంథ మున్నది. దీనిని మంచణ్ణ కాక మరి యెవరో తరువాతివారు రచించి ఉంటారు.

ఇక పండితారాధ్యుని గురించి వ్రాసినవారిలో పాల్కురికి సోమనాథుడే మొదటివాడు. పండితారాధ్య చరిత్రమును సోమనాథుడు చెప్పినదానినీక్రింద సంగ్రహముగా తెలుపుతున్నాను.

భూలోకములో సద్భక్తివర్ధనార్థము శివుడు వృషాధినాయకుని పంపుతూ, తనపాదభక్తి, నందికేశుని సర్వజ్ఞత, భృంగి సహజనిష, దుర్వాసాదుల శాపశక్తి, అగస్త్యాదుల వాగ్విచక్షత, ఉపమన్యు సద్గురుత్వము, రుద్రప్రమథగణాధిపుల సహజ స్వకీయప్రసాదైకరతి, ప్రాక్తన నూతన భక్తుల వ్యక్తదృష్ట ప్రత్యయారూఢ మహిమ, వీరభద్రుని శౌర్యము, అనే గుణము లన్నీ ఒక్కమూర్తిలో ఉండేటట్లు భావింపగా, ఆభావన ఒకమూర్తి అయి, శివునికి మ్రొక్కినది. శివుడు సంతోషించి, అతనికి నానాపురాణ విజ్ఞానము నిచ్చి, “ప్రమథ గణములతో బసవని భూలోకమునకు పంపుతున్నాను. నీవున్నూ పోయి బసవకుమారుని పజ్జ నుండు. నేనున్ను కరచరణాద్యంగకము

లతో భూమిమీదికి వస్తాను. నిన్ను శిష్యునిగా స్వీకరించి, నిన్ను సమస్తవిషయములా మహిమాన్వితునిగా చేస్తాను. • వేంగీదేశములోని దక్షారామములో భీమేశ్వరలింగముసన్నిధిని పురోహితుడు, వానస వంశమువాడు, భీమనపండితుం డున్నాడు. అతడు పుత్రార్థియై పంచాక్షరీ మంత్రమును బహుపురశ్చరణలు చేసినాడు. ఇప్పుడు శ్రీశైల మల్లికార్జునలింగసన్నిధిలో పురశ్చరణ చేస్తున్నాడు. అతనికి కొడుకవు గాపుట్టు" అని చెప్పినాడు. ఆమాటప్రకారము ఆమూర్తి భీమనపండితుని భార్య అయిన గౌరాంబ గర్భములో పుట్టినాడు. అతనికి పండిత మల్లికార్జును డని పేరు కలిగినది. అతడు దక్షారామమునకు పోయి కోటిపల్లి ఆరాధ్యదేవునివల్ల వీరభక్తి దీక్షనుగ్రహించి, వీరవ్రతమును పాలిస్తూఉండగా, అచటి భూసురు లతనిని చూచి, "పండితయ్యా, నీవు విద్వాంసుడవు; పురాణములు చదివినావు, వేదములు చదివినావు. ఈ రుద్రాక్షలు ధరించడ మేమిటి ? విభూతి పూసుకొనడ మేమిటి ? లింగము కట్టుకొనడ మేమిటి ? పాదోదకముత్రాగడ మేమిటి?" అని ఆక్షేపించినారు. దాని కాతడు చిరునవ్వు నవ్వి సమస్త శ్రుతిస్మృతి పురాణేతిహాసాది ప్రమాణములతో విభూతిమహిమ, రుద్రాక్షమహిమ, పాదోదకమహిమ, లింగార్చనమహిమ, లింగధారణమహిమ, ప్రసాదస్వీకార మహిమలను వివరించి, ఇష్టలింగ నిర్మాల్య పుష్పానుగత మకరందము నాఘ్రాణించిన సూర్యుని ఘంటాకర్ణుడు కుష్ఠరోగి వగు మని శపించిన కథను, భీముడు, దుర్వాసుడు, సుకేశి, సూరసాని, సామవేది, తిరునాళ్ల పోవి మొదలయిన భక్తుల కథలను తెలిపి, బ్రాహ్మణుల కందరికిన్ని శివభక్త్యుద్రేకమును కల్పించి, భక్తులు తనకు బసవని చరితము చెప్పి యతనికంటె ఎక్కువ భక్తు డని తన్ను కీర్తించేటట్లు లింగార్చనలు సాగించినాడు.

ఒకనాడు మల్లికార్జునపండితారాధ్యుడు లింగార్చనకోసము పుష్పములు కోయబోయినాడు. అప్పుడు వెల్లకొండ మహాదేవయ్య అనే మహాభక్తుడు పుష్పములు కోసి శివార్చనకు ప్రొద్దు పోతుందని తొందరగా పోతూఉండగా అతనిపాదములు శివార్చోపకరణములను తాకినవి. అతడు అపరాధమునకుగాను తన పాదములు రెండింటిని నరకుకొని పడిఉన్నాడు. పండితారాధ్యు డతనిని చూచి, అతని భక్తి పెంపున కాశ్చర్యపడి, లింగమువద్ద వెలుగుతూఉన్న దీపపు ప్రమిదలోని నూనెను తీసి మహాదేవయ్యపాదములకు మర్దింపగా అతనిపాదములు మళ్లీ శరీరముతో కలుసుకొన్నవి. పండితారాధ్యుని ఈ మహిమ శివభక్తుల కనేకుల కున్నదే అనడానికి కన్నయంబ, పిళ్ల నయనారు, ఏలమడు, వాగీశనైనారు, దసరయ్య, గురుభక్తయ్య, శ్వేతుడు, మలహాణుడు, కుమారపాల పుణ్యాన్దరుడు, ఓహిళుడు, బెలి దేవి వేమనారాధ్యుడు, ఏకశ్వే మాదిరాజయ్య, కరిరేమయ్య, చేటలవేమయ్య అనే పురాతన భక్తుల చరిత్రములు తార్కాణములు.

పండితారాధ్యుడా సభలో ఉండి తన మహిమను చూపిస్తూఉండగా వలనాటి సోమునికి సుగ్గలన ... కడ రాజు తో తాను వాదములో పండితారాధ్యని జయించి ... నైనదని స్థిరపరుస్తానని చెప్పగా రాజున్న సభచేయించి, అన్ని మతములవారిని పిలిపించినారు. పండితారాధ్యుడు శివభక్తులతో కూడి సభను ప్రవేశించి 'గరిడీలన్నిక...న యింకకొందరు బౌద్ధ... చేనవాదము, కర్మవాదము, కాలవాదము, వేదాంతమతము, సాంఖ్యవాదము, యోగవాదము, చార్వాకవాదము, పాంచరాత్రవాదము, బౌద్ధవాదము, జైనవాదము అనే వివిధవాదములను శ్రుతి, స్మృతి, పురాణేతిహాసోదాహరణ పూర్వకముగా ఖండించినాడు. బౌద్ధుడోర్వలేక శివుని ఇందుధారణము, బ్రహ్మముఖనిర్మాపణము, కపాలాస్థిమాలా

చర్మధారణము, ఉమాపతిత్వము, భిక్షాటనము, గంగాధారణము, త్రివిక్రమ ఖండనము, హరిహరాభేదము, గరళధారణము, నగ్నత్వము, దక్షాధ్వరధ్వంసములు శివుని సర్వాధిక్యమును స్థాపింపజాలవని నిరూపింపగా, ఆయావిషయములు శివుని ఆధిక్యము నెట్లు స్థాపిస్తున్నవో నిరూపించి, హరుని పంచవింశతి లీలాపరిగణనము చేసి, రుద్రాధికత్వమును, హరిహరతారతమ్యమును నిరూపించి, శివుని ప్రలయలీలను, మహోతాండవలీలను వర్ణించి, సభలోనివారంతా నివ్వెరగు పొందేటట్లు చేయగా, అందరున్ను పండితారాధ్యుని కీర్తింప మొదలు పెట్టినారు.

దానిని చూచి సహించలేక, మారుమాట పలుకలేక, బౌద్ధుడు కోపాద్రిక్తుడై, పండితుని ధిక్కరించి సభాస్థలిని విడిచి పోయినాడు. అక్కడ చేరినవారి కందరికిన్ని బౌద్ధునిమీద కోపమును ఏవయు కలిగినవి. వారిలో రేమయ, దేవయ అనేవారు బౌద్ధుని చంపుతామని కంకణము కట్టి, అతడు సముద్రములోని ఒక లంకలో బుద్ధవిగ్రహమును పూజించడానికి పోతాడని తెలిసి, వాడు రాకముందే బుద్ధవిగ్రహము వెనుక దాగొనియుండి, వాడున్ను రాగానే వానిపైబడి వధించినారు. ఇంత టంతటికిన్ని తమ గురువు మరలి రాకుండడము చూచి, బౌద్ధుని శిష్యులు పోయి, వాని శవమును చూచి, ఏడ్చుకొంటూ రాజుతో మొరపెట్టుకోగా, రాజు పండితారాధ్యుని పిలిపించి, 'నీవేనా ఈ పనిని చేయించినది' అని అడిగినాడు. 'అవును, నేనే చంపించినాను. బుద్ధుడే పరదైవమో, శివుడే పరదైవమో నీవు చూచినావు కదా! నీవు నన్ను దండించ నెంచుచున్నావు. నీవు నన్ను దండించే దేమిటి? నన్ను నేనే దండించుకొంటాను, చూడు. మూడుసార్లు తల కోసుకొంటే, మూడుసార్లున్ను తల మొలవవలెను. మూడుసార్లు కళ్లను పెరుకుకొంటే, మూడుసార్లు మళ్లీ అవి రావలెను. దేశదేశముల

లోను చాటించి అందరినీ రప్పించు. వారందరున్ను చూస్తారు' అని పలుకగా రాజన్లే అందరినీ రప్పించినాడు. అందరున్ను చూస్తూ ఉండగా పండితుడు ఇనుమారు కన్నులు గోరుగొంటితో పెకలించి తీసినాడు. రెండు సార్లతనికి కళ్లు వచ్చినవి. చోడనికి క్రోధము హెచ్చినది. ఇక మూడోసారి తానే కింకరులచేత పండితుని కన్నులను పెరికించి, 'శీల్ల పాల్ తెప్పించి, నింపి బోయించి' [illegible]డుడు పోయినాడు. అప్పుడు పండితుడు, "అసంఖ్యాత మాహేశ్వరోద్ధిత సమాయత క్రోధోత్కటానలపటల విరచితజ్వాలల వెలనాటిచోడ ధరణీశలేశ్వ రాధమపతంగం[illegible] దగ్ధ మయ్యేడమ! తద్బంధులు సుతులు విస్మయం బుగ నిడ్డ భస్మమైపోదురు!" అని శాపమిచ్చినాడు. వెలనాటిచోడని వంశమా శాపము ప్రకారము నాశనము పొందినది.

పండితుడు బాగ్గునితో సంభాషించడము, వాడు శివనింద చేయగా వినడము మొదలయిన పాపములను తొలగించుకొనడానికి మహాప్రమథగణ సంకీర్తనము, రుద్రగణసంకీర్తనము, యోగాచార్య గణ సంకీర్తనము, షోడశగణ సంకీర్తనము, దశగణసంకీర్తనము, త్రయోదశగణ సంకీర్తనము చేసి, గణసహస్రనామములు పఠించి, అమరారామమునకు పోయి, అమరేశ్వరుని అమరేశ్వరాష్టకముతో కీర్తించి, తన కన్నుల నెప్పటివలె పొందినాడు. పూర్వకాలములోను విష్ణ్వాదు లెందరో ఈ రీతిగానే కన్నులను పొందినారు. ఇరిత్తాండి, నంబెన్న మొదలయినవారి చరిత్రము లిట్టివే.

పండితు డాతరువాత బసవేశ్వరుని చూడవలె నని కల్యాణ కటకమునకు బయలుదేరి, త్రోవలో ఊరూర శివభక్తులు తన కెదురు వచ్చి పూజిస్తూ ఉండగా ఇరు (నిడు) నుడుముల అనే గ్రామము చేరి, అచ్చట వీరచాకిదేవయ్యచేత ప్రణిపత్తి చేయించుకొని, అక్కడ ఉండగా బసవేశ్వరు డతనికి విభూతి పంపినాడు. దానివల్ల అతనికి

కర్ణాట భాషవచ్చినది. ఆభాషలో పండితుడు బసవయ్యను కీర్తించినాడు. ఇరు(నిడు)గుడుకుములనుండి, పానుగంటికి రాగా, అచ్చట బండరువు గోవిందప్రెగడ అతనిని మహావైభవముతో పూజించినాడు. పానుగంటికి ఉదయావనీశు డనేవాడు రాజు. ధవళేశు నామయ్య అతనిబెంక. నామయ్య శివభక్తి పెంపుతో సంచరిస్తున్నాడు. తక్కిన బెంక లది చూచి సహించక రాజుతో కొండెములు చెప్పినారు. రా జతనిని పిలిచి తన తమ్మను తినుమంటే అత డట్లు చేయ నిరాకరించినాడు. తన్ను దండించకముందే నామయ్య రాజుకు బసవని మహిమలను తెలిపి, తన తలను తానే ఖండించుకొని కైలాసమునకు పోయినాడు. ఉదయావవనీశుడు వంశముతో నాశన మయినాడు.

పండితు డక్కడనుంచి వనిపురమునకు పోగా శంకరయ్య అనే భక్తు డతనికి సకలోపచారములున్ను చేసి ఆదరించినాడు. అక్కడనుంచి కల్యాణకటకమునకు పండితారాధ్యులు బయలుదేరుతూ ఉండగా, ఒకడు కల్యాణములో భక్తి గజిబిజి పుట్టి బిజ్జలుని జగదేవ మొల్లెబొమ్మయులు చంపినారనిన్ని, బసవేశ్వరుడు కప్పడి సంగమేశ్వర మునకు పోయి దేహముతో సంగమేశుని గర్భములో చొచ్చినా డనిన్ని చెప్పగా విని, పట్టరాని దుఃఖముతో పలవించినాడు.

మల్లికార్జున పండితారాధ్యుడు వనిపుర శంకరయ్యగారిని వీడ్కొని బయలుదేరి శ్రీశైలమును చేరుకొన్నాడు. అతని కాశైలము తనభక్తిదృష్టికి లింగాకారముగాతోచినది. శ్రీశైలోత్పత్తిని స్మరించి, దాని మహిమను స్తుతించి, దానిపై నెక్క పాదములతో తాకడమునకు జంకి, శిష్యుడైన దోనయ్యను శైలము నెక్కి మల్లికార్జునస్వామి దర్శనము చేసి, తనభక్తిని నివేదించవలసిన దని నియోగించి నాడు. నానాదేశములనుంచి శ్రీశైలయాత్రార్థమై వచ్చిన భక్త

సంఘములతో దోనయ్య కొండ యెక్కుతూ ఉండగా, మల్లికార్జునస్వామి అతనికి వృద్ధతపోధనునివేషముతో ఎదురై, పండితారాధ్యుని కుశల మడిగి, దోనయ్యకు శ్రీశైలములో నుండే అన్ని ప్రదేశములను ఒక దీపవృక్షము మీదనుంచి చూపినాడు. దోనయ్య పట్టరాని సంతోషముతో అన్నిటినీ చూచి, పండితుని ప్రసాదముచేత గదా ఈభాగ్యము నాకు కలిగినదని వెల్లటూరికి పోయి జరిగిన దంతా విన్నవించినాడు. పండితుడున్ను "నేనేకదా చరితార్థుడను! మల్లికార్జునస్వామి నన్ను తలచినాడా? నీవంటి శిష్యుడు కలుగబట్టి కదా నేను ధన్యుడనైనాను" అని తన్ను ప్రమథగణములలో చేర్చుకోవలసినదిగా మల్లికార్జునస్వామిని వేడుకొన్నాడు. ఆ ప్రార్థన నాలించి అభవు డతని వాస్తుగర్భస్థుని చేసినాడు. అంతలోనే పండితారాధ్యుని అగ్రసంతతి కులసతీసమేతముగా లింగోదరములో లీనమైనది.

పండితారాధ్యుడు గొప్ప వీరశైవకవిగా సోమనాథుడు పేర్కొన్నాడు. హరలీల, మహిమ్నస్తవము, మలహరణము, అనామయము, హలాయుధము, పంచగద్యములు, శివతత్త్వసారము, రుద్రమహిమ, సంసార మాయాస్తవము, శంకరగీత, ఆనందగీతములు, బసవగీతములు, (3) 180-1; దక్షాధ్వరము, వ్యాఘ్రాష్టకము, గణాడంబరము, శరభము, గస్మైదపదములు, ప్రభాతపదములు, పర్వతిపదములు, ఆనందపదములు, శంకరపదములు, నివాళిపదములు, వాలేశపదములు, గొబ్బిపదములు, వెన్నెల పదములు, సంజవర్ణన, గణవర్ణన పదములు (1) 512-13; బాణగద్య అక్షరగద్య, వర్ణాడంబరము, నీలకంఠస్తవము, మయూరస్తవము, మలయరాజీయము, మానిదండకము, మహాస్తోత్రసూత్రములు, శతకము, దీపకళిక, మహానాటకము, ఉదాహరణములు, ముక్తకములు, గీతసూక్తములు, భృంగిస్తవము, రుద్రసహస్రనామము, (౨) ౮3౨-3,

మొదలయిన గ్రంథముల నెల్లను సోమనాథుఁడు మల్లికార్జున పండితారాధ్య రచితములుగా ధ్వనించేటట్లు సూచించినాడు. వీటిలో శివతత్త్వసార మొక్కటిమాత్రము బయలుపడినది. తక్కిన వన్నీ ఏమయినవో తెలియదు. సోమనాథుఁడు శివతత్త్వసారమును పండితారాధ్యకృతిగా చెప్పుటమేకాకుండా, దానిలోని చాలాభాగము నున్నదున్నట్లు ద్విపదలో ఇమిడ్చి పండితారాధ్య చరిత్రములో చేర్చివేసుకొన్నాఁడు. ఇట్లే తక్కినవాటిలో అనేకము లున్న పండితారాధ్యచరిత్ర బసవపురాణములలో చేరినవేమో చెప్పలేను. శ్రీశైలయాత్రాసందర్భములో యాత్రికులు పాడిన పాటలు కొన్ని ఈ గ్రంథములలోనివేమో!

3

సోమనాథుని కులగోత్రములు

సోమనాథుడు ఆరాధ్యబ్రాహ్మణుడని కొందరున్ను, జంగముడని కొందరున్ను అంటున్నారు. వేదాదివిద్యల నభ్యసించి, అనేకశాస్త్రముల పారమును చూచినవాడున్ను, హరితస గోత్రోద్భవుడయిన పాల్కురికి మారనామాత్యునికి ‘ముగ్ధమఅంది’న్ని అయిన సోమనాథుడు బ్రాహ్మణుడే అయిఉండవలెనని మొదటివారివాదము. భృంగిరిటిగోత్రుడయినవాడు జంగముడే అయి ఉండవలెనని రెండోపక్షమువారి వాదము. జంగములకు కూడా వేదవిద్యాధికార మున్నదని వీరిసిద్ధాంతము. ఇది ప్రయోజనము లేనివాద మని నా తలంపు. సోమనాథుని కాలములో ఆరాధ్య బ్రాహ్మణశాఖగాని, జంగమజాతిగాని ఉన్నవనడాని కాధారములు కానరావు. వ్యక్తులపేళ్లకు ఆరాధ్య అనే ఉపపదమును చేర్చినంతమాత్రముచేత ఆరాధ్య బ్రాహ్మణశాఖ ఆ కాలములో ఉండేదని చెప్ప వీలులేదు. ఆపదము పూజార్థమున చేరుతూ ఉండేది. అది పరమశివ నిష్ఠాపరులై, శివాచారమును పరిపాలించే నైష్ఠికుల పేళ్ల కనుబంధముగా ఉండేది. అట్లే, జంగమ శబ్దము సంసారబంధములను విడిచిన యతులకుమాత్ర మన్వయించేది. యత్యాశ్రమము ద్విజుల కందరికిన్ని ఉన్నది. యతులైన జంగములు ద్విజులలో ఎవ్వరయినా సరే పూజ్యులే అయినా, సోమనాథుని కాలమునాటికి బ్రాహ్మణులయిన శివద్విజులే జంగములై ఉంటూ ఉండేవారు. శూద్రులలోను, పంచములలోను జంగమములుండేవా రనడాని కాధారములు లేవు. వారిలో శివభక్తు లనేకులు

మహిమవంతులు లుండేవారు. కాని, వారు జంగమ శబ్దవాచ్యులు కారేమో అని తోస్తుంది. ఎట్లయినా ఆకాలములో జంగమజాతి మాత్రము లేదని నిశ్చయముగా చెప్పవచ్చును.

బసవపురాణ పండితారాధ్య చరిత్రములలో చాలచోట్ల శివద్విజుల ప్రసక్తిఉన్నది. (౨) ౧౫౪, ౧౬౭ మొద. శైవభక్తులు భూదేవ, భూసురాదినామములతో సంబోధింపబడినారు. వీటికి యౌగికార్థమును మాత్రము చెప్పడము సరికాదు. శ్రీశైలమును "బ్రాహ్మణ క్షత్రియ, వైశ్య శూద్రాదిసత్కులజులును దుష్కులజులు, నెట్టిమానవులు" మెట్టినా వారి పాపములుపోయి అభిమతసిద్ధి కలుగుతుంది. (పండి. చ. ౨. ౨౬౭.) దీనినిబట్టి ఆకాలములో శైవులలో వర్ణవిభేద మున్నదనే చెప్పవలెను. 'వెలివాడ గలుగునే వేదఘోషంబు?' (బస. పురా. పు. ౧౫౪) అనడముచేత ఆకాలములో పంచములు వెలివాడలో నివసించి, వేదాధికారము లేనివారుగా ఉండేవారని తెలుస్తుంది. వీరశైవులలో వర్ణవిభేదము లేదని అభిప్రాయము కలవాడయితే సోమనాథుడీరీతిగా అనడు. శాసనములలో శివద్విజులు, శివబ్రాహ్మణులు అనే పేర్లు తరచుగా కనబడుతున్నవి. ఉదాహరణములు: ఎ. పి. రిపో. సం. ౧౯౧౧, నం ౫౩౦ రు. క్రీ. శ. ౧౦౩౦. శివద్విజులు; సం. ౧౯౦౯, నం ౪౧౮ రు, క్రీ. శ. ౧౨౪౩. శివబ్రాహ్మణులు; సం. ౧౯౦౯, నం ౩౧౪ రు, క్రీ. శ. ౧౨౮౫, "నం ౩౧౨ రు, క్రీ. శ. ౧౦౬౧;" ౧౯౦౮, నం ౨౧౯ రు, క్రీ. శ. ౧౦౨౧; "౧౯౦౮, నం ౧౬౧ రు, క్రీ. శ. ౧౦౬౦;" నం ౫౫౯ రు;" ౧౯౧౨, నం ౫౦౫ రు, క్రీ. శ. ౧౦౮౦; సం ౧౯౦౯. నం ౭౩౧ రు; శివబ్రాహ్మణులు. శివయోగుల ప్రస్తావనకూడా అనేక శాసనములలో కనబడుతున్నది. ౧౯౧౧, నం ౧౨౪, ౨౨౫, ౭౨౭ రులు; ౧౯౦౮, నం ౧౭౭ రు, మొదలయినవి ఉదాహరణ

ములు. శివయోగులతోపాటు దేవరడియర్, తపస్వులు, అపూర్వులు, శైవాచార్యులు, కడిగై మధ్యస్థులు, కారణత్తార్, వైఖానసులు మొదలయినవారి పేళ్లుకూడా శాసనములలో కనబడుచున్నవి. కాని, ఒక్క దానిలోను ఆరాధ్య బ్రాహ్మణులు జంగములు, అనే పేళ్లు జాతివాచకపదములుగా కానరావు. 'ఆరాధ్య' అనేపదము శైవులకే కాక ఇతరులకు కూడా వర్తిస్తూఉండే దనడానికి 'ఆరాధ్య తీర్థాచార్య' అనే మాధ్వాచార్యుని పేరు ప్రమాణముగా ఉన్నది (మెకెన్‌జీ వ్రాతప్రతులు, సంపుటము౧౯, పుట౧౫౬.) ఈ మాధ్వ గురువు శక. ౧౬౪౦ సం.రమువాడు.

పైదానినిబట్టి చూస్తే, సోమనాథుని కాలములోనే కాక, అంతకు పూర్వమున్న తరువాతనుకూడా శైవులలో చాతుర్వర్ణ్యముండేదనిన్ని, జంగములనేవారు గృహస్థాశ్రమమును విడిచి సన్న్యాసులవలె శైవధర్మప్రచారముకోసము దేశసంచారము చేసేవారనిన్ని, వారిలో వర్ణభేదము పాటింపబడేది కాదనిన్ని, అన్నివర్ణముల వారినుంచిన్ని జంగములలో చేరుతూ ఉండేవారనిన్ని, జంగములు కాని శైవగృహస్థులు తమతమ వర్ణాచారములను యథావిధిగా పరిపాలిస్తూ ఉండేవారనిన్ని, వారిలో శైవబ్రాహ్మణులు సాధారణ బ్రాహ్మణులవలెనే వేద వేదాంగాదివిద్యల కధికారము కలిగి, ((౧) ౫౧౫ మొద.) వాటికి శైవపరముగా అర్థము చెప్పుకొంటూ ఉండేవారనిన్ని తేలుతున్నది- శైవబ్రాహ్మణులు మహాబ్రాహ్మణులట. (౧) ౫౧౫.

శైవులలో లింగధారులు, లింగధారులు కానివారు కూడా ఉండేవారు. వీర శైవసిద్ధాంతము నంగీకరించినవారు సాహిత్యలింగములను ధరించేవారు. మల్లికార్జునపండితారాధ్యుడు లింగధారియే. 'భూతియు రుద్రాక్షములుం దాల్పనగునె? నీతియే లింగసన్నిహితమైయుండ్క?' అని పండితుని బ్రాహ్మణులాక్షేపించినారు. అతడు లింగధారణ

మహిమను గురించి ఉపన్యసించినాడు. బసవపురాణకథాశ్రోత అయిన గొబ్బూరి సంగనామాత్యుడున్ను, పాల్కురికి సూరామాత్యుడున్ను అట్టివారై ఉంటారు. సూరామాత్యునికి 'ముద్దుమఱది' అయిన సోమనాథుడున్ను అట్టివాడే అని నా అభిప్రాయము.

సోమనాథుడు బ్రాహ్మణుడు కాడనడానికి కతని భృంగిరిటి గోత్రత్వము నుదాహరించి, హారీతసగోత్రుడయిన సూరనామాత్యునితో అతనికిగల 'ముద్దుమఱది' సంబంధము ఔపచారికముమాత్ర మని కొందరంటారు. పాల్కురికి సోమనాథుని కదే యింటిపేరుగల సూరనామాత్యుడు 'మఱది' ఎట్లవుతాడని వారి సందేహము. పాల్కురికి అనేది వారి పేరు; గృహనామముగా ఇద్దరికిన్ని కుదురుకొన్నది. ఏకగ్రామమువారు భిన్నగోత్రజులు కావడాని కాటంకము లేదు. ఉదాహరణమునకు - చిలుకూరి నారాయణరావు నైనవారిది ఆత్రేయసగోత్రము, చిలుకూరి వీరభద్రరావుగారిది వాధూలసగోత్రము. నేను మాన్వ పెనా, ఆయన నియోగి. అయితే సాధారణబ్రాహ్మణులలో భృంగిరిటి గోత్రము లేదు. అది వీరశైవులలో ప్రచారములో ఉన్నది. సూరనామాత్యునిది హారీతసగోత్రము. హారీతసగోత్రము సాధారణబ్రాహ్మణులలో నేడున్నది గాని వీరశైవులలో లేదు. అందుచేత 'ముద్దుమఱది'తనము నిజమైనది కాదనేదానికి సమాధానము చెప్పవలసి ఉన్నది. వీరశైవులలో వృష, నంది, భృంగి, వీర, స్కందు లెప్పటినుంచి గోత్రకర్తలుగా ఏర్పడినారో తెలియదు. సుప్రభేదాగమ మాధారముగా చేసుకొని 'శ్రీ. వీరశైవబ్రాహ్మణ కులదీపిక' అనే గ్రంథమును వ్రాస్తున్నా మని తత్కర్తలు రేవణ, మరుళసిద్ధ, ఏకోరామ, పండితార్య, విశ్వారాధ్య, అనే పంచాచార్యులవంశములవారికి వరుసగా పైని చెప్పిన అయిదుగోత్రములున్ను కలిగిన వని వివరించినారు. పై పంచాచార్యుల పేళ్లు కలియుగములోనివట. ద్వాపరయుగములో

ఆ పేళ్లు వరుసగా రేణుక, దారుక, గజకర్ణ, ఘంటాకర్ణ, విశ్వకర్ణ అని ఉండేవట. ఈ ద్వాపర యుగములోని పేళ్లే వీరశైవులకు గోత్రనామములుగా కూడా ఉన్నవని అచ్చటి వీరశైవ సంప్రదాయజ్ఞులు చెప్పినట్లు ౧౯౦౧ సం॥ రపు మైసూరు జనాభా రిపోర్టులో వ్రాయబడినది. ఈ గోత్రములు సన్న్యాసులయిన జంగములలోనే ఉండేవికాని, సాధారణవీరశైవగృహస్థులకుకూడా వర్తించేవో లేదో చెప్పలేము. మధురలోని కలక్టరు బంగాళాలోని ఒక శిలాశాసనములో మూడో కులోత్తుంగదేవుని పధ్నాలుగో రాజ్యసంవత్సరము నాటి (క్రీ. శ. ౧౧౯౭) ఒక శాసనములో ఆముండిమఠములోని నందికేశ్వర సంతానమునకు చెందిన జ్ఞానమూర్తిదేవునిపే రున్నది. నందికేశ్వరసంతాన మంటే నందిగోత్రమని చెప్పవలెనేమో తెలియదు. అట్లు చెప్పకొన్నా ఆ గోత్రము సన్న్యాసి అయిన జ్ఞానమూర్తిదేవునికిమాత్రమే వర్తిస్తుంది. నందికేశ్వరసంతానమువలె తక్కిన వృష, భృంగి, వీర, స్కందుల సంతానములున్నూ ఉండేవేమో తెలియదు. శివదీక్షను పొందినవారు గురువు గోత్రమును చెప్పకొనడ మాచారము. ఆ ఆచారముచొప్పన పాల్కురికి సోమనాథుడున్నూ తాను భృంగిరిటి గోత్రుడనని చెప్పకొన్నాడో, ఈశ్వరకులజుండ, బసవగోత్రుండ, అని చెప్పకొన్నట్లే శివగణమయిన భృంగిరిటి గోత్రుడ నని చెప్పకొన్నాడో నిర్ణయించడము కష్టము. శివబ్రాహ్మణు లాకాలములో భరద్వాజ, హరితాది ఋషులను గోత్రకర్తలుగా చెప్పకొనడము కలదు. కొండగుడికేశిరాజు వీరశైవుడేకదా. అతడు భరద్వాజగోత్రుడయినట్టు ఎపిగ్రాఫియా కర్నాటికా, షికారుపూరు ౧౧౯, ౧౬౩ శాసనములలో చెప్పబడినది. నెల్లూరిలో కలక్టరు కచేరీగోడలో కట్టబడిన శిలమీది శాసనములో కులోత్తుంగుని ముప్పయి ఆరో రాజ్యసంవత్సరములో భారద్వాజగోత్రుడయిన శ్రీ మాదేవభట్టు

మొదలయినవారు అళుడైయార్ మనుమసిద్ధేశ్వరాలయములో తైసెల నుంచిన్ని సంధ్యాదీపమును వెలిగించడాని కంగీకరించినట్లు తెలుపబడి వది- ఈ కులోత్తుంగుడు మూడో కులోత్తుంగు డయితే శాసనకాలము క్రీ. శ. ౧౨౧౮ సం॥రమునాటి దవుతుంది. మాదేవభట్టు శివబ్రాహ్మణుడు. అల్లే పాల్కురికి సూరనామాత్యుడుకూడా శివబ్రాహ్మణుడున్ను నైష్ఠికుడున్ను అయినా, సోమనాథునివలె విరాగియై జంగముడు కాకపోవడముచేత హరితసగోత్రుడుగానే చెప్పబడి ఉంటాడు. సోమనాథుడు జంగముడు కావడముచేత తన పూర్వాశ్రమములోని గోత్రమును ప్రశంసించుకోలేదు. అట్లు ప్రశంసించడము పాతకహేతువని అతని అభిప్రాయము. ఒకవేళ కావ్యములో తన పూర్వాశ్రమములోని గోత్రము స్మరించడానికి సందర్భపడకపోయి అయినా ఉంటుంది. సూరనామాత్యునిగోత్రమును చెప్పి, బసవపురాణకథాశ్రోత అయిన గొబ్బూరి సంగనామాత్యుని కట్టిగోత్రమును ఆతడు చెప్పలేదు గదా. సోమనాథుని పూర్వాశ్రమములోని గోత్రము మనకు తెలియనంతమాత్రమున అతని శివబ్రాహ్మణత్వమునకు క్షతి లేదు. శివబ్రాహ్మణులలో హారితాది గోత్రములుండేవి- వారు భవులు కారు. అట్టిగోత్రములు కలవారు భవులే అయితే, భవు లంటే కిట్టని సోమనాథు డతనిని 'ముగ్ధముఖుండి' అని సంబోధించి పండితారాధ్యచరిత్ర కథాశ్రోతగా చేయడమే ఉండదు.

౪

సోమనాథుని వైదుష్యము

సోమనాథుడు కేవల కవి కాడు. అతడు కవిత్వము మూలముగా వీరశైవమతవ్యాప్తికి కంకణము కట్టుకొన్న అసమాన మేధాశాలి. లోకములో వ్యాపించి ఉన్న బౌద్ధ, జైన, వైష్ణవాది మతములను, శంకరాచార్యుని అద్వైతవేదాంతము మొదలైన సిద్ధాంతములను ప్రతిఘటించి, వాటిని త్రోసిరాజు చేసి వాటి ఆటను కట్టడానికి కావలసిన పాండిత్యము నంతటిని సంపాదించుకొన్నవాడు. ఆపాండిత్యమును చతుర్వేదసారము, సోమనాథభాష్యము మొదలయిన గ్రంథములలో వినియోగించినాడు. కాని, వాటివల్ల శాస్త్రీయముగా వీరశైవసిద్ధాంతము స్థాపితమవుతుందే కాని, అది జనసామాన్యములో వ్యాపించవలె నంటే, కేవల విద్వాంసుడున్ను, పండితుడున్ను పనికిరాడు. దాని ననుష్ఠించి, ఆచరణలో పెట్టి, లోకమునకు లక్ష్యప్రాయుడై ఉండేవాడు కావలెను. తనవలె ఇతరులున్ను అనుష్ఠింపవలె ననే బుద్ధిని కలుగజేయవలెను. వారి కుత్సాహమే కాక ఆవేశమున్ను పుట్టవలెను. ఆవేశము పుట్టించడానికి తానున్ను ఆవేశపరుడు కావలెను. జనులలో ఆవేశము పుట్టించడానికి దేశభాషలో, దేశీయచ్ఛందస్సులో దేశీయరీతిని కవిత్వము చెప్పడముకంటె మరొక మార్గము లేదనే రహస్యమును తెలుసుకొని ఉండవలెను.

ఈ గుణము లన్నీ సోమనాథునిలో నిండుకొని ఉన్నవి. అతని పాండిత్యము నిరుపమాన మైనది. పండితారాధ్య చరిత్రము చదివినవారి కా పాండిత్య విస్తారమే కాక, దాని లోతుకూడా బోధ

పడుతుంది. అతడుదాహరించిన గ్రంథముల పేళ్లనుబట్టి చూస్తేనే మన కాశ్చర్యము కలుగుతుంది. పండితారాధ్యచరిత్రములో అతడు పేరుపెట్టి చెప్పిన గ్రంథములను చూడండి :—

ఋగ్యజుస్సామాథర్వవేదసంహితలు, బ్రాహ్మణములు, రుద్రసూక్తములు, శతరుద్రీయము, పురుషసూక్తము, చరణవ్యూహము, వేదభాష్యములు, వ్యాసభాష్యము, మహాస్తోత్రము, పవమాన, కైవల్య, కేన, ఈశ, జాబాల, కాలాగ్నిరుద్ర, మానవ, జైగేష, మారుత, నారాయణ, బ్రాహ్మణ, శివసంకల్ప, రుద్రహృదయ, అథర్వశిరస్, అథర్వశిఖ, బృహదారణ్య, గర్భ, హంస, శ్వేతాశ్వతర, రుద్రోపనిషత్తులు.

కాత్యాయనగృహ్యసూత్రము, జాబాలిస్మృతి, రౌద్రబోధాయనస్మృతి, శాతాతపస్మృతి, విజ్ఞానేశ్వరము, వృద్ధశాతాతపము, లౌగాక్షికస్మృతి, యజుర్వేదసూత్రము, పారాశరస్మృతి, యమస్మృతి, రుద్రాక్షకల్పము, వ్యాసస్మృతి, బోధాయనస్మృతి, వసిష్ఠస్మృతి, వాల్మీకిస్మృతి, వాధూలము, గౌతమస్మృతి, ఈశానసంహిత, జాబాలస్మృతి, కైవల్యస్మృతి, యాజ్ఞవల్క్యస్మృతి.

శైవ, స్కాంద, కూర్మ, లింగ, వాయు, వామన, బ్రహ్మవైవర్త, పద్మ, నారద, బ్రహ్మాండ, వారాహ, గారుడ, మత్స్య, మార్కండేయ, భాగవత, భవిష్యత్, బ్రహ్మ, వైష్ణవ, ఆగ్నేయ, మానవ, వాసిష్ఠరామాయణ, వాసిష్ఠలైంగ, సూతసంహిత, భారత, హరివంశ, సావర్ణిసంహిత, శివ, శివధర్మశాస్త్ర, ఈశానసంహిత, బృహత్కాలోత్తరము, వ్యాస జైమినిసంవాదము మొదలయిన పురాణోపపురాణేతిహాసములు.

వీరశైవధర్మశాస్త్రము, భీమాగమము, సర్వాగమోత్తరము, కారణాగమము, పాణిస్థతిలము, దివ్యాగమము, ఈశ్వరాగమము మొదలయిన వీరశైవధర్మప్రపాద కాగమాదిగ్రంథములు.

వ్యాకరణ, ఛ్ఛందోలంకార, షట్తర్క, వైశేషిక, హఠయోగ, నేత్రవైద్య, విషవైద్య, రసవాద, జ్యోతిష, కోకోక్త, భరత, సంగీతాదిశాస్త్రములు.

ఆంధ్ర, కర్ణాట, తమిళ, మహారాష్ట్ర, సంస్కృత భాషా పాండిత్యము.

ఇన్ని విషయములనుగురించిన్ని సోమనాథునికి సంపూర్ణముగా తెలియడమే కాకుండా, నానాదేశాచారములు, నానామతసిద్ధాంతములు, నానావిధాహార, విహార, వేషసంప్రదాయములున్ను తెలుసును. అతడు ఉత్తి వేదజడుడు కాడు. గొప్ప సాత్త్వికుడు. ఉద్దండుడు. ఒకరిని లక్ష్యపెట్టేవాడు కాడు. పాండిత్యవిషయములో శ్రీనాథుని కంటె నూరు రెట్లెక్కువ అని చెప్పవచ్చును. శ్రీనాథుడు గౌడ డిండిమభట్టుకంచుఢక్క నొక్కదానిని పగులగొట్ట గలుగుతే, ఇతడెన్ని ఢక్కలను ఎట్టిఢక్కలనైనా పగులగొట్టుగల అపారపాండితీ ప్రజ్ఞాధురంధరుడు, నోటిబూకరము కలవాడు కూడాను.

పరమతఖండనమున కితడవలంబించిన పద్ధతిలో ఒక విశిష్టత ఉన్నది. అత డొకొక్కవాదమును తీసుకొని, దాని స్వరూపమును ముందుగా తెలిపి, తరువాత వేదవాక్యముల నుదాహరించి, ఆ వాక్యముల కావాద మెట్లు విరుద్ధముగా ఉన్నదో స్పష్టము చేసి, తరువాత పురాణేతిహాసములనుండి ఐతిహ్యముల ననుసంధించి, దానిని తుకతుకగా ధూళి కెగురగొట్టుతాడు. ఆ వాదపద్ధతి సంపూర్ణముగా నైయాయికపద్ధతి ననుసరించి ఉంటుంది. వీరశైవసిద్ధాంతమే సరియైనసిద్ధాంత మని సంపూర్ణమైన విశ్వాస ముండడముచేత అతని కెక్కడను లేని వాగౌద్ధత్యము కలిగినది. అతని కొకరి లక్ష్యము లేదు. ఎదిరిపక్షము వా డతని కొక చీమవలెనో, దోమవలెనో కనబడతాడు. వాదప్రకరణములో ఒకొక్కవాదము

నెత్తుకొని దానిని చీల్చి, చెండాడి, దుస్సున కత్తిపోసి, తుట్టతుదకు శివపరమోత్తమత్వమును సిద్ధాంతించి, అదే సరియైన సిద్ధాంతమని రుజువుచేయడానికి, "గౌరీశుమీఁద దైవంబులేఁడని తలయిచ్చి పడయుదును, మంటఁబట్టుదుఁ, దొడరిన గెలుతుఁబనుగొన వాద వితండ జల్పములను" అని ప్రతిజ్ఞచేసి, "శివునిమీఁద నొకఁడు గలఁ డన్న నాయఁబకాలెత్తి వాని నడుఁదలఁ దన్నుదు" అని గర్జించినాడు. ఎంతటి ఔద్ధత్యము! ఎంతటి సాహసము! ఎంత పొగరు!

సోమనాథుని వైదుష్యమును, లోకజ్ఞానమును బసవపురాణ పండితారాధ్యచరిత్రములలో అనేకవిధములుగా ప్రస్ఫుటితమైనది. హఠయోగము. బ. ౧౫, (౨) ౩౬౬-౮ ; రసవాదము (౧) ౪౭౭-౮౦; నేత్రవైద్యము (౨) ౧౦౮-౯; సర్పవైద్యము (౧) ౪౩౬, ౫౧౩ ; ద్యూతవిద్య (౧) ౩౬౮, ౪౧౩, శకునశాస్త్రము బ. ౨౪౨, ౨౪౪ ; (౨) ౫౯-౬౦, ౧౯౩ ; వేశ్యావర్ణనము (౧) ౩౪౩-౩౪౯ ; కామశాస్త్రము (౧) ౩౩౫-౩౭; చోరవిద్య బ. ౧౫౪ ; మృగయ బ ౯౬, ౧౬౯; గర్భచిహ్నాలు బ. ౧౪ ; పిల్లలను పెంచేవిధము బ. ౬౭ ; పిల్లలను లాలించే విధము (౧) ౪౫౬, బ. ౭౦ ; పిల్లల ఆటలు (౧) ౪౬౦ ; శరీరావయవకర్మలు (౧) ౪౮౫ ; వస్త్ర భేదములు ; బ ౫౬ (పంద్రెండేండ్లు నేసిన పసిఁడిపటవలి పుట్టమును గురించి సోమనాథుడు చెప్పినాడు బ. ౫౭ ; కోటలనిర్మాణము బ. ౭౪ ; ఈరీతిగా ఎన్నో విషయములను గురించి సోమనాథుడు విస్తరించి చెప్పినాడు.

9

సోమనాథుని గ్రంథములు

బసవపురాణము, పండితారాధ్యచరిత్రము, అనుభవసారము, చతుర్వేదసారము, సోమనాథభాష్యము, రుద్రభాష్యము, బసవ రగడ, గంగోత్పత్తిరగడ, సద్గురు రగడ, చెన్నమల్లుసీసములు, నమ స్కారగద్య, వృషాధిపశతకము, అక్షరాంకగద్యపద్యములు, పంచ ప్రకారగద్య, అష్టకము, పంచకము, రెండుదాహరణములు, మొద లయిన కృతులను పాల్కురికి సోమనాథుడు రచించినాడని పిడుపర్తి సోమన తన పద్య బసవపురాణములో చెప్పినాడు. వీటిలో కొన్ని సంస్కృతములోను కొన్ని కన్నడములోను ఉన్నవి. బసవపురాణము, పండితారాధ్య చరిత్రము, అనుభవసారము, చతుర్వేద సారము, చెన్నమల్లు సీసములు, వృషాధిపశతకము, ఒక బసవోదాహరణము, తెలుగు గ్రంథములు. సోమనాథుని సంస్కృత కర్ణాటక గ్రంథ ములతో మన కిక్కడ పని లేదు. వాటినిగురించి తెలుసుకొనదలచిన వారు శ్రీ ప్రభాకరశాస్త్రులవారు రచించిన బసవపురాణ పీఠికలో చూడవచ్చును.

సోమన తెనుగుకృతులలో అనుభవసారము, చెన్నమల్లు సీస ములు, అనే గ్రంథములలోని విషయములు కేవలము వీరశైవమత బోధను ప్రతిపాదించుటయే లక్ష్యములో ఉంచుకొని వ్రాసినవి. వీటిలో సోమనాథుని కవితాగౌరవము తేటపడదు. వృషాధిపశతకము కొంత మేలు. బసవపురాణ కథాసార మిందులో చేరినది. కవిత శబ్దసౌచిత్రి కలిగి, ధారావాహికగా ఉన్నది. దీనిలోని సంస్కృత,

ద్రావిడ, కర్ణాట, మహారాష్ట్ర భాషలలో రచింపబడిన పద్యము లున్నూ, మణిప్రవాళ శైలిలో రచితము లయినవిన్నీ సోముని వివిధ భాషాపాండిత్యముల వెల్లడిస్తున్నవి. బసవోదాహరణము తెనుగు వాఙ్మయములో ఒక విశిష్టకృతి. ఉదాహరణకృతులు మరికొన్ని త్రిపురాంతకోదాహరణములవంటివి తెనుగులో వెలసినవి.

సోమనాథస్తవ మనే గ్రంథ మొకటి సోమనాథకృతి మని బండారు తమ్మయ్యగారు చెప్పినారు. అది సోమనాథునికృతి కాదని ప్రభాకరశాస్త్రిగారి తలంపు. ఈ తలంపున కా గ్రంథములోని కవిత్వరీతి అంత ప్రశస్తమైనది కాకపోవడమే కారణము. పిడుపర్తి సోమన్న పాల్కురికి సోమునికృతులలో ఈ గ్రంథమును చేర్చకపోవడ మొక ఉపకారణము. పిడుపర్తిసోమన్న వివరించిన గ్రంథముల పట్టికతరువాత 'ఆదియగు కృతుల్' అని చెప్పినాడు కాబట్టి వాటిలో ఈ సోమనాథస్తవమేకాక, మల్లమదేవి పురాణము, భక్తస్తవము, అనేవికూడా చేరి ఉండవచ్చునని తమ్మయ్యగారు వ్రాసినారు. (ఆం. సా. పరి. ప. xxi పే.) తమ తలంపున కాధారముగా బసవపురాణ పండితారాధ్య చరిత్రములకున్నూ వీటికిన్నీ రచనలో కొన్ని పోలికలు చూపినారు. ప్రాసయతివిషయమున నీ గ్రంథమునకున్నూ, బసవపురాణ పండితారాధ్య చరిత్రములకున్నూ భేద మున్నా, సోమనాథస్తవము, సోమనాథుని ప్రథమకృతి అయి ఉండవచ్చునని అభిప్రాయపడినారు. కాని రచనలో అక్కడక్కడ కొన్ని పోలిక లున్నంతమాత్రము చేతనే ఆ గ్రంథము సోమనాథకృతి కాజాలదు. సూక్ష్మముగా ఆలోచిస్తే ఆగ్రంథముధోరణి పాల్కురికి సోమనాథుని నుడికారమునకు దగ్గరగా కూడ రాదు. అయినా, ఇతరాధారములవల్ల దీని కర్తృత్వమును నిర్ధారణ చేసేవరకున్నూ ఏమి చెప్పడానికిన్నీ వీలులేదు.

సోమనాథుని ఆంధ్ర కృతులలో బసవపురాణ పండితారాధ్య చరిత్రములు పేరెన్నిక గన్నవి. ఈ రెంటిలోను పండితారాధ్య చరిత్ర మెన్నో రెట్లు కవిత్వవైభవములో అతిశయిస్తున్నది. అయినా బసవపురాణరచనపోకడలు కొన్ని పండితారాధ్య చరిత్రములోను ప్రతిఫలించినవి. ఒక్క ఉదాహరణము.

"హరుఁడు నిరాకారుఁ డైనవో బసవఁ
డరయంగ సాకారుఁ డై చరియించు,
హరుఁడు సాకారుఁడై యలరుట సూచి
శరణుఁడై బసవండు సందులేకుండు,
శరణుఁడై బసవండు సందు సేకొన్నఁ
బరమభక్తిస్థితి బసవన్న గొలుచు,
భక్తుఁడై లింగంబు ప్రకృతి సేకొన్న
వ్యక్తిగా బసవన్న వరవుడు సేయుఁ,
... ...
సాలోక్య సామీప్య సారూప్య పదవు
లొలిని బొంద సాయుజ్యంబుఁ జెంద
వచ్చుఁగా కిం బసవస్వామిగాఁగ
వచ్చునే పెఱపెఱవారల కెల్ల."

బస. పు. ౫., ౬ పుటలు.

పై పంక్తులలో హరునకున్ను బసవన్నకున్ను అభేదమును కల్పించిన కవి పండితారాధ్యచరిత్రములో పండితుని హరునికంటె అధికునిగా చేసినాడు.

"చిరతమోగుణపరిస్ఫీతుఁడు శివుఁడు
వరసత్త్వగుణవికస్వరుఁడు వండితుఁడు,
అరయ నచరలింగ మాలింగమూర్తి
యరయఁగాఁ జరలింగ మా పండితయ్య,
యసమలోకాధీశుఁ డంబికాధవుఁడు
అసమలోకారాధ్యుఁ డా పండితయ్య,
యఖిలలోకమయుండు హైమవతీశుఁ
డఖిలలోకాతీతుఁ డా పండితయ్య,
లోకానుసారి త్రిలోచనుం డిల న-
లోకానుసారశీలుఁడు వండితయ్య,
యరుదగు లోకసంహారుండు శూలి
గరుణమై లోకోపకారి వండితుఁడు,
అసితకంఠుండు దా నసమలోచనుఁడు
భసితకంఠుండు (శ్రీ) పండితేంద్రుండు,
ఊర్ధ్వైకలోచనుం డుడురాజమౌళి,
యూర్ధ్వద్విలోచనుం డొగిఁ బండితయ్య,
భక్తైకదేహుండు వరమేశ్వరుండు
భక్తసత్ప్రాణుండు వండితస్వామి,
మల్లికార్జునసామి మల్లికార్జునుఁడు
మల్లికార్జునకీర్తి మల్లికార్జునుఁడు,

మహిలోనఁ బండితమల్లికార్జునుని
మహిమలు వర్ణింప మనుజులతరమె?"

I. ౫-౭

ఇటువంటి పోలికలీ రెండు గ్రంథములలోను అడుగడుగుకున్ను కనబడుతవి. కాని, సంస్కృతిలో, తూకంలో, ధారలో, నడకలో, శిల్పములలో బసవపురాణము పండితారాధ్యచరిత్రమునకు తీసిపోతుంది. దీనిలోని పాండిత్యము దానిలో లేదు, దీనిలోని ఆవేశము దానిలో లేదు. దీనిలోని ప్రౌఢత్వము దానిలో లేదు. నూతన పురాతన శైవభక్తుల కథలు బసవపురాణములో ఒక మాహాత్మ్య వర్ణనము గల గ్రంథముగా ఎగుడుపాదులు లేని గోడకట్టువాలవలె నడిచే ద్విపదలలో చెప్పబడినవి. బసవపురాణమునకు కావ్యలక్షణము లేదని కాదు. కాని, పండితారాధ్యచరిత్రమున కావ్యలక్షణము సంపూర్ణముగా పట్టినది. [illegible]కవుల ఆంధ్ర గ్రంథములలో మహాభారత మెట్టిదో శివకవుల గ్రంథములలో సోమన రచించిన పండితారాధ్యచరిత్ర మట్టిదని చెప్పిన నతిశయోక్తి కానేరదు.

"ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రం బని,
వేదాంతవిదులు వేదాంత మనియు,
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రం బని,
కవివృషభులు మహాకావ్య మనియు,
లాక్షణికులు సర్వలక్ష్యసంగ్రహ మని,
యైతిహాసికు లితిహాస మనియుఁ,
బరమపౌరాణికుల్ బహుపురాణసముచ్చ-
యం బని మహిఁ గొనియాడుచుండ,

వివిధవేదతత్త్వవేది వేదవ్యాసుఁ
డాదిముని పరాశరాత్మజుండు
విష్ణుసన్నిభుండు విశ్వజనీనమై
పరగుచుండఁ జేసె భారతంబు"

పై పద్యములోని ఎత్తుగీతిలోని వేదవ్యాసునికి బదులుగా పాల్కురికి సోమనాథుని పేరును భారతమునకు మారుగా పండితారాధ్య చరిత్రమును, విష్ణుసన్నిభుఁ డనే మాటకు మారుగా హర సన్నిభుడనిన్ని పఠిస్తే పండితారాధ్యచరిత్ర స్వరూపమునకు సరి పోతుంది.

పండితారాధ్యచరిత్రములో వీరశైవ ధర్మము సంపూర్ణముగా వివరింపబడినది. వీరశైవ సిద్ధాంతము నిష్కర్షగా ప్రపంచింపబడి నది. వీరశైవనీతిమార్గము బాహాటముగా వర్ణింపబడినది. దానిలో ఎన్నో అపూర్వములైన ఇతిహాసములు చేరినవి. నూత్న పురాతన శైవభక్తులను గురించిన పురాణకథలు చేరినవి. దాని కావ్యత్వవిషయమున్ను, లక్ష్యసంగ్రహత్వ విషయమున్ను చెప్పనే అక్కరలేదు.

౬

కావ్యకళ

కావ్యకళలను గురించి సోమనాథు డిట్లు చెప్పినాడు :—

"ఉరుతర గద్య పద్యోక్తులకంటె
సరస మై పరగిన జానుఁదెనుంగు
చర్చింపఁగా సర్వసామాన్యమగుటఁ
గూర్చెద ద్విపదలు గోర్కి దైవారఁ;
దెలుఁగుమాట లనంగవలదు; వేదముల
కొలఁదియకాఁ జూడుఁ డిల,—నెట్టు లనినఁ,
బాటితూమునకును బాటియౌ సేనిఁ
బాటింప సోలయుఁ బాటియ కాదె?
అల్పాక్షరముల ననల్పార్థరచన
గల్పించుటయకాదె కవివివేకంబు?
అలరుచు బసవనిఁ దలఁచుతలంపు-
బలుపునఁ గాఁ జేసి భావమ్ము మెఱసి
యకలంక లింగరహస్యసిద్ధాంత
సకలవేదపురాణసమ్మతం బైన
యాతత బసవపురాతన భక్త
గీతార్థసమితియే మాతృక గాఁగఁ

బూరితంబై యొప్పుపూసలలోనఁ
దారలక్రియఁ బురాతనభక్తవితతి
చరితలలోపల సంధిల్ల బసవ
చరిత మే వర్ణింతు సత్కృతి యనఁగ"

బస. పు. ౫.

"ఐనను లోకహితార్థంబు గాఁగ
నా నేర్చుకొలఁది వర్ణన సేయువాఁడ;
నవరసరసికత భువిని బేర్కొన్న
శివకవిప్రవరుల చిత్తంబు లలర;
నిప్పాట నిందులఁ జెప్పెడి దేమి ?
చెప్పలు దారులు దమఁబడఁ బలికి
వెలసినచదువులు వీటఁబో ద్రొక్కి
పొలిసిపోయిరి దమపురులు దూలంగ;
మృడుమహత్త్వముఁ గానమిని బొంకులనఁగఁ
బడుఁ 'గనయం కిం న పశ్యంతి' యనుట
యనుచుఁ గుకవులగీటునఁబుచ్చి పేర్చి
వినుతింతు."

బస. పు. ౬

"బసవవర్ణనల్ సేసితి వరుసన వీనులారంగ;"
"తన్మహాభక్తైకమహిమఁ బసరింపు, మనమ
వాక్పాటవశక్తి నొసగితిమి."

పండి. చ. (౧) ౧౨

"బసవపురాణ ప్రబంధ మన్ పేరి
బసవపురాణ మన్ పట్టి గిలాడఁ ;
... ...
బసవన్నఁ బొగడఁ బొల్పడు కవీంద్రుఁడను
బసవన్నఁ బొగడఁ బొల్పడుపాఠకుండ"

పం. చ. (౧) ౧౪

"వాచూర భక్తుల వర్ణింపఁ గంటిఁ
బాయక నాజిహ్వా వానసం బయ్యె,
బ్రదికితి.

పం. చ. (౨) ౧౩

"బసవేశు డక్కిన భక్తాశ వనియు
నసదృశలింగ మా కనుగులం బనియు
మచ్చిక నామూర్ధమఱఁది వీ వనియు
నెచ్చెలికాఁడవు శివ కా కనియుఁ
జాతుర్యసాహిత్యశాలి వీ వనియు,
స్తోత్రత్వమునకుఁ బాత్రుండ వీ వనియు
రచియింతుఁ బండితారాధ్యచరిత్ర;

దీపించి, నిన్ను సంభావించి, స్తోత్రఁ
గావింతు సచివాగ్రగణ్య ! సూరార్య ! "

పం. చ. (౧) ౧౬-౧౭

"సత్కృతి యన నూత్నసంగతి దనరిఁ
దొమ్మిదిరసములు దులు కావ, దాని
యిమ్మడివర్ణన లెసగంగ, ద్విగుణ
మగునలంకారంబు లసలార, దాని
ద్విగుణార్థభావముల్ [illegible]కొనంగఁ
దేట తెనుంగున ద్విపద రచింతు"

పం. చ. (౧) ౧౭

"ఆమూల గద్యపద్యాది ప్రబంధ-
పూరిత సంస్కృతభూయిష్ఠరచన
మానుగా సర్వసామాన్యంబు గామి
జాను తెనుఁగు విశేషము ప్రసన్నతకు"

పం. చ. (౧) ౧౭

"జాతులు రచనాప్రణీతులు గావ్య -
నీతులు రీతులు నేతులుట్టంగ
వరకవుల్ గొనియాడ వర్ణనకెక్క-
ధరఁ జెప్పఁ గృతియు నుద్యత్కృతి."

పం. చ. (౧) ౧౯-౨౦

"వస్తునుఁ బెరుఁగుఁ బిసుకుచందపు బిలిబిలి
కృతుల్ గృతులె;"

పం. చ. (౧) ౨౦

"పటుగద్యపద్యప్రబంధసామ్యముగఁ
గావ్యకళాప్రౌఢిఁ గల్పింతు ద్విపద
కావ్యంబు భావ్యంబు గాన."

పం. చ. (౧) ౧౧

"తిన్నని సూక్తుల ద్విపద రచింతు."

పం. చ. (౧) ౧౧

పైని బసవపురాణపండితారాధ్యచరిత్రములనుంచి ఉద్ధరించిన వాక్యములలో సోమనాథుని కావ్యకళాసిద్ధాంతము నిర్వచింపబడినది. కావ్యమునకు వస్తువు, స్వరూపము, రెండును ముఖ్యములే. వస్తువు పురాతనమైనదిగా ఉండవలెను. ఆద్యసత్కథలతో ఒప్పవలెను. ఆ వస్తువు కవిజీవితాశయముల కనుసంధానము కలిగియుండవలెను. అందుచేతనే సోమన్న తనదృష్టిలో హరునితో సమానుడైన బసవన్నను, హరు నతిశయించిన మల్లికార్జున పండితారాధ్యుని తనకావ్యములకు నాయకులగా చేసినాడు. వారిచరిత్రలను వ్రాసలలో దానిముసను పురాతనభక్తవితతిచరితలలోపల సంధించినాడు. తనకావ్యనాయకుల యెడల కవి కసమానగౌరవము, భక్తి, ప్రపత్తి ఉన్నవి. పురాతన భక్తుల కతడు పెంపుడుకొడుకు. బసవడు నందికేశుని అవతారమూర్తి సోమన్న బసవగోత్రుడు, బసవని పాదపద్మసేవకుడు, అతనికిష్టపుత్రుడు, అతనిపాలకుడు. అతనికి మాల, బంటు, లెంక, కొంగు, ఇలుపుట్టుబానిసకొడుకు, అతనిపన్నలపన్న. ఇక పండితారాధ్యుడు మనుష్యుడే కాడు. వివిధప్రమథగణముల ప్రత్యేకగుణములు ప్రోవయి యేర్పడినమూర్తి. పరమపరానందమొసగే శివభక్తి, నందికేశుసర్వజ్ఞత, భృంగిసహజనిష్ఠ, దుర్వాసాదులశాపశక్తి, అత్రిపాదాదులవాగ్విచతురత, ఉపమన్యుసద్గురుత్వంబు, ప్రమథగణములప్రసాదైకగతి, ప్రాక్తన

నూతనభక్తగణముల వ్యక్తదృష్టప్రత్యగారూఢమహిమ, వీరభద్రుని శౌర్యము, ఇవన్నీ తెనెనపాళ్లలో మేళనము పొంది, నుద్దరించి, కరుడుగట్టి, ఘనీభవించినమూర్తి అతనిది. అట్టినాయకులను 'తలఁచు తలంపు బలుపునఁగాఁజేసి' అతనిభావము మెరసినది. 'అకలంక లింగరహస్య సిద్ధాంత సకలవేదపురాణసమ్మతమైన భక్తగీతార్థసమితి' తనకావ్యములకు మాతృక.

వస్తు వెంత మంచిదయినా, శిల్పి దాని నుపయోగించి, దిద్ది తీర్చడములో దాని మేలిమి బయలుపడుతుంది. ఉన్నదున్నట్టుగా బోడిగా వస్తువును నిర్మించడము పురాణమార్గము. భక్తమాహాత్మ్యములు, స్థలమాహాత్మ్యములు మొదలయినవి పురాణవస్తువులు. కాని, పురాణ వస్తువుల కందము కల్పించి కావ్యవస్తువులుగా మార్చడానికి 'మాత్మ సంగతి'ని కల్పించవలెను. నాచనసోమనాథుడు నవీనగుణసనాథుడ నని వర్ణించుకొన్నాడు. నవీనగుణము లంటే నవీనకావ్యగుణము లని అతని అర్థము. అతని నవీనకావ్యగుణములను శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు తమ 'సారస్వతోపన్యాసము'లనే గ్రంథములో వివరించినారు. పాల్కురికి సోమనాథుని మాత్మసంగతి నాచన సోముని నవీనతకు చాలా విలక్షణమయినది. ఈతని నవీనగుణములను వివరించి చెప్పడానికిక్కడ తావు చాలదు. అయినా సంగ్రహముగా చెప్ప యత్నిస్తాను:

(౧) కథావస్తువులో క్రొత్తదనము. ఇతనికి పూర్వము శైవ కావ్యము లున్నా, వాటికిన్ని సోమనాథుని గ్రంథములకున్న పోలిక లేదు.

(౨) వీరశైవసిద్ధాంతమును వివరించే ఉద్దేశముతో కావ్యమనే ఆధారమును కల్పించుకొని, సిద్ధాంతమును ప్రత్యేకముగా విస్తరించి

చెప్పక కథలో మేళగించి, కవి తనసిద్ధాంతమును ప్రతిపాదిస్తున్నాడనే విషయము పాఠకులకు తోచకుండా చేయడము.

(౩) అనేకములయిన విడివిడి భక్తమహాత్మ్యకథల నొక్కచోట చేర్చి, అవి అన్నీ ప్రత్యేకకథలు కానట్లు కావ్యస్వరూపమును కల్పించడము.

(౪) తనకుగల ప్రత్యేకవిద్యలను గురించినజ్ఞానమును విస్తరించి చెప్పినా, పాండిత్యప్రకటనముకోసం ఇట్లు చేస్తున్నా డన్న భావము చదువరులకు కలుగనివ్వకపోవడము.

(౫) వేద, వేదాంగ, స్మృతి, పురాణేతిహాసములనుంచి వాక్యముల నున్న వున్నట్లుగా ఉదాహరించినా, అవి ఉద్ధృతవాక్యములనే జ్ఞానమును కల్పించక, తనకవితాధారలో వాటిని లయము చేయడము.

(౬) వేదశాఖలు, పురాణములు, ఉపనిషత్తులపేర్లు, రాగములు, అభినయభేదముల పేర్లు, పత్రి, పండ్లు, కాయలు, పుష్పముల పేర్లు, మనుష్యులపేర్లు ఈరీతిగా ఎన్నో [illegible] వస్తువులను పుటలకొలది నింపినప్పటికిన్నీ, విసుగెత్తించకుండా ద్విపదలను సాగించడము.

(౭) చెప్పినవిషయమునే మళ్లీ చెప్తూఉన్నా, అది పునరుక్తిగా తోచకుండా చెప్పడము.

(౮) తనకు పూర్వము కేవలము పాటలకు, పదములకు మాత్రము ఉపకరిస్తూఉండే ద్విపదాచ్ఛందస్సును మహాకావ్యోపయోగిగా దిద్ది తీర్చడము.

(౯) ద్విపదలలోని మాత్రాగణముల సులువుగా నుపయోగించుకొని, ఆయా మనోవస్థల కనుకూలపడేటట్లు వాటిని సవరించడము.

(౧౧) అంతకుపూర్వము సంస్కృతభూయిష్ఠముగా ఉండే ఆంధ్రకావ్యరచనలను నిరసించి జానుతెనుగను పేర సమసంస్కృతోక్తులతో రచనను సాగించడము.

(౧౨) దేశినుడికారమును సంపూర్ణముగా అవలంబించి, తెనుగు తీయదనమునకు లోనై, 'జాతులు రీతులు సేతులుట్టంగ' రచించడము.

(౧౩) కేవల దేశ్యపదముల నుపయోగిస్తూ, ఉపయోగిస్తూ, వాటివల్ల కవిత పేలవము కాకుండా మధ్యమధ్య సందర్భము ననుసరించి దీర్ఘసంస్కృతసమాసములను గుప్పించడము.

(౧౪) ప్రాచీనకావ్యలక్షణముమీద దృష్టిని విడువకుండా ఇటూ అటూ పరుగులెత్తి, మళ్లీ స్థాయికి రావడము.

(౧౫) అనుప్రాసాదిశబ్దాలంకారములను బలాత్కరించి తెచ్చిపెట్టకుండా, ఉత్సాహము, ఆవేశము, భావప్రవాహము, సిద్ధాంతస్థాపనము, మొదలయిన సందర్భాలలో ఇక్కడ ఈ అలంకారమున్నది అని తోచనీయకుండానే పాఠకుని తనకవితాప్రవాహములో ఈడ్చుకొని పోవడము.

(౧౬) ఉపమాద్యర్థాలంకారములను సహజముగా ఉండవలసిన చోట్ల ఉపయోగించి, మనస్సుకు ఆనందము కూర్చడము.

(౧౭) ఉపమానములను కుప్పలుతిప్పలుగా గుప్పించి పాఠకుని ఊపిరి తిరుగకుండా చేయడము.

(౧౮) సంపూర్ణాసంపూర్ణక్రియాపదములను విధివిరామములు లేకుండా, ప్రక్కతిరుగకుండా, ఒకదానివెంట నొకదానిని గుండ్లబారులవలె ప్రయోగించడము.

(౧౯) ఆమ్రేడితోక్తులచేత భావమున కందము తేవడము.

(౨౦) కావ్యలక్షణమునకు తాను వశము కాక, లక్షణమును సంపూర్ణముగా తనవశములో ఉంచుకొనెను.

(౨౧) ద్విపదలను నాటకోచితముగా చేయక, మహావేగముతో పోతూఉన్న మెయిలుట్రెయిను నడకవలె, అనేక ప్రకారములుగా నడిపించెను.

(౨౨) శబ్దముల ధ్వని, నడక, పాదములలోనే ఆయా సందర్భముల కథాస్ఫూర్తి నతిశయింపజేసెను.

(౨౩) వీరశైవేతరుల కవులు చెప్పిన పురాణగాథల పేర్లు, కథలు, మొదలయినవాటినికూడా చెవులలో గంటలగుచ్చినట్లు ప్రయోగం ప్రయోగించి, అవి పరిచితములయినట్లు చేసెను.

(౨౪) వీరశైవేతరపాఠకుని ఇతరసమయములలో వెగటుగా తోచే విషయములనయినా నవకవితావైదగ్ధ్యముచేత హితవుగా ఉన్నట్లే తోపజేసెను.

(౨౫) సందర్భమునననుసరించి భావవాక్యములను మార్చివేసెను. ఈరీతిగా పాల్కురికి సోమనాథుని కవితలోని మార్గసంగతి ఎంతయినా వివరించి చెప్పవచ్చును. ఈ నూత్నగుణములు అడుగడుగునకున్నా కనబడుతవి కాబట్టి వాటి ఉదాహరణముల నివ్వనవసరములేదు. కవిత చెప్పితే సర్వపావనమగునట్లు 'వాగూ' చెప్పగలెను. ఆ కవిత వినేవారు 'వీనులార' వినడానికి యోగ్యత కలిగి ఉండవలెను.

కావ్యములో తొమ్మిది రసములును నుండవలెనని చెప్పి సోమనాథుడు పలుకొలిపించినాడు. శృంగార, హాస్య; రౌద్ర, కరుణ; వీర, అద్భుత; బీభత్స, భయానక; శాంతి రసముల ఉదాహరణములను బసవపురాణ, పండితారాధ్యచరిత్రముల నుండి ఎన్నిటినయినా ఈయవచ్చును.

లక్షణగ్రంథములలో చెప్పబడిన శృంగారము, ఈ కావ్యములలో ఉన్నదానికి కొంత విలక్షణముగా ఉన్నది. ఈ కావ్యములలోని నాయకులు సాధారణకావ్యములలోని నాయకులవంటివారు కారు. నాయకునికిన్ని నాయికకున్ను గల సంబంధముచేత శృంగారరస మేర్పడుచున్నది. కాని, సాధారణకావ్యములలోని నాయికలవంటి నాయికలకు సోమనాథుని గ్రంథములలో తావు లేకపోయినది. అందుచేత ఇతడు భక్తిశృంగారమనే ఒక క్రొత్తరీతిశృంగారమును కల్పించినాడు. బసవేశ్వరుని పెండ్లికొడుకువేషము భక్తిశృంగారమయినట్లు కవి వర్ణించినాడు. కాని, కావ్యరసనిరూపణవిషయములో నిజముగా బసవేశ్వరుడున్ను పండితారాధ్యుడున్ను నాయకులుకారు. వారు నాయికలు; శివుడు నాయకుడు. ఈ అపూర్వ నాయికానాయకులకు గల సంబంధముచేత ఏర్పడిన భక్తిశృంగారమును సోమనాథు డత్యద్భుతముగా నిరూపించినాడు. బసవేశ్వరునికిన్ని శివునికిన్ని గల నాయికానాయకశృంగారభావనను చూడవచ్చును:

పసగొన నగుమూర్తి పతి కూటమునకు
మనసు నపుంసకం బన నెట్లు వచ్చుఁ
బున్నపుంసకగుణంబులు గల్గెనేని
నెన్నంగ నతికాముఁ డగుఁ, గా యట్లుఁగాక—
మగలకు మగఁడగు మహిమీఁద గనయ
మగవారు స్త్రీలుగా మగఁడు శివుఁడని
మనసుగూడుట సోద్యమా పతిఁ గనుట
మనసున కటమున్న తనవిభుఁ గదిసి
మనికుఁడై తనుదాన మఱచియున్నట్టి

యనువ్వు దానిదియొకో!-యట్లనుగాక,
సాగయంగి నొక్కటఁ, జూచుట రెంట,
వగ మూఁట, నూర్పులు నిగుడనాల్గింటఁ,
దాఁప మైదంటను, దయ్యు డాఱింట,
నేవారఁ గుదువమి యేడింట మరులు,
నొక్కంపుఁ బలుకమి యొగి నెన్మిదంట,
నిక్కమూర్పులు లేమి నెఱఁ దొమ్మిదంటఁ,
జావుఁ బదంటఁ బ్రియ్యని పరిహాసంకు
భావింప నివియ దశావస్థ లగుప్రు ;
దా విధిఁ బాయక చావక చచ్చు
నవిషయావస్థ లిరెరి కగును

... ...

నంబె పరమనాథుల కథలో కొక్కోకశాస్త్రము నంతటిని ఇమిడించిన సోమనాథకవికి శృంగారవర్ణనసామర్థ్యములో ఏమి కొరత ఉంటుంది?

హాస్యరసము భారతీయశాస్త్రములలో వ్యాఖ్యాతము. వికారము లైన అంగవ్యాపారముల అనుకరణముల చేతను, తిండిపోతనము త్రాగుబోతుతనముల వర్ణనచేతను, శీఘ్రముగా నగవుపుట్టించే హాస్యమెక్కువకనబడుతుంది గాని, చల్లనిహాస్యము, చిరునవ్వును పుట్టించి మనస్సు నానందింపచేసేహాస్యము సంస్కృతములో వలెనే తెనుగులోకూడా చాలా తక్కువ అని చెప్పవచ్చును. పింగళిసూరన గ్రంథములలో అది కొంచెముగా కనబడుతుంది; ఆతరువాత చేమకూరి వేంకటకవి విజయవిలాసములో కొంత గోచరిస్తుంది. ఆంధ్రములో పూర్వకావ్యములలో ఇట్టిసహజమైన హాస్యరసము లేనేలేదనవ

మతిశయోక్తి కాదు. పాల్కురికి సోమనాథుని పండితారాధ్యచరిత్ర ములో అట్టిహాస్యము కొంత దోబూచులాడుచున్నది. సూరసాని యింటిలో మాదిగవేషములో ఉన్నశివుకు మాదిగయే అని నిశ్చయించి అచ్చట చేరిన బ్రాహ్మణులు:

అగ్రహారంబును నలుకువ లేక

ఉగ్రశంకరుఁడు రన్నలుకును లేక
యీ కసుఁ దానొక యయగారువోలె
నిం వేషధారి జంగిలియున్నవాఁడు,
నచ్చఁదనకు జాన్రవడిఁ దప్ప దనుచుఁ
వెచ్చురిఁ గుడిచియే చచ్చద సనుచు
నాయంత్యజాం మురంగో.........

పం. చ. (౧) ౧౨౪

అని పలికిన నటకారపు మాటలలోని హాస్యము రమ్యముగా ఉన్నది.

మాయలు నన్నక మాఁదిగకొయ్యఁ
జూపుము చూపుమెచ్చోట దాచితివో

పం. చ. (౧) ౧౩౧

'మాదిగకొయ్య' అని బ్రాహ్మణు లనటములో వెగటైన హాస్య మున్నది.

పండితారాధ్యుడు వేదాంతవాదమును పడగొట్టి,

మొదల నీవేదాంతమున కభిప్రాయ
మిదమిత్థ మని నిశ్చయింపక నకల

వేదాంతవిషయాభినేకంబు నకు
లేదు; - కించిత్సాంఖ్యవాదినో కాని

పం. చ. (౧) ౫౬౦

పైదానిలో 'కించిత్' అనేశబ్దము మందహాసస్ఫురక మౌతున్నది. బొగ్గులు 'చంపి పెట్టినంగాం' త్రాసు, కాని 'చంపగా' చంద్రహాసు కూడాను. పం. చ. (౧) ౫౬౫. పండితునితో వాదమునకు వచ్చిన ప్రతిపక్షు లంటున్నారు:

(శివుని) అపవిత్రు నొకనైనమని సమర్థించి
పలికెద విదియు, నపండితత్వంబు -
కలిమియె? విద్వన్నికాయంబునకు గాదె?
పొదపద మింక నిషేధింపంబు గట్టి
చదువులు గిదువులు సాలింపుము"

పం. చ. (౧) ౬౦౪

ఆనడమువల్ల పండితుని చూచి అతని విద్వేషులు కూడా నవ్వ ఉండవలెను. అంచెన్న శివునితో మోటుగా బావమరదిహాస్యము చేస్తున్నాడు.

'జడ్డలాడెదుకాక శంకర ! నేను
గ్రుడ్డినో మఱి నీవు గ్రుడ్డివో చెపుమ;
కోల నిచ్చెదువాడు గుడికడ నుండం
జాలక నసగాడు బెట్టి చనియె నింటికిని;
నంబో యనిన నోంటి నరుగుదేనేర,
నంబా యనిన నోంటి నరుగుదేనేర' అని

పం. చ. (౨) ౧౧౨

రౌద్రరసము దక్షాధ్వరధ్వంసము, ప్రళయలీల మొదలయినవాటి వర్ణనములలో నిండుకొని యున్నది. బసవని నిర్యాణవార్త విని పండితుడు పలవించినపట్టు కరుణరసముప్పొంగి అనేకమయినవాటిలో ఒకటి. వీరరసము మడివాలు మాచయ్య మొదలయిన వీరభక్తుల కథలలో వెల్లివిరిసినది. అద్భుతరసము మల్లికార్జునశివుడు గోనయ్యకు శ్రీశైలముమీది అద్భుతవిషయములను చూపించే సందర్భమున అందగించినది. బీభత్సము అల్పాయుష్కుడని తెలియనందుచేత బెలిదేవి వేమనారాధ్యు లాశీర్వదింపకపోగా కాలగతిపొందిన రాజు శవము వర్ణనము ఏవపుట్టించి భీతిగొలిపిన పట్టున కనబడుచున్నది. భయానకరసము పల్నాటి సోముని వంశక్షయవర్ణనము చేసినచోట ప్రవహించినది. పండితారాధ్యుని లింగార్చనావర్ణనసమయములలో శాంతరసము మూర్తీభవించినది. శృంగారరసముల కుదాహరణములు సోమనాథుని కావ్యములలో నిండుకొని యున్నవి. ఎక్కువ ఉదాహరణము లిచ్చి గ్రంథవిస్తరము చేయబడలేదు.

మహాకావ్యములో పద్దెనిమిది వర్ణనము లుండవలెననెడు లాక్షణికసంప్రదాయము. కాని, ఈ అష్టాదశవర్ణనము లేవి అనే విషయములో అభిప్రాయభేదమున్నది. శైలము, అంబుధి, పురము, రాజు, ఋతువులు, రాత్రి, యుద్ధము, మంత్రము, ఉద్యానము, చారుడు, సరితము, వివాహము, జలక్రీడ, విప్రలంభము, చంద్రోదయము, సూర్యోదయము, పుత్త్రికము, మధుపానము అని ఒక పట్టిక ఉన్నది. కావ్యములో ఈ వర్ణనలే ఉండవలెననెడు కావ్యరచన క్షీణదశలో వచ్చినవాటి సంప్రదాయము. పాల్కురికి సోమనాథుడిట్టి లాక్షణికాజ్ఞలకు లోబడే ఘటము కాదు. అష్టాదశవర్ణనలే ఉండవలెననుట యెందుకు? వాటికి ముమ్మడి నలుమడి వర్ణనలనుకూడా అతడు చేసినాడు. వాటిలో కావలిస్తే ఈ పద్దెనిమిదివర్ణనలుకూడా

ఉన్నవి. కావ్యములో పద్ధమిని వర్ణన లున్నది సత్కృతి అవుతుంది అని అతడు చెప్పినదానికి వర్ణనలా సంఖ్యను తప్పక న పరిచూపెదు, కావ్యము వర్ణనబహుళముగా ఉండవలెను అని అర్థము.

సత్కృతిలో అలంకారములు ముప్పైఆరుండవలెనని సోమనాథుడు చెప్పుట మాత్రని కాలము నాటి సంప్రదాయమై ఉండిన ప్రాచీనత్వమును తెలియజేస్తుంది. భామహుడు, దండి, ఉద్భటుడు, వామనులు చెప్పిన అలంకారములసంఖ్య ముప్పైఆరు ప్రాంతములో ఉంటుంది. భామహుడు అలంకారములను నాలుగువర్గములుగా విభజించినాడు. మొదటివర్గములో (౧) అనుప్రాసము (౨) యమకము (౩) రూపకము (౪) దీపకము, (౫) ఉపమ, అనేవి చేరినవి. రెండవ వర్గములో (౧) ఆక్షేపము (౨) అర్థాంతరన్యాసము (౩) వ్యతిరేకము (౪) విభావన (౫) సమాసోక్తి, (౬) అతిశయోక్తి అనేవి చేరినవి. యథాసంఖ్యము, ఉత్ప్రేక్ష, స్వభావోక్తి మూడవవర్గములోనివి. నాలుగోవర్గములో అతడు ఇరువదినాలుగలంకారములను చేర్చినాడు. ఈరీతిగా భామహుడు చెప్పిన అలంకారములసంఖ్య ముప్పై ఏడయినది. భామహునికి తరువాతివాడైన దండి ముప్పైయైదర్థాలంకారములను పేర్కొన్నాడు. శబ్దాలంకారములన్నీ ఒక్కటిగనే అని అతని అభిప్రాయము కాబట్టి, అతడు వివరించిన ప్రధానాలంకారముల సంఖ్య ముప్పైఆరవుతుంది. ఈ ప్రధానాలంకారములలో కొన్ని ఉపభేదముల నాతడు వివరించినాడు కాని ప్రధానాలంకారసంఖ్యా గణనములో వాటిని చేర్చి చూపెడు. వామనుడున్నూ ఉద్భటుడున్నూ చిన్నచిన్న భేదములతో అలంకారసంఖ్యను ముప్పైయారింటి ప్రాంతములోనే ఉంచినారు. ఆ వెనుకటివారు ఆ సంఖ్య నమితముగా పెంచినారు. కాబట్టి వారికంటె సోమనాథుని అలంకారములు ముప్పైఆరు అనే ఆలంకారికసంప్రదాయము ప్రబలముగా ఉండిన కాలమువాడని నిశ్చయింపవచ్చును. నిరలంకృతిగా సోమనాథుని

పలుకు బయలుదేరను కాబట్టి అగూ అలంకారములకు ఉదాహరణములను సులభముగా ఏర్పాటుచేయవచ్చును.

అలంకారముల తరువాత కావ్యమునకు ముఖ్యమని సోమనాథుడు వచించినవి అర్థభావములు. ఇవి షడ్విధములని అతని అభిప్రాయము. స్థాయిభావములు, విభావములు, అనుభావములు, సాత్త్విక భావములు, సంచారిభావములు, అనేవే అర్థభావములని సోమనాథుని అభిప్రాయమై ఉంటుంది.

ఈ రీతిగా సోమనాథుడు తనవాటి అలంకారికసిద్ధాంతమును పేర్కొని కావ్యత్వసిద్ధివిషయమై తన అభిప్రాయమునుకూడా సూచించినాడు. రసమునకు భావము ప్రధానము. భావము 'తలఁపు బలుపు' మూలముగా బయలుదేరవలెను. పనిపట్టి బలాత్కారముగా సృష్టి చేసినది భావము కానేరదు. కావ్యరచన లోకప్రయోజన ముండవలెను. ప్రతిపాదితవిషయము 'సకలవేదపురాణ సమ్మత' మై, వేదాంత 'రహస్యసిద్ధాంత' స్థాపనమూలముగా మోక్షహేతువు కావలెను. కావ్యము 'లోకహితార్థ'ముగా రచింపబడవలెను. కావ్యవస్తువు కేవల కల్పితమై ఉండక శ్రుతిస్మృతిపురాణేతిహాసములలోని కథలను 'మాతృక' గా కలిగిఉండవలెను. కవికి 'వాక్ప్రౌఢశక్తి' ఉండవలెను. అతడు 'అంగ్యాక్షరముల వశ్యాక్షరరచన' చేయగల ప్రజ్ఞ కలవాడు కావలెను. 'కవయః కిం న పశ్యంతి' అనే సూక్తి చొప్పున కవి సమస్తవిషయములను తెలిసినవాడుగా ఉండవలెను. కావ్యబంధము బిగువుగా ఉండవలెను గాని 'వత్తును జొరఁగుఁ బిసుకుచందమ్మఁ బిలిబిలికృతి' గా ఉండరాదు. 'యాగులు రచనాప్రౌఢులు కావ్యనీతులు రీతులు నేర్పులుట్టంగ'. కావ్యమును సాగించవలెను. కావ్యములో కథాప్రశస్తి నిండుకొని ఉండవలెను. చెప్పిన విషయము వాయూరగా పావనమైనట్లు చెప్పవలెను. వినేవారు వీనులార

వినేటట్లు చెప్పవలెను. నవరసరసికతకు పేరుగొన్న వరకవులు మెచ్చుకొనేటట్లు కావ్య ముండవలెను.

సోమనాథుడు విస్తరించిన కావ్యగుణములున్ను దోషములున్ను లాక్షణికులు వివరించినవాటికి భిన్నముగా ఉన్నవి. లక్షణగ్రంథములలో కావ్యగుణములు శ్లేష, ప్రసాదము, సమత, మాధుర్యము, సుకుమారత, అర్థవ్యక్తి, ఉదారత్వము, ఓజస్సు, కాంతి, సమాధి అని పది. కాని సోమనాథుడు సరళత, ప్రసన్నత, చెన్ను, పరిణతి, గణపదపద్ధతి, శబ్దశుద్ధి, ప్రయోగప్రసిద్ధి, కథాసమృద్ధి, నానుడి, వడి, మితి, రతి, అర్థపుష్టి, నైజము, [illegible], వినూత్నసృష్టి, విశేష్యవిశేషణశ్లేష, సొంపు, సుకుమారత, పెంపు, మాధుర్యము, మృదుత్వము, ఓజ, ఋజువు, యమకము, గమకము, యతి, గతి, కారకము, పూరకము, క్రియ, కాంతి, విశ్రాంతి, సంధి, బెడంగు మెఱుంగు, సమానసంగతి, అక్షరశయ్యాసంఘటన, నిపుణత, రసికత, సమాధానము, ఉపమానము, అవధానము, ఉత్ప్రేక్ష, లక్ష్యలక్షణవ్యక్తి, అలంకారయుక్తి, ఏకత, సుగతి, విచక్షణత, అని నలభైతొమ్మిదింటిని ప్రపంచించినాడు. పైని పేర్కొన్నలో సూచించిన పదింటిలో తొమ్మిదిన్ని ఇంచుమించుగా లక్షణగ్రంథములలోని కావ్యగుణముల పేళ్ళే. 'బెడంగు' అనేది దశగుణములలోని ఉదారత, అవుతుందేమో! 'యస్మిన్ సతి నృత్యంతీవ పదాని' అని శబ్దగుణమైన ఉదారత్వము పరముగాను, అగ్రామ్యత్వమని అర్థగుణమైన ఉదారత్వము పరముగాను వామను డాపదమునకు నిర్వచనముచేసినాడు. వామనుని ప్రకారము కావ్యగుణములు పదే అయినా శబ్దార్థములకు ప్రత్యేకముగా సంబంధించినవై అవి ఇరవై అవుతున్నవి. కాని, సోమనాథుడు కావ్యగుణములను వివరించేటప్పుడీ యాలంకారికుల మార్గము నవలంబించలేదన్న మాట స్పష్టము.

సంస్కృతలాక్షణికులు కావ్యదోషములనుకూడా పదింటిని చెప్పినారు. సంఖ్య పదే అయినా ఆలంకారికుల ప్రకార మాదోషములన్నిటిలో కొంచెము భేదము కనబడుచున్నది. భరతుడు ప్రపంచించిన దోషములు గూఢార్థత, అర్థాంతరము, అర్థహీనత, భిన్నార్థము, ఏకార్థము, అభిప్లుతార్థము, న్యాయాదపేతము, విషమము, విసంధి, శబ్దచ్యుతి, అని పది. భామహుని ప్రకారము అపార్థము, వ్యర్థము, ఏకార్థము, ససంశయము, అపక్రమము, శబ్దహీనత, యతిభ్రష్టము, భిన్నవృత్తము, దేశ-కాల-కలా-లోకన్యాయ-ఆగమవిరోధము అని పదిదోషములు. అతడు నేయార్థము, క్లిష్టము, అన్యార్థము, అవాచకత, గూఢశబ్దాభిధానము, అయుక్తిమత్త్వము, శ్రుతిదుష్టము, అర్థదుష్టము, కల్పనాదుష్టము, శ్రుతికష్టము, అని మరి పదిదోషములనుకూడా పేర్కొన్నాడు. భామహుడు చెప్పిన దోషములనే దండికూడా వివరించినాడు; కాని, ఆ దోషముల నిర్వచనాలలో ఇద్దరికిన్ని భేదమున్నది. గుణములకు వ్యతిరేకమైనది దోషమనికూడా దండి చెప్పినాడు (౧) శ్లేషకు వ్యతిరేకమైనది శిథిలము (౨) ప్రసాదమునకు వ్యుత్పన్నము (౩) సమతకు వైషమ్యము (౪) సుకుమారతకు దీప్తము (౫) కాంతికి అత్యుక్తి (౬) అర్థవ్యక్తికి నేయార్థత్వము, అనేవి దోషములుగా వివరించి పేర్కొన్నాడు. తక్కిన నాలుగు గుణములకున్ను వ్యతిరేకములయిన దోషముల నాతడు పేర్కొనలేదు. ఆలంకారికదోషనిరూపణ మిట్లుండగా సోమనాథుడు తాను స్వీయముగా జడ్డి, ఊరకము, అపశబ్దము, అక్రమము, పొల్లు, విక్రియ, జడను, పాటవు, అసంఘటన, కాకు, వ్యర్థము, అసంగతి, విరసము, వైకల్యము, అత్యుక్తి, వైరిపదము, తలవిరుప్పు, అసమగ్రతి, శిథిలబంధము, ఒలుపు, అబంధము, గ్రామ్యోక్తి, కంటకము, గ్రాస, ఛందోవిరుద్ధము, అని ఇరవైఅయిదు కావ్య

దోషములను వివరించినాడు. ఈ గుణదోషములనే సోమనాథుని బసవపురాణమును కన్నడించిన భీమన ఈ క్రింది షట్పదులలో సంగ్రహించి చెప్పినాడు.

గుణములు

సరస మృదుతర యమక గమక వి -
సర సమానప్రాస దేశీ -
సరణి శబ్దార్థోపమాచాతుర్య మాధుర్య
సరళ పదశయ్యా దృఢ వ్యా -
కరణ యుత లాలిత్య నియమా -
క్షుర సలక్షణ భావమాగిరె రచిసువెం కృతియూ.

దోషములు

వైరిపద మపశబ్ద మచమ -
త్కార మక్రమోపమె వియతి పద
పూరకం దుస్సంధి యనిబద్ధం విరుద్ధార్థం,
నీరసం శైథిల్యవర్ణం
కారకవిరహితం క్రియాలం
కారహీనమెనిప్ప పొళ్లం తూంత్రి, కళెదింతూ

కావ్యము లోకహితార్థము రచింపబడవలెనంటే, అ 'సర్వసామాన్యము'గా, అనగా, పండితపామరుల కందరికిన్ని ఆనంద జనకముగా ఉండవలెను గాని, ఏకొలదిమంది విద్వత్కవుల మెప్పు కోసము మాత్రమే వ్రాయబడకూడదు. సోమనాథునికి పూర్వమం

దుండినది 'ఆరూఢ గద్య పద్య ప్రబంధపూరిత సంస్కృతభూయిష్ఠ రచన'. అది 'సర్వసామాన్యము కాదు. కావ్యమునకు ప్రసాదగుణము ముఖ్యము. ఈగుణము కలుగడానికి 'జానుతెనుగు' పనికివచ్చేటట్లు మరొకటి పనికిరాదు. 'జాను' అనేది 'చదును' శబ్దమునకు రూపాంతరము. 'చదును' 'చదుగు'నకు రూపాంతరము. ఇది 'చతుర' శబ్దభవము.

'జానుతెనుగు' లేక 'చదువైన తెనుగు' అంటే లోకవ్యవహారములోనున్న, సర్వజన సుబోధకమైన తెనుగు. దీనినే సోమనాథుడు 'తేటతెనుగు' 'తిన్నని' సూక్తి అనికూడా అన్నాడు. దీనినే కర్ణాటకలాక్షణికులు 'సమసంస్కృతోక్తి' అన్నారు. ఆదికవుల విద్వత్తను ప్రకటించడానికి నిఘంటువ్యాకరణముల మూలముగా బోధపడే సంస్కృతపదభూయిష్ఠముకాక, అదేపనిగా, వికారముగా, బలవంతముగా, ఏర్చికూర్చిన 'అచ్చతెలుగు' మాటలతో మాత్రము కూడిన భాషయున్నా కాక, లోకవ్యవహారసిద్ధములైన సంస్కృతాంధ్రపదములతో పలుకవలెను. 'తెలుగుమాటలయ్యా!' అని ఎవరైనా యీసడిస్తారేమో – నా కవివేకము. తెలుగుమాటలయితే నేమి? వాటిని 'వేదముల కొలదియకాఁజూడ' వలెను.

భాష ఎట్లో ఛందస్సుకూడా అట్లే 'సర్వసామాన్యము'గా ఉండవలెను. 'ఉరుతరగద్యపద్యోక్తులకంటె' ద్విపదలు 'సరసము'లైనవి. ద్విపద అంటే సామాన్యమైనదా! 'ఐహికాముష్మికద్విపద పోసు వసుట చేత'దాని కావేగు కలిగినది.

సోమనాథుని రచనకు ప్రత్యేకలక్షణముల నింతకుపూర్వము పేర్కొన్నాను. వాటిలో కొన్నిటికిమాత్ర ముదాహరణములను చూపిస్తున్నాను:

ప్రభాతవర్ణనము (౧) ౨౬౧-౨; సూర్యాస్తమయవర్ణనము (౨) ౪౨౧; భాషాసౌభాగ్యము (౧) ౧౮౬, ౧౮౭, ౧౭౭-౯, ౨౪౧; మొద; ఉపమానపరంపర I. ౭; ఆవేశము వచ్చినప్పటిభావ (౧) ౬౨; సిద్ధాంతమును నిష్కర్ష చేసేవిధము (౧) ౮౮; నోటి బూతుకరము, ఔద్ధత్యము (౧) ౫౭౬, ౬౮౬; కోపము వచ్చినప్పటి రచన (౧) ౨౭౩; శబ్దమర్థమునకు మెరుగెక్కించడము (౧) ౨౧౯; (౨) ౪౦౦-౨; కంటికి కట్టినట్లు చిత్రించడము (౧) ౧౧౬-౧౮, ౧౨౩, ౧౩౩, ౧౪౮, ౩౯౩, ౫౯౫ (౨) ౬౭; మొద; కవితా ప్రవాహము (౧) ౭౫, ౪౨౩; అనుప్రాసరచన (౧) ౯, ౧౬౧, ౧౬౩, ౨౦౩, ౨౬౮, ౨౬౯, ౩౭౫, [illegible]౬౩, [illegible]౬౫, (౨) ౧౮౮-౭, ౧౭౧-౨, ౨౩౭-౪౦, ౩౦౫, ౩౨౫, ౩౬౫, ౩౬౪, ౩౯౩ మొద.

సమానసందర్భములలో పూర్వము వాడిన వాక్యములనే మళ్లీ వాడడము. ఒక్క ఉదాహరణము:

మస్తకవిన్యస్త హస్తుఁడైలిన్నఁ బ్రస్తుతింపుచు. బ. ౧.౨, మస్తకతట న్యస్తముకుళితహస్తుఁడై బ. ౯౫; మస్తకవిన్యస్తహస్తులై మునులు, ప్రస్తుతం బెలుఁగుచుఁ బ్రస్తుతుల్ సేయ, బ-౭౬, ౧౧౧ సకలమానవులు మస్తకతటన్యస్తముకుళితహస్తులై మొగి జయపెట్ట (౧) ౧౫౯; మస్తకవిన్యస్తహస్తుఁడై (౧) ౨౪౨, ౮౧౮; (౨) ౧౪౩, ౧౫౩; ఇట్లే (౧) ౨౯౯, ౩౧౬, ౩౨౫, ౩౨౮; (౨) ౧౮౫; మొద.

మళ్లీ మళ్లీ అనేవాక్యములను చేర్చడానికి మరికొన్ని ఉదాహరణములు :

జనని జనక శశోరపితరాపహరణ కర్తుఁడు (౨) ౯౫; అనేకస్య సందర్భనానేకస్య వినమితానేకస్య వాగ్బంధురాలింగ

నాది సముచితసవినయ సత్కారపూర్వకముగ. (౨) ౧౬౦; మందరభూధర సుందరసుకరకందరాంతర్బిల మందిరుం పెసుచు (౧) ౧౧౧, కన్నప్పదేవునికన్నులపఖులా...బ. ౯౬౭ తిరిగీ ఇట్లే పండితారాధ్యుడు అమరారామములో కన్నులను పొందినప్పుడుకూడా; బసవపురాణములోని శివతాండవవర్ణన. బ. ౪౮, అట్లే పండితారాధ్యచరిత్రములోనున్న; బసవపురాణములోని గణవర్ణనకును (బ. ౯౯) పం. చ. లోనిదానికిన్ని పోలిక; ఇట్లే (౧) ౧౨౫, ౨౮౫; (౧) ౨౨౫, ౨౮౫, ౩౦౨; (౧) ౭౬౭, ౫౮౬, ౬౪౬; (౧) ౨౨౦, ౨౬౯, ౨౪౧

ద్విపదల వడికలోనిమార్పు: (౧) ౯, ౨౭౪, ౨౫౧, ౨౫౩, ౨౬౪, ౨౯౪, ౩౯౪, ౭౦౦, ౫౨౬, ౬౫౨-౩; (౨) ౨౪; ౬౬, ౨౮౭-౫; ౨౯౪, ౩౭౮, ౩౪౧-౨; ౩౪౯, ౭౨౪-౯, ౭౫౪, ౭౮౯,

దీర్ఘసంస్కృత సమాసరచన: (౧) ౫౧, ౧౪౨, ౨౫౨ ౬౧౩, ౬౫౯-౬౧; ౬౪౨-౩, (౨) ౩౬-౪;

సోమనాథుని వర్ణనలన్నీ లాక్షణికుల సూత్రముల ననుసరించి ఉండక, లాక్షణికులే ప్రత్యేకముగా గుర్తింపవలసినవిగా ఉన్నాయి. ఈ మహాగ్రంథములో ఒక్కచోటమాత్రె మతడు కొంచెము కక్కుర్తిపడినాడు. వచనవోస్నేమశాలిత్వమునకు పేరు నిలుపుకొన్న సోమనాథుడీ క్రింది ద్విపదల నెందుకు వ్రాసినాడా అని సందేహము కలుగుతున్నది. కొన్ని ప్రతులలో ఆ పంక్తులు లేకుండా ఉంటే అవి ప్రక్షిప్తములని త్రోసివేసి ఉందును. కాని, అవి అన్ని ప్రతులలోను ఉన్నవి. లాక్షణికసంప్రదాయము తనకు తెలియకపోలేదని చూపించడాని కట్లు వ్రాసిఉంటాడా?, ఎట్లయినా అవి ఆ సందర్భములో భేదమును తగ్గిస్తున్నవని చెప్పకతప్పదు. పరమునాదిని తలచుకొ

సంతెన్న విరహోద్వేగం పొందుతూ 'ఓమాలతిమా, ఓనారికేళమా, ఓ అశోకమా, ఓఘనసారమా, ఓచంద్రమా' అని [illegible] కనబడిన చెట్లను, వస్తువులను సంబోధిస్తున్నాడు. వాల్మీకి రామాయణములో కూడా రాముడు సీతనుంచి ఎడబాసి విరహార్తుడై ఇట్లే పలవించినాడు. ఇది రామాయణానుసరణ మని తృప్తిపడినా, సోమనాథుని ఇతర రచనలున్నూ దీనికిన్ని పొత్తు కుదురదు. (౧)

సోమనాథుడు పెద్దవిద్వాంసుడని ప్రసిద్ధుడు. కాని, అతడు ముఖ్యముగా భావకుడు. వర్ణనలు చేసేటప్పుడు అనేకశాస్త్ర విషయములను తెలిసి తెల్పినవారికి వ్యంగ్యగర్భాలుగా చెప్పినా, ఆ విషయమును సంపూర్ణముగా, పరిష్కారముగా చెప్పలేకపోయినా అతనికి తృప్తి లేదు. ఈ విషయములో నాచనసోము పేరెన్నిక గలవాడు.

౭

ద్విపద

కన్నడులకు త్రిపది వలెనే, అట్లే తెనుగువారికి ద్విపద జాతి, [illegible] [illegible]. అది తెనుగువారి జీవితములో అల్లుకొనిపోయినది. తెనుగులో కావ్యములేని [illegible] [illegible] [illegible] [illegible] ద్విపదలో [illegible] [illegible] ద్విపదవిశేష [illegible] [illegible] కూడా [illegible] [illegible]. దాని [illegible] [illegible] పల్లెపాటలలో, [illegible]లలో, [illegible]లలో, [illegible]లలో, [illegible]లలో, [illegible]లలో, తెనుగువారి [illegible]లోని సమస్త [illegible], [illegible], [illegible], వారి కోపము, వారి [illegible], [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చేతులలో పడినముచేత [illegible] [illegible]. దాని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

అన్నిరంగములలోను ద్విపద అత్యుత్తమంగా [illegible]ముగా [illegible]. మూడింద్రగణములమీద ఒక సూర్యగణము చేరిస్తే ఒకపాదము అవుతుంది. పాదములోని మొదటి రెండు గణముల మీద యతి ఉంటుంది. ఏపాదముయతి ఆపాదములో సరి. అటువంటి రెండుపాదములకు ప్రాసాక్షరము కలుస్తుంది. యతికిమారుగా ప్రాస

యతినికూడా వేరేసంప్రదాయము ప్రారంభమైనదని సోమనా థుడు చెప్పినాడు. కాని, ఆతని కాలమున కొందరుచేతనో అట్లు చేయకూడదనే నిషేధము వచ్చినది. సోమనాథుడు దానిని ముందు గణించలేదు. ఏపాదమున కాపాదము ప్రత్యేకముగా పంపవలెననిన్ని, పాదము లోని మున్నపదము తరువాతిపాదములలోనికి ప్రవహింపకూడదనిన్ని మరొక సంప్రదాయ మేర్పడినది. దీనినికూడా సోమనాథుడు మన్నించలేదు.

సోమనాథుని తరువాత ద్విపదవాఙ్మయము విపరీతముగా బయలు దేరినది. విస్తారమునుబట్టి చూచినచో ఇతరవాఙ్మయముకంటె ద్విపద వాఙ్మయమే ఎక్కువగా వున్నట్లు కనిపిస్తుంది. ఈ క్రింద యుగములలో బయలుదేరిన ద్విపద వాఙ్మయమును గురించి కవికాలమును బట్టి సంగ్రహముగా తెలుపబడుచున్నది.

ద్విపదవాఙ్మయ కవుల చరిత్రము

పాల్కురికి సోమనాథుడు

ఇతడు రచించిన ద్విపదకావ్యములలో బసవపురాణము, పండితారాధ్యచరిత్రము ముఖ్యములు. సోమనాథుని జీవితమును గురించిన్ని, గ్రంథములను గురించిన్ని ఈపీఠికలో ఇదివరకే వ్రాయ బడెను.

గో (కో) న బుద్ధరాజు

ఇతడు విఠలభూపతి పుత్రుడు. బుద్ధక్షితిపతి పౌత్రుడు. ఈ బుద్ధభూపతి తాత పేరు గన్నవరేంద్రుడు. గన్నవరేంద్రుని తండ్రి గోనకాటిభూపతి.

గోన బుద్ధరాజుకవి తనతండ్రి విఠలుని ఆజ్ఞచొప్పున రామా యణము షట్కాండలను ద్విపదకావ్యముగా రచించినాడు. ఈరామా

యణము లోకములో రంగనాథరామాయణ మని ప్రసిద్ధికెక్కినది. రంగనాథుఁ డనే ఒకానొక కవి ఈ గ్రంథము వ్రాసి విఠ్ఠల, బుద్ధరాజుల పేర్లను గ్రంథములో చేర్చినాఁడని పండితలోకములో ఒక జనశ్రుతి ఉన్నది. ప్రాచ్యకవిస్తుతులలో సాధారణముగా రంగనాథుని పేరు ఆంధ్రకావ్యములలో కనబడుతూ ఉండడమే ఈ నామకరణకారణము కావచ్చును. కాని, (రంగనాథ) విఠలుని కంకితముగా రచింపబడినది చేతనే గ్రంథమునకు రంగనాథరామాయణ మనే పేరు కలిగెనని నా అభిప్రాయము. రంగనాథుఁ డనేకవియే గ్రంథము రచించినట్లయితే అతని ఇంటిపేరుగాని, కులగోత్రాదులుగాని, తల్లిదండ్రుల పేర్లుగాని మనకు తెలిసేవి.

కాచభూవిభుఁడు - విఠ్ఠలభూవిభుఁడు

వీరు సోదరకవులు. ఇంటిపేరు గోనవారు. బుద్ధభూవిభు నికొడుకులు. వీరిద్దరును రామాయణము షట్కాండములను తెనుఁగున ద్విపదగా రచించినారు. దీనినే రంగనాథరామాయణ మంటారు. (పాండురంగ) విఠలనాథుఁడనే పేరు గల తన తండ్రిని కృతిపతిగా గల రామాయణము కాబట్టి దీనికి రంగనాథరామాయణమనే పేరు వచ్చి ఉండవచ్చును. రంగనాథుఁ డనేటి ఒక కవి ఉండేవాఁడనిన్ని, అతడు గ్రంథములో విఠల, బుద్ధభూవిభుల పేర్లు చేర్చి గ్రంథము రచించినాఁడనిన్ని ఒక కథ ఉన్నది. తెనుఁగుకవులు ప్రాచ్యకవులను స్తుతించేటప్పుడు రంగనాథుని పేరే ఉదాహరించినారు. రంగనాథుఁ డనగా బుద్ధభూవిభుని తండ్రి అయిన (పాండురంగ) విఠలభూవిభుఁడే కాని మరిఒకఁడు కాఁడు.

బుద్ధభూవిభుఁడు రామాయణమును రచించి ఉత్తరరామాయణమును తన కొడుకు లిద్దరిచేతను చెప్పించి, తానే దాని అంకితము నందు

కాని, స్వయముగా కవి కావడమే కాక, కవి జనకుడు కూడా అయినాడు.

కాచభూవిభునికి 'మీసరగండ' అనిన్ని, విట్ఠలభూవిభునకు 'మను' అనే బిరుదములున్నూ ఉన్నవి.

పినయెల్లయ

ఇతడు 'పిల్లగద్దె పాటిపోట్లాట' అనే కీర్తనను ద్విపదగా రచించిన కవి; కోమవారి గోత్రుడైన గంగుల యెల్లయ్య కొడుకు. ఈతని పేరే వాగ్దేవికి ... ద్విపదకావ్యముగా ఎంచి ఉండెను. అది యిప్పుడు లభ్యము కాదు. ఈతనినే కామమగారి కవి అని కూడా అంటారు. దీనిలోని కొన్ని పాట్లాటలు ప్రత్యేక గ్రంథముగా ప్రచారములో ఉన్నవి. ఇవి పదములను పాడేవారి నోళ్లలో పడి భాషావిషయములో చాలా వికారములకు లోనైనవి. తప్పుల తడకగా అచ్చుపడిన ప్రతులు ఆ పుస్తకాలలో లభ్యమవుతున్నవి. ఈ గ్రంథము ప్రకారము పల్నాటి వీరుల చరిత్రమునుగాక, వీరరస ప్రధానముగా ఉన్నది.

పల్నాటి భారతకర్తలు

పల్నాటి వీర చరిత్రను గురించి గ్రంథములు లోకములో అనేకములుగా ఉన్నవి. కాని, ఇవేవిన్నీ సంపూర్ణమైనవి కావు. ఒక్కొక్క గ్రంథానిలో కొంతకొంత భాగము మాత్రమే ఉన్నది.

బాలునియుద్ధము, కన్నమనేనియుద్ధము, అనే భాగములుగల ప్రతులలో కవి పేరు ఇట్లు చెప్పబడినది.

ఒక ప్రతిలో :

వంశను భరద్వాజ వంశవర్ధనుడ
మారయపుణ్యాభీమాంబకమ్మునను

స్థిరముగాఁగలిగిన తేజంబుఘనుఁడ
గారవంబైనట్టి ఘనుఁడ శ్రీనాథు
చేపట్టివీరుల చరితమంతయును
తగఁజెప్పె నాచంద్రతారార్కముగను

అని యున్నది. దీనినిబట్టి శ్రీనాథుని సహాయముతో ఎవడో ఈ గ్రంథమును రచించినట్లు తెలుచున్నది. మరిఒక ప్రతిలో—

ఘనుఁడైన శ్రీనాథకవిరాజరాజు
చెన్నువిస్తృతిఁజేసెఁ జిత్తముప్పొంగి
బాలుని విక్రమ ప్రథయంతయును
విరచించె జనులకు విదితంబుగాను.

అని యున్నది. దీనినిబట్టి గ్రంథము శ్రీనాథవిరచితమే అని చెప్పవలెను. ఇట్టినీరసరచనము శ్రీనాథునంతటివాడు రచించి యుంటాడా అని సందేహము కలుగుచున్నది. కాని, ఇది పామరజనుల ఉద్దేశింపబడినది. కాబట్టి నాటు శైలిగా రచింపబడి ఉంటుంది. ఇంతేగాక, పాటగాండ్లనోళ్లలో పడి మూల మనేకవికారములకు లోనై యుండవచ్చును.

'ఖడ్గపోట్లాట' భాగముగల ఒకప్రతిలో దానికర్త మల్లయ అని తెలుపబడినది. ఈ మల్లయ కౌండిన్యగోత్రుడయిన గొరగూ వాగ్యాని కొడుకయిన రామనమంత్రికిన్ని అమ్మలాంబకున్ను పుత్త్రుడు.

'కొమ్మరాజుయుద్ధము' అనేభాగముగల ఒకప్రతిలో—

"సంగీత సాహిత్య చాతుర్యకవితఁ
జెప్పనేర్చినవాఁడఁ జేజెర్ల చెన్న

రాయని...మహిమం బెంపొందువాఁడ,
........................రామిసెట్టి
సర్వనార్యసుతుండ,............
...కొండనాహ్వాయుఁడను..."

అని కవి తన్ను గురించి చెప్పుకొన్నాడు.

ఈ రీతిగా పల్నాటివీరుల చరిత్రము భారతచరిత్రమును వలెనే శ్రీనాథ, మల్లయ, కొండనలు వేర్వేరు భాగములుగా రచించి అయినా ఉంటారు. లేదా, ఆముగ్గురున్ను గ్రంథమును సంపూర్ణము గానే ప్రత్యేకముగా వ్రాసి ఉంటే, నాటివాటిలోని భాగములు మాత్రము మిగిలి అయినా ఉంటవి అని ఊహించుకోవలెను.

మడికిసింగన

ఇతడు జ్ఞానవాసిష్ఠమనే పద్యకావ్యమును, భాగవతమనే ద్విపద కావ్యమును రచించినాడు. రుక్మిణీకల్యాణ మనేపేర ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారములో ఉన్న ద్విపదకావ్య మీతనిభాగవతము లోనిదని భాండాగారనివేదికలో తెలిపినారు కాని, అది దోషము, కోనేరునాథుని బాలభాగవతములోనిదై ఉండవచ్చును.

నాదిండ్ల గోపనమంత్రి

ఇతడు శ్రీకృష్ణదేవరాయలకాలములో కొండవీటి దుర్గాధ్య క్షుడుగా ఉండేవాడు. ఇతడున్ను ఇతనితమ్ముడు అప్పన్నయున్ను తిమ్మ మంత్రి కృష్ణాంబల కొడుకులు - వరదకేమణి పౌత్రులు - కృష్ణ రాయని మంత్రి అయిన సాళ్వ తిమ్మనికి మేనల్లుళ్లు - గోపనమంత్రి కొండవీటిలోని రాఘవస్వామి ఆలయమునకు ప్రాకారమును, గోపుర మును, మంటపములను కట్టించి, గుడికి బంగారుకలశము నెత్తించి,

స్వామికి మైదవోలు అనే గ్రామము నిచ్చినాడు. ఇతడు ప్రబోధ చంద్రోదయమునకు సంస్కృతవ్యాఖ్యను వ్రాసినాడు. మాదయ్యగారి మల్లన్న తన రాజశేఖరవిలాసమును గోపనతిమ్మడు అప్పనమంత్రి కంకితము చేసినాడు.

ఇతడు 'కృష్ణార్జునసంవాదము' అనే పేర గయామాహాత్మ్యకథను ద్విపదకావ్యముగా రచించినాడు. ఈగ్రంథములో ఈతనివంశక్రమ మిట్లు చెప్పబడినది—నాదిండ్లమంత్రికిన్ని గోపమాంబికకున్ను తిమ్మమంత్రి, చినతిమ్మన, కొండన, అని మువ్వురుకొడుకులు - వారిలో తిమ్మమంత్రికిన్ని కృష్ణమాంబకున్ను కోనమంత్రి, అప్పమంత్రి, అని యిద్దరు కొడుకులు పుట్టినారు. వారిలో అప్పయమంత్రి రాజశేఖర చరిత్ర కధినాయకుడు. ఇతడు 'శ్రీకృష్ణదేవరాయ సామ్రాజ్యభార ధురంధరు'డైన సాళువతిమ్మదండనాయకునికిన్ని లక్ష్మమ్మకున్ను పుత్రిక అయిన తిరుమలాంబను పెండ్లిచేసకొన్నాడు. గోపన్నమంత్రి నాగాంబికానాథుడై 'సాళ్వతిమ్మదండనాయకుని సంతత కృపామహిమ వినుతికెక్కిన కొండవీటిదుర్గంబు' నేలినవాడు. ఇతడు రచించిన కృష్ణార్జునసంవాదము రసవంతముగా ఉన్నది.

కవి కృష్ణదేవరాయల కాలమువాడు కాబట్టి క్రీ. శ. ౧౫౧౦ సం॥ ప్రాంతములవాడని చెప్పవచ్చును.

పిడుపర్తి బసవన

ఇతడు పిడుపర్తి సోమనయ్యకున్ను మల్లమాంబకున్ను పుత్రుడని [illegible] పురుషు 'పాలకురికి సోమేశ్వరారాధ్య శిష్యశిష్యప్రశిష్యుడని' ఇతడు చెప్పుకొన్నాడు. ఇతడు "వీరశైవదీక్షాబోధ" అనే గ్రంథమును కన్నడములో కెరెయ పద్మరసు రచించిన గ్రంథమునాధారముగా చేసకొని రచించినాడట. కెరెయపద్మరసు వీరశైవదీక్షాబో

ధను మొదట సంస్కృతములోను, తరువాత కన్నడములోను రచించి వాడట. పద్మరసు క్రీ. శ. ౧౧౬౫ సం|| ర ప్రాంతమువాడు పాల్కురికి సోమనాథునికి పూర్వుడు.

బసవన తనగ్రంథమును తిమ్మభూపతిపుత్రుడయిన వీరభూపతి కంకితము చేసినాడు. తిమ్మభూపతికి రాజశేఖరుడు, వీరసోమణుడు, గుర్వరాజు, వీరభూపతి అని నలుగురు కొడుకులు. ఈ నాలుగో కొడుకే వీరశైవదీక్షాబోధకు కృతిభర్త. వీరశైవశాస్త్ర ప్రచారము కోసము చెన్నబసవయ్య అనే యోగి వీరభూపాలునివద్దకు వచ్చి వీర శైవతత్త్వమును వినిపింపగా, అది తెనుగులో ఉంటే బాగుంటుం దని అంతకు పూర్వమే బసవపురాణమనే పద్యకావ్యము మొదలయిన కృతులను రచించిన పిడుపర్తి బసవన్న చేత ఈ గ్రంథమును వ్రాయించి, కృతిపొందినాడు. వీరభూపతి మధురనేలిన వీరప్పనాయకుడైతే క్రీ. శ. ౧౫౭౨-౯౫ సం|| రముల మధ్య ఉన్నవాడు. కాబట్టి పిడుపర్తి బసవనకాలముకూడా అదే అయిఉంటుంది.

పిడుపర్తి సోమన

ఇతనితండ్రి దీక్షాబోధ అనేగ్రంథమును వ్రాసిన పిడుపర్తి బసవన. బసవన పాల్కురికి సోమేశుడు చెప్పిన కృతులను భూమిలో వెలయించినవాడు. సోమన తన్నుగురించి "పాల్కురికి సోమేశ ప్రసాద విదితాష్టభాషాకవిత్వ ప్రవీణ సౌమిత్ర పిడుపర్తి బసవేశ పుత్త్రి సోమయదేవాఖ్యుడ" నని చెప్పుకొన్నాడు. ఇతడు బసవ పురాణము, ప్రభులింగలీల అనే రెండు గ్రంథములను వ్రాసినాడు. వీటిలో బసవపురాణము పద్యకావ్యము. ప్రభులింగలీల ద్విపదలుగా రచింపబడినది

ప్రభులింగలీల కన్నడభాషలో చామరసు అనేకవి రచించిన ప్రభులింగలీలకు తెనుగు అనువాదము. చామరసు తనగ్రంథమును

వెయ్యినూటపదకొండుపద్యములుగా రచించినాడు. దాని నితఁడిరవై యైదు "గతులు"గా అయిదాశ్వాసములలో రచించినాడు. చామరసు పదిహేనోశతాబ్దమువాఁడు. అతనికావ్యము భామినీషట్పదములలో వ్రాయబడినది. సోమనగ్రంథము—ప్రథమాశ్వాసములో: (౧) భక్త నమస్కారము, సుకస్తుతి; (౨) కైలాసవర్ణనము; (౩) మాయాజననము; (౪) గురుస్తుతి; (౫) అల్లమమాయనాడించుట; అనే అయిదుగతులున్నవి;

రెండో ఆశ్వాసములో (౧) విమలాగమము (౨) ప్రభువ దృశ్యుఁడగుట (౩) మాయ పార్వతియొద్దకుఁ బోవుట (౪) ప్రమథాగమము (౫) అక్కమదేవి అనే అయిదుగతులున్నవి—

మూడో ఆశ్వాసములో (౧) గొగ్గయ్య (౨) ముక్తాయి (౩) సిద్ధరామయ్య (౪) ప్రభువుకల్యాణమునకు వచ్చుట (౫) మరుళశంకరుఁడు అనే అయిదుగతులున్నవి,

నాలుగో ఆశ్వాసములో (౧) ఇష్టలింగము (౨) అక్కమహాదేవి (౩) ప్రాణలింగము (౪) గోరక్షుఁడు (౫) ప్రభువు మునుల కుపదేశ మిచ్చుట అనే అయిదుగతులున్నవి

అయిదో ఆశ్వాసములో (౧) శూన్యసింహాసనమునఁ గట్టుట (౨) ప్రభువు శూన్యసింహాసన మెక్కుట (౩) ఆరగింపు (౪) భావలింగము (౫) వీరశైవమహిమ అనే అయిదుగతులున్నవి మొత్త మిరవై అయిదు గతు లున్నవి.

కాంచీనగరములో 'ధర్మవ్రాలిశ' అనే బిరుదముతో ధర్మ వాణిజ్యము చేసే నెల్లూరి రామలింగయ్య ప్రేరణచేత సోమన ఈ గ్రంథమును రచించి తనగురువైన సిద్ధవీరేశ్వరుని కంకితము చేసినాడు. ఈ సిద్ధవీరేశ్వరగురువు రామలింగయ్యకును, అతనితల్లి తిరువమ్మకును,

పుత్రుడు. అతనికొడుకు రామభూపతి తిమ్మరాజు. అతనికొడుకు తిరుమల రాయడు. విఠలరాయడు, చినతిమ్మరాయడు, పాపతిమ్మరాజు అనేవారితని సోదరులు.

దోనూరి కోనేరునాథకవి బాలభాగవతమును పద్యకావ్యముగా కూడా రచించి, తిరుమలరాజు తండ్రి అయిన తిమ్మరాయని కంకితము చేసినాడు. దానినే ద్విపదకావ్యముగా రచించి, తమ్ముడయిన చినతిమ్మ రాయల కంకితముచేయవలసినదిగా తిరుమలరాయడు కోరినందున అట్లే చేసినట్లు గ్రంథములో చెప్పబడినది.

కృతిభర్తవంశక్రమము ఈ క్రిందివిధముగా బాలభాగవతములో చెప్పబడినది. ఆరవీటిబుక్కరాయలకు సాళ్వ నరసింగ రాయడు ప్రభుడు. బుక్కరాయలకును బల్లాంబికకును రామ రాయలు పుట్టి, కందనవోలిదుర్గమున కధినాథుడై, జాతివిగ్రహులైన డెబ్బదివేవురాశ్వికులు తన్ను గొలువగా 'సవాయి' సైన్యముపైకి పోయి, దానిని పంచబంగాళము చేసినాడు. ఆదవేనిదుర్గమునేలుతూ ఉండిన కాచరాజును జయించి అతని తురంగములను హరించినాడు. బుక్క రాయలకును లక్కాంబికకును తిమ్మరాజు పుట్టినాడు. అతడు వేంకటేశ్వరుని అనుగ్రహముచేత ఒకకంటిదృష్టిని పొంది, దానిని తనసభకు వచ్చిన ఒక వృద్ధగొల్లవాని కిచ్చినాడట. అతడొక ప్రావృణ్మాసములో సైన్యముతో దండువెడలుతూ త్రోవలో నీరు లేక సైన్యము దప్పికతో బాధపడుతూఉండగా, దోనిసింగరాజు కొండవ నత్తములో విఘ్నమూర్తిని తలంచగా, ఒకగంగ బయలుదేరి, రెండు గడియలసేపట్లే ఉండెనట. మానువకరి(పా) అనే రణరంగములో ఆలపా ఏదులఖానును జయించి, ఆదవేనిదుర్గమును సాధించి, వీరనరసింహ రాయలకు ద్రోహి అయిన ఆదుర్గమునధిపతికి ఒప్పగించి, రాయల వలన స్వామిద్రోహరగండ పెండారమును పొందినాడు. ఇతడే బాల

భాగవత ప్రబంధనాయకుడు. ఈ తిమ్మరాజుకున్ను గోపమాంబకున్ను తిరుమలరాయడు, విఠ్ఠలరాయడు, చినతిమ్మరాయలు, పాపతిమ్మరాయలు మొదలయిన పలువురు కొడుకులు పుట్టినారు. తిమ్మరాజు రెండో భార్య అయిన తిరుమలదేవికి గోసపరాయలు, శ్రీరంగరాయలు అని ఇద్దరుకొడుకులు పుట్టినారు.

పైవారిలో తిరుమలరాయలు అహోబలపతికి వనము, మంటపము, సత్రములును చేయించినాడు. గరుడాద్రినాథునికి కర్పూరకస్తూరికా కాగంధసేవ చేయించినాడు. శ్రీ నృసింహునికి కోనేరు కట్టించినాడు.

చినతిమ్మరాయలకు కేరళ, తిరువడి, పాండ్య, చేర, చోళ రాజులు సాయనము లిస్తూ ఉండేవారు. పూర్వము శ్రీరాముడు లంకకు విభీషణునికి పట్టముగట్టినాడు కాని, అతని నక్కడ నిలుప లేకపోయినాడు. ఆకొదువను తీర్చడానికి శ్రీరాముడే చినతిమ్మరాయలుగా పుట్టి, తిరువడిని జయించి, దానికి రాజును స్థిరముగా ఏర్పాటుచేసినాడు. ఇతనికి 'విజయమోహనవంత', 'హొసబిరుదరగండ', 'మన్నెవిభాళభీమ', 'సమరగాండీవశరాసన', 'కామరువేశ్యాభుజంగ', 'అవఘళరాయలమానమర్దన', 'కొనరానికోటలగొంగ', 'సుజనమనితశీలదానమంటపలేంద్ర', 'గండరగూళి', 'గండరగండ', 'వెగటుమన్నియమ్మ్యగవేటకార', 'ఇన[illegible]సింరగండ', 'ధరణీవరాహ', 'ఆశితప్పవరగండ' అనేకబిరుదము లుండేవి. ఇతడు చంద్రగిరిదుర్గవితత మహైశ్వర్యవిలసితాత్ముడు, కేరళులకు భయోత్పాతహేతువు, తిరువడి రాజ్యప్రతిష్ఠాపకుడు, పాండ్యరాజశాసనుడు, చేరచోళాదిరాజు లితనికి సామంతులు.

దోనేరు కోనేరు నాథకవి తన్ను కవిసార్వభౌమునిగా వర్ణించుకొన్నాడు.

. బాలభాగవతము మిక్కిలి రసవంతమైన గ్రంథము.

రత్నాకర గోపాలకవి

ఇతడు భారద్వాజ గోత్రుడు, కొండఘన కృష్ణధన్వాని సుతుడు. ఇతడు తానురచించిన "సౌగంధికాహరణము" అనే ద్విపద కావ్యమును రావిళ్ల కొండరాజు పుత్త్రుడయిన లింగభూపాలుని కంకితము చేసినాడు. ఈ లింగభూపాలుడు నరపతిసింహాసనస్థాపకు డని కవి చెప్పినాడు. నరపతిసింహాసన మనగా విజయనగరరాజ్యము.లింగ భూపాలుడు వెల్లుటిగోత్రుడు.నరపతిదత్త నానారత్నభూష కరి తురంగాది గాంభీర్యుడు; సింధురాజార్పిత సింగురచ్ఛత్త్ర సైంధవబంధుర స్యందనుడు! సౌరాష్ట్రనృపదత్త రత్నహారుడు! వేగినాయకుడు. ఇతనికి పరబలభీమ, సత్యహరిశ్చంద్ర, కేళాదిరాయ, చలమర్తి గండ, జగనొబ్బగండ, హత్తుమూవరగండ, గగ్గోలురాయ, మొదల యిన బిరుదము లుండినట్లు కవి వర్ణించినాడు.

కొండరాజు ఆరవీటి బుక్కరాజవంశమువా డని సఁవెల్ట్ దొరగారి బ్రిటిషుమ్యూజియములో ఉన్న శక౧౪౭౮లో కొండ రాజు కోరికపైని రామరాయలు సదాశివరాయలచేత రామానుజయతి కనేక గ్రామముల నిప్పించి నాడని చెప్పబడ్డ తామ్రశాసనములో ఉదాహరింపబడినవాడై ఉంటాడు. గుంటూరుజిల్లా, వినుకొండ తాలూకా, వినుకొండ నరసింహస్వామి ఆలయములోని ఒక శిలా శాసనములో ఈ కొండరాజే కొండరాజయ్యదేవమహారాజు అని చెప్పబడ్డాడు. ఇతనికి మహామండలేశ్వర రామరాజ తిరుమల రాజయ్యదేవ మహారాజు వినుకొండసీమను నాయంకరముగ నిచ్చినా డని ఈశాసనములోన ఉన్నది. ఈశాసనము శక ౧౪౭౪ దుందుభి సం॥ ర॥ ఆషాఢ శుద్ధ ౧౧ ఏకాదశి శుక్రవారమునాటిది. రత్నా కర గోపాలకవి తన గ్రంథము వరని కుమారుని కంకితము చేసినాడు

గనుక క్రీ. శ. ౧౫౭౦-రాం సంవత్సరముల ప్రాంతములో ఉండి ఉంటాడు.

గౌరనామాత్యుడు

ఇతనిది గౌతమగోత్రము. ఇతడు సింగయమాధవ నృపాలుని మంత్రి అయిన పోతరాజుకు తమ్ముడయిన అయ్యలుమంత్రి కొడుకు. ఇతడు రచించిన దిపదకావ్యము సుప్రసిద్ధము. ఇతడు నవనాథచరిత్ర మునుకూడా ద్విపదగా రచించినాడు. నవనాథు లనగా (౧) శివుడు (౨) మీననాథుడు (౩) చౌరంగి (సారంగధరుడు) (౪) గోరక్షనాథుడు (౫) మేఘనాథుడు (౬) నాగార్జునుడు (౭) సిద్ధబుద్ధుడు (౮) విరూపాక్షుడు (౯) కణికుడు — అనే తొమ్మండుగురుసిద్ధులు. పైవారిలో తుది ఆరుగురున్ను దేశాటనముచేసి శిష్యులకు తమవిద్యల ననుగ్రహించినారట. వారిలో విరూపాక్షుడో అతని శిష్యులో 'అమృతఘ్నసిద్ధి' 'అమృతము' అనే గ్రంథములను రచించినారట.

నవనాథచరిత్రమును గౌరనకు పూర్వము శ్రీగిరి అనే కవి తెనుగులో పద్యప్రబంధముగా రచించినాడట. దాని ననుసరించి తా నీగ్రంథమును వ్రాసినానని గౌరన చెప్పుకొన్నాడు. శ్రీగిరి ఎవడో తెలియదు; అతని గ్రంథము కానరాదు. నవనాథచరిత్రము 'కుహనాదిగురుదశైవకోలాహల,' 'రాయగురుశిఖామణి', 'ఒజ్జలరాయమానమర్దన', 'సన్నాహగజపతి సప్తాంగహర' అనేబిరుదులు కలిగినట్టిన్ని, శ్రీశైలమల్లికార్జునస్వామి సర్వసామ్రాజ్యభారనిర్వాహకుడు, శైవదీక్షాగురుడు, సకలకర్ణాట మండలాధీశరమావిలసనుడు, సర్వభాషావిశేషకోవిదుడు అయినట్టిన్ని ముక్తికాంతభిక్షావృత్తిరాయడనే వీరశైవగురువుమీదిభక్తితో, అతని కనకరతాభ్యుదయాభివృద్ధియును, తపోరాజ్యసౌఖ్యప్రసిద్ధియును

కలిగేటట్లు రచించి గ్రంథమును శ్రీగిరి మల్లికార్జునస్వామి కంకితము చేసినాడు.

ఇతడు రచించిన రెండో ద్విపదకావ్యము "హరిశ్చంద్రచరిత్ర" నవనాథచరిత్రములో దీనిపేరుగాని దీనిలో దానిపేరుగాని ఉదాహరింపబడలేదు గాని రెండుగ్రంథములలోని కవివంశక్రమమును బట్టి చూస్తే అవి ఏకకర్తృకము లనడాని కేట్టిసందేహమున్నూ లేదు. హరిశ్చంద్రచరిత్రములో కవివంశక్రమము కొంచెము విపులముగా ఉన్నది.

సింగనమాధవక్షితిపాలునికి మంత్రి అయిన పెద్దనపోతరాజునకు తమ్ముడైన ఎల్లమంత్రికిని, వల్లభమంత్రికిని గంగాంబకును కూతురైన పోచాంబకును గౌరన పుత్రుడు. [illegible]రణిమంత్రి గౌరనకు అన్న. నవనాథచరిత్రములో గౌరనతండ్రిపేరు అయ్యలమంత్రి అనిన్ని, హరిశ్చంద్ర చరిత్రలో ఎల్లమంత్రి అనిన్ని ఉన్నా, తక్కిన వివరము లనుబట్టి ఆలోచిస్తే వీరిద్దరున్నూ ఒక్కరే అయియుంటారని తెలుసుకో వచ్చును. వెలుగోటివారి వంశచరిత్రములో సింగయమాధవ, పెద్ద పోతరాజులను సురించిన శక ౧౨౭౮ సంవత్సరపు శిలాశాసన మొకటి ప్రకటింపబడినది. ఇది యెంతవరకు విశ్వసింపదగిన శాసనమో తెలియదు. అది విశ్వాస్యమే అయినయెడల గౌరన ఆకాలమునకు ముప్పై యేళ్ల తరువాతివాడై క్రీ. శ. సం|| ౧౪౦౬రపు ప్రాంతపువాడై ఉండవలెను. కాని, శ్రీశైలములో శాంగభిక్షావృత్తి అయ్యవారు అనే వీరశైవగురువు కోరికపైని విజయనగరరాజయిన వీర తిరుమలయ్యదేవమహారాజు కొడుకు వీరప్రతాప రామరాజయ్యదేవ మహారాజు ఆజ్ఞచొప్పున దండికంటి లింగప్పగా భోగావతీ వదికట్ట తెగిపోగా దానిని బాగుచేయించినట్లు శక ౧౪౭౬ భావ సం||ర వైశాఖ బహుళ ౩౦ అమావాస్యనాటి ఒకశిలాశాసన మున్నది.

గౌరవచెప్పిన ముక్తికాంత శాంతిభిక్షారాయడున్ను ఈ శాసనములోని వారున్ను ఒక్కరే అయితే కాకన క్రీ. శ. ౧౫౬౯ సం॥ర ప్రాంతములవాడై ఉంటాడు.

భాస్కరాచార్యుడు

ఇతడు బ్రాహ్మణుడు, గౌతమ గోత్రమువాడు, అనే విషయములు తప్ప మరేమిన్ని తెలియదు. ఇతడు వైశ్యపురాణము రచించి వైశ్యులందరికిన్ని అంకితము చేసినాడు. పెనుగొండలో వెలసిన కన్యకాపరమేశ్వరికథ ఈ గ్రంథములో వర్ణింపబడినది.

కర్నూలు జిల్లా, సిరివేలుతాలూకా, దిగువ అహోబలములో కంచుకుంబ గోపురద్వారమునకు కుడిప్రక్కన ఉన్న శిలాశాసనములో భాస్కరాచార్యుని శిష్యులున్ను వాసవ కన్యకారాధకులున్ను అయిన వైశ్యుల ప్రస్తావన ఉన్నది. ఈశాసనము విజయనగరరాజయిన వీర వేంకటపతిరాయదేవ మహారాజుల కాలమునాటిది. శక ౧౫౩౭ (క్రీ. శ ౧౬౧౫) రాక్షస సం॥ర జ్యేష్ఠ బహుళద్వాదశీ శుక్రవారము నాటిది. కాబట్టి భాస్కరాచార్యులు క్రీ. శ. ౧౬౧౫ సం॥రమునకు చాలా పూర్వుడై ఉండవలెను.

భద్రకవిలింగభూవిభుడు

భద్రకవిలింగభూవిభుడనే ఈకవి రామయప్రభుని కుమారుడు, సంగమేశ్వరుని శిష్యుడు. ఇతడు దేవాంగపురాణమనే గ్రంథమును రచించి, ముదనూరిలోని రామేశ్వరదేవుని కంకితము చేసినాడు. గ్రంథములో పాలకురి (పాలకురికి కాదు) సోమనారాధ్యుడు, పిడుపర్తిబసవన్న, శేషయోగీంద్రుడు, రంగనాథుడు, గోవింద భట్టారకుడు అనేవారు స్మరింపబడ్డారు. శేషయోగీంద్రుడు, గోవింద భట్టారకుడు ఎవరో తెలియదు; కవులై ఉండరు. పిడుపర్తి

బసవన్నను కవి స్మరించినాడు. ఇతడు క్రీ. శ. పదహారో శతాబ్దమునకు తరువాతివాడై ఉంటాడు. ఇతడు తనతండ్రి 'శివధర్మశాస్త్ర కోవిదుడు', 'పరమశివజ్ఞానభరితాత్ముడు' అని చెప్పినాడు. "ద్రావిడ మధ్యదేశమునకు 'పడవీడు' రాజధాని. దానికి 'కాళహస్తీశ్వరు' డనేవాడు ప్రభువు. ఆ పట్టణములో రామేశ్వరుని దేవాలయ మున్నది. నూలిపౌర్ణిమనాడు దేవాలయముఖమంటపముమీద కూర్చుండి, ఊరిలోని పదివేలమంది దేవాంగప్రభువులు కాశ్యప గోత్రజులు దేవాంగమునీశ్వరుని చరిత్రమును ద్విపదగా రచింపగల కవు లెవరైనా ఉన్నారా అని కాళహస్తీశ్వరు డడుగగా, కూడలిస్థలిలో భద్రకవిలింగవిభు డున్నాడని చెప్పినారు. పడవీటి ప్రభు వాతని పిలిపించి దేవాంగపురాణమును వ్రాయించినాడు.

దేవాంగవంశక్రమ మీ రీతిగా గ్రంథములో చెప్పబడినది. (దేవర?) దాసయ్యకున్ను వీరాంబకున్ను కృష్ణమ్మ అనేవాడు పుట్టి నాడు. కృష్ణమనాకున్ను రాగమ్మకున్ను చెన్నయ్య పుట్టినాడు. చెన్న య్యకున్ను పర్వతమ్మకున్ను కొమరేంద్రుడు పుట్టినాడు. కొమరేం ద్రునికిన్ని లింగమ్మకున్ను కొమారుసామి పుట్టినాడు. కొమారుసామి భద్రమ్మను పెండ్లాడినాడు. ఆతనికలలో బసవేశుడు కనబడి అతనికి ౧౧౫ సం॥లు బ్రతికి వంశాభివృద్ధికి మూలపురుషు డౌతా వని వర మిచ్చినాడు. ఆ వరము ప్రకారము దేవాంగకులము నానాటికిన్ని వృద్ధిపొందినది.

భద్రకవి లింగకవి సానందచరిత్రమనే మరొక ద్విపదకావ్య మునుకూడా రచించినాడు. దానినిబట్టి అతడు శోణాద్రి (తిరువణ్ణా మలై) కి ఉత్తరముగా ఉన్న అరుణాద్రిమంగళమనే గ్రామమువాడు. ఇతని తండ్రి రామయప్రభువు, తల్లి అములాంబ. కాళహస్తిలోని శివయోగి చెన్నవీరభద్రేశ్వరుని శిష్యుడయిన సంగయదేవరకు వీర

భద్రయ్య, మహంత(ర్త?)య్య అనేవారు కొడుకులు. మహంతయ్య ప్రేరణముచేత లింగకవిచేత సానందమునీశ్వరుని చరిత్రమును వీరభద్రయ్య వ్రాయించినాడు. కవి తనగ్రంథమును శివయోగి చెన్నవీరుని శిష్యుడయిన శివయోగి వీరేశ్వరునిపేర రచించినాడు. గ్రంథములో పండితత్రయము, పాలకురికి సోమనారాధ్యులు, రంగనాథులను స్మరించినాడు.

పచ్చకప్పురపు తిరువెంగళ కవి

ఇతడు భట్రాజుకులమునకు చెందినవాడు. ఇతడు తిప్పరాజు కొడుకు, తిమ్మరాజు మనుమడు. తిమ్మరాజున్ను అతనితమ్ముడు అయ్యలరాజున్ను కన్నడరాయుడైన ప్రౌఢరాయని మెప్పించి ఘనసారదానము పొంది 'పచ్చకప్పురపువా'రనే బిరుదమును గృహనామముగా పొందినారట.

తిరువెంగళకవి వ్రాసియుంచినది యున్న 'వీరుగంటమ్మ' అనేశాంభవికి భక్తుడు చెరుపోల్ల పెంటతపురి ముకుందుకు దుంపైల్లె మారములో ఉన్నది. ఇతడు 'అఖిలసామ్రాజ్య వైభవు'డైన 'చినరామపార్థివేశ్వరు'ని అజ్ఞప్రకారము 'చొక్కనాథచరిత్ర'మనే ద్విపదకావ్యముగా రచించి, చినరామరాజు అన్నయైన పెదరామరాజు కంకితముచేసినాడు. ఈ పెదరామరాజుకు 'చపనూరిసింహాము' 'అచ్యుతదేవరాయ ప్రతాపదక్షిణబాహుసింహాంకుడు', 'కొదమనాయంకరగండ,' 'స్వామిద్రోహగండ' అనేబిరుదములున్నవనిన్ని, అతడు 'అరుణాచలేంద్ర పూజామోద విభవుడై, 'నన్ననందలి' పురమున కధ్యక్షుడై ఉండేవాడనిన్ని, పిప్పిలగోత్రుడనిన్ని, వ్యాసతీర్థులవారి ప్రియశిష్యుడనిన్ని, అచ్యుతదేవరాయప్రతాపకార్యధురంధరు డనిన్ని, కమ్మకంకణమువా డనిన్ని, గోల్లబసవరాజుకున్ను, తిప్పమాంబకున్ను పుత్త్రు డనిన్ని, వాకిటి చిన్నభూవరునికి హితు డనిన్ని కవివర్ణించినాడు.

కవిరచించిన 'చొక్కనాథచరిత్రము' ఎనిమిదాశ్వాసముల ద్విపదకావ్యము. చొక్కనాథు డనగా మధురలో వెలసిన సుందరేశ్వరస్వామి. కథ హాలాస్యమాహాత్మ్యములోని మధురాకాండములోనిది. శివుని చౌషష్టి (64) లీలలీ గ్రంథములో వర్ణింపబడినవి. కవి వేములవాడ భీమన, నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, ప్రాచీనులను ప్రశంసించినాడు.

కట్టా వరదరాజు

కావేరికి కట్టకట్టించిన కరికాల చోడుని వంశములో కట్టాన్వయుడైన తెలుగు బిజ్జనకు 'హస్తమూవరగండ, హన్నిబ్బరగండ, సండికిగండ, పాండికిగండ, బారామండలికరగండ, నాళికతొండి సాధాయగ, నవలక్షదళవిభాగాంక, మీసరగండ, పాణిపుత్ర' అనే బిరుదము లుండేవి. అతని వంశములోని 'పాతినకోంగ' అనే బిరుదము గల కట్ట రంగరాజునకు హరిదాసరాజు పుత్రుడు. అతడు పోచిరాజు సింగరిరాజు కూతురైన కృష్ణమాంబను పెండ్లాడినాడు. కృష్ణమాంబ చెల్లెలయిన ఓబమాంబను శ్రీరంగరాయలు పరిణయమైనాడు. ఓబమాంబకు రామదేవరాయలు పుట్టినాడు. హరిదాసరాజునకున్ను కృష్ణమాంబకున్ను రామరాజు, వరదరాజు, తొతిరాజు, అనే ముగ్గురు కొడుకులు పుట్టినారు. వీరిలో రెండోవాడైన వరదరాజు రామాయణము యథావాల్మీకముగా ద్విపదకావ్యముగా సంతరించినాడు. యతిరాజయోగి ఈతనిగురువు. వరదరాజు తాను 'పరమభాగవతచరిత్రము,' 'రంగమాహాత్మ్యము' అనే పద్యకావ్యములను రచించినాడు. 'రంగమాహాత్మ్యము' నూరధ్యాయముల గ్రంథమట. ఈ గ్రంథముల నన్నిటిని కవి తిరువంగళనాథుని కంకితము చేసినాడు.

కవి రామాయణములో కావ్యదోషముల నీ క్రింది విధముగా వివరించినాడు:

'జల్లిమాటలు, నపశబ్దముల్, జజ్ఝ-
టల్లికల్, ప్రావ, వాండ్రదుకుంబల్కులును,
పునరుక్తములు, వట్టిపూదెలు, కాకుం-
దెనుఁగు, లీచలును, సందిగ్ధముల్, ప్రాలు-
మాలికల్, కటువు, లేమఱపులు, కొసరు,
లాలంగములు, వైజ్ఞియతకడంబులును,
ఛాయలెత్తుట, లర్థచౌర్యముల్, పెట్టుం-
జాంగాలు.....................'

కవిత యెట్లుండవలెనో యారీతిగా చెప్పినారు.

'...కావ్య మందమై, తేంట-
వృత్తంగ నవరసంగాలు పిచ్చిలంగ,
..............లక్షణసమ్మతముగ
నందమై, సుకవు లౌరా యనం, జెవుల-
కందంగా, కపురంబు వెద చల్లినట్లు,
ధ్వనులు, వ్యంగ్యములు, వింతలు, వాసనలును,
మినుకుంజిగిబిగి, మెరవడుల్, జాతి,
వార్తలు, నుపమలు, వర్ణనాంశములు,
మూర్తిమద్వాక్యముల్ ముద్దులు చూప,
నొకమాటకన్న వేఱొకమాట వింత,
యొకపాదమునకన్న నొకపాద మొరపు,
నొకదళంబునకన్న నొకదళం బంద,

మొకయుత్తరము మించ నొకయుత్తరంబు,
వెలయంగ ద్విపద' గావింపవలెనట!

భోసల ఏకోజీకవి (౧౬౭౬-౮౩.)

ఇతడు తంజావూరిని క్రీ. శ. ౧౬౭౬ నుండి ౧౬౮౩ సంllరము వరకు పాలించిన మహారాష్ట్ర రాజు. విజయనగరపు తెనుగురాజుల అనంతరము తంజావూరిని మహారాష్ట్రులేలినారు. మహారాష్ట్ర రాజవంశము వారే కాక, వారి అనుయాయులై తంజావూరు రాజ్యములో నివాసము ఏర్పరచుకొన్న ఇతర మహారాష్ట్రులును తెనుగుపై మక్కువతో అనేక గ్రంథ కావ్యములను రచించినారు. ఏకోజీ వాల్మీకి రామాయణమును యథామాతృకా క్రమముగా ద్విపద కావ్యముగా రస ముప్పొంగునట్లు రచించినాడు. గ్రంథములో కవి తనవంశము నీరీతిగా వర్ణించుకొన్నాడు.

భోసలవంశస్థుడైన మాలోజీకి శాహరాజున్ను, అతనికి ఏకోజీ, అతనికి శాహాజీ, శరభోజీ అనే యిద్దరుకొడుకులున్ను పుట్టినారు, శరభోజీతల్లి దీపాంబ. అతనికొడుకు తుకుజనృపాలుడు. అతనికొడుకే రామాయణకర్త అయిన ఏకోజీ. ఇతడు తనరామాయణమును తన తండ్రి కంకితము చేసినాడు.

చక్రపురిరాఘవాచార్యుడు (౧౬౮౦)

ఇతడు తిరువెంగళాచార్యుని పుత్త్రుడు. కందాళ నొడ్డయాచార్యుని శిష్యుడైన చక్రపురి దొడ్డయాచార్యుని పౌత్త్రుడు. ఇతడు తానురచించిన 'నలచక్రవర్తి చరిత్ర' మనే ద్విపదకావ్యమును ఘటికాచలక్షేత్రములో వెలసిన నృసింహస్వామి కంకితము చేసినాడు. ఇతడు 'విష్ణుభక్తచరిత్రము' అనే ద్విపదకావ్యమునుకూడా రచించి, దానిలో పన్నిద్దరాళ్వారులు మొదలయిన విష్ణుభక్తులచరిత్రమును

చెప్పినాడు. ఈ గ్రంథముకూడా ఘటికాచల నృసింహస్వామికే అంకితము.

నెల్లూరుజిల్లా, ఉదయగిరితాలూకా, సింగరెడ్డిపల్లి అనే గ్రామము లోని ఒక శిలాశాసనము ప్రకారము, సింగరెడ్డిపల్లిని శ్రీవాడి పెద్ద వేంకటాద్రినాయనింగారు శక ౧౫౭౩, నందన, చైత్ర పౌర్ణమివాడు (క్రీ. శ. ౧౬౫౨-౫౩) కందాళ దొడ్డయాచార్లు అయ్యవార్లుగారికి జాగీరుగా ఇచ్చినట్లున్నది. ఈ దొడ్డయాచార్యులే షోలింగరు నివాసి అయిన మహాచార్యులు. కాబట్టి చక్రపురి రాఘవాచార్యులు క్రీ. శ. ౧౬౭౦ ప్రాంతములవాడై ఉంటాడు.

తాళ్లపాక తిరువెంగళనాథుడు

ఇతడు భారద్వాజగోత్రుడు, ఆశ్వలాయన సూత్రుడు, నందవరీకస్మార్త బ్రాహ్మణుడు. తాళ్లపాక అన్నయ పౌత్రుడు, తిరుమలార్యుని పుత్రుడు. ఇతడు హరివంశోక్తమయిన ఉషాపరిణయకథను తీసుకొని ద్విపదకావ్యముగా ఉషాకల్యాణమనే పేర రచించినాడు. గ్రంథాదియం దితడు తిరుమలార్యుని పుత్రుడ ననిన్ని, ఆశ్వాసాంతములలో 'తిమ్మార్యతనుజన్మష' ననిన్ని వ్రాసుకొన్నాడు.

ఇతడిష్టమహిషీకల్యాణము, పరమయోగివిలాసము అనే మరి రెండు ద్విపదకావ్యములనుకూడా రచించినాడు. దానిలో తనవంశము నీవిధముగా చెప్పుకొన్నాడు. తాళ్లపాక అన్నయాచార్యుని మొదటి భార్య తిమ్మాంబకు నరసింహుడున్ను, రెండో భార్య అక్కాంబకు తిరుమలాచార్యుడనే పుత్రుడున్ను, నరసమ్మ, తిరుమలాంబ అనే ఇద్దరు పుత్రికలున్ను పుట్టినారు. తిమ్మాంబకొడుకు నరసింహుని మొదటిభార్య నాచారియమ్మకు నారాయణుడనే కొడుకున్ను, రెండో భార్య అనంతమ్మకు అప్పలాచార్య, అన్నయాచార్యులనే ఇద్దరు

కొడుకులున్ను పుట్టినారు. అక్కాంబ కొడుకు తిరుమలాచార్యునికి చినతిమ్మయ, అన్నమాచార్య, తిరువేంగళ, తిరువేంగళ, కోనేటి వెంగళ, అనే అయిదుగురు కొడుకులు పుట్టినారు.

పైవారిలో మూలపురుషుడైన అన్నమాచార్యుడు వేంకటేశ్వరస్వామిమీద పదములను రచించినాడు; పంచమాగమ సార్వభౌముడని పేరుపొందినాడు. [illegible] సంగీత విద్యా పారంగతుడు. అక్కాంబ కొడుకు తిరుమలాచార్యుడు ఆంధ్రవేదాంతము, ఆంధ్రహరివంశము, చక్రవాళమంజరి, రేఫఱకార నిర్ణయము, అనే ద్విపదకావ్యములను రచించినాడు. తిరుమలాచార్యుని కొడుకులలో రెండో తిరువెంగళుడే అష్టమహిషీకల్యాణకర్త. ఇతడు తన కవితా సామర్థ్యమునుగురించి "కావ్యం[illegible] చెప్పి, [illegible] శ్రీవేంకటే[illegible] మెప్పించి, కలం[illegible] తెలుగ [illegible] సాధారణాంక [illegible] [illegible], [illegible] [illegible] లతో [illegible] [illegible] ప్రతిద్వంద [illegible] [illegible]' అని చెప్పుకొన్నాడు.

ఇతడు రచించిన పరమయోగివిలాసము [illegible] గ్రంథము. అలమేలుమంగా వేంకటేశ్వరుల కంకితము. పన్నిద్దరాళ్వారుల చరిత్ర యీ గ్రంథములో వర్ణింపబడినది. [illegible], రామమిశ్రుడు, పుండరీకాక్షుడు, నాథముని, పరాంకుశుడు, వేంకటాచలపూర్ణుడు, సర్వనంద, తొండమాన్ చక్రవర్తి, దాశరథి, భట్టరాచార్యుడు, అనంతాళ్వారు, శఠగోపముని అనేవారు పన్నిద్దరాళ్వారులు. ఈ గ్రంథపీఠికలో "వేదంబు తెనుగుగావించి సంసారఖేదంబు మాన్పినకృష్ణమాచార్యు" డొకడు స్తుతింపబడినాడు. వేదమనగా ద్రావిడాగమమై ఉండును. "కృష్ణమాచార్య సంకీర్తనములు" అనే గేయగ్రంథమును వ్రాసినవాడీ కృష్ణమాచార్యుడే నేమో! ద్రావిడ

గ్రంథము నాధారముగా చేసుకొని కవి పరమయోగి విలాసమును రచించినాడట.

ద్విపద భారతకవిత్రయము

(౧) తిమ్మన

ఇతడు కాశ్యపగోత్రుడు, వల్లభనూరికొడుకు. ఇతని ఇంటి పేరు ఆకునూరివారు. ఇతడు మహాభారతములోని ఆది, ఆరణ్య, విరాట, ఉద్యోగ, భీష్మ, ద్రోణపర్వములను ద్విపదరూపముగా రచించినాడు. విన్న (కన్న?) నాగభూరవరాజేశ్వరుడును, 'చెరమార(చల మర్తి?) గండ', 'కర్ణాటతిలక', బిరుదాంకితుడును, పంటరెడ్డిప్రభువును, గుత్తివాడు గ్రామనివాసియు అయిన వేదముమల్లయకు పుత్రుడును, మల్లికార్జున పౌత్రుడును అయిన రంగాలమల్లయరెడ్డికి విరాట పర్వమును, వేంకటేశ్వరస్వామికి ఉద్యోగపర్వమును, భీష్మ ద్రోణ పర్వములను రామచంద్రస్వామికి అంకితము చేసినాడు. విరాట పర్వమునకు ప్రతిలో దానిని 'సాహిణవీధిపతి' కోనము నింబాజీ రుప్పుమమంత్రిచేత వ్రాయించినాడని ఉండడముచేత కవి సహాణి కాలమునాటిలో, అంతకుపూర్వుడో అయియుంటాడు.

(౨) సోమయ

ఇతడు తిమ్మనపుత్రుడు. ఇతడు కర్ణపర్వమునుంచి తక్కిన మహాభారతములోని అన్ని పర్వములను రచించినాడు. విరాటపర్వము లోని ఒక ఆశ్వాసమునుకూడా ఈతడే రచించిన వ్రాతప్రతిలో ఉన్నది. ఇతడు తాను రచించిన అన్ని పర్వములను వేంకటేశ్వర స్వామికే అంకితము చేసినాడు.

(౩) బాలసరస్వతీశ్వరుడు

తిమ్మన యేకారణముచేతనో సభాపర్వమును వ్రాయుక విడిచి పెట్టగా దానిని బాలసరస్వతీశ్వరుడనే కవి పూర్తిచేసి 'శ్రీరంగనామాత్యశేఖరపుత్రు'డైన 'శ్రీవంతినామాత్యశేఖరు'ని కంకితము చేసినాడు.

గోవర్ధన అనంతకవి (౧౬౯౪)

ఇతడు వేంకటరాయనిపుత్రుడు. వేంకటకృష్ణుని శిష్యుడు. ఇతడు 'ముక్తావైభవము' అనే ద్విపదకావ్యమును శక ౧౬౧౬ సం॥రము (క్రీ. శ. ౧౬౯౪) ఆనందసంవత్సరములో రచించినాడు. గ్రంథములో సౌమ్యజమాతృముని, పరవస్తులక్ష్మణమునీంద్రుడు అనే వారి ప్రస్తావన ఉన్నది. ముక్తావైభవము శ్రీవైష్ణవగ్రంథము. దీనిలో పరవాసుదేవుని పర, వ్యూహ, విభవ, అంతర్యామి, అర్చావతారములనే పరిణామములు వివరింపబడినవి.

కొండయ్య

ఇతడు చెన్నమల్లికార్జున ప్రపౌత్రుడు. చిట్టయ ప్రభుతిమ్మ శేఖరుని పుత్రుడు. మెచ్చుగండపట్టణము చెన్నమల్లు కసవయచిట్టయామాత్యుని మనుమడు. ఇతడు "ద్వాత్రింశత్సాలభంజికల కథలను" విక్రమార్కుని కథలు" అనే పేర అయిదాశ్వాసములుగా ద్విపద కావ్యము రచించి, కాశ్యప గోత్రోద్భవుడున్నూ, దేవయమంత్రి కొడుకున్నూ అయిన పెద్దయమంత్రి కంకితము చేసినాడు.

బచ్చు సిద్ధకవి

ఇతడు మతిబసవపురాణమును రచించినాడు. ఇతడు సిరిపురి వీరసింగయ్య కరగర్భజనితుడననిన్నీ చరలింగమర్దల పర్వతార్యుని

శిష్యుడ ననిన్ని చెప్పుకొన్నాడు. గ్రంథమున సంగయ అనేవానిని కథా శ్రోతగా నిలిపినాడు. పాల్కురికి సోమనాథుడు గోబ్బూరి సంగనను బసవపురాణమునకున్ను, సూరన్నను పండితారాధ్యచరిత్రమునకున్ను కథాశ్రోతలనుగా చేయడమును చూచి ఇతడున్ను ఆ సంప్రదాయము ననుసరించి ఉంటాడు. చిక్క వీరాచార్యులు తనకు వినిపించిన రీతిగా గ్రంథములోని కథను వ్రాసినానని కవి వ్రాసినాడు. పాలకురికి సోమనాథుడు తన ద్విపదలలో ప్రాసయతులను వాడినాడు కాబట్టి అతని అనుమతిని తానున్ను వాడినాననిన్ని, రేఫ అకార మైత్రి శివ కావ్యములలో చెల్లుతవి కాబట్టి ఆ రెండింటికిని భేదమును పాటించ లేదనిన్ని చెప్పుకొన్నాడు.

బసవేశ్వరుడు కాక మరొక బసవేశ్వరుడున్నాడనిన్ని, ఆ బసవేని చరిత్రము కాబట్టి గ్రంథమునకు మలి బసవపురాణమనే పేరు వచ్చినదని కొందరున్ను, బసవపురాణములో చెప్పబడని 'మలి' కొన్ని కథలు బసవని గురించినవి చెప్పబడడముచేతనే గ్రంథమున కాపేరు కలిగినదని కొందరున్ను అంటారు. 'మలిబసవేశ శ్రీమన్మహామూర్తి' అని కవి ఒకచోట సంబోధించి ఉండడముచేత బసవనాముడే మరొకడున్నాడని మనము అనుకోవచ్చును. కాని, కన్నడవాఙ్మయములో 'మల (ె) బసవపురాణ' అనే గ్రంథమున్ను, 'మలెయ బసవరాజ' అనే వ్యక్తి పేరున్ను కనబడుతున్నది. 'మలె బసవ' డే తెనుగులో 'మలిబసవడు' గా మారిఉంటాడు.

తరిగొండ వేంగమాంబ

ఈమె సుప్రసిద్ధురాలైన కవయిత్రి. నందవరీక బ్రాహ్మణుడున్ను, వసిష్ఠగోత్రుడున్ను, కానాలవంశ్యుడున్ను అయిన కృష్ణార్యునకున్ను మంగమాంబకున్ను ఈమె పుత్రిక. ఈమెకు చిన్నతనములోనే వైధవ్యము ప్రాప్తించగా, అప్పటినుంచిన్ని శ్రీవేంకటే

శ్వర భక్తురాలై సద్గ్రంథరచనలో కాలము వెళ్లబుచ్చుకొన్నది. సుబ్రహ్మణ్యుడనేవాడామెకు గురువు. ఈమె రచించిన శ్రీభాగవతములో శ్రీవత్సగోత్రుడు, ముంజేటి వంశజుడు అయిన తిమ్మయాఖ్యుకు కొడుకు వేంకటాచలపతి పాదపద్మములను మనస్సులో ఉంచుకొని వేంగమాంబ ఆ గ్రంథమును రచించినట్లు చెప్పుకొన్నది. ఈ వేంకటాచలపతి తన చిన్నతనములో చనిపోయినవ్యక్తి అయి ఉంటాడు. ఈమె అనేక గ్రంథములను రచించినది. (౧) నారసింహశతకము (౨) నారసింహవిలాసకథ, (౩) శివనాటకము, (౪) రాజయోగామృతసారము (ద్విపద) (౫) కృష్ణనాటకము, (౬) పారిజాతాపహరణము, (౭) రమాపరిణయమనే పెండ్లిపాట, (౮) చెంచునాటకము, (౯) శ్రీకృష్ణమంజరి, (౧౦) రుక్మిణీనాటకము, (౧౧) గోపికానాటకము, (౧౨) వేంకటాచలమాహాత్మ్యము, (౧౩) వాసిష్ఠరామాయణము, (౧౪) శ్రీభాగవతము, అనేవి వాటిలో ముఖ్యములు. ఈమె తన గ్రంథములను తరిగొండ నరసింహస్వామికిన్ని, తిరుపతి వేంకటేశ్వరునికిన్ని అంకితము చేసినది.

ఓకటమళ్ల రంగశాయి

ఈతడు రచించిన శ్రీభాగవతమనే గ్రంథము ఒకటి ప్రాచ్యలిఖితభాండాగారములో ఉన్నది కాని, అది చాలా శిథిలావస్థలో ఉన్నది. మాతృకనుబట్టి కొంతభాగము మాత్రము వ్రాసినారుగాని దానిని సంపూర్ణముగా సంగ్రహించడానికి సాధ్యము కాలేదు. ఉద్ధృతి భాగమునుబట్టి కవినిగూర్చిన విషయములేవిన్ని తెలియరాకున్నవి.

శ్రేష్ఠలూరి వేంకటార్యుడు

ఇతడు భరద్వాజగోత్రుడు, ఆపస్తంబసూత్రుడు. కృష్ణార్యునికిని లక్ష్మమ్మకిని పుత్త్రుడు. వాధూలగోత్రుడయిన అన్నావిపప్పలాచార్యుని శిష్యుడు. ఈతడు సంస్కృత, ప్రాకృత, ద్రవిడాంధ్ర భాష

లలో ప్రబంధము "లెన్నియైన" రచించి తిరుపతి శ్రీనివాసదేవుని కంకితము చేసినాననిన్ని, "అష్టభాషా కవితావిజ్ఞాత ప్రౌఢ్యదష్టావధాన విఖ్యాత భైరుదుడు" ననిన్ని చెప్పుకొన్నాడు. వేంకటాచల మాహాత్మ్యకథలు వారాహ, వామన, పాద్మ, గరుడపురాణములలో ఉన్నవాటికి పరస్పరవైరుధ్యము సంభవించకుండా కూర్పాటుచేసుకొని 'శ్రీనివాసవిలాససేవధి' అనే ద్విపదకావ్యము నాలుగాశ్వాసములుగా రచించినాడు. ఇది చాలా ప్రశస్తమైన గ్రంథము. "రసభావయుక్తి సంగతుల, అష్టాదశవర్ణనల మెరయు, మహాకావ్య పూర్ణలక్షణము" పట్టినట్లుగా గ్రంథము రచించినానని కవి చెప్పుకొన్నాడు. ఈ గ్రంథము తిరుపతి గోవిందరాజస్వామి కంకితము చేయబడినది.

మడికుంపయోగి

ఇతడు కాశ్యపగోత్రుడు. కాశ్యప గోత్రుడైన కోవిల కందాళయ్యకు పెద్దకొడుకయిన నాయనయ్య తమ్ముడు. అప్పలాచార్యుని శిష్యుడు. ఇతడు బ్రహ్మాండపురాణములోని శ్రీరంగమాహాత్మ్య వర్ణనను అనుసరించి తన శ్రీరంగమాహాత్మ్యమును ద్విపదకావ్యముగా రచించినాడు.

శ్రీగిరి మల్లికార్జునస్వామి

ఇతడు సోమవారమాహాత్మ్యమును మంజరీద్విపదకావ్యముగా రచించినాడు. శైవులకు సోమవారవ్రతము చాలా ముఖ్యమయినది. సోమవారములలో మాఘసోమవారములు చాలా ముఖ్యములని కవి చెప్పినాడు.

శేషము వెన్నభట్టారకుడు

ఇతడు కౌండిన్యగోత్రోద్భవుడు - వేంకటార్యునికిన్ని లక్ష్మమ్మకున్ను పుత్త్రుడు. వైష్ణవమతమును వృద్ధిచేసిన రామానుజగురునకును సీతమదేవికిన్ని భట్టరార్యుడు పుత్త్రుడు. భట్టరార్యునికి రాగమ్మ, సత్యభామ, అని యిద్దరు భార్యలు. వారిలో రాగమ్మను వేంకటార్యుడు

పుట్టినాడు. వేంకటార్యునికిన్ని లక్ష్మమ్మకున్ను రఘునాథుడు, రామానుజుడు, చెన్నభట్టారకుడు అని ముగ్గురుకొడుకులు పుట్టినారు. ఈ చెన్నభట్టారకుడే అభిమన్యుకల్యాణ మనేపేర శశిరేఖాపరిణయ కథను ద్విపదకావ్యముగా రచించి శ్రీరాముని కంకితము చేసినాడు.

గద్దె చంద్రశేఖరకవి

కమస్వామి ఇతడు సానగగోత్రుడయిన గద్దె వీరభద్రాచార్యుని కుమారుడు. ఇతడు వీరశైవకవి. ఇతడు రచించిన ఉత్తర హరిశ్చంద్ర చరిత్రమనే ద్విపదకావ్యమును చెంగనాగూరుపరిణామములు కుమారస్వామి కంకితము చేసినాడు.

విజయరాఘవుడు

ఇతని వంశక్రమ మీ క్రింది విధముగా నున్నది.

[illegible]

|

తిమ్మప్పనాయకుడు

(భార్య: బయ్యమ్మ)

|

పెదచెవ్వనాయడు | చినచెవ్వనాయడు | పెద్దమల్ల | చినమల్ల

ఇతని భార్య

అచ్యుతరాయని భార్యకు

చెల్లెలి అయిన మూర్తిమాంబ

|

అచ్యుతనాయడు

(భార్య: మూర్తిమాంబ)

|

రఘునాథుడు (౧౬౦౦-౩౩)

(భార్య: కంపరాజు కుమార్తె లక్ష్మాంబ అనే కళావతి)

|

విజయరాఘవుడు.

ఇతడు 'రఘునాథనాయకాభ్యుదయము'ను ద్విపదకావ్యముగా రచించిన కవి. ఆ గ్రంథములో అతడు తనవంశక్రమము నీ క్రిందివిధముగా చెప్పుకొన్నాడు.

౧. చినచెవ్వనాయకుడు శ్రీశైలమల్లికార్జునునికి నానావిధ కైంకర్యములను చేసినాడు.

౨. అచ్యుతరాయడు శ్రీరంగనాథునికి బంగారుసజ్జలు, ప్రాకారములు, కిరీటము, శృంగారవనములు ఇచ్చినాడు. మన్నీలను యుద్ధములో జయించినాడు.

౩. రఘునాథనాయకుడు సుండీరరాజు నోడించినాడు. జగ్గరాజును యుద్ధములో చంపినాడు. పాండ్యరాజును జయించి అతనిపుత్రికలను తనతోడులచేత చెరపట్టించి తెప్పించినాడు. పెనుగొండసింహాసనముమీద రామదేవరాయలను నిలిపినాడు. షోడశ మహాదానములు చేసినాడు.

౪. కవి అయిన విజయరాఘవుడు పడమటివారను గెలిచి, పట్టాభిషేకదినమున షోడశమహాదానములు చేసినాడు. యుద్ధములో ఒవరము వేంకటపతిని, త్రోలి, పందనెల్లూరనేపట్టణము నొకగడియలో నిర్మించినాడు. శ్రీరంగరాయలను సింహాసనముమీద నిలిపి, పాండ్య సుండీరపసులను ఖండించి వారిని వాకిటికావలికి నిలిపినాడు. రఘునాథపురము, చంపకవల్లి మొదలయిన ఎన్నో అగ్రహారములను నిలిపినాడు. ఇతడు శ్రీతిరుమల తాతాచార్యదేశికునిచేత వైష్ణవమత దీక్షను పొంది. తండ్రియే దైవమని భావించేవాడు. ఇతడు తనతండ్రి రఘునాథరాయలచరిత్రమును రఘునాథాభ్యుదయములో వర్ణించి మన్నారు రాజగోపాలస్వామి కంకిత మిచ్చినాడు.

ఇతడు 'అష్టభాషావిశేషాభిజ్ఞ సుకవి పుష్టిదాన నిదాన భోజభూజాని' నని వర్ణించుకొన్నాడు.

రఘునాథరాయలు రుక్మిణీకల్యాణము మొదలయిన నాటకములను వ్రాసినాడు. 'మహనీయపదపద్యమంజరీముఖ్య బహుళప్రబంధ నిబంధనశాలి' అట ఇతడు.

దర్భా కవిగిరి

ఇతనికి వేంకటగిరి అనిన్ని పేరున్నది. ఇతడు 'రుక్మాంగద చరిత్ర'మును ద్విపదకావ్యముగా వ్రాసినాడు. ఇతని వంశము గ్రంథములో నిట్లు వర్ణితమైనది.

దర్భావంశమువాడు, లోహితగోత్రోద్భవుడు, ఆపస్తంబ సూత్రుడు, అయినగోపాలమంత్రికిన్ని చెంగమాంబికకున్ను ఔభలన్న పుట్టినాడు. ఔభలన్నకున్ను జానకాంబకున్ను గోపన్న, గిరిరాజకవి, వెంగనార్యుడు, వేంకటకవిగిరి, అని నలుగురుపుత్త్రులు ప్రభవించినారు. వారిలో అగ్రజుడైన గోపన్న శాహాజీరాజసభలో కీర్తి కెక్కినాడు.

వేంకటకవిగిరి రుక్మాంగదచరిత్రమును మాకవంశమువాడైన విచిత్రరాయనికొడుకు ఖండోజీరాయని కోరికపై వ్రాసి, మన్నారు రాజగోపాలుని కంకితముచేసినాడు.

ఓబళయ్య

ఇతడు సర్వయ్యపుత్త్రుడు. కపోతవాక్యమనే ద్విపద గ్రంథము రచించినాడు. ఇది భారతములోని కపోతలుబ్ధకోపాఖ్యానపు కథ. కపోతవాక్యమనేపేర ఆర్వేలనియోగి బ్రాహ్మణు డయిన వేంకటగిరి అనే కవి రచించిన ద్విపదకావ్యము మరొకటున్నది. ఈ రెండు గ్రంథములనూ రచించినవా డొక్కడే అయి ఉంటాడు.

భారతకథకాక కల్పితమైన కథకలిగిన కపోతవాక్యమనే ఒక ద్విపదకావ్య మున్నది. కాని దానికర్తయెవరో తెలియదు. విభిన

ణుడు రామునికి శరణాగతుడై రాగా సుగ్రీవుడు విభీషణుని చేర దీయవద్దని వారించినాడు. అప్పుడొక కపోతము వచ్చి రామునితో విభీషణుని చేరదీసి తనశరణాగతవత్సల బిరుదమును నిలుపుకోవలసిన దని హెచ్చరిస్తుంది.

రేటూరి (రెట్టూరి) భావయామాత్యుడు

ఆదిలక్ష్మి అయిన కామేశ్వరికిన్ని కృష్ణునికిన్ని జరిగిన పరిణయ కథ నీకవి కామేశ్వరీచరిత్ర మనే ద్విపదకావ్యముగా రచించినాడు. దీనికి 'ఆదిలక్ష్మీవిలాస' మనికూడా పేరున్నది. కవి శ్రీవత్సగోత్రుడు, ప్రెగడభావయామాత్యుని పౌత్రుడు. రామక్షీరాణికిన్ని నాచారమ్మకును పుత్రుడు. అద్దంకి సింగరాచార్యు లితనిగురువు. కవి తనగ్రంథమును కుంటిమెర్ల కుంచకామేశ్వరీదేవి కంకితము చేసినాడు. కామేశ్వరికి 'కామవల్లి' అనికూడా కవి పేరుపెట్టినాడు.

కామేశ్వరి ఆదిలక్ష్మి. ఈమెను 'అక్కలు' అనేపేర బ్రాహ్మణులు మొదలయినవారిఇలువేల్పుగా ఆరాధిస్తున్నారు. శ్రీరామమూర్తిని ఆదిలక్ష్మి మోహించినది. కాని, ఇష్టార్థసిద్ధి కలుగలేదు. అందుచేత ఆమె ఆదేవుని కృష్ణావతార మెత్తవలసినదిగా శపించినది. కృష్ణుడామెను కామేశ్వరిగా అవతరించవలసినదని ప్రతిశాప మిచ్చినాడు. శ్రీకృష్ణు డవతరించినప్పుడు కామేశ్వరి సప్తకన్యలుగా అవతరించినది. కాని, అతనిప్రేమను పొందలేక పోయినది. అందుచేత అనేకులయిండ్లలో ఇలువేల్పుగా కొలకొని, వారికి కోరినకోర్కెలిస్తూ, విరహతాపమును భరించుకొంటూ ఉన్నవిషయము "కామేశ్వరీ చరిత్రము"లో వర్ణింపబడినది.

లావనూరి రామనార్యుడు

ఇతడు జైమినీభారతాంతర్గతమైన కుశలవోపాఖ్యానమును ద్విపదకావ్యముగా రచించినాడు. కవి నందవరీక నియోగిబ్రాహ్మణుడు.

'ప్రాచీనవేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యు'డైన శ్రీ సింగరాచార్యుని ప్రపౌత్రుడు. తిరుమలాచార్యుని పౌత్రుడు. ఔబళమంత్రికిని తిరియమాంబకును పుత్రుడు. సిరియాంబ బ్రహ్మశిష్టనామాత్యవరుని అనుజుడైన దుగ్గన్నకు జ్యేష్ఠపుత్రుడైన మాచయప్రోలు గ్రామ వాస్తవ్యుడైన చిలుకలనారయకు పుత్రిక. కవికుటుంబము లావనూరిలో ఉండేది గనుక అతనియింటిపేరు లావనూరివా రని వచ్చినది. ఔబళమంత్రి నందనగరాగ్రహారపతి అట. రామనామాత్యుడు తిరుమలాచార్యుని శిష్యుడైననిన్ని, సంగీతసాహిత్యచతురుడైననిన్ని, రామకథావిశారదుడనని, "రామాయణచక్రవర్తి" అనేబిరుదము కలవాడైననిన్ని చెప్పుకొన్నాడు.

పైని చెప్పిన సింగరాచార్యుడు కామేశ్వరీచరిత్రమును వ్రాసిన రేటూరి భావయామాత్యుని గురువైన అద్దంకి సింగరాచార్యుడై ఉంటాడు.

తిరుమలాచార్య శిష్యు డొకడు నలచరిత్రమును వ్రాసినాడు. అతనిపేరు వ్రాతప్రతిలో కానరాదు. ఆతడున్ను రామనార్యుడే అయిఉంటాడేమో!

చిత్తూరు గంగాధరుడు

ఇతడు జంగమకులముఖ్యుడు. తిరువళోద్దూరి క్షేత్రనివాసి. నాగలింగయ్యకును సోమాంబకును పౌత్రుడు. వీరయ్యకును మల్లాంబకును పుత్రుడు. జాలరికులములో ఏలూరిలో అవతరించిన గంగకున్ను శివునికిన్ని జరిగిన వివాహకథ నితడు 'గంగావివాహము' అనే పేర ద్విపదకావ్యముగా రచించి చిరిచళోద్దూరిలోని శ్రీరామేశ్వర దేవుని కంకితమిచ్చినాడు. మల్లయ్య, వీరయ్య అనేవారు కవికి అన్నలు.

ఈకవియే 'భల్లాణచరిత్రము' అనే మరొక ద్విపదకావ్యమును వ్రాసి రాచవీటి వీరభద్రస్వామి కంకితము చేసినాడు.

“సిరియాళచరిత్రము” అనే మరొకద్విపదకావ్య మున్నది. దానికర్త వెనెవెళ్ల గంగాధరుడని కలదు కాని, ఇతడున్ను తన తలిదండ్రులపేళ్లను వీరయ్య మల్లాంబలుగా చెప్పడముచేతనున్ను, సిరియాళ చరిత్రము భల్లాణచరిత్రమువలెనే రాచవీటి వీరభద్రస్వామి కంకితము కావడముచేతనున్ను వీరిద్దరున్ను ఒక్కరేఅని చెప్పడాని కవకాశ మున్నది.

నరసింహుడు

ఇతడు కవిమాతాచార్యుని శిష్యుడట. ఇతనినిగురించి ఇతర విషయములు తెలియవు. ఇతడు 'ధర్మజకృష్ణసంవాదము' అనేద్విపద కావ్యమును రచించినాడు. గ్రంథనామము గ్రంథములో కానరాదు. విషయమునుబట్టి పే రూహింపబడినది.

బొమ్మకంటి నరసింహము

ఇతడు కౌండిన్యగోత్రుడు. మాధవునికిని సర్వమాంబ (సర్వాంబ) కును పుత్త్రుడు., అని ఒక ప్రతిలో ఉన్నది. ఇతడు 'ధర్మాంగద చరిత్ర' మనే ద్విపదకావ్యమును రచించి, మాచికాపుర చెన్నకేశవ స్వామి కంకితము చేసినాడు.

ధర్మాంగదుడనేరాజుకు సర్పాకారముతో ఒక కొడుకు పుట్టినాడు. ఆకొడుకు మనుష్యుడే అని లోకమునకు నమ్మకముపుట్టేటట్లు పెంచి, పాముకు సత్యవతి అనేకన్యక నిచ్చి పెండ్లిచేసినారు. సత్యవతి పామే తన భర్తగా ఎంచుకొని దానిని బుట్టలో నెత్తుకొని రక్షిస్తూ, తీర్థముల వెంబడి తిరుగుతూ, సుదక బ్రహ్మ కుండములో దానిని కడుగగా, పా మొక రాజకుమారుడైన కథ ఈ కావ్యములో

అతి సరసముగా చెప్పబడినది. ఈ గ్రంథము లోకములో 'పాముకథ' 'పాముపాట' అనే పేర్లతో స్త్రీలు మిక్కిలి గారాముతో పాడుకొంటూ ఉంటారు.

తిమ్మన

ఇతడు కాశ్యపగోత్రుడు, నల భీమార్తిపుత్రుడు. నల చక్రవర్తి చరిత్రమును వ్రాసి శ్రీరామాంకితము చేసినాడు.

ఈ గ్రంథపు ఒకానొక వ్రాతప్రతిలో 'పుష్కరిణీతటమున', 'ఉభయకావేరీమధ్యమున' నెలకొన్న గోవిందునికి కవి భక్తుడనిన్ని తిరుమలాచార్యునిశిష్యుడనిన్ని ఉన్నది. కాని దానిలో తిమ్మయ నామ ముదాహరింపబడలేదు. గ్రంథభాగము లీ రెండింటికిని చాలామట్టుకు సామాన్యముగా ఉండడముచేత ఈ రెండింటికిన్ని కర్త తిమ్మనయే అని అనుకోవచ్చును.

పోలిశెట్టి లింగనకవి

ఈకవి వీరశైవుడు. బగిరాముపల్లి నివాసి అయిన చకిలాల లింగప్ప కోరిక చొప్పున ఈతడు 'నవనాథచరిత్రము' అనేపేర ద్విపద కావ్యమును రచించి బగిరాముపల్లిలోని మృత్యుంజయేశ్వరుని కంకితము చేసినాడు. కవి యింటిపేరు 'పోశెట్టి' అని ఉన్నది.

'పోలిశెట్టి' అని ఉండవలెనేమో. కవి తనకు పూర్వులుగా పాల్కురికి సోమేశుని, గార్లపాటి లక్ష్మణుని స్మరించినాడు. చకిలాల లింగప్ప గుండయ్య బ్రహ్మయ్యగారి అంశమున పుట్టినవాడట. కన్నరమఠమందలి సదాగారగురువునకు శిష్యుడయిన చెన్నబసవన్న కవికి కవితాగురువు.

లింగనకవి నవచోళచరిత్రమునేకాక, శంకర దాసమయ్య చరితము, వీరసంగయదేవచరితము, మల్హాణచరితము, శివజ్ఞానప్రబోధనము, అనే గ్రంథములనుకూడా రచించినట్లు చెప్పుకొన్నాడు.

నవచోళులనేవారు గొప్ప శివభక్తులుగా వీరశైవ కావ్యములలో స్తుతింపబడ్డారు. కరికాలచోడుడు, కరయూరిచోడుడు, నాగేంద్రచోడుడు, నరేంద్రచోడుడు, ఉత్తుంగచోళుడు, విక్రమచోడుడు, నంబిచోడుడు, వీరచోడుడు, వెలనాటిచోడుడు, అనేవారు నవచోళులు. వీరందరున్ను చరిత్రప్రసిద్ధులు.

నవచోళచరిత్రమును తనకు పూర్వము కన్నడకవులు కన్నడములో వ్రాసినారనిన్ని, దానిని 'తెనుగున ద్విపదగా తేటతెల్లమిగ' రచింపవలెననిన్ని చకిలాల లింగప్ప తన్ను కోరినట్లు కవి వ్రాసినాడు. కన్నడములో 'నవచోళచరిత్ర' అనే గ్రంథము బయలుపడలేదు. కాని, చోళసాంగత్య, చోళరాజరసాంగత్య, అనే రెండు గ్రంథములున్నవి. మొదటిది పదిహేనో శతాబ్దమునాటిది, కర్త పేరు తెలియదు. రెండోది పదహారో శతాబ్దమునాటిది, దీనిని లింగకవి రచించినాడు. సాంగత్యమనేది ఒకరీతి కావ్యరచన, పాటలరూపముగా యక్షగానమును పోలిఉంటుంది.

జౌబళకవి

ఇతని తండ్రి వింటి సిద్ధన. ఇతడు స్కాందపురాణాంతర్గతమైన శివరహస్యఖండమును తెనుగున ద్విపదకావ్యముగా రచించినాడు.

ఉలిచి భావజ్ఞుడు

ఇతనిని గూర్చిన వివరము లేవిన్ని తెలియరాకున్నవి. పరశురాముడు కార్తవీర్యార్జునుని నోడించిన కథను 'పరశురామాయణ' మనేపేర మంజరీద్విపదకావ్యముగా రచించినాడు.

చంద్రశేఖరకవి

ఇతడు "విశ్వకర్మాన్వయము"న జనించిన కిన్నెర బ్రహ్మ వంశజుడు. సుపర్ణసగోత్రుడు. ప్రముఖాచార్యపౌత్రుడు. కంచర్ల య్యవారి పుత్రుడు. ఇతడు బ్రహ్మకూతురైన సంజ్ఞాదేవిని సూర్యుడు వివాహమాడినకథను "భానుకల్యాణ" మనేపేర ద్విపదకావ్యముగా రచించినాడు. కవిత్వము చాలా చక్కగాఉన్నది.

కాచన

ఇతడు కాశికగోత్రుడు, మల్లరి అయ్యాలన్నకును లక్ష్మాంబకును పుత్రుడు. శ్రీహరికులజుడ నని చెప్పుకొన్నాడు. ఇతడు రచించిన ద్విపదకావ్యము మైరావణచరిత్రము. దీని నాతడు శ్రీశైలమున కుత్తరముగాఉన్న చెలలూరిలో గలసిన చెన్నకృష్ణుని కంకితము చేసినాడు. గ్రంథము మంజరీద్విపదాచ్ఛందస్సులో ఉన్నది.

సిద్ధేంద్రయోగి

ఇతనిని గురించిన వివరములు తెలియవు. ఇతడు 'బాలబ్రహ్మ లింగ విగ్రహావిశాల కృపాలబ్ధ సత్కవిత్వంబు శ్రీమతి గైకొన్న వాడ'నని చెప్పుకొన్నాడు. ఇతడు రచించిన ద్విపదకావ్యము 'సాంగీశ్వరవిలాసము.' అల్లమప్రభువు అక్కమహాదేవి కుపదేశించినట్లు దీనిలో వీరశైవసిద్ధాంతము వివరింపబడినది.

బాణాల శంభుదాసుడు

ఇతడు విశ్వకర్మకులమువాడు. సోమగోత్రుడు. నాగాంబకును అప్పయకును పుత్రుడు. ఇతడు కొంపెపల్లి (పల్లికొంప అని ఒకప్రతిలో ఉన్నది.) గోపాలుని వరముచేత కవిత్వశక్తిని సంపాదించినాడట. 'సారంగధరచరిత్రము' అనే ద్విపదకావ్య

మాతనికృతి. దీనిని బూదవాడ నీలకంఠేశ్వరస్వామి కంకితము. చేసినాడు

> “కర మనురక్తవ్యక్తి గల చేమకూర
> యప్పన చెప్పినయా ప్రకారమున”

సారంగధరుని కథను చెప్పినా నన్నాముగాని, ఈ అప్పన గురించి తెలియదు. అతడు రచించిన సారంగధరచరిత్ర కానరాదు. చేమకూరి వేంకటకవికి అప్పన అని సుప్రసిద్ధుని ఉన్నదేమో! వేంకటకవి కృతులలోని పోకడలకున్నూ ఈ కవి పోకడలకున్నూ కొన్ని భేదము లున్నవి.

గురవయ్య

ఇతడు [illegible] నని చెప్పుకొన్నాడు. బాదరాయణుడు [illegible] చెప్పబడెను. ఇతని తం[illegible] ఇతడు కా[illegible] [illegible] సురాభాండేశ్వర[illegible] ‘సురాభాండేశ్వరము’ అనే ద్విపదకావ్యముగా రచించినాడు. దీనిలో ఇంచుమించు [illegible] ద్విపదలలో కామశాస్త్రము వివరించబడినది.

పరమానంద తీర్థుడు

ఇతడు విద్యారణ్యయోగికి శిష్యుడు. ఇతడు రచించినది ‘అ[illegible]జ్ఞానమంజరి’ అనే ద్విపదకావ్యము. దీనిలో అద్వైతవేదాంతము ప్రతిపాదింపబడినది

> “సిద్ధానుభూతి ననుసిద్ధ వహించు
> సిద్ధులు లోకప్రసిద్ధులు నమ్మ

మున్ను సేసినయట్టి ముఖ్యశాస్త్రంబు
లన్నియుఁ [illegible]చి నే [illegible]ందలియర్థ
భావ మెల్లను దేటపఱిచెదఁ [illegible]"

అని కవి చెప్పినాడు.

ఇతడే 'అమాథవద్య[illegible]' అనే [illegible] ప్రబంధకావ్యమును రచించినాడు.

పరిగంటి వెంకటాచార్యుడు

ఇతడు ఎల్లా[illegible] [illegible] [illegible]కావ్యముగా [illegible]నాడు. భారతరామాయణము [illegible] [illegible] [illegible]ంచినాడు.

ఎజ్జమిల్లి వెంకరాజకవి (౧[illegible])

ఇతడు మల్హరించే వేంకటాచార్యులు [illegible]ంచిన [illegible] చరిత్రము సంగ్రహముగా [illegible] [illegible] [illegible] కారి రావుభాగ్య జానకయ్య [illegible]ప్రకారము [illegible] [illegible]నకు మంజకీద్విపదలను చేర్చి వి[illegible]ంచినాడు [illegible] [illegible] రాజ్యము వచ్చినది. అందుచేత జానకయ్యే [illegible] [illegible] రింపజేయించినది. మల్లారిచరిత్రములో భాగవతకథలైన [illegible] వర్ణింపబడినవి.

ఈకవి ౧౮౫౦ - ౬౦ ప్రాంతములలో ఉండియుంటాడు.

పర్వతమంత్రి లింగనామాత్యుడు

ఇతనిని గురించిన వివరము లేమిన్ని తెలియరావు. ఇతడు వీర శైవుడై ఉంటాడు. ఇతడు 'రుద్రాక్ష మాహాత్మ్యము'ను ద్విపదలో రచించినాడు.

చౌదరి రామదాసు

ఇతనిది కౌలుమనూర్లగోత్రము. ముత్తనకున్ను, వెంకమ్మకున్ను వాయుడు పుట్టినాడు. అతనికిన్ని గంగమ్మకున్ను పర్వప్ప పుట్టినాడు. అతనికిన్ని కోనమ్మకున్ను రాయప్ప పుట్టినాడు. చౌదరి రామదాసు రాయప్పకు కొడుకు.

ఇతడు రుక్మిణీకల్యాణమును ద్విపదకావ్యముగా రచించినాడు.

పల్లా గురవయ్య

ఇతడు [illegible] గోత్రుడు, [illegible] సూత్రుడు, [illegible] శాఖాధ్యాయి [illegible]. ఇతడు కృష్ణామాత్యుని వెంకటమంత్రి [illegible] ప్రేరణచేత యాజ్ఞవల్క్యవిజయము అనే ద్విపదకావ్యమును షట్కాండములుగా [illegible] రచించినాడు. జన్మకాండము, దేవకాండము, వైరాగ్యకాండము, [illegible] కాండము, యజ్ఞకాండము, [illegible] కాండము అని ఆ కాండముల పేళ్లు.

కొండపల్లిసీమలో మంత్రిగా ఉండిన అమరన్నకున్ను లక్ష్మమ్మకున్ను మాదనమంత్రి పుట్టినాడు. అతనికిన్ని తిరుమలమ్మకున్ను కొడుకు కేశవప్రధాని. అతనికిన్ని తిప్పమ్మకున్ను ఏటామహాపాత్రుడు జన్మించినాడు. అతనికిన్ని గోపమ్మకున్ను పుత్రుడు కృష్ణామహాపాత్రుడు. ఇతడే యాజ్ఞవల్క్యవిజయ కృతిభర్త. ఇతనిభార్య లక్ష్మమాంబ.

కొండపల్లి నివాసి పల్లె అనంతయ్యకున్ను, యజ్ఞమ్మకున్ను తిప్పయామంత్రి పుట్టినాడు. అతనికిన్ని వీరమాంబకున్ను పేరప్రధాని, మల్లమంత్రి, కూనయమంత్రి అని ముగ్గురు కొడుకులు. వారిలో పేరమంత్రికిన్ని ఎల్లమాంబకున్ను సురవయ్య, గురవయ్య, మల్లికార్జునుడు అనేవారు కొడుకులు. వీరిలో పెద్దవాడే యాజ్ఞవల్క్యవిజయ

కృతికర్త. తాను యాజ్ఞవల్క్యవంశజుడననిన్ని కౌండిన్య గోత్రుడ ననిన్ని చెప్పుకొన్నాడు.

పాతూరి తిరుపతికవి

ఇతడు అయోధ అప్పయామాత్యుని పుత్రుడు, కేశవమంత్రి పౌత్రుడు, శ్రీవత్సగోత్రజుడు, గుమ్మపూడి నివాసి. ఇతడు వైరావణ చరిత్రమును ద్విపదగా రచించినాడు. ఇతడు హనుమద్విజయమనే ప్రబంధమునుకూడా రచించినట్లు చెప్పుకొన్నాడు.

లక్ష్మణార్యకవి

ఇతడు రామానుజాచార్యులవారి శిష్యుడు. సిద్ధాంతమును 'తత్త్వార్థదర్పణము' అనే ద్విపదకావ్యములో వివరించినాడు. ఇతనినిగురించి ఇతరవిషయము లేమిన్ని తెలియరావు.

యోగానందప్రహసనం

ఇతడు [illegible] అనే ద్విపద కావ్యమును రచించినాడు. ఇతడు [illegible] శిష్యుడు.

వాచూరి వేంకటలింగకవి

ఇతడు [illegible] పుత్రుడు. ఇతడు [illegible] సంస్కృతభాషలో కృష్ణమిశ్రుడు రచించిన ప్రబోధచంద్రోదయ నాటకమును తెనుగున ద్విపదకావ్యముగా రచించినాడు. ఇతడు [illegible] వేంద్రునిశిష్యుడు.

కౌండిన్య గోత్రుడు, ఆపస్తంబసూత్రుడు, ఆర్వేలనియోగుడు, అయిన రాయని తిమ్మయామాత్యునికిన్ని లింగాంబకున్ను వరద మంత్రి కొడుకు. అతనికిన్ని జ్ఞానాంబకున్ను రామమంత్రి, కృష్ణ

మంత్రి, అని యిద్దరు పుత్త్రులు పుట్టినారు. వీరిలో రామమంత్రి కసువా నగసార్యుని కూతురయిన సుబ్బమాంబను పెండ్లాడినాడు. వీరిద్దరికిన్ని రామూర్తి వేంకటలింగకవి జనించినాడు. ఇతడు పెరపురి చంద్రశేఖరుని పుత్త్రుడైన బంగారు వేంకటవీర పృథ్వీవల్లభునికిన్ని, అతనికొడుకు చంద్రశేఖరరాజుకున్ను సన్నిధినుండి తన గ్రంథమును వినిపించినానని చెప్పుకొన్నాడు.

కన్నడ నరసకవి

ఇతడు కన్నడనరసమంత్రి కొడుకు. బసిగలవాటి బ్రాహ్మణుడు. 'నింబజామాహాత్మ్య' మనే ద్విపదకావ్య మీతనికృతి. గ్రంథము ప్రథమాశ్వాసాంతములో దీనిపేరు 'ఏకవీరామాహాత్మ్యము' అని కలదు కాని, తక్కిన అశ్వాసాంత్యగద్యలలోను గ్రంథము మధ్య అచ్చటచ్చటను 'నింబజామాహాత్మ్యము' అనియే ఉన్నది. మన్నారు శెట్టి అనే అతడు కవితో

'దేవమల్లుని కథ దేవిమాహాత్మ్య
మీపేరం బని శాఖ లేర్పాటుగాంగ
రమణ బ్రహ్మాండపురాణసంహితల
విమలమా దశగోత్రవిధము లేర్పడంగ
తెనుంగున దేటగా ద్విపదకావ్యంబు
నొనరించి రఘుపతి కొప్పించుము'

అన్నాడట. మన్నారుశెట్టివంశ మిట్లు తెలుపబడినది.

దేవమల్లకులములో విశ్వామిత్రగోత్రము, ఋక్శాఖ, ఆశ్వలాయనసూత్రము వారయిన కలిగ విశ్వలశెట్టికి వెంకటశెట్టి, గోవింద శెట్టి అని యిద్దరు కొడుకులు. వెంకటశెట్టికి తొక్కసెము వెంకట

శెట్టి అనికూడా పేరున్నది. అతనికి రంగమాంబయందు మన్నారు శెట్టి, రామశెట్టి అని యిద్దరుకొడుకులు పుట్టినారు. వారిలో కృష్ణమాంబ భర్త అయిన మన్నారుశెట్టియే నింబజామాహాత్మ్యమును వరపకవిచేత వ్రాయించినవాడు. గ్రంథము 'శ్రీనువాసము గరిడిలోన వెలసిన శ్రీరఘురాముని' కంకితము.

లోకేరావు సోమన

ఇత డాశ్వలాయనసూత్రుడు, [illegible] గోత్రుడు. ఇతని మూల పురుషుడైన శివదేవమంత్రి లోకేరావు అనే [illegible] ప్రతిష్ఠించుట చేత ఆవంశమునకు లోకేరావువారని పేరు వచ్చినది. శివదేవమంత్రి వంశములో మాయదేవునికి పావనామాత్యుడున్న, అతనికి అగునుగు కొడుకులున్న పుట్టినారు. ఆ అగురులలో నాగమాంబవల్ల పుట్టిన నాగనార్యునికి చెన్నయ్య, [illegible] య్య అని యిద్దరు పుత్రులు పుట్టినారు. [illegible]య్య లింగమంత్రి, [illegible] మంత్రి, [illegible] మంత్రి, అని ముగ్గురుకొడుకుల కన్నారు. [illegible] మంత్రికి [illegible] మాంబయందు సోమన్న, [illegible]న్న, కొండన్న, అని ముగ్గురుకొడుకులు. సోమన్నయే 'బసవ[illegible] విజయము' అనే ద్విపదకావ్యమును [illegible] నాడు. ఈ విధమును [illegible] చరితము (పద్యకావ్యము,) [illegible] మహాత్మ్యము (వచనము), లక్ష్మీదేవి కల్యాణము (ద్విపద యక్షగానము), [illegible] సంవాదము (యక్షగానము) అనే గ్రంథములను రచించినట్లు ఒల[illegible] విజయగారు [illegible] భాగములో కసి చెప్పుకొన్నారు.

సింగనామాత్యుడు

ఇతడు భరద్వాజగోత్రుడు, అయ్యలార్యునిపుత్రుడు. ఇతడు భాగవత దశమస్కంధమును ద్విపద కావ్యముగా రచించి [illegible] మంత్రి గంధామాత్యుని కంకితము చేసినాడు.

౮

సోమనాథుని ద్విపదారచన

సోమనాథుడు బసవపురాణ, పండితారాధ్య చరిత్రములలో 'వేదవేదాంగేతిహాస వివిధాగమ పురాణ విహితసూక్తముల నిదమిత్థ మనుకోట నివియ ప్రమాణపదము' లనేటట్లు ద్విపదలలో ఆగమ ప్రమాణవాక్యములను చేర్చినాడు. ఆ వాక్యముల నట్లు చేర్చడమే తన ప్రజ్ఞ అని చాటుకొన్నాడు కూడాను. ఆ చేర్చడములో కొన్ని జల్లిపదములు చేర్చవలసివచ్చినది. అట్లు చేర్చుచున్నా నన్న విషయ మాతనికి తెలియకపోలేదు. కాని, దానికి సమాధానము చెప్పుకొన్నాడు. 'సొమ్ములైన రత్నంబులు మట్టుమీఱ బంగరుకట్టిన భావన' అని తనరచనను చూడు మన్నాడు. 'వేదవాక్యంబులు ద్విపదకొలందిన పలుకుబడులను మది మెచ్చు' మన్నాడు. '[illegible] ద్విపద [illegible] పేరుకొని [illegible] సైన వచ్చునా [illegible] మరి యుక్తి?' రత్నములెన్నటికి [illegible]. రత్నము సొమ్మవయునే '[illegible] బంగరుకట్టిన యది విశేషంబు' అని సమర్థించుకొన్నాడు. అత డుదాహరించిన వేదవాక్యములు రత్నములే అయినా, వాటిని ద్విపదలలో అతికించడాని కుపయోగించిన 'జల్లి'పదములు పసిడి అవుతుందో కాదో చెప్పలేముగాని, అతని కవితా ప్రవాహములో వాటి ఉనికి అంతగా పట్టి ఇవ్వదని చెప్పడ మతిశయోక్తి కాదు. ఆయా గ్రంథములనుంచి యుక్తి ఉదాహరించడాని కాతడుపయోగించిన నిరర్థక పదము లనేకము లున్నవి. వాటి నీక్రింద ఇస్తున్నాము.

అట, అది, అనగంజాలి, అనరె, అనుమత్తిన్, అమరి, అరయన్, అరుదుగా, అలరి, అలరుచున్, అవల, అవున్, అనలారన్;

ఆయతిన్, ఆరన్; ఇదె, ఇలన్; ఉఱుకున్, ఉలియున్; ఎడయుంగన్, ఎడ యఱు, ఎలమిన్, ఎసఁగి; ఒగిన్, ఒనరన్, ఒలయున్, కసుగ్గిన్, క్రియన్, కడుభక్తితో, కదలి, కదిరి, కనలి, కయికొని, కరమర్థిన్, కరము, క్రియగొని; ఖ్యాతిన్; గతిన్, [illegible]న్; చనన్, చన, చను, చనఁ; జగతి, జవను; తగన్, తగి, తగిలి, తతిన్, తనరన్, తనరి, తనరారు చున్, తరమిడి, తలన్, అ[illegible]న్, తలఁపన్, తవిలి, తా, తా, తివిరి, తుదిన్, తెలియంగన్, తొడంగి, తొడగి; దాన్, దృఢిన్; ననిచి, నన్ను, నలిన్, నెంచుకొంచన్, నిండన్, నియమమతిన్, నియ తిన్, నెగడన్, నెగడి, నెఱన్; పదంగొనున్, పరగన్, పగిన్, పగ టిన్, పాయక, పెరిగి, పెంపొందన్, పొంగన్, పొగడంగ, పొదలి, పొదరంగన్, పొదిన్, పొంగన్, ప్రతిన్, ప్రబలి, ప్రమ తిన్, ప్రాప్తిన్, ప్రీతిన్; [illegible]న్: భంగిగా, భావిగా, భావనొప్పన్; మగుడన్, మతిన్, మలసి, మరి, మాటి, మాఘ, మానక, మానసిక[illegible], మును, మున్ను, మృదుగతి, మెయి[illegible], మొదలన్, మొనసి; యథాస్థానగాన్; రంగత్ప్రగతిన్, రతిన్, రాశిక్రైవన్; లలిన్, లలితోక్తిన్, లలిదలిర్పంగన్, లీలన్; వగవన్, వగవంగన్, వడిన్, వరుసన్, వలనొప్పన్, వలన, వసుధన్, వారక, వాసిన్, విస్ఫురితల, వినన్, వేలము, విశృంఖలతిన్, వెలయున్, వ్యక్తము, వ్రతయుక్తిన్; సడిసడన్, సత్వరగా, సఫలతన్, సరిన్, సహజంబు, సొగసి, సొంపైనవి.

ఇక నాలుగు వాక్యములను ద్విపదలలో కవిచెప్పినవిధము నాలోచింతాము. అతదుదాహరించిన ఒక్క వాక్యమైనా సంపూర్ణ ముగా ఒక్కచోట చేరలేదు. ద్విపదలో అది చేరడానికి కష్టమైనది. కాబట్టి ఆ వాక్యముల నాతడు ముంచుగుండ్లుగా తెగగొట్టినాడు. కిం దుదాహరణాలు.

“శివ ప్రియా మరుతో మర్జయంత రుద్ర యత్తే
జనిమ చారు చిత్రమ్.” ఋక్సంహిత

దీనిని ద్విపదలలో పొందించినవిధము:—

...............శివభక్తి గల్గుచిత్తు
లయి ‘మరుతో మర్జయంత’ నా శ్రుతిజ-
నిన ‘రుద్ర యత్తే జనిమ చారుచిత్ర’
మన రే?

పండి. చ. (౧) ౪౯

దీనిలో ‘శివప్రియం’ అనే భాగము లోపించినది.

“యచ్ఛ్రాద్ధకాలే హరిభుక్తశేషం
దదాతి భక్త్యా పితృదేవతానాం
తథైవ పిండాన్ తులసీవిమిశ్రాన్
ఆకల్పకోట్యాం పితరః సుతృప్తాః”

కూర్మపురాణము.

దీనికి ద్విపదలు:—

ఓలిన “యచ్ఛ్రాద్ధకాలే’ యనంగఁ
జెనసి తా ‘హరిభుక్తశేషం దదాతి’
యన హరిభుక్త శేషాన్నపానములు
దివిరి ‘భక్త్యా పితృదేవతానా’ మ-
న వినుఁడు పితృదేవనివహంబులకుఁ దా-

డంగి 'తేనైవ పిండైః స్వతిలైః ర-
నంగఁ బిండము దర్పణము సమర్పింపఁ
బ్రాప్తి 'నాకల్పకోట్యాం పితరస్సు-
తృప్తా' నాఁ బిత్రకోటి తృప్తి నొందంగ.
పండి. చ. (౧) ౨౩.

దీనిలో 'పిండైశ్చ' లోని 'చ' లోపించినది.
'సుతృప్తాః' అనేది 'సుతృప్త' అయినది.

ఒకొక్కచోట ఉదాహృత వాక్యములను ద్విపదలలో కూర్చ డానికి సోమనాథుడు చాలా కష్టపడ్డాడు. ఒక్క ఉదాహరణము చాలును.

ఉర్వి వెండియును 'దుస్త్రిముఖ్యము'
'సర్వజ్ఞతా చ సంజాని దేవేంద్ర
స హి సంశయో' యనన్ సర్వజ్ఞాయును
సహజంబువడసె. పిస్నాశయం 'నింద్ర
చ ననంద సాక్షాత్ప్రసాదః గేన' వి-
యన మఱి 'భక్త్యేఖియ' మన 'అభవత్ '—
ల' న్మన శివప్రసాదము ము-
నమ్మనఁ గుడుచుట యమ్మ 'దద్వాక్షు'
మన 'సహి మే శక్తి' రన 'సగిరో' య —
న 'స గిరాం పతయో' యనఁగ......

ఒకొక్కప్పుడు ఉదాహృత వాక్యముకే క్రమము మార్పు చేసినాడు.

(౧) ౩౫. "ఇట్లు, లియు 'ప్రష్ట స్పష్టిచ్ఛేనాహ,' యనగా. దీనిలో 'ప్రష్టా' అనేమాటను 'ప్రష్ట'గా మార్చినాడు.

(౧) ౩౬. మలిన సుందర 'గో ఒపి మలినధాని' యనగా.

'మలినధారీ' అని యుండవలెను.

(౧) ౩౯. 'వాధికుర్వంతి దర్గాంగ' నాశిట్లు. —'దుర్గాంగః' అని ఉండవలెను.

(౧) ౪౨. 'యాన్విప్ర సంఖ్యాదిషు చక్రక్షు,' యనగా 'విప్రస్సంఖ్యాదిషు' అని ఉండవలెను.

(౧) ౪౩. 'త్రిపురాంతకలిప్తాంగి' యనగా. 'లిప్తాంగీ' అనడానికి.

(౧) ౪౪. 'త్రిపురాంతకలిం ర్యాంగి యనగా.—'సర్వాంగీ' అనడానికి.

(౧) ౫౨ 'అయం మాతా అయం పితా'' యనగా. 'అయం మాతా' ఉయం పితా.—' అనడానికి ఇట్లు చేయడము తప్పని కాదు.

(౧) ౬౦ గుడ 'పథగామిం విశ్వతో వృత్వా' యనగా. 'వృత్వా' అనడానికి.

(౧) ౬౦. ఎనయంగ 'సమృతత్వస్యైకాన' అనగా:— 'త్వ' గురుకై గణము చేసినది.

(౧) ౬౨. ఆదిన 'కేతసి ఆపో' యనగా. 'కేతస్యాపో' అని ఉండవలెను.

(౨) ౭౩. ప్రాప్తే 'వాకల్పకోట్యాం పితరస్సుతృప్తా' వా 'సుతృప్తా' అనడానికి.

(౨) ౭౫. నిష్ఠిత పట్టర్కై విధులు 'వ్యాసో వసిష్ఠ వాల్మీకి' వా. 'వ్యాసో వసిష్ఠో వాల్మీకి' అనడానికి.

(౧) ౭౭౪, పాంక్తిః బాసి, 'వ్యంపా విగతపాప'.—'వ్యంపాః' అని ఉండవలెను.

(౧) ౯౦. పరగి 'గూత్తమ్మున్న ధకః' యనగ —'ఉత్తమున్న ధక్కుడే' అనవలెను.

(౧) ౯౩. అనుమతి 'గూ గూ క్రి గూ విధాతవ్య' యనుచు. 'విధాతవ్యా' అని ఉండవలెను.

(౧) ౯౪. పరి౽ 'గర్తణా మనసా వాచ' యనగ. 'వాచా' అనవలెను. ఒకప్పు డనుకరణము చేయకుండానే ఉదాహరిస్తాడు.

(౧) ౯౬. 'బహ్వపి శ్లోకమేనాపి శిష్టమన్నం విమిశ్రిత' ఇగాను గాన.

సాధారణముగా ఉదాహృతి చిందుకని వాక్యములను చిన్న చిన్న ఖండములుగా విడదీసి ద్విపదలలో పొదిగినా, ఒకొక్కప్పుడు పెద్దఖండమునుకూడా కూర్చడాని కవకాశము కల్పించు కొన్నాడు.

(౧) ౯౬. 'ప్రవితత మాహేశ్వర విశ్వేశ- విఘుష్ట రాగహైశ్చ శబ్దహైశ్చ'నా.

(౧) ౯౯. నిష్పంకయాం ఇంద్ర, ... ప్రసాద ... 'ఇంద్రశ్చ' అనడానికి.

(౧) ౧౨౦. 'మార్గాంత భాగే కుష్ట'యనుచు. ఇదిగో 'కుష్టో భవ' అని ఉండవలెను- గ్రంథివేసినాడు.

(౧) ౨౩౦. శ్రీఠ 'జనితాగ్ని గ్రవితమార్య'యనగ. 'జనితా గార్య పత్య' అనడానికి. తలపు 'ఓతా దేవతా ప్రష్ట' యనగ. 'ప్రష్టా' అనవలెను.

(౧) ౫౩౦. దృష్టంబు మఱియును "దేవాశ్చ పశవస్స్రుప్టా" యనఁగ.
పాదాంతములో సగణము.

(౧) ౫౩౫. 'అంగుష్ఠ తర్జనీభ్యాం సభస్త్రా'యనంగ.
దీనిలో 'భస్త్ర' 'భస్త్రా' అని పఠింపబడినది.

(౧) ౫౩౫. పురాణ, మిది 'తవోక్తమని మేషేభ్య' యనఁగ.—
దీనిలో 'నిమేషాభ్యాం' అనేద్వివచనరూపమునకు బహు
వచనరూపము వచ్చినది.

(౧) ౫౩౮. భగ్నంబునొంద 'న బ్రహ్మ ణ విష్ణుర్ నాగ్నిర్న మార్య'
నా. 'విష్ణుర్' అని గగము చెప్పబడినది.

(౧) ౬౯౯. 'శ్రీయనే రుద్రాయతే రపతే నమో' యని.
'రసవతే' అనదానికి ఛందస్సుకోసము 'రసతే' అని పడినది.

(౧) ౭౦౬. భయంకరంబగ్నా న 'య్యాత్యాతివృద్ధశాంగులం' బన
'ఆ' అనే విశేషణము ఛందస్సుకోసము కల్పించి. వందలకొద్దీ
ఉదాహరింపబడినవాటిలో మూపందొమ్మిదింటిలోమాత్రము చిన్న
మార్పులు పొందవలె మంతగా పాటింపవలసినది కాదు.

౨. ౨౦౩. సంతతంబును బ్రతి సన 'హరిసుంతంహారం' బనుచు.

'హరిమ్ ' అనే దానిని వేదములో 'హరిగ్ ' అని
పలుకుతారు. అంధ్రశేశోచ్చారణములో అది 'హరిగుం'
అని అవుతుంది. ఆ ఉచ్చారణము నుపయోగించుకొని కవి
దానిని ద్విపదలో పొందించినాడు. కాని, 'రతిబుతగ్'
సత్యం పరబ్రహ్మ, యనఁగ, అనే పాదములో ఇట్లు చేయ
లేదు.

౨. ౨౦౩. రమణ తద్విష్ణోః పరం పద.—మనఁగ, 'పరమం, అనేది
కుదరక 'పరం' అని కుద్దించినాఁడు.

బ. ౧౬౪. ప్రాయక శ్రుతి 'రసాన్ భక్తస్య జిహ్వాగ్రే' యని.— పాదాంతములో గగము.

బ. ౧౦౬. ప్రేమం బెలర్పంగ 'భృత్యాపరాధస్స్వామికో దండో' యన్ చదువు'.— పాదాంతములో గగము.

(౧) ౩౨౨. ధృతికిని 'సురుణా అధిష్ఠిత' మ్మనియు — గణముకోసము సంస్కృతవిసంధి.

అనుకరణవిషయములోనే కాక సంస్కృతసమాసములలో కూడా ద్విత్వాక్షరపూర్వాక్షరము గురువు కానట్లుగా ఎదుర్వకో తలచిన దని కవి సూచించినాడు.

బ. ౧౯౫. గోవిందప్రతిమ పద్మాభరం బెలర్ప.

పం.చ.(౧) ౨౮. మల్లికార్జునకీర్తి మహిత శ్రీశైల

,, (౧) ౩౦. పసిడి తత్తను సమగ్రంబు ప్రసాదంబు

,, (౧) ౫౬౪. సాంగోక్త క్రతువులుదా 'రత్యద్భుతపద్ధ శాంకులం' బమరఁగాను.

,, (౧) ౩౯. పాపాఘ్నుఁ డతఁడెల్లు వారాశరాది ఖ్యాపితలీల.

,, (౧) ౨౧౬. నిజగురుశ్రీహస్త నీరజోద్భూత దివ్యాంగుఁడు.

తెనుగుమాటలలోకూడా ఒకప్పుడు ద్విత్వాక్షర పూర్వాక్షరమును తేల్చి పలుకవలెను.

బ. ౧౩౪. అట్టియూ నీడ్పించి యాగస్త్యపైపించె.

౬

కొన్ని ఛందో విశేషములు

ప్రాసయతి

ద్విపదలలో ప్రాసయతి కూడదనే నియమ మిటీవల లాక్షణికు లేర్పఱిచినారు. అయినా, కవు లందరున్ను ద్విపదలలో ప్రాసయతి నుపయోగిస్తూనే వచ్చినారు. అయినా ద్విపదలలో ప్రాసయతి క్వాచిత్కమనే చెప్పవలెను. సాధ్యమయినంతమట్టుకు దానిని వాడకుండడమే కవిసంప్రదాయ మని చెప్పవచ్చును. ప్రాసయతి నుపయోగించడము కక్కూర్తి అనే అభిప్రాయము సోమనాథుని కాలములో ప్రబలి ఉంటుంది. దాని నానాటి పండితు లాక్షేపించిఉంటారు. అందులో బ్రాహ్మణనింద నపరిమితముగాచేసిన వీరశైవకవి అయిన సోమనాథుని ఈ విషయములో బ్రాహ్మణకవులు నిరసించడ మాశ్చర్యముకాదు. 'పాల్కురికి సోమపతితుఁడు ప్రాసవళ్లు పెట్టి రచించిన అప్రమాణపు బసవపురాణము' అని వారన్న మాట సత్యమే అయిఉంటుంది. సోమనాథుడు బసవపురాణములో ప్రాసయతిని చాలా తక్కువగా వాడినాడు. కాని, దాని నాధారముగా చేసుకొని శైవేతరకవులు తనకవిత్వమును నిందించడముచేత వారిని మరింత ఏడ్పించడానికో అన్నట్లుగా ప్రాసయతిని ద్విపదలలో వాడడానికి ప్రమాణవాక్యము నెచ్చటినుంచో సంపాదించి,—

"......'అనియతగణై' ర
రనియునుఁ 'బ్రాసో వా' యనియు 'యతిర్వా' య

నియుఁ జెప్పఁ జ్ఛందోవినిహితోక్తి గాన
ప్రాసమైనను యతిపై వడిమైన
దేసిగా నిలిపి యాదిప్రాసనియతిఁ
దప్పకుండఁగ ద్విపదలు రచియింతు"

అని ఢంకావాయించి పండితారాధ్య చరిత్రలో ప్రాసయతిని ఎక్కువగా వాడినాడు. అయినా, ఈవిషయములో అతడు మితిమీరిపోలేదు. అతడు రచించిన యిర్వైరెండువేలకు పైగా ఉన్న ద్విపద పంక్తులలో ఇంచుమించు ఇన్నూరింటిలో మాత్రము ప్రాసయతిని వాడినా డన్న సంగతి గమనిస్తే అతనికికూడా ద్విపదలలో ప్రాసయతిని వాడవలెనంత యిష్టములేదని తెలుస్తుంది. అతడు ప్రాసయతిని రెండుసందర్భాలలోమాత్ర ముపయోగించినాడు. మొదటిది అతని ప్రాసావేశము వచ్చినప్పుడు,

"......శ్రీపర్వతక్షేత్ర
వాసులు, యామ్యకైలాసచూడాంక —
భాసిరక్తివిభ్రాజితమంగళులు,
పరభక్తి చిరముక్తికర భక్తిరతులు,
నరచర్మధర కర్మహర ధర్మపరులు,
ధృతకృత్య హితభృత్య కృతసత్యరతులు,
వ్రతధామ ధృతసీమ హతకామముఖులు,
హరతంత్ర గురుమంత్ర పరగాత్రచరులు,
ధన్యులు, సుకృతవదాన్యులు, విగత —
దైన్యులు, లోకైకమాన్యులు, వరమ —

పాత్రప్రసాదైక గాత్రులు, కర్త -
జైత్రులు, భవంతాదాత్రులు, ప్రమల -
దూషులు, శుభాకారాకారులు, గతవి -
కారులు, సంచితసంసారహత్ పరిహారి -
స్తోత్రులు, కలియుగరుద్రులు, వీర -
క్షేత్రులు, గంగాసముద్రులు, నిఘమ -
నోష్ఠులు, దూరీకృతాష్ఠులు, స్తుతవి -
శిష్టులు, సమశివనిష్ఠ, యాచార్య -
వర్యులు, శివపదాచార్యులు, ప్రణమి -
తార్యులు, ద్రిభువనవన్యులగంగ.

(౧) ౯-౧౦.

ఇంకో సందర్భమున సంస్కృతవాక్యముల కనుకరణము చేసేటప్పుడు. చిన్నచిన్న వాక్యముల నుదాహరించేటప్పుడు సాధారణముగా సాధారణయతినే వాడినాడు. పెద్దవాక్యముల నుదాహరించినప్పుడయినా విరళముగా సాధారణయతిమాత్రము పడేటట్లు చూచుకొంటూ, అట్లు చేయుటకు సాధ్యము కానప్పుడే ప్రాసయతిని వాడినాడు. ఉదా. భంగిగా 'రాజా' యనంగ, 'దేవా' త్తనంగ...(౧)౪౧.

బసవపురాణములో ప్రాసయతి విరళముగా ఉన్నది. పండితారాధ్యచరిత్రములో ఎక్కువగా ఉన్నది. దీనికి కారణము తెలుసుకొనడానికి బసవపురాణ రచనకున్నూ పండితారాధ్యరచనకున్నూ గల భేదమును మనము గమనించవలెను. బసవపురాణములో ద్విపదపాదములు సాధ్యమయినంతమట్టుకు దేనికది ప్రత్యేకముగా ఉండి, ఒక పాదములోని తుదిపదము రెండో పాదములోనికి సంక్రమించలేదు.

అట్టి సంక్రమణము చాలా కొద్దిచోట్లమాత్రము జరిగినది. అందుచేత బసవపురాణపుద్విపదలు కోటివాటలుగా ఏర్పడినవి. పండితారాధ్యచరిత్రములో సోమనాథుడు ద్విపదననేకవిధములుగా నడిపించినాడు. దాని కెంతస్వాతంత్ర్యము నివ్వటానికి సాధ్యమవుతుందో అంత స్వాతంత్ర్యమును ఇచ్చినాడు. గణవిభజనను చేసుకొంటే అది ద్విపదగా కనిపిస్తుంది కాని, సర్వసాధారణముగా పండితారాధ్యచరిత్రమును చదువుతున్నప్పుడు మనకు ఛందస్సుమాట జ్ఞాపకమే ఉండదు. కథాకథనమునకున్న ద్విపదనడక నాట్యోచితంగా ఉంటుంది. మహాసముద్రములోని అలలవలె పదము అనేకవిధములుగా ప్రవహిస్తూ ఉంటవి. ఆ అల లొకప్పుడు భంగము పొందుతవి. ఒకప్పుడు తరంగములుగా నడుస్తవి. ఒకప్పుడు చిన్న అలలు, ఒకప్పుడు మహాతరంగములు లేస్తూ ఉంటవి. అవి మనలను క్రిందికి నూకి, ముందుకు వెనక్కు, అన్ని ప్రక్కలకు ఊగులాడిస్తూ, ఒకప్పుడు లాగించి, ఒకప్పుడు తోసికొట్టి, ఒకసారి పైకెత్తి, ఒకసారి క్రిందికి పడవేసి, అనేకవిధములుగా మనకు సంతోషము కూరుస్తవి. ఇట్లాంటివాటిలో ప్రాసయతులు పడితేనేమి, సాధారణయతులు పడితేనేమి? ఒకచోటు ఒకఅక్షరం ఇటుపోతేనేమి, అటు పోతేనేమి? ఆ కవితాలయముతో తన మనస్సుకూడా లయము చేసుకోలేనివా డరసికుడు.

సోమనాథుడు ప్రాసయతిని వాడినప్పుడు ద్విపద మొదటి పాదములో ప్రాసయతి, రెండోదానిలో యతి; మొదటిపాదములో యతి, రెండోదానిలో ప్రాసయతి; రెండు పాదములలోను ప్రాసయతి;—ఈ మూడువిధములుగా కూడా వాడినాడు. ఈ మూడు పద్ధతులకున్ను పై నుద్ధరించి వ్రాసిన పంక్తులలోనే ఉదాహరణము లున్నవి.

కొన్ని విశేషప్రాసములు

(౧) ఠ, థ, ప్రాసము :

హఠయోగ రాజయోగాది విశ్రాంతిఁ
బటువగు శివయోగ బంధంబు లేమి.

(౨) ౩౨౬.

(౨) శ, ష, ప్రాసము :

ఘోషి నసంఖ్యాత రుద్రాబంటఁ
బోషానఁ బోసిన ప్రమథులబంట.

(౧) ౧౩౮

ఘోషి 'సర్వం నమో రుద్రాయ' యనఁగఁ
గూడంగ 'విత్యేన కుర్యా' త్తనంగ.

(౧) ౯౩

వేడుక నాయజుర్వేదసూత్రోక్తి
ఘోషిపై 'భగవాంశ్చ రుద్రాః పవిత్ర'
మన.

(౧) ౫౬

(౩) ద, ధ, ప్రాసము :

వ, సుధ 'గృహేయస్మిన్ ప్రసూతా' యనంగ
వదరుచు నంద......

(౧) ౪౮.

(౪) థ, ధ, ప్రాసము :

మేథావిరుద్రుండు మిండసంగయ్య
మైథునరామయ్య మగతిలకవ్వ

(౨) ౯౦

(౫) శ, స, ప్రాసము :

శశిలేనినిశి, దివస్పతిలేని పగలు
బసులకాంపదిలేని పసునివహంబు.

దీనిలో 'ప ల' అనకూడదు. అని సోమనాథుని తెలుపలేదు కను విరుద్ధము.

(౬) వ, స, ప్రాసము :

దూషక! నీవును 'మాంసస్థితిక్ వ్యపభ
మాంసహంత్రి' యను మామహిమ్మాయుమూడ

(౧) ౬౮౧

(౧) ఇందు లో 'సహింపనైన విన్యాసంపు గరిత' అనే పాదములో యతిమైత్రి మయినట్లు కనబడుతుంది గాని 'వి + న్యాసము' = విన్యాసము, అని యిక్కడ సంధి కాబట్టి సోమనాథ డిక్కడ 'ఉపసర్గాంత్య'ని శేష యతి వాడి ఉంటాడు.

పాల్కురికి సోమనాథునిభాష

సోమనాథుని భాషనుగురించి విస్తరించి వ్రాయడానికి పత్రికలో స్థలము చాలదు. తెనుగుభాష అతనిసొమ్ము. తక్కిన అనేక కవుల వలె అతడు భాషకు అధీనుడు కాలేదు. భాష అతడుచెప్పినట్లతని నోటిలో తిరిగినది. దానిని పరిచ్ఛేదించి వర్ణించడము కష్టసాధ్యమైనపని. ఈ క్రింద అత డుపయోగించిన కొన్ని ప్రయోగములనుమాత్రము కొన్నివర్గములక్రింద ఏర్పరిచి చూపుతున్నాను.

అజ్లోపము

పదమధ్య అకారము:

కర్వన్ (౧) ౪౬౯; కస్వ (బ. ౭౫'); తగ్గు (౧) ౩౮౩

పదమధ్య ఇకారము

అర్ధి (౨) ౧౧౭; ఉల్వ బ. ౧౩౦,౧౫౫; పెర్కులు బ. ౧౧౪; కన్నెర్కము (౧) ౩౪౦; బద్దె (౧) ౧౨౬; లంకెర్కము బ. ౬౨,౧౪౪; ఎర్గి బ. ౭; కర్గి బ. ౧౫౩; (౧) ౧౧౫; కన్నెర్గి. బ. ౭; (౧) ౪౧౭; చిర్కు బ. ౭౩; చెర్చి బ. ౮౨; నర్కు (౧) ౨౮౫; కుర్వన్ బ. ౮౬, (౧) ౧౪౧; తివ్వన్ బ. ౧౯౦; మర్గిదరు (౧) ౧౨౭,౧౨౮; కుర్యనే? బ. ౨౦౯; తివ్వించెన్ బ. ౧౭౮;

కొనిపోవన్ = కొంపోవన్ (ఇత్వలోపము, నకారమున కనుస్వారాదేశము) బ. ౭౯; వెల్లి + విరియన్ = వెల్విరియన్ (ఇత్వలోపము, ద్విత్వహల్లోపము) బ. ౧౨; (౨) ౪౦౦

పదమధ్య ఉకారము:

ఇప్పు బ. ౫౫, ౭౪, ౭౭; ఉర్కు (౧) ౧౨౬; ఎగ్గదుత? (౧) ౩౩౧; కప్పె బ. ౧౯౭; కాపెర్కులు బ. ౨౨౦; కొల్దుము = కాలుదుము బ. ౨౨౮; కుద్రూరు (౧) ౯౦; కుప్పెవ్రైతి బ. ౬౯; కుర్చు (౧) ౫౭౪; చెగ్గ (౧) ౩౯౨; తూపాపెవ్వన్. బ. ౬౫; తొప్పెంగన్. ౨౧౨౮౭; నిద్ద (౧) ౫౯౮; నెన్నత్తు (౧) ౩౬౩; పర్సవేదుల బ. ౧౫౬; పల్యగ్న (౧) ౭౯౮; పొగ్గంటి కిగ్గంటికిని (౧) ౪౭౩; మిష్టిలల్లు బ. ౨౧౫; వెగ్గ బ. ౧౭, ౭౫; వల్యె బ. ౫౭; విగ్గన్ (౧) ౧౨౬.

అంత్య ఉకారము

అనిపొదన్ (౧) ౩౨౬; అన్రవము (౧) ౧౧౨; అప్పింను కావ్భాతి (౧) ౧౦౮; తొంగిళ్ల గాన్నగు బ. ౬౭; కేట్వింత వాడు. బ. ౧౦౧; పదటిపాల్ సేః. బ. ౨౪౨; పటన్ పెటుండు. బ. ౨౩౮; వీగెడువార్ ఒంగమునులు బ. ౫౦; కొనినాన్ (౧) ౪౮౧; వచ్చువార్ గలదు. బ. ౧౫౧; పడిగ్ (౧) ౨౨౧; క్రొలుదుర్ (౧) ౩౪౯; ముత్తియవు + వాడు = ముత్తియపు వాడు. బ. ౭౦.

ద్విత్వహల్లోపము

చిటిపాటి సముదాంబాలు బ. ౧౯౭.

అర్ధానుస్వారము

ఈ క్రింది పదములలో యతిప్రాసముల ననుసరించి అర్ధానుస్వారము లున్నవని నిర్ణయించవచ్చును.—

అవఁగి పెనంగి. బ. ౧౩

అఁగాము - వీఁకతో. బ. ౧౩౮; పాఁకెంది. బ. ౬౭

అఁగు - మూఁగుదు కేఁగుచు, వీఁగుచు వాఁగుచు (౨) ౭౯౫౬

ఆఁటది — మాఁటిమాఁటికి (౧) ౨౮౫

ఆంపెరి — (౧) ౪౨౯

ఆఁడురూపము — వీఁడు (౧) ౬౧౯; పోఁడిగా (౧) ౬౧౯

ఆఁబోఁతు — ఏఁబత్తి (౨) ౪౯౯

ఊఁకగల్ — మూఁకడు. బ. ౧౬౦,౨౩౯

ఓంపి — ఎ,ఱుంగరె. బ. ౪౮

ఎ,ఱుంగ — ఆ,వంగ (౨) ౨౮౪

ఏఁడు — వీఁగాలు (౧) ౩౯౧; కౌఁగిలింపఁగ. (౧) ౪౨౪

కఱఁకు — పొంగ, క్రుంగ (౨) ౨౮౪

కొఁమట — పాఁచిపోఁ. బ. ౭౦ కలఁకు — పొంగమై — క్రుంగ (౨) ౨౮౪

కౌఁగిలించు — ఏఁడు (౧) ౪౨౪

ఖాంకు! — ఓంకు (౨) ౩౪,౪౩౪

చూఁడు — వీఁడు.

చెలఁగు — పొంగి జొన్నబుడమ ఔలంగి. బ. ౨౪౪

చేఁదు (క్రియ) (౨) ౩౬౦

తలఁకు — దవికా ల్ ప్రొంకఁ నూన్పొంబు పలంక. బ. ౧౦, ౧౪౭

తాఁకు — తీఁకు (౧) ౩౦౯, ౪౪౯

తేఁటులు — దాఁటులు — (౧) ౨౬౬

తొఁపఁగు — అంగీకరణ...తొ,పంగి. (౨) ౧౦౪; పొంగమై ప్రోయఁబో-పంగిన (౨) ౨౮౪

తోఁపు ౨౧౭౯

దాఁటు — తేఁటులు (౧) ౨౬౬

నాఁటు — బ. ౭౪

వాఁడు - వేఁటాడ. బ. ౭౯; వీఁడు; వేఁడునే బ. ౮౭;
పోఁడి. బ. ౮౭

నేఁడు - వీఁడు; పోఁడి. బ. ౭౬, ౮౮; పట్టి, వాఁడు (౧)
౪౫౬; వాఁడో (౧) ౬౪౯; మూఁడు (౧) ౬౩౨

నోఁము. బ. ౧౩

పాఁగము. బ. ౧౭

పాఁచి - కాఁచుట. బ. ౭౦

పాఁతర - లోఁతు. బ. ౭౪

పీఁక. బ. ౧౫౪

పెనఁగు - అనఁగిపెనంగి. బ. ౧౩

ప్రాఁత. బ. ౧౪౦

ప్రోఁగు బ. ౧౭౬

పూఁట బ. ౩౪

పోఁడి- ఆఁడురూపము (౧) ౬౧౯; వాఁడు బ. ౭౬; ౮౭;
నేఁడు బ. ౮౮; మూఁడు బ. ౨౬; (౨) ౬౨,౫౨౦;
వేఁడుఁడు. బ. ౬౬; వేఁడుము. (౨) ౨౫౯; వేఁడక
(౨) ౫౦౫ (కాని, బ. ౭౧. లో 'పాఁడిశపందువు...
పోఁడిగా,' అని పాదస్వారనిరను ప్వార ప్రాస మున్నది.
ఈ పాఠము తప్పయి ఉంటుంది.)

పోఁడు = పాద - లేఁడు (౧) ౧౩౦

మాఁకులు బ. ౭౫

మాఁటిమాటికి - ఆఁటదానిని (౧) ౨౮౫

మాదిఁగి - లింగులకాక మా - దింగు లున్నారె? (౧) ౧౨౭

మీఁగాలు - వేఁగంగ (౧) ౩౯౧

మీఁదు - రాఁదిప్పు (౧) ౬౯౭; ఏఁదిమ్ము బ. ౭౧

మూఁక - ఊఁకరల్. బ. ౧౬౦; మూఁగుదు నేఁగుదు మూఁకలు గొనుచు, వీఁగుచు వాఁగుచు. (౨) ౨౯౫, ౬

మూఁపెఁవవులు - (౧) ౫౬౭

మూఁడు - శేఁకు (౧) ౬౩౨; వీఁడు;

రేఁగు. బ. ౧౫౫; వాఁగిమలజ. (౧) ౪౪

కోఁరా (?) (క్రియ) బ. ౭౭

వీఁక - ఆఁకొంటె బ. ౧౩౭; తాఁకిన (౧) ౩౦౯; తాఁకు (౧) ౪౪౯

వీంగు - వాంగు భళా! (౨) ౩౪

వీఁగు - తాఁగరికొన్న (బ) ౨౩౬

వేఁదు బ. ౫౫

వేఁటాడు - వాఁటే బ. ౭౯

వేఁడిమి - వీఁడు

వేఁడు (క్రియ) - వీఁడు; వాఁపె. బ. ౭౭; పోఁడిగా బ. ౬౬; (౨) ౨౫౯, ౫౨౫

సాఁకింపు - ఆఁకొనఁగా బ. ౬౭

సొంపు - (౨) ౪౨౯

సంధివశమున వచ్చిన అరసున్నలుగల కొన్ని పదముల కుదాహరణములు.—

ఎక్కుడుఁగుట్టు. బ. ౧౪౧, కోటానఁగోట్లు. బ. ౧౯౯; (౧) ౫౪౭, ౬౨౨; గీటునఁబుచ్చి. బ. ౬,౫౭; ముప్పనఁటాలు, బ. ౭; చెల్లఁబో!. బ. ౧౦౭; తొడిఁదొడిక (౧) ౪౬౯; పాడానఁబాడు. (౧) ౧౩౭; శేఁబురులు. బ. ౧౮; మొదలయినవి.

ఈ క్రిందిమాటలలో అరసున్నలు లేవు.—

అగ-జగము. బ. ౧౪౫

ఎ,సగు-అంగు, (౧)౩౮; ౫౫ జగతి (౧) ౫౯; మొగి (౧)౫౩

త్రాగు-సాగర (౧) ౬౯౫

వేగు-రాగిల్లె. బ. ౧౭

పోటరులు-కోట. బ. ౭౮

ఇట్లే, పరగు, తోచు, ఒసగు, లలో కూడా అరసున్నలు లేవు.

కొన్ని పదములలో అరసున్నలున్నవో లేవో నిర్ణయించడము కష్టము.

(౧) బ. ౧౧౮. ఈగి సల్లింపక యొట్లు నాచేతఁ జూడవని.

'ఈఁగి' శ. ర. లో అరసున్న లేదు. 'పంచ(స్థా)'లో ఉన్నది. భార. శాంతి. (౨) ౩౬౭ లో నిరనుస్వారము. కాని, 'గాఁవు'=బావు అనే అర్థములో సానుస్వారముగా శ. ర. లో ఉన్నది. అయినా అనుస్వారనిర్ణయమున కనుకూలమైన ప్రయోగము లివ్వబడలేదు. 'చాఁగు' అని సానుస్వారముగా కూడా అర్థభేదముతో ఒక పదము శ. ర. లో ఉన్నది గాని, దాని నిర్ణయమునకున్ను అనుకూలపడే ప్రయోగ ముదాహరింపబడలేదు.

'ఒఱగు'లో అరసున్న ఉన్నదా? బ. ౭౮లో ప్రభాకరశాస్త్రి గారరసున్న పెట్టలేదు. నేను పండి. చ. (౨) ౮౦౭లో పెట్టినాను. వారు పెట్టకపోవడానికిగాని, నేను పెట్టడమునకుగాని ప్రమాణము లేదు.

చౌడయ్య (బ.౬౯), చౌడరసు (బ.౩౭)లలో ప్రభాకర శాస్త్రిగా రరసున్న నుంచలేదు. నే నుంచినాను. ఇద్దరికిన్ని ప్రమాణములు లేవు. కాని, కన్నడములో 'చౌండ', 'చౌండరస' అని ఉండడముచేత నే నరసున్న నుంచినాను.

బ. ౫౬లో 'తొరిగన్' అని ప్రభాకరశాస్త్రులుగారు. శ ౪.లో 'తొఱఁగు' అని అర్థసామ్యము, శకటరేఫము, సార్ధానుస్వారము. 'భంగించి యితరకాంతలఁ దొఱఁగుట తప్పె తడంబఱచి పురుషులకున్' కళా. ౭. ప్రయోగము. కాబట్టి, బసవపురాణములోను పండితారాధ్యచరిత్రములోనుకూడా 'తొఱఁగు' అని చదువుకోవలెను.

(౧) ౨౦౯ దోనము రాజయ్యగారు. 'అయ్యంగారు', అయ్యగారు, అని రెండువిధములుగాను వ్యవహారములోను శాసనములలోను కనబడుచున్నది- 'కాఁడు' అనేదానికి 'కారు' బహువచనమయితే, దానికి 'గారు' రూపాంతరమయితే 'గా'రు పూర్వ మరసున్న ఉంచవలెను.

మామిడి, మావిడి. బ. ౧౧. వీటిలో అరసున్న ఉంచవలెను. 'నాగావిణ్డివాడి' అని శాసనప్రయోగము.

మూతులు. బ. ౨౩౮. మూతిలో అరసున్న ఉన్నదా? ఆపదము 'మూయు' ధాతువుతో సంబంధించినదైతే ఉండవలెను. ముట్టి, ముట్టెలతో సంబంధించినదైతే ఉంచకూడదేమో. రూపనిర్ణయము చేయడానికి ప్రమాణాలు దొరకలేదు.

'వరవుడు'లో 'డు'కుపూర్వ మరసున్న ఉన్నదా? అది మహత్స్త్రీవాచకముగా ఉండడముచేత అరసున్న ఉంచితే కేవల మహద్వాచకముగా స్థాపిస్తుందని అరసున్నను వదులుతారు. కాని, డుమ్వర్ణకము కేవల మహద్వాచకపదములలో మాత్రమే ఉండనక్కరలేదు- అయినా, దీనిలో అరసున్నను ఉంచడానికి కాని, ఉంచకపోవడానికి గాని ప్రమాణములు లేవు.

'సురుగు'లో అరసున్నకు, 'సంది సురిఁగిపోయిన' అని విక్రమార్క చరిత్రములోని ప్రయోగము ప్రమాణము. కాని తత్పూర్వ కావ్యములలో ప్రమాణములు కానరావు.

రేఫనిర్ణయము

(బ = బసవపురాణము; ప. (౧). పండితారాధ్యచరిత్రము, ప్రథమ సంపుటము; ప. (౨). పండితారాధ్యచరిత్రము, ద్వితీయసంపుటము;-అంకెలు పుటలను తెలియజేస్తవి. పదము తరువాతచూపిన పదములు ప్రాసస్థానములో వచ్చినవి. ప్రాసయతిస్థానములోవస్తే ప్రా య అని తెలుపఁబడుతవి.)

అర=సగము. ప (౧) ౪౪౩. తిరిగిన

అరగంట. బ ౧౭౬. విరవాసిత

అరగలి. ప (౧) ౭౫౧. ఆరుగలు; బ. ౧౨౭. ధరన్; బ. ౨౩౦ పరము; ప (౨) ౩౬౭, ౩౭౯ పరుస

అరయు. ప (౧) ౧౫౭. ఆరయన్; బ. ౭౭. అరిగి; ప (౧) ౨౦౬. ఇరుగింటి; ప (౧) ౩౬౧. ఇరువు రము; (౨) ౬౦౬. ఉరగంబు; ప (౧) ౫౭౩. ఉరులింగ; బ. ౨౯౯, ఎరియూదురు; ప (౧) ౩౨౨. కరణిన్; బ. ౧౨౭, ప. (౧) ౯౨, ౧౦౧; ప (౨) ౭౬౪. గరుడ; బ. ౪౦. గిరిజ; ప (౧) ౧౪౪. తరుణి; బ. ౬౯. తరుణియు; ప (౨) ౪౭౯. దరులు; ప (౨) ౧౮౫. ధరణీశ; ప (౧) ౧౧౭, ౫౦౯, ప (౨) ౨౫౯. ధరణి; ప (౧) ౨౯౨, ౩౪౯ ప (౨) ౨౯౯, ౫౨౨, ౫౯౦, ౬౧౫, ధర; బ. ౨. వరులకు; ప (౧) ౪౪, ౫౫౯, ౫౬౩, ౫౩౪.

పరువు; బ. ౨౩౧ పగవేసి; బ ౧౧౬. పరికించి; బ ౯౬. పరిగాని; ప (౧) ౧౬౯. పరిమితంబు; బ. ౧౧౧; ప (౧) ౧౭౯. పారలన్; ప (౧) ౬౪౪, పారిన్; ప (౧) ౩౭౧, ౪౨౨. బెరయు; ప (౧) ౨౨౨. మరిగిన. ప (౧) ౧౧౫. మరులు; బ. ౧౬౯; ప (౨) ౧౯౬. వర; ప (౧) ౭౨; ప (౨) ౬౨, ౩౩౬. వరుస; బ. ౭౩. విరచితంబు; బ. ౧౫౬; ప (౧) ౫౫౬. విరచింపు ప (౧) ౨౩౫, ౨౩౭, ౨౯౭. సగసగన్; ప (౧) ౪౧, ౫౨౫, ౫౭౬; ప (౨) ౨౬, ౫౬, ౨౪౭. సరిన్, బ. ౨౧౧; ప (౧) ౬౩౯, ౬౪౭; ప (౨) ౨౭౧. హరి; బ. ౫, ౨౦౦; ప (౧) ౬౨౪; ప (౨) ౨౬. హరు;

అరికట్టు. బ. ౨౨౩. కరణు.

అరిది. ప (౧) ౧౧౪. అరయన్; ప (౧) ౩౫౨. దురితి; ప (౨)

౪౭౮. నగుఁడు; బ. ౧౨౨ పెరిగి నది.

అరిగ్యాము. బ. ౧౯౭. కరి; బ. ౧౯౭. పరము; ప (౨) ౩౪౭. సిరియాల సెట్టి; ప (౨) ౧౪౬. హరు.

అరివారునయవారి. బ. ౧౩౬. పగము

అరుఁగు. ప (౧) ౪౫౭. అరగలి; ప (౭౧) ౧౨౨. శౌరివివ.

అరుగు. ప (౧) ౩౯ . ప (౧) ౪౦, ౫౧౧. అరుగు; బ. ౪౯. అహ్యము; బ. ౧౫౫, ప (౧) ౪౦౯, ౪౬౯. అరుదు; బ. ౧౬౧. ఉరవడిన్; బ. ౫౮, ౧౨౧, ౧౬౮; ప (౧) ౧౩౨; ప (౨) ౧౭౯. కరము-చాలా; బ. ౧౪౬. కరములు; ప (౨) ౪౯౪. గిరిజ. ప (౨) ౨౪౮. చరణ; ప (౧) ౩౮౦. చౌరకుము; ప (౨) ౫౩౪. తిరమిడి; ప (౧) ౫౮. తిరము; బ. ౨౩౪. తెరచీర; ప (౨) ౫౧౯. తెరవు; బ. ౧౬౧. దరహాసిత; ప (౧) ౫౮౨. ధరి; ప (౨) ౨౮౭ ధరణిని; ప (౧) ౧౪౫. ధరియించు; బ. ౩౯. పరగన్; ప (౨) ౫౯. పరవు; ప (౧) ౪౫౫. పరిపూర్తి; ప (౨) ౫౧౪. పరిగాని; బ. ౧౫౮. పరిణయించు; బ. ౧౬౧. పరితోష; బ ౭౬; ప (౧) ౪౦౬. పురహారు; ప (౧) ౨౮౧, ప (౨) ౫౯. పురి; పం (౧) ౫౮౭. ధరితము; ప (౨) ౧౭౨. వర; బ. ౪౦. సరసరన్; ప (౧) ౬౬౪. హరి; ప (౧) ౧౪౫, ప (౨) ౧౨౩. హరు.

అరుసుడెంచు. ప (౧) ౩౯౨. నరక; ప (౨) ౧౧. ధరణి; ప (౧) ౫౮౨. పరగన్; ప (౨) ౫౦౭. ప్రహారు; ప (౧) ౪౭౨. మరలి; ప (౧) ౩౯౩. హారుఁడు.

అరుదెంచు. బ. ౮౩, ౧౫౫; ప (౧) ౪౧౯, ౪౬౯. అరుదు; బ. ౧౭౫. తిరువావలూరు; బ. ౩౭. తెరువు; బ ౧౩. నరలోకము; బ. ౨౨. నరులు; బ. ౧౧౩, ౧౬౩ పర; బ. ౩౯, ౧౨౩, ౧౩౮, ౧౬౩, పరము; ప (౨) ౩౬౮. పరుస; బ. ౧౨౩. వరి; బ. ౧౫౯. శరణ, బ ౧౬౮. సరసరన్; బ ౪౪. సరస; బ. ౧౧౫. హార.

అరుగు. ప (౧) ౬౪౪. అరుదు; బ. ౮౩. అరుదెంచు; ప (౧) ౮. ఉరుమంటప; ప (౧) ౫౫౩. కరుణించు; ప (౨) ౪౨౫. కరణముల్; బ. ౬౧, ౧౨౨, ౧౬౫, ౨౭౯, ౨౩౪. ప (౧) ౫౯, ౧౯౮, ౨౭౩, ౫౯౪. ప (౨) ౧౩౩. కరము-చాలా; బ ౨౨౬ గరళ, బ ౧౭౩. గురుమూర్తి; ప (౧) ౬౭౮. చిరకీర్తి; ప (౨)

౨౮౯. పుణ్యాతిరమ్ము ప (౧) ౩౨౦. తెరవు; బ ౧౧, ౧౭౧. దరిహాసు; బ. ౨౪౫ ప (౨) ౧౯౭, ౪౬౧, ౪౭౦. ధరన్; ప (౧) ౧౬౧, ౫౪౪, ౬౭౫. ప (౨) ౨౮౯, ౪౭౧. పరను; ప (౧) ౫౪౬. పరిహరింపంగ: ప (౧) ౭౦. పరువడిన్; బ. ౧౬౧. పగువులు, ప (౨) ౩౮౫, ౩౯౧. పరుస; బ. ౯౩. పుణ్యములు; ప (౧) ౮౮, ౮౧ పురుష, ప (౧) ౪౫. పొరిన్; ప (౨) ౭౮. పొరిబోరిన్; ప (౨) ౩౬౬. ధ్రుతోక్తి; ప (౧) ౧౩౨. మరిః: బ. ౩౦, ౧౨౯, ౧౧౨. కః; బ. ౫౫. వర (రు?) వుడు; ప (౨) ౧౮౩. వరుస; ప (౨) ౨౦౧. విరచిత; ప (౨) ౫౧౭. సరకుసేయుక; ప (౨) ౪౫౬. సరి; బ. ౧౨౩. సిరిగూల; ప (౧) ౪౩. సురలకు; బ. ౧౨౪, ౧౬౭; ప (౧) ౧౨౬. హాగ; బ. ౧౭౭, ౨౨౧; ప (౧) ౬౩౭, ౮౦౮. హరి. బ. ౧౨౪, ప (౨) ౧౬౪, ౧౬౮, ౨౩౧, ౩౩౫. హరు.

అరుపు. క్రి. బ. ౧౩౯. ధరణీశ.

అలరు. క్రి. ప (౧) ౮౩. చరణ; ప (౧) ౫౨. పొరిన్; ప (౧) ౫౮౪. పరిన్.

అరగించు. బ. ౧౬౪, ప (౧) ౧౩౮, ౧౪౦. అగు. క్రి; ప (౧) ౧౩౮. అరయు; ప (౧) ౧౯౪. ఆ, రుచి; బ. ౬౩. ఆ, రుద్ర; బ. ౦౧. ఈ, రమ్యమగు; బ. ౩౭. కారుణ్య; ప (౧) ౧౩౮. తూరిమి; మూరు; బ. ౬౭, ౯౧, ౮౨. కోరగన్న; బ. ౯౯; ప (౧) ౧౩౮. కోరు. క్రి; ప (౧) ౧౩౮. చేరము; చేరు, క్రి: కొరుడు; ప (౧) ౩౭౫ పూరించి; బ. ౯౬౫, చేరు, ప (౨) ౨౯౭. బారెండు; ప (౧) ౧౩౮. వారక; బ. ౧౫౯. వారు; బ. ౪౬. శిరమోపెడు; ప (౧) ౧౩౮. సారంప; బ. ౨౨౨ పోరంగా; ప (౧) ౧౩౨. ఆగ్ర, పోరంబు;

అరయు. ప (౧) ౧౩౮. అరగింపక; ప (౧) ౧౯౮. అరాధ్య; ప (౧)

పూరిక ౧ (౨) ౩౬౭.

భోరన; బ. ౨౩౮. శిరమాహేశ్వర.

అను. క్రి=నిందు. ప (౧) ౫౨. తినా రభ్యోరా; బ. ౧౬౪. అరు=నిందు; ప (౧) ౧౪౦. అరగించు; ప(౧) ౧౨. పండితారాధ్య; ప (౧) ౧౫౧. అరాధ్య; బ. ౬౮, ౨౪౫. పూరక; ప (౧) ౪౬౯. పూరిక; ప (౨) ౧౫౮. వీరాలి; బ. ౧౨౫. ఓర; బ. ౧౪౭. కోరి; ప (౧) ౪౨౮. గారుడు; బ. ౪౮. గారి; బ ౧౫౪. చారు; బ. ౯౨. ద్వార; ప (౨) ౪౬౩. ద్వారపాలకులు;

ప (౧) ౪౫౦. ధారలు; ప (౧) ౪౬౨. పేరు; ప(౨)౪౩౫. భారత; ప (౨) ౩౬౯. భూరి; ప (౧) ౪౪౩, ౬౬౭. ఘోరన; బ. ౧౫౪. మారయ్య; బ. ౩౯౯. మారారి; బ. ౧౯౬. మారుశిగ; ప (౧) ౫౯౩. మారు గె; ప (౧) ౯౨, ౧౬౭. ...క, బ. ౧౪౮. వారి; ప (౧) ౧౪౧. వారివారికి; ప (౨) ౧౯౯. ...న్న, ...ము; ప (౨) ౩౬౬. ...రు; బ. ౮౮. వేరుపల్లంకి; ప (౧) ౧౫౧. శారద; బ. ౨౧౨ సారమేయము; ప (౧) ౮౮౮. సారూప్య;

ఆరు = ...ంపు. బ. ౨... . నీగ;

ఆరు = ఆడు. బ. ౧౭౧. కెరెడు

ఆరె. ప (౧) ౧౨౯. వారి; ప(౧) ౧౧౬. వారన.

ఇరవు. ప (౨) ౪౯౬. కనవీర; ప (౧) ౩౨౦. సురు; బ. ౧౪౦. తిరువాచకపురి; ప (౧) ౬౦, ౧౬౧. ధర; ప (౧) ౫౩౦. వివచించి

ఇరుకు. క్రి. ప (౧) ౪౬౧. ధర

ఇరుకు. వి. ప (౧) ౪౬౧. ధర

ఇరుగు. ప (౧) ౨౯౮. అరసి. ప (౧) ౪౭౧. భక్త, వరులు;

ఇరువదెన్మిది. బ. ౨౧ ధర.

ఇరువురు. ప (౧) ౩౭౦. అరచుంగ బ. ౬౬. కరుణా; బ. ౧౫౧. పరస,

ఉరవడి. బ. ౧౬౭. అరుగంగ; బ. ౨౧. పగమార్గ.

ఉరవు. ప (౧) ౩౯౭. నెరయన్

ఉరువడిన్. ప (౨) ౧౦౨. కరమునన్; ప (౧) ౫౧౯. పరసముయు; ప (౧) ౬౯౯. సురగిరి

ఊరక. బ. ౬౭, ౨౪౫. ఆరంగన్; ప (౧) ౪౫౪. ఊరక; బ. ౭౧, ౧౩౮: ప (౧) ౩౩౯. కారణ; బ. ౮౭. తారక; బ. ౧౭౭, ౨౯౯. ధారుణి; ప (౨) ౪౬౭. పారణ; ప (౧) ౪౩౨. మీరని; బ. ౧౩౩. వారక; బ. ౧౮౬. వారిన్; ప (౧) ౩౭౧. సారియు; ...ఘుండు. ప (౧) ౪౨౭. అసంఖ్యాకు,లార!

...కనో! బ. ౯౪. ...రకో!

ఊ...శిల్లు ప (౧) ౪౨౯. కాలెదు (?) ర, ఞ, ప్రాప

...ర = ద్రవించు. ప (౨) ౫౨౦. తెరువన్

...రు గ్రామము. ప (౧) ౪౬౯. ఆరంగన్; ప (౧) ౪౧౬. అరయన్; బ ౧౩౦. ఉరుత,రారణ్యమో; ప (౧) ౪౦౯. కోరి; బ. ౭౨. తారు; బ. ౨౧౩. రారైరి; బ. ౨౧౭. అగ్ర,హారము

ఊరూరన్. ప (౧) ౧౭౯. మారారి; ప (౧) ౫౯౩. వారింపన్;

ఎరియు. బ. ౨౨౯. అరయక; ప(౧) ౬౬౪. వారి.
ఏరాలు. ప (౨) ౧౫౭. అరంగన్, కూరిమి, గారాబు
ఏరు= ఎవరు. బ. ౧౨. గారవింపఁగ; ప (౧) ౧౮౯. పండితయ్య, గారికి; బ. ౧౩౨. వారించి;
ఒవరు. ప (౧) ౯౦. పరపనై
ఒరగాలు. ప (౧) ౩౬౨. సాగిన బ. ౨౩౪. మురియుచు
ఒరయు. బ. ౧౧౦. నగ్; బ. ౮ పరగఁగ
ఓగిరము. బ. ౧౧౭. రక్షింపఁజేసోగి రములు (యతి)
ఓర. బ. ౧౨౫. అరఁగ
ఓరగించు. ప (౨) ౩౧. పూరించి
ఓరంతపొద్దు. ప (౨) ౨౩౪. తారు.
ఓరి! బ. ౧౨౫. కిర. బ. ౧౭౪. నోరు; బ. ౧౦. పేరు; బ. ౧౭౮. మారారి
ఓరోరి! బ. ౧౯౮. మారారి; ప(౨) ౧౧౨. రార!
కదురు. క్రి. ప (౧) ౮౧. పొరిన్
కరఁకు. బ. ౧౯౨. కరఁకునే?
కరటము. ప (౨) ౩౧౭. కరమొప్ప
కరణిఁ. ప (౧) ౨౨౨. అరయంగ న్; ప (౨) ౩౩౪. ధరన్; ప (౧) ౬౪౮. వరుఁడు; ప (౨) ౪౦౩. పరుస; ప (౧) ౩౨౭. పరపరన్.
కరతిత్తులు. ప (౨) ౩౫౪. కరిగిలు.

(౧౬) గుగ్గులకలశగారు: తమిళములో కుంగిలియకలయనాయనార్. బసవపురాణములో ఇతనికి ఇట్లున్నది. ఇతడు త్రికాలములలోను శివునికి గుగ్గులుధూపము వేసే వ్రతముకలవాడై, ధనమంతా వ్యయము కాగా ఆలిమంగళసూత్రమును కూడా అమ్మివేసినాడు. తిరుపనంధాళ్ అనేక్షేత్రములో ఉమాకేశ్వరలింగము ముందట దేవకన్యకలు వాయెగా, వారి వశ్యముచేత లింగము ముందుకు వాలినది. లింగమును సరిగా నిలుపడానికి రాజు ఎన్నో ప్రయత్నములు చేసినాడుగాని సాధ్యము కాలేదు. అప్పుడు గుగ్గులకలశగారు రాజువద్దకు పోయి తనకు కావలసినంత గుగ్గులమిస్తే లింగమును సరిగా నిలబెట్టుతా నన్నాడు. రాజొక గుగ్గులపురాశి నివ్వగా, కలశగారు కొకబట్టను చించి దాని ఒకకొనను లింగమునకున్నూ, ఇంకొకకొనను కంఠమునకున్నూ కట్టి, ఖడ్గము మెడమీద పెట్టుకొని నమస్కరించడము చూచి నాకే దెప్పటివలె నిలిచినాది.

(౧౭) చండీశ: చండీ అనికూడా పేరున్నది. ఇతడు బ్రాహ్మణుడు. ఒక ఆవులకాపరి ఆవులను హింసించడమును చూచి సహించక తానే వాటికి కాపరిగా ఉండడమును కోరుకొన్నాడు. ఆవులపాలు పిండి ఇసుకలింగమున క్షీరాభిషేకము చేస్తూఉండడము చూచి ఆవులకాపరు లతనితండ్రితో చెప్పగా తండ్రి అతనిని దండింపవచ్చినాడు. చండుడు కోపముతో తండ్రి నొకకట్టెతో బాదినాడు. ఇది చూచి శివుడు మెచ్చుకొన్నాడు. ఈకథ పండితారాధ్యచరిత్రములో కూడా ఉన్నది.

(౧౮) చిఱుతొండడు: సుప్రసిద్ధ శివభక్తుడు. చిత్రభక్తుడని కూడా ఇతనికి పేరు. ఒక చోళరాజు సేనానాయకుడు. పల్లవ

చాళుక్యులరాజధాని అయిన వాతాపి (బాదామి) దుర్గమును పట్టుకొని దానిరాజును (రెండోపులకేశిని) తనరాజున కొప్పజెప్పినాడు. ఇతని కొడుకు సిరియాలుడు (శ్రీయాలు డనిన్ని పేరున్నది.) చిఱుతొండడు శివునికోరిక చొప్పున కొడుకును చంపి అతనిమాంసము [illegible] చేసినాడు. దానికి మెచ్చి శివుడు సిరియాలుని (శ్రీయాలుని) బ్రతికించినాడు.

(౧౯) [illegible]: [illegible] అని [illegible] పాఠము. తమిళములో [illegible], [illegible], [illegible] అనిన్ని, సంస్కృతములో [illegible] అనిన్ని పేర్లున్నవి. [illegible] శివభక్తుడయిన రాజనిన్ని, అతని [illegible] కొడుకుగా పెంచుకొన్నా డనిన్ని తమిళపురాణము చెప్పు చున్నది. [illegible] ప్రత్యేకభక్తుడుగా [illegible]ములో చేర్చబడ్డాడు. కంచిలోని పల్లవరాజయిన [illegible] [illegible] శివనిర్మాల్యమైన [illegible] [illegible] అతనిముక్కును కోసినాడు. [illegible] కూడా [illegible]పురాణములో [illegible] [illegible]నాడు. భార్య శివనిర్మాల్యమయిన పూలదండను చేతిలో [illegible] [illegible] చూచినదని [illegible] చేతిని నఱికివేసినాడు.

(౨౦) చిఱుపులిగారు: తమిళములో [illegible]; సంస్కృతములో విరోధిశార్దూలుడు. ఇతడు తనయింటికి వచ్చిన [illegible]లకందరికిన్ని విందుచేసే వ్రతముకలవాడు.

(౨౧) చీరాలదేవుడు: చిఱుతొండనికొడుకు. ఇతనిమాంసముతో తండ్రి శివునికి విందుచేయ నుద్యమించగా శివు డితనిని బ్రతికించినాడు. తంజావూరుజిల్లా, నన్నిలంతాలూకా, తిరుచ్చెంగాట్టంగుడిగ్రామములో చీరాలదేవునిగుడి యున్నది. చిఱుతొండ

స్వగ్రామమువాడట. జ్ఞానసంబంధరుకు సమకాలికుడట. చిఱుతొండని విగ్రహము తంజావూరులో ప్రతిష్ఠింపబడినది. (ద. హిం. శా. శి. ౧౪౨. ద. హిం. ఎ. పి. రిపోర్టు. ౧౯౧౩ సం.రము నం ౫౯ రులో చిఱుత్తొండనంబి సిరియాలదేవుని భక్తుడని చెప్పబడినది. చిఱుతొండడు కొడుకు దేవుని పేరుపెట్టినాఁడు.

(౨౨) చెన్నయ్య: ఇతనిని పాల్కురికి సోమనాథుడు ఆగ్రాసు అనుభవసారములో చెప్పినాడు. చెన్నయ్య యింటిలో శివుడు భుజియింపకలేము చెప్పినాడు.

(౨౩) ముసిడి: ఈతని పండితారాధ్యచరిత్రములో అను భవసారములో చెప్పినాడు. కాశ్మీరంగముసలి గెగూటి వల్లి ప్రభులను ... అనుభవ సారములో చెప్పినాఁడు.

(౨౪) కేశిరాజయ్య: ఇతనికి సిద్ధరామయ్య జనిహారా చేయున్నది - పురాతనులు గోష్ఠియందు ప్రసంగించగా శివభక్తులు పశు ముఖ్యులకు ... సమస్తము ... శివభక్తుల వేషముతో ఎదురుపంపగా ఇతడు వారిని సంపక విడిచినాడని బసవపురాణములో ఉన్నది. పండితారాధ్యచరిత్రములో వేరుగా ఉన్నది. శివ సామంత రాజులలో సాహిత్యమతాలవంటి అయిన ఒకడు జైనవేషము వేసు కొని ఒకనాటిరాత్రి నిరాటంకముగా రాజుకోటలోనికి పోయి, జైనధర్మము బోధిస్తా నని చెప్పగా రాజు జాతిని ఎదుట సాష్టాంగించి తలవంచి వింటూవున్న సమయములో ఆకపట జైనుడు రాజు తల మీద గాయము చేసినాడు. రాజసేవకులు అతనిని పట్టుకొన్నారు. చేది రాజు జైనాలయమునకు పోతూ ఆరాజును హింసించవద్దనిన్ని, అతనిని కోటలో సురక్షితముగా విడిచిపెట్టవలసినదనిన్ని చెప్పినాడు.

(౨౫) చేరమరాయుడు : ఇతనికి [illegible] అని నామాంతరము. ఇతడు [illegible], సుందర నాయనారునకు సమకాలికుడట.

(౨౬) [illegible]డు : ఈతడు పండితారాధ్య చరిత్రములో అయుతస్థ [illegible] ఉదాహరింపబడినాడు. ఏ [illegible] తెలియదు.

(౨౭) జడెనాగు : జడెనాయనారు, [illegible], అని నామాంతరములు. ఇతడు తిరుజ్ఞానసంబంధికి తండ్రి.

(౨౮) తిరుకురికి తొండెడు : తిరుకురుతొండనాయనారు, విస్తారభక్తుడు, అని నామాంతరములు. చాకలి [illegible] బట్టలను ఉతికేటుండగా [illegible] భక్తుడు [illegible] మేఘములు [illegible] చేత [illegible] అని [illegible] ప్రయత్నించగా శివుడు [illegible] పడినాడు.

(౨౯) తిరునాళ్లపోవ : తిరునా[illegible], తిరునా[illegible], అని నామాంతరములు. [illegible] అయిన నందుడు.

(౩౦) తిరునీలకంఠుడు : తిరునీలకంఠనాయనారు అని నామాంతరము. గొప్ప సంగీతవేత్త, చేరమరాయునిచేత అనేక బహుమానములను పొందినవాడు.

(౩౧) తిరునీలకర్త : నీలకంఠుడు అని నామాంతరము. శివ లింగముమీద ఒక సాలెపట్టు పెట్టగా ఇతని భార్య దానిని తన నాలుకతో తొలగించినది. అది తెలిసి ఇతడు భార్యను విడిచిపెట్టినాడు. [illegible] చేయకూడదని చెప్పినాడు.

(౩౨) తిరుమూలదేవుడు: మూలదేవు డని నామాంతరము. ఈ త్రిగాపాముడు. శైవుడు. ద్రావిడదేశములో సంచారము చేస్తూ ఉండగా, ఒకచోట ఆవులకాపరి ఒకడు చచ్చి పడి ఉన్నాడు. ఆవు లతని కళేబరమును విడువక అక్కడనే కన్నీళ్లు కారుస్తూ నిలబడినవి. అతనికి జాలి కలిగి యోగ బలముచేత తన దేహము నొక పొదచాటున దాచి పసులకాపరిమృత దేహములో ప్రవేశించినాడు. తమకాపరి ఎప్పటివలె ప్రాణములతో ఉండడము చూచి ఆవులు మేత మేసినవి. సాయంత్రము మరల దావుల నింటికి తోలుకొనిపోయి రాత్రి అచ్చటనే ఉన్నాడు. అసలు పసులకాపరిభార్య వైష్ణవమతస్థురాలు. తనభర్త శివనామస్మరణ చేయుచుండుట చూచి ఆమె ఆశ్చర్యము పొందినది. ఉదయము యథాప్రకారముగా అతడు ఆవులను పొలమునకు తోలుకొనిపోయి తన దేహముకొరకు వెదుకగా అది కనబడలేదు. అందుచేత అతడు శివధ్యానము చేయుచున్న వాడుగానే నిలిచిపోయినాడు.

(౩౩) ఉడుమండలి నాయనారు: తెలుగు బసవపురాణము లోను సంస్కృతబసవపురాణములోను ఇట్లే ఉన్నది. కాని, పండితారాధ్యచరిత్రములో ఉదయమండలి నాయనా రని ఉన్నది. తమిళములో ఇళైయాంగుడిమారనాయనార్ అనిన్ని, ఈలా నందకుడినారు అని సంస్కృతములోనున్ను ఈ పేరు కనబడు చున్నది. ఒకనాడు వర్షము పడుతూ ఉండగా ఒకవృద్ధ శైవభక్తుడు వణకుతూ పోవడము చూచి, అతని నింటికి తీసుకొనిపోయి, అతని చలి పోవడానికి తనపాకను కాల్చినాడు. ఆకలివేస్తున్న దంటే తొలినాడు పొలములో చల్లిన విత్తుల నూడ్చితెచ్చి, వంట చేసి, అన్నము వండి పెట్టినాడు. పాకను కాల్చిన విషయము పెరియపురాణములో లేదు.

(౩౪) దీపదకళియారు : కలినీతి అని మరి ఒక పేరు. శివాలయములో రాత్రి అంతా దీపము వెలిగించే వ్రతము గలిగి, ధనమంతా వ్యయముచేసి చమురుకోసము తనభార్యను విక్రయింపబోగా ఎవ్వరున్ను కొనలేదు. తన వ్రతమునకు భంగమువచ్చినది కదా అని కత్తి వాత్మ చేతుకో యత్నించినాడు. శివు డెదుటపడినాడు, అని పెరియ పురాణకథ.

కాంచీపురములో దీపదకళి యనగా గొల్లభక్తుడుండేవాడు. ఒకనాడు రాత్రి ఒక అడవిలో శివాలయములో శివలింగమును చూచి, "అయ్యో, ఇతడెంతో మంచికి సంచరించినాడు. నాయనా ఒంటరిగా ఉన్నారు. ఇక్కడ ఒంటరిగా ఉంటే అపాయము వస్తుంది." అని అక్కడనే నెయ్యి పెద్దకోలను కట్టించి కాయముట్టి రాత్రిపూట జోడుదివిటీలు వెలిగించి కావలికాస్తూ ఉండేవాడు. కొన్నాళ్లకు తన దగ్గరఉండే ధనమంతా అయిపోయింది. అప్పుడేమి చేయక కట్టెగట్టి, చమురుబదులు వెలిగించి కొన్నాళ్లు గడిపినాడు. ఒకనాడు అడివిలో కట్టెలకోసం పోగా తన తల వెంట్రుకలను చుట్టగా అగ్ని వెలిగించినాడు. ఒట్టు చెంచినాడో గూడుంటే శివుడు ప్రత్యక్షమై అతనిని అప్పటికప్పుడే కూడా కైలాసమునకు తీసుకొనిపోయినాడు. ఇది తెలుగుభక్తపురాణకథ.

(౩౫) వంగి : చంచన (వ)ంగి అని బసవపురాణము. వంగి శర్వ అని మరొక పేరు. ఈమె చిలుకశోంచరి పాండ్య; పెరియాళ్వారుని తల్లి - ఈమెకూ పట్టేంగ కొడుకున్నాడు.

(౩౬) నమిత్తాండిచూరు : నాట్యనమిత్రండి, దండినమి నగ్ అని నామాంతరములు. ఇతడు కంచిలో ఏకామ్రనాథుని గుడిలోని నటేశ్వరవిగ్రహమును చూచి నాట్యరంగమునులో ఉన్న అవిగ్రహమును తలచి, శివునికి నాయనోగము వచ్చినదని

భ్రమించి, అక్కడి అర్చకుడైన కూత్తాడి నాయనారితో "ఏమయ్యా! నీవు ఇట్లా శోకములో బాధపడుతూ ఉంటే, మందు వేయకుండా కుదురుకొంటావు?" అని అడిగినాడు. పూజారి నవ్వి విగ్రహస్వరూపమును తెలియకపోయినా, నమిత్తాండి ఒప్పుకొనక, నాటువైద్యము చేసి విగ్రహమునకు మర్దించి, ఆకులు అలములు పచ్చిచేసి కట్టి, ఎన్నితంటాలు పడినా, విగ్రహమునకు వంకర పోలేదు. అందుచేత నమిత్తాండి తన్నే అర్పించి శోకము మాని ప్రాణని ఆత్మహత్యకు తలపడగా శివుడు ప్రత్యక్షమై తనశాంభవ మూర్తిస్వరూపము నతనికి బోధచేసి విమానములో అతనిని కైలాసమునకు పంపించినాడు. ఇది తెలుగుబసవపురాణములోని కథ.

పెరియ పురాణములో ఇతనికి ఎంచియడిగళ్, అని సంస్కృతములో దండిభక్త అనియు పేర్లు. తమిళ పురాణము ప్రకారము ఇతడు అంధుడు. శైవులకోసము నూతిని త్రవ్వ నారంభించగా జైనులతనిని వారించ వచ్చినారు. వారిని గెలిచి అతడు నూతిని పూర్తిచేసి, దృష్టిని పొందినాడు.

(౩౮) నమినంది: నమినంది అని మరొక పేరు. ఇతనిది తిరువారూరు - శివునకు నిత్యము నేతితో నేయిదీపములు వెలిగించే వ్రతము గలవాడు - జైనులది ఇట్లు చేయుటను చూచి ఓర్వలేక, ఊరిలో అతనికి నేయి దొరకకుండా చేయగా, నమినంది ఆత్మార్పణమునకు ఉద్యుక్తుడైనాడు. శివుడతనితో "భయములేదు. చెరువులోని నీళ్లతో దీపములు వెలిగించు! జైనుల పశువులన్నీ చచ్చేటట్లు చేస్తాను" అన్నాడు. అతడట్లే చెరువునీళ్లతో వెలుగొద్ది దీపాలు వెలిగించినాడు. జైనుల పశువులన్నీ చచ్చినవి. జైనులు భయవిభ్రాంతులు పొంది నమినందికాళ్లమీద పడగా అతడు వారి పశువులను బ్రతికించి వారి నందరిని శైవులుగా చేసినాడు.

(౩౮) పరమవాది : ఈమె గొప్ప భక్తురాలు - గయకుపోయి పితౄళ్లకు పిండములు వేయనక్కరలేదని చెప్పి తల్లిదండ్రులు తిరువాలూరిలో భిక్షులలో పిండములను వేయించి శివలోకప్రాప్తిని యిప్పించినది. వారికి సంచితక్రియ ఈమెకున్న సామర్థ్యము కలిగి పోతూ ఉండేవారు.

(౩౯) పిట్టి: పిట్టవ్వ అని మరొక పేరు - మహాశివభక్తురాలు - కరికాలచోడుడు కావేరికి కట్ట కట్టిస్తున్నప్పుడు తల తాను మన్ను వెట్టికి పోయినది.

(౪౦) పిళ్లనాయనారు : తిరుజ్ఞానసంబంధర్ అనే ఆయన. శంకరాచార్య శిష్యుని జ్ఞానసంబంధులవారిలో ప్రసిద్ధుడని మన్నించినారు. వాగీశనాయనారు, సుందరనాయనారు, మాణిక్యవాచకరు, సులభుడు, వాదదత్తాచార్యుడు, ఇతనికి సమకాలికులు. ఇతని తిరుమంత్రాలు అర్థ రుతో సంభాషించినట్లు చెప్పుతారు. ఇతడు ఒక అవతారమని శైవులవిశ్వాసము. మధురరాజయిన కూనపాండ్యునికి జ్వరము రాగా అతని జైనగురువు లయిన జినసేనుడు మొదలయినవారు వివిధ మంత్రతంత్రములతో కుదుర్చలేకపోయినారు. జ్ఞానసంబంధుడు కుదిర్చి అతనిని శైవుని చేసినాడు. ఇతడు గజారణ్యమునకుపోయి రాజయిన బుద్ధదేవునికొడుకు ప్రతిష్ఠించిన శివలింగము దర్శించినాడు. నాటి ప్రసిద్ధి కెక్కిన శంకరాచార్యశిష్యునితో ప్రమాణశాస్త్రమునుగురించి చర్చించినాడట. ఇతనిగాథ బసవపురాణములోను, పండితారాధ్యచరిత్రములోను వర్ణితము లయినవి.

(౪౧) పూసలనాయనారు : పోసలనాయనారు, పోసలుడు, అని నామాంతరములు. బ్రాహ్మణుడు. హృదయమునే శివాలయము చేసి మానసికపూజతో శివుని మెప్పించినాడు.

(౭౨) మంగయక్కరసి: సుందరపాండ్యుని భార్య. [illegible] చోళుని (కరయారిచోళుని) కూతురు. తనభర్తను శైవునిగా చేయుటయందు తిరుజ్ఞానసంబంధరునకు తోడ్పడినది.

(౭౩) మానకంజారుడు: మానకంజర, మానకంజనదీశ, అని నామాంతరములు. [illegible]. ఇతనికూతురు పెండ్లిపీటలమీద కూర్చుండగా ఒక శైవభక్తుడు [illegible] అర్థించగా, వెంటనే కత్తిరించి ఇచ్చినాడు.

(౭౪) [illegible]: ఏనాటివాడో తెలియదు. ఇతనిపేరినిమాత్రము [illegible] తెలుగు[illegible]పురాణసంఖ్యలలో చేర్చినాడు.

(౭౫) [illegible]: తమిళములో [illegible], [illegible], [illegible] అని ఇతనిపేర్లు. [illegible] [illegible]ములో [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చేయగా [illegible] [illegible] [illegible] [illegible]. ఇతడు [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] తప్పక [illegible] చెల్లించి [illegible]

(౭౬) [illegible] నామాంతరము. [illegible] శైవుడు, [illegible] [illegible] [illegible] [illegible] కల వాడు - [illegible] [illegible] ఇతనిపేరు. పండితారాధ్య చరిత్రములోని ఇతని [illegible] ఇతడు [illegible]. తాను [illegible] [illegible] [illegible] శైవభక్తులకోసము [illegible] వాడు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible], [illegible] [illegible], [illegible] [illegible] కాళ్లకు [illegible] [illegible]. [illegible] [illegible] [illegible], ఏమికావలెనని కోరగా,

నీవు నా కివ్వవలసిన ధనము జంగములకు వినియోగించుమని చెప్పినాడు.

(46) మొన్నయగారు : వరిసింగ మొన్నయనాని మరొక పేరు - ఇతని భార్య పిన్నాంబ లింగ నిష్ఠాపరురాలైన [illegible] పూర్వము మూర్ఖుడనగా [illegible] ఆమెయందుక్కువ [illegible]నాడు. ఆమె బాలిక [illegible] చెప్పగా అతడు భార్యను పిలిపించి [illegible] ముక్క కంటె [illegible] పూర్వము [illegible] వచ్చెనని బాలికతో [illegible] చేసినాడు.

(47) గోష్ఠి: ఇతడు ఎవరో తెలియదు. పండితారాధ్య చరిత్రములో చెప్పబడిన [illegible] గ్రంథములో [illegible].

(48) [illegible] నాగు: అప్పడు [illegible] సంస్కృతములో [illegible]. [illegible] ఇతడు [illegible] అనేక [illegible] నాడు. ఇతని [illegible] ధర్మ [illegible] కుండా నిలిచినది. [illegible] సహించలేకపోయేది. అప్పుడు [illegible] మంత్రములకు మంత్రాలకు [illegible] లేదు. [illegible] ధూర్తప్రాతల చేతను [illegible]. అంతటితో ఆగక మళ్లీ [illegible] పెట్టినాడు. సంస్కృతములోను తెలుగులోను ఇతడు రచించిన అనేకములయిన [illegible] ఉన్నవి. ఇతడు నిర్గుణాన్నసంబంధముతో [illegible] కూడా [illegible] తెలిపినాడు.

(49) చిరుతొండడు : చిరుతొండడు అనేకులు ఉన్నారు. వారిలో ఇతడెవ్వడో తెలియదు.

(౨౦) వీరపెర్మాండి ఇతడెవరో తెలియదు. పశ్చిమగాంగ రాజయిన కొంగణివర్మ అనే వానికి పెర్మానడి అనే పేరున్నది.

(౨౧) సంగ : సంగనారాయవారని నామాంతరము. వీరమిండ, మెహిమిండ అనికూడా చెల్లుచున్నవంటారు. అయితే మిణుమిండనారాయవారె ఇతడని చెప్పుతారు. పాల్కురికి సోమనాథునికి మిణుమిండనారాయవారే సంగనారాయన్న సంగడని తెలిపించకపోవచ్చును.

(౨౨) సాంఖ్యతొండడు : పట్టునారాయవారు, శాక్యనారాయవారు, అని నామాంతరములు. బ్రాహ్మణుడు. తొలుత బౌద్ధుడై తరువాత శైవుడయినాడు. ఇతనికి పువ్వులు దొరకకపోగా శివుని రాళ్లతో పూజించినాడు.

(౨౩) సోమాశి : ఏకాంతసోమాశి అని సోమనాథుడు వ్రాసినాడు. సోమాశిమారనారాయవార్ అని తమిళములో పేరు. సోమయాజి అని సంస్కృతగ్రంథములో పేరు. బ్రాహ్మణుడు. ఇతడు యజ్ఞము చేస్తూ ఉండగా అక్కడికి కొందరు పంచమకులజులై భక్తులురాగా అతనిని పూజించగా ఋత్విక్కులయిన బ్రాహ్మణులు యజ్ఞశాలను విడిచి పోయినారు. శివుడు ప్రత్యక్షము కాగానే వారందరున్ను వచ్చి యజ్ఞమును పూర్తి చేసినారు.

ఇంతవరకున్న సంక్షిప్తచరిత్రలో చెప్పబడ్డ అరువత్తు మూవురిలో ఇతరగ్రంథములవల్ల తెలియవచ్చిన శైవభక్తులను గురించి వివరించినాను. తక్కిన పదిమందిని గురించిన్ని వివరములు తెలియవు. పెరియపురాణము మొదలయిన గ్రంథములలో అరువత్తుమూవురలో అప్పూదినారాయవారు, అమరనీతి, అయ్యడికళ్ లేక కాడవర్ కోనారాయవారు, కారినారాయవారు లేక కారినార్, దక్షుడనారాయవారు లేక కృతాంతక, కులచ్చిరైనారాయవారు లేక కుం

పక్షి, కారనాయనారు లేక స్నేహనాథ్, చొక్కనాయనారు, పరమలైతై కురుంబర్ నాయనారు లేక మిథిలాద్విజ, మూర్తినాయనారు లేక మూర్తినార లేక ఉలఘుంపెమూర్తి, యజ్ఞజ్ఞాని, రుద్రపశుపతి, వాయిలారునాయనారు లేక వాయ్మి, సత్తినాయనారు లేక శక్తినాథ్, అనేపేళ్లు తెలియవస్తున్నవి. వీరిలో యజ్ఞజ్ఞాని జ్ఞానసంబందరు తల్లి. అమరనీతి, చొక్కనాయనార్, అనేవారు అఱువత్తుమూవరలో చేరకపోయినా, బ. పు., పం. చ. లలో గొప్ప శైవభక్తులుగా చెప్పబడ్డారు. బసవపురాణపీఠికలో 'కారి' అనే పేరు పం. చ. లోని అఱువత్తుమూవురగణనములో పాఠాంతరముగా చేరినది. తక్కినవారినిగురించి నిర్ణయించడాని కాధారములు లేవు.

పై నుదాహరించినవారిలో జ్ఞానసంబందర్, అప్పర్ అనేవారు మాత్రము చారిత్రకపురుషులుగా కనబడుతున్నారు. తమిళవిద్వాంసులు మరికొందరినికూడా చారిత్రకపురుషులనుచేయడానికి తంటాలు పడుతున్నారు. కాని వారి ఊహ లిప్పటికి సరియయినవని చెప్పడానికి ధైర్యముచాలదు. వీరుకాక తక్కిన అనేకులు చారిత్రకపురుషులయి ఉంటారా? కవులున్ను, భక్తులున్ను కల్పించినవారయి ఉంటారా? అనే ప్రశ్నల కిప్పటి చారిత్రిక పరిశోధనావస్థలో, సమాధానము చెప్పడము కష్టము. ఇట్లుండగా శిలాశాసనములలోను, తామ్రశాసనములలోను, అఱువత్తుమూవురలో కాని, శైవగ్రంథస్థుల ఇతర గ్రంథములలో గాని, కానరాని నాయనార్ల పేర్లనేకములు కానవస్తున్నవి. అట్టివారిలో కొందరిపేర్లు నీ క్రింద ఇస్తున్నాను:

అంజాద పెరుమాళ్ నాయనార్, అప్పంపినాయనార్, అంబలింగముదైయనాయనార్, అముదన్ తిరుచ్చిట్రంబలముదైయార్, అమ్మయప్పేశ్వరనాయనార్, అమ్మైయప్పనాయనార్, అరైకండుదైనాయనార్, అరుమొళీశ్వర ఉదైయనాయనార్, అరు

ళావాఁనాయనార్, అవ్వైయన్ పెరియనాయనార్, అళగియతిరుచ్చిఱ్ఱంబలముడైయార్ నల్లనాయనార్, అఱుడైయ పిళ్లైయార్, అవుడైయనాయనార్, ఇళంబయం గొట్టూరుడైయనాయనార్, ఉడైయూర్ తిరుకళావూర్ నాయనార్, ఉలగుయ్యనాయనార్, ఉళ్లంగకుళున్దనాయనార్, ఉళ్లంగైకొణర్న్దనాయనార్, ఎన్నుడైయనాయనార్, కడారంగొండ చోళేశ్వరముడైయనాయనార్, కుఱ్ఱంపొఱుత్తరులియనాయనార్, కులశేఖరముడైయనాయనార్, కొడుంగన్ఱముడైయనాయనార్, తొయిలుం నల్లచోళేశ్వరముడైయ నాయనార్, తిరుక్కరూరముడైయ నాయనార్, తిరుక్కఱుక్కున్ఱనాయనార్, తిరుక్కామీశ్వరముడైయ నాయనార్, తిరుక్కాల్కోడీశ్వరముడైయ నాయనార్, తిరుక్కుఱ్ఱాలముడైయ నాయనార్, తిరుత్తాన్దోంఱ్ఱి - ఆలుడైయనాయనార్, తిరునల్లూర్ నాయనార్, తిరునాగేశ్వరముడైయనాయనార్, తిరునెడుంగల ఉడైయనాయనార్, తిరుప్పవంగాడుడైయనాయనార్, (శేక అంబుపెయునాయనార్), తిరుప్పాపురుడైయనాయనార్, తిరుప్పిలావయలుడైయనాయనార్, తిరుప్పులిప్పగవనాయనార్, తిరుప్పెరుమానంవనాయనార్, తిరుమండవముడైయనాయనార్, తిరుమణియూరవనాయనార్, తిరుమలైఅఱుడైయ నాయనార్, తిరుమలై నాయనార్, తిరుమలైయిల్ నాయనార్, తిరుమూలత్తానముడైయ నాయనార్, తిరుమేల్తళిఉడైయ నాయనార్, తిరువగత్తీపురముడైయ నాయనార్, తిరువంజియముడైయనాయనార్, తిరువణ్ణామలైఉడైయ నాయనార్, తిరువనీసరముడైయనాయనార్, తిరువరంగిల్ అండమురని విరుదరులిననాయనార్, తిరునాలకోయిలుడైయనాయనార్, తిరువాలంగాడుడైయనాయనార్, తిరువీరత్తానముడైయనాయనార్, తిరువీరమాకురముడైయనాయనార్, తిరువీర్ కోళముడైయనాయ

నార్, తిరువెళ్ళిక్కీళ్ళైయనాయనార్, తిరువేగంబముడైయనాయనార్, తిరువేడగముడైయనాయనార్, తుయ్యమామణినాయనార్, తురుదండేశ్వరముడైయనాయనార్, తోగుమామణినాయనార్, నర్క్కురదేవనాయనార్, నాగీశురముడైయనాయనార్, నాయనార్ తిరుక్కాళాన్ జేరిఉడైయార్, నాయనార్ తిరువణ్ణోరముడైయ తంబిరానార్, నాయనార్ పెరియపిరాన్, నాలాయిర ఈశ్వరముడైయనాయనార్, నిన్ఱరుళియనాయనార్, నీళళర్ శోళవనముడైయనాయనార్, పాలవణ్ణౌషాయనార్, పులియూరుడైయనాయనార్, పెరియానమశ్శివాయనాయనార్, బ్రహ్మీశ్వరముడైయనాయనార్, భీమేశ్వరముడైయనాయనార్, మణ్ణైనాయనార్, మూడంపై పాగనాయనార్, మూన్ఱుగై ఈశ్వరముడైయనాయనార్, వరాహనాయనార్, వళ్లీశురముడైనాయనార్ వాదవూర్ (వాదవురళి)నాయనార్, వాన్మీకీశ్వరముడైయనాయనార్, వీడివిడంగనాయనార్, వణ్ణైపూర్త్తనాయనార్, వైరావన ఈశ్వరముడైయనాయనార్, శంకరనాయనార్, శివలోకముడైయనాయనార్, శోకగంగదేవనాయనార్, సోమనాయనార్, మొదలయినవారు.

పైపేళ్లలో కొన్ని ఊళ్లమబట్టి ఆయాలింగములకు వచ్చినవి. కొన్ని భక్తులపేళ్లు. లింగ ప్రతిష్ఠలు సాధారణముగా శైవభక్తుల సమాధులమీద జరుగుతూ, ఆలింగముల కాయాభక్తులపేళ్లు కలుగుతూ ఉండడము చరిత్రప్రసిద్ధము. కొన్ని సమాధులమీద కాకుండా ప్రత్యేకముగా ప్రతిష్ఠింపబడినవిన్ని లేకపోలేదు. కాని, పురాతన దేవాలయములలో ఏవి ఎట్టివో నిర్ణయించడానికి తగిన ఆధారములు లేవు. పైని చెప్పిన అన్నీ కాకపోయినా కొన్ని అయినా భక్తులపేళ్లయి ఉంటవని నిస్సంశయముగా చెప్పవచ్చును.

నాయనార్లు వ్యాపింపజేసిన శైవము కేవల భక్తి ప్రధాన మయినది. వారిగీతములనుంచి శివజీవ సంబంధమును మన మూహించుకోవచ్చునే కాని, ఆవిషయమును స్పష్టముగా తెలియజేసే సిద్ధాంతగ్రంథ మేదిన్ని ప్రాచీనమైనది కనబడదు. వీరశైవముకూడా నాయనార్ల భక్తిమార్గమునే ఎక్కువగా అనుసరించినది. కాని, ఇది ఒకప్రత్యేక సిద్ధాంతముగా నిరూపించే గ్రంథములు బయలుదేరినవి. వాటిలో శ్రీపతిపండితుడు రచించినాడని చెప్పబడే శ్రీకరభాష్యము పురాతనమైనదిగా కనబడుతుంది. శ్రీకరుడనే నాడొకడుత్తరమీమాంసకు భాష్యము వ్రాసినాడనిన్ని, అందుచేతనే దానికి శ్రీకరభాష్యమనిన్ని, ఇప్పుడు ప్రచారములో ఉండే శ్రీకరభాష్యము శ్రీపతిపండితరచితము కావడ మసంభావ్యమనిన్ని కొందరంటున్నారు. ఈ వివాదముతో మనకు పనిలేదు. వీరశైవసిద్ధాంత స్వరూపమును మాత్రము మీక్రింద సంగ్రహముగా నిరూపిస్తున్నాను.

౧౪

వీరశైవసిద్ధాంతము

వీరశైవసిద్ధాంతమునకు భేదాభేదసిద్ధాంత మని పేరు. దీనిని కొందరు శివవిశిష్టాద్వైత మంటారు. కాని, శివవిశిష్టాద్వైతమునకున్ను దీనికిన్ని భేద మున్నది. శంకరాచార్యులది అద్వైతసిద్ధాంతము; రామానుజునిది వైష్ణవవిశిష్టాద్వైతము; శ్రీకంఠునిది శివాద్వైతము; ఆనంద తీర్థునిది ద్వైతము. వీరశైవము భేదాభేదసిద్ధాంతము ననుసరిస్తుంది. ఇది రామానుజు డంగీకరించిన ద్వైతభావము నంగీకరిస్తూ, నిత్యసామీప్యము, సారూప్యము, భోగమాత్రము అయిన సమత్వరూపనుగల శివజీవాద్వైతమును ప్రతిపాదిస్తుంది. దీని ప్రకారము శివునికిన్ని జీవునికిన్ని అభేదత్వము చాలా కొంచెముమాత్రమే. ఇద్దరున్ను నిత్యులే; అంతటితో అభేదత్వము సరి. ఇద్దరికిన్ని భేదమే ఎక్కువ. శివుడు పూర్ణుడు; జీవు డపూర్ణుడు. ఈశ్వరుడు ప్రభువు, శక్తుడు, ముఖ్యుడు; జీవుడు భక్తుడు, అశక్తుడు, అముఖ్యుడు. ఈశ్వరుడు సర్వస్వతంత్రుడు, జీవుడు సర్వాధీనతంత్రుడు. జీవునికి సారూప్యముక్తి మాత్ర మున్నది. ఇదే శివసామరస్యము. జీవునికి సారూప్యమేకాని సాయుజ్యము లేదు. 'నిరతిశయ స్వరూపానంద సాక్షి స్వప్రకాశ శివరూప పరాహంభావాపత్తి'యే ముక్తి. ద్వైతసిద్ధాంతము ప్రకారము అయిదువిధములయిన భేదము లున్నవి, (౧) జీవేశ్వర భేదము, (౨) జీవునికిని జీవునికిని భేదము, (౩) జీవునికిని జడమునకును భేదము, (౪) ఈశ్వరునికిని జడమునకును భేదము, (౫) జడమునకును జడమునకును భేదము, అని. భేదాభేదసిద్ధాంతము ప్రకారము జీవేశ్వరులకు సంసారదశలో భిన్నత్వమున్నది. మోక్షదశలో ఇద్దరికిన్ని అభిన్నత్వము. అద్వైతములోని జగన్మిథ్యాత్వ, మాయాసిద్ధాంతము

లను భేదాభేదసిద్ధాంతవాదు లొప్పుకోరు. అట్లే, చేతనాచేతన స్వరూపమైనజగత్తు ఈశ్వరశరీరమనే విశిష్టాద్వైతవాదమునుకూడా ఒప్పుకోరు. ఆరీతిగానే, మోక్షవేళకు పూర్వమున్ను పరమందున్ను కూడా జీవేశ్వరులకు భిన్నత్వ మున్నదనే ద్వైతసిద్ధాంతమునున్ను ఒప్పుకోరు. శివుడే పరబ్రహ్మవాచ్యు డనే శివాద్వైతవాదుల సిద్ధాంత మునకున్ను ద్వైతాద్వైతసిద్ధాంతమునకున్ను ఆవిషయములో భేదము లేదు. కాని, చేతనాచేతన ప్రపంచము ఈశ్వరునికి భిన్నమై వద, ఈశ్వరునిమీద ఆధారపడిఉన్నది. ఈశ్వరునికే కర్తృత్వశక్తి ఉన్నది. భేదాభేదసిద్ధాంతమును విశ్వసించి షట్స్థలమనే అభ్యాస యోగము చేయుటచేత శివత్వము ప్రాప్తిస్తుంది. దీనికి ఉపాసన, ధ్యానము, ధారణము, జ్ఞానము అనేవి సాధనములు. జ్ఞానముచేతనే శివత్వము కలుగుతుంది. ఈశ్వరుడు ద్రష్టవ్యుడు, శ్రోతవ్యుడు, మంతవ్యుడు, నిదిధ్యాసితవ్యుడు. అట్లు చేస్తేనే జ్ఞానోత్పత్తి అవు తుంది. షట్స్థలజ్ఞానము లేక యోగము కుదురదు. వీరశైవ సిద్ధాంత ములో షట్స్థలజ్ఞానము చాలా ముఖ్యమయినది. కాబట్టి దానిని గురించి కొంత వివరించవలసి ఉన్నది.

షట్ స్థలములు

భిన్నాచారములతో కూడినట్టిన్ని, భిన్నార్థ ప్రతిపాదకము లయినట్టిన్ని అనేకసిద్ధాంతములు భిన్నరుచికములై ప్రబలినవి. సాం ఖ్యము, యోగము, పాంచరాత్రము, వేదమతము, పాశుపతము, ఇవన్నీ వేదముల నాశ్రయించినవే. కాని, అవి వేదములోని కొన్ని భాగములను మాత్రమే తీసుకొని తక్కినవాటిని విడిచిపెట్టుతవి. శైవసిద్ధాంత మట్లు కాక సమస్తవేదమును ఆశ్రయించినది. కాబట్టి అది అన్నిసిద్ధాంతములకంటె ఉత్తమమైనది. కాబట్టి వేదమువలె అదికూడా పరమప్రామాణ్యమును పొందుతున్నది.

శైవాగమములు శైవము, పాశుపతము, సోమము, లాకులము అని నాలుగు భేదములుగా ఉన్నవి. వాటిలో శైవము వామము, దక్షిణము, మిశ్రము, సిద్ధాంతము, అని నాలుగు విధములు. వాటిలో వామము శక్తిప్రధానము. దక్షిణము భైరవాత్మకము. మిశ్రము సప్తమాతృపరము. సిద్ధాంతము వేదసమ్మతము. ఈసిద్ధాంతమును ప్రతి పాదించే కామికాగమములో ఉత్తరభాగములో వీరశైవసిద్ధాంతము తెలుపబడినది. 'వి' అంటే 'విద్య'; విద్యలో రమిస్తారు కాబట్టి వీరశైవు లని చెప్పబడుతారు. విద్యలో రమించేవాడు వీరుడు; శివరూపమైన విద్యలో విశేషముగా రమించేవాడు కాబట్టి వీరశైవు డనిపించుకొంటాడు. విద్యలో రమిస్తూ హేయ మైన మాయను విడిచిపెట్టుతాడు కాబట్టి వీరమాహేశ్వరు డౌతాడు. శైవులు జ్ఞాన యజ్ఞరతులు, మాహేశ్వరులు కర్మ యజ్ఞరతులు. కాబట్టి శైవు లాభ్యంతరార్చనను చేస్తారు; మాహేశ్వరులు బాహ్య పూజను చేస్తారు. శైవ మాహేశ్వరులకు భేదము లేదు.

వీరశైవ సిద్ధాంతములో షట్స్థల జ్ఞానము ముఖ్యమైనది. భక్తస్థలము, మాహేశ్వరస్థలము, ప్రసాదస్థలము, ప్రాణలింగస్థలము, శరణస్థలము, ఐక్యస్థలము, అనేవి ఆరున్ను అంగస్థలములు- ఈస్థల ధర్మవిభేదము చేత వీరశైవులు భక్తాది సంజ్ఞలు గలిగి ఆరువిధములుగా ఉంటారు.

ఎవనిలో శైవభక్తి సముత్పన్నమైనదో వాడు భక్తుడు. అతడు తా ననుష్ఠింపవలసిన ధర్మములతో కూడి ఉండడము భక్త స్థలము. ఇది పిండస్థలము, పిండ విజ్ఞానస్థలము, సంసారహేయతా స్థలము, గురు కారుణ్యస్థలము, లింగధారణ స్థలము, భూతిధారణ స్థలము, రుద్రాక్షధారణస్థలము, పంచాక్షరజపస్థలము, భక్తిక్రియా స్థలము, ఉభయపూజాస్థలము, జంగమపూజాస్థలము, ప్రసాదస్వీకృతి

స్థలము, సోపాధికదానస్థలము, నిరుపాధికదానస్థలము, సహజదాన స్థలము, అని పదిహేను అవాంతర భేదములను కలిగిఉన్నది.

కేవల సహజదాన నిష్ఠాపరుడై, శివతత్పరుడై, బ్రహ్మాది స్థాన విముఖుడై ఉండేవాడు మాహేశ్వరు డనిపించుకొంటాడు. భక్తివైరాగ్యము లెక్కువ అయి, స్థిరవివేకము కలవాడే మాహేశ్వరుడు. అట్టి మాహేశ్వరధర్మమును పరిపాలించడమే మాహేశ్వరస్థలము. దీనిలో, మాహేశ్వర ప్రశంసాస్థలము, లింగనిష్ఠాస్థలము, పూర్వాశ్రమనిరసనస్థలము, సర్వాద్వైతనిరసనస్థలము, ఆహ్వానవర్జనస్థలము, అష్టమూర్తి నిరసనస్థలము, సర్వగత్వ నిరసనస్థలము, విశ్వాశివస్థలము, భక్తశివత్వస్థలము, అని తొమ్మిది అవాంతర భేదము లున్నవి.

లింగనిష్ఠాదిభావముతో పాపబంధములను ధ్వంసము చేసి, మనః ప్రసాదమును కలిగి ఉండడమే ప్రసాదస్థలము. దీనిలో ప్రసాదిస్థలము, గురుమాహాత్మ్యస్థలము, లింగమాహాత్మ్యస్థలము, జంగమ గౌరవస్థలము, భక్తమాహాత్మ్యస్థలము, శరణప్రశంసాస్థలము, శివ ప్రసాదమహిమస్థలము- అని ఏడు అవాంతర భేదము లున్నవి.

పైనిచెప్పిన భక్తుడు, మాహేశ్వరుడు, ప్రసాది- అనే ముగ్గురున్ను కర్మప్రధానమైన యోగముకలవారు. వారి జ్ఞానయోగ మిక చెప్పబడుచున్నది.

లింగము చిదాత్మకమైన బ్రహ్మము. దానిశక్తి ప్రాణరూపిణి. అట్టిరూపముగల లింగమును తెలుసుకొన్నవాడు ప్రాణలింగి. ప్రాణ లింగధర్మము ననుష్ఠించడమే ప్రాణలింగస్థలము. దీనిలో ప్రాణలింగ స్థలము, ప్రాణలింగార్చనస్థలము, శివయోగసమాధి, లింగనిజస్థలము, అంగలింగస్థలము- అని అయిదవస్థ లున్నవి.

అంగలింగజ్ఞానము కలిగి తాను సతి నని భావించి, పతి అయిన శివుని ధ్యానించి, ఆధ్యానసౌఖ్యములో ప్రవేశించినవాడు శరణుడు. శరణభావమును కలిగి ఉండడము శరణస్థలము. దీనిలో శరణస్థలము, తామసవర్జితస్థలము, నిర్దేశస్థలము, శీలసంపాదనము- అని నాలుగు అవాంతరభేదము లున్నవి.

ప్రాణలింగాదియోగముచేత సుఖాతిశయము ననుభవిస్తూ శరణుడు శివునితో ఐక్యమును కల్పించుకొనడము ఐక్యస్థలము. ఇది ఐక్యస్థలము, ఆచారస్థలము, ఏకభాజనస్థలము- అని నాలుగవాంతరభేదములను కలిగిఉన్నది.

ఇంతవరకున్ను చెప్పినది షడంగస్థల వివరణము. ఇక లింగస్థలములు చెప్పబడుతున్నవి. ఈలింగస్థలములు పైనిచెప్పిన షడంగస్థలముల ననుసరించి ౫౭ భేదములు కలిగిఉన్నవి.

భక్తస్థలమునకు సంబంధించిన లింగస్థలములు దీక్షాగురుస్థలము, శిక్షాగురుస్థలము, జ్ఞానగురుస్థలము, క్రియాలింగస్థలము, భావలింగస్థలము, జ్ఞానలింగస్థలము, స్వయస్థలము, చరస్థలము, పరస్థలము- అని తొమ్మిది.

మాహేశ్వరస్థలమునకు సంబంధించిన లింగస్థలములు క్రియాగమస్థలము, భావాగమస్థలము, జ్ఞానాగమస్థలము, సకాయస్థలము, అకాయస్థలము, పరకాయస్థలము, ధర్మాచారస్థలము, భావాచారస్థలము, జ్ఞానాచారస్థలము- అని తొమ్మిది.

ప్రసాదస్థలమునకు సంబంధించిన లింగస్థలములు కాయానుగ్రహస్థలము, ఇంద్రియానుగ్రహస్థలము, ప్రాణానుగ్రహ స్థలము, కాయార్పణస్థలము, కరణార్పితస్థలము, భావార్పితస్థలము, శిష్యస్థలము, శుశ్రూషస్థలము, సేవ్యస్థలము- అని తొమ్మిది.

ప్రాణలింగస్థలమునకు సంబంధించిన లింగస్థలములు ఆత్మస్థలము, అంతరాత్మస్థలము, పరమాత్మస్థలము, నిర్దేహాగమస్థలము, నిర్భావాగమస్థలము, నష్టాగమస్థలము, ఆదిప్రసాదిస్థలము, అంతప్రసాదిస్థలము, సేవ్యప్రసాదిస్థలము- అని తొమ్మిది.

శరణస్థలమునకు సంబంధించిన లింగస్థలములు దీక్షాపాదోదకస్థలము, శిక్షాపాదోదకస్థలము, జ్ఞానపాదోదకస్థలము, క్రియానివృత్తిస్థలము, భావనివృత్తిస్థలము, జ్ఞాననివృత్తిస్థలము, పిండాకాశస్థలము, బిందాకాశస్థలము, మహాకాశస్థలము, క్రియాప్రకాశస్థలము, భావప్రకాశస్థలము, జ్ఞానప్రకాశస్థలము అని పండ్రెండు.

ఐక్యస్థలమునకు సంబంధించిన లింగస్థలములు స్వీకృతప్రసాదస్థలము, శిష్టాదనస్థలము, చరలయస్థలము, అచరలయస్థలము, భాండస్థలము, భాజనస్థలము, అంగలేపస్థలము, స్వపరాజ్ఞస్థలము, భావాభావలయస్థలము అని తొమ్మిది.

మొత్తము లింగస్థలములు ఏభైయేడు.

సోమనాథుడు నిరూపించిన వీరశైవము

పైని వివరించిన విషయములన్నిటిని సోమనాథుడు తనకావ్యములో మేళగించి, మనకు తనకావ్యముమూలముగా వీరశైవసిద్ధాంతమును బోధిస్తున్నాడన్న సంగతిని మరపించేటట్లు కవిత్వమును సాగించినాడు. సోమనాథుడు పరమవీరశైవుడు. భవు లంటే అతనికి పడదు. భవులయిన బ్రాహ్మణులను చెడాపడా తిట్టినాడు. చూడండి—

బ్రాహ్మణనింద

సోమనాథుడు బ్రాహ్మణులను నోరారా తిట్టుకొన్నాడు. ఆనింద పండితారాధ్యుని నోటినుంచి వచ్చినట్లు వ్రాసినా, తిట్లన్నీ సోమనాథునివే.

(౧) వారిని త్రాటిమాలలు, పచ్చిమాల లన్నాడు:

శూలిభక్తుల కెత్తుకే లది త్రాటి
మాలల కెతుట మఱి తప్పు గాదె."

బ. ౧౯

'మాలల యీత్రాటిమాలల, పచ్చి
మాలలమాటలు వోలునే వినఁగ ? "

బ. ౨౦౯

అనిమాత్రుఁ గొలువని యగ్రజుం డైన
వసుధ మాలల మాలవాఁడకా కెట్ట

మాలఁడే యీతని మాలఁడన్ త్రాటి
మాలలు భువిఁ బచ్చి మాలలుగాక !

బ. ౨౧౪.

మార్గమే యీత్రాటిమాలలఁ గలియ?

బ. ౨౮౦.

పురహరార్చితునకు మున్నెత్తుకేలు
ధర నెత్తఁగూడునే త్రాటిమాలలకు?

బ. ౨౩౪.

(౨) వారిని త్రాటికుక్కలు, మాలకుక్క లన్నాడు:

శ్రీమహాదేవు నర్చించుచేతులను
నామాలకుక్కల నర్చింపఁదగునె ?

బ. ౨౩౪.

కుక్కయే యిది? దీని గుక్కయన్ త్రాటి
కుక్కలు భువిఁ జెడ్డకుక్కలు గాక !

(౨) ౧౮౨.

(౩) బ్రాహ్మణులు గాడిద లన్నాడు:

...వేదభరాక్రాంతు లనఁగఁ
బడిన బ్రాహ్మణగార్దభంబులతోడఁ

బ్రతిసేసి యాడినఁ బాపంబు వచ్చు.

బ. ౨౨౫.

…'వేదభారభరాక్రాంత' యన వ
గన 'స వై బ్రాహ్మణగార్దభ ' యన నె
గడి శ్రుతుల్ మోపరిగాఢ్ధులై మోవఁ
బడిన బ్రాహ్మణగార్దభంబులకంటె

(౧) ౯౫.

(౪) వారిని 'కర్మచండాలు' రన్నాడు (౧) ౯౫; వారు 'వ్రతభ్రష్టులు, పసికర్ములు, అధికపాపాత్ములు, కర్మజీవులు, సోమపానంబు గావించు పాఱులు, దుర్జాతులు' అన్నాడు. బ. ౨౨౫.

(౫) వారిని 'బాఁపనకూళలపు' లన్నాడు. బ. ౨౧౭.

(౬) బ్రాహ్మణులు శివభక్తుని కాలిచెప్పుతో గులకూగ రన్నాడు. అందు కొక కథను కల్పించినాడు. బ. ౨౧౩.

(౭) వారియింటిపేళ్లను పేళ్లను వికారముగా కల్పించి వెక్కిరించినాడు:

గుడ్డిగోవిందుడు, కొమ్మనఘుటశాశి, బమ్మనభట్టు, వామనప్పన, త్రేదులవారు, అదిత్యకూచి, మచ్చతాడన, బచ్చలికేశవుఁడు, మాసకొమ్మన, పస్నాల్లిసివామన, కుశదర్భపిన్నయ్య, అళనమువారు,—బ. ౨౧౬.

ఎగ్గెన్న, భిన్న, మైలారు, సోమయాజులపెద్ది, వామనభట్టు, దామోదరప్పన, వామనకూచి, కేశవపుటశాస్త్రి, కేమనపెన్ని, పాశము మైలారుభట్లు, ఉపధ్యాయు చప్పట్లపెద్ది, అంశను, నూరపోతి, పప్పుకేశవుఁడు, సంబవులమాధవుఁడు, మానంబుమారన్న, మంచయు, దొడ్డదోనయభట్లు, ధూర్తవిఠ్ఠలుఁడు, చిమ్మినమల్లి, కూచెవ గారితమ్మి, కొమ్మనప్పన, బొల్లికోడెఅల్లాడి, ఉన్నమవారిపెనొజ్జలు,

కప్పకృష్ణమ్మ, యరగడ్డకేసనకూచి, వరిగమ్ప్రవారిరుప్పన, యాజివంగా-పరకయజ్ఞమ, ఉండిభాస్కరయొజ్జ, గందిగిశైతన, కామయగ్గన, దక్షిణగోపాలమంచి, మేకిచెట్టయితన, మింపెవల్లభుఁడు, దూడగప్పప్పన, దుష్టరాఘవుడు, ఎత్తుగా శైతన (౧) ౧౨౦-౧.

(ర) జైన బౌద్ధాగులతో బాటు బ్రాహ్మణులమీదకూడా ఎంత కోపమో చూడండి.—

కొండెంగు సెప్పు నా కుక్కలఁ జెండి,
నాలుకల్ గోసి, సున్నము సాలఁ బూసి
పోలవేఁచిన యిస్మ పోయింతు నోళ్ల.

బ. ౫౫.

శివుమీఁద నోకఁడు
గలఁ డన్న నాయఁకా లెత్తి వాని
నడుదలఁ దన్నుదు, నాదుప్రతిజ్ఞ.

(౧) ౪౧౧.

(౯) వీరశైవుడు బ్రాహ్మణుని చంపుతే రాజతనిని దండింపకూడదు. ౨ (౧౮)

అయితే, సోమనాథుఁడు నిందించిన బ్రాహ్మణు లెవరు?

అతడు వేదముల ప్రమాణముల నంగీకరించినాడు. వీరశైవమతమును స్థాపించడానికి వేదములనే ప్రధాన ప్రమాణములుగా అంగీకరించినాడు. తాను చతుర్వేద పారగుడు. వేదముమీద ఆధారపడి ఉన్న స్మృతీతి హాసములుకూడా అతనికి ప్రమాణములే. కాని, వీరశైవులకు వేదాధ్యయనాధికార మున్నది. వారి యింటి కుక్కలు

కూడా చతుర్వేదములను నేర్చి ఉంటరని. కేవలము నేర్వడము మాత్రము కాదు; అవి శాస్త్రీయముగా తత్త్వప్రాపవాదులతో కూడా వేదములను పఠించగలవు. బ. ౫ ౨౧౨. కాని, వేదములవాదులు కావు. శివుడే అనాదిపురుషుడు. విశ్వములోని సమస్తమున్ను అతనినుంచి కలిగి, అతనిమీద ఆధారపడి, అతని అనుగ్రహమువల్లనే సత్తా కలిగి ఉన్నది. ఈ సిద్ధాంతము నామోదించినవారిమీద సోమనాథునికి ద్వేషము లేదు. సోమనాథునికి పూర్వము శివద్విజులున్నారు. నంబెన్న - వనిత అయిన పెరియనంగ 'శివద్విజునివనిత' (౨) ౧౫౪; నంబి 'శివద్విజుడు, స్వాధ్యాయపరుండు' అన్నాడు (౨) ౧౬౭; నంబెన్న శివద్విజుని 'భూవిబుధేంద్ర' అని సంబోధించినాడు (౨) ౧౬౯. మల్లికార్జున పండితారాధ్యుడే 'ద్విజోత్తముడు, వేదవిదుడు (౧) ౩౧; పండితుడు పల్నాటిచోడని ఆస్థానమునకు వాదముకోసము వెళ్లినప్పుడతనివెంట—

“ఉపనిషచ్చయములు, రుద్రప్ర-
శంసాపరోక్తు లాశ్చర్యం బెలర్పఁ
బరమలింగార్చనాపరులు, స్వాధ్యాయ
పరులునై చను మహాబ్రాహ్మణోత్తములు
నదువుచు వేదభాష్యములు సెప్పుచును
ముదమున నిరుదెస మ్రొక్కుచును”

నడచినారు. (౧) ౫౧౫.

ఒకరాజు చెలిదేవి వేమనారాధ్యునికి మ్రొక్కగా అత డల్పాయుష్కుడని తెలిసినవాడు కాబట్టి అతడు రాజును దీవించలేదు. అందుమీద రాజు,—

సంతతాభ్యుదయు..
కరులు మహాభక్తవరులు భూసురులు
హరవేషధరు లఘుహరులు సిత్సరులు
నార్యులు, శివమతాచార్యు, లవార్య -
వీర్యులు, సన్మార్గచర్యు, లుత్తములు”

మీరని పలికినాడు. గర్భాష్టకమున వడుగుచేయడము బ్రాహ్మణాచారము. నంబికొడుకుకు గర్భాష్టకమున వడుగు చేయ నెంచినాడు (౧) ౧౫౭; ‘చేయుము వడు గభిజిత్కాలమున’ (౨) ౧౬౦, అని నంబికి నంజెన్న చెప్పినాడు. బసవనికాలమువరకున్న శైవులలో గర్భాష్టమములోనే ఉపనయనము చేస్తూఉండేవారు. బసవేశ్వరుని తండ్రి “గర్భాష్టమమున, సుతునుపనయనంబు శుభముహూర్తమునం జేయుదునని తిద్దం నిడిముడివడంగ” ఉపనయనము వీరమాహేశ్వరాచారదీక్షితునికి తగదని తండ్రిని మందలించినాడు. “పరమాత్ముడైన శివుడే గురువు, ఇతరదుర్జనులను గురువుగా భావించడము నరకహేతువు. శైవదీక్షితుడు గతపూర్వజన్మ సంస్కారుడై మళ్లీ ద్విజత్వమును పొందడము పతితత్వానునకు పాల్పడడమే. గురుకృప జన్మము గలవానికి కర్మజన్మము దుష్కర్మమే. గురుపాదముల నర్చించేవాడు హవిస్సుతో అగ్నినర్చించడము తప్పు. మలహరాత్మకమైన మంత్రమును నేర్చినవా డితరమంత్రములను నేర్వకూడదు. శూలిభక్తులకు నమస్కరించే చేతులతో త్రాటిమాలలకు నమస్కారము చేయకూడదు. కర్మపాశములను తెగగొట్టుకొన్న శివదీక్షితుడు తిరిగి “కర్మంబుత్రాళ్లు”ను కట్టుకోగూడదు. రుద్రాక్షభసితాది ముద్రలు ధరించినవాడు క్షుద్రముద్రలను ధరించగూడదు. ఉభయకర్మలను నిర్మూలించుకొన్నవాని కుపనయనము చేయడ మతనిని కర్మాబ్ధిలో ముంచడమే.

శివభక్తుడు ప్రమథైకవంశ్యుడు, బ్రహ్మవంశ్యుడు కాజాలడు. అతడు జాతి గోత్ర క్రియాశ్రయుడు కాడు. ఇది బసవనివాదము. ఇక అతనితండ్రి శైవద్విజుడు. గర్భాష్టమమున ఉపనయనము వేదోక్తమని నమ్మినవాడు. బ్రాహ్మణులకు షోడశసంస్కారములు వేదోక్తములు. వాటిలో ఒక్కటి లోపించినా ద్విజకులోత్తముడు కాజాలడు. ఉపనయన మా పదహారు సంస్కారములలో ఒకటి. చాలా ముఖ్యమయినది కూడాను. కాని, ఆ ఉపనయనము శైవ సంప్రదాయము ననుసరించినది. బసవనితండ్రి ఉపనయనకర్మను సమర్థిస్తూ పలికినవాక్యాలు ఇవి.

"అందు విరుద్ధ మెయ్యది రుద్రగణము
నాంది ముఖ్యంబుపనయనవ్రాజకును
బనుగొనఁ బ్రణవంబు భర్గుఁడే పైన
మనుటయు మంత్రంబు, నట్లనుఁ గాక,
పెట్టిన సూత్రముల్ భీమసర్పములు,
పట్టినపాత్రంబు బ్రహ్మశిరంబు,
వాలాశదండంబు వంకజోదరుని
కోలెమ్ము, దలచుట్టు కూఁకటుల్ జడలు,
నజితికృష్ణాజిన మది గజాజినము,
వటులుమేధావియే నెఱిభూతి గాఁగ
హరుఁడు భిక్షాటన మాచరింపంగ
నరిగిన వేష మింపారఁ దాల్చినను
నట్టినఁ గాని బ్రాహ్మణుడు గాఁ డనిన

నిట్టువిరుద్ధమే యీశుభక్తునకు ?
వడుగు సేసిన భక్తి వట్టివాటగునె."

అని.

ఉపనయనవిధిని తిరస్కరించి, కులగోత్రముల నెడబెట్టి, జాతి వర్ణ విభేదములను పాటింపక, లోకమంతటిని వీరభక్తిమయముగా చేయుటానికి బసవేశ్వరుడు సంకల్పించినాడు. అతనికి పూర్వ మట్టి వీరశైవము లేకపోలే దని పాల్కురికి సోమనాథుని అభిప్రాయము. అది 'మఱపడ్డది!' బసవడు పొత్తిళ్లలో ఉన్నప్పుడు,

ఇల మఱపడ్డ నిర్మలశివభక్తి
దలయెత్తువడువునఁ దాఁ దలయెత్తె.
కడఁకతో నాదమార్గము తప్పకుండ
నడుగిడులీలఁ దప్పడుగులు వెట్టు'

బసవ పు. ౧౮.

అని సోమన్న వర్ణించినాడు. కాని, బసవన్న లేవదీసిన వీరశైవ సంప్రదాయముమాత్ర మంతకుపూర్వ మున్నట్లు సోమనాథుని వ్రాతలవలన స్థిరపడదు. బసవడు పుట్టగానే అతని తలిదండ్రులు "భక్తులఁ బిలువంగఁ బనిచి, ప్రణామ మాచరించి, సింహాసన మ్మిడి, విభూతి వీడ్యమ్ము లర్పించి, పాదోదకమ్ములు వట్టి పైఁ గడిగి, భూతి ఫాలమ్మునఁ బూసి పైఁ జల్లినారు."

బసవడు వడుగునొల్లక తండ్రియిల్లు విడిచిపోగా, బిజ్జలుని బండారి బలదేవదండనాయకుడు పరమశైవభక్తుడయిన బసవనికి తన కూతురైన గంగాంబ నిచ్చి పెండ్లిచేసినాడు. ఆ పెండ్లిసమయములో బలదేవుడు,

"రండు! భక్తులఁ బిలువుండు! మీరె పోరు
వొండు! వేగమ తోడితెండు! తెం' డనుచు
నిట వచ్చు నయ్యల కెదురు వచ్చుచును
నట వచ్చు నయ్యల కర్థి మ్రొక్కుచును
సింహాసనస్థులఁ జేసి యా కర్త -
సంహారమూర్తుల చరణముల్ గడిగి"

అర్పించినాడు. ఇట్లు బసవేశ్వరుడు పెండ్లికి తండోపతండములుగా వచ్చిన భక్తులు, కర్తసంహారమూర్తు లెవరు? వారి క్రొత్తరీతి పెండ్లి నామోదించినవారు, బసవేశ్వరుని క్రొత్తసిద్ధాంతము నామోదించినవా రనడానికి సందేహములేదు. వారిలో పూర్వకాలమునుంచిన్ని ఉన్న జంగములున్ను క్రొత్తగా బసవనిమతము నంగీకరించిన వారున్ను కూడా ఉండిఉంటారు. బ్రాహ్మణులలో సన్న్యాసులవలె శైవబ్రాహ్మణులలో కూడా యజ్ఞోపవీతమును త్యజించి శైవధర్మ ప్రచారమే ముఖ్యముగా చేసుకొన్న వీరశైవసన్న్యాసులుకూడా ఉండేవా రనడానికి ఆక్షేపణ ముండకూడదు. వీరిని జంగము లంటే తప్పులేదు. కాని, సోమనాథుడు వారు భక్తు లన్నాడుగాని జంగము లనలేదు. ఆనాడున్ను అంతకు పూర్వమున్ను జంగము లుండవచ్చును. కాని, జంగమజాతి ఉన్నట్లు కనిపించదు. బ్రాహ్మణసంస్కారములను శివసంప్రదాయము ననుసరించి జరుపుకొంటూ ఉండే సాధారణ శైవగృహస్థులున్ను, వారిలోనే శైవధర్మ ప్రచారమునకుగాను తిరుగుతూఉండే జంగములున్ను ఉండేవారు - శైవబ్రాహ్మణులలో జాతి వర్ణ భేదము లుండేవి. వాటి కతీతులయినవారు జంగములు. శైవుల నందరినీ జంగములుగా చేసి, వారిలో వీరశైవభక్తిని ప్రబలచేయడమే బసవేశ్వరుడు సంకల్పించినది. వీరశైవునికి జాతివర్ణ

భేద ముండఁకూడదు. అంత్యజు డయినా భక్తుడై వీరశైవదీక్షను గ్రహిస్తే వానిని పూజించవలెను. అతడు శివమూర్తి, కర్మసంహార మూర్తి. కులజు డెవడు అనే ప్రశ్నకు సమాధానముగా,

'కులజులు గులజులే? కులహీను లైనఁ
గులజుల శివభక్తి కలిమి'

(౧) ౧౫౧

అని సోమనాథుడు సూరసాని ముఖమున చెప్పినాడు.

'కర్మదృష్టులఁ జూడఁగాఁ గులభ్రాంతి
ధర్మంబమై తోఁచుఁ; దత్త్వోక్తశైవ
ధర్మదృష్టులఁ జూడఁ దత్కులభ్రాంతి
ధర్మేతరం బసద్ధర్మమై తోఁచు'

(౧) ౧౫౧-౨

అని అతని అభిప్రాయము. 'భక్తుఁ డేయాకృతినున్న నిటల నేత్రుఁడె కాక నిందింపఁదగునె?' (౧) ౧౩౨, అన్నాడు. అంత్యజు డెవడు? శివకేశవుల 'కైక్యమన్వాఁడె చవ నంత్యజుఁడుగాక సహజ మంత్యజుఁడు నంత్యజుండే?' (౧) ౬౭౫; 'శివునకు విష్ణునకు నభేదంబుఁ బలుకు నజ్ఞానియ పతితుండు' (౧) ౬౭౬. బసవని ఈ సిద్ధాంత మానాటికొందరు బ్రాహ్మణులకున్ను బ్రాహ్మణేతరులలో ననేకులకున్ను సమంజస మైనట్లు తోఁచినది. బ్రాహ్మణేతరులలో క్షత్రియ వైశ్యులు బసవని వీరశైవము నంగీకరించినారో లేదో తెలియదుగాని, చతుర్థపంచమవర్ణములలో మాత్ర మది అతిశీఘ్రముగా వ్యాపించినది. బ్రాహ్మణు లయినా మొదటి ఆవేశములో కొందరు బసవని జాతి వర్ణ పరిత్యాగ సిద్ధాంతము నామోదించి బసవని అనుయాయులలో కొందరు చేరినప్పటికిన్ని, అనేకులు బసవని అవతార

పురుషునిగా గ్రహించి, అతనియెడల భక్తిని ప్రకటిస్తూ వచ్చినారే కాని, తమ బ్రాహ్మణత్వమును ద్విజత్వమును విడిచిపెట్టలేదు. ఎప్పటివలెనే వేదములను శైవపరముగా అర్థముచేసుకొని బ్రాహ్మణాచారములనే అవలంబిస్తూ వచ్చినారు. బసవనిమీద నిర్వ్యాజమైన భక్తికలిగి, అతని సందర్శనార్థము దక్షారామమునుంచి కల్యాణకటకమునకు వృద్ధాప్యములో కూడా బయలుదేరిన మల్లికార్జున పండితారాధ్యుడే బ్రాహ్మణత్వమును విడిచిపెట్టలే దన్నప్పుడు సాధారణబ్రాహ్మణులనుగూర్చి చెప్పనక్కరలేదు.

బసవనిపెండ్లి వేదోక్తశైవశాస్త్రవిధిగా జరిగినదట. ఆ పెండ్లిని చూచినవారు 'ఏనాఁడు వినము మే యిట్టి పెండిండ్లు' అని ఆశ్చర్యముతో వినుతింపఁజొచ్చినారట. బసవని పెండ్లికొడుకు వేషమును చూడండి!

'దివ్యాంబరయుగ్మంబు దాల్చి,
భసితంపుఁబెఱపూఁత నలుచగాఁ బూసి,
నొసలఁ ద్రిపుండ్రము మెప్పెసఁగ ధరించి,
పసలఁ బ్రసాదసుమంబులఁ దుఱిమి,
పోలఁగ రుద్రాక్షభూషలు దాల్చి,
సారమై లింగపసాయితం బనెడు
పేరను గల్గు కంకణంబు గట్టి

భక్తిశృంగార మేర్పడఁ జూఱగొన్న
భక్తికళాఢ్యుండుగా' ఉన్నాడు.

వధూవరులమీద శివభక్తవనితలు సేసలు చల్లినారు. శివబలం బగ్గలించిన ముహూర్తములో పెండ్లిచేసినారు. తక్కిన గ్రహచంద్ర తారాబలముల యొక్క తక్కువలతో పనిలేదు.

'కరుణఁ జూచుటయ లగ్నంబు; సేయుటయ
వరముహూర్తంబు; దీవనయ బలంబు'

పెండ్లి కెక్కువగా అంతులేదు.

బసవడుపట్టిన లింగపసాయితమనే కటారను తనసిద్ధాంతమును లోకములో వ్యాపింపజేయుటకు పట్టినది. 'లింగపసాయిత' శబ్దము 'లింగప్రసాదిత' శబ్దభవము. బసవన్న ఈ కటారమును ధరించినట్లే అతని కాలములో బసవనిమతమును వ్యాపింపజేయ సంకల్పించిన మరి కొందరు భక్తులుకూడా ఆయుధములను పట్టుకొని విచ్చలవిడిగా తిరుగుతూ ఉండేవారు. సురియ చౌడయ్య, ముసుండి చౌడయ్య లట్టి వారు. ముసుండి అనేది ఆయుధము. తరువాతికాలములో చౌడయ్య ముసిడిపండ్లు తినేవాడన్న కథ బయలుదేరినది. వీరశైవులు పరమతములను నిర్మూలించడానికి దౌర్జన్యమును నిరాటంకముగా ఉపయోగించినారు. జైనులవసదులను నిర్మూలనముచేసి ఆస్థానములలో శివుని ప్రతిష్ఠించిన వృత్తాంతము పండితారాధ్యచరిత్రములో ఎక్కువగా వర్ణింపబడినది. పండితారాధ్యుని నిందించిన బౌద్ధుని అతని అనుయాయులు చంపివేసినారు. బసవని అనుసరించిన వీరవ్రతులలో దొంగతనములో ఆరితేరినవారున్ను ఉన్నారు. కన్నడబ్రహ్మయ్యకథ ఇందుకు సాక్షి. కన్నడ బ్రహ్మయ్య అనేపదము కొన్ని ప్రతులలో కన్నపు బ్రహ్మయ్య అని కనబడుతున్నది - ఆపాఠములు తప్పు. వీరశైవమత వ్యాప్తికోసము చేసినది హింసకాదనే సిద్ధాంత మానాడు పూర్తిగా ప్రబలినది. శివప్రీతికోసము చేసిన ఏపని అయినా ఒప్పు

యినదే. తప్పొప్పులు సంకల్పితార్థము ననుసరించి యుంటవి. ఫలము ననుసరించి సాధనములకు నిందాస్తుతులు కలుగుచవి. కన్నడ బ్రహ్మయ్య కొంగతనము చేయడము కుమార్గము కాదు. అది భక్తి మార్గము కాబట్టి సన్మార్గము.

"ఇల జూదమునఁ బాండవులు భ్రష్టులైరి
నలి జూదమున మూఖి నగజేశుఁ గూడె;
వేఁటాడి రాముండు వెలఁదిఁ గోల్పడియు
వేఁటాడి యెఱుకు దా విశ్వేశుఁ గలిసె,
పరసతీవశ్యులై నరపతుల్ ద్రుంగఁ
బరసతీవశ్యుఁడై హరుఁ గూడె నంబి,
చంపి మాండవ్యుండు సరిఁ గొర్తఁబడియెఁ
జంపి చండుండు ప్రసాదంబుఁ గనియె,
బొంకిన బ్రహ్మకు భువిఁ బుట్టుపూలె
బొంకి చిత్తొండండు బొందతోఁ జనియె,
గోత్రియ వృత్చ్చ్వని శూద్రకుఁడు నఱకువడెఁ
గఱకంఠు గణసంది గలిసెఁ దెవ్వపచి,
రమణ 'రాజ్యాంతే నరక' మన ముక్తి
విమలతఁ గనిరి సేడిమయుఁ జోడందుఁ,
గాన యెట్లును నమార్గం బనరాదు
దా నీశ్వరార్థమన్ తలఁపునఁ జేసి,
ధర 'నధర్మో ధర్మతాం వ్రజే' త్తనఁగ
హరునివాక్యము గాన యట్టి దీపథము."

బసవ పు. ౧౫౪

శివుడు భీమునికి మృత్యుత్వమును ప్రసాదించినప్పుడు భీముడందువల్ల తనకు పాపము రాదా అని అడుగగా శివుడు చెప్పుతున్నాడు.

'సన్నుతలింగప్రసాదివి నిన్నుఁ
బున్నెంబుఁ బాపంబుఁ బొందవు...
...మదీయమహీయఃప్రసాది
వొందునే యెల్లను బుణ్యపాపముల'

(౧) ౧౦౫

అని శివభక్తుల యెడలను, శివప్రతికోసమును అహింసనే అవలంబింపవలెను. దపరయ్య హింసేతరుడు. జితకోపుడై సర్వజీవ దయాపరత నుతి కెక్కు సువ్రతుడు. తనసుఖ మెరుగక సర్వభూత హితమునే కోరె బుధుడు. తాను నొచ్చినప్పటికిన్ని నొప్పించడము తగవు కాదని సైరింపగలిగే సజ్జనుడు. ఎదిరిచిత్తము లెట్లానో అని ఒత్తితి మాటాడెను. జంతువులేవైనా తనకాలిక్రింద పడి చస్తవేమో అని ముందు చూడకుండా పాదము కదల్పడు. వేను లిటు నటు త్రిప్పితే ఏవయినా జీవులు పడునేమో అని త్రిప్పడు. చెట్టున ఉన్న పువ్వులను కోస్తే చెట్టుకు నొప్పికలుగునేమో అని భూమిమీద తమంతట పడిన పువ్వులనే తీసుకొనివస్తాడు. (౧)౨౯౬. 'ఖ్యాపితంబగు శాంతియును ఖడ్గమునను గోపమన్ రిపుఁ దెగఁగొట్టు నెవ్వండు, వాఁడెగా శూరుండు, వాఁడె మాంత్రికుఁడు, వాఁడె విద్వాంసుండు, వాఁడె తపస్వి' 'అహింసాపరమో ధర్మః, నహంతవ్యః ప్రయత్నతః, నవిచార్య శివాజ్ఞయా' ఇటువంటి వెన్నో అహింసాపరములైన వాక్యములు శైవశాస్త్రములలో ఉన్నవి.

వీరశైవములో జంగము దుత్తమోత్తముడు. అతనికిన్ని లింగమునకున్ను భేదములేదు. లింగశరీరమే జంగమ శరీరము. లింగప్రాణమే

జంగమ ప్రాణము. జంగమమూర్తి లింగమూర్తి అని అర్చించుట ఉత్తమము. అతడు గురుమూర్తి అని అర్చించుటము మధ్యమము. అతడు శివశాసనధారుడని అర్చించుటము తుదికక్ష్య. ఒకరీతిగా ఆలోచిస్తే లింగముకంటె జంగమమే అధికుడు. లింగ మచరము, జంగమము చరలింగమూర్తి. లింగము కాయము, జంగమము ప్రాణము. లింగము ప్రాణలింగావతారము, జంగమ మాచార్యావతారము. లింగ మంగసన్నిహితమునకు మాత్రము, జంగమము ప్రాణసన్నిహితమునకు. లింగము మంత్రక్రియాధారము, జంగమము తంత్రక్రియాధారము. లింగమునకు యోగమజ్జనము, జంగమమునకు భోగమజ్జనము. ఒకమూర్తి పూజాస్థానము, రెండోది ఆరాధనస్థానము. ఒకదానికి త్రికాలార్చనలు మాత్రము, రెండోదానికి సర్వకాలార్చన. ఒకదానికి షోడశోపచారములు, రెండోదానికి రాజవదుపచారములు. లింగమునకు మనోగుణనివేదనముమాత్రము, జంగమమునకు తినుబోననివేదనము (౧) ౨౦౭-౮. లింగార్చనముకంటె జంగమార్చన ముత్తమమైనది. 'శివభక్తిపరులఁ బూజింప కేప్రొద్దు, శివపూజ లెక్కకోటి సేసిన వ్యర్థము, శివభక్తిపరులఁ బూజించినఁ జాలు, శివపూజ లెక్కకోటి సేసినవాఁడు.' (౧) ౨౦౦. 'జంగమభక్తిహీనునిపూజ, హీనులకై సేయఁబూనినయట్లు' (౧) ౨౦౧. లింగము కేవలశిల అని భావించిచేసిన పూజ నిష్ఫలము, పాతకహేతువు. జంగమములో లింగభావము నారోపణచేసి ప్రాణవంతుడయిన ఆజంగమమునే ఆరాధించవలెను. 'ప్రతిక ఉన్న మనుష్యుని ఆరాధించండోయి' అని సోమనాథుడు చేసిన ఉద్బోధము భారతీయజాతికి తిరిగి ప్రాణము పోసినది.

నెఱి నంకురించు వృక్షానికి నీరు మాని
నెలపట్టికాఁటికి నీరెత్తినట్లు,

గుటిలుఁడై జాతినాగులఁ జంపుచుండి
ప్రతిమనాగులకును బాలోయ్యియునట్లు,
వడిగొని భుజియించువదన ముండంగఁ
గడిసేసి వెడతలఁ గుడుపుచందమున,
నొనర ముందటిశిరం బుండ మోఁకాలి
కిని సేస వెట్టంగఁ గ్రియగొనినట్లు

(౧) ౨౦౨.

జంగమపూజను వర్జించి కేవల లింగపూజను చేయరాదు.

బసవభక్తుని బాల్యవర్ణనము మనోహరముగా ఉన్నది. అతనికి శివలింగసాక్షాత్కారానుభవము చన్పాలు, గురుపదధ్యానము వెన్న, వేదాంత సూక్తులు తొట్టెబొమ్మలు, ఆదిమార్గము తప్పటడుగులు, లింగ పూజలే బాల్యక్రీడలు. శివభక్తిస్వరూపమున్న శివునికిని తద్భక్తుని కిన్ని గల సంబంధమున్ను ఎంతో చక్కగా సోమనాథుడు నిరూ పించినాడు. (౧) ౧౭౬-౯-శివభక్తునికి వీరవ్రతము, వీరమాహేశ్వర వ్రతము కావలెను. వీరమాహేశ్వర పూజనే పరమశివపూజ. అసం ఖ్యాత వీరమాహేశ్వరపూజ ఆకాలములో విస్తరించి ఉండేది. గురువు సంసారికి వీరభక్తిదీక్ష నిస్తూఉండేవాడు. ఈదీక్ష పండితా రాధ్యునికి పూర్వమందున్ను ఉండేది. ఆ సంప్రదాయము ప్రకా రమే మల్లికార్జునపండితుడున్ను ఆదీక్షను పొందినాడు. వీరభక్తి దీక్షను పొందే ఆచారము బసవనితో ఆరంభించినదికాదు. బసవని కంటె పండితారాధ్యుడు వయస్సులో పెద్దవాడు కదా. అతడు బాల్యములోనే ఆదీక్షను పొందినాడు. వీరభక్తి (౧) ౩౧౬ లో నిరూపింపబడినది. నిజమైన శివపూజ ఎట్టిదో (౧) ౧౯౩-౪, ౨౨౩ లలో వర్ణింపబడినది. అది బాహ్యాభ్యంతర భేదములచేత రెండువిధ

ములు. బాహ్యపూజ మంచిదేకాని, ఆభ్యంతరపూజ ఉత్తమోత్తమము. భక్తిప్రాబల్యమున కాత్మార్పణము సుగుణము. తమభక్తినిరూపు చేయడానికి వీరశైవులు కళ్లుపీకుకొని కళ్లుపొందుతూ ఉండేవారట. నాలుకలు పెరుకుకొని నాలుకలు పొందుతూఉండేవారట. తలలు తెగుసుకొని తలలుపొందుతూ ఉండేవారట. శ్రీశైలములోని వీరమండపమిట్టిభక్తి ప్రకటనమునకు స్థానముగా ఉండెడి. లేపాక్షి వీరభద్రాలయమునుగర్భగృహము వెనుకగోడలో ఉన్న ఎర్రనిమచ్చ విరుపణ్ణఅర్పించినకన్నని ఇప్పటికిన్ని చెప్పుకొంటున్నారు. భక్తినిరూపణార్థము ఘటసర్పములను చేతితో పట్టుకొనేవారు. దీపమునకు చమురులేకపోతే జుట్టుకు నిప్పంటించుకొనిదీపము వెలిగించేవారు. ధూపమునకు గుగ్గిలము లేకపోతే దేహములనుకాల్చి ఆపొగతో ధూపమువేసేవారు. ఇదీ వీరభక్తి అంటే. "పురుషుఁడు శివభక్తివిరహితుఁడేని పురుషునిమీఱుట దరుణికిఁబాపము." బ. ౧౯౦. ఇట్టి వీరభక్తు లాకాలములో లెక్కకుమీరి ఉండేవారు. వీరే అసంఖ్యాత మాహేశ్వరులు. బసవనికాలములో కల్యాణ కటకములో మాత్రము లక్షాఏనభైవేలమంది భక్తలింగములు, తొమ్మిదివేలమంది ప్రశస్తులు, పదివేలమంది ఛలవాది శీలవంతులు, ఏడువేల యేడువందలమంది వీరగణములు, పంద్రెండు వేలమంది మిండజంగములు మొత్తము రెండులక్షల పద్దెనిమిదివేల ఏడువందలమంది వీరవ్రతము నవలంబించినవా రుండేవారట. (౧) ౨౩౨–౩౪.

మల్లికార్జున పండితారాధ్యునినోట సోమనాథుడు ఖండించిన మతములలో బౌద్ధ జైన మతములుకూడా ఉన్నవి. ఇవి వేదబాహ్యములు. వీటి సిద్ధాంతములున్ను సంప్రదాయములున్ను వేరు. ఆంధ్రదేశములోనే కాక దక్షిణదేశమందంతటా ఇంచుమించు క్రీ. శ. నాలుగు, అయిదు శతాబ్దములవరకున్ను బౌద్ధమతము మిక్కిలి ప్రచారములో ఉండినది. బౌద్ధమతము క్షీణిస్తూరాగా అరవదేశ

ములో శైవమున్ను, కర్ణాటకాంధ్ర దేశములలో జైనమున్ను తల రెత్తినవి. ఆంధ్ర దేశములో పదోశతాబ్దమునకు జైనమతము క్షీణించినదని చెప్పవచ్చును. కర్ణాటకములో మాత్ర మది మరిరెండు శతాబ్దములవరకున్ను నిలిచినది. బౌద్ధజైనమతములు క్షీణించడానికి శైవమత వ్యాపనమే కారణము. వీరశైవము బయలుదేరిన తరువాత అవి బొత్తిగా క్షీణించిపోయినవి. వీరశైవులు బౌద్ధారామములను జైనవసదులను బుద్ధిపూర్వకముగా, బలవంతముగా, దౌర్జన్యముతో, క్రూరముగా పాడుచేసినారు. ఆస్థానములలో లింగప్రతిష్ఠలు చేసినారు. పండితారాధ్యచరిత్రములో శైవులు జైనవసదులను నాశనముచేసినవిధము శైవోత్కర్షకుపబలముగా వర్ణింపబడినది దేవరదాసయ్య పొట్లచెరువులోని ఏణ్ణారువసదులను వ్రచ్చివైపించి, జినప్రతిమలను విటతాటమాడినాడట. అల్లే కోవూరిలోని వసదుల్ల నన్నిటిని బ్రహ్మయ్య నాశనము చేయించినాడు. అబ్బలూరిలోని వసదులను ఏకాంతరామయ్య పడగొట్టించినాడు. కటకములో బండారు బసవన్న జైనులను భస్మముచేసినాడు. వరవలిగెలో వైజకవ్వ జినప్రతిమను పడగొట్టి ఆస్థానములో వైజనాథేశ్వరుని ప్రతిష్ఠించి జైనులనే వార్త లేకుండా చేసినది. మారులిగెలోని హిరియవసదిలోని జైనులను హిరియనాగయ్య మొదలయిన పదముగ్గురు వీరావతారులు వధించి మహేశ్వరప్రతిష్ఠ చేసినారు. పులిగెఱలోని సురహొన్నవసదిని పడగొట్టి ఆదయ్య అనేవాడు సౌరాష్ట్రమునకు పోయి సోమలింగము నాహ్వానించి ప్రతిష్ఠించినాడు. పిళ్లనయనారు జైనులను వాదములో ఓడగొట్టి కూనపాండ్యుని గూనిని పోగొట్టి, జినమంత్రపత్రమును శివమంత్రపత్రమును అగ్నిలో వేయగా జైనపత్రము కాలిపోయినది, శైవపత్రము కాలలేదు. తరువాత ఆ పత్రములను కావేరివరదలో విడువగా జైనపత్రము వరదలో

కొట్టుకొనిపోయినది, శైవపత్రి మేటి పైకెక్కినది. ఈ ప్రత్యయమును చూచి రాజు జైనులను కొఱ్ఱు లెక్కించినాడు. నిదుమారడనే రాజు రాజ్యములోని జైనుల నందరిని పిలిపించి, వారిని వాదములో ఓడించి, వారితలలు తీయించినాడు. నాగేశనాయవారిని జైనులనేకవిఘ్నములుగా బాధింపగా అతడు పంచాక్షరీమంత్ర దహానేభ జలవిషోద్ధతిచేత వారినందరిని చంపినాడు. తిరుత్తొండి అనే పుట్టుగ్రుడ్డి అయిన శివభక్తుని జైనులు బాధింపగా, అతడు శివుని ప్రార్థించి రెండు కన్నులను పొంది, జైనులకళ్లు పోయేటట్లు చేసినాడు. నమినంది అనే శైవభక్తుడు దినదినమున్ను శివునిముందర నేయి నేతిదీపములు పెట్టే ప్రతిను కలవాడై ఉండగా జైను లతనికి నేయి దొరకకుండా చేసినప్పుడు లింగోదకములతోనే దీపములు వెలిగించి, జైనులపశువులు చచ్చేటట్లు శపించి, 'వసదిజైనుం డనువాక్యము నడచి'నాడు. తొండమండలములో శివాపద్ధముఖ్య సమయములు నిస్తుష మయ్యేటట్లు శపించి వాటిని నుడిపించి వేసినాడు. ఇట్టి తీవ్రాపదలకు లోనై అనేకులైన బౌద్ధులును జైనులును మృతిపొందినారు. కొందరు శైవమతములో ప్రవేశించినారు. నానాటికిన్ని ఈరెండు మతములున్ను భరతవర్షములో నామమాత్రావశేషము లైనవి.

సోమనాథుని కాలమునాటికి బౌద్ధమతము కేవలము నశించినదనే చెప్పవలెను. బౌద్ధకుటుంబములు కొన్ని అక్కడక్కడ సకృత్తుగామాత్ర ముండేవి. బౌద్ధాలయముల కితర మతస్థులు దానములు చేస్తూ ఉండేవారని శాసనములవల్ల తెలియవస్తున్నది కాని, ఆకాలమునకు బుద్ధదేవర శాక్యముని అయిన బుద్ధుడు కాడు. విష్ణువు దశావతారములలో ఒకడుగా ఏర్పడినాడు. బౌద్ధమతమును ఖండిస్తూ పండితారాధ్యు డీవిషయమునే సూచించినాడు. వైష్ణవమతము ఖండింపబడి

నప్పుడు, విష్ణువు అవతారమయిన బుద్ధుని మతముకూడా ఖండితమైనట్లే అని బౌద్ధవాదఖండనోపక్రమణమును చేసినాడు. బౌద్ధులు కానివారుకూడా బుద్ధుని పేరు పెట్టుకొంటూ ఉండేవారు. పూర్వకాలపు బౌద్ధారామములకు దగ్గరగా ఉండే గ్రామములలో ఉండే బౌద్ధేతరులు నేడుకూడా బొజ్జన్న, బొజ్జమ్మ, మొదలయిన పేళ్లను పెట్టుకొంటున్నారు. 'బొజ్జ' అనేది 'బౌద్ధ'కు తద్భవము- బౌద్ధమంత క్షీణదశలో ఉన్నప్పుడు వెలనాటిచోడుడు పండితారాధ్యునిమీద అంత కసిగొనవలసెట్లు సంభవించినదో చెప్పలేము. ఆకాలపు వెలనాటిచోడుడుగాని, పండితుని కన్నులు తీయించినవాడని కొండవీటి దండకవిలెలో చెప్పబడిన కొండపడమటి బుద్ధరాజుగాని బౌద్ధులయినట్లు కనబడదు. వారు శివ కేశవాలయములకు చేసినదానముల శాసనములు కనబడుతున్నవి. ఎట్లయినా వారు పండితునిమీద అంత క్రౌర్యము చూపేటంతటి వీర బౌద్ధులై ఉండరు. దీని గూఢార్థమేమో తెలియరాకున్నది.

౧౬

కొన్ని స్థలములు

బసవపురాణ పండితారాధ్యచరిత్రములలో అనేకమైన దేశములు, గ్రామములు, కొండలు, నదులపేర్లు గ్రహింపబడి ఉన్నవి. వాటివల్ల ఆకాలములో శైవాది మతవ్యాప్తి యెట్లుండేదో విశద మవుతుంది. వాటివాటిపేర్ల నీక్రింద ఇచ్చినాము.

పైస్థలము లెక్కడెక్కడ నున్నవో నిర్ణయించి ఒక దేశపటమును వ్రాస్తే, సోమనాథుని కాలమునాటి వీరశైవవ్యాప్తి కొంత బోధ పడుతుంది. ఆపనిని పరిశోధకులకు విడిచిపెట్టుచున్నాను.

పైవాటిలో మన పండితారాధ్యచరిత్రమునకు ముఖ్యమయిన శ్రీశైలమును గురించి మాత్ర మీ క్రింద సంగ్రహముగా తెలుపుతున్నాను.

శ్రీ శై ల ము

మహాశైవక్షేత్రములలో శ్రీశైలము చాలా ప్రసిద్ధికెక్కినది. ఇది కర్నూలుజిల్లా, నందికొటుకూరుతాలూకాలో నల్లమలకొండల లోని అడవులమధ్య ఉన్నది. ఇచ్చటి కేటేటా మల్లికార్జునశివుని దర్శనముకోసము శివరాత్రినాటికి లక్షలకొలది భక్తులు యాత్ర పోతారు. శ్రీశైలమును చేరడానికి బెజవాడ-గుంతకంటి రైలు మార్గములో గాజులపల్లిస్టేషనులో సాధారణముగా యాత్రికులు దిగుతూ ఉంటారు. దిగువమెట్టస్టేషనునుండికూడా శ్రీశైలమునకు పోవచ్చును కాని, గాజులపల్లిస్టేషనులో దిగితే కొంతదూరమువరకు మోటారుబస్సులో ప్రయాణము సాగించవచ్చును. ఆతరువాత కాలినడకనే పోవలెను. మార్గము దుర్గమారణ్యప్రదేశమధ్యముగా పోతుంది. యాత్రాదినములలో తప్ప తక్కిన సమయములలో ప్రయాణము చాలాకష్టము. క్రూరమృగముల అలుకుడు ఎక్కువగా ఉంటుంది. అక్కడక్కడ చెంచుగూడెములలో తప్ప జనసంచార ముండదు. యాత్రాదినములలోమాత్రము కొండ జనసమూహములతో క్రిక్కిరిసి ఉంటుంది. చెంచువాళ్లు యాత్రికులకు చాలా సహాయము చేస్తారు.

శ్రీశైలమునకు నానాదేశములనుంచిన్ని యాత్రికులు వస్తారు. ముఖ్యముగా ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్రదేశములనుంచి వచ్చే వారిసంఖ్య ఎక్కువ. తమిళదేశస్థులుకూడా చాలామంది వస్తారు. యాత్రికులు పరస్పరసహాయము చేసుకొంటూ జాతివర్ణవ్యవస్థలను చాలావరకు మరచిపోతారు.

శ్రీశైలము పురాణకాలమునుంచిన్ని గొప్ప శైవక్షేత్రముగా ప్రసిద్ధి కెక్కినది. మహాభారతములో దాని ప్రశంస ఉన్నది. అచ్చటి స్వయంభూలింగమునకు మల్లికార్జునలింగ మని పేరు రావడానికి చంద్రగుప్తుని కూతురైన చంద్రవతీకన్య స్వయంభూశివుని వలచి, అతనికి ప్రతినిత్యమున్ను ఒక మల్లికాదామమును సమర్పిస్తూ, అతనిని మెప్పించి తుదకు పెండ్లాడిన దని శ్రీశైలస్థలమాహాత్మ్యగ్రంథములో చెప్పబడినది. దానినే పాల్కురికి సోమనాథుడుకూడా పండితారాధ్యచరిత్రములో వర్ణించినాడు. పదవానో శతాబ్దపు ఒక శ్రీశైలశాసనములోకూడా ఈకథ ఉన్నది. దీనినిబట్టి శ్రీశైలము గుప్తరాజుల కాలములోకూడా ప్రసిద్ధికెక్కి ఉండేదని జనులవాడుక తెలుపుతున్నది. పొ - లో - ము - లో - కి - లి (చీనాభాషలో 'శ్రీశైలము')మీద సా - తో - హ - కో - అనే రాజు నాగార్జునాచార్యుడనే బౌద్ధగురువుకోసం ఒక సంఘారామమును నిర్మించినాడనిన్ని, నాగార్జును మెచ్చుట కనేకబౌద్ధభిక్షువులను నిలిపి, వారికోసము సమస్తబౌద్ధమత గ్రంథములును, వాటిమీది వ్యాఖ్యానములును కలిగిన గొప్పగ్రంథభాండాగారమును ఏర్పాటు చేసినాడనిన్ని హూయనత్సాంగు అనే చీనాయాత్రికుడు వ్రాసినాడు. టిబేటులోని బౌద్ధగ్రంథములలో నాగార్జునుడు ప్యల్ - గ్యి - రి (శ్రీపర్వతము) మీది సంఘారామములో నిర్వాణముపొందినా డని ఉన్నది. నాగార్జునుడు క్రీస్తుశకము మొదటి శతాబ్దమువాడు. ఆనాటికే అక్కడ బౌద్ధమతముతోబాటు శైవమతములున్ను ఉండేదని మనము నిశ్చయించవచ్చును. క్రీ. శ. ఆరోశతాబ్దమువా డయిన కదంబరాజు మయూరవర్మ శ్రీశైలపాదమువరకున్ను గల అగణ్యము నంతటిని ఆక్రమించినాడని అతని శాసనములు చెప్పుతున్నవి. క్రీ. శ. ఆరు,ఏడో శతాబ్దములలో రచితములయి 'దేవారము' 'దేవహారము'

అని చెప్పబడే తమిళసులోని శైవభక్తికావ్యములలో 'శ్రీశైల' ప్రశంస ఉన్నది. పన్నెండో శతాబ్దములో హొయ్సళరాజు సామంతు డొకడు లింగప్రతిష్ఠలు చేయడానికి శ్రీశైలములోని పాతాళగంగనుంచి లింగములను తెప్పించుకొన్న ట్లొకశాసనములో నున్నది.

శ్రీశైలముమీది ఆలయములోనున్న శాసనములు మాత్రమంత పురాతనమైనవి లేవు. వాటిలో అతి ప్రాచీనమైనది మూడో కులోత్తుంగుని కాలపు (౧౧౭౮-౧౨౧౬) నాటిది. తరువాతి కాకతీయ ప్రతాపరుద్రునిది, శక ౧౨౩౪ సం.రమునాటి దున్నది. అక్కడ నుండి పదిహేడో శతాబ్దమువాడున్నూ విజయనగర రాజ్యపు శాఖ వాడున్నూ అయిన కర్ణాటరాజు నాలుగో రామదేవునికాలమువరకు శిలా శాసనములు కనబడుతున్నవి. శ్రీశైలములో పాల్కురికి సోమ నాథునికి చాలా పూర్వముంచిన శాసనములు లేకపోయినా, ఇత రాధారములవల్ల దాని ప్రాచీనత స్థిరపడుతూనేఉన్నది. ఆంధ్ర దేశములోని స్మార్తబ్రాహ్మణు లందరున్నూ సంకల్పము చెప్పేటప్పుడు తామున్న దేశమునకు శ్రీశైలము ననుసరించి దిఙ్నిర్దేశము చేస్తారు. ఆంధ్రదేశమునకు శ్రీశైలము ఇంచుమించుగా నట్టనడుమునుండుట చేత ఇట్లు చేయడము సహజమే.

శ్రీశైలములో వెలసిన భారతీయశిల్పము పల్లవశిల్పమును పోలి ఉన్నదని పాశ్చాత్యశిల్పపండితు లంటున్నారు. ఇచ్చటి శిల్పము ననుసరించి పల్లవశిల్ప మేర్పడినదో, దానినుండి ఇది యేర్పడినదో నిర్ణయించడాని కాధారములు లేవు. ఇచ్చటి ఆలయములు, విమానములు, గోపురములు, గొప్ప స్తంభములు, ద్వారతోరణములు, నంది విగ్రహములు, ప్రాకారములు, అన్నీ అద్భుతశిల్పకళను గలిగి, ఎంతో మనోహరములుగా ఉన్నవి. ఇప్పుడీ ఆలయముచుట్టును

నిబిడములైన అడవులు బలసినవి. అడవులలో ఇప్పటికిని మిక్కిలి తరచుగా పాడుపడిన మఠములు, కాపురముండే ఇండ్లు, కనబడుతున్నవి. దీనినిబట్టి ఒకానొకప్పుడీ కొండ కన్ని ప్రక్కలను గొప్ప నగరము వ్యాపించి ఉండేదని చెప్పవచ్చును. ఆనాటివైభవము నేడు మరుగుపడినా, నిలిచినదాని నయినా పునరుద్ధరించడానికి భక్తులు పూనుకోవలసి ఉన్నది.

శ్రీశైలములోని వీరశైవమఠములు చాలా ముఖ్యము లయినవి. అసలు వీరశైవమునకు ముఖ్యమఠములు అయిదనిన్ని, అవి (౧) రేణుకాచార్యుడు లేక రేవణసిద్ధుడు స్థాపించిన కొలనిపాకలోని మఠము (౨) మరుళసిద్ధుడు స్థాపించిన బల్లారిమండలములోని ఉజ్జయినిమఠము (౩) ఏకోరాముడు స్థాపించిన కేదారములోని మఠము (౪) పండితారాధ్య స్థాపిత మయిన శ్రీశైలములోని మఠము (౫) విశ్వారాధ్యుడు స్థాపించిన కాశిలోని మఠము, అనేవి అని కొందరంటున్నారు. ఇది ఆంధ్ర వీరశైవ సంప్రదాయమువారు చెప్పేవివరము. మహారాష్ట్రదేశములో (౧) మరుళారాధ్యాచార్యుడు శ్రీశైలములోను (౨) ఏకోరామారాధ్యాచార్యుడు కొల్లిపాకలోను (౩) రేవణారాధ్యాచార్యుడు ఉజ్జయినిలోను, (౪) పండితారాధ్యాచార్యుడు కాశిలోను (౫) విశ్వారాధ్యాచార్యుడు బాళేహళ్లిలోను వరుసగా పంచసింహాసనములను స్థాపించినట్లు విశ్వసిస్తున్నారు. ఈ రెండో విషయము 'పరమరహస్య' మనే గ్రంథములో ఉన్నదట. ఈవిధముగా శ్రీశైల సింహాసనస్థాపకుడు ఏకోరాముడా, పండితారాధ్యుడా అనే ప్రశ్న కలుగుతున్నది. పండితారాధ్యుడు పండితారాధ్యచరిత్రనాయకుడయిన మల్లికార్జున పండితారాధ్యుడు కాడనిన్ని కలియుగాది నవతరించిన

తన్నామకు డనిన్ని కొందరంటున్నారు. కొల్లిపాకలో ఇప్పుడు వీరశైవమతము లేదు. దీనినే బాళేహళ్లికి మార్చినారట.

శ్రీశైలమతమునకు మొదటిపేరేమో శాసనాధారములవల్ల నిర్ణయించడానికి సాధ్యము కాకున్నది. శ్రీశైలముమీద అయిదు ముఖ్యమఠములు స్థాపితము లయినవనిన్ని, వాటిలో వీరశైవసిద్ధభిక్షావృత్తిమఠము ప్రసిద్ధికెక్కినదనిన్ని శాసనపరిశోధకు లంటున్నారు. కాని, ఈమఠమును గురించి శాసనము లేమిన్ని చెప్పకున్నవి. వీరశైవ సిద్ధభిక్షావృత్తి అయ్యవారు అనేవ్యక్తి శక ౧౪౭౪ (క్రీ. శ. ౧౫౫౨) సంవత్సరములో కర్నూలుజిల్లా, నందికొట్కూరు తాలూకా, ఆత్మకూరు గ్రామములోని సిద్ధేశ్వరస్వామి ఆలయమునకు అయిదుహొన్నులభూమి దానము చేసినట్లున్ను (నూయెలు: ప్రాచీన శాసనవిషయముల జాబితాలు: సంపుటము ౧, పుట, ౭౬; సిద్ధమంత్రముల శాసనములు పుట ౪౫౬, నం. ౧౨౫ ఇ) కడప జిల్లా, పుల్లంపేటతాలూకా, ఓబలిగ్రామములోని సంగమేశ్వరాలయములోని ఒకశాసనములో పై అయ్యవారి ముద్రాకర్త అయిన మందుల బసవయ్యసమక్షములో గిరముష్టి సింగారము వీరయ్య ఓపిలిగ్రామము నుంచి తనకు రావలసిన ఆదాయమును వీరేశ్వరాలయమునకు దానము చేసినాడనిన్ని వీరశైవసిద్ధభిక్షావృత్తి అయ్యంగారి శిష్యులయిన పర్వతయ్య, అతనిభార్య శకసం. ౧౪౪౦ రమ (క్రీ. శ. శ్రీశైల మల్లికార్జునునకు దానము చేసినారనిన్ని (ఎపి. రి. ౧౯౧౫, ౧౨ నం. మూడు ప్రమాణములుమాత్రము కనబడుతున్నవి. శ్రీశైలముమీది వీరశైవసిద్ధభిక్షావృత్తి మఠము ఇతనిపేరనే వెలసి ఉంటుందనుకొంటే, అది పదహారోశతాబ్దమునుంచిన్ని ఉన్నదనిమాత్రము చెప్పవలెను. అంతకు పూర్వపు శాసనములలో ఈ మఠముపేరు కానరాదు. శాసనముల ప్రకారము శ్రీశైలముమీద ఉండే మఠములు (౧) న

లోకనూరియన్ తిరుమడెము (ఎపి. రిపోర్టు. ౧౯౧౫, నం ౪ రు); ఈ శాసనము త్రిభువనచక్రవర్తిన్ కోనేరిన్ మై కొండాన్ అనే రాజు పదమూడో సంవత్సరము, ౩౦౬ దినమునాటిది. ఇతడే క్రీ. శ. ౧౧౮౪ నుంచి ౧౨౧౬ వరకు రాజ్యముచేసిన మూడో కులోత్తుంగచోళుడు. (౨) బసవమఠము, శక ౧౪౫౧ (క్రీ. శ. ౧౫౨౯) సం॥నమునాటిశాసనము (ఎపి. రిపో. ౧౯౧౫, నం ౧౫ రు); (౩) గణమఠము (౪) అరసిమఠము (౫) కలుమఠము (ఎపి. రిపో. ౧౯౧౫, నం ౪౧ రు; శక. ౧౩౨౬, క్రీ. శ. ౧౪౦౫ సం॥రము); (౬) సారంగమఠము (ఎపి. రిపో. ౧౯౧౫. నం ౪౪ రు, శక ౧౫౦౬, క్రీ. శ. ౧౫౮౫ సం॥రము); (౭) గోళగిమఠము (కర్నూలుజిల్లా, మార్కాపురంతాలూకా, త్రిపురాంతకము, ఎపి. రిపో. ౧౯౦౫, నం ౧౯౫ రు; శక ౧౧౭౪, క్రీ. శ. ౧౨౫౨, కాకతీయగణపతిదేవునిది) అనేవి తెలియవస్తున్నవి. వీటిలో నరాలోకనూరియన్ తిరుమడెమున్ను, గోళగిమఠమున్ను పురాతనములు. వీటిలో ఏకోరాముడో, పండితారాధ్యులో స్థాపించిన మఠమేదో తెలియరాదు.

పాల్కురికిసోమనాథుని కాలములో శ్రీశైలము మహావైభవముతో ఉండేది. ఆ వైభవమును గురించి తెలుసుకొనడానికి పండితారాధ్యచరిత్రములోని పర్వతప్రకరణమును చదువవలెను.

శ్రీ పండితారాధ్యచరిత్ర

ప్రథమ సంపుటము

విషయ సూచిక

పండితారాధ్యచరిత్ర

దీక్షాప్రకరణము

మల్లికార్జున
పండితారాధ్యచరిత్ర

దీక్షాప్రకరణము

కృతిపతినిరూపణము

శ్రీగురుమూర్తి నూర్జితపుణ్యకీర్తి
నాగమాంతస్ఫూర్తి నానందవర్తి
వృషభస్వరూపు నవిద్యాదురాపు
విషయప్రతాపు నిర్విషయకలాపుఁ
బరమకల్యాణు సద్భక్తధురీణు
శరణాగతత్రాణు సజ్జనప్రాణుఁ
[1]బ్రహ్మైకవిశ్రాము [2]భసితలలాముఁ
గమనీయ[3]గుణధాము గణసార్వభౌము
నీతజంగమదాస్యు [4]నిగమమయాస్యు
భూతలైకనమస్యు బుధజనోపాస్యు

---

౧. బ్రహ్మకైక. ౨. భక్త. ౩. సద్గుణ. ౪. నిగమా.

శ్రీభక్తిసింహాసనం బెన్నివారగుబు
భవగిరికులిశంబు శివలింగమును
నెల్లను గానవచ్చి చేసుఁ జెన్న
మల్లికార్జునదేవు మహిమాతిశయము
నైన బసవని దండనాయకుని
జానొంద మత్కృతిస్వామిఁ గావించి;

కృతిప్రశస్తి

¹కమనీయ సకల విఖ్యాత … మయులఁ
ప్రమథుల … ప్రమథులఁ ²దలఁచి;
నుత పురాతనభక్త నూతనభక్త
వితతి లింగములుగా భావించి ³కొలిచి;
సౌహార్దముగ … పడి
తారాధ్యు చరిత్ర మహిమ వర్ణింతుఁ.

కృతిఫలము

⁴పండితారాధ్యుఁ బ్రస్తుతించి ను
నిరతంబు భక్తినియతి వర్ణింపఁ;
పండితారాధ్యుఁ బ్రస్తుతించిన ను

---

౧. కమనీయ శాసనములందున్న, తాళపత్రపుస్తకములం దున్న ' అనియ్యా ' రూపము ప్రకరణముగా ఉన్నది. ౨. విదులఁ ౩. తలఁచి. ౪. కొన్ని పుస్తకములలో వాక్యావసానమందు అరసున్న, ఆదేశము కానరావు.

దీక్షా ప్రకరణము

దండకాండములు పాతకములు వ్రాలియుఁ ;
పండితారాధ్యులఁ బ్రస్తుతించినను
బండిన సద్భక్తి భాగ్యంబు వొందఁ ;
పండితారాధ్యులఁ బ్రస్తుతించినను
మండెడి దావాగ్ని మాఁచియుపోవుఁ ;
పండితారాధ్యులఁ బ్రస్తుతించినను
జండోరగాది విషంబులు మ్రగ్గు ;
పండితారాధ్యులఁ బ్రస్తుతించినను
దండగ్రహంబులు వివిధదుఃఖములు వాయుఁ ;
పండితారాధ్యులఁ బ్రస్తుతించినను
కండ భవాంబుధి దరితరి మాకు ;
పండితారాధ్యులఁ బ్రస్తుతించిన
ఖండిత పాశ్చాత్య ప్రకాశ[1]తి దనరు
భావింప నగు గాన పండితారాధ్య
దేవుని చరితంబు గీర్తింతు నెట్లనినఁ :

గురుస్తోత్రము

జిరతర మోహగుణ పరిష్కృతంబు నిత్యంబు
నవరస స్తోత్రగుణ వికస్వరుఁడు వందితుఁడు ;

---

౧. "దుర్గమా విషయన్నాశా శ్యాంతి మాయాంతి సత్వరం" అని
సం. ౨. విష. 3. ... పరతత్త్వ.

అరయ నచరలింగ మా లింగమూర్తి
యరయఁగాఁ జరలింగ మా పండితయ్య;
యసమలోకాక్షుఁ డంబికానాథుఁడు
అసమలోకారాధ్యుఁ డా పండితయ్య;
యఖిలలోకమయుండు హైమవతీశుఁ
డఖిలలోకాతీతుఁ డా పండితయ్య;
లోకానుసారి త్రిలోచనుం డిల స
లోకానుసారి శీలుఁడు పండితయ్య;
యరుదగు లోకసంహారకుండు శూలి
గరుణను లోకోపకారి పండితుఁడు;
అసితకంఠుండు దా నసమలోచనుఁడు
భసితకంఠుండు శ్రీ పండితేంద్రుండు;
ఊర్ధ్వైకలోచనుఁ డుడురాజమౌళి[1]
యూర్ధ్వా[2]ద్విలోచనుం డగుఁ బండితయ్య;
భక్తైకదేహుండు వరమేశ్వరుండు
భక్తసత్ప్రాణుండు పండితస్వామి;
మల్లికార్జుననామి మల్లికార్జునుఁడు;
మల్లికార్జునకీర్తి మల్లికార్జునుఁడు;
మహి[3]లోనఁ బండిత మల్లికార్జునుని

౧. రమణుఁడు-డ. ౨. లోచనయుగుం. ౩. లోకబంధుండు.

మహిమలు వర్ణింప మనుజుల తరమె?
కడు నర్థి సృష్టికర్త నా బ్రహ్మ
వడి బ్రహ్మ మను బ్రహ్మవాదులఁ ద్రుంచి
హరభక్తి యుత్పత్తి కధిపతి నాఁగఁ
బరఁగెఁ దాఁ దొల్లి శ్రీపతి పండితయ్య;
స్థితికర్త హరి నుమాపతికి మ్రొక్కించి
క్షితి విష్ణువాదులఁ గీటడఁగించి,
ఘనసి భక్తిక్రియా స్థితికర్త యనఁగఁ
జనియను లెంక మంచన పండితయ్య,
[1]గాఢగా సంహారకర్తయ యనుచు
సాధారణముగ నీశ్వరుఁ బల్కు భక్తి
దూరాన్యసమయసంహారుఁడై చనియె
శూరుండు మల్లికార్జునపండితయ్య;
ఖ్యాపకభక్తికిఁ గారణపురుషు
లై పండితత్రయం బన భువిఁ జనియెఁ;
దనరు నీ పండితత్రయములో మాన్యుఁ
డన నొప్పు మల్లికార్జున పండితయ్య;
అట్టి పండితమల్లికార్జును[2]మహిమ

---

౧. గాఢమై (యై; య). సం.–"సంహారకర్తైవ మహాదేవ ఇత్య
సమంజసం వచ శ్శాస్త్రపరిజ్ఞాన మవిజ్ఞాయ వదంతి యే". ౨. చరిత.

మిట్టలంబుగ నుతియింతు నెట్లనిన
ధరఁ దత్కథానుసంధానంబు వినుము—
కర మొప్పు దక్షిణ కైలాస మనఁగఁ
జను సర్వసర్వజ్ఞ సార్వభౌమాఖ్య
తను బేర్చు శ్రీగిరిక్షేత్రంబు దా నదియు
ననుపమ ప్రముఖ [2]గణాస్థాన వేది,
మునుల ముముక్షుల [3]మూలంబడువు,
శాగొందఁ [4]గార్వాణ పంజిరకము
ప్రోగైన [5]మూర్తి, శోభిని యాస్థానాని,
గరువుగట్టిన మహాకాశంబు, గ్రుసుల
శిరము, ఘనిభపెంచిన పరిఖ్యాతి,
దజగని పుణ్యంబు, తనవిగినుగుల
గుట్ట, సదాశివుని యాకుర, మద్రిజాన
పలుపలి బడి, భక్తసయుల యిప్పేలు,
సలసంబు లేని విజ్ఞానాస్థకడెంబు,
ధృతి ముద్దగించిన దివ్యామృతంబు,
లత గరిగొన్న మూలస్తంభ మనఁగఁ
జెలువారునట్టి నగ శ్రీశైల శిఖర

---

౧. వినుఁడు. ౨. మహాస్థాన. 3. ముపలి. ౪. బంధిశు.
౫. ముక్తి.

కలితత్రిలోక విఖ్యాతయశః ప్ర
పూర్తియా శ్రీ స్వయంభూలింగ చక్ర
వర్తి, యసమకీర్తి, వారితనతజ
నార్తి, శ్రీమల్లికార్జున లింగ
మూర్తి యొప్పారు [౧]సమున్నత మహిమ,

భక్తప్రశంస

నట్టి శ్రీమల్లికార్జున భక్త
పట్టభద్రులును, శ్రీ పర్వతక్షేత్ర
వాసులు, సామ్య కైలాసమూఢా వి
భాసితకీర్తి సిద్ధవితానముఖులు,
పరభక్తి చిరముక్తికర భక్తరతులు,
వరచర్మగ కర్మవారధర్మపరులు,
కృతకృత్యాహితభక్తిశ్లాఘ్యకృతసత్యరతులు,
ప్రతధామభక్తిప్రేమజితకామముఖులు,
పరకోటిపరితాపఖరపాపహరులు,
హరితంత్రగుణమంత్రపరతంత్రచరులు,
ధన్యులు, సుకృతవదాన్యులు, విగత
దైన్యులు, లోకైకమాన్యులు, పరమ
పాత్రప్రసాదైకగాత్రులు, గన్మ

---

౧. సంపూరిత.

జైత్రులు, భవలతా దాత్రులు, ద్రిమల
దూరులు, శుభతరాకారులు, గత వి
కారులు, విజిత సంసారుల్, దయా వి
నిద్రులు, కలియుగరుద్రులు, వీర
భద్రులు, కరుణాసముద్రులు, ఆగమ
నోజ్ఞులు, దూరీకృతాజ్ఞులు, శ్రుతిప
ధిజ్ఞులు, వినుతవైదుష్యులు, ఆచార్య
వీర్యులు, శివపదాచార్యులు, స్వామి
తార్యులు, ద్రభిపనగవాక్య సంగ
బూజ్యాత శ్రుతి పరిస్ఫుట వీరభక్తి
రాజ్యైక మహామాభిరతి సుఖించు మను
మానితాసంఖ్యాత మాహేశ్వరులు, ౧
వాసందపింయులై యం దొక్కనాడు

భక్తానుగ్రహము

అరుదుగ శ్రీమల్లికార్జున దేవు
నుపుమంటపస్థలి నోడ్డెంగమున
శివభక్తి తత్త్వగోష్ఠి ప్రసంగమున
దవిలి నూతన పురాతన భక్తమహిమ
లంకించుచును నిజాపాంగ హాస్యాస్త్రు

౧. వర. ...వడ్డో.

దీక్షాప్రకరణము

కంకణంబులు రాలఁ గరుణ నన్ జూచి
యాలోన మధు మధురాంచితాలాప
జాలంబు గర్ణరసాయనంబుగను
వీరమాహేశ్వరాచారవర్తనులు,
వారి దృష్టాదృష్ట వైభవోన్నతులు,
దంషి[1]తాఘులు మన దండనాయకులు
వంచితసత్త్వముల్ [2]దండితాధులును

ప్రబంధకృతి స్వీకారము

విస్తరించిరి వారెల్ల విఖ్యాతిగాఁ బ్ర
శస్త సద్భక్త ప్రసాదాతిశయత
ఖ్యాతిగా సద్భక్తగణ[3]లాలనముగ
నూతనంబుగ జగన్నుతముగా మున్న
"బసవపురాణ" మొప్పఁగ రచించితివి;
బసవపురాణ ప్రబంధంబునందు
ప్రథిత పురాతనభక్త[4]గణాను
కథనంబు లితిహాసఘటనఁ గూర్చితివి;
వర వీరభక్తి సద్వైదికంబుగను
విరచించితివి "చతుర్వేదసారము"న;
బసవన్నమహిమ శుంభద్భక్తియుక్తిఁ

౧. తాధులు. ౨. ఖండితాఘులును. ౩. లాలస. ౪. గణాను.

బసరించితివి గద్యపద్యాదికృతులు;
వర్ణనాస్పదధాత్రియా దాస్య సవ
వర్ణనల్ సేసితి వగనగ నీవు
లారంగ శ్రీగురుమల్లికార్జున సం
³తారాధ్యచరిత్ర ముద్ర వర్ణింపు;
పరిశిష్ట పరిమిత శ్రీకంఠ భక్త
చరితంబు లిఖితసనాతన వ
సాధింపు పాకీశ రిక్తాంగసాగ;
బంధుర సత్పర్వక సాహాము
బసరింపు మా మా వా స్ఫుటశక్తి
నసులార శర్వాంగి వాని ప్రసాదా

కాస్యకనామం

నిరవారు భక్తులకు ధృవు కు
కరుణ నమస్కృతిప్రియ మింగరించి
సరసజనదక్షప్రసాదచేష్టిత్వ
తరసార్ధి కేలి నితాంతశత ఖ్యాతి
బరిచితసద్భక్త పాదారవింద

---

౧. వల్లోప్య. ౨. మన. 3. తారాధ్యచరితంబు నల్లు. ౪. క్యాపన. ౫. నోసరి. ౬. శిష్టభక్త.

దీక్షా ప్రకరణము

పరిమళోత్తంస ¹విస్ఫార వైభవము
ననమసద్భక్త పాదాంకిత రేణు
లసితఫాల స్థలాలంకృతమహిమ
భాసిత సద్భక్తపద నఖముకుర
భాసమానాంగ ²విభ్రమమునఁ దలిర్చు
భవ్యయ కారుణ్య పాత్రుండ నైతి
ఘను నేన ధన్యుండఁ గృతకృత్యుండ నాదు
పరి³భక్తస్థం సంస్తుతాచార
సాస్త్రతాదులు సఫలంబులై⁴నోంచె.
వారి సాకార భక్తుల వర్ణింపఁ గంటిఁ
⁵బాయెఁ నాజిహ్వ పావనం బయ్యెఁ;
ప్రదనతి; నా జన్మఫలమెల్ల నేఁడు
సాదముల్ గనుమ సంతోషాప్తిఁ దేలి
⁶సద్భక్తతతి నాజ్ఞ శిరమునఁ దాల్చి
రసికపుల్ హర్షింపఁ జెప్పె⁷దఁ గవిత.
హరి "నుమా మాతా, పితా రుద్ర" యనఁగ
నరిపురా భక్త సిశ్వరకులు జూపఁ
ఛే రెక్కఁదగిన శ్రీపలిదేవి వేమ

---

౧. విస్తార. ౨. విగ్రహము. ౩. భక్త. ౪. నొంచె. ౫. తోషం బెల్ప. ౬. భక్తవరులాజ్ఞ; భక్తులాజ్ఞ నా. ౭. మ కవిత.

నారాధ్యులను బరమారాధ్యదేవు
మనుమశిష్యుండ శ్రీమద్గురులింగ
ఘన కరుణాహస్త గర్భసంభవుఁడ;
మును బసవపురాణమున నెన్నఁ దగిన
పెనుపారు జనులకుఁ బెంపుసుగోఁడుక;
బసవపురాణ ప్రబంధ మన్ పేరి
బసవపురాణ మన్ పట్టి గలాఁడ;
బసవగోత్రుండను బసవని కరుణ
బసవేశు శ్రీపాదపద్మ[3] సేవకుఁడ;
బసవన్నఁ బొగడఁ బొల్చు కవీంద్రుఁడను;
బసవన్నఁ [4]బొగడఁ బొల్చు [5]పాఠకుండ;
బసవన్న దూత; నే బసవన్న బంటు;
బసవన్న లెంక; నే బసవన్న లెంగి;
బసవన్న యిలువ్రుట్టు బానిసకొడుక;
బసవన్న పన్నుం బన్నఁ గావునను
బసవేశు పేరిటఁ బ్రస్తవ్య మగుట
మసలక మా చెన్నమల్లికార్జునుని
బసవనామం బిడి భక్తిపెక్కువను

---

౧. బసిన. ౨. ప్రబంధంబు పేరి. ౩. శేఖరుఁడ. ౪. బాడ. ౫. కవీంద్రుండ.

దీక్షా ప్రకరణము

బసవలింగం బని ప్రణుతింపువాఁడ;
భవికృతారంభసంభవ[1]ధాన్యనిచయ
భవినిరీక్షణ రసపాకవితాన
భవిహస్తగత ఫలపత్ర[2]శాకాది
భవిగృహ[3]క్షేత్రాంఘ్రిప ధనవర్జితుఁడ;
భవజన దర్శన స్పర్శ నాలాప
వివిధ దానాదాన విషయదూరగుఁడ;
శుద్ధ[4]భక్తిస్థుం శ్రుతిమతాచార
సిద్ధవీరవ్రత శీలాన్వితుండ;
నలిఁ బాల్కురికి సోమనాథుం డనంగ
వెలయువాఁడను; జతుర్వేదపారగుఁడ
నైన మత్స్వామి విన నర్హుండు వలయుఁ
గాన నీ వర్థి నాకర్ణింప వలయు.
విను [5]సూరనామాత్య, వినమితామాత్య,
యనఘసాంగత్య, దృగంచలశైత్య,
పరమపవిత్ర, యాపస్తంబసూత్ర,
హారితసగోత్ర, విద్యాపుణ్య[6]మాత్ర,
బసవాంతరంగ, శుంభద్గుణోత్తుంగ,

---

౧. భావ్య. ౨. శాకాఘ. ౩. క్షేత్రాంక పతన. ౪. భక్త.
౫. మాదనామాత్య. ౬. గాత్ర.

యసమవిలాసాంగ, శౌర్యానుషంగ,
వీరభక్తిస్థైర్య, విపులదోర్వీర్య,
సారగాత్రౌదార్య, సంచితధైర్య,
వీర[౨]పోచేశ్వర విశ్రుతాచార్య
కారుణ్యహస్తాబ్జ గర్భసంభవుండ,
చరలింగ గురులింగ సాహిత్యలింగ
చిరసమనిష్ఠాశ్రీంనర్ఘనుండ
[3]కడు మించి శివునకుం గన్ను వ్రించి
పడసిన దృఢపీకర[౪]భక్తిప్రసిద్ధుండ,
నీ దృగగ్నితపునరాజనస[౫]రతికి,
నీ దాసభక్త్యతిసితికి మెచ్చి
బసవేశుచెక్కిన భక్తుండ వనియు,
ససద్భృశలీంమాకనుంగాంగ బనియు,
మచ్చిక నా ముఖ్యమండ వీ వనియు,
నెచ్చెలికాండవు సిన కాకనియుం,
చాతుర్య సాహిత్యశాలి వీ వనియు,
స్తోత్రంబులకుం బాత్రుండ వీ వనియు,
రచియింతుం బండితారాధ్యచరిత్ర

---

౧. గుణౌ. ౨. ప్రాకేశ్వర; పోలేశ్వర; గోరేశ్వర; మహేశ్వర. 3. కడ మించి. ౪. భక్త. ౫. రతిని. ౬. గలం.

మచలితప్రీతి[1]యు, నతిశయభక్తి
బుద్ధియు,[2] భవదీయ పుత్రపౌత్రాభి
వృద్ధియు, సంపత్సమృద్ధియుఁ, జిదభి
వృద్ధియు, నిష్టార్థసిద్ధియు, నాత్మ
శుద్ధియు, లోకప్రసిద్ధియు, నాయు
రారోగ్య భాగ్య సదైశ్వర్య సౌఖ్య
భూరిసమృద్ధియుఁ బొందె[3]డ మనుచు
దీవించి నిన్ను సంభావించి శ్రోత్రఁ
గావింతు సచివాగ్రగణ్య సూరార్య

కావ్యకలానుక్రమణిక (కవితాప్రశంస)

తత్కథావిషయ వైదగ్ధ్య మె ట్లనిన—
[4]సత్కృతియన నూత్నసంగతి దనరఁ
దొమ్మిదిరసములు [5]దలు[6]కాడు దాని
యిమ్మడి వర్ణన [7]లెసగంగ ద్విగుణ
మగు నలంకారంబు లస[8]లారు దాని
ద్విగుణార్థభావముల్ దీటుకొనంగఁ

౧. నీ కలి. ౨. భవదియ్యా—ఇట్లు పూర్వులు వ్రాసేవారు. ౩. దమ. ౪. ఇక్కడనుండి సంస్కృతగ్రంథములో కవిత్వమును గురించిన ద్విపదల కనువాదము లేదు. ౫. దొలు. ౬. కాడవాని. ౭. లెసఁగఁ జద్వి. ౮. లారవాని.

దేటతెనుంగున ద్విపద రచింతుఁ
బాటిగాఁ దత్కథాప్రౌఢి యెట్లనిన—
జాతులు మాత్రానుసంధాన గణవి
నీతులు గాన 'యనియతి గణై' ర
నియునుఁ 'బ్రాసోవా' యనియు 'యతిర్వా' య
నియుఁ జెప్ప ఛందో వినిహితోక్తి గాన
ప్రాసమైనను యతిపైవడి నైన
దేసిగా నిలిపి యాదిప్రాస నియతి
దప్పకుండఁగ ద్విపదలు రచియింతు
నొప్పదు ద్విపద' గ్రామ్యోక్తి నావలవ
దారూఢ గద్యపద్యాది ప్రబంధ
పూరిత సంస్కృత భూయిష్ఠ రచన
మానుగా సర్వసామాన్యంబు గామి
జాను తెనుఁగు విశేషము ప్రసన్నతకు
నట్టులుఁగాక కావ్యప్రౌఢిపేర్మి
నెట్టన రచియింప నేర్చినఁజాలు
నుపమింప గద్యపద్యోదాత్తకృతులు
ద్విపదయు సమమ భావింప నెట్టనిన
సరళత సరణి ప్రసన్నత సెన్న

౧. గ్రామ్యోక్తి.

దీక్షా ప్రకరణము

పరిణతి గణపదపద్ధతి శబ్ద
శుద్ధి ప్రయోగప్రసిద్ధి గళాస
మృద్ధి నానుడి వడి మితి రతి యర్థ
పుష్టి నైజము రసపుష్టి వినూత్న
సృష్టి విశేష్యవిశేషణశ్లేష
సొంపు గుమారత వెంపు మాధుర్య
మింపు మృదుత్వంబు [౧]నింపో[౨]జ [౩]ఋజువు
యమకంబు గమకంబు యతి[౪]గతి గార
కము ప్రారకము క్రియ గాంతి విశ్రాంతి
రంగు బెడంగు మెఱుంగు సమాన
సంగతి యక్షరశయ్యాసంఘటన
నిపుణత [౫]రసికత నెఱిసమా[౬]ధాన
ముపమాన మవధానముత్ప్రేక్ష లక్ష్య
లక్షణవ్యక్తి యలంకారయుక్తి
దక్షత సుమతి విచక్షత యనిన
జాతులు రచనాప్రణీతులు గావ్య
నీతులు రీతులు నేతు లుట్టంగ
వరకవు ల్గాని యూడ వర్ణనకెక్క

---

౧. గుం; నుం. ౨. జా. ౩. చ(స)దువు. ౪. రతి. ౫. సర
౬. సార్థ.

ధరఁ జెప్పఁ గృతియు నుద్యత్కృతిగాక,

కుకవినింద

జల్లి ప్రారక మపశబ్ద మక్రమము,
[1]వ్రాల్లి విక్రియ జడ్డువాడ వసంఘటన,
గాకు వ్యర్థం బసంగతి విరసంబు
వైకల్య మత్యుక్తి వైరిపదంబు,
దలవిరు పసమగ్రత శిథిలబంధ,
మొలు పబాధంబు గ్రామ్యోక్తి గంటకము
[2]ద్రాప ఛందోవిరుద్ధం బాదియగున
లాపప్రలాపోక్తి లాఘవం బనక
వసిగూర్చు కృతులునా వడ్లనుఁ బెరుఁగుఁ
బిసుకుఁ చందపు బిలిబిలికృతుల్ గృతులె?
యటుఁగాన యభివినుతానందితోక్తిఁ
బటుగద్యపద్యప్రబంధసామ్యముగఁ
గావ్యకళాప్రౌఢిఁ గల్పింతు,[3] ద్విపద
కావ్యంబు భావ్యంబుగాన యట్లయ్యు
నవికల వేదవేదాంతేతిహాస
వివిధాగమపురాణ విహితసూక్తముల
నిదమిత్థ మనుచోట నివియప్రామాణ్య

---

౧. వ్రాల్లు. ౨. లాప; లాబ. ౩. గవిత.

పదములుగాఁగ ద్విపదలు సంధింతు,
సొట్టైనరత్నంబుచుట్టునుఁ ౧బసిఁడి
గట్టిన౨భావన నెట్టణఁ దెనుఁగు
సంధిపూర్వాపరసంఘటనముల
బంధురఛందోనిబద్ధముల్గాఁగ
వేద౩సూక్తములకు వెరవైనమాట
లాదటఁ గల్పింతు నవిజల్లియనక
౪వలనెఱింగియు వేదవాక్యంబు ద్విపద
కొలఁదన పలుకుటకును మది మెచ్చి
౫వ్రేలిముద్రిక రత్నకీలనసేయు
చో లేశమైన వచ్చునె రత్నమొత్త
సొట్టైన రత్నంబుచుట్టును బసిఁడి
గట్టుట యది వివేకం బట్లయయ్యు
దేసిగా విరచించు ద్విపదకు వల్లఁ
బ్రాసంబులును బొందువడఁ దాపవలయు
ననుచుఁ దదీయ సూక్తాక్షరపంక్తిఁ
౬జెనకక ౭యింతొప్పఁజెప్పనే యనుచు

౧. బైఁడి. ౨. భావాన. ౩. సూక్తులకును. ౪. వలగని తద్వేదవాక్యంబు; వలగని తద్వేదవేదులు. ౫. క్రేలి. ౬. జెనయక. ౭. యింపొంద.

సన్నుతిసేయుచు సత్కవు లలరఁ
దిన్నని సూక్తుల ద్విపద రచింతు
నదియునుగా నైహికాముష్మిక ద్వి
పదహేతువగుట ద్విపదనాఁగఁ బరగు
ద్విపదాంబురుహముల ధృతిబసవేశు
ద్విపదాంబురుహము లతిప్రీతిఁ బూన్తు
బసవలింగము కృతిపతియయ్యె, కృతియు
రసికతఁ బండితారాధ్యచరిత్ర
మయ్యె, పాల్కురికిసోమనార్యుఁడు సుకవి
యయ్యె, కథాశ్రోత పూరామాత్యుఁడయ్యె
కృతిపతి కృతి గవి కృతికథాశ్రోత
క్షితిఁ జెప్పనొప్పదే శివభక్తసభల

అనాంతర పండితాది దేశికవర్ణన

శ్రీశైవసమయ దేశికచక్రవర్తి
పాశమోచనకళా పారీణమూర్తి
శుంభద్దిగంతవిస్రుత శివకీర్తి
శాంభవదీక్షాభిజాతానువర్తి
యుత్తమోత్తముఁడు, సంయుతవీరభక్తి

౧. ఇంతవరకున్ను సంస్కృతానువాదము లేదు. ౨. పాశ విమోచన పటుకళామూర్తి. ౩. పిత; శుచి.

వృత్తచిత్తుఁడు, సతుర్వేదార్థవేత్త,
గహనసంసృతి శిరఃఖండనహేతి,
మహితపంచాక్షరీమంత్రసిద్ధుండు,
వేదాగమపురాణ [1]వివిధ[2]శాస్త్రోప
[3]పాదితరుద్రాక్షభసితభూషణుఁడు
యమనియమాదివ్రతాచారసార
శమదమోత్కృష్టనిష్ఠా[4]గరిష్ఠుండు,
నంతర్బహిర్ధ్యాన యజనవంతుం, డ
వాంతరయ్యాయసంగ హరగణాఢ్యుండు,
వారిశిష్యుండు దుర్వారసంసార
దూరవీరవ్రతోద్ధురవర్తనుండు,
శైవధర్మోత్తమాచార్యుం [5]డనంగ
నైవుండు నద్వైతతత్త్వతత్పరుఁడు,
న్యాయవైశేషికోదాత్తశాస్త్రాన
పాయదర్శన పరిపాలనక్షముఁడు,
స్వకృపావలోకనోత్సారితశిష్య
నికరమలత్రయ [6]నిష్ఠితేంద్రియుఁడు,
దంత్రా[7]ధిగతవీరతంత్రస్వతంత్ర

---

౧. విహిత. ౨. శాస్త్రను. ౩. వాదిత. ౪. మహి.
౫. దునతగ. (?) ౬. నిరసి. ౭. భి.

మంత్రాధిగతరాజ మంత్రసిద్ధుండు,
వేదవేదాంత వివిధపురా[1]ణోప
పాదిత కేవల [2]భక్తివర్ధనుఁడు,
వండిత [3]నతపాదపద్ముండు, సుకవి
మండలి విబుధసమాజపూజితుఁడు,
ఆరూఢకీర్తిశుఁడగు కోటిపల్లి
యారాధ్యులనఁగ లోకారాధ్యమూర్తి,
యసమతదీయ లోకారాధ్య శిష్య
విసరాగ్రగణ్యుండు వీరవ్రతుండు
సన "సరుద్రోనాత్ర సంశయో" యనఁగ
జనియించినట్టి సాక్షాద్రుద్రమూర్తి,
వశుయోగవాదాదిపరవాది విసర
విశసనప్రత్యక్షవీరభద్రుండు
దండితాఘుఁడు జగత్పావనకార
ణుండు విశ్రుత జగన్నుత[4] సితకీర్తి
యధికశాపానుగ్రహసమగ్రబలస
మధిగత దివ్యపంచాక్షరీవేత్త
వావదూకానీక వాగ్బంధనక్రి
యావిశారదుఁడు లోకారాధ్యమూర్తి,

---

౧. ణానువాదిత. ౨. భక్త. ౩. నుత. ౪. శివ.

వరగి "శైవో దశప్రత్యయో" యనఁగ
వరువడిం జనుదశప్రత్యయాన్వితుఁడు,
ధన్యుండు, దేశికోత్తముఁడు, లోకైక
మాన్యుండు, పండితమల్లికార్జునుఁడు
అట్టి పండితమల్లికార్జునారాధ్య
పట్టబద్ధుని సముద్భవ మెట్టులనిన—

మల్లికార్జున పండితోత్పత్తి

నసమాంబకుఁడు శ్రీవృషాధినాయకుని
బసవనామంబిడి ప్రమథానుమతిని
వాలారుసద్భక్తి వర్ధనార్థముగ
భూలోకమున కర్థిఁ బుత్తెంచుతఱిని
ననుపమ పరమపరానంద మొసగు
తనపాదభక్తియుఁ దన్నంది కేశు
సర్వజ్ఞతయు, భృంగి సహజనిష్ఠయును,
దూర్వాసముఖ్యుల ధ్రువశాపశక్తి,
యక్షపాదాదుల యతులితవాగ్వి
చక్షణత, యుపమన్యు సద్గురుత్వంబు
మహనీయరుద్ర ప్రమథగణాధిపుల
సహజస్వకీయ ప్రసాదైకరతియుఁ
బ్రాక్తననూతన భక్తగణముల

వ్యక్తదృష్టప్రత్యయారూఢమహిమ,
ఘనవీరభద్రు విఖ్యాపితశౌర్య
మునుగూడనట్లొక్క మూర్తిగాఁ దలఁప
ముక్కంటితలఁపు దా మూర్తీభవించి
చక్కగా భువిఁ జక్కఁ జాగిలమ్రొక్క
నానందుఁడై శంభుఁ డమ్మూర్తి కపుడ
నానాపురాణ విజ్ఞానంబు నొసగి
తనదు ప్రసాదసుధావృష్టి ముంచి
యనుపమ ప్రమథగణస్థాన మమర
బసవకుమారుని పజ్జను నీవు
వసుధకు శివభక్తి వర్ధనార్థముగ
నరుగుము[1] నేను లోకా[2]రాధ్యమూర్తి!
కరచరణాద్యంగకములతో వచ్చి
శిష్యుఁగా నిన్ను శిక్షించి రక్షించి
శిష్యప్రశిష్య ప్రసిద్ధుఁ గావించి,
లోకగురుత్వ, మలుస్తవైభవముఁ,
బ్రాకటస్వసమయ పాలనత్వంబుఁ,
బరసమ[3]యాంతక ప్రథిత[4]ప్రశక్తిఁ,
బరమపాండిత్య విభ్రాజితమహిమ,

---

౧ నేము. ౨. నంద. 3. యాంతర. ౪. ప్రసక్తి.

వీరభక్తస్థల విశ్రుతా[1]చార
సారవ్రతైక నిష్ఠాపరత్వంబు,
నసమశాపానుగ్రహ సమగ్రతయును,
రసవిషయాది వైరాగ్యవర్తనము,
వేదవేదాంతోపపాదితమత్ప్ర
సాదవిశేష సం[2]పాదనప్రతిభ,
[3]శివమహత్త్వప్రతిష్ఠిత[4]వచస్సిద్ధి
శివతత్త్వసార సంచితకళావృద్ధి
సము[5]దిత[6]శివయోగ సంపత్సమృద్ధి,
నమిత[7]దృష్టప్రత్యయాంచిత మహిమ
ఘోర[8]నిస్సార సంసారవారాశి
పారగత్వముఁ గళాపరతంత్రతయును
నొసఁగెద వేంగీమహోర్వీస్థలమున
నసమానలీల[9]దక్షారామమొప్పు
నప్పురంబున సముద్యన్మహామహిమ
నొప్పు శ్రీభీమేశ్వరోరులింగంబు;
[10]రూఢిఁ దద్దేవు పురోహితశ్రేష్ఠుఁ,

---

౧. చార్య. ౨. పాదిత ౩. శివతత్త్వసారసంచిత. ౪. మహామహిమ; కళాప్రౌఢి. ౫. చిత. ౬. వినియోగ. ౭. దివ్య. ౮. సంసారదుర్వార. ౯. ద్రాక్షా. ౧౦. ప్రౌఢి.

దీక్షిత [1]విద్వన్మహిష్ఠుండు వీర
భక్తిసత్తముఁడు సద్బ్రాహ్మణోత్తముఁడు
వ్యక్త[2]వానసవంశవర్ధనకరుఁడు
పాత్రుండు భీమనపండితేంద్రుండు
పుత్రార్థియై మమ్ము భువి భజింపుచును
శ్రీదివ్యపంచాక్షరీ[3]శుభమంత్ర
మాదటఁ శుద్ధాత్ముఁడై యనుష్ఠించి
బహుపురశ్చరణలు వాటిల్లె నిపుడు
మహనీయ శ్రీగిరి మల్లికార్జునుని
సన్నిధి నొకపురశ్చరణ గావింపు
చున్నవాఁ డతనికి నుదయింపు మనుఁడు
ననురక్తి సాష్టాంగుఁడై యేఁగుదెంచి
జనియించె భీమాఖ్యు సాధ్వి గౌరాంబ
జఠరంబున జనని జఠరకఠోర
పిఠరాపహరణ[4]కర్మసుఁ డురుమతిని
మల్లికార్జున[5]కీర్తి మహితశ్రీశైల
మల్లికార్జునదేవు మహనీయనామ
మగుటఁ బండితమల్లికార్జునుం డనఁగ

౧. దీవ్య. ౨. కారణ; సం. కన్న. పాఠ. ౩. సిద్ధమంత్ర; మంత్రరాజ. ౪. కర్మశీలుఁ డమతిని; కర్మఠుఁడుసమ్మతిని; ౫. మూర్తి.

నగణితప్రీతి దక్షారామమునకుఁ
జని యంత మఱియును సద్గురుమూర్తి
యనఘుఁడు గోటిపల్ల్యారాధ్యదేవ
దేవుని సత్కృపా దృగ్వ్యాలోచనసు
ధావార్ధి మధ్యగతక్రీడవలన
సంకీర్ణబహుపూర్వ జన్మ[1]మలాది
పంకం బణఁచి వీరభక్తిదీక్షాది
విధిఁ గ్రియా[2]సంస్కార విధు లాచరించి
విధిలిఖితలలాట వివిధదురక్ష
రావళి మాయ భస్మాభిషేక ప్ర
భావసంగతిభూతి పట్టంబుఁ బూని.
శస్తసదాచార్య హస్తస్వకీయ
మస్తకసంయోగ విస్తార[3]విధులఁ
బాంచభౌతికశుద్ధి భావశుద్ధియు సృ
జించి తదీయ దేశికదయారూఢి
శ్రీమూలమంత్ర దయామృతసార
కామితనిజకర్మ కలితసంగతిని
ధృతిఁ బశుపాశపతి జ్ఞానదృష్టి
మతివెగ్గ మాయాతమంబుఁ దూలించి

---

౧. ఫలాది. ౨. సుస్థాన. ౩. విమలపాంచ.

సద్గురుకరుణా సముద్గతపరమ
చిద్గతతన్మంత్ర హృద్గతలింగ
సన్నిహితాంగ సత్సంగతలింగ
సన్నిహితప్రాణ సంబంధకళల
సప్రాణలింగ లింగప్రాణమథన
సుప్రసాదానుభవ[1] ప్రమత్తేంద్రి
యావధానము, విషయాన్యసుఖాంత
రావధానముఁ, దక్షిణాసక్తిఁ [2]బడసి
విధినిషేధాతీత వీరశైవోక్త
విధి "సద్గురుభ్యో నివేదనో" క్తనఁగ
నవికల ప్రాణదేహార్థముల్ సర్వ
భవ భావి భవపముద్భవహరు, సకల
భవహరు, సాక్షాద్భవు, శివభావ
భవు, శివు, శ్రీకోటిపల్లి యారాధ్య
దేవు శ్రీపాదు కేంద్రీవరంబులకు
భావం బెలర్ప నర్పణ మాచరించి
పడసి ప్రాణార్పణ ప్రాణలింగంబు
వడసి తత్తనుసమర్పణ ప్రసాదంబు
వడసి తద్ధన సమర్పణ జంగమంబు

---

౧. ప్రమథేంద్ర సావధానము. ౨. జేసి.

వడసి తత్ప్రాజాను భవభజనంబు
లొడఁబడ వీరవ్రతోద్యుక్తి నడవ
బుడివుల్లు వోవుచు భూసురుల్ నరులుఁ
బండితుఁ జూచి సైఁపక యొక్కనాఁడు
" వండితయ్యా ! నీవు పౌరాణికుఁడవు,
సద్విజోత్తముఁడవు, సచ్చరిత్రుఁడవు,
విద్వాంసుఁడవు, వేద విదుఁడ వట్లయ్యు
భూతియు రుద్రాక్షములుఁ దాల్పనగునె
నీతియె లింగసన్నిహితమైయున్కి ?
పాదోదకంబుఁ బ్రసాదంబుఁ గొనఁగ
భూదేవతార్హమే వైదికమతమె ?
హరివిరించ్యాదిసురాసురముని ని
కరముఁ దాల్చినవారుఁ గలరె మున్నాది ?"
ననుడుఁ గించిద్దరహాసితాస్యుఁ డగుచుఁ

విభూతిమహిమ సిద్ధాంతము

గనుఁగొని " మూఢుల్ గానరె ? వినరె ?
యితరులే ? చదువరే ? యెఱుఁగరే ? నీచ
మతులె ? ' భూత్యై న ప్రమదితవ్య ' మనఁగ
నాయజుశ్శ్రుతి దచీయార్థంబకాదె ?
మ్రోయంగ ' నగ్నే స్సముత్థయా ' యనియు,

దఱిఁ 'త్రిపుండ్రస్యచ ధారణం' బనియు
మఱియును 'నైవప్రమదితవ్య' మనియు
మనువాక్య మఖిలసమ్మత మథర్వణము;
సను 'విమృజ్యాంగాని సంస్పృశే'త్తనఁగఁ
దదనంతరంబ కాత్యాయనగృహ్య
మదియు 'దేవానాం త్రయాయుష'మ్మనఁగ
నొందఁగాలాగ్ని రుద్రోపనిషత్తు
నందతా 'నచపున రావర్తత' యనఁ
బరగ నారాయణోపనిషత్తునందు
వరువడి 'విరజా విపాప్మా' యనంగ
నఱలేక మఱియు భీమాగమసూక్తి
గుఱిఁ 'దత్ఫలం కోటిగుణితం' బనంగ
సంశయం బేల భస్మస్నాన మన, 'న
సంశయో' యన, భువిఁ జాటుచునుండు
నొగియు శ్వేతాశ్వతరోపనిషత్తు
దగ 'మంత్రితం భస్మ ధారయే'త్తనఁగఁ
బాటియై పరగు జాబాలిశాఖలను
మాట 'సపప భస్మజ్యోతి' యనఁగ
వరుస దీనికి మానవపురాణసూక్తి
వరుసగా 'జ్యోతిర్భవత్యేవ' యనఁగఁ

దా రౌద్రమైన బోధాయనస్మృతియు
వారక 'మా త్వా హవామహే' యనఁగ
ఖ్యాతిగా శాతాతపస్మృతి సదభి
జ్ఞోక్తియట్ల 'భస్మచ్ఛన్న' యనఁగ
జ్ఞానాద్యమైన విజ్ఞానేశ్వరంబు
దాన 'భస్మోద్ధూళితాం'బన నింకఁ
జదువ లేఁటికి? వృద్ధశాతాతపంబు
నద 'వైశ్వదేవే శ్వార్చనే' యనఁ దో-
షంగి 'ధృత త్రిపుండ్ర' యనఁగ నట్ల
నాంగమై మెరయు లౌగాక్షిక స్మృతియు
రంగ నతిని 'త్రిపుండ్రం బ్రాహ్మణో' య-
నంగఁ దా 'విద్వా' యనంగఁ గూర్మమున
లలి 'మనసాపి న లంఘయే' త్తనఁగఁ
వెలియంగ 'స్మృత్యా విధీయతే' యనఁగ
'యస్మా' త్తనంగఁ 'దత్యాగీ' యనంగ
విస్మృతిఁ 'బతితో భవే' త్తన నట్టు
లడరి త్రిపుండ్ర వాక్యంబాది నెన్నఁ
బడఁగ మీఁద 'సురవిప్రాణా' మనంగ
సురలకు ద్విజుల కచ్చుగఁ ద్రిపుండ్రముగ
నరుదొంద భస్మ మర్హంబు దాల్పంగ

వల 'వర్తులంనృపవైశ్యయో' రనఁగ
లలి నృపులకు వైశ్యులకు వర్తులముగ
సాంగంబుగా 'నర్ధచంద్రం తు వా' య-
నంగ 'శూద్రాణా' మనఁగ శూద్రులకు
ధృతి 'నర్ధచంద్రాకృతి' రనఁగ నున్న
యితరజాతులకు 'నన్యేషా' మనఁగ
నట 'నూర్ధ్వపుండ్రకం' బన నూర్ధ్వపుండ్ర
మటుగూడఁదాల్ప నర్హము భూతియందు
ప్రీతి 'నగ్నిదగ్ధేన భస్మనా' యనఁగ
ధృతి 'నగ్నిదగ్ధ మితి' శ్రుతియనఁగ
రయమందఁ గూర్మపురాణంబు నిట్లు-
లియ 'స్రష్టుస్సృష్టిచ్ఛలేనాహ' మనఁగ
పరిఁ 'ద్రిపుండ్రాంకం ప్రశస్యతే' యనఁ దో-
డరి 'ససర్జ చ లింగాలం హి తిర్యక్కృ-
నఁగ మఱి 'యూర్ధ్వం' బనఁగ 'వర్తుం' మ-
నఁగ సృష్టిసేయుచో నాఁ డాయతముగఁ
జేసెనో, నమస్త్రయ్యఁ జేసెనో, పొడవు
సేసెనో, వర్తుల సేసెనో మున్ను,
భూతి త్రిపుండ్రముల్ పూయ దేహులకు
భాతిగాఁ జేసెనో ఫాలముల్ మఱియుఁ

బాన తేమిటికి ' లుంపంతి దైవలిఖి
తాని 'నా ' నేతాని తాని 'నా మొదల
జగతివెండియును శ్రీస్కాందసూక్తమునఁ
దగిలి ' యధీతం శ్రుతం తేన ' యనఁగఁ
బెనుపొంద ' యేన విప్రేణ శిరసి' య-
నను ' త్రిపుండ్రం భస్మనా కృతం ' బనఁగఁ
దగి ' కృతం స్యా దకృతంచైవ ' యనఁగఁ
దగ ' శ్రుతమ ప్యశ్రుతం భవే ' త్తనఁగ
ధర ' నధీత మనధీతంచ ' యనంగ
ధరఁ ' త్రిపుండ్రం న యో ధారయే ' త్తనఁగ
ననసేల వేయు సర్వాగమోత్తరము
నను ' నాస్తి భస్మవినా స్నాన ' మనఁగఁ
బారి ' న దీక్షా న తపోమంత్రా ' మనఁగ
ధర ' నయజ్ఞా దేవతార్చన ' మనఁగ
జడను ' వేదాగమజ్ఞాన ' మనంగ
వడి ' భస్మమాహాత్మ్య వర్జితం ' బనఁగ
గరుడపురాణ విఖ్యాతసూక్తంబు
ధర ' నభావే వా తథావిప్ర ' యానఁగ:
దగ ' లౌకికాగ్నే స్తదాహా రే' త్తనఁగ
వగవంగ ' భస్మ నైవ ప్రకుర్వీత'

యన 'సకుర్త్యా స్త్వం త్రికాదిభి' రన, మ-
లిన మొంచఁ 'గోఽప మలినధారి' యనఁగ
రతి నట్ల వాసిష్ఠరామాయణంబు
దతి 'యదసాత్మ్యం స్యాదా ధార్య' మనఁగ
నతిశయప్రీతి బ్రహ్మాండపురాణ
మత 'మహో! మోహస్య మాహాత్మ్య' మను మొ-
దంబు 'త్రిపుండ్రం మోక్షదా త్యక్త్వ' మన, వి-
రంబు 'మేత దన్యత్ర రమతే' యనఁగ, ను-
చితసూక్తి యట్ల వాసిష్ఠలైంగంబు
మత 'మహో! మోహస్య మాహాత్మ్య' మనఁగఁ
జన, 'మయా వక్తుం న శక్యతే' యనఁగఁ
జెనఁగి 'యస్యాత్ర విచేష్టితం' బనఁగ
సతతంబు నద సూతసంహితాసూక్త
మత 'మహో! మోహస్య మాహాత్మ్య' మనఁగ
వడి 'మునీంద్రా బ్రహ్మవాదినో' యన వి-
గుడ 'భస్మ సంత్యజ్య కుర్వ' న్ననఁగ
నత్తఱి 'నస్యాత్సమాహితా' యనఁగ
సత్తుగాఁ జను భవిష్యత్పురాణమునఁ
జనుసూక్తి 'శుద్ధ్యతే సర్వపాపైశ్చ'
యన 'సితభస్మనా' యను మనుప్రోక్త

మయి 'శ్రుతయ స్స్మృతయశ్చైవ' యన వె-
లయఁ 'బురాణా న్యఖిలాని చ' యనఁగ
నలరుచు 'భస్మమాహాత్మ్యం' బనఁగ
నిలఁ 'దత స్తద్ధారయే త్సదా' యనఁగఁ
గయికొనియట్లన కారణాగమము
క్రియ 'భస్మ వామకరే స్థాప్య' మనఁగ
మతి 'దక్షిణే నాభిమంత్రితం' బనఁగ
రతి నిజధర్మశాస్త్రవిఖ్యాపితప్ర-
యుతసూక్తి 'వారుణ ముత్సృజ్య' యన ని-
యతమతి 'నాగ్నేయ మాచరే' త్తనఁగ
ఘనతరంబైన లింగపురాణయుక్తి
ననుషక్తి 'సర్వతీర్థావగాహశ్చ'
యనఁగ 'భూతిస్నాన' మనఁగ నుత్తమము
నను భవిష్యత్పురాణము భారతంబు
ననుమతి 'రక్షార్థ' మన 'మంగళార్థ'
మనఁ 'బవిత్రార్థంచ' యనఁగ 'లింగార్థ'
మన 'భస్మ దత్తం మయా పురా' యనఁగ
ననుపమవేదవేదాంతస్మృతీతి
హాసపురాణాగమాదుల నిట్లు
భూసురార్హమని త్రిపుండ్రంబుఁ జెప్ప

వినిహితజ్ఞానులై వేఱొండు దాల్పఁ
జన 'దూర్ధ్వపుండ్రం ద్విజాః కుర్యు' రనఁగి
ధర 'లీలయాపి కదాచన' యనఁగ
సరిఁ 'దదాకారేణ శస్త్రేణ' యనఁ ద-
గిలి 'భిద్యతే యమకింకరై' రనఁగఁ
దలఁపరే యముచేతి దండనం బీద్వి-
జులు 'నూర్ధ్వపుండ్రం త్రిశూలంచ' యన మ-
సలి 'వర్తులం చార్ధచంద్రకం' బనిన
యెడ 'లలాటే ధారయిష్యంతి' యన నె-
గడి 'మనుష్యాః పాపకర్మిణో' యనఁగఁ
బాపాత్ముఁ డతఁ డట్లు వారాశరాది
ఖ్యాపితలీల శ్రీస్కాందంబు మ్రోయు
ధర 'నశుద్ధంచ తథా ప్రోక్త' మనఁగఁ
బొరి 'వర్తులం తూర్ధ్వపుండ్రకం' బన నె-
సగి 'యశుద్ధం చార్ధచంద్రకం' బనఁగ
నగు 'కీర్తితం చాంకుశాదిభి' రనఁగఁ
జన సాంబ మాసూతసంహితసూక్తు
లొనర నశ్రౌతంబు లూర్ధ్వపుండ్రాదు
లన 'లలాటే శ్రద్ధయాసహ' యనఁగ
మును 'ధారయిష్యంతి మోహేన' యనఁగ

నంద 'పాషండోపహత' నాఁ బురాణ
నందితంబైన మానవపురాణోక్తి
గతి 'నధార్యం వైదికై ర్జనై' రనఁగ
స్మృతుల పాటిన మనుస్మృతి నూర్ధ్వపుండ్ర
మవునె 'సోర్ధ్వం పుండ్ర' మన వాని మొగముఁ
డవిరి చూడఁగ 'ముఖం దృష్ట్వా' యనంగఁ
జరియించినలయును జాంద్రాయణము వి-
నరె 'వ్రతం చాంద్రాయణం చరే' త్తనఁగ
నటుగాన శంఖచక్రాంకితులైన
కుటిలాత్ములను జూడఁ గూడునె? యట్టి
యెడ 'నాంకయే న్నదేహం ద్దేహ' మన నె-
గడ 'నదేహాత్యాగమకారత' యనఁగ
బోధాయనస్మృతి భువి శ్రౌతవిధికి
'నాధికుర్వీతి దగ్ధాంగ' నా నెట్లు
దెలియంగ 'నాంకయే ద్విప్రో' యనంగ
లలి 'దేవతాయుధలాంఛనై' రనఁగ
మొనసి యందు 'యది వా మోహా' త్తనంగఁ
జనఁ 'బతత్యేవ న సంశయో' యనఁగ
గౌతమస్మృతియు 'నాంగం దహే' త్తన స-
మాతతయుక్తి యమస్మృతిసూక్తి

యిల 'నాంకయేన్న దహేద్గాత్రం' మనఁగ
లలి 'దేవతాయుధలాంఛనై' రనఁగ
నశ్వతిఁ 'బాతిత్య' మన 'యాతి శాస్త్ర-
ణా' త్తైన స్మృతివచనార్థంబు; మఱియు
సరసమై చను సూతసంహితోక్తిం నో-
నర 'న కుర్యా దంకనం నరో' యనఁగ
నరయఁ 'కుర్యాచ్చ చక్రాద్యైః' ననఁగ
సరిఁ 'బతత్యేవ న సంశయో' యనఁగ
న్యాయోక్తిఁ దగు మానవపురాణంబు
'నాయుధై శ్శంఖచక్రాద్యైః' రనంగఁ
దగ 'న దహేచ్చ కదాచన' యనంగఁ
దగ 'నాధికార్యాః కదాచన' యనఁగ
నవు 'న సంధార్యా ద్విజాదిభి' రనఁగ
నవల 'న దర్శనీయా' యన స్మృతి
వేవేగఁ దనభూమి వెడలింపఁబడియు
వావిరి 'శ్రీప్రుం ప్రవాస నమో' త్తైనఁగఁ
బలుకఁ జూడఁగ రాని బ్రహ్మ ఖలైన
నిల శంఖచక్రాంకుఁ డేని వండియును
బారి 'న దహేచ్చక్రపూర్వాకై' రనఁ గ-
దరి 'యంకితో యస్య దేశాంత' మనఁ గ-

శాసనంబెసఁగ 'రాజా శీఘ్ర' మనఁ 'బ్ర
వాసగో' త్తనఁ బతి వాని దేశంబుఁ
జను వెలార్పఁగఁ బరాశరపురాణంబు
ననయంబుఁ జాట బ్రాహ్మణుఁడైన నపుడ
పదపడి యజ్ఞవైభవఖండ సరణిఁ
దాదిఁ 'గచ్ఛేచ్చి ల్లాంఛితో మర్త్య' యన మొ-
దంబు 'న సాక్షీ సర్వదా భవే' త్తనఁగ
బలి 'నాధికారీ చ లాంఛితో' యనఁగఁ
జని 'లాంఛితో హి నసంభాష్య' యనఁగఁ
జెనుపొందు నంద 'యస్పృశ్యా' యనంగ
ననం 'న దర్శనీయా' యన నతనిఁ
దవిలి పల్కఁగ ముట్ట దర్శింపరామి
భంగిగా 'రాజా' యనంగ, 'దేశా' త్తి-
నంగఁ, దద్ద్వాజులనానరపతి యపుడ
వేవేగఁ దనభూమి వెడలింపవలయు;
వానిని 'శీఘ్రం ప్రవాసగో' త్తనఁగ
నటుగాన శంఖచక్రాదిముద్రలను
స్ఫుటతరంబుగ నూర్ధ్వపుండ్రంబుఁ దాల్చు
పాతకి ముట్టంగఁ బలుకంగఁ జూడ
నీతిగాదని చాటు నిగమస్మృతితతి-

హాస పురాణాగమాదులు వినరె?
భూసురు లటు దాల్పఁ బూయఁగఁదగునె?

రుద్రాక్షమహిమ

యదిగాక శ్రుతుల రుద్రాక్షధారణ స-
ముదితరహస్య ప్రసూక్తు లె ట్లనిన
విలసిల్లు నల యజుర్వేద సూత్రోక్తి
నలరి 'యేతాని రుద్రాక్షాణి' యనఁగ
నంద 'వేదా ధారయంతి' యనంగ
నంద 'దేవా ధారయంతి'నా, నాది
యయిన లైంగ్యంబు 'రుద్రాక్షధర శ్శు-
చి'యనంగ, మఱి 'శిరసిస్థితే' యనఁగ
బ్రమితులై మత్స్యపురాణంబు నట్ల
రమణ 'రుద్రాక్షధర శ్శుచి'యనఁగఁ
దనరారి కూర్మంబుఁ 'దరతి పాప్మాన'
మన 'వైశ్వదేవే సురార్చనే'యనఁగ
నాయతి 'మృణ్మయం వాపి'యనంగ
'తే యాంతి పరమాం గతి'మనఁగ, నట్ల
విచిత్రశైవోక్తి 'య ద్విప్ర సంధ్యాది-
షు చ కర్మసు'యనంగ సూతసంహితయు.
నది వినరే 'కంఠమాశ్రిత్య' యనఁగ

మృదురీతి ‘ శ్వాపి వామ్రియతే ’ యనంగ
న్యాయోక్తినట ‘ కింపున ర్జ్ఞానవాద-
యో ’యని మ్రోయంగ వేయేల యిట్లు
మఱియుఁ బురాణాగమ శ్రుతి స్మృతులు
నఱ లేక చెప్పు రుద్రాక్ష కల్పముల
నదిగాక భూతి రుద్రాక్షముల్ దాల్చి
వదలక శివుఁ గొల్చువారల వినుఁడు
అచలిత ప్రీతి బ్రహ్మాండపురాణ
వచనంబు ‘ రుద్రాక్షవలయీ ’ యనంగఁ
బ్రతి ‘ జటాజూట విరాజిత ’యన, వి-
రతిఁ ‘ త్రిపుండ్రేన విరాజిత ’యన, మ-
లిన మేది ‘ భస్మావలిప్త సర్వాంగ ’
యనఁగనొప్పఁ బ్రణవ వ్యావర్ణనంబు
వొగడంగ ‘ రుద్రాక్షభూషణా ’ యనఁగఁ
దగ ‘ జటామండలధారిణీ ’ యనఁగఁ
దఱి ‘ నక్షమాలార్పిత కరా ’ యనంగ
నెఱిఁ ‘ గమండలు కరాన్వితా ’ యనంగ
నుఱుఁ ‘ త్రిపుండ్రావళి యుక్తాంగి ’ యనఁగ
గుఱి ‘ ఋగ్యజుస్సామ [1] ఘోషేణ ’ యనఁగ

---

౧. సం. రూపేణ.

నిల 'సేవతేస్మ మహేశ్వర' మనఁగ
నలరుఁ దా గాయత్త్రి వ్యావర్ణనంబు
రతిఁ 'ద్రిపుండ్రేణ విరాజిత' యనఁగ
బ్రతియుక్తి 'రుద్రాక్ష వలయా' యనఁగ
సొగసి 'శుభ్రో జటాజూట' యనంగ
వగవంగ నది గ్రతువ్యావర్ణనంబు
సరిఁ 'ద్రిపుండ్రోద్ధూళిత సర్వాంగ' యన న-
మరి యంద 'రుద్రాక్షమండనై' రనఁగ
వడి వాయవీయసావర్ణిసంహిత
నడిసిన నిదియుఁ దా సమిదభిధాన
దేవతావ్యావర్ణనావ్యాప్తి యనఁగఁ
దా వెండియుఁ బురాణతతులలోఁ జెప్పు
సరిఁ 'ద్రిపుండ్రాంకిత సర్వాంగి' యన న-
మరి యంద 'రుద్రాక్షమండనై' రనఁగ
నడిగాక మొదల 'శుద్ధాత్మా' యనంగ
నదె పశుద్దేవతా వ్యావర్ణనంబు
దివిరి 'త్రిపుండ్రకో దివ్యై' రనంగ
నవిరళప్రీతి 'రుద్రాక్షైశ్చ' యనఁగఁ
దుది 'శుశుభే[1] సతతోవిష్ణు' రనఁగ

---

౧. సతతం.

నదియు 'భస్మస్నిగ్ధ' మనఁగ నవిష్ణు
వ్యావర్ణనము యజుర్వ్యావర్ణనంబు
శైవాదులందిట్లు సాంగమై మఱియుఁ
గోలంక 'శుభ్రత్రిపుండ్రాంగి' యనఁగ
లెం॥ 'రక్షాభి రుద్ధూళిత' యనఁగ
మనపిడి 'రుద్రాక్ష మాలా' యను వ-
చనము 'రుద్రాంశ్చ పంచబ్రహ్మ' యనఁ ద-
గిలి 'యథర్వశిర శ్శిఖే' యను నివి మొ-
దం॥ దుదఁ జెనఁగ రౌద్రముల మంత్రముల
వెం॥యుఁ 'బంచాక్షరీం విద్యా' మనంగ
నొలయు షడక్షరియును జపించుచును
నిటఁ 'బూజాగ్నేత్ పరమేశ్వర' మనఁగ
స్ఫుటభక్తి నీశ్వరపూజాభినిరతుఁ
డనఁగ నావ్యాసుని వ్యావర్ణనంబు
మును గాశికాఖండమునఁ జెప్పమఱియు
భావినొప్ప 'రుద్రాక్షభూషణా' యనఁగ
నవ్వుఁ 'ద్రిపుండ్రాలంకృతాంగాశ్చ' యనఁగఁ
బౌరి 'నక్షమాలావిభూషితా' యనఁగ
నమిమగా స్వాయంభువాది మనువుల
వ్యావర్ణనము సెప్పెఁ గావున నిట్టి

లావిధి విష్ణు సురాసురమునులు
భాస్వన్మహిమఁ గూర్మఫణితి 'సర్వే త-
పస్వినో' యన జటా భసితరుద్రాక్ష
ధరులు శివార్చనాపరులు గావునను
ధర నన్యలాంఛనధరు లెవ్వ రింక
సదిగాక శ్రుతుల ముఖ్యంబైన విజిత
మదనపాదోదక మహిమయు వినుఁడు

పాదోదకమహిమ

ధృతి 'నధాత్రో మహాదేవస్య' యనఁగ,
గతి 'వరం పాదోదకవిధి' యనంగఁ
జనఁగ 'వ్యాఖ్యాస్యామ శంఖం ప్రపూర్య'
యన 'గంధపుష్పాక్షతాదిభి' రను ని-
యతి 'నయం మే శిర స్యభ్యర్చ్య' యనఁగ
రతి 'ఋతగ్ం సత్యం పరంబ్రహ్మ' యనఁగఁ
ప్రీతి 'నితి ప్రపిబే'త్తనఁ దదను
భూతి పాదోదకంబులు గొనఁ జెప్ప
వేడుక నాయజుర్వేద సూత్రోక్తి
రూఢిమై 'భగవాంశ్చ రుద్రంపవిత్ర'
మన 'శతధా చ సహస్రధా సమ' మ-

స 'సపరిమితథా' యనంగ, 'ననంత'
మనఁగఁ దదీయసూక్తావసానప్ర-
జనితవాక్యముల శ్రీ 'శంభు పాదోద
కం శుభం' బనుచుఁ ద్రాగఁగఁ జెప్ప మఱి య-
సంశయంబుగ మూఁడుసంఖ్యలయందు
శివపురాణంబు ప్రసిద్ధిగా నిట్లు
భువిని 'బాదోదకం పురభిద' యనఁగ
రతిఁ 'బాశజాలహరం పరం' బన, ని-
యతిఁ 'బాణిశుక్తిభి రాదాయ' యనఁగ
నిలఁ 'బపుః కామం గణేశ్వరా' యనఁగఁ
బెలుచఁ 'బాదోదకం పీత్వా' యనంగ
నాదిఁ బాణిస్థలంబను సూక్తియంద
పాదోదకముఁగొని భ్రాంతి 'పశ్చా ద-
శుచిశంకయా' యన సూతకియయ్యొ
శుచియయ్యొఁ జేయియంచును నతిమోహ-
మున 'య ఆచామతి మోహేన' యనఁగఁ
గొనకొని చేగడ్డికొనఁగఁ దలంచు
ఖలుఁడు 'వింద్యాద్బ్రహ్మ ఘాతుక' మ్మనఁగఁ
దలపోయ బ్రహ్మఘాతుకుఁడు వెండియును
నిల 'భూమిభాగాశ్చ యే శుభా' యనఁగ

నెలకొనఁ 'దీర్థోదక స్స్మృతే' యనంగ
శ్రుతిఁ 'కళాం నార్హంతి షోడశీ' మన, ని-
యతి 'దశపూర్వాన్ దశాపరా' ననఁ జ-
నవై 'యాన్యమ్యాగామిన శ్చైవ' యనఁగ
నిరి 'సదాచారాశ్చ గోచరా' యన, న-
నంగఁ 'దేవా పూతా భవం త్యేను' అనఁగఁ
వంపొయఁ 'బి దాంబుధరణా' త్తన న-
మరి 'సర్వమంగళమాంగళ్య' మనఁగఁ
బరి 'సర్వపావన పావన' మ్మనఁగ
లలి 'సర్వతీర్థమయం సద్య' యనఁ బా-
వలి 'ప్రాప్నోతి మూర్ధ్ని ధారణా' త్తనఁ ద-
విలి 'యశౌచం నైవ విద్యేత' యనఁ ద-
గిలి 'సూతకే మృతకే తథా' యన, వ-
సుధ 'గృహే యస్మిన్ ప్రసూతా' యనంగఁ
బరరుచు 'సంధ్యాగా' త్తనఁగఁ బ్ర-
బలి 'దూషితాన్యపి పాదాంసి' అనఁ బ్రి-
యంబను 'విభ్ర చ్ఛుద్ధ మాప్నుయా' త్తనఁగ
జగతి 'నుత్పాత ప్రశమన' మ్మనంగ
బిగి 'సర్వరోగ ప్రభేదన' మ్మనఁగ
ధర 'నిష్టసిద్ధి ప్రదాయక' మ్మనఁగ

దీక్షా ప్రకరణము

నవి మాదిగాఁగ బ్రహ్మాండపురాణ
వివిధసూక్తుల వేదవేద్యార్థంబులను
గలకాంచి పాదోదకము విస్తరించు
మఱియు లింగార్చనమహిమ యెట్లనిన—

లింగార్చన మహిమ

వినరె శ్రౌతస్మార్తవిధులు శోధించి
గనిచి 'ధ్యానా దర్చనా ద్ధారణా ద-
పి'యనఁగ విష్ణుప్రభృతిసురల్ మునులుఁ
బ్రయతి సంసారతారకమునా మన కి-
దియయంచు వీరభక్తిగలచిత్తు
లయి 'మరుఃశో మర్జ్జయంత' నాశ్రుతిఁ జ-
నిగ 'రుద్ర యత్తే జనిమ చారుచిత్ర'
మనె 'న వాఽపి గుహ్యాం' బన విష్ణుఁ
డును బ్రహ్మయును నింద్రుఁడును సురల్ గొల్చి
ననుగొని త్రిమత్రిమఃపదములు వడయఁ
జనునంద 'సుయజా యజామహే' యనఁగ
మునులు గ్రియాసాంగముగ భజియింపఁ
'ఘా'యంచు మృత్యువు మాయ 'యజామ-
హే'యంచు ముని బ్రమథేంద్రులు గొలువ.
గర్భాదులు వాయ నర్భకుల్ గొలువ

గర్భోపనిషది వ్యక్తంబగు సూక్తి-
ముల 'యది యోఽన్యాః ప్రముంచ్యామి' యనఁగ
నిలఁ 'దం ప్రపద్యే మహేశ్వర' మ్మనఁగఁ
జనఁ దద్ధ్యము సూతసంహితసూక్తి-
మున 'యదియోఽన్యాః ప్రముంచ్యామి' యనఁగ
నిలఁ 'దం ప్రపద్యే మహేశ్వర' మ్మనఁగ మ-
సలి 'విరజానలజం భస్మ' యనఁగ
నొగి 'గృహీత్వా చాగ్నిహోత్రజ' మ్మనఁ గఁ
నగు 'సముద్ధృత్య సదాచార్య' మనఁగ
వినఁ 'బ్రోక్షిత్వా త్రివిధాంగాని' యనఁగఁ
జని మీఁద 'సంసారసాగరం హిత్వా'
మన 'సంఘటా మ్మహా మాత్మనో' యనఁగఁ
బనుగొనఁ బలుచు గర్భగతోపు మఱియు
నఖిల లాగమ పురాణామ్నాయ ముఖ్య
సవిశేష శివభక్తి శాస్త్రాది సూక్తి
ములఁ 'బునరావృత్తి మోచన' మ్మనఁ ద-
విలి 'పునర్జన్మ సంపద్యతే' యనఁగ
హారుఁబూన్చు నొకపుష్పమట్టుండి జనని జ-
ఠరకఠోరపిశాటనము హరించు
వనిన నానాకుసుమావళఁ బూన్చు

సన విధిఫలము లేమనవచ్చు? మఱియుఁ
హరహరు నొకతుమ్మి పూవునఁబూన్చి
పరగ విష్ణుత్వంబు వడసె విష్ణుండు
బ్రహ్మను ద్రోణపుష్పంబులఁ బూన్చి
బ్రహ్మ బ్రహ్మత్వంబు వడసె, వెండియును
నొకపుష్ప శ్వేతుఁ జేయుక్తనో పూన్చి
ప్రకట సురాధిపపట్టంబుఁ దాల్చె
సర్వపుష్పముల సర్వాక్షుఁ బూజించి
యర్కుండు వడసెఁ దా సర్వసిద్ధిగా
అక్షతలందు శాలాక్షుఁ బూజించి
ఋక్షేశుఁడు వడసె ఋక్షేశ పదవి
శ్రీవృక్షదళముల శివునిఁ బూజించి
శ్రీవనితయు నిజశ్రీత్వంబు వడసె
నవి గాక వేయు మహాయజ్ఞనిచయ
వివిధదానానేక విపులధర్మముల
సకలతీర్థస్నాన జపతపోధ్యాన
నికరనానావ్రత ప్రకరసంజనిత
ఫలకోటి యొక్కపుష్పంబునఁ బూన్చు
ఫలమున వెయిపాళ్లపాలికి నెయిద-
వను పురాణము బ్రాహ్మణాదులు వినరె?

పొఱంగ 'ద్వ్యైక పుష్పస్య' యనంగ
వఱ్ఱ 'సహస్రాంశం సమాది గుణి' తైన న-
మీ 'యాశ్ప్రమాణాంశా ధనే' త్తైనఁగ

లింగధారణ మహిమ

మఱిలింగధారణ మహిమ వేదము-
నెఱుఁగఁగ నాదియుందా నెవ్వని నాదిఁ
సదిగాఁ బుకూర్వ్యాప్తి సానుభవంబుగ
భిష 'మయం మే విశ్వభేషజో' యనఁగ
రతి '[1]యయం శివాభిమర్శనో' నఁగ మతి వి-
యతి 'నయం మాతా అయం పితా' యనఁగ
నట 'యయం జీవాతు రాగమ' త్తైనఁగ
ఘుటియిల్లు ముంజేతికంకణంబునకు
దర్పణం బేల యంద 'యిదం శివ ప్ర-
సర్పణ' మ్మంచు బుక్సంహితా పాట
గూఢవేదాంత సంకులశిరోరత్న
మాఢి పొండియును శ్రీరుద్రోపనిషద
వడిఁ 'ప్రథమే నానువాకేన' యనఁ నె-
గడు ప్రథమానువాక ప్రసూక్తంబు
ఆర 'యాతేరుద్ర' యనఁగ 'శివా త-

౧. సం. అయం.

నూ అఘోరా' యని నొసఁగువ, 'సపాప-
కాశిని 'యనెడు వాక్యమున 'సపాప
కాశినీవపు 'రసంగా 'స్మృతాంతేన'
యను మహాస్తోత్ర విన్యాసవిరూఢిఁ
దనరి 'శిష్టాః ప్రసిద్ధా భగవన్న
పాపా' యనఁగ భవభక్తుల భావి స-
పాపుల్ ప్రసిద్ధులు వరమ శిష్టులును
స్మృతి 'మత స్త్వదీయా ససహాయి
భక్తా' యనఁగ శివభక్తులు దక్క
నన్య శిష్టులుఁ బాపాత్ములు, మఱియు
'నన్యాసశిష్టా' యనఁగ 'నితినిశ్చి-
నోమి' నా నిట్లు జగన్నుతి నిశ్చయించు
నామహాస్తోత్ర సూత్రార్థ మహ్యాదఁ
జను మిత్ర సూత్రార్థసరణిఁ దానెట్టు
లన 'నఘోరాంగుఁడవయిన యోరుద్ర!
మొగి నీమహాలింగమూర్తియు ల్లొప్పి-
నగ నవినాభావసంబంధలీలఁ
జన నపాపులయందు నరిఁ బ్రకాశించు'
ననియెడుఁగాన నిరంతరలింగ
సహితులు, భువిఁ బాపరహితు లిమ్మాడ్కి

మహిఁ జాల్చినట్టి సన్నుతు లెవ్వారి నిగ
నవికం వేదాగమార్థ ప్రయుక్తి
సవిశేష వినతశాస్త్రమార్గస్థు
లై 'ఋగ్రూపమయ లింగ' మనఁగ
నా ఋగ్రూపమయమాను లింగము
విష్ణుండు [illegible] భజించి [illegible]
విష్ణుత్వ మది [illegible] బడసె
'వ్యాప్త' [illegible] లింగ' మనఁగ
దక్ష [illegible] లింగము
బ్రహ్మయు [illegible] భజించి [illegible]
బ్రహ్మత్వ మది [illegible] బడసె
[illegible] 'లింగ [illegible]' మ్మనఁగ
సమ్మ [illegible] లింగము
నిం[illegible] భజించి భజియించి గొలిచి
ఋగ్రత్వ మది [illegible] బడసె
మనవి 'లింగ హేమమయ' మని ప్రస్తావ
నపలా హేమమయ [illegible] లింగము
ధనదుండు [illegible] భజించి
ధనదత్వ మది [illegible] బడసె
'సతులిత రౌప్యమయం లింగ'మనఁగ

దీక్షా ప్రకరణము

ప్రతిపాదరంబు కా[illegible]స్ఫూర్తి వెలుఁగు
శివుఁ డాల్పి కొల్పి శిష్యో[illegible]నతలును
దపుని శిష్యుఁ జేన తాత్వంబు వడసి
'గు' 'దాం కూటమయాం నాయు' నన నె-
నగు దాంకూట భాస్వల్లింగ మూర్తి
నాయుని [illegible]యించి వగన భజించి
నాయుష్య [illegible] దగనముగాఁ బడసెఁ
'[illegible]' 'గాంగ్రకమయ' స్మృనఁగ నె-
గడ '[illegible] కాంగ్రకం[illegible]' మనఁగ
ననువులు [illegible]యించి వారక కొలిచి
నను[illegible] [illegible]గాఁ గొనిరి
[illegible] '[illegible]' స్మృనంగ
నాంగవార్తనము [illegible]ంగంబుఁ దాల్చి
[illegible] [illegible] [illegible] [illegible]లిచి
[illegible] [illegible] [illegible]నుల్ [illegible]
మనఁగ దావ్య[illegible]కాయ[illegible] లింగమూర్తి
[illegible] [illegible] యించి వలచి భజించి
[illegible] మద దనవరముగాఁ బడసి
ననుప్తి 'నన్నమయము లింగ' మనఁగ
ననుపమితాన్నమయాంపు లింగంబు

నగ్నిదా ధరియించి యనయంబుఁ గొలిచి
యగ్నిత్వ మది దన యంతముగాఁ బడసె
ధృతి 'దారుజం నిర్ఋతి శ్చైవ' యనఁగ
మతినుబ్బి దారుజమయ లింగమూర్తి
[¹నిర్ఋతియు ధరియించి నిష్ఠ భజించి
నిర్ఋతిపదముఁ దననెలవుగాఁ బడసె]
ఘనభక్తిఁ 'దామ్రలింగం సదా' యనఁగ
ననిశంబుఁ దామ్రమయంపు లింగంబు
సూర్యుండు ధరియించి సుమహిమ భజించి
సూర్యత్వ మది దనసామ్యముగాఁ బడసె
లలిఁ గీర్తి 'ముక్తాఫలము నా' దనరంగ
వెలయు ముక్తాఫలపు వరలింగము
చంద్రుండు ధరియించి సద్భక్తిఁ గొలిచి
చంద్రత్వమది దనసరికుగాఁ బడసె
లలి జలిర్పఁగఁ 'బ్రవాళము నా' దనరఁగ
సలుపఁ బ్రవాళమయంపు లింగంబు
పన్నగుల్ ధరియించి భక్తిఁ బూజించి
పన్నగత్వముఁ దమపదముగాఁ గొనిరి

---

౧. ఈపాదములకు సంస్కృతానువాదము లేదు. వీటిని తరువాత వారెవరో చేర్చి ఉంటారు.

సహజంబు 'కృష్ణాయస మయ' మ్మనంగ
మహిత కృష్ణాయసమయ లింగమూర్తి
వాకుసుల్ ధరియించి రతి భజియించి
రక్షఃపదము దమ రమణగాఁ గొనిరి
జానెలర్పఁ 'త్రపుసీస మయ' మ్మనంగ
మానిత త్రపుసీసమయలింగములఁ బి-
శాచముల్ దాల్చి ప్రాజాపిష్టమైఁ బి-
శాచత్వ మది దమజాతిగాఁ బడసెఁ
గడుసర్గిఁ 'త్రైలోహకమయ' మ్మనంగఁ
గడచిన త్రైలోహకమయ లింగములు
గుహ్యకుల్ ధరియించి కొల్చి సంతతము
గుహ్యకత్వముఁ దమకోర్కెగాఁ బడసి
రతులిత సర్వలోహపులింగములు వి-
యతి 'సర్వలోహమయం లింగ' మనఁగ
మాతృకల ధరియించి మక్కువఁ గొలిచి
మాతృకత్వముఁ దమమహిమగాఁ బడయ
[మును 'ప్రకృతిప్రముం మూర్ధ్న' యనంగ
నమరి క్తి స్ఫాటికమయంపు లింగంబు
[illegible] రించిన లలిఁదాల్చి కొలిచి
లక్ష్మిత్వమది దనమహిమగాఁ బడసెఁ

జాహ్నుండి 'సైకతం సాక్షా' త్తనంగ
నగ్గిలి సికతామయంపు లింగంబు
సాహ్నుండిధరియించి సద్భక్తిఁ గొలిచి
చాహ్నుండికాత్యాయ సరకుగాఁబడసె
నాదుర్గ 'పిష్టమయం లింగ' మనఁగ
నాదటఁ బిష్టమయంపు లింగంబు
వేదోక్తిగా భక్తి వేద్యమై కొలిచి
యాదట దుర్గాఖ్య మమరంగఁబడసె
నొగి 'గంధలింగం మనోన్మని' యనఁగఁ
దగ మనోన్మనియు గంధంపులింగంబు
దనమద నిష్ఠంబుఁ దగ నిల్పి కొల్చి
మును మనోన్మని యన ముదమొప్పఁబడసె
నాసక్తి 'దూర్వామయంలింగ' మనఁగ
నాసరస్వతియు దూర్వాంకలింగంబు
మఱగి 'సర్వం దధిమయ' మన శ్రుతులు
దిరమగుభక్తి దధిమయలింగంబు
నియతి 'మంత్రాణ్యాజ్యమయ' మన మంత్ర
చయ మాజ్యలింగంబు సతతంబుఁదాల్చ
ధరఁ 'గుశాగ్రమయ ముత్తమ' మన మునులుఁ

---

౧. దుర్గి.

దీక్షా ప్రకరణము

పరమర్థిఁ బోఁ గుశాగ్రమయ లింగంబుఁ
దా 'యమో మారకత' మ్మన యముఁడు
వారక మరకతస్ఫారలింగంబు
వడి 'నవనీతం గవాం కుల' మ్మన నె-
గడి నవనీతలింగంబుఁ గోకులము
పరమర్థిఁ 'బుష్పలింగ' మనఁ బర్ణాదు
లపుడారఁ బుష్పమయంపు లింగంబు
ధరియించి తమతమపదములు వడయు]
గజషణ్ముఖ్యులు నాదిశక్తులును
మునులు సర్వలింగముల లింగమూర్తి
ననయంబు ధరియించి యర్చింతు రనిన
జగతిఁ బద్మపురాణసంహితలం దె-
సగు శంభు రాఘవ సంవాదములను
జలజజ హరిముఖ్య సకలదేవతలు
నలి 'మస్తకే ధారణం శుభ' మ్మనఁగ
మునుకొని 'విన్యస్త ముకుటే' ష్వనంగ
ననిచి 'యంతర్ధారణం శుభ' మ్మనఁగ
ముకుటంబులను లింగమూర్తులు దాల్తు
[1]రకుటిల భక్తిఁ బాయక దివానిశము

---

౧. రకలంక.

నలి 'లలాటే ధారణం శస్త' మనఁగ
నలికాగ్రములఁదాల్తు రత్యంతభక్తిఁ
దగ 'యథా లక్ష్మ్యా ధృతంపురా' యనఁగ
జగతి లక్ష్మీముఖ్యశక్తు లన్నియును
మున్ను బాణుఁడు 'ధృతం మూర్ధ్ని' యనఁగ స-
మున్నతినట్టుల మూర్ధ్ని ధరించు
నిరువంద నెప్పుడు నితరరాక్షసులు
ధర 'వినిక్షిద్య యథాగాత్ర' మనఁగ
దేహముల్ ప్రచ్ఛి తక్ష్వరవినిహిత
లోహపాత్రములఁ దాల్తురు మహోత్సుకతఁ
'గంఠేచ' యన హారకంఠాదిమునులు
గంఠాంబులను సదాకాలంబుఁ దాల్తు
రితరులు దమతమ యిష్టాంగములను
రతిఁదాల్తు రఖిలపురాణాగ మాది
యగు 'నయం మే' యన 'హస్తో' యనంగ
'భగవా'నన సమానబాహ్వోక్తి బుక్కు
నందు సెప్పినయట్లు యాపురాణములు
దండడీ వెండియు 'ధారయే ద్యస్తు
హస్తేన'యనఁగ 'లింగాకార' మనఁగ
'హస్తతలేఽపి చ'యనఁగ నాహస్త

దీక్షా ప్రకరణము

తలమున ' మస్తకే ధారణ'మ్మనఁగ
నిల ' మూర్ధ్నివా ధారయే ల్లింగ'మనఁగఁ
గ్రియగొన ' నుత్తమాంగే గళే 'యని యు-
లియ ' నుత్తమాంగే గళేవాపి ' యనఁగ
రతి ' గళే కక్షే పరాయణా 'యనఁగ
హితమతి ' నాభౌచ హృదయేచ ' యనఁగ
దనుఁబొందవే యవస్థలు నెందు దాలి-
చిన ' శుచిర్వా ప్యశుచిర్వాపి ' యనఁగ
నెంగిలి ' యుచ్ఛిష్ట మితి నిశ్చిత 'మ్మ-
నంగను ' బిభ్రతో లింగ 'మ్మనంగఁ
దగ ' సదా వై లింగధారణ ' మ్మనఁగ
మొగి ' నకదాచి ద్విమోచయే' త్తనఁగ
నెఱిఁ ' దథైవ మమ సాన్నిధ్య ' మ్మనంగ
నుఱు ' నిమేషార్ధం వియోగేన ' యనఁగ
రమణ నీ లింగధారణ విశేషంబు
క్రమ మిది యంచు సాంగంబుగా నిట్లు
శ్రుతిగా వేదపురాణాగమ స్మృ-
తితిహాసాదుల నిటు ప్రస్తుతించి

ప్రసాదస్వీకార మహిమ

పండితేంద్రుఁడు దన ప్రశ్నలన్నియును

ఖండింప ఖండింప నుండఁజాలకయు
నన్నియు నవి యెట్టు లయ్యెఁబో యిట్లు
నన్న యీశ్వరుని ప్రసాదంబుఁ గొనఁగ
నిది యవైదికమార్గ మిది విపరీత
మిది గడు నుద్ధతి యిది ధర్మహాని
దా విరుద్ధము నిషిద్ధంబు ప్రసిద్ధ
మే వేదములఁ బురాణేతిహాసాగ
మాదుల విందుమే? మాద్యులు గలరె
కాదె? యెచ్చటనైనఁ గందుమే నిప్పుడు
నలి 'నసర్హ్వాం మమ నైవేద్య' మనఁగఁ
గలుగు నిత్యాదివాక్యంబులు వినరె?
యుడుగక భక్తి మదోద్రేకవృత్తిఁ
గుడిచిన నితరులు గుడుతురుగాక
వేదాఢ్యు లగు మహావిప్రవంశజులు
కాదరఁజేయుమే యట్లన్యు నేనిఁ
దగిలి ప్రాణాగ్నిహోత్రం బెట్లు నేయ
నగుఁ దకీయేష్టలింగార్పితాన్నంబు
నదియునుఁ గాక లింగార్పితశేష
మది పితృదేవతార్హంబె శ్రాద్ధములను?
నట్లాటఁ బంచయజ్ఞాదికర్మముల

నె ట్లర్హమగునయ్య యీశ్వరార్పితము?
గాన బ్రాహ్మణులకుఁ గాదు సేవింపఁ
దా నీశ్వరప్రసాదమని ¹గర్హింపఁ
బండితనుత పాదపద్మయుగుండు
వండితారాధ్యుండు భక్తివర్ధనుఁడు
సిర శుద్ధ సిద్ధ ప్రసిద్ధ ప్రసాద
పరమ తత్త్వోన్నతి వర్ణింపఁబూని
నలి 'సనర్హం మమ నైవేద్య' మనిన
పలుకున కర్థంబుఁ దెలుపంగఁ దలఁచి
చయ్యన 'నైవేద్య శబ్దేన కి మభి
ధియ్యతే' యనుచు నుద్దీపితప్రౌఢి
నైవేద్య శబ్దంబు నానార్థవాచి
గావున నది ముఖ్య గౌణార్థయుక్తి
నిదమిత్థ మని నిశ్చయింపంగలేక
యది యెట్లు మును రహస్యార్థంబు లెఱుఁగ
నవు? 'షడ్విధం తథా' యనఁగ నిర్మాల్య
మవుల నొక్కొక్కండ యాఱువిధమ్ము
లవి యెవ్వి యనిన దివ్యాగమోక్తమునఁ
దివిరి దేవస్వంబు దేవతాద్రవ్య

౧. గ్రహింప; వర్ణింప.

మును మఱి నైవేద్యమును నివేదింతు
నొనర ఖండద్రవ్యమును బహిఃక్షిప్త
మునునాఁగ షడ్విధముఁ జెప్పనొప్పు
నుతింప నిర్మాల్యవిధములలోన
మొగి దేవస్వమ్ము భూములు గ్రామములును
నొగి దేవతాద్రవ్య ముపకరణములు
ధనధాన్యవస్త్రగోధన భూషణములు
ననుపమ ధాత్రీధ్వజాది వస్తువులు
దివిరి 'సంకల్పితం దేవాయ' యనఁగఁ
దనరి తత్సంకల్పితంబులై మున్న
శివునకు ముందఱ చేసిన పదార్థములు
నని 'యన్నపానాది యత్సర్వ' మనఁగ
నెనయంగ 'నైవేద్య మితి కీర్తిత 'మ్మ-
నను శివోచ్ఛిష్టంబు నైవేద్య మిదియు
మతిఁజూడఁ 'ప్రసిద్ధనిర్మాల్య మనస్థా
మితికీర్తిత 'మ్మన నివి యనర్థములు
మానక ప్రసిద్ధనిర్మాల్యంబుఁ బొందు
నేనియు వానికి హీనరౌరవము
నవు 'నరకే కాల మక్షయ' మ్మనఁగ
భువి వెండియు శివోపభుక్తంబునైన

'అన్నపానాదికం యత్సర్వ' మనఁ బ్ర
సన్నోపభుక్తంబు సను నివేదితము
వయిపడి యదియు సద్భావార్థ మయ్యెఁ
గ్రియగొనఁ 'బ్రాణలింగే చరే' యనఁగ
నది 'రత్నలింగే స్వయంభువి' యనఁగఁ
దుది 'నచండోఽధికృతో భవే' త్తనఁగఁ
గలుగు నిత్యాది లింగంబులు దక్క-
నలి 'స్థాపితం విధినా లింగ' మనఁగ
వాయూరఁగా 'సురై ర్వా మునిభి ర్వ
రై' యనఁ 'ద్రివిధనిర్మాల్యే' యనంగ
నా యమర ముని గణాది ప్రతిష్ఠి
తాయతలింగమహాస్థానములను
గలుగు నీత్రివిధలింగముల నిర్మాల్య
మలరుఁ జండద్రవ్య మది యట్లుగాఁగ
మఱి పూర్వసంధ్యాసమర్చనవేళఁ
వఱిచిన నిర్మాల్య తతి 'బహిఃక్షిప్త'
మని యెన్నఁబరగు నీ యాఱింటిలోనఁ
జను నివేదితములు శరణార్థమయ్యె
నస్లాట నైవేద్య మది యనర్థంబు
నట్లునుఁగాక గౌణార్థ మూహింప

నదియు నట్టుల భవిష్యత్పురాణ ప్ర
ముదిత దివ్యాగమ మూలమై యాదిఁ
జను వ్యాస జైమిని సంవాదమునను
జననుతవ్యాసు నా జైమిని సూచి
నలి 'ననర్హం మమ నైవేద్య' మనఁగ
నలరు నీశ్వరుని వాక్యార్థ మెట్లనినఁ
దనరి 'యే వీరభద్ర విశపితా' యు
నను వీరభద్రగణశ్రేష్ఠు చేతి
శాపదగ్ధులకును నరి నన్యదేవ
తాపరులకు శివాత్మకదీక్ష లేని
యితరులకును శివు నితరదైవములఁ
బ్రతిఁ[౧]గొల్చు ఖలులకు భక్తిహీనులకు
నననేఁ 'తేషా మనర్హా మీశస్య'
యనఁ బ్రసాదచతుష్టయం బనర్హంబు
గాక భక్తులకు శ్రీకంఠుప్రసాద
మాకాంక్ష భోగించు టది యనర్హంబె?
యనెదు జైమినికి నీ యర్థంబు వ్యాసుఁ
డనురక్తిఁ జెప్పుచు నంతటఁబోక
నలి 'ననర్హం మమనైవేద్య' మనఁగ

---

౧. బోల్చు.

నిల నీశ్వరప్రసాదేతరం బెద్ది?
సకలవిశ్వపదార్థ జాలంబులెల్ల
సకలేశుమూర్తి ప్రసాదముల్ గావె?
యది యెట్టులనిన దివ్యాగమవేద
విదిత మీయర్థంబు వినుఁడు వెండియును
వీనుల కింపుగా 'విశ్వరూపాయ
వై నమో' యనఁగ 'విశ్వపతిభ్య' యనఁగ
'విశ్వతశ్చక్షుశ్చ విశ్వగర్భశ్చ'
'విశ్వరూపాయ' నా వేదాంతసూక్తి
వరుస 'యదేక మవ్యక్త' మనంగఁ
బరగి 'యనంతరూప'మ్మన, నంత
ననిచి 'విశ్వం పురాణ'మ్మన మీఁదఁ
జనఁ 'దమసఃపరస్తాదితి' యనఁగఁ
బెనఁగి 'తద్విశ్వరూపిణో' యన, వెండి
యును 'బరమేశ్వరా దుత్పన్న' యన మ
సలి 'షడ్రసోపేత షడ్విధాహార
జలపుష్పజాతాని సర్వాణి' యనఁగఁ
జన 'సభిదేవ ప్రసాదలబ్ధాని'
యన 'భవేయు' రనఁగ 'యస్మాత్త్వనంగ
'నపరమేశం కించి' దనఁగఁ దత్సూక్తి

విపులభాష్యంబు 'న విద్యతే' యనఁగ
లోలతఁదగిలి 'య ల్లోకేఽస్తి' యనఁగఁ
జాలి 'యోగ్యపదార్థ జాత' మ్మనంగ
భువిని వెండియు 'నుపభుజ్యతే' యనఁగఁ
దివిరి 'దేవేభ్యో హి దీయతే' యనఁగ
నైశ్వర్యగతి మీఁద 'యస్మా దనర్హ
మీశ్వరనైవేద్య మిత్యాది' యనఁగ
'వచనం సమర్థితం వ్యర్థ' మ్మనంగఁ
బ్రచురించి సూక్తి కర్థం బెట్టు లనిన
విశ్వరూపుఁడు పరమేశ్వరువలన
విశ్వంభరను సంభవించిన పత్ర
సములతోఁ గూడిన షడ్విధాహార
సముదయ జలపుష్ప జాతముల్ మును ని
పాదించి చూడఁ దత్పరమేశ్వర ప్ర
సాదలబ్ధముల, నిశ్చయ, మ[1]గాఁ
సహజ మించుక యైన శరభప్రసాద
రహితమై చను పదార్థంబు[2]లులేమి
యెనసి [3]లోకంబులం బెద్దగానియును

౧. గాక. ౨. దాలేమి. ౩. లోకములం దేదియునొకటి; లోకములయందేది యగ్గొయును.

జనుఁ ద[illegible]య పదార్థ జాతముల్ శ్రుతుల
ననుభవింపఁగ యోగ్య మైయుండు మున్న
అనుభవింపఁగ యోగ్య మై దేవతలకు
నర్పణార్హము లగు నటుగాన యాశ్వ
[1]రార్పితాన్నాదు లనర్హమన్ సూక్తి
కర్థంబు వ్యర్థంబు నాగమోక్తుల స
మర్థింపరాదు యథార్థంబు మఱియుఁ
దలఁప 'సంగా'త్తైనఁ దన్నిజాంగంబు
వలన 'నంగాత్సంభవసి' నాఁగఁ దండ్రి
యంగంబు సుతునంగ మై సంభవిలు న
నంగ 'నాత్మావై' యనఁగ శ్రుతిఁ 'బుత్ర
నామాసి' యనఁగ జనకుఁడు దాఁ బుత్ర
నామంబు దగఁ [2]బుట్టు [3]నా నాదిరుద్ర
మూర్తివలనను సముదితమై యష్ట
మూర్తుల్ చరాచరమునకు నిమిత్త
కారణోపాదాన కరణంబులగుచుఁ
దా రుండువారి యుత్పత్తి యెట్లనిన
మొదలి ఋగామ్నాయమున బ్రాహ్మణంబు
తుదిఖండలందు నదువుదురు ద్విజవ

---

౧. రాప్పణా. ౨. బుట్టె. ౩. తామాది.

రులుఁ 'నమో భగవతే రుద్రాయ' యన మొ
దలఁ బ్రణవానుబంధంబగు సూక్త
మున శ్రుతిభవు పదాంబుజములు [1]కెఱఁగు
చును జగదుత్పత్తి సూచించువేళ
విమలినమతి యజుర్వేదంబు నట్ల
రమణమయి బృహదారణ్యకోపనిషద
పురుషసూక్తమునఁ దత్పురుషమహత్త్వ
మరుదరుదనుచు వేదాఖ్యలు వొగడఁ
జెనసి యాది 'సహస్రశీరుషా పురుష'
యన 'సహస్రాక్ష స్సహస్రపా'త్తనఁగఁ
దుది 'సభూమిం విశ్వతో వృత్వా' యనఁగ
నది 'యత్యతిష్ఠ ద్దశాంగుల' మ్మనఁగ
నెనయంగ 'సమృతశ్శ్రీ స్త్వైశాన' యనఁగఁ
జను 'నుపనిషది పంచబ్రహ్మ' యన య
శమ్మారఁగాఁ 'బురుషం కృష్ణపింగ
ళ' మ్మన నిజలక్ష్య లక్షణోక్తముగ
వెలయఁ 'దత్పురుషాయ విద్మహే' యనఁగ
నలువొంద నంద '[2]ప్రాణ్ణ [3]పురుషాయ'
యన 'నుత్తమపురుషాయ' యన సామంబు

౧. కెజేఁగిచను. ౨. తేల్చిపలుకవలెను. ౩. పురుషేణ.

నరుదొండ మిన్నంది యా యజుర్వేద
పురుషుఁ డాదిపురుషుఁ బొగడుచుఁ బురుష
సూక్త మాఱవయది శుచి నాది [1]సర్గ
వ్యక్తంబుగాఁ జెప్పె నాది ఋక్సూక్తి
మీఁద 'స ఈక్షతే మే ను లోకాంశ్చ'
నాఁ దనరుచు నుమానాథుండు వేర్చి
నియమితాతీత ప్రళయగతభూత
చయ బీజసంచయ స్థానకారణము
లైన నిజాంగముల్ దాని రక్షింపఁ
దోన యయ్యష్టమూర్తులు పుట్టునంత్రు
అడరంగఁ 'జక్షుష ఆదిత్య' యన, మ
గుడ మీఁది శ్రుతులఁ 'జక్షోస్సూర్య' యనుచు
మతి 'మనసశ్చంద్రమా' యన మీఁది
శ్రుతి 'చంద్రమా మనసో జాత' యనఁ 'బ్ర
యతి 'ముఖాద్వావో౽గ్ని' యన మీఁది శ్రుతి ని
యతి 'ముఖాదింద్రశ్చ' యనఁగ 'నగ్నిశ్చ'
యనఁగఁ 'బద్భ్యాం భూమి' రన నందు గ్రింద
జనితమై 'శ్రోత్రాద్దిశా' యన మీఁది
శ్రుతియర్థ 'మితిదిశ శ్రోత్రా' యనంగ

---

౧. మార్గ; సృష్టి.

నతిరతి 'నాత్మాన మాత్మనో' యనఁగ
నాదిన 'రేతసి ఆపో' యనంగ
నాదటనట 'విరాడాపో' యనంగ
నాతతప్రీతి 'నాభ్యా' మన, మాన
కీతి 'నాసీ దంతరిక్ష' మ్మనంగ
నవిరళంబుగఁ దగ్నీమూర్తమూర్తులును
భవుని నానాంగసంభవమయ్యె నందు
హరునేత్రజుం డర్కుఁ డగుటఁ దదీయ
ఖరకరాంతర్భావగతుఁ డీశుఁ డగుటఁ
జనఁగ సూర్యాంశుఁ డనఁగ 'సూర్యోఽపి'
యనఁగ 'నీశ్వర ఏవ సోఽపి' యనంగ
దాని భాష్యంబు 'భూతానా' మనంగ
దానిమీఁదటఁ 'బదార్థానా' మనంగ
నిల 'రస మాకర్ష తీత్యర్థ' యనఁగఁ
దలఁపఁ బదార్థభూతప్రాణ రస వి
తాన మాకర్షింపఁ దపనుచేఁ బడుటఁ
బూని తత్సూర్యోపభుక్త శిష్టప్ర
సాదంబు సకల విశ్వపదార్థజాత
మాది నన్నంబు లని పాయఁ జనునే?
ధృతిఁ 'దండులై ర్జుహోతి' యన వెండియు వి

దితము 'లాజై స్జుహోతి' యనఁ జెలంగుఁ
గాన యిత్యాది వాక్యములు వ్యర్థములె?
పూని 'యిత్యాద వాక్యాని' యనంగ
దా నిటమీఁద 'వ్యర్థాని స్యు' రనఁగ
మూనక 'తండులాకీనా' మనంగ
ననం నిర్మాల్యత్వ మన వ్యాసభాష్య
వివిధ "సూక్త్యర్థంబు వినరె? వెండియును
మదనారిచేతస్సముదితాంబుజాల
మద 'జలరూపీ మహాదేవ' యనఁగ
నాతత దక్షిణాయన సూర్యకిరణ
జాత పయోదగృహీత విముక్త
జలములు శివపాదజలములు గావె?
యెలమిఁ 'దస్మేఘ గృహీత (ంజల) మపి'
యనఁగఁ ద 'యసూక్తావసానమున
నొనర 'శివస్య పాదోదక మేవ'
యనఁగ నయ్యర్థంబు నాయజుస్సూక్తిఁ
దనర 'నాపో వా ఇదం సర్వ' మన న
లరుచుఁ 'దస్మాత్సకలం జలమీశ
చరణాభిషిక్త ప్రసరిత నదీ ప్ర

౧. సూక్తంబులు.

వాహాస్వరూపమేవ' యనంగఁ దత్త్ర
వాహముల్ 'విశ్వవిశ్వంభరా' యనఁగ
విశ్వవిశ్వంభరాన్విత తీర్థజలము
శశ్వన్మహేశాంఘ్రి జలము¹లకావె?
యవియు విసర్జనీయములె? యట్లైనఁ
దివిరి 'తీర్థేస్నాతి తీర్థేహితేషు'
అనఁగఁ దాఁ 'బ్రవేశయన్' నాఁగ శ్రుతులు
వినరె? యంతియకాదు వెండియు నేదు
భవునాసికోద్గత ప్రాణసంజాతుఁ
డవు జగత్ప్రాణుండ హరుఁడొటఁ జేసె
నరి 'వాతరూపేణ శంభునా' యన న
లరి 'గృహీతపరిమళాని పుష్పాణి
పత్రాణి' యనఁ దత్ప్రభంజనోపహృత
పత్రపుష్పాదు లొప్పవె? యనర్హములె?
యదియ 'యోఽపాంపుష్పం' మనఁగఁ బుష్పము న
వేదించుఁడుఁ బ్రసాద విభవంబు లొందు
నను శ్రుతి వ్యర్థమే? యట్లునుఁగాక
మును మహేశమనస్సముద్భవంబైన
యాకళానిధికళలందు దేవత ల

౧. మగాదె.

నాకులమతి నజరామరు ల్గారె?
భువి 'శివనిర్మాల్య భూత' యనఁగ నె
నవి 'సుధాకరకరాసార ప్రసారి-
త సుధాభిషిక్త' నాఁ దవిలి ప్రీహ్యాదు
లసమాత్మునిర్మాల్య మవి యనర్హములె?
'ప్రవితత మాహేశ్వర ముఖ విని [1]శ్సృ
త-విఘసీభూతవేదై రాగమైశ్చ
శబ్దరూపైశ్చ' నా శబ్దంబు సర్వ
శబ్దముల్ శివుని ప్రసాదంబు లగుటఁ
బ్రాపింపఁ 'బరమేశ్వరముఖా' త్తనంగ
'సోఽపి నిర్గతశబ్దరూపశ్చ' యనఁగ
వడిఁ 'బ్రపంచోఽపి సర్వశ్చ' యనంగ
నడరంగ 'సర్వా ణ్యనర్హతా స్యా' త్త
నంగ శబ్దంబు లనర్హంబులని తొ
లంగవచ్చునె మెత్తెఱంగున మఱియు
'నాత్మాన మాత్మనో' యనఁ బరమాత్మ
యాత్మఁ బుట్టినయట్టి యాత్మ యేకాత్మ
[3] యయ్యొ 'నణో రణీయా న్మహతో మ
హీయా' ననంగఁ దదీయ సూక్తంబు

---

౧. స్వ. ౨. వికసీ. ౩. యయ్యా.

అంత 'నాత్మా గుహాయాం నిహితోఽస్య
జంతోః' యనఁగ సర్వజంతువులందు
చైతన్యరూపమై చను తదీయాత్మ
చేతఁ జరాచర భూతజాలంబు
చేతరించుటఁ జేసి శివుని ప్రసాద
చైతన్యవర్తులు జంతువు లగుట
నెవ్వ రొల్లనివార? లెవ్వి యనర్హ?
మివ్వేదవాక్యంబు[1] లెవ్వరేఁ జదివి
దూషింపఁదగునె? 'రుద్రోవా' యనంగ
'నేష య దగ్ని' నా నిట యజుస్సూక్తి
వినుపారఁ జెలఁగి 'యగ్నిర్నామ రుద్ర'
యన నగ్నినామాంకుఁ డగు రుద్రువలన
భంగిగా 'యత్సాకపరివర్తిత' మ్మ
నంగఁ 'దత్సర్వ' మ్మనంగ 'శివోప
భుక్త' మ్మన శివోపభుక్తముల్ గావె?
వ్యక్తిఁ బాకాదు 'లేవం స్యా' త్తనంగ
రతి దేవతోపహారము వైశ్వదేవ
హుతముఖప్రాణాగ్నిహోత్రంబు లతిథి
సంతర్పణంబునం జను కర్మములకు

౧. లెఱుఁగరే, చదివి.

నంతఁ బక్వాన్నాదు లవి యనర్హములె?
మున్న 'యత్తత్సర్వ మన్న' మ్మనంగ
నెన్న 'రుద్రోచ్ఛిష్ట మేవ' నా, మఱియుఁ
బరమేశ్వరవ్యాప్త పరమేశ్వరాత్త
పరమేశ్వరోచ్ఛిష్ట పదపదార్థములు
గలవె లోకంబులు? కావున మఱి స
కలములుఁ బాదోదకప్రసాదముల;
యచ్చోట శివప్రసాదాన్యంబు లెందుఁ
బుట్టవు, వేదోక్తి యట్టిద, యట్టి
వేదోక్తముగను నైవేద్యమన్ శబ్ద
మాదిగాఁగఁ 'బురతో న్యస్త' మనంగఁ
దలి 'దర్శనా త్స్వీకృత మ్మయా' యనఁగ
నలి 'రసాన్భక్తస్య' నా, దాని కనుగు
ణముగ 'జిహ్వాగ్రా' యనంగ 'నశ్నామి
కమలోద్భవా' యని స్కాందంబు మ్రోయ
భక్తహస్తన్యస్థు భక్తవాత్సల్యు
వ్యక్తిగాఁ బ్రాణాదివాయుస్వరూపుఁ
డగు పరమేశుఁ బ్రత్యర్థిభావమునఁ
దగిలి ప్రాణాగ్నిహోత్రము విత్త దేవ
తాతిథిసంతర్పణాదులఁ జేయఁ

బూతంబు వరమేశు భుక్తశేషంబు
గాన విప్రులకు లింగప్రసాదంబు
దానర్హమగు యథార్థం బెట్టులనిన
సకలవిశ్వపదార్థజాతంబు లెల్ల
సకలేశుమూర్తిప్రసాదంబ యేని
జనులెల్ల లింగప్రసాదులు కారె
యనరాదు శైవోక్తమగు నీక్ష లేమిఁ
జను 'మహేశ్వరకృతం సర్వ' మ్మనంగ
నెనయ 'నభక్తా మహేశ్వరే' యనఁగ
వినరే 'కృతఘ్నా భవిష్యంతి' యనఁగ
మును 'గృతఘ్నేఽపి న ముచ్యతే' యనఁగఁ
దన దేహ మలదూషిత ప్రదేశంబు
మనుజుఁ డెట్లనువొంద మనసున రోయు
మలహారుఁడును నట్ల మనసునరోయు
మల దేహి సండనిర్మాల్యంబు గొనిన
ధర 'మలదేహీ న ధారయే' త్తనఁగ
సరి 'నభోజ్యం శివశాసన' మ్మనఁగఁ
బరువడి 'లోభా న్న భక్షయే' త్తనఁగఁ
దరమిడి 'లోభా న్న ధారయే' త్తనఁగ
మలదేహులకు లోభమానసులకును

మలహరుశుద్ధ నిర్మాల్య ప్రభుక్తి
ధరను సంస్పర్శన దర్శన ముఖ్య
పరిలంఘున క్రియల్ పాపహేతువులు
నెఱి 'భక్షయే చ్ఛివనిర్మాల్య' మనఁగ
నెఱి 'ధారయే చ్ఛివనిర్మాల్య' మనఁగ
నెఱి 'నిర్మలత్వాచ్చ నిర్మాల్య' మనఁగ
గఱి 'నహో నైర్మల్య కారణ' మ్మనఁగ
ధృతిమతి గురుకృప దీక్షైకవిమల
మతులకు శివుని నిర్మాల్యోప భుక్తి
ధరణి సంస్పర్శన దర్శన ముఖ్య
భరితక్రియలు వీరభక్తి హేతువులు
గాని వారికిఁ గాదు గాక శ్రుత్యుక్తి
నైన భక్తుల కనర్హమె ప్రసాదంబు
దవిలి ప్రాణాగ్నిహోత్రం బాచరింప
శివు ప్రసాదంబు నిషిద్ధ మం టెట్టి
భంగి 'నిమం పశుం పశుపతే తే' య
నంగఁ దా 'నద్య బధ్నామి' యనంగఁ
దనరి 'యజ్ఞే సుకృతస్య మధ్యే' య
నను వెండియును 'సుమనస్యన్వ' నా మఱియు
'సుయజాయజామ' 'న జుష్ట' మ్మనంగ

రయమొందఁగా వ్యాకరణసూత్రయుక్తిఁ
దడయక 'జుష్ట'మన్ ధాత్వర్థ మరయ
వడి 'జుష ప్రీతిసేవనయో' రనంగ
వరుసఁ 'దత్సూక్తి దేవానా' మనంగ
నరయంగ 'నిదమస్తు హవ్య' మ్మనంగ
దివ్యయజ్ఞములందు దేవతాదులకు
హవ్యకవ్యంబుల కర్హమై యుండ
ధరణిఁ బ్రాణాగ్నిహోత్రక్రియాదులకు
హరభుక్తశేష మనర్హ మెట్లయ్యె
స్పృహఁ 'బరమేశ్వరప్రీత్యర్థ' మనుచు
రహితాగ్నులును నవిరహితాగ్నులును జ
నంగఁ 'బాణౌ కరణం కరిష్యే' య
నంగ 'నగ్నౌ కరణం కారయే' త్త
నను శ్రాద్ధవేళ నన్నంబుఁ బితౄ
కనురక్తి వడ్డింప కటమున్న కాదె
యాయవిచ్ఛిన్నాగ్ను లగ్నౌకరణ స
మాయత విశ్వేదేవావశిష్టము
ఘనీతి విచ్ఛిన్నాగ్ను లెల్లఁ బాణౌ క
రణహవిశ్శేష పరాన్న రాన్నము
మొదలవడ్డింతు రిష్టము హవిశ్శేష

ద్వితీయ ప్రకరణము

మఱి యిట్టులయ్యెఁ బ్రాణాహుతుల్ గాఁ సంగ
మున్న హవిశ్శేషమునకంటె హారుని
సన్నుతభక్తశేషము నిషిద్ధంబె?
నన్ని 'సోమోవై' యనంగ 'సౌమ్యం చ-
రు న్నిర్వపే' త్తన శ్రుతులందు వినరె?
సకలహవిశ్శేష చరుభక్షణాదు
లకును బ్రాణాహుతుల్ వలువనియట్లు
పొరిఁ బితృశేషాన్న భోజనాదులకు
వసఁ బ్రాణాహుతి వలువదో మఱియుఁ
ననదో బ్రహ్మణునకు శ్రాద్ధభోజనము
సనునో బ్రాహ్మణునకు శ్రాద్ధభోజనము
ప్రాణాహుతులు శ్రాద్ధపంక్తికి వలదో?
ప్రాణాహుతులు శ్రాద్ధ పంక్తికి వలెనో?
శ్రాద్ధంబులఁ గుడువఁ జనియెడు విప్రు
నిర్ధరఁ దమతమ యిండ్లదొప్పలను
గొంతకొంతయుఁ గూడఁగొనిపోయికొంద్రు
అంత దొప్పలన నయ్యజమాను లింట్ల
కొంగదిన వడ్డించుకొండ్రు ప్రాణాహు
తులకని యొకకొంత దొలఁగ నేకతమ
యటుగాక పితృదేవతార్పితాన్నంబు

నటు విధియించి ప్రాణాహుతుల్ గొండ్రు
యట్టని పిత్రుదేవతార్పితాన్నంబు
నెట్టు ప్రాణాహుతుల్ వెట్ట శ్రాద్ధముల
నెన విశ్వేదేవతార్పితాన్న
దాను ప్రాణాగ్నిహోత్రమున కానేని
వగవంగ బిత్రురూప వసుసమర్పణము
దగిలి ప్రాణాగ్నిహోత్రమున కానేని
నలి పితామహరుద్ర నామార్పితంబు
దంచద ప్రాణాగ్నిహోత్రమున కానేని
స్మృతి ప్రపితామహాదిత్యార్పితంబు
దతిని ప్రాణాగ్నిహోత్రమున కానేని
క్రమమున శ్రాద్ధరక్షకుడు విష్ణ్వర్పి
తమును ప్రాణాగ్నిహోత్రమున కానేని
శివప్రసాదంబు నిషిద్ధ మెట్లయ్యె
దనిలి ప్రాణాగ్నిహోత్రం బాచరింప
వ్యాసస్మృతియు వేదవచనత్రయుక్తి
భాసురంబగ 'యద్యభక్త' మ్మనియును
గరమర్థి 'ప్రథమ మాంగచ్ఛ' మ్మనియును
నరయ 'దధ్యోమిాయ' మనియును మ్రోయు
నదిగాక బోధాయ నానుమతోక్తి

యదియుఁ 'దద్ధ్యోహరాయ' మని యష్ట ప్రాయ
శ్రుతిమతిస్కాందశ్రుతసూక్తి పూర్వ
గతి 'యథా హరాయ కల్పితా' మ్మనఁగ
లీల నట్లునుఁగాక లింగపురాణ
మోలిన 'యత్ప్రభ్రష్ట కాలే' యనంగఁ
దెలిపి తా 'హరభుక్త శేషం దదాతి'
యన హరభుక్తశేషాన్నపానములు
దవిలి 'భక్త్యా పిత్రుదేవతానా' మ
న వినుఁడు పిత్రుదేవనివహంబులకుఁ దో
డంగి 'తేనైవ పుష్టై స్తృప్తై' ర
నంగఁ బ్రాహ్మ దర్పణము సమర్పింపఁ
బ్రాప్తే 'నాకల్పకోట్యాం పితరి సు
తృప్తి' నాఁ బిత్రుకోటి దృప్తిఁ బొందంగఁ
బాషండులకుఁగాక భ్రమల త్రిపిత్రు వి
శేషంబు హరున కిచ్చినవాఁడు సఫల
తఁ 'బిత్రుశేషంబు యో దద్యా' త్తనఁగ ర
హిఁ బితాళ్లకును రేత మిచ్చినవాఁడు
భంగిగాఁగ 'హరాయ పరమాత్మనే' య
నంగఁ 'రేతోంబుధా' యనఁ 'బితర స్తస్య'
యనఁ గ్లేశభాజనుం డగువాఁడు వోలు

తను 'భవంతి క్లేశ భాగినో' యనఁగ
దోషాత్ము లెఱుఁగ రేందును హరభక్త
శేషాన్నభుక్తి నిషిద్ధంబగాని
వదయునుంగాక మున్నా యజుర్వేద
మదియు 'రుద్రస్యాన్న మమృత' మ్మనఁగ
వ్యక్తంబుగాఁగ 'దేవాహై' యనంగ
'భోక్తుకామా' యన భూరి దేవతలును
పునరతి 'నేచాశ్చ కామయంతే' య
నను వేదపురుషులు నలిఁ బ్రసాదంబుఁ
బారిఁబారిఁ గామించి భోగింతురన వి
నరె భవిష్యత్పురాణ మెల్లఁ జెప్ప ?
వినఁ దేరుపాటుగా 'వీరభద్రస్తు'
అనఁ 'బ్రమథాదయో' యనఁ బ్రమథులును
నేఁగి మఱి 'యథా హరి స్సహస్రాక్ష'
నాఁ గమలజ రమానాథాదులైన
త్రిదశులు నెల్ల పఠించి 'పాశాసు
ర దశాననో' యన రాక్షసాగ్రులు ని
యతిఁ 'బాణశ్చ కణాదశ్చ' యన ని
యతిఁ 'కపిలో గౌతమాదయో' యనఁగ.

విదిత షష్ట్యర్థ విధులు 'వ్యాసోవ
పిం వార్య 'నా స్మృతికారకులును
వారితాఱించు కుర్వాదాగస్త్య
నారదముఖ మునివరుల్ సాధించు
..క కైలాసశ్రేష్ఠ ..గూర్చి
'యదర్థినా ... ' యన వీఁ
రైవ శ్రోత్రియ ... ' నాక
నైవ ... యను స్మృతిక
కారణంబునఁగ లింగ సాదరంబుఁ
గోఁడి గిరిగిరి రక్షించి భక్తి
వారు వైదికులో సవైదికులో వి
చారించి లింగప్రసాద దూరు
లపు 'వేదభారభరాక్రాంత' యన వ
గర 'సవైద బ్రాహ్మణగార్దభ' యన నె
గడి శ్రుతుల్ మోయక శాస్త్రలై మోవఁ
బడిన బ్రాహ్మణగార్దభంబు లకంటెఁ
గర్వచండాలురకంటె నామ్నాయ
నిర్వాణ మెఱుఁగంగ నేరరో యట్లు
దగు శ్రుతిమతము నాద్యస్వీకృతంబు

---

౧. షట్యర్థ, ౨. గాంస్థయి.

నగు ప్రసాదం బనర్హమె! శాపదగ్ధు
లకు నిదానీంతనులకు వేదవిముఖు
లకు ననర్హమె కాక లింగంబు నిల్లు
దొల్లింటిసురల నాద్యులం జెప్పనేల?
తెల్లంగ వార్వహ్నోద్దిష్టకాలము
నగునుగాదో వసురుద్రాదిత్యరూప
ముగ భువిం బుట్టిన మూండును పిండములు
మన్యము పిండంబు మగువల కెల్ల
విధ్యుక్తమై కొన విహితమై యునికి
తెలియఁ 'బత్నీం ప్రాశనీం' తనుమాటఁ
దలపోయ శ్రుతి విరుద్ధమె? ప్రసాదంబు
దలిలి శ్రీస్వాంతసూక్తంబును నల్ల
భువి 'మత్స్య పురాణ ప్రకార' యనఁగ
బడి 'నం పుర దక్షహవ్యవిభ్రాంత్యై' రనఁగ
మ్ముకు ప్రసాదం బ్రహ్మమేకా ప్రశ్రుతులు
నని పండితేంద్రుండు డీయర్థంబు గాద
వినుతసూత్రుండు జూడ వెంకటయుం దంచి
యంతం 'ద్వాదశత్రిభి' రన నదె 'రుద్ర
శంత మేభి' రను ఋక్సంహితోక్తికిని

౧. ప్రశుల.

దీక్షాప్రకరణము

జను వ్యాసజైమినిసంవాదజనిత
వినుత భాష్యార్థంబు నెరవెట్టు లనిన
'హే రుద్ర' యనుట దా నోరుద్ర యనుట
మూరంగఁ దా 'త్రాయా' యనుట మా చేత
ననుట, వెండియు 'నశీయ' యన 'భుక్త్వా' య
నను జను హృదయుక్త నలి నారగించి
చూదట 'దత్తైభి' రనియు 'దత్తైః' 'ప్ర
సాదత్తై' రనియుఁ బ్రసాదింపఁబడిన
శ్రుతి 'శం న మేభి' నా 'సుఖితమై' రనఁగ
నతిసుఖితమునకై యవ్యయామనఁగఁ
జనను 'సంసారస్య' యన 'భేషజేభి'
రన 'భేషజై' రన 'నౌషధై' రన వి
శేషించి సంసార చిరరోగమునకు
నౌషధంబులైన యూప్రసాదంబు
నేతగాఁ జేసి తత్స్వప్రీ సామార్ధి
ఖ్యాతి 'శతం హి మా' యనఁగ 'శతం స
మా' యనఁ దన జీవమానాంతముగ 'శ
తాయుః పురుష' యన నట్టి ప్రతిజ్ఞ
భంగిగాఁగ 'చిత్తం పరమశైవ' స్మ

౧. జైనట్టి: జైపట్టి. ౨. కృతి.

సంగఁ దా భక్తిజనరాజన నెల్ల
జగతిఁ బ్రదేశనిష్ఠాపరత్వ్ర
లగు శివసంబంధు లగు భక్తజనుఁ
కనుబాంధమై 'చాండాయణ్వ' నా వెంక
యును 'నాత్మనా సహ మోదతి' యనంగఁ
దనరి పెంకో నిరాకరి సాహసక్య
లను చేయుముచుచు నుల్లంసార్ద్ర
విలి 'యథాయ స్మస రెవ్వఁడే నిల్ల
మలువక నడచు 'సర్వ ద్వారి' యన 'స
హంకృతి వర్జితే' యనంగఁ దా పెల్ల
హంకృతిఁ బాపి 'వ్యాహ విగతపాప'
యనంగ విగతపాపుఁడై 'వ్యామో వా'య
నను భక్తి యుక్తుఁడైనను విశేషించి
పరమభవత్పాద భక్తుఁడై యుండ
సురుచిరంబుగ 'న విషూచీ' యనంగ
వసుధ 'మేధావీ భవతి' యన నంత
నసలార మేధావియై ప్రవర్తిల్లు
ననఁగఁ దత్సూక్తి భాష్యంబు చెప్పె మఱియుఁ
జను వ్యాసజైమినిసంవాదమునను

---

౧. గను 'విషూచీ'

వినుతింపఁ బడు యజుర్వేదాంత మగుచుఁ

దనరు [illegible] శ్రుతుల

ననుమతంబై యట్లు 'యచ్ఛాదయోశ్చ'

'మను రాజ... తా' యనఁ 'దదస్యామ

తిప' 'స' యనఁ '...తౌ' యనఁ జనిన

యా పరిభాసూత్ర వ్యాఖ్యార్థ మిట్లని

'హేప్సి...' యనఁగఁ దానోపేంద్ర యనుట

వారికి మఱియుఁ 'నవ...తా' వ

నంగఁ బూర్వార్థ మనంగ పెయొక్క

నంగతి లింగవ్యాహారోళలాదు

నగాని 'యో' యను మంత్ర 'తేస' నా నెద్ది

యేనియు నొకమంత్ర మిం దానిచేత

నవు 'భవంతం భవ ఆయజే' యనఁగఁ

దనిలి నిర్బూజించెదను, మీఁద 'య స్త్వ'

మనఁగ నేది నిమిత్త మనఁగఁ దత్సూక్తి

గనుఁగొన 'సర్వలోకానాం పితాపి'

యనఁగ లోకములు కెల్లను దండ్రివగుచు

నొనరుదుగాన 'తవోపభుక్త' మ్మ

నను మీర లారగించిన ప్రసాదంబు

ననయంబుఁ గుడుతు నే 'నశ్నామి' యనఁగఁ

‘దేవ’యనంగఁ దత్క్రియలుగాఁ జేసి
పూని ‘శంభో’యన భువి నెల్ల జనులు
కెఱుఁగఁబడఁగ వైషయికసుఖం బనఁగ
మఱియునంద ‘పరమాత్మా’ యన నంద
నెనయుఁ ‘ప్రాప్నోతి’ నా ‘విశ[illegible]’ యనఁగఁ
జనుటను విషయగోచరములు గాని
యీభంగిఁ జను పరమేశ్వర సమర
సీభావసుఖమునఁ [illegible]దమనుట
యాది ‘ధ[illegible]శాస్త్ర మశ్నంతి’ యనఁగ
నాకట బోధాయనార్థ మిట్లనిన
ఖ్యాతిగా ‘ధ[illegible]’ యనుట నా[illegible]
చేత ననుట మఱి ధాతు సూ[illegible]
బరగి ‘మా[illegible]’ యనఁగ
నరి ‘నాస్తి’ మనఁగ [illegible]కృత్యము[illegible]
బొనసఁ భ[illegible] [illegible]ర్థ[illegible]
నగుడుగా ‘నశ్నంతి’ యానఁ గుప్తరనుట
వెనుపొంద ‘[illegible] పీతా పిబంతి’
యనుశబ్దముఖ్యార్థ మారుద్రచేత
భావింప జలముఖ్య పానీయ సమితిఁ

౧. లుప్త.

ఘ్రాణింపఁబడినవి ఘ్రాణుదు మనుట
యనువొందఁ 'నాఘ్రాత' మనుట 'జిఘ్రంతి'
యనఁగ [1]ఘ్రాణాదులు నట్లు తా ననుట
సరసఁ బూర్వాపర సంఘటితార్థ
సరసకవ్యాహారసంగతిఁ దలఁప
ననయంబు చెన్నారే హారు ప్రసాదంబు
ననుభవింతురు దక్షిణాది సూక్తార్థ
సంగతి మఱియుఁ 'దస్మాద్బ్రాహ్మణా' య
నఁగ వారలు బ్రాహ్మణశ్రేష్ఠులగుటఁ
దలఁపఁ జను 'ప్రశాంతమనసో' యనఁగ
మఱి వారి యతిశాంతమానసులగుట
వారక మఱియు 'విద్వాంసః' యనంగ
వారలు బ్రహ్మనిష్ఠ విద్వాంసులు ననుట
'విస్తాంశ్యమైన' యా విఘ్నారిణాంగు
విస్తాంశ్యమనుటయా విఘ్నారిణార్థి
మీాక్షింపఁగా నంగ దితరాన్న మనుట
'భక్షయంతి' యనుట భక్షింతురనుట
యీగావిదితో క్తికి నగు 'విస్తాంశ్య
మేన నిషేవేద్య' నా వేలు కొనక

---

౧. ఘ్రాతవ్యాదులట్లు.

చెనపి విద్యాంశ్యంబ నెఱింతు మర్థి
ననుట వెండియుఁ బ్రదేశాంతరంబునను
శ్లాఘార్హమగు యజుస్సంహితఁ 'గ్రీస
పుంస్త్రో భవతి కేవలం' యనంగ
వికీర్ణ మదియట్ల 'విద్యాంగసేన
భక్తిర్యో' యనుచు జాతి... సూత్రా
...తిఁ శ్రోత్రి గాద 'ఛాంజీవతా' యనుచు వి
ష్ణుశర్మ 'సర్వేశ్యో ద్విజ' యనుచు సూత్రయుఁ
జాని మాధ్యందిన శాఖ 'విద్యాంగ
మేన' యంచును నట్ల గోర్పడి సూత్రాయ
రతి బృహతాలోక్య మను నాగము వి
యతి 'భూతభావస్యదానాశ్రయ' యనఁగ
నరిఁ 'గత్మనా మనసావా' యనఁగ
ధరఁ 'ప్రత్యేకం చారిత్రం శుభ' మ్మనఁగఁ
జదురొంద సీశాన సంహితాగమము
నద 'భాజ్యతే' యనునట్లు మూల ...
భైరవాగమము నేర్పడఁగ 'విద్యాల్య
ధారణా' యనుచు నుద్యత్ప్రతి సూత్రాయ
నసవేల సేయుఁ గాత్యాయన గృహ్య

---

౧. ష్టాష్ట్వలి.

మును దినచర్య విప్రులకు విధింపఁ
బడి 'నమో రుద్రాయ పథిషదే' యనుచుఁ
నడచు పథం బర్చణము చేసి మఱియు
వడి 'నమో రుద్రాయ వనసదే' యనుచుఁ
దడయక యర్చించి తఱియు వనంబు
లగు 'నమో రుద్రాయ' యనుచు నర్చించి
తెగిచొచ్చు 'నప్సుషదే' యన నీరు
నరఁ 'దన్నా' స్తైన 'యత్కించన' యన
వారక 'కర్మ కుర్వన్ స్యా' త్తైనంగ
రూఢి 'సర్వం నమో రుద్రాయ' యనంగఁ
గూడంగ 'నిత్యేవ కుర్యా' త్తైనంగ
నర్చించి సర్వక్రియలు నొందునట్లు
చేర్పెలర్చఁగ ధర సూత్రములు
అనుదినోన్నిద్ర నిద్రాభ్యంతరమున
దినచర్య యట్ల వర్తింపఁగవలయు
ననుమతి 'యా యా క్రియా విధాతవ్య'
యనుచు వాక్యాలంబునం దట్లు మ్రోయ
మఱియును గౌతమామ్నాయంబునందు
నెఱఁ 'ద్విగుప్తాస్త్రే మశ్నీయా' త్తనంగఁ

౧. గౌ. సా; ఘనతిరా.

దనరుఁ దత్పూక్తి కర్థంబు దానెట్టు
లనఁదగుఁ 'ద్రిగుణిత యస్త్రిగోశ్డ్గ'
యనఁగఁ దద్గోశ్డ్గ నుదయు వ్యాకరణ
జనితధాతు ప్రోక్త సంఘట్టనమున
నరిఁ జగురింద్రియస్వర్గ శ్వాది
వరనామములయందు వర్తింపునందు
ననుపమ ప్రకరణార్థౌచిత్యములను
జనుటఁ దానల్గు 'గోశ్డ్గ చ
రుచ్యతే' యనఁ దత్ప్రయోగ పదాక్ష
రచ్యుతి గామిని రసికుల ల్లొప్పె
వనఁగఁ 'ద్విస్రో గావ' యను సమాసంబు
ననఁగ నప్పిందటఁ "జ్ఞానాయ యస్య'
యన 'నహా త్రిగు' రన నా త్రిగుణశృద్ధ
జనిత పూర్వాపర సంఘట్టనలఁ 'ద్ర
యంబక ఇత్యర్థ' యనఁగ సందోగ
ణంబు లింపెసరఁ 'దేవ ప్సాత' మన న
భంగ ధాతువునంద 'ప్సా భక్షణే' య
నంగ 'నప్సాధాతు' రనఁగఁ దత్సంధి
నినుపార 'గర్మణే నిష్ణాత' మనఁగ

---

౧. జక్షుషీ.

నినుపారఁ గర్మంబ నిష్ఠాంతయుక్తి
దాన 'ప్రాశం భక్షితం' మనఁ 'త్ర్యంబ
కేన భక్షితం' మనం గ్రియఁ బ్రసాదం బ
నంగ 'నశ్నీయా' త్తైనఁగఁ దత్ప్రసాద
మంగీకరింపంగ నర్హమైయుండు
ననయంబుఁ 'బాష్ప శివానర్పిత' ష్ట
నముఁ 'దదేనో భుంక్ష్వ' యనునట్లు మఱి 'క్రి
మిం భుంక్ష్వ' యనఁగ 'మాంసంభుంక్ష్వ' యన 'న
సుంభుంక్ష్వ' యన 'సధోగచ్ఛ'నా మఱి 'య
ధోగచ్ఛ' యను వీప్స దుదియుగా భాష్య
మాగమార్థంబుల నట్లనుష్ఠించు
నెడ శంభు నవధాన హీనమై తాన
కుడుచుట దింట ద్రాగుట యాద దాని
రంతరంబును 'శ్వమాంసాస్థిమూత్రంచ
భుంక్తే' యన శ్వమాంసములు గొంట 'ఖాద
తి' యనంగ నెమ్ములు దింటయుఁ 'బిబతి
చ' యన మూత్రము ద్రాగుటయు నని చెప్పఁ
గాన విప్రులకు లింగప్రసాదంబు
దానర్హమింక నుదాసీన వచన
ములు నఖిలపురాణములు నాగమములు

దంచ శివార్పితేతర మిల్లు సాంగ
దుష్టంబు 'బహ్వాపి స్తోకమేవాపి
శిష్టమన్నం విమిశ్రితం' బను గాన
బలిమి శివం విస్ఫురి భక్తమును
నంబరు గాఁక దశయూర్ధ్వ మిల్లని
ఫల పత్ర శాకాన్న పానాదు లోలి
నలి 'మనఃపూర్వ్యాతు నైవేద్య' మనఁగ
భువి 'నయనానంద మాలిన' మ్మనఁగ
నవి[1] మనంబార గన్నార శివార్థ
మతి నవాత్మ నర్థమతి నొక్కమాటు
రతిగూడ వడ్డించి ప్రాణలింగార్ప
ణము నేసి సావధానముగఁ బ్రసాద
మమరినమతిఁ గొను టాది మార్గంబు
దపబడి యెఱుగాక శత్రుసాదము
గుడుగుడు వో ఘనమైనఁ గొంపుకైనఁ
శిష్టాన్నమింద మిశ్రమయ్యె నేని
దుష్ట మనర్పితోద్దిష్టము గాన
కుడువఁ జిక్కిన కాయగూర లన్నము
వడఁగక మఱిమీఁద వడ్డించుకొనిన

౧. మనంబారంగ నన.

క్రియఁ 'దదేవోన్నత కిల్బిష' మ్మనఁగ
రయమునఁ గూలు నరకవార్ధి ననుట
మిశ్రితశ్రుతిమత స్మృతిపురాణోక్తి
విశ్రుతశ్రీవాయవీయసూక్తంబు
దనరారుచు 'నివేదితం చ దేవాయ'
యనియుఁ 'దచ్ఛేషంచ' యనియును జెప్పఁ
దివిరి 'జుష్టంచ తచ్ఛేషాన్న' మనిన
నవి పూర్ణమయ్యె సిద్ధాంతపక్షములు
అవిమిశ్రితప్రసాదైకసేవనము
వివిధవేదాగమ విహితమార్గంబు
దలపోయ వాథూల తంత్రాగమంబు
నిల 'నసమర్ప్య య దీక్షాయ' యనుచు
ధర 'వస్తు కించి త్కదాచన' యనియుఁ
వారిఁ 'గదాచి న్నైవ భుంజీత' యనియుఁ
బాయక మఱి 'శివభక్తిపరో న
రో' యని వెండియు మ్రోయంగ మఱియు
భువి 'నుపభోగాయ పురతో' యనంగ
నవియును 'దత్త్వ త్సమర్ప్య దేవాయ'
యన 'స్వేష్టలింగస్య యద్దత్త' మనఁగఁ
జని 'చరుకం త న్న సంశయో' యనఁగ

నెనయుంగఁ ‘దత్త్వాశయే’త్తన దీని
కనుకూలముగఁ బ్రదేశాంతరసూక్తి
సంచితవాయవ్యసంహితఁ ‘దత్స్వ
యంచ భుంజీత’ నా నాప్రసాదంబు
ప్రాశించునది ‘స్వయం ప్రాజ్ఞ’ యనంగఁ
బ్రాశింపనొల్లక పరుల కిచ్చినను
నాద్యోక్తియంద ‘నాన్యస్మైన’ యను ‘న
దద్యా’ త్తనఁగ మఱి ధర గోజలాదు
లందిడి నరకాగ్ని లందుదు రిత్తు
దిం దా ‘న గోజలాదిభ్యో’ యనంగ
రమణ ‘దద్యాచ్చే న్నరక’ మన నదియ
క్రమముఁ గేవలము లింగప్రసాదులకుఁ
దమతమ లింగార్పితప్రసాదంబు
దమక యర్హము యథార్థంబట్లుఁ గాక
శ్రోత యింద్రుండు వ్యాఖ్యాత నారదుఁడు
భూతిగా హరివంశమున విముక్తి ప్ర
మోదైక కారణంబు ‘గదాచి ద్దీశ
పాదాంబు నిర్మాల్య పరిమిళితో’య
నంగ మిళితశివా నాథాంఘ్రిసలిల
మంగళనిర్మాల్య మారుతం బొక్క—

నొడఁ 'బవనః పన్నగేశేన' యన నె
గడి 'నిపీతః పుణ్యకారిణా' యనఁగ
మరగ మొక్కండు పుణ్యోపేతుఁ డయ్యె
సరిఁ ద్రావి 'విశ్వవిశ్వంభరా భార'
యన 'ధురీణత్వ మవాప్యతే' యనఁగఁ
దనరు విశ్వంభరా ధౌరేయతయును
వరుస 'భోగీశ్వరత్వ మచల' మ్మనఁగ
ధర 'నీశభూషణతాం' మన నప్పు
డహిపాలనత్వంబు నచలితత్వంబు
బహువిధపార్వతీపతిభూషణత్వ
మార్వి వెండియును దదుక్తిమధ్యమున
'సర్వజ్ఞతా చ సంజాత దేవేంద్ర
న హి సంశయో' యనన్ సర్వజ్ఞతయును
సహజంబు వడసె నిస్సంశయం 'బింద్ర
చ ననంద సాక్షా త్ప్రసాదభోగేన'
యన మఱి 'భక్తోఽయ'మన 'లభతే ఫ
ల'మ్మన శివుకేవలప్రసాదము ము
దమ్మునఁ గుడుచు ఫలమ్ము 'దదాత్తు'
మన 'న హి మే శక్తి' రన 'న గిరో' య
న 'న గిరాంపతయే' యనఁగ నాకెఱుంగ

వాక్యుల కెఱుఁగఁ దద్వ్యాకృతి కెఱుఁగ
నొక్కింత శక్తిలే దొండేమి మఱియుఁ
గృతిఁ 'దేన జానంతి కిం నరా' యనఁగ
నితరుల్ ప్రసాదమహిమ నెఱుంగుదురె?
యనుచుఁ దదీయ మహాప్రసాదంబు
ఘనత నారదుఁడు ప్రకాశించె నిట్టు
లాది విష్ణుపురాణ మటు, హరివంశ
మాదటఁ జెప్పె నాఁ డటె నారదుండు
నాగమోక్తంబట యదియును ముక్తి
చేగమై గరిగొన్న శివప్రసాదంబు
మహిమఁ బ్రత్యక్ష ప్రమాణమై యిట్లు
విహితమై యుండంగ నేటికిఁ గడులేం?
కృతిఁ 'దేన జానంతి కిం నరా' యనఁగ
నితరుల్ ప్రసాదమహిమ నెఱుంగుదురె?
తామసులగు శాస్త్రదగ్ధ విప్రులకు
సామాన్యులకుఁ గర్మ చండాలురకును
శ్రీమత్ప్రసాద ప్రసిద్ధ మహత్త్వ
మేమనఁగావచ్చు నేల చేకురు శి
వప్రసన్నుల కశివప్రసాదము? శి

౧. పసేల.

వ ప్రసాదస్తు శివప్రసాదాత్త
సంగ లింగప్రసాదాంగీకరణ సు
సంగత లింగ ప్రసాదుల మహిమ
కరముఁ 'ప్రసాదయుక్తానా' మనంగ
నరయ 'నాజ్ఞామైవ' యన నొప్పుఁ దద్వి
ధము 'వాంసవః పర్వతా'యనఁ బర్వ
తమగుఁ బాంసువు; పర్వతము వాంసు వగును;
అదియునుగాక దివ్యాగమ మూల
విదితేతిహాసముల్ వినరె యెట్లనిన

ఘంటాకర్ణుని కథ

శ్రీకంఠమూర్తి ఘంటాకర్ణుఁ డన ని
రాకులకీర్తి దిగంతరాళుండు
మణి విష్టలింగ నిర్మాల్య పుష్పాను
గత మకరంద మాకర్షింప సూర్య!
యగునె తాల్పఁగ భవదంగీకృతంబు
లగు శివనిర్మాల్య మణురేణు మారు
తానల చంద్రసూర్యాతపాంబువుల
చే నుపహతమగు శివప్రసాదంబు
భోగింతురే భక్త పుంగవు లీశ్వ
రాగమంబుల 'నవర్థాంచైవ' యనఁగఁ

జను నాత్మలింగ ప్రసాదపుష్పములు
గనుగొన ముట్ట నాకర్షింప నెట్లు
వచ్చునె నీకు దివాకర! నీవు
గ్రచ్చరఁ గుష్ఠరోగంబునఁ బొందు
మనుచు ఘంటాకర్ణుఁ డారవితోడఁ
గనలి యమోఘంబుగా శపియింప
నడరెఁ గుష్ఠవ్యాధి యాగమోక్తముగ
నుడువ 'మార్తాండ భానో కుష్ఠ' యనుచు
నంత సూర్యుఁడు భయాక్రాంత దురంత
సంతాపమునఁ జిక్కి చాఁగిలి మ్రొక్కి
'కల దపరాధంబు కావవే పృథివిఁ
గల పదార్థంబు లాకర్షించునట్లు
మెఱుఁగ కాకర్షించి యీశాపశిఖికి
గుఱినైతి నెసయు దిక్కును నీవ మఱియు
నా కన్యథా శరణం బొండు లేదు
నీకాని రక్షింపు శిక్షింపు' మనుచు
వెండియు ధరణిఁ మార్తాండుఁడు మ్రొక్కి
యుండ ఘంటాకర్ణుఁ డురుదయఁ జూచి
'యాదిమనోహరుం డను గణనాథు
పాదోదకములచేఁ బడయు నీమేను'

దీక్షాప్రకరణము

నావుఁడు భానుండు నలి మనోహరుని
భావించి ప్రార్థించి పాదోదకములు
వడసి శరీరంబు వడసెఁ గావునను
సడిఁసన్న లింగప్రసాదులు భువిని
ననమశాపానుగ్రహ సమర్థు లఘు ని
రసనులు త్రిభువనారాధ్యులు మఱియు

భిక్షునికథ

నొక్క మునికుమారుఁ డుడుగని భీతి
పెక్కువ నెక్కొన భీతుం డనంగఁ
గడఁకమై నెవ్వరేఁ గదియనే తేరఁ
బొడగని బిట్టువాపోవుచు నుండ
నక్కజపడి తండ్రి యాత్మజుఁ జూచి
'మిక్కుటంబగు తొలి మేనిదుష్కర్మ
ఫలమిది మఱియొంటఁ బాయ దేభంగి
మలహారు సద్భక్తి మహిమన కాని'
యని పరమాహేశ్వరాచారదీక్ష
నినుపార లింగసన్నిహితుఁ గావింప
నాభీతి యడఁగి మహావీరభక్తిఁ
లోభంబునం దతిలోకుఁడై యిట్లు

౧. సను. ౨. మిక్కు.,

లింగ¹ప్రసాదైక లీలావధాన
సంగతి నిరవధిసౌఖ్యసమృద్ధి
సతతంబువొదలఁ బ్రసాద ప్రసూన
ధృతశిరోభాగుఁడై ధృతిఁ బ్రవర్తింప
నతనిఁ బ్రసాదనిష్ఠానవరత ని
యతి పెంపు పరీక్షింప హరుఁడు దలంచి
యొక్క ప్రసాద పుష్పోదరంబునను
గ్రక్కున నొక కీటకంబుఁ గల్పింపఁ
గనుఁగొని యదియు లింగప్రసాదంబ
యని శిరంబునఁ దాల్ప నంతకంతకును
బొదలుచు నత్తలపునుకయుఁ దక్క
మెదడును రక్తంబు మేని చర్మంబు
నెమ్ములుఁ దక్క మున్నిడి తొల్చితొల్చి
క్రమ్మన భక్షింపఁగా లెక్కగొనక
యతులప్రసాద నిష్ఠాంచిత వ్రత ని
యతిఁ జలింపకయున్న నభవుండు 'నీకు
మెచ్చితి నిచ్చితి మృత్యుత్వ' మనుఁడు
'నొచ్చెల్ల! నాకిది యోగ్యమే జియ్య!
హింసకు నోర్తునే యిందుకలావ

---

౧. ప్రసాదావలీలానుభావ; ప్రసాద విలీనావధాన.

తండ్రి! యిక్కర్మంబు ధర్మమే తలఁప?'
ననుడు 'మదీయార్పితావధానాభి
జనప్రసిద్ధి ప్రసాదమై పరగు
నిర్మాల్యనిష్ఠైక నిరతుండు నుభయ
కర్మాపహారుఁడు నిక్కంబ ట్లుఁగాక
నెఱియుఁ 'గిమర్థా' యనియు నాగమోక్తి
నెఱయఁ గర్మార్థంబనియు మ్రోయుఁగాన
నన్నుఁదలంగ ప్రసాదివి నిన్నుఁ
బున్నెంబుఁ బాపంబుఁ బొంద వెట్లనిన
వసుధచేఁ గొన్ని జీవంబులు ప్రబలు
వసుధచేఁ గొన్ని జీవంబులు మడియు
జలములచేఁ గొన్ని జంతువుల్ ప్రబలు
జలములచేఁ గొన్ని జంతువుల్ మడియు
శ్వసనునిచేఁ గొన్ని జంతువుల్ ప్రబలు
శ్వసనునిచేఁ గొన్ని జంతువుల్ మడియు
నందుఁ బృథివ్యాదు లైనభూతములు
వొందునే యయ్యయి పుణ్యపాపముల
నిందు మదీయ మహీయప్రసాది
వొందునే యెట్లును బుణ్యపాపములు?
సత్య మిట్టిది' యని శంభుండు దెలిపి

మృత్యుత్వ మొనఁగె నామృత్యుదేవతకు
నటుగాక యుభయకర్త్రాతిక్రముండు
స్ఫుటతరలింగ విశుద్ధ ప్రసాది

దూర్వాసుని కథ

దూర్వాసుఁ డపరరుద్రుండు మునీంద్ర
సార్వభౌముఁడు 'శైవసహిత ప్రసాద
సేవనాయత్తన లింగదేవ ప్రసాద
సేవాన్వితుఁడు క్రోధ సిక్తతపోని
యతుఁడు స్వైరవిహార రతుఁడు విజ్ఞాన
యుతుఁడు ద్వారావతి కొక్కనాఁ డరుగఁ
గృష్ణుండుఁ దాను రుక్మిణియు సంభ్రమత
నుష్ణీషమును గుచయుగముఁ బైకొంగు
నటయిటఁ దూల సాష్టాంగులై మ్రొక్కి
పటుతరాభ్యాగత ప్రతిపత్తిఁ జలిపి
పాయసాహారం బాహారంబుగను స
మాయతభక్తి పెంపార వడ్డింప
నమ్మునీశ్వరుఁ డీశ్వరార్పణ సేసి
సమ్మదలీల ప్రసాదభోగంబు
గావించి తత్ప్రసాదావశిష్టంబు

౧. బుపాహారముగ.

'గోవింద! కడుపారఁగుడిచి చిక్కినది
వ్రాసికో సర్వాంగములనంచు నొసఁగ
నానక్తిఁ గుడిచి భుక్తావశిష్టంబు
నతికాళ్లఁదక్క సర్వాంగంబులందు
నెఱిఁబూసికొనుటయు 'నీ విదియేమి
యతికాళ్లఁ బూయవై తచ్చోట నీకు
నెఱినుగా నొకబోయ నిశితబాణోప
హతి మరణంబు నీ కయ్యెడ' ననుచు
నతికుపితాత్ముఁడై యతని శపింప
మృతిఁబొందెఁ గృష్ణుండు మృడుప్రసాదుల ని
రతిశయమహిమ యేమనిచెప్ప మఱియు

సుకేశకథ

మును వామనపురాణమున నితిహాస
వినుతకథాయుక్తి వినుతింప నొప్ప
శీలవంతుండు ప్రసిద్ధ ప్రసాది
శాలిభక్షుఁడు సుకేశుండను గణము
సర్వాంగలింగ ప్రసాదోపభోగి
సర్వప్రసాద ప్రసాది గావునను
భూతపంచకగుణంబులు దదంశములు

౧. శేషంబు. ౨. అన్ని ప్రతులలోను 'వ్రాసు' అని ఉన్నది.

భూతపంచకమునఁ బుట్టి ద్రవ్యమ్ము
లవిమిశ్రిత ప్రసాదైకవర్తనులు
భవుని కర్పించుకోఁ బాత్రోఁ దానిట్లు
వారున కేవలయు బాహ్యాభ్యాంతరములఁ
బరగు రూపానిరూప ప్రవ్యక్తతులు
నగు స్వరూపము లుభయార్పణార్హంబు
లగు నిరూపంబు లేకార్పణార్హములు
గల్పితి ఖండితాఖండితస్థితి న
నల్పాల్పరూపంబు లగువానిలోనఁ
దేరాదు మనము నేతికి మనంబునకు
నీరాదు వెన్నెల లెండలెట్లనిన
నొందు ఖండితరూప మోషధిప్రభృతి
యందు దఖండితరూప మవనీతలంబు
గలయనీరాని యూకయు మెట్టరాని
కలితరూపిత తదఖండితస్థితిఁ
దొడరి ప్రసాద పాదుకములు మెట్టి
వడిఁ జరించుపగిది వర్తింపఁ గాదు;
ఖండితాఖండితాకారముల్ గాన
వెండిజలంబులు వ్రేగయ్యె వాని
వలన వర్షాంబుప్రవాహోదకాదు

లిలఁ దక్కనిచ్చిన [1]ళ్లఁ బొందరాదు;
ఖండించి లింగసంస్కారంబు సేసి
మండు దీపాగ్నుల మాడ్కి నీరాదు
అచ్చుగాఁ దద్విషయంబగు వాయు
విచ్చి పొంచెడుమాడ్కి నివి పొందరాదు;
అవకాశ మర్పించి యంబరాంతరము
దవిలి పొంచెడుమాడ్కిఁ దాఁ బొందరాదు
జలదభూరుహాగ్రహచ్ఛాయాదు లిచ్చు
పొలుపున నర్పించి పొందనీరాదు
గంధాదులట్ల యకామ కృతంబు
నంఫిల్లి దంతర్విషయములు గామి
విషయపంచకములో నివరింప నాల్గు
విషయంబు లాంతరవిషయంబు లొక్క
విషయంబు దా బాహ్యవిషయ మాస్పర్శ
విషయసుఖం బాత్మవిషయంబుగాన
స్పర్శనద్రవ్యంబు బాహ్యంబుఁ బొంద
స్పర్శనసుఖ మాత్మఁ బ్రాపించుఁగాన
పరిమితంబైన రూపంబులభాతి
నరసి యంగముచేత నర్పింపరాదు

౧ ట్లిల: ౣ.

మఱి నిరూపములట్ల మనసు చేతులకు
వెఱవ కీరాదు దృగ్విషయముల్ గామి
బెరయరా దెట్లు నర్పింపరా దొక్క
వెరవున నర్పింప వెరవయ్యెనేని
బరదైవకిరణ సంస్పర్శనార్పణము
ధరణి దుర్గంధార్పితం బట్లమైన
మఱి యకారణము దా మర్త్యులకెల్ల
ధృతి 'న త ధాలింగ్యతే పతి' యనుట
చాలదే మును మానసం బర్పితంబ
యోలి బాహ్యమన నీకున్న నేమనిన
నగు నిరూపములు దానై పొందుచోటఁ
దగు మనంబున నర్పితము సేయుఁగాన
మును దాన యర్పించి ముట్టురూపములు
మనమున నెట్లు సమర్పింపఁగూడు
నే? 'గవాం సర్పిః శరీరస్థ' మనఁగ
నాగమోక్తమె మానసార్పణం బరయ?
ధర 'నకరోతి హితం స్వాషు' అనఁగ
పాఱుఁడు హితంబు సేయఁగనేరఁ డెట్లుఁ
గావున శుద్ధ సూక్ష్మప్రసాదులకు
నేవెంటఁ బొందరా దెండవెన్నెలల

ననుచు నాదిత్యచంద్రాగ్నిసద్ద్యుతులు
దనుబొందనీని నిత్యవ్రతనియతి
మందరభూధర సుందర సుకర
కందరాంతర్బిల మందిరుం డగుచు
నాస్థఁ దనీయసీమాలంఘన ప్ర
తస్థితి భక్తులుఁ దాను వర్తింప
నారదుం డొక్కనాఁ డేఁగుదేర
ద్వారపాలురు దను వారింప మగుడి
యినలోకమున కడ్డ యేఁగి 'భాస్కరుఁడ!
విను, సుకేశుండను వెసగుభక్తుండు
మందరభూధర సుందరసుకర
కందరాంతర్బిల మందిరంబునను
నినుజూడరాదంచు నీకిరణములు
దను బొందనీనంచు ధర నున్నవాఁడు;
అనిమిషశ్రేష్ఠుండ వైయుండి యొక్క
మనుజుచే నిట్లవమానతఁ బొంది
¹బ్రదికెదు బ్రదుకుదాఁ ²బదటికే' యనుచు
మది సిగ్గి సూర్యుఁ 'డ' మందరాచలము
వటపటప్రక్కలై పడఁగాసి యతనిఁ

౧. బ్రదుకేటిబ్రదుకు. ౨. బ్రదుకేటి కనుచు.

జిటచిట ప్రేల్చెద శీఘ్రింబ చూడు
మా మునీశ్వర!' యంచు నాత్మసహస్ర
ధామ సంజనిత నిదాఘాగ్ని శిఖల
నాయద్రిఁ గాల్ప 'హా' యనక 'నమో భ
వాయ రుద్రాయ శివాయ' యక్షరవము
సనఁజన నొత్తిలి సంస్తుతింపఁగను
విని రుద్రుఁ డతికోప వివశాత్ముఁ డగుచుఁ
దప్పక చూచుచుఁ దరణియు ధరణి
దొప్పనఁబడి శివస్తుతులు సేయుచును
'గావవే భక్తయోగక్షేమయుక్త!
కావవే కారుణ్య కలితాత్మ!' యనుచు
వసుధపై వేమాఱ్లు వంగొని మ్రొక్క
నసమాక్షుఁ డాభవనాత్ము వీక్షించి
'చిద్భరితాత్ముండు శ్రీసంపన్న
లద్భుత చారిత్రు లాశరణంశరణు
లనఘులు నిత్యలింగార్చనా నిరతు
లనఘ మాభక్తుల కపకారివైతి;
ఘనుని ఘంటాకర్ణు గణనాథు లెక్క
గొనని నీ తనువునఁ గుష్ఠవ్యాపించు;
నాద మనోహరుం డను గణనాథు

పాదోదకములు పైఁ బడసిన విధము
నొండేఁటికిని దక్షునూఁదినకతనఁ
బందులు వోనాడి పథము వోనాడి
పన్నుగా మును [1]శిలా [భావాంగుళి యను
విన్నున] నీ పదివ్రేళ్ల నఖ బూన్చి
యడర నీ పదివ్రేళ్లు నాది నీపదము
పడసినవిధము నప్పుడ మఱచితివో
కలహాభోజను ముని కష్టు నారదుని
పలుకులు నినుఁ బదభ్రష్టుఁ గావించె
నెడసేయ కింక నీ విప్పుడ పొమ్ము
వడి డోల్లిడోల్లి శ్రీవారణాసికిని
రమణ బాలార్కేశ్వరం బను నచటఁ
గ్రమమొంద నొక్క లింగముఁ బ్రతిష్ఠించి
పడయుము నీసూర్యపదము' నావుడును
‘వడి డోల్లిడోల్లి శ్రీవారణాసికిని
బోయి బాలార్కేశు భువిఁ బ్రతిష్ఠించి

౧. "శిలాభావాంగులీ రాజ్ఞ్యే స్థానే మే స్యాంగులీ ర్దళే, సమర్ప్యైలభథాస్త్రాశ్చ స్వపదం కిన్ను విస్మృతమ్" అని సంస్కృతానువాదము. ‘శివభావాంగు నింద; శివభావాంగుఁడలని; శివభావాంగు లింద; శివభావాంగుళీయు;’ అన్ని, ‘విన్నాగ’, ‘వెన్నాగ’ అనిన్ని వ్రాతప్రతుల పాఠములు. ఇవేవిన్ని కుదుర లేదు.

యాయతభక్తి సూర్యత్వంబు వడసె
గాన విశుద్ధలింగప్రసాదుల యి
నూన మహత్త్వంబు నలియింపఁ దరమె?'
యనుచుఁ బండితమల్లికార్జునుఁ డాదిఁ
జను శుద్ధలింగప్రసాదుల మహిమ
యును బ్రసాదమహత్త్వమును జెప్ప విప్ర
జనులు గీర్తించుచుఁ జని రంత నిచట

సూరసానికథ

వీరభక్తస్థలవిదిత[1]పోరండ్ల
సూరసానవ్వ నా ధారుణిఁ బరగు
నరిది మున్నాయవ్వ చరితె మెట్లనిన
నరయఁ బోరండ్లను నగ్రహారమునఁ
బలిపరోక్షంబునఁ బ్రథితసద్భక్తి
నలివయుఁ దొల్లింటియట్ల సంతతము
జంగమారాధనల్ సలుపుచునుండ
వెంగలులైకూడి విప్రులందఱును
నాయూరి ప్రజలును నధిపతిఁ గానఁ
బోయి యిట్లనిరి 'యో[2]భూమీశ వినుము
ధరణి మాయూర నుత్పాతముల్ పుట్టె

౧. పోరండ. ౨. భూనాథ.

దీక్షా ప్రకరణము

నరయంగఁదగు సూరమవ్వాక యనంగ
సాధుమార్గమున నిచ్చట నుండియుండి
వైధవ్యవర్తన[1] నఱితిపాల్సేసి
యరయ నుమ్మెత్తకాయలు దిన్నయదియొ
మరులుగొన్నదియొ మఱ మతిదప్పినదియొ
కనుఁ[2]గొనఁ జెక్కిళ్లఁ గడఁతలఁ గడవ
నెనయ [3]బూడిదమెత్తుకొని మేనఁ[4]బూయుఁ
దల నర్తఁ జెప్పలఁ జేతులను రుద్రాక్ష
ములుఁ బటికంబు పూసలును ధరించి
ధరణి నిక్కపుభక్తిపరురాలువోలెఁ
దిరిప[5]ంబు మనువుగాఁ దిరియు బోడలను
వ్యక్తిగా విను పెద్దభక్తులు పెద్ద
భక్తు లనుచుఁ గాళ్లఁబడి కడ్గి త్రాగుఁ
జేకొని కుడిచి డించినఁ[6]గుడ్చు నంతఁ
బోక మాలలఁ గల్పె భువి[7]జను లెఱుఁగ
ననవేల యీయగ్రహార మంతయును
బనుగొన మాలలపాలయ్యె నిట్లు
దానును మాలలుఁ దనయింట నుండఁ

౧. వఱిప. ౨. గవ. ౩. భూతియు. ౪. బూసి. ౫. ౦బ.
౬. మెక్క; నప్పి. ౭. యెల్లనె.

గానప్డు సూపినం గలవె దండింప
ననవుడుఁ బట్టింపుఁడని యల్క రాజు
వనుప విప్రులు వోంచికొని యున్నయెడను
వద్దుమొగంబును వలుదచేతులును
బ్రద్ద చిఱుఁదొడలు బరదుఁ బ్రక్కలును
గాయగాచిన యఱచేయి నెందోళ్లు
గోయఁ దాఁకిన యసిగోఁతడాచేయి
మట్టిపాదంబులు మలినంపుమేను
మిట్టనుదురు మ్రక్కిమెడయును బ్రాకు
వట్టిన [1]యఱకిరి పండ్లుఁ [2]బొక్కంపుఁ
బొట్టయు వెడ[3] గ్రుక్కవోయిన వీఁపు
బొడ్డికన్నులు ముడిబొమలు వ్రేల్వులు
దొడ్డముక్కును గుజ్జుఁ దొడలును బరటి
వ్రేళ్లును గమలిన గోళ్లు లోవంక
[4]కాళ్లును గందిన కటములు నమరఁ
దెలుపారుబూది నొసలనిండ మెత్తి
కలయఁ జేతులఁ [5]జెండకట్లుగాఁ బూసి
నలి దొడ్డరుద్రాక్షములు [6]వర్ధపటిక

---

౧. యలివిరి. ౨. చొక్కంపు. ౩. పొంకు; గొంకు; గ్రొంకు. ౪. ల్జసలు. ౫. బంది. ౬. దొడ్డ.

ములు సాలమాని పూసలపేర్లుఁ దాల్చి
కుఱు[1] వెండ్రుకలవెడ గొప్పలో పలను
గఱుకంఠ[2] గద్దెనగరు గానుపింప
బలువుగా శివసూత్ర మలవడఁగట్టి
మొల[3] నరవణి దూటి [4] తలనరసుట్టి
మూరెయుఁ గత్తియు నట్టలమోపు
వారెనల్ మ్రొక్కులు వలచేత నొక్క
[5] సెంబళిగోలఁ జెన్నొంద శివుఁడు
వంచినయంత్యజు భావంబుఁ దాల్చి
యచ్చుగాఁ జనుదెంచి యగ్రహారంబు
సొచ్చి యల్లంత భూసురులు రాఁజూచి
చెంగుచు 'సెంబళి, సెంబళి' యనుచు
వంగుచుఁ దొలఁగుచు వాడవాడలను
భోరన 'మ్రొక్కులు గోరె! వారెనలు
గోరె! [6] వారెనలు మ్రొక్కులుఁ గోరె!' యనుచు
నమ్ముచుఁ జనుచు నంతంత నిల్చుచును
[7] గ్రమ్మన వచ్చిన క్రంత వచ్చుచును
గలయంగ నింటింటఁ బిలుపించికొనుచు

౧. వెంట్రు. ౨. గట్టిన. 3. దెరువణి. ౪. మొలవసుపట్టి.
౫. చెంబలి. ౬. యనుచు వింతనూతబెట్టుచును. ౭. క్రమ్మర.

వెల మొత్త యనిన వెగ్గలము చెప్పుచును
నెఱజట్టి సూపుచు విప్రులయిండ్ల
కెడనెడఁ బలుమాఱు నేఁగుచుఁ జనుచు
గఱకంఠుభక్తులఁ గన్నంత[1] నవ్వ
'[2]సఱణార్తి! సఱణార్తి! సఱణార్తి!' యనుచు
గరమర్థి వారిచేఁ [3]గాల్గట్టఁగొనుచుఁ
బోరిబోరిఁ బ్రాంతచెప్పులు ముడుచుచును
వెనువెంట మును పొంచికొని[4] యున్న విప్రు
లను నెఱింగియు నెఱుంగనియట్ల గూడ
నప్పాట నూరెల్ల ముప్పెట్ల వెట్టు
చొప్పెసపడియుండ సూరసానమ్మ
యింటికి నేతేర నింతియుఁ గాంచి
పంటింప కెదురుగాఁ బఱతెంచి మ్రొక్కి
యలరు వారెనలు మ్రొక్కులఁ [5]బుచ్చి యెదిరి
చిలుకకొయ్యఁ దగిల్చి చేతికత్తియును
నారెయు ముంగిట నఱుఁగుపైఁ బెట్టి
వారి సెంబళికోల వడిఁ[6]జూరఁ [7]జెరివి
పాదము ల్గడిగి యా పాదోదకమ్ము

౧. నవుల; దవుల. ౨. సరణార్తి; శరణార్థి. ౩. కాల్గటి.
౪. వచ్చు. ౫. బంచి. ౬. జార్చ. ౭. జొక్క.

లాఁదటఁ బ్రాశించి యంత[1]లోపలికిఁ
దోడుకొనిపోయి యుత్సుకలీలతోడ
గడియ గ్రక్కునఁ బెట్టి కడుఁగడు నలరి
సింహాసనాసీనుఁ జేసి యాకర్త
సంహారు లింగావసరముఁ జెల్లించి
కదళీదళం బిడి కన్ను దనియఁగఁ
బదపదార్థములును బక్వాన్నములును
[2]దద్రక్కొనఁ [3]గూడ వడ్డింప నాయయ్య
యక్కజంబుగ లోన నారగింపంగ
'నెట్టకో సూరమ యింతగాలంబు
గట్టుడివై మాలఁ గలిపి తియ్యారు
సిక్కితిగాక మా చేత నీవింక
నెక్కడపోవచ్చు విట్లు బోడలకుఁ
బోఁడిగా నంబలి వోసినవిధము
నేఁడుగదా నీకు నిండారఁ బండె
మంటి సఫలమయ్యె [4]మన్న ఫలంబు
నింటిలోనన [5]సుఖి యింతు గా' కనుచు
వెలిఁ బొంచికొనియున్న విప్రు లక్షణము

---

౧. లోపలను. ౨. ద్రే; డె. ౩. గుడువ. ౪. మన్నన.
౫. భుజియించు.

తలుపు [౧]దగ్గఱఁ దీసి తాళంబు [౨]వెట్టి
కొందఱ వాకిటఁ గూర్చుండఁ బెట్టి
[౩]కొందఱ నిలుసుట్టికొనియుండఁ గొలిపి
'యోరోరి [౪]యెగ్గన్న యోరోరి భిన్న
యోరోరి బలభద్ర యోరి [౫]మైలార
మత్తైన లోఁబడ మనవిప్రసహిత
మత్తలాకులఁ బిల్వఁ 'దనుసంతలోన
సోమయాజులపెద్ది [౬]వామనభట్టు,
దామోదరప్పన వామన [౭]కూచి,
గేశవపుటశాస్త్రి . కేమన[౧౦]పెన్ని
వాశము [౧౧]మైలారు భట్టుపాధ్యాయు
నప్పట్లపెద్ది యంశమసూర[౧౨]పోతి
వప్పకేశవుఁడు [౧౩]నంబప్పులమాధవుఁడు
మానంబుమా[౧౪]రన్న [౧౫]మంచయదొడ్డ
దోనయభట్లును, ధూర్తవిట్టలుఁడు
[౧౬]సిమ్మెనమల్లి గూచెనగారి[౧౭]తని.

౧. డ. ౨. వైచి. ౩. కొంపట్లో. ౪. యజ్ఞన్న. ౫. మా. ౬. రా. ౭. కో. ౮. న. ౯. పెద్ది. ౧౦. ఘుచి (డె) కాసి (చి). ౧౧. మల్లయ; దోనయ. ౧౨. బో. ౧౩. సంచనంబ. ౧౪. చన. ౧౫. మాచియదొడ్డి. ౧౬. చిమ్మలి. ౧౭. గుమ్మి; తుమ్మి.

[౧]కొమ్మనప్పన బొల్లికోడె [౨]యల్లాడి
యుష్ణమువారి పె[౩]న్నొజ్జులు [౪]గప్ప
కృష్ణమ్మ, యరగడ్డ కేమన[౫]కూచి
[౬]వరిగద్దువారి కుప్పనయాం[౭]వంగ
వరక [౮]యజ్ఞను [౯]యుండి భాస్కరయొజ్జ
[౧౦]గందిగిజైతన గామ[౧౧]యగ్గనము
కుందన [౧౨]దక్షిణ గోపాలముంచి
[౧౩]మేడిచెట్టయితన మిండవల్లభుఁడు
దూడగద్దప్పన [౧౪]దుష్టరాఘవుఁడు
[౧౫]నెత్తుఁగాలైతన యీశ్వరభట్టు
నత్తతి వీరెల్ల నాదిగాఁ గల్గు
ద్విజులును దలవరుల్ దీర్పరులెల్ల
ప్రజలును నట్లున్న భంగినవచ్చి
యధిపతిఁ బిలుపించి యంచలలోన
నధికుఁడైయున్న బ్రాహ్మణుఁ డిట్టులనియె :
'నొండేమి[౧౬]సెప్పెదు నుర్వీశ[౧౭]వినుము

---

౧. కొమ్మ్రల ; కొమ్మెన. ౨. యల్లారి. ౩. పి. ౪. గంప ; గర్వ. ౫. నూచి. ౬. పర. ౭. రంగ. ౮. యగ్గన. ౯. గంటి ; వుంటి ; పుంటి. ౧౦. గందగిజేతన; కందింద్రి జగంజాయిత్త. ౧౧. యజ్ఞన ; యజ్ఞించు. ౧౨. దక్షిణ. ౧౩. మేడునచట్టన్న. ౧౪. దుడ్డు. ౧౫. ఎత్తుగాలైదన; ఎత్తుగాల్ రామన; ఎత్తుగోలాదిన. ౧౬. చెప్పెదము. ౧౭. శేఁడు.

పండె నీసూరమవ్వకగారి తపము
వెలయంగఁ బెనిమిటి వెనుక నిల్లుండ
వలవదా[1]కడతాలి వర్తన[2]లొప్పెఁ
గడుసాంగమయ్యె నీగరిత భక్తియును
గడుఁగడుఁ గాకయ్యెఁ గథ లేమి సెప్ప
వీదివీదుల వింతమాదిఁగ బత్తుఁ
డాదట మ్రొక్కుల నమ్ముచు వచ్చి
యిల్లిల్లు దప్పక యెప[3]దాఁకె మ్రొక్కు
లొల్లకున్నను దప్పి మెల్లన వచ్చె
నింతలో[4]గని యెదు రేఁగి తా[5]మ్రొక్కి
యొంతయు సంప్రీతి[6]నింటికిఁ దెచ్చి
కాళ్లనుగడిగిన కందువసూడు
కాళ్ల చెప్పులు మును గ్రక్కున దివిచి
చెరివిన దదె చూడు సెంబెకోల
యరుఁగుపై నదె చూడు మారెయుఁగత్తు
లివెచూడు వారెన లీచిల్కకొయ్య
నవె చూడుమా మ్రొక్కు లాచిల్కకొయ్య
నక్కజంబాదుచు నందఱుఁ జూడ

---

౧. కడఁతాలి; కడుఁగాలి. ౨. ముప్పె. ౩. దారి; దాలి; త్రాడు. ౪. లోనవెయెదురేఁగి. ౫. వచ్చి. ౬. నింతియు.

లెక్క సేయక లోపలికిఁ గొనిపోయి
తెలుపు మూయుండు నంతఁ దాళంబు వెట్టి
[1]పిలుపించితివి "నిన్నుఁ బృథివీశ!" యనుచుఁ
తె[2]ప్పచుండఁగ [3]లోని శివుని మూర్తియును
ఒప్పముగాఁగ నాస్వాదించి జుఱ్ఱి
జుఱ్ఱఁగ బడిదంబు జుఱ్ఱుచు గఱ్ఱ
గఱ్ఱనఁ ద్రేన్చుచుఁ గాయ లేమేనిఁ
[4]గఱుకనఁ గఱచుచుఁ [5]గఱుకోరు గొనఁగఁ
[6]బలుపుగా నములుచుఁ బాఱ మ్రింగుచును
మానుగా [7]బలము లేమేనిఁ బీల్చుచును
నానుచు నీక్రియ నలి నారగించి
చెలువార వాపించు [8]త్రిలోదకము
గిలుకుచు గ్రుక్కు గ్రుక్కనఁగ ద్రావుచును
బూరించి ఘుళఘుళం బుక్కిలించుచును
నారించి యుమియుచుఁ జప్పము గాఁగ
నాలుక దొడయుచు నలిఁ బలువరుస
ప్రేలిడి ప్రాముచు వినఁ గ్రేటి క్రేటి

౧. పిలిపించితివి. ౨. మిష్టు. ౩. లోన. ౪. గఱుకున గఱచుచు. ౫. గఱుపుర లెన్గ గఱుల ముఱుకుమగఁడ. ౬. వటువుగా. ౭. గ్రుక్కగ్రు. ౮. ఏకి.

వెండియు నుమియుచు వికృతము సేయు
చుండంగ విని విని యుండంగ రాక
కడునల్గి విప్రులు గ్రక్కున లేచి
'ధరణీశ! వింటిగదా మత్తి [1]గాదు
శంకింపఁ డింతయుఁ జప్పుడు గాఁగఁ
గొంకక యింటిలోఁ గుడుచుచున్నాఁడు
అగ్రహారంబును [2]నలుకువ లేక
యగ్రజన్ములయింపు లనుభీతి లేక
తను బట్టవచ్చిరన్ తలఁకును లేక
మన మున్నవార మన్ మది [3]భీతి లేక
చిక్కితినసియెడు చింతయు లేక
యుక్కడఁగింతు[4] రన్నులుకును లేక
యలరుచుఁ దా నొక యయగారువోలె
నిః వేషధారి[5]జంగిలి యున్నవాఁడు
వచ్చెఁ దనకుఁ జావు వడి దప్పననుచుఁ
జెచ్చెరఁ గుడిచి యే చచ్చెద ననుచు
నాయంత్యజుం డుండెఁ బో మొట్టు లైన
నీయింటిఁ జూడుఁ డా యిందఱలోన

౧. కాఁడు. ౨. నలుకును; వడఁకువ. 3. వెరుల్. ౪. దని దక్కును. ౫. వెంగలి; జంగలి; జగ్గలి.

నీలువు వో[2]నాడు టిది దప్పనాక
శీలంబు విడుచుట చేటు వోమ్మనక
[1]కులధర్మ మెడపుట గుణముగాదనక
యిలువడి [2]వదలుట యెగ్గు వోమ్మనక
పిధవశినమునకు వెలితి వోమ్మనక
విధి లేదు సతిసిద్ధ విధి[3]యింతె యనక
యిట్టైన విప్రుల కెడ యేాదు ననక
పుట్టిఁ బుట్టువు[4]మాలు పోఁతు వీఁడనక
పతికిని బిత్రులోకగతి దప్పుననక
పతి విన్నఁ బ్రాణంబుఁపై వచ్చు ననక
బంధులలో నగుఁబా టవుననక
సంధిళ్లఁ[5]గాని దుర్గాతి వీఁడనక
కులమున కెల్లను గుద్దలి గొనియెఁ
గులమెల్లఁ గొనిపోయి [6]బిలములోఁ గలపె
వింటిమి విన మిప్డు గంటిమి గాన
[7]కుంటిమి యీాలేమ నూరివా రెల్లఁ
జూడుఁడో' యనుచు భూసురులు శిట్టలిగి

౧. పలుమారు యిది యేటి బ్రతుకుదానవక. ౨. ఎప్పటి.
3. యింప. ౪. మాతలంబోతుయనక; మాలబోతుకతన; మాలు (దూలు) బోయబో యనక; దూలుపోతువీడనక. ౫. రాని. ౬. జల.
౭. ముంటిమిలేమనవూరి.

గోడలుగూలఁ గ్రక్కునఁ గొట్టుఁడనుచుఁ
దలుపు నెమ్ములు గ్రక్కదలఁ దన్నుఁడనుచు
నలువెసల్ వైకెక్కి యిలు ద్రవ్వుఁ డనుచు
గడియలోపలఁ గూడి పడఁ ద్రొబ్బుఁ డనుచుఁ
గడఁగి పెండెలు విర్గఁ గాఁ [1]దప్పుఁడనుచు
నెట్టణ యింటిలోనికి నుర్కుఁ డనుచుఁ
దొట్టరు లిరువురఁ బట్టి తెండనుచు
బచ్చి [2]బడ్డల వారిఁ బడఁ గొట్టుఁ డనుచుఁ
జెచ్చెర నటుగూడఁ జిచ్చిడుఁ డనుచు
నందఱు [3]విప్రులు నర్తింపనులు
సందడింపుచు నాతి జడియ [4]కిట్లనియెః
'సంత్యాజుఁ డంత్యజుఁ డనుచుఁ గుయ్యీడెద
రంత్యజునకుఁ జోర నది యెట్లు వచ్చె
సరుదగు మీయట్టి యగ్రజన్ములకు
హరభక్తు లింతులు సారఁగ రా [5]దనఁగఁ
గన్నులఁగానరు గా కింటిలోన
నెన్నంగ గులహీను లెట్లున్న వారు?
రుద్రభక్తుల యిండ్ల చూడఁ బ్రత్యక్ష

---

౧. దీయు. ౨. బడియాల. ౩. భూసురులు. ౪. కపటికి. ౫. దనుచు.

రుద్రులు గాకేమి క్షుద్రు లున్నారె?
మాహేశ్వరుల నిజమందిరంబులను
మాహేశ్వరుల కాక మనుజు లున్నారె?
ప్రమథకులీనుల ౧పాలి సగళ్లఁ
ప్రమథులకాక దుష్పాత్రు లున్నారె
లోకవంద్యుని గణాసికాలయముల
లోకవంద్యులకాక లోకు లున్నారె?
శరణగణప్రాణు శరణాలయముల
శరణులకాక సంసారు లున్నారె?
భవరహితుని భృత్యభవనంబులోన
భవరహితులకాక భవు లున్నవారె?
కులజాగ్రగణ్యాదాసుల నిలయములఁ
గులజులకాక దుష్కులజు లున్నారె?
లింగసన్నిహితుల యంగణంబులను
లింగులకాక మాదింగు లున్నారె?
పరమేశసద్భక్తిపరుల నిందించి
నరకాగ్నిశిఖలచే నెరియ మగ్గెదరు;
నిటలాక్షుభక్తుల నిటు సెపనాడి.
కుటిలభవాంబుధిఁ గూల ౨మగ్గెదరు;

౧. పాటి. ౨. రేఁగె.

కంభాల[1] యెత్తున కంటలవెనుక
గంభీరమగుకొల్చు గాదెలలోన
నిఱికిళ్లఁ [2]గుమ్ములమొదలను దలుపు
మఱుఁగునఁ బన్నా[3]ర్ల మాటున నడ్డ
గోడలఁ జ్జను గుదారిచక్కిటను
గోడుగోడంచును గూడవిల్లెల్ల
వెదకి తా రత్యంత విస్మయాక్రాంత
హృదయులై కానకి యిది విచిత్రంబు
ననియెఁ గోడలు నూఁకికొని యందమేనిఁ
జనుపోటఁ గోడనూఁకిన పొవ్వ లేదు;
ఇలు[4] ప్రచ్చికొనిపోవు నిశఁ బందమేనిఁ
[5]వలువదే యిలుగప్ప ద్రచ్చినపోటు;
వాకిట వెడలినవాఁ బందమేని
వాకిట మనమున్నవార మెట్లొగెఁ?
కోఁడులోనను డాఁగినాఁ బందమేని
లేఁ డింటిలోనఁ గల్గినఁ గాన మెట్లు?
మాయమయ్యెనో కాక మహి నంద మేని
మాయంబు గానేర్చు మహి నరుం డెట్లు?

---

౧. పొత్తువ; ఘొడ్డపు. ౨. గ్రమ్ముల. ౩. ళ్ల. ౪. ప్రచ్చు; ద్రవ్వి. ౫. [illegible]...దీపిన (దెగిచిన).

పానలిన్నియు నేల పడఁద్రోఁ బట్టినను
వానిఁ జూపకపోవవచ్చునే యనుచు
నాయమ్మ సద్గతి యది[1]యేమి యింక
మాయలు వన్నక [2]మాదఁగికొయ్యఁ
జూపుము చూపు మెచ్చోట డాచితివో
చూపుము చూపు మెక్కోటి కన్చితివో
యని సందడించు న య్యాగమ [3]పాఱులను
గని సూరసాన స్తగాన గోపించి
మాటిమాటికిఁ బ్రవ్వి [4]మాదఁగియనుచు
నేటికిఁ బలుక భక్తవరులార!
మాదంగిసే తొల్లి మహిమెల్ల నెఱుఁగ
మా దేవుఁ డంత్యజు మార్గంబుఁ దాల్చి
చెచ్చెర మఱియొక్క చచ్చిన పెయ్య
నచ్చుగా మెసవిడి యరిగి కెంబాపి
భోగయ్య యింటికిఁ బోవుదు సతించు
స్వాగతాసనముఖ్య సముచితార్చనలు
నేసి ఖండంబుగాఁ జేసి పాకంబు
నేసి యాఁబెయ్యను శివుని మూర్తికిని

1. యేలనిం. 2. మాదిగ (గ). 3. పౌరులను; పామరుల.
4. మాదిగ (గ).

నారగింపఁగఁ బెట్టినంత నయ్యగ్ర
వారంబు భూసురు లందఱుఁ గూడి
గుండులు బడియలుఁ గొని పాఱి పాఱి
యొండొరుఁ గడువంగ నుద్వృత్తి ౧నేఁగి
యిట్టులు సెనటీక నయ్యా౨శుమాత్రియును
నట్టె నిరాకారుఁ డగుచును భోగి
దేవయ్య యూరు దాఁ దెరలంగ నపుడ
పోవంగ నంతఁ గెంభావి లింగములు
భోగయ్య వెనుకను భావి డొల్లి డొల్లి
వేగంబ పోవుచు విప్రులు జనులు
నరిగి 3 యందంద సాష్టాంగులై మ్రొక్కి
కరమర్థిఁ బ్రార్థింపఁ గరుణ భోగయ్య
నరుదుగా నాలింగపరికరుఁ డగుచు
మరలి కెంబావికి ౪నరుగుదెంచుచును
నాలింగములు భక్తికట శాసనముగ
నోలిన నిల్చె నొండొంటఁ బేరముల
నటుగాన భర్తుఁ శ్రీయాకృతినున్న
నిటలనేత్రుఁడ కాక నిందింపఁదగునె?

---

౧. వచ్చి. ౨. కుడునీసు. 3. యండఱును. ౪. నరుదేరఁబిదప.

దీక్షా ప్రకరణము

సామవేదిక

యామహాదేవుండ యట్లునుగాక
సామవేదుల జన్నసాలలోపలికిఁ
జచ్చినపెయ్యఁ దాఁజండాలుపగిది
నచ్చుగా మెడవిడి యరుగు దేరంగ
గుఱుచమట్టుపొడవు గుఱుజపునవ్వు
వఱ్ఱికి వెంట్రుకలును గోఱుఁగుఁబాపటయు
[1]వద్దంపు [2]ముక్కుఱి యడిపిపాడునడుము
దొడ్డిఁగట్టించిన దూగుఁబన్నిదయు
నారుఁగెమ్మోవియు నవ్వు వనుదాసుఁ
గలికి క్రొన్ననలు గఱివంకనామలు
నల్లనిమైగాగ నెల్లఁబల్గొన
నెల్లని భస్మంపుఁ దిలకాలు [3]నెల్ల
గద్దెనగను దోఁచు గనయంగా కీలు
నిద్దంపుఁజాయయు నిండుఁబాలింపు
[4]క్రంగుక్రంగను కాల్లఁ గ్రించుమట్టియలు
నుంగరంబులు వజ్రమూసలు నల్ల
గాజులుఁ బగరంపుఁ గడియముల్ వచ్చ
గాజుఁబూసలును పగడంపుఁ బూసలును

---

౧. వడ్డము. ౨. ముంగఱ ; ముక్కఱ. ౩. వాంఛి. ౪. కంగుకంగున మ్రోగు.

నునుఁగొన్న నల్లఁబూసల సన్నసరము
గలయ లోయం త్రినాల్కలమిన్కు లమర
గింక సాకిట నిడి గౌరియు వెనుక
నింపారఁ జనుదేర నిసువురఁ గాంచి
సామవేదులు వచ్చి సతియును దాను
భూమి సర్వాంగముల్ పొరవంగ మ్రొక్కి
కడుసంభ్రమంబున గపటశంపలు
మాడినన్న పెద్దయుఁ దా మనసు నెట్టికొనుచు
నెక్కుడు సంతోష మనసంగఁ దోడ్కొనుచుఁ
జక్కనఁ దా జన్నసాల సారంగఁ
గనుకని శిష్యులు గని పాటివోవ
మనుజులు విస్మయమానసులగుచు
సాని సయ్యరుపుగ నద్దిఁ దోడ్తెచ్చి
సంతోషమున నిజన్నసాలమధ్యమున
నాజట ముకి వెయ్య నటు పెట్టి సామ
వేదపాదంబుల్ సేమకఁ గడుగ
గిరిజమూపున నొక్క కరమిడి, యున్న
కరమును దనకటిఁ గదియుంచి [3] తెపము

---

౧. లుగము; లాగ. ౨. యాగశాలాంతరమున. 3. తేప; తెపము; తపము.

ముందటికిని వ్రాల మూఁడు [1]నేత్రంబు
లందంద తనదు పాదాంబువులందు
నలరుచుఁ దళతళ యనుచు వెలుంగ
వెలుఁగు దోఁచుచు సామవేదుల భార్య
యడుగుల కర్ఘ్య [2]పాద్యములువోయుచును
బొడగని బిట్టులిక్కిపడి సంభ్రమమున
'[3]నో వీఁడె దేవర దేవర' యనుచు
భాసించి తనచేతి పసిఁడి[4]గలంతి
యటువెట్టె యాత్యద్భుతాక్రాంత యగుచు
నిటలాంతటం బజనియత్నయై యుండెఁ
దనసతిఁ గనుగొని దరహాసరసము
కనుఁగవఁ [5]దుంబకాడఁగా సామవేద
మనుజుండె మున్నేమి మానిని యింత
యనుమానమేల నీ కనుచు నుమాంగి
పాదాబ్జములు గడ్గఁబడుటగాఁ జేసి
పాదోదకము లనఁబడియెఁ దజ్జలము
లంబికాధవునీడయందు దోఁచు[6]ను న
యంబుగ లింగోదకం బయ్యె నదియు

1. కన్నులనున. 2. వ. 3. బో. 4. గల(శ)ంతె.
5. తొలకాడ. 6. మానింబాల......

శివుఁడు ప్రసన్నదృష్టిని జూచుమాత్ర
నవియుఁ బ్రసాదోదకాఖ్యమై తనరె
నాక్కెడఁ దత్త్రివిధోదకంబులును
నెక్కొనియుండిన నిన్నిసంబంధ
నిల దురితేంధనంబులు గాల్పఁ బాద
జంబులుం గాక నారజ్జంబులని నరశమె?
యన్నంబు ప్రసాదంగా దనదు శివలింగ
మన్నంబు ప్రసాదంగఁ గృతార్థతగాదె?
జననుతంబగు నీ ప్రసాదోదకంబుఁ
గొనఁ దలంచనుఁ బాలకును వైరిగాదె?
నాగమోక్తిఁ 'బశుప ఆపో' యనంగ
వేగంబ పశుపాశ విలయం బనంగ
[illegible] త్రివిధోదకంబు లిది దాఁచి
చిత్రమిట్లనును. పెద్దరుఁ దాను సతియు
సంతఁ దత్త్రివిధోదకాన్ని సోలాక్షి
యంతకాంతకుని సుఖాసీనుఁ జేసి
యాయతభక్తిమై నర్చన లిచ్చి
పేయఁ బాకము సేసి పెక్కునందముల

---

౧. ...సేయ. ౨. నిలఁ ద్రివిధోదకంబులు గను చిత్ర, మిలలోన నను నామ చేనియు.

నటమున్న యజ్ఞార్థమై సర్వశక్తిఁ
బలుమతిఁ గూర్చిన పదపదార్థములఁగ
శాకంబు లొనగూర్చి శంభుమూర్తికిఁ
నాకాంక్షతోడ సమర్పణ సేయ
నత్యంతసంతుష్టుండై యంత నపుడ
ప్రత్యక్షమూర్తియై భర్గుండు నిలిచి
నాభిమతంబగు భక్తి కార్య మెచ్చితిమి
నాభిమతార్థము లిత్తు మడుగడుగు మన
నాకన నాయయ్య నేత్రము గట్టి
మూరగింపక పోయినట్లు పోరాదు
కోరి చిర్తొండనికొడుకునుఁ జంపించి
మూరగింపకపోయినట్లు పోరాదు
ఆరయ బల్లహు నాలిఁగా నేసి
మూరగింపకపోయినట్లు పోరాదు
కూరంగ జంగములఁ గుండయ్య మించి
మూరగింపకపోయినట్లు పోరాదు
కూరిమి నంబెన కొమకని నెట్టి
మూరగింపకపోయినట్లు పోరాదు .
చేరమయ్యముందఱఁ జెలువుగా నాడి

---

౧. వఖింపఁ; వర్ణింప. ౨. చెచ్చెర.

యారగింపకపోయినట్ల పోరాదు
సారంగపు టినుమూర్తి సందనం బుంఁడ
యారగింపకపోయినట్ల పోరాదు,
ఆర నోహిళుని భూపావసరమున
నారగింపకపోయినట్ల పోరాదు,
ధీరుఁడౌ నమినంది నీపముల్ సూచి
యారగింపకపోయినట్ల పోరాదు,
చేరి పిల్లయినారిచే భూతిఁగొంచు
నారగింపకపోయినట్ల పోరాదు,
నిక్కమెట్లన వినుమ మొక్కవిన్నపము
ముక్కంటి! నీకు నేఁ దక్కినబాట
[3]మాధి ననంఖ్యాతరుద్రులబాటఁ
బాడఁబాడిన ప్రమథుల బాటఁ
జన్నపురాతనశరణుల బాట
నున్న నూతనభక్తసమూహంబు బాట
మఱియును జేర్కొన్న మాహేశ్వరులకుఁ
గొఱలు సద్భక్తులకును బాటుబాట
నటుగాన నన్ను దయాదృష్టిఁ జూచి
పటుమతి నారగింపవె ప్రాణనాథ!

---

౧. బనణు; బుయణా. ౨. దీపాగ్ని. ౩. క్రోఁడు.

చెన్నగణాధీశు జిహ్వాగ్రమునను
జెన్నుగా నారగించిన చందమునను
నాకాంతుఁ గరికాళయవ్వ వడ్డింపఁ
జేకొని యారగించిన చందమునను
నాసక్తి [1]సురగి చౌడయ్య [2]చేకల్లు
సేసాచి యారగించిన చందమునను
వనచినకూర్మిఁ గ[3]న్నప్ప వడ్డింప
ఘను[4]భక్తి నారగించిన చందమునను
పిలుచుచుఁ బిట్టుగ పిట్టువ సమర్పింపఁ
[5]జెలువార నారగించిన చందమునను
జగతిలో [6]నరివాళశాల్యన్న [7]మింపు
సిగురొత్త నారగించిన చందమునను
[8]నాయత వీరచోడవ్వ వడ్డింపఁ
జేమూర నారగించిన చందమునను
నిచ్చమై నిష్ఠవ్వ యింటికి వచ్చి
చెచ్చెర నారగించిన చందమునను
గొనకొని యుక్కెయొంపి గుళియూరు నింటఁ
[9]దనిగొన నారగించిన [10]చందమునను

౧. సుడిగి; సురియ. ౨. చేగల్లు. ౩. న్నపసమర్పింప. ౪. రక్తి; వుగా. ౫. జెలువుగా. ౬. నరియవ్వ; నరిపాలు. ౭. మిషిన. ౮. నాయలి. ౯. మనామర; దనిసన. ౧౦. విధంబునను.

బరమభట్టారక పరమస్వతంత్ర
పరమేశ పరమాత్మ పరమపురుష
యజ్ఞశిరోహార యజ్ఞ[1]సంహార
యజ్ఞేశ యవికల యజ్ఞ[2]సాఫల్య
యిల ననంఖ్యాతతీర్థంబు[3] నుద్దేపించి
యమరగఁ బ్రమథాధిపుల నుద్దేశించి
కలయ పురాతనగణసమూహంబుఁ
బొలుచు నూతనగణంబుల నుద్దేశించి
ప్రవిత్రంబుగఁ బాదార్ఘ్యమ్ములుగ
నవధరించుటకు మహాప్రసాదంబు
స్వాత్మై[4]కదివ్యార్ఘ్యప్రసాదంబులుగ
నాదరించుటకు మహాప్రసాదంబు
ఆరంగ [5]నుచ్యార్ఘ్య [6]హారములు గ్రొంగ
నారగించుటకు మహాప్రసాదంబు
అంచు సాష్టాంగుఁడై నూఁగనుఁడాను
మించి ప్రార్థించి కీర్తించు మనుష్వ
భక్తైకదేహుండు భక్తవత్సలుఁడు
భక్తప్రియుఁడు భక్తపరతంత్రమూర్తి

---

౧. సంహరణ. ౨. సద్వరః. 3. కనిపెలంది. ౪. 'ద్రవ్య' అనియుండవలెను. ౫. గుమ్యార్ఘ; గుర్వర్ఘ. ౬. హారాన్నములుగ.

దీక్షా ప్రకరణము

శ్రీనీలగళుఁడు భవానీశుఁ డీశుఁ
డానందలీలస్మైఁ దానారగించి
వెలఁదికి నాసామవేదికిఁ గరుణ
దళుకొత్తఁ [1]దమ ప్రసాదముఁ గృప[2]నేసి
బలసి యంతకుమున్న ప్రమథులు రుద్రు
లలరుచు నిరుగెలంకులఁ జేరి కొలువ
ముందట నందాద మ్రొక్కుచు భక్త
సందోహ మచలితానందంబుఁ బొంద
శ్రీవాగ్వధూనాథ జిష్ణులు సహిత
లావరణస్థులై యక్షయముల్ వేఁడ
మస్తకవిన్యస్తహస్తులై మునులు
ప్రస్తుతం[3]బెట్టెఁగి ప్రశస్తులు సేయ
నారంగఁ జగడకీర్త్యాదులు సెలఁగ
వారివారికయి కైవారముల్ సేయ
శివదుందుభులు మ్రోయ [4]దివిఁ బుష్పవృష్టి
యవిరళంబై కుర్య నంతభర్గుండు
వెలయంగ మును సామవేదియజ్ఞమున
కలరుచు నేతెంచి యట్లున్న భూసు-
రావలి ముప్పదియాఱూళ్లవారు

౧. నా. ౨. సేయ; సేసె. ౩. బైవట్టి ప్రస్తుతుల్. ౪. భువి.

గావున వారెల్లఁ గాపున్నయట్టి
¹సత్త్రిసపురములు సతిసామవేది
నుత్తమ మహోహేమమయుతవితానములఁ
గొనిపోయెఁ గైలాసమునకు నీశానుఁ
డనుపమలీల దుర్గ్యాహ్య నక్షణము
శివరహితంబుగాఁ జేసిన దక్షు
వివిధాశ్వమేధంబు విఫలతఁ బొందె
శివసహితంబు ²నేసిన సామవేది
సవిశేషయజ్ఞంబు సఫలతఁ బొందె
భక్తిహీనులు చేయు బహుమఖావళులు
యుక్తంబులే దోషయుక్తము ల్గాక
ద్విజులకుఁ ⁴జెల్లునే దేవయజ్ఞంబు
⁵నిజము మాదర చెన్న నియమికులి పగిది
పితృయజ్ఞమున్నదే వేఱ విప్రులకు
స్తుతియింప నుత్తుంగచోడని పగిది
భూసురులకగునె భూతయజ్ఞంబు
భాసురంబుగఁ జెన్నబసవయ్య భాతి
సమర మనుష్యయజ్ఞము సిద్ధరాము

---

౧. సత్తీసు. ౨. విక. ౩. గాఁ జేసినయట్టి. ౪. గల్గు. ౫. భజియింపఁగాఁ జెన్నబసవనిభాతి.

దీక్షా ప్రకరణము

క్రమమునఁ జెల్లుచే బ్రాహ్మణతతికి
నజగమకాయస్థ మగు బ్రహ్మయజ్ఞ
మజవంశజులకేల యగు నట్లుఁ గాక
వెలయ దక్షుని యజ్ఞఫలము దాఁవొంటి
తల [1]వాయ మేషంబుతల నియమించె
నలరారు సగరుల [2]యశ్వమేధంబు
ఫల మొక్కముని కోపవిలయాగ్ని [3]కాగఁ
బరికింప నహుష భూపతి క్రతుఫలము
ఫణిఁ బెద్దసర్పమై చరియింపఁజేసె
నంకిల్లు ధర్మజు జన్నఫలము
౦ధుక్షయంబు నాపదయుఁ గావించె
నిలఁ సామవేదుల యీ మహోద్యోగ
ఫలము సదాశివుఁ బ్రత్యక్షుఁ జేసెఁ
బర[4] మొందఁజేసె భక్తి దేవాత్ర
కారణమ్మను శ్రుతిగతి యట్లఁగాక
కుశోణిఁ జేర్చును రాజసూయము ల్వేయు
వేణాదినాథు చెద్దుకి సమానంబె?
సారగోమేధ లక్షలును భోగయ్య.

౧. సని; వోయ. ౨. యష్వర కోటి. 3. కోడ. ౪. మేఁదం పఁడే.

గారి చేఁతకు నెన్నఁగా సమానంబె?
యరయంగఁ బౌండరీకాధ్వరకోట్లు
వరగంగ [1]నిరువాఁతు భక్తికి [2]సెనయె?
యాసురంబగు నరయాగార్బుదంబు
లా సిరియాళు కృత్యమునకు సెనయె?
బహుసువర్ణక్రతు పద్మపద్మములు
మహిలోన బసవయ్య మహిమకు సరియె?
ప్రవి[3]మల సద్భక్తి ఫలమహత్త్వంబు
భువి నగణ్యాం బొక్క పుష్పమాత్రమున
ఖ్యాతంబుగా శతక్రతుఫలమెల్ల
శ్వేతున[4]కయ్యె మఱి చెప్పెడిదేమి?
కావున శివభక్తగణముల మహిమ
దేవుండె యెఱుఁగుఁ దద్దేవుని రాక
వ్యక్తంబుగా నితరాకృతినున్న
భక్తుఁ డెఱుంగుఁ దద్భావ మెల్లనిక
బహురూపమాడువోఁ బాటి పెంపేఁడు
సహజంబు చూపకే జాడవచ్చినను
సరయునేరంగ మధ్యంబున నున్న
తరుణి యెఱుంగదే తనమగఁ డగుట

౧. ఎగువత్తు. ౨. సరియె. ౩. తలఁచవ ౪. కయ్యెనన్న; కనయున్న.

హాస్యంబు భక్తులమనం బరయఁ దలంచి
యహగునెంచును వికృతాంగముల్ దాల్చి
సచ్ఛ్వభావము భక్తవర్గంబు లెఱిఁగి
యచ్ఛ్వగా భావిఁ గొనియాడుచుందురు
హాస్యంబు లీలార్థమై యధమవేషములు
ధరియించి చూడఁదటఁ దప్రాప మగుట
యరిదివమో యనవ౧ దక్షమహాఘనము
హరి యంమునఁ గాంచఁ ప్రత్యక్షరుద్రుండు

తిరునాళ్లపోవ కథ

దన్య సెల్లినను ద్రావిళభూమిఁ
జెప్పనొప్ప దిరునాళ్లపోవ యనఁగఁ
ప్రకటంబుగ నొక్క [1]బాఁపనియింటఁ
సేకూలికిని గొల్చి జీవించుచుండి
లింగార్చనములు సల్లీలఁ జేయుచును
జంగమారాధనల్ సల్పుచున్నంత
నొగిఁ [2]బెరుమట్టపుర్యూరు తిర్నాళ్ల
నగణిత [3]ప్రీతిమై నరిగెదువేడ్కఁ
బూని తాఁబోయెదఁ బోయెద ననఁగ
నానాఁటికిట్లు దినంబులు సనఁగ
వారక పండ్రెండువర్షంబులకును

౧. ప్రాణార్తి. ౨. బెనుమటపులియూరు; బెనుమెట్టపురి.
3. ప్రేమ.

¹భోరన నాయయ్య పుణ్యాంబుఁ బిండ
నావిప్రునకు వెట్టి యప్పటింపనకుఁ
బోవంగఁబడము నుప్పొంగి యొంటియును
గ్రాలుపుణ్యము వెట్టి కారణంబునను
ప్రోలుసూడఁగఁ గంటిఁబోదు నేననుచు
విప్రునకై తానవెట్టికిఁ బోవ
²ప్రబల నిశిగాని సుప్రభాతముఁ
ఘనతరంబుగ నొక్క కసవుమోపెత్తి
కొనిపోవు నెడఁ గుండఁ గూల్చిన భంగి
వారకవర్షంబు వెఱుగొనికురియ
భోరనఁ బోవుచుఁ బోకచిక్కుచును
నూరెట్టకేలకుఁ జేరుచుఁ దోడి
వారెల్ల నటమున్న భోరనఁ బోవఁ
ద్రొక్కనఁ జీకటి³గవియంగ రాత్రి
యొక్కరుండును గోడ యొత్తున నొదిగి
మొలబంటి⁴పఱదలో నిలుచుండి కసవు
దంబు కట్టమిడికొని తడియుచుండియును
యెప్పుడెప్పుడు శ్రీపతీశు తిర్వాళ్లి
యొప్పఁ జూడఁగఁ గందునో యను తలఁపఁ
గాని యొండెఱుఁగఁడు గదలఁడు మొదలఁ
డానందలీలమై నట్లు వేఁగినను

౧. భోరున. ౨. వజ్జిు (ట్టుఁ ల) కొని. ౩. గవి. ౪. వఱది.

దిరునాళ్లఁ [1]జాతునర్భరమున నుండి
హారుఁడు శ్రీపతినాధుఁ డరిగి స్వప్నమున
ననఘులైనట్టి మహాభక్తతతికిఁ
దన నియోగములకుఁ దా నిట్టు[2]లనియె
ఈపురి తూర్పున నీశాను దెసను
గోపురప్రాకారకోణంబునందు
గసవుమో పుత్తమాంగమున నుండియును
ఇపిగొని పై[3]నుకువంగఁ గ్రిందటను
నవదవారఁగ మీఁద వానయుఁ గురియఁ
బలుతెంచుఁ గసవు[4]తెప్పంబులు నూఁక,
నొగి బీరనరములు బిగిఁ గడుపూఁద
గగురువొడ్చుచు మేను గడగడవడఁక,
బలువంట[5]దాఁక, తెప్పలువొంగ, జిహ్వా
దళమెక్క, నధరంబు వెలవెలఁబాఱ
శ్లేష్మ[6]సంఘములును నూరిల్లుగొనంగఁ
గాల్లువావఁగ నజకాల్లను ద్రయ్యా
వానఁ దడియుచున్న వాఁ డటమున్న
యేనును నాయయ్య కెదురుగఁ బోయి
మూఁతనియొద్దన యున్నవాఁడ.
భాతిగాఁ గైసేసి భద్రగజంబుఁ

౧. జాచుసంబరమున. ౨. నముఁచు. ౩. [illegible] మోఁగనవు. ౪. తెప్పలుబడనూక. ౫. దోఁగ. ౬. సంఘములు; గ్రంథులు.

గొనివచ్చి మమ్ముఁ దోకొనిపొందు వేగ
ననవుడు నందఱు నట మేలుకాంచి
క్రొంతక్రొంతల నిల్చి కలలు సెప్పంగ
నంత వారయు వెల్వ నఖిలభక్తులును
సకల నియోగంబులఁ జక్కనఁ గ్రోయి
ప్రకటతరంబుగా భక్తగణంబు
నెక్కించి మాయయ్య నెమ్మిఁ దోడ్తె
గ్రక్కున గుడిఁ జొచ్చఁ గానంగరాదు
నలిగొని శ్రీగిరినాథునియాదు
గాంచి సంస్తుతిఁ జేయఁగా నెట్లు వచ్చి
నిక్కమ్మనుగాక ముక్కంటిగణము

ముక్కంటిగణము మహిమ

గక్కయ్య మహిమ ప్రఖ్యాతి యెట్లనిన
శ్రుతి 'ఏకఏవ రుద్రో' యని చాట
నితరంబు గాఁ గొని యితరదైవములఁ
బ్రస్తుతించు పురాణభట్టుని భాషఁ బ్ర
శస్త్రంబుగా నప్డు చంపివైచుటను
న క్షేత్ర వగు దేహ మాతృణంబు నన
ప్రువ్వుల ప్రోక్షమై రూపఱియుండె
నటుగాక దోహారి యన నెట్లు వచ్చుఁ
బటుతరంబగు భక్తవరుని వెండియును

---

౧. గోశేక. ౨. తమై. ౩. ప్రొయఁగా భువిఁగాసఁబ కిరా. ౪. రుల. ౫. వరుల.

గోష్ఠీ ప్రకరణము

మాదరదూడయ్య మహనీయమహిమ
యీ దేశమంతయు నెఱిఁగి కీర్తింపఁ
గాదె యాయయ్య పాదోదకచయ ని
వాదితం బగు రొంపిఁ బఱతెంచి పొరలఁ
బొరల నేణ్ణా గ్వ్యారు భూసురాధముల
కంయఁ గుష్ఠవ్యాధు లడఁగె వెండియును
చిలిఁ జెప్పనొప్ప గుష్ఠవనాఁగ నొక్క
యువిద సత్కీర్తియుక్తి యెట్లనిన
నరయ నావటికకు నల్లొక్కనాఁడు
నడిదానమున కేఁగఁ బఱివిప్రు లెల్ల
భంగింపుచును గూడఁ బఱతెంచి యులిపి
జంగెతఁ నీనేం చనుదెంచి తిల్ల
గ్రాలుచు ధరణి నిక్కపు¹ బత్తురాలుఁ
²గోలె రుద్రాక్షముల్ భూతియుఁ దాల్చి
చని కూయిడెదు 'వరద నమశ్శివాయ'
యనుచు నెఱుఁగుదె హరు మహత్త్వంబుఁ
జంపాలురాలి కీ³సడ్డ లేలనుచు
గుంపును బడియయుఁ గొని తమ యూరు
వెడలంగఁ గొట్టుడు వెలఁదియుఁ దనువు
వడయక పొత్తునే పల్లె యింకనుచు
ముదమున సౌరాష్ట్రమున కేఁగ నేఁగఁ

---

౧. యొక్కప. ౨. భక్తు. ౩. శ్రీధ; ప్రపే.

బదయుగ్మము ముగిసి కదలి రాకున్న
ధామునిం బడిపడి తాం బొర్లి పొర్లి
వారకనగ మేను వ్రక్కలై విరియ
సచ్చరిత్రకు మెచ్చి సౌరాష్ట్రనాథుఁ
డచ్చోటి కెదురుగా నపుడ యేతెంచి
నెంతకు మేలిచ్చి కులమి సోమేశుఁ
డంత నానటికకు నట్టి విప్రుంకు
మేనులు పడియెన మ్మెలుతశాపమునఁ
గాన గుత్తవనోంపు నా నెన్న వచ్చు
మఱియును శివనాగమయ్య నా నొక్క
కలికాల భక్తుఁ డక్కజము దక్షిణవా
దండనాయకుండును దానును గూడి
యుండంగ భూసుర కోటుల గడ కొ
బండారు నవన దండనాయకుండ
దండిమై నాగయ్య కర్మహస్తముఁ
బరమామృతము చల్లి నజ్జనఁడే ...
శరణులు ... సద్గతిని
కర్మద్విషిని ... గాఁ గుణ్యకృతి
కర్మంబులు ... చుఁ ... నియతి
నటుగాన నాగయ్య నమ్మెత శక్తిగఁ
గుటి ... జంగాలు కులుఁ దనఁ జనునె?

---

౧. గానమ్మె కొల్లు. ౨. దప్పతి.

విపరీతచరితుండు వేమేల మఱియు
శ్వపచయ్య నాఁగ నా సామవేదులకు
నారాధ్యుఁ డట యింక వారి మహత్త్వ
మారంగ వినఁ జెప్ప నలవియే కాదు
సన్నుతి మాదర చెన్నయ్య మహిమ
మున్నెఱుంగరె విని యెన్నంగ నేల?
కావున [1]శివభక్తగణము లుత్తములు,
భావింప[2]గా శివప్రతిబింబతనులు
గుణులు గుణజాలకుఁ హీనులైనఁ
గుణజుం [3]శివభక్తి కలిమి నెట్లనినఁ
బసిఁడియుఁ బసిఁడియు పంచలోహములుఁ
బసిఁడిగు మఱి రసస్పర్శగాఁ జేయ
శారదమేఘముల్ సంధ్యలనప్ప
డారంగి సూర్యుండు లవి గప్పినపుడు
దా నిర్మలముకాక తన్నభావనకు
న్యూనాతిరిక్తంబు లేనాఁటఁ గలవు?
త్రాడును బామును రజతంబు శుక్తి
నూపకేఁ గొయ్యను జోరుండుఁ దెలియ
కున్న నెవ్వరికైన భిన్నభావముల,
సన్నుతి నిలిపిన సహజరూపముల,
కర్తద్రష్టులఁ జూపఁగాఁ గుణభ్రాంతి

౧. లమహిమా. ౨. నీశ్వర. ౩. సద్భక్తి.

ధర్మంబమై తోఁచుఁ దత్త్వోక్తశైవ
ధర్మదృష్టులఁ జూడఁ దత్కృలభ్రాంతి
ధర్మేతరం బసద్ధర్మమై తోఁచుఁ
బ్రథిత మిట్టిద [1]శివభక్తుల మహిమ
కథలును నీతులుఁ గారణంబులును
చెప్పి మాటల మిమ్ము జప్పడించుటలు
నొప్పగునే ప్రతిసూపెద మీకు
నఖిలంబు ముప్పది మూఁడు తత్త్వముల
శిఖరంబునై యున్న శివలింగమూర్తి
హరివిరించ్యాదుల కరయ నాద్యంత
విరహితమైయున్న యుగలింగమూర్తి
వేదవేద్యార్థముల వేదాంతములకుఁ
గానంగఁజాలని ఘనలింగమూర్తి
సనకాదయోగీంద్ర సన్మనోగతుల
కనుపమంబైన మహాలింగమూర్తి
నలఘు పురాణసిద్ధాంత శాస్త్రముల
నెలవెఱుంగనియట్టి నిజలింగమూర్తి
శేషవాసుకి బహుజిహ్వాగ్ర వినుతి
భాషలఁ గడచిన [illegible]లింగమూర్తిఁ
గానంగ నలవియె మానవులార
మైనఁజూడుఁడు చూడుఁ డటంచుఁ ననుచు

---

౧. యని. ౨. ప్రభ.

నవిరళప్రీతి మున్నారగించుచును
శివమూర్తి గూర్చున్న సింహాసనంబుఁ
దొలఁగఁ బుచ్చుచుఁ దళతళఁ బ్రజ్వరిలుచు
నంగరె నత్కుణమ స్వయంభులింగంబు
వంగన నాయుష్మ హృద్గత మూలమంత్ర
మిం మూర్తిమంతమయ్యెనో కాక యనఁగ
వనిత శివైక్యభావధ్యాన సుఖముఁ
తెనసి ఘనీభవించెనో కాక యనఁగ
నావామ వరమశివాచారవల్లి
నేఁ డానంకురించెనో కాక యనఁగఁ
బానర భామిని సెయుఁ గన్యాంబుప్రోక్ష
వనరాశి కరముగ్గైనో కాక యనఁగ
జలజాయతాక్షి విశ్వాసంబు నివ్వ
టిలి గంపెరింపఁబడెనో కాక యనఁగ
నంగారి సతిచేత కమరి ప్రమంగు
* [ఘంము దా మహిఁ దేజరిలెఁ గాక యనఁగ
గలన హృద్ధ్యానలాలన పరంజ్యోతి
నెంకొని యుంఁ బ్రజ్వరిలెఁగాక యనఁగఁ
బనుగొన నాతిసౌభాగ్యాతిశయత
యొనయుచుఁ గరిగొనియెనో కాక యనఁగ]

* కుంపలీకరణము చేసిన పాఠములకు సంస్కృతానువాదము లేదు. కొన్ని ప్రతులలో తార్మారుగా ఉన్నది.

మునుమూర్తి హీనమయ్యును రాహు వవని
నినశశిగ్రహణంబులను దోఁచునట్లు
గణుతింప రూపులేకయు మారుతంబు
ద్ఘ్రాణరేణుసంగతి గంపమనట్లు
హాసుఁడు నిరాకారుఁడయ్యు * (సూరాంబ
వరమనోభక్తి) భావనఁ గానఁబడియె
సంగనబసవయ్య సద్భక్తిమహిమ
వంగకాయలు ప్రాణలింగంబులయ్యెఁ
బెల్లంబు బల్లేశు మల్లయ్య మహిమ
సల్లీల వలయుఁ గుంచము లింగమయ్యె.
బాటివిరుఁడు కాట కోటయ్యగారి
యేట పొత్రకయుఁ దా నిం లింగమయ్యె
విమ్ములగి బాపూరి బ్రహ్మదేవయ్య
నమ్మి పిల్చుడును గగ్గలు లింగమయ్యె
సరళసద్భక్తిమైఁ జండీశ్వరునకు
సురలెల్ల జూచు నిసుక లింగమయ్యె
నా నాయనారికి న. [illegible] నెఱుఁగ

* ‘భక్తి [illegible] మనో [illegible] గానఁబడెను’ అని ప్రాత ప్రతిపాఠము. సంస్కృత గ్రంథములో ‘నిరాకారోఽపి సర్వేశ స్సూరాంబా[illegible]ర్థా, ప్రత్యక్షం [illegible] భవత్’ అని ఉన్నది. దాని కనుగుణముగా పంక్తి [illegible] మాటలను నేను చేర్చినాను. —చి. నా.

౧. [illegible]; బాహులారి.

పీఠా ప్రకరణము

మానుగా నాభోఁతు మహిలింగమయ్యె
[1]భాసిలు[2]దేవగ దాసయ్య[3]బాస
నాసక్తి ఘటసర్ప మది లింగ మయ్యె
నమితసన్నుతికి [4]సిద్ధమరాయనికిని
రమణమైఁ దనశరీరము లింగమయ్యె
ననఁగ విందుము దొల్లి యాద్యోక్తులందు
గనుఁగొనఁబడియె నిక్కంబుగా నిప్డు
డంగన సూరసానమ్మ గారికిని
జంగమంబ స్వయంభులింగమై [5]పొలిచె
ననుచు సద్భక్తగణావలి యుబ్బ
యనురాగ మొంద సూరాంబయు నంత
నందమై తనరారు నాలింగమూర్తి
నందంద తనకన్నులారఁ జూచుచును
నలి రేఁగి వీఁడువో నాయింటిలోనఁ
జెలఁగుచు నారగించిన జంగమంబు
వీఁడువో భవ్యుఁడన విశ్వధరిత్రి
నేఁడును రక్షించు నిజదయాపరుఁడు
వీఁడువో హరుఁడన విశ్వధరిత్రి
వేఁడికంటను జూచు విశ్వప్రతాపి
వీఁడువో వేనవేల్విధములఁ బొగడ

దేసిగా ౨. దేవర. ౩. రావ. ౪. సింహము. ౫. తోఁచె.

మూఁడు మూర్తులకును [1] మొదలైనమూర్తి
వీఁడువో విష్ణుని విధిఁ గాదనఁజెచి
నాఁ డురులింగమై నలి నున్నవాఁడు
వీఁడువో రుద్రుండు విశ్వాధికుండు
గాఁడన్న వ్యాసునికరముఁ గొన్నతఁడు
వీఁడువో శౌడలేక వినువీథిఁ బరుగు
మూఁడుపురంబులు మున్నోర్చినతఁడు
వీఁడువో హరిపుత్రు విషమనేత్రాగ్నిఁ
జూఁడి భస్మముగాఁగఁ [2] అప్పుచ్చినతఁడు
వీఁడువో జగములు వినుతింపుచుండ
నాఁడురూపము సగమైయున్నయతఁడు
వీఁడువో కుండన్న వీరశైవులకు
నేఁటిసవరములు [3] వదనల్లునతఁడు
వీఁడువో జగములు [4] వినుతింపుచుండ
మూఁడుగన్నులు దాల్చి మురియుచున్నతఁడు
వీఁడువో దక్షుని పశిరస్సుఁ జేసి
వేఁడిమిఁ గాల్చిన వీరభద్రుండు
వీఁడువో యప్పైవ్వాతపథము ననుష్ఠించి

౧. మునుమైన. ౨. సేసినయుం. ౩. నోఁడిచ్చు. ౪. వెలుచుచునుండ.

లేఁడన్న మునులఁ దూలించినయతఁడు
వీఁడువో నిజతత్త్వవేత్తల [1]జట్టి
కాఁడయి భవవార్ధిఁ [2]గడవెడునతఁడు
వీఁడువో యా చతుర్విధమోక్షములకు
ఱేఁడునా మహిమమిరాజినయట్టి [3]యతఁడు
వీఁడువో మిమ్మెల్ల వెఱ్ఱులఁ జేసి
నేఁ డంత్యజుండన నెగడినయతఁడు'
అనుచు హస్తాగ్ర లపాంగమార్గములఁ
జనఁజనఁ జేతులు సాచి సూపుచును
ననుకీర్తిసేయు సూరాంబిక నంతఁ
గనుఁగొని ద్విజులు రాజులు సర్వజనులు
మది నద్భుతము సంభ్రమంబును బెఱపి
ముదముతో [4]నొంపె ంపె ముప్పిరిగొనఁగ
నంతంత సాష్టాంగులై సూరసాని
కెంతయు భక్తితో నిలఁ జాగిమ్రొక్కి
హాయని గానఁగ మాకు నలవియే [5]తల్లి !
హరుఁడవు నీవ నగ్గరుఁడవు నీవ
ధాతవు నీవ విధాతవు నీవ

౧. బా(పు)ట్టి. ౨. గడ కేర్పునాడు. ౩. ఘనుఁడు. ౪. నంపంగ. ౫. తొల్లి.

మాతవు నీవ వేమాట[1]లు నేల
యిట్టి నెట్టణభక్తి యిట్టి విశ్వాస
మిట్టి సాహసవృత్తి యెందును గలదె?
విందుమే యిట మున్ను వేదశాస్త్రములఁ
గందుమే మూఁడులోకంబులఁ దల్లి
సల్లవో మాయమ్మ సల్లవో తల్లి
సల్లవో పార్వతి సల్లవో గౌరి
యగణితంబగు నీమహాత్మ్యాతిశయము
వాగడంగ గోచరంబగునమ్మ [3]మాకు
నెఱినొక్కమాటికిఁ గఱకంఠుఁడైన
నెఱయ నీమహిమలోఁ దెలియఁగలేఁ[4]డనిన
నేమని చెప్పుదు నేమనియందు
నేమని వర్ణింతు నేము మర్త్యులము,
మందబుద్ధులము, సన్మార్గదూరులము,
ఛాందసులము, వేదజడులము, గర్వ
చండాలురము సదాచారదూరులము
దండధ[5]రోద్దండ దండపాత్రులము
దప్పులు మాయందు దలఁపంగ వలవ

౧. లేటికిని; నేమిటికి. ౨. యందు ౩. మాకు; తల్లి. ౪. డమ్మ; పవని. ౫. రాయస.

వచ్చెడే మధమచర్మావృతరుద్రుఁ
డంత్యజుఁ డంత్యజుఁ డంటి మాయయ్య
నంత్యజుం జేయయ్య నంత్యజుం డన్న
ద్విజులము దార యంత్యజులము గాక
ద్విజులమే యని చాఁగి వెండియుమ్రొక్కి
సకలమానవులు మస్తకతటన్యస్త
ముకుళితహస్తులై మొగి జయవెట్ట
భూతలేశ్వరుఁడును జేతులు[1] మొగిచి
చూతతభక్తి సాష్టాంగుఁడై మ్రొక్కఁ
బరమానురాగసంభరితాత్ములగుచు
హరుభక్తు లేతెంచి మాసూరమాంబ
పాదాబ్జములమీఁదఁ బడియుండువారు
పాద రేణువులందు పడి[2]పొర్లువారు
పాయకచుట్టును [3] ప్రణుతించువారు
నాయమ్మ నెత్తుక చూడెడువారు
నాయమ్మ నాయక్క నాతల్లి యనుచు
నాయతప్రీతి ముద్దాడెడువారు
మొలలను దలలను మ్రొక్కులు వారే
నలుఁ జుట్టుకొని ప్రీతి నటియించువారు

---

1 మోడ్చి. 2. పొరల్. 3. బడియుండు.

సెలఁగుచుఁ జూరిలో సెంబళికోల
నలి దూసికొని కేళికలు సేయువారు
వారక కత్తియు నారెయుఁ బట్టి
యూరక నెగిరి యెగిరి యాడువారు
నలరి యుపాసరక్తులు దారతార
తలలపై నిడుకొని యెగ నాడువారు
వాటిహర్షమున సంబరపుఁ గొక్కుఁజొక్కఁజే
తాటించి యూరారఁ గరియించువారు
నాచెన్నఁ బ్రాఁకియుమ సందడిఁ జెమట
పై చుచుఁ బట్టిన పసినాడువారు
సుట్టను గప్పటల్ పెట్టి పెట్టి పెట్టి
నెట్టిన గునిసి గునిసి నాడువారు
ముదితసద్భక్తి సమున్నత మహిమ
నవసవ్యములఁ గూర్చి పాడెడువారు
ప్రకటించి దాసనాయకుని గీతములు
సుకరోక్తిఁ బాడుచు సోలెడువారు
మఱియుఁ బురాతన మహితగీతములు
దఱితఱిఁ బాడుచుఁ దమకించువారు
పంచమహావాద్య పటలంబు లులియ
నంచితప్రీతిమై నాడెడువారు

గోయని యార్చుచు గునిసి యాడుచును
ఘే యని చాంగుభళా యనువారు
ప్రీతియెలర్ప విభూతి వసంత
మాతతప్రీతిమై నాడెడువారు
దవిలి యప్పాట భక్తవ్రాత ముబ్బి
శివమహోత్సవములు [1]సెలంగి చేయుచును
బరగ నాయూరి యాబాలవృద్ధాదు
లరుదొందఁ [2]గన్యాకన్యాంగనల్ మఱియుఁ
జను వెంచి పాదాంబుజంబుల కెఱఁగి
యనుకీర్తిసేయంగ నా[2]సూరసాని
యప్పరగంటను [3]దొంటియట్ల సద్భక్తి
యొప్పారి వర్తించుచుండె నంతటను

ఆరాధ్యశైవు లింగార్చన

జంగమసహిత సంసార విరహిత
భంగుర[4]గుణజైత్ర ప్రమదాశ్రునేత్ర
సద్భక్తతిలకసంజనితముత్పులక
సద్భావనోపేత సత్యసంధాత
గద్గదకంఠహృద్గతసితికంఠ

౧. సేయునంతటను. ౨. సూరమాంబ. ౩. దొల్లిటట్ల. ౪. మరు.

వర్గతభక్తసందర్శనాసక్త
పరిచితవిఖ్యాత భక్తివిజ్ఞేత
[1]యరివర్గగిరీశంబ యగు సూరమాంబ
భక్తైకచైతన్యుఁ [2]ప్రణాతిసర్జన్యుఁ
సూక్తాభిమాన్యుఁ [3] దోదకధన్యుఁ
సననీతిమన్యు నియంత్రితైన్యుఁ
సంహృతభవజన్యుఁ స లైకమాన్యు
ఘాతమాలిన్యు ని ేకా న్యు
హితమ ధైర్యు సగతకాంక్షన్యు
సమితవదాన్యు ససన్యనామాన్యుఁ
శమితజఘన్యు నాథపాదాంబుమన్యు
ఖండితభవబీజు దండితవిషయు
మండితసర్గాంకుఁ బండితారాధ్యు
ససద్భృతభక్తిరసామృతవార్ధి
చెసంగ వసుధార విని టుకొనఁగ
సంతర్పితసాంబ యఘుగిరీశంబ
శాంతగుణకదంబ గాంత సూరాంబ
వేరెన్నఁబడిన శ్రీ బద్దెవి నేమ
నారాధ్యులాదగా నలరుజంగములు

---

౧. హరివర్య. ౨. ప్రమితప్రజన్యు. ౩. నిష్టగోసేవ.

వెలిలి ఖండితవిభు దర్శించువేడ్క
నిపుణంగ సద్భక్త[1]నివహంబు వొదల
[2]సరుదెంచుచుండఁగ నంత నిక్కడను
బరమమాహేశ్వర పట్టబద్ధుండు
శివభక్తి [3]శుద్ధుండు [4]చిత్సమృద్ధుండు
భవ[5]గుణానద్ధుండు [6]ప్రణవసిద్ధుండు
హతజైనబాధుండు [7]భూత[8]సమృద్ధుండు
[9]ప్రసిద్ధశ్రద్ధానిబద్ధకారణ వి
శుద్ధసంతత[10]సమిద్ధహృదబ్జ
మధ్యవికస్వర మహితనిష్ఠైక
సాధ్యుండు పండితారాధ్యుండు శివప
దధ్యానసుఖనిరంతరుఁ డొక్కనాఁడు
మధ్యాహ్నవేళ సమ్మదము నర్థిన్
నధ్యాత్మ[11]విద్యేతరాద్యాగమోక్తి
విధ్యుక్తతంత్ర సాన్నిధ్య సత్క్రియలు
సాంగమై తనర లింగార్చనోద్యుక్త
సంగతమతిఁ బ్రహర్షము దళుకొత్త

---

౧. నికరంబు. ౨. సరుఁదెంచుచునుండె. ౩. సిద్ధుండు. ౪. చిచ్ఛివసమృద్ధుండు. ౫. పగా. ౬. రు(బు;వృ)ద్ధుండు; రుద్రుండు. ౭. ప్రణుత. ౮. మత. ౯. సముద్రుండు. ౧౦. సమ్మితే; నిమిత్తే. ౧౧. విద్యాగమాద్యుక్తయుక్తి.

నతివిహితము స్మృతమతులకు మఱియు
శ్రుతివిహితంబగు రుద్రాక్షచయము
సంతతసక్తతకర్మసఫలభావమున
నెంతయుఁ బ్రీతి వహింపఁగ వలయుఁ
గావున వేదవేదావనానోక్త
శైవశాస్త్రాగమ సంహితాదుల
నిమ్ములఁ దా 'ననసంఖ్యాయ గుణాని
కోష్ఠాని మీఁద యర్థిస్తున నంద
యొనరంగ 'వారుణ ముత్సృజ్య' యనియు
ననుష్ఠి 'నాగ్నేయ మాచరేత్తనియు
భసితమహాత్మ్య మిం పెసగంగ మఱియు
బసరించుటను జేసి పలుతీర్థములను
మునుఁగు జలస్నానములు నేస నేల
యొనరి భూతిస్నానమున కెనగామిఁ
బూని భూతిస్నాన మానుంపు సేయు
స్నానంబు లెపి గజస్నానంబు లగుటఁ
గప్పలు మీలు జల్గలు నీటిలోన
నెప్పుడునుండియు నిల శుచిగామిఁ
గట్టిఁగోసిన మేను జొత్తిల్లఁ గడుగ

౧. మడుగు.

సత్త్వశుద్ధిగా దనువాక్యమునికి
వేయువిధంబుల వెలిగస్త్రాన దరుఁ
గాయలోపలి చేఁదు నాయని యట్లుఁ
దాంట వెండియుఁ గాలాంతకామితాంగాలను
వెలియ నస్త్రమును భూతిస్నాన మనియు
శ్రీప్రసాదానఁ దాఁ గాంచుట ప్రత్యక్ష
సత్ప్రసాదము మల్లికార్జున శివయోగి
యంగి భూతిస్నాన మంగీకరించి
సంయమి త్రిపుండ్రరేఖలు ధరియించి
శిరమునఁ జేసులు శిఖను గర్తములు
నురమునఁ గాముగ నుపవీత ధాత్రి
శివపురాణమునందు చెప్పినయట్టి
లింగరిత ప్రతి రుద్రాక్షముల్ దాల్చి
నారావ్యసనదక్షసం[3]పావ్యగీతములు
గద్యపద్యములు నాకాంక్ష బాడుచును
బహువిధ వేదశాస్త్రములు వివరించి
మొదలు జంతువులను మ్రొల్లన నూఁకి
ఖ్యాతిసూక్తం 'సర్వకార్యేషు వస్త్ర
పూతోదకం' బని పొల్పుఁ గాఁచినను

---

౧. నసు(సా)వ; వఃర. ౨. మహిమలు. ౩. వాద్య.

నేలచిన వస్త్రపూతోదకంబులను
నలినేఁగి సమ్మార్జనంబు గావించి
రక్తకంబుఁ బత్త్రముల్ గమలముల్ దాఁ
ముంగ ముకుళంబులు ముఖ్యంబు గాఁగ
నిగ్గాని పంచవన్న్యయంబులోఁ గూర్చి
పుష్పాలు వెట్టి పసుపుదారసంక్రీతిఁ
గ్రక్కున నరలోన కాణంబు లోనఁ
జక్కన్నల్పి పంచ తెక్కుము నిల్పి
యనరాదిగాఁ గెండి దూరితు లెట్టి
పసిఁడి సూరతులకు ధం మెక్కుననియు
త్రిగ్గఁ గెండిసూరతులు గావించి
రాజితంబు గఁ దీరంబుల నిల్పి
క్రమమున పాత్రోదకము నీలోద
కముఁ దగ నుష్ణోదకమును శోధించి
ఫలము లతులంబుఁ బుష్పములుఁ బ్రీతియు
నిల ధూపదీపపాత్రలు తగ్గంబు
గలపంబు గస్తూరి వెలయఁ బచ్చని
నలిఁ గుంకుమము జందనము గంధంబు

౧. కపుపులు. ౨. కదంబముల్ క్రొ. ౩. త్రగ్గ. ౪. మేదన విధూతి.

గద్యారసహితంబుగా విడియంబు
అర్పింపఁబడిన పదార్థంబు లెడమ
దక్షిణ నిడి యటఁ ద్రివిధోదకమ్ము
లాకొక్క పడిగంబు లాడఁగూర్చి మున్ను
మస్తకంబున దగ్గామతిఁ ద్రోసి గుడుచు
హస్తంబిడిన నాస్త్రీకది శుద్ధగాన
తనుశుద్ధి గుఱుఁడు చేసిన దానఁ జొక్క
తనుశుద్ధఁ జేసుకోఁ దనకుఁ దావశమె ?
తనుశుద్ధఁ జేసికోఁ దాను నేర్చినను
మును గురుచెల్లు నిమ్ముల నట్లుఁగాక
నిన్నుఁబొసఁగ్నయదొప్పట యావిముక్తభూమి
²యవ్వుడఁ బూజాస్థాన మదిశుద్ధిగాక
మున్ను శుద్ధస్నానమునఁ గూడుచుండి
యున్న నప్పట శుద్ధ నోఁటికిఁ జేయ ?
దేవదేవుని సన్నిధిని శుద్ధివడయు
భావింపఁ బత్పదార్థావలిగాక
యుక్తపదార్థాలి కెల్లఁ సిద్ధించు
శుద్ధ పంచేంద్రియ చుంబకుచేత ?
శుద్ధానిషిద్ధ ప్రసిద్ధ ప్రబుద్ధ

౧. నాఁడే. ౨. కట. ౩. యవ్వల. ౪. ఈల.

నోలసిన వస్త్రపూతోదకంబులను
వలికేఁగి సమ్మార్జనంబు గావించి
[illegible] కలుఁ బత్రముల్ కమలముల్ [illegible]
ముంగు ముకుళంబులు ముఖ్యంబు గాఁగ
నిగ్గాఁకి పంచవన్నియలతోఁ గూర్చి
ముగ్గులు పెట్టి సమాదరసంప్రీతిఁ
గక్కున నరలోఁ [illegible] లోపలఁ
జక్కన్ని [illegible] తెక్కన్నము నిల్చి
యనవాఁడఁగాఁ గెండి యారతు లెల్ల
వసిఁడి యారతులకు వెల మెక్కువేనియు
ప్రాజ్ఞులుఁ గెండి యారతులు గావించి
రాజితంబుగఁ [illegible] నిల్చి
క్రమమున హస్తోదకము [illegible]తలోద
కముఁ బగ ముఖ్యోదకమును సాధించి
ఫలము లక్షతంబుఁ బుష్పములుఁ బత్రియు
నిల ధూపదీపపాత్రలు [illegible]
కలంబుగ కస్తూరి పెలయుఁ [illegible]
నలిఁ గుంకుమము జందనమును [illegible]

---

౧. [illegible]. ౨. [illegible]. ౩. [illegible]. ౪. [illegible]
విధూతి.

కర్పూరసహితంబుగా విడియంబు
అర్పింపఁబడిన పదార్థంబు లెడమ
దక్షిణ విధి యటఁ ద్రివిధోదకమ్ము
లోకోక్తి పడిగంబు లోనఁగూర్చి మున్ను
పుస్తకంబున దశనామవిధితోడ గురుఁడు
హస్తంబిడిన నాస్తికది శుద్ధగాన
తనుశుద్ధి గురుఁడు చేసిన దానఁ బోక
తనుశుద్ధిఁ జేసుకోఁ దనకుఁ దావశమె?
తనుశుద్ధిఁ జేసికోఁ దాను నేర్చినను
మును గురుండ్ల యిమ్ముల నట్లఁగాక
నిజమైన యచ్చోట యావిముక్తభూమి
[3]యవ్వుటఁ బూజాస్థాన మదిశుద్ధిగాక
మున్ను శుద్ధస్థానమునఁ గూడుచుండి
యున్న నచ్చట శుద్ధి నేఁటికిఁ జేయ?
దేవదేవుని సన్నిధిని శుద్ధవడయు
ధ్యానింపఁ దత్పదార్థావలిగాక
యుక్తపదార్థాలి [4]తక్కెట్లు సిద్ధించు
శుద్ధ పంచేంద్రియ చుంబకుచేత?
శుద్ధానిషిద్ధ ప్రసిద్ధ ప్రబుద్ధ

---

౧. నాఁడె. ౨. కను. ౩. యవ్వుల. ౪. కల.

నోలసిన వస్త్రపూతోదకంబులను
నలికించి సమ్మార్జనంబు గావించి
¹కళికలుఁ బత్రముల్ గమలముల్ బంధు
ములు ముకుళంబులు ముఖ్యంబు గాఁగ
నిగ్గారు పంచవర్ణయుతంబులఁ గూర్చి
స్రగ్గులు వెట్టి సమాదరవృత్తిఁ
గ్రక్కున నరలోన ²కరణంబు లోనఁ
జక్కాన్కి ³పసంబు చెక్కను నిల్పి
యనలారఁగాఁ బిండి గారాను వెట్టి
పసిఁడిపూరకుంభకు గౌ మెక్కు నివియు
ప్రాజ్ఞులఁ బిండిగారాతుంబు గావించి
రాజితంబుగఁ బన్నీరంబు నిల్పి
క్రమమున పాత్రోదకము బొతలోద
కముఁ దగ నష్టోదకమును సాధించి
ఫలము లతులంబుఁ బుష్పములుఁ బత్రియు
నిల షూపదీపపాత్రలు ⁵గుగ్గులంబు
గలపంబు గస్తూరి వెలయఁ బన్నీరు
నలిఁ గుంకుమము జందనమును ⁶గంధంబు

౧. కళికలు. ౨. కరణముల్ క్రి. ౩. ప్సు. ౪. ముద్దన;
విభూతి.

గద్యారసహితంబుగా విడియంబు
అర్పింపఁబడిన పదార్థంబు లెడమ
దిక్కున నిడి యటఁ ద్రివిధోదకమ్ము
ప్రాక్ప్రాక్క పడిగంబు ప్రాడఁగూర్చి మున్ను
మస్తకంబున దగూమతి[1]తోడ గురుఁడు
హస్తంబిడిన నాత్మ[2]కది శుద్ధగాన
తనుశుద్ధి గురుఁడు చేసిన దానఁ బోక
తనుశుద్ధిఁ జేసుకోఁ దనకుఁ దావశమె?
తనుశుద్ధిఁ జేసికోఁ దాను నేర్చినను
మును గురుండిల యిమ్ముల నట్లుఁగాక
ఇప్పుఁడున్న యచ్చోట యవిముక్తభూమి
[3]యవుటఁ బూజాస్థాన మదిశుద్ధిగాక
మున్ను శుద్ధస్థానమునఁ గూరుచుండి
యెన్న నచ్చట శుద్ధి యేఁటికిఁ జేయ?
దేవదేవుని సన్నిధిని శుద్ధివడయు
భావింపఁ దత్పదార్థావలిగాక
యిద్ధపదార్థాలి [4]కెట్లు సిద్ధించు
శుద్ధి పంచేంద్రియ చుంబకుచేత?
శుద్ధానిషిద్ధ ప్రసిద్ధ ప్రబుద్ధ

---

౧. వాఁడె. ౨. కను. ౩. యవుల. ౪. కల.

శుద్ధవేదాంత సూక్ష్మలింగంబు
శుద్ధిసేసెదనను [illegible] జముఁడు
బుద్ధిహీనుఁడు భవబద్ధుఁడు గాఁడె
యనురితా[illegible] [illegible]
పతిపురోహితుఁడైన [illegible] మాత్ర[illegible]
[illegible] సింహం [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] దేవి
సోమమాత్రమున [illegible] [illegible]
[illegible] మాత్రశుద్ధ [illegible] [illegible]యు [illegible]
[illegible] [illegible] [illegible] శుద్ధ[illegible]
గా[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible]దక [illegible]
[illegible] నిరీక్షణ [illegible]
నా [illegible] [illegible] శుద్ధ
గా[illegible] [illegible]
సాక్షి [illegible] [illegible] ము
లక్షిఁ గావించు [illegible]
నుష్ణ భక్తావళి యుత్సవంబున
సన్నుతిసేయుచు [illegible] మాత్మమున

---

౧. పం. ౨. సర్గ. ౩. ౦౦త్రి. ౪. [illegible]త్రకాకృతము.

మల్లికార్జునుఁడు సన్మతి నాచరించు
సల్లింగపూజావిధానము సూచి
యతిశయ విధినిషేధాంతరభక్తి
మతి శివాచార సన్మార్గప్రయుక్తి
సకలోత్క్రియకరణ సత్ప్రసాదాంగు
[illegible]కు సకలీకరణంబులకు [illegible]
[illegible]భక్తి లింగశిరోపాసనాత్మునకు
నాసనస్థేవరా[illegible]జము [illegible]
సకల రంగన్యాసములను కరన్యాస
ములు భక్తిన్యాసకలింపచిహ్నంకు
సహస చక్రనేశవందిరభక్తి
[illegible] కేసులకు దర్శనక్రియలు
దోషముల్ దోషింము [illegible]ష్టిభక్తి
పోషకునకు [illegible] దోషణక్రియలు
మహితసన్నుత నానిహాతచిద్వహ్ని
దహనాంగునకుఁ బునర్దహనంబులేల
యఘుతప్రసాదామ్మాత్మప్లావ
నునకేల ప్లావనంబులు చిత్ర ననుచఁ
ప్రత్యక్షగ్నను ప్రతిబింబ మరయ

౧. పాఠం.

నిత్యస్వతంత్రసన్నిహిత లింగంబు
సస్ఫటికస్ఫటి సల్గావహించు
తత్ప్రులఁ దామసధ్యాంతాత్ముఁ డగుచు
గుణిఁ బావహించిన వరలింగమూర్తి
ధరవిసర్జించు విస్తర[1]పాతకులకు
సంతత ప్రాణనిరంతరలింగ
వంతు[2]ర్గాసంప్రో మైవడి నిర్ప్రాంచిన
వరవృపై వేల్పు నావహనంబు సేసి
ధర విసర్జించిన వరవృషభేంద్రు
గుణిఁ బావహించిన వరలింగమూర్తి
ధరవిసర్జించిన వాఁడుఁడె నేఁడు[3]
యటుగాన నిర్ద్యంబు లావాహనంబు
లట విసర్జనములు; [4]నది సిద్ధుఁ గాక
యంగమూధ్యంతర మగు నప్రధాన
మంగజాతికి బాహ్య మగుఁ దప్రధాన
మంగీకరింపక మాధ్యంతరాంగ
మంగీకరించుట యవిశిష్ట యగుట
నూహింప నభ్యాసయోగమార్గములు

---

౧. వాగకములు. ౨. లింగస్థ: లంపటి. ౩. సల్లను.
౪. యవక.

సోఽహముల్ గీహముల్ ద్రోహముల్ గాక
యక్కలింపులు వాయు వెక్కనూర్పుటలు
ముక్కుపట్టుట దాలుదిక్కుసూచుటలు
నిజానిజ స్నీంగుటల్ నెక్కొన వీఁపు
విఱిచికొనుటలును వెడగుముద్రలును
ఱిఁడిముడి పరాసముల్ [1]సికిలించుటలును
[2]బడిబడిజపములు పెఁడస లెన్నుటలు
గుమగుమఁ గట్టించు ముద్దు బట్టబయఁ
మడియింపఁ బలిపోయు మానసార్చనలు
నావరణాది సింహాసనపూజ
గావించుటయు నాఁడఁగా నిట్టికర్మ
యోగంబు మిాఱు వేదోక్తసద్భక్తి
యోగంబునకుఁ గూర్చు ముద్రం బెట్లనినఁ
ప్రకటించెఁగాక చేసెను నిశ్చయంబు
ప్రకటించెనే సకలకరణాత్మలను
మూలకంజాసుని మన్నించినట్లు
పరానుల-దానుల మన్నించె నెట్లు? .
నేసిరాజు శిరోని[3]వాసియైనట్టు
లాసనవిధులను వారుఁ మండె నెట్లు?

---

౧. చింతించుట. ౨. ఉపసుల. ౩. వాసుఁడై.

తివిరి యుత్పత్తి స్థితిన్యాయరీతులఁ
కవిలెచే భోగయుఁ దవిలిన యట్లు
నలుచె నోహింనకు నరహఁ [illegible] ధారగి
నలుచచే ము[illegible] లావాహన [illegible]ను
బూని [illegible] హూవాక[illegible] నావిన[illegible]
[illegible]రాకనె [illegible]హాన[illegible] వినము[illegible]
కసిచిచె [illegible] [illegible] ముంకు
నో[illegible] [illegible] [illegible]
మ[illegible] [illegible] [illegible] [illegible]
గు[illegible] వే [illegible] [illegible]
[illegible] నుగాక [illegible]కున[illegible] [illegible]
పు[illegible] [illegible] [illegible]
[illegible]మువే [illegible] [illegible]
ను[illegible]గా కనును [illegible] [illegible]యను
[illegible] [illegible] నుప్రార్థ[illegible]తిసి[illegible]
[illegible]తిముల్ [illegible]
[illegible]ష్ట[illegible]గసి[illegible]
[illegible] [illegible]దా[illegible] పాద[illegible]
వైవాత్మ[illegible] [illegible] [illegible]

---

౧. నారికే[illegible]. ౨. వేదార్థ[illegible].

దీక్షాప్రకరణము

కేవలభక్తి సద్భావనోపేత
వీరమాహేశ్వరాచారమార్గాను
[1]సారిమై 'శివతత్త్వసార' సత్కృతిని
గాదె కేవలభక్తిగతిఁ బ్రతిష్ఠించి
గాదటఁ దాను నట్ల వర్తించు
చున్నవాఁడని [2]యెంచియును బ్రశంసింప
మున్నఁ బేర్కొన్న మల్లికార్జునుండు
నష్టవిధార్చన వ్యతిరిక్తమైన
యుపాంగభక్తి క్రియలు సాంగముగను
[3]ప్రతిషోడశోపచారక్రియాతతి
రతి రాజసదుపచారములు శోభిల్ల
సహస్రైకలింగనిష్ఠాపరతం బ్రె
మహిం దనర్ఘ్యక్తి సమగ్రత దనర
నభిరమ్యలీల లింగార్చన సేయ
నభిముఖుండై హృదయాబ్జకర్ణికను
నెప్పుడు తన ప్రాణలింగంబు సజ్జ
[4]నుప్పళింపుడుఁ దక్కియోపలింగంబు
దళతళమని ప్రజ్వరిలుచు నాత్మను
కలితమై దృష్టినోగమ్యమై వెలుఁగ

---

౧. సారమై. ౨. యెద్ది. ౩. ప్రతి. ౪. నుప్పరించును.

నాలింగమూర్తి నెయ్యారి దియ్యారి
మూలారి దారారి ముద్దును ముద్దు
క్రాంతియుఁ గాంతియు రంగు బెడఁగు
ఖ్యాతి విఖ్యాతి వర్ణము సద్గుణము
జాతియు కీర్తియుఁ గదవును ముదముఁ
ప్రీతియు రతియుఁ బెంపును సొంపు
చేవును నోవును నెమ్మియుఁ గలిమి
[1] ప్రాపును దాపును రూపురేఖయును
మురువును నెరవును మురిగియును నిగిగియుఁ
[2] ...లును [3] ...లుఁ బ్రసూర్తి [4] ...
సెన్నును సన్నును ...లువును నలువు
నున్నతి సన్నతి యున్కియు ...
...లియును ...లియును లాగును బాగు
[5] ...లువును ...లుపుఁ బ్రసూర్తి విసూర్తి
ధరిత్రమై ... ...యు...
...వునఁ జూసిన గతిఁ ...
బండితలో ... నారాధ్యులయందు
గండరించినయట్లి గతిఁ [1] గుర్తుదముగ

---

౧. ప్రా. తా. [illegible]
౨. ప్రఖ్యాతి. ౩. విఖ్యాతి. ౪. [illegible] ౧౦. [illegible]
[illegible]

నచ్చుగా నాపండితయ్య కన్దోయి
నచ్చొత్తినట్లు తా నచ్చెరువంద
వర్తిల్లఁ బండితమల్లుచక్షులను
కీర్తించిన మహాత్ముఁ గిలిబిలిగోవ
నా పండితయ్యయు నట మున్ను తనదు
మూర్తులు ప్రసంద ముట్టి ముట్టాడ
ననిమిషకేశవార్య లింగంబు
ననిమిషుండై చూచునట్లు చూచుచును
నప్పకరుణఁ గేశయ్య భక్తిఁ దనకన్నుఁ
గనఁ గ్రేఁగుంబగఁ జూచుకరణిఁ జూచు
గద్దీశు మననయ్యగారు నర్తించి
హర్త్యపుఁ జూచె నన్నట్లు చూచుఁ
దపిలి నారసిన దృష్టి సంతృప్తులై యురయ
శివదేవుఁ బ్రభువుఁ జూచినభాతిఁ జూచు
సంగగుణాతీతుండై లింగమూర్తి
భృంగీశ్వరుండు సూచుసంగతిఁ జూచు
నందికేశ్వరుఁ డవినాభావలీల .

---

౧. విలిలి; విలివిలి: ౨. ముట్టంగ; ముట్టాడ. ౩. సంస్కృతములో 'అంత్రగోత్ర' అని యున్నది. అనువాదకుఁడు 'శ్రేణులు' అని చదువుకొన్నాఁడు. 'భావముగా' అని కవిహృదయము. ౪. నేత్ర.

గంధర్వహారముఁ జూచు క్రమమునఁ జూచు
దగిలించుఁ [1]దాటించు [2]దానవతిగొల్పు
నిగుడించు [3]విస్తరించు [4]కేమిగాను వాఁచు
సంధించు సారించుఁ జనఁ [5]జొన్పు నునుపు
బంధించు [6]బిగియించుఁ బైకొల్పుఁ జంపు
నెక్కొల్పుఁ గొనఁగొల్పు నంకొల్పు నిల్పుఁ
జెక్కొల్పుఁ బారికొల్పు నమకొల్పుఁ గల్పుఁ
జిక్కించు నాటించుఁ జెదరించుఁ జేర్చుఁ
[illegible] గోలించు [illegible] [illegible]
[illegible] [7][illegible] [illegible]
[illegible] [illegible] [8][illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] చిక్కు
[9][illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
రతిఁ గంప్పె [illegible] [illegible]

---

౧. దాటి (జి) ంచు. ౨. తడ్డగి; [illegible]. ౩. [illegible]. ౪ నమ్మించు. ౫. గొల్పు. ౬. బోధించు. ౭. [illegible] (గ) యించు. ౮. [illegible] (ర). ౯. ప్రాది. ౧౦. నంపచిక్కు.

డీ షా ప్ర క ర ణ ము

గతిఁ [illegible] నెంయిమి లింగమునంద ప్రా[illegible]కి
[illegible] క్యము [illegible]నుర్థగుఁ [illegible]యఁబడిన
[illegible] ముం [illegible] [illegible] ముయుఁ గాఁడి
[illegible] [illegible] [illegible] [illegible]ఁగిలించు
[illegible] [illegible] [illegible] [illegible]ఁగిలించి
[illegible] [illegible] [illegible]నవా[illegible]
[illegible] [illegible] ము [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible]నము [illegible] నిలిపి
[illegible] [illegible] నాతి య ట్లనఁ[illegible]
పెనఁగిన [illegible] [illegible]ఁగి పెనంగి
[illegible] [illegible] [illegible]టు శింబ్రకుచేత
[illegible] [illegible]టిన[illegible] దా [illegible] యంటి
యం[illegible] [illegible]ద్రవ్యములు [illegible]దగులొ[illegible]
[illegible]నంబు[illegible] [illegible]నమున [illegible]నజహా[illegible]ఁ బాదివి
[illegible]పైఁ [illegible] [illegible] లుమువడిఁ [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
నెం[illegible]కొని [illegible]లో[illegible] నుదకములు

---

౧. ప్రాకిలింగమునందియొలమి. ౨. వలన. ౩. దవిలి. ౪. బిగి. ౫. నాంగొం[illegible]. ౬. వహబడిన. ౭. వలఘ.

గంపినస్థతి గణనాథుఁ గంపి
యాకొంకఁ దస్త్రలోహంబులు జాము
నిండిన శ్రీనుపై నిరా పెండియును
[illegible]పు[illegible]పు బాతక దెనయకుఁ జనక
దవ్రుంబులు సుంకక దెమక[illegible] [illegible]
దరంబ్వా నదిలేక తిగుసుపు [illegible]
పాదిఁ బాడి దెగుడక పొంకాటుఁ [illegible]
దెంవికి విడుపక క్రేగాటుఁ జనక
కంగక తో[illegible]గక [illegible]నలు పేక
చెదక యుదరక చిసీముసీ [illegible]
తెవరక కడరక [illegible]దరన గాక
క్రొవ్వాడి సూపక [illegible] పేక
[illegible]మవ్వముఁ దప్పక మాంద్యంబు గాక
సుడివడ కెడఁగక [illegible]యక [illegible]
నడక వెన్బడక తప్పక [illegible]తాగాగక
యక్కలివడక యరగన్ను గనక
ఘెక్కక పొంగక పెడఁగుబు వడక

౧. దివిడీవు. ౨. క్రొం[illegible]. ౩. [illegible]. ౪. [illegible]. ౫. [illegible]; మారక. ౬. [illegible]. ౭. సవ్యమానకమును. ౮. [illegible]. ౯. బారు.

మిగులమిల్లి పోవక మిగులక సందు
న వెఱక నంట నీరసకలంగనీక
నాగ్ని సూనక మ్రుంగుడు వడక
నగ్ని గాక వప్పలు మూల వడక
నిమ్మ పైన ప్రాణలింగానంద
తా నిష్టుణసుధాభామా కదర —
ముదు మజ్జనాంగముల్ నానిన ద్విష్టు
వినువాని నుపూర మిగిలిన ద్విష్టు
సొమ్మరాశి ప్రాణకల్ పొల్లిన ద్విష్టు
ఘనఘూర్ణ నూపుమంగ గప్పిన ద్విష్టు
చెరగులు నారతుల్ నల్లిన ద్విష్టు
గరిము నైవేద్యముల్ గప్పిన ద్విష్టు
తెనగుఁ దాంబూలాదు లింపైన ద్విష్టు
ఘనముపుష్పాంజలు లనలాదు ద్విష్టు
గా నిశ్వరార్చన దా నిక్షుణ వి
ధానంగులం సంధానమై సిరగెఁ

౧. దుంటకంగ; దుదువంగ. ౨. ప్రాంగు. ౩. మాలు
౪. రెగ. ౫. మాప్ర. ౬. గఙపిం; గలంన.

జెన్నార నీక్రియ మున్నవసరము
సన్నుత లింగదర్శనమాత్రయంద
యంతఁ బండితమల్లికార్జునప్రభువు
సంతసం బలర సంస్పర్శః నియతి
నెన్నంగఁ జేద దాఁ [1]బెన్నిధి యుంటఁ
గన్నట్లు ప్రాణలింగము నంటి యంటి
మొఱయుంచు కరిణీ మత్తేభగామి యట్లు
పొలుపున నన్నింగిలు ముట్టిముట్టి
శర్వాణి లీలాంబుజముఁ దాల్చునట్లు
గుర్వగా సితకరాంకునిఁ బట్టి పట్టి
నాతికుచస్పర్శనము సేయు నంబి
భాతి స్పర్శన మమూకృతిఁ జేసిచేసి
పంబి ప్రాణేశ్వరుఁ బాయక యివ్వి
ధంబున సంస్పర్శనం బాచరించి
బాహుల లింగసంస్పర్శన [2]సుఖకు
తూహలం బంద [3]సమాహితలీల
నక్కజంబుగ మున్న యంగవిక్రియలు
నెక్కొనురీతులు నేతులుట్టంగ
గద్గదకంఠావికస్వర రసస

---

౧. బెన్నిరుపేద. ౨. లకుఁగు. ౩. నాతుదిమోహా; సమోహిత.

దీక్షా ప్రకరణము

ముద్గత స్తవన సంయుతవాక్యుఁ డగుచు
హారలీలఁ [1]దేలుచు హారలీల దనర
'హారలీల' యనుకృతి హారలీలఁ బొగడు
మహిఁ జెప్పఁబడు 'మహిమ్నస్తవ'ంబునను
మహిమాకరుని మహామహిమఁ గీర్తించు
మల్హారణాం బగు 'మల్హణ'ంబునను
మల్హణప్రియుని ద్రమల్హణుఁ బొగడు
శ్రీమహంబైన 'యనామయస్తవ' ని
నామ[3]యుండగు కరుణామయుఁ బొగడు
నాయతప్రీతి 'హలాయుధస్త'వంబున హ
లాయుధప్రియుఁ ద్రిశూలాయుధుఁ బొగడుఁ
బాంచభౌతికపంచపంచేంద్రియ ప్ర
పంచదూరు నుతించుఁ 'బంచర[4]గద్య' ముల
శివతత్త్వసారసంచితమహామహిమ
'శివతత్త్వసార' మను శివకృతిఁ బొగడు
మహనీయమగు 'రుద్రమహిమ' యను కృతిని
మహనీయమగు రుద్రమహిమఁ గీర్తించు
నలరు 'సంసారమాయాస్తవం' బునను
నలరు సంసారమాయాదూరుఁ[5] బొగడు

---

౧. వేలుపును. ౨. నొప్ప. ౩. యంబగు. ౪. గద్దెలను. ౫. బాడు.

'శంకరగీత' భాస్వత్పదావళిని
శంకరు దురితభయంకరుఁ బొగడు
'నానందగీతంబు' లనుపదంబుల న
దానందు భక్తగణానందుఁ బొగడు
'[1]బండారు బసవన్న [2]భవ్యగీతములు'
[3]బండారు బసవన్న ప్రాణేశుఁ [4]బొగడు
ప్రాక్తననూతన భవ్యగీతప్ర
సూక్తులవెండియు భక్తాత్ముఁ బాడుఁ
బనుగొన నిబ్బంగిఁ బాడుచుఁ బొగడు
చును నాల్క కవిత్వ శూలిఁ గీర్తింప
నటమున్న విషయగుణావళిఁ గూడ
నిటలాక్షునంద సాన్నిధ్యముఁ బొంద
మత్తిల్లి శిల లక్క పుత్తడివొందు
సత్తెఱంగున నొడల్ హరునంద పొంద
నుప్పొంగి ముడియ సీర నున్న నందణఁగు
చొప్పన దేహంబు శూలియం దణఁగ
వరుస మహాబ్ధిలో వర్షోపలములు
విరిసిన ట్లంగ మీశ్వరునంద విరియ
స్ఫీతాగ్ని చే నవనీతంబు గరఁగు

౧. బండరు. ౨. భక్తి. 3. బండెరు. ४. బాహు. ౫. మాటలు.

భాతి[౧] దేహము గుణాతీతుపైఁ [౨]గరఁగఁ
జను సదానంద సంజనితాశ్రు సమితి
నసహ్యాదీశునకు మజ్జనవారి గాఁగఁ
దనరు చిత్రాగ్రంబు దడియొత్తు గాఁగ
ఘనసత్క్రియారతి గంధంబు గాఁగఁ
బొనరు ముత్పులకలు పుష్పముల్ గాఁగ
వినుత తత్త్వవిభూతి మును భూతి గాఁగ
సతతనిజాత్మ వాసన ధూప[౩]ముగను
నతిశయజ్ఞానాంశు లారతుల్ గాఁగ
భరితనివేదిత ప్రాణప్రథంబు
హారున కర్పించు పదార్థముల్ గాఁగ
శమితేంద్రియానురాగము విడియముగ
నమితవాఙ్మణులు పుష్పాంజలుల్ గాఁగ
భావించి మఱియు [౪]మహావసరంబు
నీవిధంబునఁ జెల్లె నిల నట్లుగాఁగ
జలకంబు సేయుచో [౫]శంభునిమీఁద
నలరి తజ్జలధారనై యుండు మనసు
నాసక్తిఁ బూజించు నత్తఱి శివుని
కాసారభంబు దానై యుండు మనసు

---

౧. సంగము. ౨. సహ. ౩. మెప్పు. ౪. మో. ౫. స్వామిమీఁదటను.

మలహారునకు గంధ మలఁదు నవ్వోట
నలరినకంపు దా నైయుండు మనసు
నిందుమౌళికి ధూప మిచ్చునవ్వేళ
లందు దా వాసనమై యుండు మనసు
నీశున కారతు లెత్తెడు [1]వేళ
నా శుభమంగళం బైయుండు మనసు
నారగింపంగఁ బెట్టునట్టిచో శివున
కా రుచికరము దానై యుండు మనసు
గాన మర్త్యులకుఁ బ్రధానంబు మనసు
దా నిట్టి మనసు నీశానునియంద
లగ్నమై భక్తికళాయుక్తమై ని
మగ్నమై లీనమై మానాటఁ జేసి
యతుల బాహ్యాభ్యంతరార్చనంబులకు
సతతంబు బీజంబు [2]సన్మతిగాన
భంగిగా దర్శన స్పర్శనంబులను
లింగార్చనం బవలీల దోఁపంగ
[గణనాథునం దసంఖ్యాతులై[4]నట్టి

౧. నవ్వుడా. ౨. సన్మతి. ౩. సంస్కృతానువాదములో ఈ ఆరుపంక్తులకున్న అనువాదము లేదు. రెండు ప్రాతప్రతులలో ఈ పంక్తులు లేవు. బ్రౌను పాఠములలో గ్రంథపాతముగా ఇచ్చినారు. ప్రాత ముద్రిత ప్రతిలో ఉన్నవి. ౪. నంది.

గణములఁ గాంచి నిర్గత[1]బాహ్యుఁడగుచు
శ్రీకంఃసనకును బారిషదుల కరయ
నేకాలమున వేఱు లేకుండుఁ గాన
నాగణంబులమాఱు గాఁగఁ బ్రాణేశుఁ
డేగతియని నుతియించనో యనఁగ]
నంతట వెండియు నాపండితేంద్రుఁ
డెంతయు [2]నటువోక 'యీశ! ప్రాణేశ!
శ్రుతి 'విశ్వత శ్చక్షు రుత' యంచు నిన్నుఁ
నతిఁ జూడఁ గన్నులు దశకోటి కోట్లు
రతి 'విశ్వతోముఖ ఇతి' యంచు నిన్ను
నుతియింప జిహ్వలు శతకోటికోట్లు
భ్రాజిల్లి 'విశ్వతోబాహు' నా నిన్నుఁ
బూజింపఁగా హస్తములు గోటికోట్లు
లిల 'జనయన్ దేవ ఏకో' యనంగఁ
దలఁప మనోముఖంబు లనంతకోట్లు
గా నోసంగవె నాకుఁ గళకంఠ, శివ, స
దానంద, గురులింగ యట్లు గాదేనిఁ
గనుఁగవ యొడలెల్లఁ గాఁ జేయవయ్య

౧. బాహు. ౨. టయును. 3. నాపోవక.

యనఘ యంచును గన్నులార[1]వీక్షించుఁ
గరముల యొడలెల్లఁ గాఁ జేయవయ్య
హరుఁడ యంచును జేతులారఁ బూజించు
జియ్య నాయొడలెల్ల జిహ్వలు[2]సేయ
వయ్య యటంచు వాయారఁ గీర్తించుఁ
జెవుల కా యొడలెల్లఁ జేయఁ గదయ్య
శివుఁడ యంచును వినుఁ జెవులార నుతుల
నొడలెల్ల మనసకా నొగిఁ జేయవయ్య
మృడుఁడ యంచుఁ దలంచు వశీ మనంబారఁ'
బనుగొన నిబ్భంగిఁ బ్రార్థన సేయు
చును జూచుచును ముట్టుచును దలఁచుచును
దన్మహిమయ పించు దానిట్లు భక్తిఁ
జిన్మయానందవశీకృతబుద్ధి[3]
స్ఫురియింప శివుఁ జూచిచూచి క్రాలుచును
హరసుఖామృత మానియాని క్రోలుచును

---

౧. (జూచుచును. ౨. చేయుమయ్య. ౩. ఈపాదము తరువాత బ్రౌనుప్రతిలో "అశీలఁ బ్రమద గణానందవార్ధిఁ, దేలుచు మఱఁగుచు దృఢతరభక్తి, శివునిలోఁ జిత్తంబుఁ జేర్చి నిండియును, శివుకంటె నన్యంబు దవులక యుండి" అనేపంక్తులున్నవి. ఇవి వ్రాతప్రతులలో కాని, వ్రాతముద్రితప్రతిలో కాని లేవు. వీటికి సంస్కృతానువాదము లేదు.

దీక్షా ప్రకరణము

శివదర్శనము సేసిచేసి [1]వ్రాలుచును
[2]నవిరళోత్సవ మందియంది సోలుచును
దనుగుణంబులు దక్కితక్కి పాయుచును
ననురాగమున నన్నియన్ని యేచుచును
గణనాథులను గాంచి కాంచి మ్రొక్కుచును
బణతులారఁగఁ బాడి పాడి [3]చొక్కుచును
లీలాంబునిధిఁ దేలి తేలి యాడుచును
శూలిలోనన చొచ్చి చొచ్చి కూడుచును
సాంగంబుగా బహిరంగంబు నంత
రంగంబు దనప్రాణలింగంబుఁ గూర్చి
యున్న పండితు విష[4]యోద్వృత్తిఁ జూచి
పన్నగాంకుని భక్తిపరులు వెండియును
ననిమిషాధీశు సహస్రాంబకములు
ఘనమల్లికార్జును గనుఁగవ కెనయె?
యారయ రవివేయుహస్తముల్ వండి
తారాధ్యహస్తతోయజముల కెనయె?
వివరింప శేషుని వేయు నాలుకలు
శివకవిమల్లయ్య జిహ్వకు సరియె?
యనసేల చతురాననుని కర్ణవితతి

౧. కొల్చు. ౨. నవిరతో. 3. సోలుచును. ౪. యోద్యుక్తి.

వినుతింపఁ బండితు వీనుల¹సరిమె?
సనకాదియోగులు సన్మనోగతులు
ఘనుఁడు పండితు మనో²గతికిని బురుఁడె?
పండితారాధ్యుల పంచేంద్రియములు
³దండధరారి పాత్రంబులు గావె
పండితారాధ్యుల పంచేంద్రియములు
చండీశువరదు భాజనములు గావె
పండితారాధ్యుల పంచేంద్రియములు
ఖండేందుశేఖరు కరములు గావె?
పండితారాధ్యుల పంచేంద్రియమ్ము
లండ⁴జకల్పు ప్రత్యంగముల్ గావె
పండితారాధ్యుల పంచేంద్రియమ్ము
లొండేమి శివుభుజదండముల్ గావె
పండితారాధ్యుల పంచేంద్రియములు
వెండియు నీశ్వరు విషయముల్ గావె
వేయేల? ⁵కవిమల్లు విషయేంద్రియములు
మాయాని లో⁶–చేయు సేయనితపము
లెఱుఁగని యొఱుక; దమ్మఅవని మఱపు;

---

1. సమమె. 2. గతిసమానంబె. 3. పంచవిషాంకు నిస్తారముల్ గావె. 4. జోకొల్పు. 5. శ్రై (శివు) గన్న 6. సేవ.

దీక్షా ప్రకరణము

మొఱఁగని మేలుకువ; దఱగని నెనరు;
గఱపి పాయని కూర్మి; కలలేని నిద్ర;
గెలిచినతుర్యంబు; క్రియసెడ్డ [1]నడపు;
త్రెవ్వని త్రెంపు నె[2]తివ్వని తనివి;
నవ్వనికూర్మి యూనని పంట ప్రోది
వెంపని పెంపు లాలింపని వినికి
చెంపని తెంపు నేమింపని వంపు
నడిలేని సంధాన మెడరాని తమక
మెఱవోని నెయ్యంబు గడివోని తలఁపు
నోరికిఁ గల్గునే యీపండితయ్యా
గారిక కాకంచు వారక పొగడ
నంత నితాంత నిరంతర భక్తి
మంతుంచు పండిత మల్లికార్జునుఁడు
శుద్ధలింగార్చనస్తోక క్రియా న
[3]ముద్ధతరతిసాంగపద్ధతి దనర
నియతి మున్ దర్శన నీరాంజనంబు
నియతి మున్నవసర నీరాంజనంబు
నియతిని మజ్జన నీరాంజనంబు

---

౧. నసుపు; నెలవు. ౨. తప్పని; దప్పని. ౩. ముద్ధతి.

నియతి[1]ని మాంగల్య నీరాంజనంబు
నియతిని శృంగారనీరాంజనంబు
నియతిని మఱి మహానీరాంజనంబు
నియతిని నానందనీరాంజనంబు
నియతి నసంఖ్యాతనీరాంజనంబు
నియతిగా నీయష్టనీరాంజనములు
క్రియగొన ఘూజా-[2]సమయములఁ దీర్చి
నయ్యాయివేళల నర్ఘ్యపాద్యాదు
లయ్యాయివేళల నభ్యర్చనమ్ము
లిటు గాలవేళల నింపునుఁ బెంపు
ఘటియిల్ల శీతోష్ణగంధోదకములు
గమనోష్ణ నతులిత గంధపుష్పాదు
లొడఁబడ రాజవదుపచార[3]తతికి
నాంగమై చను లింగశృంగార రచన
లంగీకరించి ప్రహర్షంబు దనర
మున్నవసరము సమున్నతిఁ [4]జలిపి
సన్నుతలీల మజ్జన మాచరించు
సమయంబునను సూర [5]సానమ్మ జంగ

౧. తోమంగళ. ౨. సత్క్రియలును. ౩. రతికి. ౪. సలిపె; జరిపె. ౫. సానియా.

మను వెలిదేవి వేమనపండితులును
జనుదేర ముందటఁ జాంగుబళా య
నిన మంగళధ్వని నిండారి పారి
భానంబు సెన్నయ్య దేవునియంద
భానంబు[1]వొలయుచుఁ బండితేంద్రుండు
జంగమవేషంబు లింగదర్పణ సు
సంగతంబై యున్కి [2]సహజంబకాన
జంగమరత్నంబు లింగార్ఘమధ్య
సంగతంబై యున్కి [3]సహజంబకాన
పొడగని బిట్టులిక్కిపడి యద్భుతంబు
వెడగునటుల లింగ విక్రియల్ వొదల
జంగమదర్శన సంస్పృహానంద
మంగళామృతవార్ధి మధ్యావగాహ
వితతసంభ్రమకృత విస్మరణప్ర
యుత నిజాంతఃకరణోపేతుఁ డగుచుఁ
గూర్చున్నవాఁడ లింగార్చన కనక
చర్చింప నిదియు మజ్జనవేళ యనక
తగ దవధానంబు దప్పునో యనక
యొగిఁ గరస్థలి లింగ మున్నవాఁ డనక

---

౧. వొరయుచు. ౨. సత్యంబ. 3. సాంగంబ.

హారునకు మున్న సింహాసనంబైన
కరము నర్చనలిచ్చు కరమును మోచ్చి
యక్కజంబుగఁ బ్రియంబున హస్తంబుగఁ దనర
ప్రొక్కంగఁ బంకితుప్రూరంబు సల్లంబు
నాతి నచ్చెరువంద నాలింగమూర్తి
యాతరిక్షుంబున నల్లాడె నువికి
గోలు లింగములోఁ బొంబయు జంగమము
ఆలింగమునకు సింహాసనంబగను
బాలయ జంగమమూర్తమునకుఁ గసతుని
చెలువారు భక్తియ సింహాసనముగ
నక్కజంబుగ దేవమనయ్య సూరాంబ
నక్కసఁ జనఁజొచ్చి శరణార్థిసేయ
మరలి చూచుచు జంగమమునంద తోఁచె
నరయఁ దత్ప్రాణలింగాకృతి యట్ల
జంగమమూర్తి సర్వాంగంబు నంత
రంగంబు లింగమయంబ యెట్లనిన
జంగమపాదాంబుజంబులు సకల
మంగళతీర్థ సర్వాంగాలయములు
జంగమాంఘ్రులు ఘనసంసారదుఃఖ

౧. మంబునై.

దీక్షా ప్రకరణము

భంగురరోగ [1]విపద్భేషజములు
జంగమాంఘ్రులు [2]నతజనచయ నిటల
సంగతాశుభదురక్షర హారణములు
జంగమాంఘ్రులు గిరిజావరదోత్త
మాంగ సన్మార్గ పూ[3]జావిధానములు
జంగమాంఘ్రులు భక్తజనకల్పతరులు
జంగమాంఘ్రులు ప్రాణలింగాంఘ్రి చయము
లరయు జంగమ వామహస్తతలంబు
సిరలింగమూర్తికి సింహాసనంబు
అలరు జంగమ వామహస్తతలంబు
సెలువార [4]శివునకు శృంగార గృహము
శస్తజంగమ వామహస్తతలంబు
హస్తిచర్మాంబరు నాస్థానవేది
దలపోయ జంగమదక్షిణహస్త
తలము లింగమునకుఁ దాజన్మభూమి
దవిలి జంగమమూర్తి దక్షిణకరము
శివునకుఁ బరిచర్య సేయునియోగి
[5]యీక్షింప జంగమ దక్షిణకరము

---

౧. భిషగ్భేష. ౨. ఘనసంసారదుఃఖ. ౩. జాభి. ౪. హరు.
౫. ల.

దక్షమఖారికిఁ దగినపూజారి
జంగమహస్తముల్ లింగైకసఖులు
జంగమహస్తముల్ లింగహస్తములు
జంగమనయనముల్ లింగంబుమీఁద
భంగిగా నేత్రాద్రుఁ బాయనివిరులు
లీల జంగమదృష్టు లింగంబుమ్రోలఁ
గ్రాలుచునుండు నఖండశీషములు
వరగ జంగమదృష్టు ప్రమదాస్రుసమితి
హారు మజ్జనంబార్చు నాకలశములు
నెఱయు జంగమదృష్టు వఱలు లింగంబ
యొఱయుఁగా మెఱుఁగారి యొప్పు [3]సన్మాణులు
జంగమదృష్టు లీశ్వరు కులాంగనలు
జంగమ దృష్టులు లింగంబు దృష్టు
వూని జంగమజిహ్వా పురహరుం డర్థి
తో నారగించు తద్భోజనపాత్ర
దొడరి జంగమజిహ్వా మృదుఁడు దా రుచులు
గడిసేసి కడిసేసి కుడుచుహస్తములు ...

౧. మీఁద. ౨. నట్టిఘుబ. ౩. బాణము.

దీక్షా ప్రకరణము

సెనయ జంగమజిహ్వ శివుఁ డొర్ల కీక
యెనయ సత్యంబుఁ దాఁచిన కరవటము
దనిలి జంగమజిహ్వ దప్పకయుండ
శివు [1]సంకనములు వ్రాసిన పుస్తకంబు
భాతి జంగమజిహ్వ బసవలింగంబు
గీతముల్ వాయించు కిన్నరవీణ
జంగమజిహ్వయ లింగంబు జిహ్వ
జంగమ వాక్యంబ లింగవాక్యంబు
జంగమముఖమ తా లింగముఖంబు
జంగమకుక్షియ లింగంబుకుక్షి
జంగమవక్షంబ లింగవక్షంబు
జంగమోదరమ తా లింగోదరంబు
జంగమభోగంబ లింగభోగంబు
జంగమతృప్తియ లింగంబుతృప్తి
జంగమఘ్రాణంబ లింగనిర్ఘ్రాణ్య
సంగతసౌరభాస్వాద శిభృంగంబు
జంగమఘ్రాణం బసాధారణంబు
జంగమఘ్రాణ మీశ్వరునిఘ్రాణంబు
జంగమకర్ణముల్ లింగతత్త్వప్ర

---

1. సంకణ. శి. లిం.

సంగతామృతపూర్ణ చారుకుంభములు
మఱియును దజ్జంగమంబు కర్ణములు
గొఱలు శ్రుతిస్మృతి కుండలాంకములు
జంగమకర్ణముల్ లింగశబ్దాద్య
భంగనామావళీ పటుముద్రితములు
జంగమకర్ణముల్ లింగాలయములు
జంగమకర్ణముల్ లింగకర్ణములు
జంగమలింగభాస్వన్నాసికామార్గ
మంగజహారుని విహారస్థలంబు
జంగమలింగభాస్వన్నాసికామార్గ
మంగజహారున కేకాంతవాసంబు
జంగమలింగ భాస్వన్నాసికామార్గ
మంగజహారునకు ¹నంతర్గృహంబు
జంగమలింగభాస్వన్నాసికా వీథి
లింగదేవునకుఁ గేళీమందిరంబు
విశ్రుతజంగమ ²విదితమానసము
విశ్రమస్థానంబు విశ్వేశ్వరునకు
వేయేల జంగమ విమలమానసము
వాయని నెచ్చెలి వరమేశ్వరునకు

---

౧. నట్లనుసారి. ౨. విమల.

దీక్షా ప్రకరణము

జంగమంబు మనస్సు లింగకారణము
జంగమంబు మనస్సు లింగంబు మనసు
జంగమకాయంబు సత్పరంజ్యోతి
జంగమకాయంబు శాంతతరాసి
జంగమకాయంబు లింగవాహనము
జంగమకాయంబు లింగంబుశయ్య
జంగమకాయంబు లింగాలయంబు
జంగమకాయంబు లింగకాయంబు
జంగమ[1]మూర్తియ లింగంబుమూర్తి
జంగమవేషంబు లింగవేషంబు
పరికింప జంగమ ప్రాణపదంబు
నరయ లింగప్రాణ [2]మట్లనుగాక
యాదిజంగమమూర్తి యై వచ్చి గురుఁడు
గాదె లింగంబు జంగమమును నయ్యె
నట్టి సద్గురుమూర్తి యగుజంగమంబు
నెట్టణ గురుఁడని [3]నిష్ఠింపవలయు
ఘనజంగమంబు సాక్షాద్గురురూప
మనుచు నర్చన సేత యదిమధ్యమంబు

1. గురుమూర్తి. 2. మటుగానజూచు. 3. నిష్ఠచెంపొందు నీక్షింపవలయు.

నన జంగమము శివశాసనధారుఁ
డనుచు నర్చనసేఁత యది దుదికృత్య
గాన సద్గురుమూర్తి నైన జంగమని
జాననంబునఁదోఁచు టరుదె లింగంబు ?
అనుచుఁ బండితమల్లికార్జునస్వామి
వనుగొన జంగమపరవశోద్వృత్తి
నంత ముందటికంటె నతిభక్తిరసము
వింతనై తనువుంప విభ్రాంతి వదలి
యరుదొంద వేమనయ్యయు సూరసానిఁ
గరమభిలాషమైఁ గౌఁగిటఁ [1]జేర్చి
జంగమ శ్రీపాదసంకలితోత్త
మాంగుఁడై యందంద సాష్టాంగుఁడగుచు
శంకరభక్తుల శరణంటి భవము
లింకు మాయాజాల పంకంబు లారుఁ
బాపారిభక్తుల పాదము ల్గంటి
నోపుదు భవదుఃఖ కూపముల్ వెడల
నేపారభక్తుల శ్రీపాదధూళి
నాపయిఁ బాటంగఁ బాపము ల్వ్రాలిసెఁ
బట్టింప సద్భక్తి భక్తుల చెప్ప

౧. జేర్ప.

దీక్షా ప్రకరణము

లిట్టలంబుగఁ దలఁ బెట్టంగఁ గంటి
భావజాంతకు భక్త పాదోదకంబుఁ
ద్రావంగఁగంటి నే ధన్యుండనైతి
మృడుని భక్తుల ప్రీతిఁ గుడిచిన-చోటఁ
బడిన ప్రసాదంబు గుడువంగఁ గంటి
ననుచుఁ గీర్తించుచు నాడుచుఁ బాడు
చును "జంగమము[1] పాదవనజము ల్గడిగి
పాదోదకముఁ గొని భక్తి నర్చించి
యాదట ధూపదీపాదు లొనర్చి
నెడ దీపకంభంబు లిరుదెస వెలుఁగఁ
బడిగంబుమీఁదటఁ బ్రజ్వరిల్లుచును
నంతరిక్షంబున నలరు లింగంబు
నంతలోనన జంగమావళిఁ గాంచి
పండితమల్లిన్న ప్రస్తుతింపుచు న
ఖండితైశ్వర్య సంకలితాత్ము లగుచుఁ
జనుఁజను లింగావసరము సెల్లింప
ననుచు నాజ్ఞాపనం బాచరించుడును
గలగని మేల్కాన్నకరణి నద్భుతము
దొలఁక లింగమునకు దోఃస్థలంబొగ్గి

---

౧. జంగముల.

నిన్ను గన్నప్పుడు దన్నును జగముఁ
బన్నగా మఱవంగ భక్తాప్త వలయు
మఱి భక్తుఁడగు జంగమముఁగని నిన్ను
మఱనవలయు జంగమము నీవ కాన
యలరి జంగమలింగ మగు భక్తుఁ గాంచి
కొలువఁడే వ్యర్థ శివుఁ గోటి పూజలను
శివభక్తి పరులఁ బూజింప కే[illegible]
శివపూజ లోకకోటి సేసిన వ్యర్థయ
శివభక్తిపరులఁ బూజించినఁ జాలు
శివపూజ లోకకోటి సేసినవాఁడు
వేడుక మదిఁ దులుకాడ నెంతయును
గూడ భక్తులఁ గొనియాడఁడే నతని
యాడంబరంపు దేవార్చనలెల్ల
నోడునఁబోసిన యుదకంబు లట్ల
కాన లింగార్చనకంటె నుత్తమము
జానొందఁ గావించు జంగమార్చనయు
లింగార్చనం బగు జంగమార్చనము
జంగమార్చన గాదు లింగార్చనంబు
వ్యక్తలింగాంగుఁ డీశ్వరుఁ డనుకంటె

౧. నము.

భక్త్యైకతనుఁ డను భావ ముత్తమము
వనుగొన లింగంబు ప్రాణమ్ము కంటె
మును జంగమము ప్రాణ మను దుత్తమంబు
లింగా[1]ర్చణము సేఁత యంగభోగంబు
జంగమార్చణ సేఁత లింగభోగంబు
లింగార్చనముకంటెఁ లీల నెక్కుడుగ
జంగమార్చన సేఁత సరి నుత్తమంబు
లింగజంగమపూజ లెక్కింప నొక్క
భంగిని చేయంగఁబడుట మధ్యమము
లింగార్చనముఁ జేసి జంగమార్చనము
నంగీకరింపమి యధమ మెట్లనిన
లింగార్చ[2]నము లింగమంగోపచర్య
భంగి జంగమపూజ ప్రాణోపచర్య
గాన జంగమభక్తిహీనుని పూజ
వీనుఁగుఁ గైసేయఁ బూనినయట్లు
నినుపార నగ్నిసాన్నిధ్యతఁ గాక
యినుము ద్రావఁగ నేర్చునే యుదకముల ?
నెక్కొన్న జంగమాన్వితము గాకున్న
నిక్కంబు భోగింప నేర్చునే శివుఁడు ?

౧. ర్చనము. ౨. సంబగునం.

మును లింగజంగమం బను రెండునోళ్లఁ
గొనక తృప్తుఁడగునె గురులింగమూర్తి?
రెండునోళ్లను గుడ్వ [1]కుండినఁ గుక్షి
నిండునే గండభేరుండంబునకును?
నెఱి నంకురించుమ్రానికి నీరు మాని
నెఱవట్టి కొంటికి నీ రెత్తినట్లు,
[2]గుతిలుఁడై జాతినాగులఁ జంపుచుండి
ప్రతిమనాగులకును బాల్వోయునట్లు
వడిగొని భుజియించు వదన [3]ముండంగ
గడిసేసి పెడతలఁ గుడుపుచందమున
నొనర ముందటి శిరం బుండ మోకాలి
కిని సేస వెట్టంగఁ గ్రియగొనినట్లు
గావున భక్తుండు నీవ యన్మతిని
భావించి మిక్కిలి భజియింపవలయు
భక్తుని నొలుచుట భవుఁగొల్చుటనుచు
భక్తితో నే ప్రొద్దు భజియింపవలయుఁ
దవిలి భక్తప్రసాదము సంతతంబు
భవుప్రసాదం బని భజియింపవలయు

౧. కున్నను. ౨. బ్రతికిన నాగులఁబట్టి చంపుచును.
3. మ్ముగలుగ.

భక్తుల వరువుండ, భక్తులబంట
భక్తుల యిలువుట్టు బన్న నాకెపుడు
భక్తుల యేడ్గడ భక్తుల దిక్కు
భక్తుల దెసయని భజియింపవలయు
నావారు శివభక్తు లే వారివాఁడ
భావింప దృఢ[1]మని భజియింపవలయు
నని చెప్పఁగావె మీ యానతి జియ్య
ఘనభక్తచిత్త ప్రకల్పితశయ్య
[2]భక్తాంఘ్రికౌముదీపానచకోర
భక్తాస్యదర్పణ ప్రథితసాకార
భక్తసరోవరసక్త మరాళ
భక్త మనోంబుజ భ్రమరసల్లీల
భక్తాత్మమందిర ప్రబలప్రదీప
భక్త సర్వాంగ నత్ప్రాణస్వరూప
గురుమూర్తికాయంబు హరుఁడు మీ మూర్తి
గురులింగప్రాణ మాచరలింగమూర్తి;
ధరఁ బ్రాణలింగావతార మీమూర్తి
ధరణి నాచార్యావతార మామూర్తి;
దగ నంగసన్నిహితమున కీమూర్తి

౧. మతి. ౨. భక్తదృక్కౌముదీ.

దగుఁ బ్రాణసన్నిహితమున కామూర్తి;
సారమంత్రక్రియాధార మీమూర్తి
సారతంత్రక్రియాధార మామూర్తి;
మును యోగమజ్జనంబున కిది తావు
సను భోగమజ్జనంబున కది తావు
ఎనయఁ బూజాస్థాన మీలింగమూర్తి
దనరు నారాధనస్థాన మామూర్తి;
మును త్రికాలార్చనఁ గొనఁగ నీమూర్తి
యనయంబు భజియించుకొనఁగ నామూర్తి;
రతి షోడశోపచారక్రియ లిందు
సతత రాజవదుపచారంబు లందు;
రమణ కరస్పర్శనమున కిశిరము
రమణ శిరస్పర్శనమున కాయదుగు;
అఖిలాత్మవిషయేంద్రియార్పణం బిందు
నఖిలసుఖోపభోగార్పణం బందు;
పూని రూపార్పణస్థాన మీమూర్తి
పూని రుచ్యర్పణస్థాన మామూర్తి;
శుద్ధప్రసాద సంసూచనం బిందు
సిద్ధప్రసాదసంసేవనం బందు;

౧. యీస్పదం.

దీక్షా ప్రకరణము

దనుమనోగుణ నివేదనము దానిందు
దనుమనోధన నివేదనము దానందు;
గావున గురువు జంగమమును నొక్క-
భావంబుగాఁ జూచు భక్తి నాకొసఁగు.
వేపురు వేయున్న నీవంకనున్న
దేవ! మదీయ మనోవర్తనమున
నీవు భక్తుండను భావవిభేద
మావంతయునులేని యట్ల నా కొసఁగు.
మది జంగమంబు దా నిది లింగమనక
మది నేకమనియెడి మార్గంబునొసఁగు
రెండను భేదమొక్కండును సందు
వెండియు నాత్మ లేకుండఁగ నొసఁగు
చేరి సద్భక్తగోష్ఠి ప్రసంగము న
హోరాత్రమును బాయకుండంగ నొసఁగు
మట్టిభక్తులపొట్టలందు సంప్రీతిఁ
బుట్టెడుపుణ్యంబు పుట్టువు నొసఁగు
మది యసంభవమయ్యె నాభక్తులిండ్లఁ
బొదలి యెట్లైనను బుట్టంగ నొసఁగు
పనిసేయ నిలువుపట్టు బానిసనయ్యుఁ

---

౧. జూపు. ౨. కడ్పు.

[౧]బనివడు[౨]నెద్దుగా, భవనంబుఁ గావ
శునకముగానైన శూలి! నీభక్త
ఘనగృహంబులఁ బుట్టఁగాఁ గృపసేయు
మంతియుచాలు నాకపవర్గపదవి
సింతింప నేనొల్ల శివలింగమూర్తి!
యనుచుఁ బండితమల్లికార్జునారాధ్యుఁ
డనురాగలీల లింగార్చనసేయ
సూరసానియు గణస్తోమంబు వేమ
నారాధ్యులును సము[3]ద్యద్భక్తవితతి
ఘనతరలింగజంగమ పారవశ్య
వినుతసుఖామృతవసధి నోలాడి
పండితమల్లన్న భావంబుఁ గని య
ఖండితానందాశ్రు గణములు[౪]దొరుగ
నిట్టిజంగమనిష్ఠ యిట్టిమాహాత్మ్య
మిట్టి యాజ్ఞాసిద్ధి యితరుల కగునె?
బాపురే మాయన్న పండితవిభుఁడ!
బాపురే మాయన్న పండితేంద్రుండ!
బాపురే మాయయ్య పండితారాధ్య!

౧. దునిబడు; మనిబడు. ౨. పెద్దనయ్యనునిలుగావ. 3. ద్యద్భక్తినిరతి. ౪. గ్రమ్మ.

బాపురే మాస్వామి పండితమల్ల!
నల్లవో పండిత నతపండితౌఘ!
నల్లవో పండిత [1]నందితకీర్తి!
మఱి బాపు పండిత మత్కులాచార్య!
మఱిబాపు పండితమల్లికార్జునుఁడ!
వినికాని యెఱుఁగము మును గథలందు
గనుఁగొంటి మిపుడు ప్రఖ్యాతంబుగాఁగ
నెట్టన్న వీరమాహేశ్వరాంకుండు
[3]ఘట్టుండు దురితఘరట్టుండు ఘనుఁడు
శివభక్తియుక్తి[4]పెక్కునఁ దొల్లి యట్ల
తవిలి శ్రీబసవన్న దండనాయ[5]కుఁడు
సంగతిఁ బ్రాణంబు సంధించెఁ గావె
జంగమం బందు దచ్చరిత మెట్లనిన
స్రష్టయు హరియును సకలప్రపంచ
మష్టతనువులు బ్రహ్మాండసంఘములు
గౌరీవివాహంబు గరళాపహార
భూరికార్యావళి పుట్టకమున్న
యేకాకియై పరమేకాంతమునఁ జి
దాకారుఁ [6]డీశానుఁ డభవుఁ డీశ్వరుఁడు

---

౧. నందిశ. ౨. కని. ౩. ద. ౪. నె. ౫. కులు. ౬. డాహారుం.

శంభుండు దాన యానశక్తి ద్వితీయ
శంభుండనంగ వృషభమూర్తిఁ దాల్చి
యడయు వాహనముగా నర్థిఁ జరింప
సదమలేచ్ఛామాత్ర జగములు పుట్టె
నరుదుగా నంత శిలాదుండు దన్నుఁ
జిరతపోనిష్ఠ భజించి [1]మెప్పింపఁ
దాన యయోనిజుఁడై నందికేశ
మానిత దివ్యాభిధానంబుఁ దాల్చి
వెండి శిలాదపుత్త్రుండు నందీశ్వ
రుండనఁ బరగి నిరూఢిమై నంత
వీరమాహేశ్వరాచారప్రచార
పారీణమతి జగత్పావనం బయ్యె
ననమసద్భక్తి హితార్థ[2]ంబు గాఁగ
వసుధ నయ్యాశుండు బసవనామమున
స్థిరమతిఁ గర్ణాట దేశంబునందు
గరమర్థి [3]నింగుళేశ్వర భాగ[4]వాడి
యనునగ్రహారంబునందు విఖ్యాతి
మనుచుంపు మండఁగె మాదన్నయతివ
శ్రీమతి మాదాంబ శ్రీనందికేశు

౧. మెచ్చించి. ౨. ంబకాన. 3. హిం. ౪. వాటి; వాడ.

నేమించినోమిన నోముఫలమున
సంభవంబయ్యె స్వయంభులింగంబు
సంభవంబైనట్లు గుంభినిమీఁద
సంభవంబయ్యెఁ గాష్ఠంబున నగ్ని
సంభవంబైనట్లు గుంభినిమీఁద
సంభవంబయ్యె నబ్జంబు వంకమున
సంభవంబైనట్లు గుంభినిమీఁద
సంభవంబయ్యెఁ బాషాణానఁ బసిఁడి
సంభవంబైనట్లు గుంభినిమీఁద
జంగమమూర్తి గూలింగమూర్తియును
సంగతంబై కూడ సద్గురుమూర్తి
యొనఁగఁ గూడలి సంగమేశుండు నాఁగ
నసలారులింగంబు నదియ ప్రాణముగ
నుదయింపఁ దోడ్తోన నుదయించె భక్తి
యుదయింప కటమున్న నుదయించె మహిమ
మరువంబు జనియింప మరువంబుతోన
పరిమళం బుదయించు భాతి వర్తిల్ల
శివలింగసౌఖ్యానుభవమ చన్నాలు
దవిలిన గురుపదధ్యానంబ వెన్న

వేదాంతసూక్తుల వెడఁ[1]దొట్రుఁ బల్కు-
లాదిమార్గమ తప్ప [2]డదుగిడు నడుగు
గా లింగపూజాత్మకక్రియావిలయ
లాలనం బమర బాలక్రీడలుగను
ఘనతరలింగజంగమభక్తి నిట్టు
లనుదినవర్ధమానాంగుఁడై యంత
సర్వజ్ఞు నందికేశ్వరుమూర్తి గాన
సర్వవిద్యలు సహజంబ పాటిల్లెఁ
గర్భోపనయనాది కర్మనిర్మథన
కర్మకర్మఠ శివ [3]ధర్మశాస్త్రాది
శివరహస్యార్థ విశేషప్రయుక్తిఁ
దవిలి పూర్వాశ్రమ ధర్మము ల్విడిచి
యుండంగ బలదేవదండనాయకుఁడు
దండిమై గంగాంబఁ దనయ నిచ్చుటయు
వరియించి సతియు సోదరియును దాను
గురుదర్శనాసక్తి పరవశలీల
లెసగఁ గప్పడి సంగమేశ్వరంబునకు
ననదృశ[4]గతి నేఁగ నాసంగమేశు
నంద సద్గురుమూర్తి యాకృతిఁ గాంచి

---

౧. దొక్కు. ౨. ట. ౩. కర్మ. ౪. దతి.

యందంద సాష్టాంగుఁ డై ప్రణమిల్లి
సంగయదేవుండు సద్గురురూప
మంగీకరించి ద[1]యాంబుధి ముంచి
తన ప్రసాదము వెట్టి ఘనశివాచార
మను డిట్టిదని తెల్పి హారుఁడయి నిల్వ
నతిమృదుమధుర రసాంచిత గీత
వితతి సద్గురుమూర్తి వినుతింపుచుండ
నంత నాదండనాయకబలదేవుఁ
డంతకరిపుప్రోలి కరుగ బిజ్జలుఁడు
బసవన్నఁ దోడ్తేరఁ బంచి సంప్రీతి
నసమసకల నియోగాధ్యక్షుఁ జేయ
జనపతిరాజ్యంబుఁ జక్కఁ బెట్టుచును
ఘనలింగజంగమార్చనలు సేయుచును
మాన్యుండు సకలేశు మాదిరాజయ్య
మాన్యుండు మడివాలు మాచి[2]దేవయ్య
[3]గిన్నర బ్రహ్మయ్య మున్నాదిగాఁగఁ
బన్నగధరభక్తి పరులఁ గొల్చుచును
నసమశిష్యుఁడు సెన్నబసవన్న దనకు
నసలారుభక్తిసహాయుండు గాఁగఁ

౧. యాబుద్ధి. ౨. రాజ. ౩. కిన్నెర.

దనుమనోధననివేదనపరతంత్ర
వినుత వీరవ్రతాన్విత శుద్ధభక్తి
నిర్వాంచకస్థితి శర్వభక్తులకు
సర్వధనంబులు సమయుచునుండ
వంగకాయలు గట్టుఁగొంగులఁ బొదిగి
లింగసన్నిహితుల లీలఁ జొంపార
దొంగలు బందివెట్టంగ నేతేర
భంగిగా బసవయ్య భావసంస్పర్శ
వంగకాయలుఁ బ్రాణలింగంబులయ్యె
సంగతి దొంగలు సద్భక్తులైరి
యత్తఱి నొకజంగమయ్య యేతెంచి
ముత్తియంబులు గొన్ని మ్రుగ్గున కడుఁగ
జంగమాగమము తా స్వాతివర్షముగ
సంగడఁ దనచూడ్కు లవియుఁ జిప్పలుగ
వీక జొన్నలరాశి వెలుఁగు ముత్తియపుఁ
బ్రోక గావించి యప్పుడ నివేదించె.
వెండియు నొకనాఁడు మిండజంగమము
దండించి యర్థమంతయు వేఁడఁ దడవ
బిజ్జలు[1] బండరుపెట్టెలమూఁడ

---
౧. నపుగక.

లజ్జంగమంబున [1]కప్పడ యొసఁగ
ఘట్టించి యారాజు దన యర్థమడుగ
నెట్టణ బసవన్న నిజభక్తిమహిమ
నందిముద్రలమా[2]ఱి లొందంగ భక్త
బృందంబు హర్షింపఁ బెట్టెలు నిండ
జంగమలింగవేషంబున మఱియు
సంగయదేవుండు సక్కనవచ్చి
నొసలికన్నుపుగఁ బ్రహసితాస్యుఁ డగుచు
బసవయ్య శివుముఖపంకజంబునకు
ముకురంబు గన్గొల్పి ముక్కన్నుసూప
సకలేశ యదె చూడు సహజంబ యనుచు
ముక్కన్ను వొడగాంచి యక్కజం బలర
ముక్కంటి దనతొంటి మూర్తియ తాల్చె
గొల్లెత [3]వెంటియుఁ గుడుబెకాళవ్వ
సల్లియమ్ముచు రొంపిఁ జనిచని జాఱి
పడి వడి దవ్వుల బసువహో యనుడుఁ
బడకుండ నిటయుండి పట్టె నాకడవ
బిజ్జలుఁ డద్భుతోపేతాత్ముఁడగుచుఁ

౧. కట్లయొసంగ. ౨. లం. 3. మఱియును.

దజ్జనులును దాను దత్సతిం బిలిచి
యంతదూరమున నీ వవనికి వ్రాల
నింతదవ్వులనుండి యితఁ డెట్లు వచ్చె
నిదియేమి యాశ్చర్య మెఱిఁగింపు మనిన
నిది సౌఖ్యమే రాజ! యీబసవయ్య
యెక్కడ నెక్కడ నిల నీశుఁ డుండు
నెక్కడ నెక్కడ [1]నిల భక్తుఁ డుండు
నక్కడక్కడఁ దత్సభాంతరంబులను
దక్కక బసవయ్య దానయై యుండు
నెట్టణఁ దొల్లియు నీప్రసంగంబు
పుట్టుడు భక్తులు పుచ్చు నత్తఱిన
శివలోకమున కేఁగి సిద్ధ[2]రాముండు
భవుమ్రోల బసవన్నఁ బరికి[3]ంచు డెఱఁగి
యొసఁగ నీశుఁడు దన హృదయంబుఁ దెఱచి
బసవన్నఁ జూపుచుఁ బార్వతి యెదుర
వినుతింప బసవన్న, 'వెండియుఁ గలరె
మనుజలోకములోన మనభక్తు' లనిన
'భక్తుండ నేన; మీ భక్తులందఱును
భక్తాత్మ! మీస్వరూపమ కాన' యనుచు

౧. నెట. ౨. రామయ్య. ౩. ంపు.

బసవన్న శివుఁడును భాషించుటయును
బసవమాహాత్మ్యంబుఁ బర్వతాత్మజకుఁ
దతి 'యస్యవక్త్రే స్థితం దేవి' యనఁగ
రతి 'బసవే త్యక్షరత్రయ' మ్మనుచుఁ
దనర 'వసామి తత్ర సతతం సత్య'
మనుచును 'సత్యం న చాన్యథా' యనుచుఁ
జెప్పుటయును విడి సిద్ధరామయ్య
యొప్పఁజెప్పఁగ వింటి నుర్వీశ[1] యనుచుఁ
బొనరుచుఁ [2]గాళవ్వ [3]బోయత వోవ
వినుతిసేయుచు బసవనదండనాథు
ఖ్యాతమహత్త్వంబు గారవించుచును
బ్రీతిమై మ్రొక్కుచు బిజ్జలుఁ డుండె;
మఱియొక్క మిండయ్య మాయిదేవమ్మ
యతిముఖ్యుఁ దన చెవియా కీక పెనఁగఁ
జెక్కిలి [4]ప్రేయంగఁ జెలువ వాపోవ
నక్కటా! నోచ్చెరా యయ్య! చేయనుచుఁ
కరపద్మ మొత్తుచు గారవింపుచును
శరణార్థి [5]సేసి తజ్జంగమంబునకు

---

౧. యేన. ౨. గాళక్క. ౩. బోయిని; వోయెనో; బోవ అపుడు. ౪. ప్రేయుడు. ౫. యనుచు.

బసవన్న యప్పుడు భార్యకర్ణంబు
పసిఁడియా కప్పించె భార్యను గినిసి
మఱియు దుష్కులుఁడని [1]యొఱిమిడి విప్రు
లఱతోఁడ శివనాగమయ్య నిందింప
శివనాగమయ్యకుఁ జేయిచ్చుకొనుచుఁ
దవిలి బిజ్జలు సభాస్థలికిఁ [3]దోడ్తెచ్చి
యతులప్రసాదదివ్యామృతదేహు
నితని దుష్కులజుగా నెన్నంగఁదగునె?
యట్టునుగా కుత్తమాధమనదులు
పట్టంబు దోఁచునే వారాశిఁ గలయ?
[4] [యసమభేరుండ వాయసతనుచ్ఛాయ
లెసగంగ నున్నవే హేమాద్రి [5]సోకఁ]
దలఁప నయస్కాంత తారాంతరములు
గలుగునే పరుసంబుఁ గదిసిన పిదప?
నగణితశైల రత్నాది లింగములు
నొగిఁ బ్రతిష్ఠితమైన నొం దనఁజనునె?
నిజగురుశ్రీహస్త నీరజోద్భూత
[6]ద్విజుఁడు సండాలుఁ డంత్యజుఁ డనఁ దగునె?

౧. యొఱపిడి. ౨. డఱ. ౩. నేతెంచి. ౪. ఈపాదములకు సంస్కృతానువాదము లేదు. ౫. గలయు. ౬. ద్విజుఁడును గాగ్రుఁడం.

మలయుతులార! నిర్మలదేహులుగ్దైన
మలహారు సద్భక్త మదకరి సరియె?
భవదుఃఖులార! నిర్భవదుఃఖుఁ డైన
భవదుఃఖహారభక్త పంచాస్యు సరియె?
మృతదేహులార! యమృతదేహుఁడైన
మృతిదూరు సద్భక్త మేరువు సరియె?
దుర్మదసప్తధాతుమయాంగులార !
కర్మభూసురులార! ఘూర్ణించి చూడ
జగతిలో సిద్ధప్రసాదామృతాంగుఁ
డగు శివనాగమయ్యకు మీరు సరియె?
యట్లాట కిది ప్రత్యయము సూడుఁ డనుచు
నట్టుండు బసవదండనాయకుఁడు
శివనాగమయగారి శ్రీహస్తమొత్తి
తవిలి దివ్యామృత ధారలు వఱపె
బసవన్నకును శివభక్తియన్ సురభి
వెస నివ్వటిలఁ జన్నవిసికారునట్టు
లంత నయ్యమృత ధారావలి సూచి
యెంతయు నద్భుతాక్రాంతులై సర్వ
జనులును ద్విజులు బిజ్జలుఁడు మ్రొక్కుచును

౧. గర్వించి. ౨. కాఱు.

వినుతింప బసవన్న వెలసె లోకముల;
వెండియు మఱియొక్క మిండజంగమము
దండిమై బసవన్నతరుణి గంగాంబ
గట్టిన [1]పటాంబట్టు పుట్టంబు వేఁడ
నట్టున్నభంగి సభాభ్యంతరమునఁ
జలియింప కింతి వస్త్రముఁ దానపట్టి
యొలువంగ నొలువంగ నొక్క వస్త్రంబు
భార్యకటిస్థలిఁ బాయక యుండె
నార్యుండు బసవన్న హస్తసంగతిని
నంగనయభిమాన మంతరింపమికి
జంగము లలరఁ దజ్జంగమం బంత
మోవనోపిన [2]వస్త్రములు మోపుగట్టి
లావునఁ గొనిపోయి లంజియ కిచ్చె;
వెండియు బోయలు విభ్రాంతి నొంది
తండములై ప్రసాదమునకుఁ బెనఁగ
నవుఁగాక తప్పేమి శివప్రసాదంబుఁ
దవిలి భోగింపంగఁ దలఁచెద రేని
[3]గొండురు మూరంచు దండనాయకుఁడు
చండోర[4]గోగ్ర విషంబులు గూర్చి
యుగ్రుండుఁ దనుదాల్ప [5]నోపండ యనుచు
నుగ్రాంబకునిమీఁద [6]నోటంబు వెట్టి

౧. పటవలి. ౨. యంతమోపు వస్త్రములు. ౩. కొండుడు; కొండొరు. ౪. గాది. ౫. నోపదా. ౬. నోటమి; నోలము; నోలమి.

యురగరాడ్గ్రైవేయకోద్యద్గళంబు
గరళంబు వచ్చెనో కాక యన్నట్టు
లసమాక్షు నిటలనేత్రాగ్ని బోయలను
వసుధ నాహుతిగొన [1]వచ్చినయట్లు
వాపి నిషాదుల [2]బాడబవహ్ని
యాపోశనము [3]గొందునని వచ్చె ననఁగ
భుగులుభుగుల్లన [4]బొగిలి [5]క్రొంబొగల
నెగసి విషార్చులు గగనంబుఁ [6]గప్పఁ
బరికింపఁగాఁ బట్టపగలింటిసూర్య
కరణిఁ దప్పక చూడఁగారాని విషము
ఉరుతరకాల మహోర[7]గాననము
కరణి [8]నెట్టును [9]దోగ్గఁ గారాని విషము
వీఁకమైనంత నవ్విషసౌరభంబు
దాఁక నిషాదులందఱు నష్టచావ
భావించి నూరినఁ బ్రేవులు దెగియెఁ
ద్రావంగవచ్చునే [10]బ్రదుకంగ ననుచు
జను లద్భుతాత్ములై సంస్తుతుల్ సేయ
ననఘుండు దండనాయకుఁడు నవ్వుచును

౧. వచ్చెనో యనఁగ. ౨. బడబానలాగ్ని. 3. గొనదట. ౪. బొంగి. ౫. కెం. ౬. నిండె. ౭. గానల. ౮. నేరికి. ౯. దొష్క. ౧౦. తాఁ బ్రతుకనుచు.

లింగార్పణం బవలీలఁ గావించి
యంగద భోగించె నా ప్రసాదంబు;
పెండియు నొకనాఁడు దండనాయకుఁడు
నిండారు సద్భక్తి నియతి దుల్యాక్ష
జంగమపూజావసానంబునందు
లింగార్చనక్రియా లీలానురక్తి
స్ఫురియింప శివుఁ జూచి చూచి క్రాలుచును
హరసుఖామృతమాని యాని గ్రోలుచును
శివుని స్పర్శనము సేసి చేసి వ్రాలుచును
నవిరళోత్సవ మంది యంది సోలుచును
దనుగుణంబు లుదక్కి తక్కి పాడుచును
ననురాగమున నెన్ని యెన్ని [3]యెన్నుచును
గణనాథులను గాంచి కాంచి మ్రొక్కుచును
బ్రణుతులారఁగఁ బాడి పాడి[4] సొక్కుచును
లీలాంబునిధిఁ దేలి తేలి యాడుచును
శూలిలోనన చొచ్చి చొచ్చి కూడుచును
లింగంబునం దిట్లు లీనమై విషయ
సంగతంబగు మన శ్చరితంబు డంగ
హరునందనస్మృతి యణఁగుటఁ జేసి
నరిఁ జేతులాడక సత్క్రియ లుడుఁగ

౧. పెర్మనము ; బస్సెనము. ౨. పాయు ; చూచు. 3 యెన్ను. ౪. కూడు.

గద్గదకంఠసంగతిఁ జేసి చెలఁగు
సద్గుణస్తుతిఁ జేయు శబ్దం బడంగ
సన్నుతానందబాష్పంబు[1]లఁ జేసి
కన్నారఁ జూచు వీక్షణములు మునుఁగఁ
జిక్కఁ[2]బులచేష్ట దీపినమాడ్కి మనసు
గ్రక్కున [3]దవిలిన కరణేంద్రియములు
రవి[4]తోడఁ గిరణముల్ భాపి నస్తమించు
వివిధ లింగంబులోపల నస్తమింప
వెలిసూచుదృష్టు[5]లో వీక్షించుమనసు
నలనడ లింగంబు నంద చిక్కుడును
నెన్నను జగమును నలి పును సృష్టి
సన్నుతాంతర్బహిశ్చరింబు మఱచి
కనితాష్టదళ సద్ధ కర్ణికామధ్య
విలసనుండగు ప్రాణవిభునంద యడఁగి
ప్రవితత యోగానుభవభవ్యసుఖము
నివ్వడంగ శివయోగనిద్ర వొందుచును
బసవన్న యున్న సద్భావంబు సూచి
యసలార నా చెన్నబసవన్న మ్రొక్కి
ముద్రితశివయోగ నిద్రాతిశయ స
ముద్రంపు మద్గురుమూర్తియ కాక

---

1. బు సెలఁగ. 2. నలఁగ. 3. గదలిన; వదలిన. 4. తోడి (న) కి. 5. ఎన్.

నిద్ర ¹వోవఁగ జడ నిద్రావశులకు
నిద్ర ²పోయిన యోగనిద్ర సొప్పడునె?
యురుశివయోగ నిద్రోత్పత్తివేళ
గురుమూర్తి యునికిఁ దా ³గుర్తుగాఁ జూడఁ
గడ లుడిగిన యట్టి ⁴జడనిధి పగిది
వడి చలనములేని వాయువు భాతి
నరయంగ నిశ్శేషు మైయున్న నభము
కరణేంద్రియముల గడిబిడిఁ బాప
సన్నుతానంద సంసక్త భావమున
మిన్నక శివలీల నున్నాఁడు మఱియుఁ
బొనరఁ గరస్థలం బొత్తునో శివున
కనుచు హృత్పద్మాసనాసీనుఁ జేసి
పలుమఱు శీతోష్ణ సలిలాభిషేక
ములఁ గందునో లింగమూర్తిమే ననుచు
బొనరు చిదభ్రవిస్ఫురిత సుధాంశు
జనిత పంచామృత ⁵స్నపనుఁ గావించి
పుడమిఁ బుట్టినచెట్ల పుష్పముల్ పూన్పఁ
దొడరి కాఠిన్యంబు దోఁచునో యనుచుఁ
బుడమి నింకెన్నడుఁ బుట్టనిచెట్ల

౧. పోయెడి. ౨. గాకను. ౩. పర్వాగు; సుఖముగా. ౪. సంధియుబోలె ౫. స్నానము.

దీక్షాప్రకరణము

నవరు సహస్రదళాబ్జంబు వ్రాన్చి
ఘనధూపధూమసంగతిఁ బ్రాణనాథు
తనువు విచ్ఛాయ వొందునో యని తలఁచి
సంగతి విమల విజ్ఞానాగ్నిలో ద
శాంగం బిడక ధూప మర్పణ సేసి
యనుపమ నీరాజనాంచితజ్యోతు
లొనర వేఁడిమిసూపునో పతికనుచు
విలసితాఖండిత [1]విస్ఫారమహిమ
నలరు నాత్మజ్యోతి నలి నివాళించి
షడ్రాన్న ముఖ్యోపహారము ల్గాడఁ
గ్రాసారముల్ దోఁచుకోకో శూలి కనుచుఁ
బొదలి యెఱ్ఱ్యోడఁ బాలివోవని ప్రాణ
పదమను నోగిరం బొదవ నర్పించి
యుపమింపఁ దక్కైన యుపచారవితతి
యుపచారములకాక యొపయని కనుచుఁ
బొనర నిజాంతర పూజానురక్తి
మనికుఁడై తనుదాన మఱచి యున్నాఁడో
యసలార శమితేంద్రియ ప్రవర్తనము
నసదృశంబై యొప్ప యమములుఁ గాఁగ

---

1. విస్తార. 2. రుద్రుని.

నేచెస శివుఁగాని యెఱుఁగని నియమ
మాదట నియమగుణావళి గాఁగ
నిల యోగనిద్రావశేచ్ఛాసనంబు
నలర సుఖాసనం బై నివ్వటిల్లఁ
దనరు మాదశ్వాస తతియ సంగర్భ
మనెడు ప్రాణాయామమై పూరితముగ
విలసితాంతర్ముఖ విషయచరిత్ర
మెఱుఁ ప్రత్యాహారమై సంచితముగ
వరలింగజంగమ స్వాస్య వీక్షణము
స్థిరతరంబైన మూర్తిధ్యానముగను
సాకారలింగప్రసన్నసద్భావ
సాయుజ్యలింగంబు ధారణంబుగను
నిశ్చయశివయోగనిద్రసమాధి
యాశ్చర్యసుఖకరం బగు సమాధిగను
నొసరి యిట్లష్టాంగయోగసద్భక్తి
దనుదాసమఱచిన తఱియొకో మఱియుఁ
దలఁచుఁ దానును దన తలఁపును నాత్మఁ
దలఁపంగఁ దోఁచు నత్తలఁపునం దడఁగుఁ
జూచుఁ దానును దనచూపును దెలిసి

---

౧. సీసమై. ౨. పర్భ.

చూచుచోఁ గాన్పించు [1]శుభగునం దడఁగుఁ
బలుకుఁ దానును దన పలుకును ముట్టఁ
బలుకుచో దీపించు ప్రభునంద యడఁగు
వలచుఁ దానును దనవలపును దగిలి
వలచుచో సుఖమిచ్చు వరునంద యడఁగుఁ
దివురుచునున్న జ్ఞాతృజ్ఞానయుగము
నవిరళంబై జ్ఞేయునంద యడంగు
నెఱుఁగుఁ దానును దన యెఱుకయు మఱచి
యఱలేక శివమగ్నుఁడై యున్నవాఁడో
తన దృష్టి [2]నాఁటి నొచ్చునో లింగమూర్తి
కనుచు భావము సూపులన చూచు విధము
కరముల ముట్టినఁ గందునో యనుచు
హారు మనస్స్పర్శనం బాచరించుటయు
పులకలు దాఁకనోపునో [3]శూలి కంచు
నలి నాత్మ నాలింగనము సేయు విధము
వినుతింప నొత్తునో పెనుమాత్ర లనుచుఁ
దనవిభుఁ దలఁచు విధంబొ వెండియును
భ్రమరకీటన్యాయ భావన నొక్క
రమణి వాయక తన రమణుని నాత్మఁ

౧. సౌభగు. ౨. చాటి. ౩. శివు.

దలపోయఁ దలపోయఁ దాఁ బురుషత్వ
మలరుట రతికేళి కంతరాయంబు
గలుగునో యని [౧]మతిఁ దలఁప నోడుచును
దలఁచుచు నోడుచుఁ దన్వంగి యుండెఁ
దలఁపంగ మఱవ స్వాతంత్ర్యత లేమిఁ
జెలువల వలపులు చెప్పంగ నినెద్ద?
వలపారఁ దన మనోవల్లభు శివునిఁ
గలఁపంగఁ దలఁపంగఁ [౪]దుష్ప్రాపమగుచు
స్వామి భృత్యజ్ఞాన [౩]సత్త్వంబు దప్ప
నో మీఁద ననుచుఁ దన్నును దత్తలంపు
మఱచి లింగమునందు మగ్నఁడై యున్న
తెఱఁగు దానిదియొక్కొ మఱి యట్లఁ గాక
ననిచినఁ దనప్రాణనాథుఁ డోత్తైర
వనజాక్షి యొక్కొ [౫]తె మనసుఁ [౬]బంపుదును
జని మనోహరునితోఁ దను రమియింపఁ
దను గిలుఁబాడెఁ గదా మనం బనుచు
నెనయ నపుంసకం బిల మనశ్శబ్ద
మనిన పాణినిసూత్ర మాలిసేయుచును

౧. మది. ౨. నెట్టి; బహుట. ౩. సౌఖ్యంబు. ౪. ౫. ౬. పుచ్చుదును.

వనిత [1]గోపించుడు వచ్చె నమ్మనసు
వనితలు ముగ్ధలు వలపు లిట్టివియ
పనుగొన గురుమూర్తిపతికూటమునకు
మనసు నపుంసకం బన నెట్లువచ్చుఁ
అన్న పుంసక[2]గుణంబులు గల్గునేని
మొన్నంగ నతికామియే, యట్లుఁగాక
మగలకు మగఁడగు మత్పతిఁ గవయ
మగవాండ్రు నాండ్రుగా మరుగుదు రనిన
మనసు గూడుట సోద్యమా పతి ననుట
మనసున కటమున్న తనవిభుఁ [3]గదిసి
మనికుఁడై తనుదాన మెచ్చియున్నట్టి
యనువు దానిదయకో యట్లునుగాక
సొగయుంగ నొక్కటఁ జూచుట, రెంట
నగ, మూఁట నూర్పులు, నిగుడ నాల్గింటఁ
దాప, మైదింటను[4]డయ్యు, నాఱింట
చేపారఁ గుదువమి, యేడింట మరులు
నొక్కండుఁ బలుకమి యొఁగి నెన్మిదింట,
నిక్క మూర్పులు లేమి నెఱిఁ దొమ్మిదింటఁ
జావు పదింటఁ, గ్రచ్చఱ విరహులకు

1. గోపించిన. 2. గుణములక. 3. దగిలి. 4. బక్క.

భావింప నివియ దశావస్థ లండ్రు ;
దా విభుఁ బాయక చావక చచ్చు,
నీవిషయావస్థ లితరుల కగునె ?
వివిధజీవన్ముక్తి విషయైకహేతు
భవభక్తిలలనాపరవశభావమున
నస్తోకనిరుపాధికావస్థ శివసు
ఖాస్తమితేంద్రియుఁడై యట్ల చూపు,
వగపు, నిట్టూరుపు, జ్వరము, డయ్యుటయు
నొగి నిరాహారంబు నున్మత్తవృత్తి
మౌన, మూర్ఛలు లేమి, మరణం బనంగఁ
దా నెన్నఁబడు నవస్థలుగూడఁ బదియు
మున్న మఱచి యవిచ్ఛిన్న నిష్పన్న
సన్నుతశివయోగసంచితావస్థఁ
దానును బాలతి యన్ దరిలేక యదియు
తానమైయున్న చందంబకో మఱియు
నలవడ భక్తదేహైకదేహునకు
నలరు దేహంబు దేహముగ నర్పించి
తగిలి భక్తానుబంధప్రాణునకును
దగిలి ప్రాణముఁ బ్రాణముగ నివేదించి
ప్రణుతింప శరణకరణునకుఁ గరణ

గణములు గరణముల్గా నియోగించి
యిల భక్తగణవిషయేంద్రియేంద్రియు న
కల విషయేంద్రియావలులు సంధించి
[1]బండు లొండొండ తాఁ బాయఁ బెట్టుడును
బండి లేకుండిన పగిది[2]యుం బోలె
గుణము లొండొం డీశుఁగూడ నర్పించి
ప్రణుతింపఁ దాననుభావంబు లేక
పొనరెడు నొండొండ పొర లొల్చి[3]వైవ
ననఁటి దా లేకుండునట్టి చందమునఁ
గ్రియగొనఁ షడ్గుణేంద్రియ మనః ప్రాణ
చయము[4]ల్గ పొరలొల్చి శంభునిగూర్చి
యవిచలితానంద శివయోగనిద్రఁ
దవిలి యున్నట్టి చందంబకో మఱియు
మన మీశ్వరునకు సమర్పణ సేసి
తనువు [5]ప్రసాదార్పితం బాచరించి
ప్రాణంబు జంగమార్పణము గావించి
ప్రాణమనఃకాయపద్ధతుల్ మఱచి
లింగంబునంద విలీనుఁడై యున్న

---

౧. బండి యొండ్రొంప; బండియోడొండుంపె; బండియం దొండొండు. ౨. యపోలె. ౩. వేయ. ౪. లపొర. ౫. ప్రసిద్ధా.

భంగి దా నిదియకో బసవనలింగ
మని పెక్కుభంగుల నగ్గురులింగ
మును జెన్నబసవన్న మున్ను గీర్తింప
నంత[1]లోనన దర్శనాసక్తి భక్త
కాంతుఁ డపూర్వజంగమ మేఁగుదెంచి
నినుపార శివయోగ విద్యాతిశయత
బనుగొనియున్న యాబసవన విధము
ద్వారపాలకులచేతను విని యపుడు
మారారి భక్తుండు మగుడి పోవుటను
బసవన్న జంగమప్రాణ గావునను
బసవన్నప్రాణ మా భక్తలింగంబు
తోడన పోవ నద్భుతచిత్తులగుచు
గూడఁ దత్పరిచారకులు సందడింప
[2]సహజైకలింగనిష్ఠా పరతంత్ర
మహిమముండు సకలేశు మాదిరాజయ్య
మదనమదోద్రేకమర్దనభక్త
మదకరి మడివాలు మాచిదేవయ్య
భవనిరాసన కళా భరిత లింగాను
భవసుఖి [3]కిన్నర బ్రహ్మదేవయ్య

---

౧. లోపల. ౨. సహజలింగైక. ౩. కిన్న.

వివిధ విశ్రుత భక్తి విఖ్యాతకీర్తిఁ
దివురు మహాత్ముండు వెనుఁగు జొమ్మయ్య
వరవాదిదుర్జన భంజన భక్తి
పరుఁడు సొడ్డలదేవు బాచిరాజయ్య
నిగ్రహానుగ్రహాన్వితభక్త బలన
మగ్రుండు మహాలింగ [1]మారయ్యగారు
స్ఫీతప్రతాపుఁడు, విగతకోపుఁడు, వి
ధూతపాపుఁడు, గల [2]కేత బ్రహ్మయ్య,
ధిక్కృత పరవాద, ముక్కంటి భక్త
దిక్కరి, డోహారి కక్కయ్యగారు
ధైర్యాధికుఁడు జగద్వర్యుఁ డవార్య
[3]చర్యుఁ డార్యుఁడు [4]సుర్య చౌండయ్యగారు
దండితపాషాండ పండితవాది
ఖండితాఘుండు ముసుండి చౌండయ్య
శాంతుఁ డేకాంతనితాంతసద్భక్త
కాంతుండు దాంతుఁ డేకాంతరామయ్య
మంగళభక్తిక్రియాంగభాషాంగ
సాంగచర్యుం డుత్తమాంగద కేశి

౧. మారదేవయ్య. ౨. ఘాత. ౩. శౌర్య. ౪. సుర్గి.

వృథుభక్తగణమనోరథసుఖ[1]ప్రదుఁడు
ప్రథితుండు గన్నడ బ్రహ్మదేవయ్య
యడరెడుభక్తిమై వడిఁ దనశిరము
గుడియుగాఁ జను కొండగుడి కేశిరాజు
నవిరళ భక్తిగసామ్యతాంగుండు
ధ్రువదయాపాంగుండు శివనాగమయ్య
పరిచితభవముక్త [3]వరగుణయుక్త
గురుభక్త పదసక్త [4]గుడుబె కాళవ్వ
యిట్టట్టుగా లెక్క కెన్నిక మిగులఁ
గట్టుగ్రలీలఁ జన్ హిట్టు గొగ్గవ్వ
యిటుగూడఁ గల్యాణ కటకంబునందు
పటుభక్తి[5]సామ్రాజ్య పట్టవర్ధనులు
నెన్నంగ లక్షయు నెనుబదివేలు
పన్నుగాఁ జరియించి భక్తిలింగములు
పటుభక్తి శివరాత్రి [6]భద్రదేవండు
ఘటికావసరములఁ గాలకంతుండు
నలరుఁ బసిఁడియారతుల వీరభద్రుఁ
డిలఁ బట్టునూలివత్తుల త్రిపురారి

౧. దుండు. ౨. శివపదధ్యానియౌ. ౩. పరభావ. ౪. గురుబె; గుజుజ. ౫. సాంబ్రాజ్య. ౬. బత్తిదేవుండు; భద్రిదేవండు.

లీలఁ గప్పురపునివాళి సంగయ్య
యోలిఁ గస్తురి[1]ప్రోఁక యుద్భటయ్యాయును
వరలు ముత్తైపురంగవల్లి [2]మాయణ్ణ
దొరలు వ్రతస్థులు దొమ్మిదివేలు
నిల నిచ్చపంట [3]సోగ్దొవుఁ డాదిగను
[4]ఛలవాదిశీలవంతులు వదివేలు
గన్నులు రెండు ద్రికాలంబులందుఁ
బన్నుగా శివుఁ[5]గూర్చి పడయు [6]విధమున
నలరుఁ గంగళవిరూపాక్ష [7]దేవందు
నిల నట్లనాలుక నీశ్వరుఁ బూన్చి
యసలారఁ గ్రొత్తజిహ్వాను శివుఁ బొగడు
హొనవాలిగెయ శివయోగి [7]దేవందు
నెప్పుడుఁ బ్రేవుల నిండెలుగట్టి
తప్పక మూఁడుసంధ్యల శివుఁ బూన్ప
విరచించుచును జనుల్ వినుతించుచుండఁ
బరగిన ప్రేవుల ప్రబ్బతయ్యాయును
నొగి మూఁడుదినముల కొక్కొక్కమాటు
దగిలి యీశ్వరుఁ దన తలఁ దర్గిపూన్చి

౧ ప్రోఁక. ౨. మాస(వ)ణ్ణ. ౩. మా. ౪. చలపాది. ౫. బూన్చి. ౬. వ్రత. ౭. దేవుందు ౮. ద్రెవ్వి.

శిరములు వడయు విచిత్రసద్భక్తి
భరితుండు గోవిందభట్టారకుండు
వీరాదిగా నతివీరతఁ బరగు
వీరగణము లేడువేలు[1] నేర్పాఱు
స్నిగ్ధభావనుఁడు సంసిద్ధ చిద్వహ్ని
దగ్ధదుర్విషయుండు ముగ్ధసంగయ్య
ఘ్రాణమున కొంకొక్క [2]జాతి పుష్పములు
ఘ్రాణమున కొంకొక్క జాతి పూఁతయును
ఘ్రాణమున కొంకొక్క చందంపు దూపు
ఘ్రాణమున కొంకొక్క ఘామకూటంబు
నేమంబుగా నిట్లు [3]నిచ్చలు నడచు
నష్టప్రహారము సోమాంకుఁ డాదిగ న
భీష్టోపభోగంబు లెలమిఁ బొందుచును
నెఱ [4]నేకలింగైక్య నిష్ఠ పెక్కువను
మెఱయుఁ బండ్రెండువేల్ మిండ జంగములు
వెండియు వ్రతవీర వితరణభక్తి
మండిత నిష్ఠానమగ్రతవలనఁ
గటకంబులో నెన్నఁగల మహాభక్తు
లటుగూడ నేతెంచి హరసుఖానంద

౧. నేమ్మాన్ల(పిమ్మాన్ల). ౨. చాయ. ౩. నడచి (వ; పు). ౪. సిన.

సంగతి సంధ్యావసరసమయమున
లింగార్చనావేళ లీలఁ గొల్వుండి
బసవన్న యున్న సద్భావంబు సూచి
యసమాక్షు భక్తు లత్యాశ్చర్య మంది
యేమిగార్యంబొ యిదేమి నెపంబొ
యేమి ప్రస్తుతమొ యిం కెఱుఁగంగవలయుఁ
బిలువుండు పరిచారకుల ద్వారపాల
కుల నిజాప్తుల నియోగులఁ [1] గరణముల
నరయుండు నేఁటి [2] లింగార్చనోచితము
నరయుండు నేఁటి గీతావసరములు
సరసర గీత బుండరు కవిలోయలు
నరయుఁడు శోధింపుఁ డవ్వాచనములు
నెట్టణ బాసలుఁ నేఁడేమి వల్కెఁ?
బట్టిన వ్రతముల పగిది నేఁడేమి?
యెవ్వరు వచ్చిరి [3] యిట మున్న భక్తు?
లెవ్వరు వోయిరి యెవ్వ రున్నారు?
యెఱుఁగుదు రేఁ గార్య మెఱుఁగింపుఁ [4] డనినఁ
బఱతెంచి యాచెన్నబసవన్న మ్రొక్కి

౧. గరణాల. ౨. లింగా. ౩. యిటకు మున్భక్తు. ౪. డనుడు.

[1]యవసరవేళ లింగానంద మలర
శివయోగనిద్రమైఁ జిక్కి మద్గురుఁడు
నుండంగ జంగమం బుద్వృత్తి వచ్చి
నిండారు శివయోగ నిద్రమై నునికి
ద్వారపాలకులచేతన విని యప్డు
సారించి నిలువక చయ్యనవారు
మగుడి యంతఁ జనిరి మఱి వారిఁ గాన
మొగి నెపం బిడియ కానోపు నెట్లనిన
నక్కజం బక్కజం బన బాసగీత
మొక్కఁ డానతియిచ్చె నొక్కింతమున్న
తలఁచిన నవియు డెందంబు దద్భాష
వలికిన నాలుక వగులుఁ దద్భాష
[2]యీభాషమైఁ జరియించెద మనఁగ
[3]నేభంగి నలవడునే యితరులకు
[4]మానుగ భాషయు మహిమయు నెఱుఁగ
నానేర్చుభంగి విన్నపము సేసెదను
భక్తులకెల్లను బ్రాణలింగంబు
వ్యక్తసద్గురు దయాయత్త లింగంబు

౧. యవధరింపుండు. ౨. యిబ్భంగి నిటుమైచరిం. ౩. నెబ్భంగి. ౪. మానను.

ప్రాణలింగమున కేర్పడఁగఁ దద్గురువు
ప్రాణంబు దద్గురు ప్రతి[1]లింగమైన
జంగమలింగంబు [2]సరి మాకుఁ బ్రాణ
లింగ మిశ్లాట కీసంగయ్య సాక్షి
సత్య మిట్టిదియు నిజవ్రతం బనుచు
నిత్యజంగమభక్తి నిష్ఠపెక్కువను
ధట్టుండు బాసగీతం బానతిచ్చె
నెట్టిచో విందుమే యిట్టిసద్భాష
దలఁపంగవచ్చునే తలఁచిరేనియును
బలుకంగవచ్చునే పలికిరేనియును
నడువంగవచ్చునే ననుబోఁటిభక్తి
గడుసరులకు మత్తి [3]కాండ్రకు నెట్లుఁ
దలఁపంగ నేరుచుఁ దలఁచినయట్ల
పలుకంగ నేరుచుఁ, బలికినయట్ల
చరియింపనేరుచు జంగమప్రాణ
పరిభాష మెఱసి మీబంటఁ గావునను
బాసలు వలుకంగ బాసలు నడవ
బాసల[4]బల్లఁడు బసవయ్యగాక
బసవన్నపూనిన బాస లన్నియును

---

౧. నిధియైన. ౨. సతి (ఖ). 3. గా. ౪. బల్లాఁడు; బల్లాణ (డ).

నెసఁగ మీకపిలియు నెక్కించుకొనఁగఁ
భార మీదింప మీపాలు గావునను
భారంబు గల్గునే బసవేశ్వరునకు?
[1]ఇది జంగమము వచ్చి యడిగినవిధము
[2]ఇది జంగమము ప్రాణపద మనుబాస
మెఱసి పల్కుట గాదు మీ సమక్షమున
సేవక యున్నట్లు విన్నవించితిని
అనుచు సాష్టాంగుఁడై చూపెన్న నపుఁ
డనురక్తి ముకుళితహస్తుఁడై నిలువ
ప్రేమానురాగ సంభరితాస్త్రులగుచుఁ
బరమమాహేశ్వరస్పష్టవర్గనులు
ప్ర[3]హర్షులను గ్రొంగ్రొంప నక్షణము
[4]కణంకతోఁ గల్యాణకటకంబునందు
వాటికెక్కిన భక్తభవనంబులందు
మాటకూటములందు [5]మహామనె లందు
నరిపి చూఁజంగమంబు పొంగులు కెలఁగి
సరసరఁ దోడ్తొంపు చేనుఁచు మీరనుచు
శివభక్తరాజికి భూషిఁ జాగి మ్రొక్కి
యవ్వుఁగాక యనుచు నంతంత నారయుచు

౧. పాదజంగము. ౨. పడి. ౩. కప. ౪. మహి. ౫. వారంత.

దీక్షా ప్రకరణము

నేత్రర దళుకొత్త నేఁగి జంగమముఁ
దోత్తేరఁ బ్రాణంబు దోత్తోనపోదల
బసవన్న జంగమప్రాణ గావునను

కిన్నర బ్రహ్మన్న కథ

బసవన్న ప్రాణంబు ప్రాణిగా నేతెంచి
ఖ్యాతిగాఁ గిన్నర బ్రహ్మయ్య ప్రాణ
మేతేరఁ దనప్రాణ మేతెంచినట్లు
నదియుఁ దానెట్లన్న నాకిన్నరన్న
వగవడి బసవన్న ప్రాణమైయున్న
తెఱఁగెఱుంగద నని దేవదేవుండు
మఱి యంత బసవన్న సునసులోఁ దరయఁ
దూఁచి కిన్నరుప్రాణములు దనలోన
డాఁచుచు నత్యుత్కటక్రమఁ జేసి
[1]బసవన్న గిన్నర [2]బ్రహ్మన్నఁ జూచి
యసమశోకాక్రాంతుఁ డగుచు 'నాయయ్య!
నాయయ్య! నాతండ్రి! నా కులస్వామి!
నాయిష్టబంధుఁడ! నాచెలికాఁడ!
మన్మనోరమణీయ! మన్మనోరమణ!
మన్ముఖముకురంబ! మాసితే నేఁడు,

---

1. బసవయ్య. 2. బ్రహ్మయ్య.

ఆస్థానదీపంబ! [1]యడఁగితే నేఁడు,
సుస్థిరగుణరత్న! [2]సురిగితే నేఁడు,
నరలోకమెల్ల శూన్యంబయ్యె నేఁడు,
పరమాత్మతత్త్వంబు బయలయ్యె నేఁడు,
నామనోరథము భిన్నంబయ్యె నేఁడు,
నామనోవల్లి [3]భిన్నంబయ్యె నేఁడు,
నాభక్తియుక్తి సన్నంబయ్యె నేఁడు,
నాభూరిశక్తి [4]భిన్నంబయ్యె నేఁడు,
నాయిలువేల్ప! కిన్నరబ్రహ్మదేవ!
నాయాత్మతత్త్వ! కిన్నరబ్రహ్మదేవ!
నా[5]గుణాధార! కిన్నరబ్రహ్మదేవ!
నా[6]గుణాధ్యక్ష! కిన్నరబ్రహ్మదేవ!
నా మనోల్లాస! కిన్నరబ్రహ్మదేవ!
నా మనోవాస! కిన్నరబ్రహ్మదేవ!
నా[7]చిరకీర్తి! కిన్నరబ్రహ్మదేవ!
నా [8]చిరమూర్తి! కిన్నరబ్రహ్మదేవ!
నానిత్యకృత్య! కిన్నరబ్రహ్మదేవ!

---

౧. యూటితే. ౨. చూఱ(ర) బోయెనె. ౩. భిన్నంబయ్యె. భిన్నతవొందె. ౪. హీనత బొందె. ౫. గుణోదార. ౬. గణా; ౭. సిత. ౮. సత్యకీర్తి.

నానిత్యసత్య! కిన్నరబ్రహ్మదేవ!
నాకళావేది! కిన్నరబ్రహ్మదేవ!
నాకులాంగపాది! కిన్నరబ్రహ్మదేవ!
నాకల్పవృక్ష! కిన్నరబ్రహ్మదేవ!
నాకులాధ్యక్ష! కిన్నరబ్రహ్మదేవ!
హాకిన్నరన్న! యహంకారదూర!
హాకిన్నరన్న! సదాచారవర్తి!
హాకిన్నరన్న! దూరీకృతక్లేశ!
హాకిన్నరన్న! పూరీకృతాత్మేశ!
హాకిన్నరన్న! నిరంతరసౌఖ్య!
హాకిన్నరన్న! మహాగణముఖ్య!
హాకిన్నరన్న! దయారమణీయ!
హాకిన్నరయ్య! శివానందశయ్య!
హాకిన్నరయ్య! నాయయ్య! నాజియ్య!
హాకిన్నరన్న! నాయన్న! నాచెన్న!
యని విలపించుచు నడలుచు శోక
వనధిఁ దేలుచు దుఃఖవహ్నిఁ గ్రాఁగుచును
బొగులుచుఁ బురపురఁ బొక్కుచు నంద
వెగచుచు వెడవెడ వెచ్చుచు బిట్టు

౧. ధార. ౨. దద్ద.

వనరుచు దుఃఖవివశచిత్తుఁ డగుచుఁ
[1]బనువుచు నిమ్మాడ్కి- బసవన్నయున్న
యవసరంబునఁ [2]బడిహారి బాచయ్య
శివదేవు మదమత్తసింధురం బనఁగ
మడివాలుమాచయ్య మందిరంబునకు
వడి[3]నేఁగి కిన్నరువార్త విన్పింప
[4]నాచోటి కొడయలు వచ్చిరే? బసవఁ
[5]డోచెల్ల యేమిసేయుచు నున్నవాఁడొ !
ప్రస్తుతంబేమి యేర్పడఁ జెప్పు మనిన
మస్తకవిన్యస్తహస్తుఁడై యతఁడు
మాదిరాజయ్యగా రాదిగాభక్తు
లాదట నోలగంబై యున్నవారు
బసవన్న కిన్నరప్రభుఁ గాఁగిలించి
యసమశోకాక్రాంతుఁ డైయున్నవాఁడు '
నావుడుఁ గలకల నవ్వి, ' యేమేమి !
రావచ్చెనా భక్తరాజి యక్కడకు
బసవన్న కిన్నరప్రభుఁ గాఁగిలించి
యసమశోకాక్రాంతుఁడై యున్నవాఁడె?
బాపురే! జంగమప్రాణవిలీన !

---

1. బన. 2. బణి. 3. నేఁగు. 4. నవ్వోటి. 5. డొచ్చెల్ల.

బాపురే! జంగమ ప్రాణసంధాన!
బాపురే! జంగమ ప్రాణప్రయాణ!
బాపురే! జంగమ ప్రాణసంత్రాణ!
చాంగురే! జంగమ సమసుఖాయత్త!
చాంగురే! జంగమ సమదుఃఖచిత్త!
పట్టినబాసలు వట్టిపడంగ
[1]నెట్టకో ప్రాణంబు వట్టియున్నాఁడు
మఱిఁ జేర్చి యొక్కొక్కమాటె బసవనికి
నుతభక్తి [2]పదము గన్నుల కెక్కునోక్కొ!
పలుకు దుర్ఘటమైన బాస దద్భాష
వాలివోవకుండంగఁ బూరించు[3]నిపుడు
మఱచెనే మును జంగమప్రాణ మనిన
నెఱబాస యిదియేమి నిశ్చేష్టుఁ డగుట?
వనరుట[4]వందుట వగచుట లిట్లు
వనుగొన జంగమప్రాణుల గుణమె?
బాసలు గీసలు పదటిపాల్గాఁగఁ
జేసి యేమని కార్లు సేయుచున్నాఁడు?
బాపురే! జంగమప్రాణు లిబ్భంగి

---

౧. నెట్టిక. ౨. పథ; రస. ౩. నపుడు; నతఁడు. ౪. గు.

[1]వాపోవుదు రె ముండమోపుల[2]పగిదిఁ ?
గటకటా ! మెచ్చునే [3]కల్లినాథుండు ?
నిటు విందుమే భక్తిహీనంపువార్త ?
కేవలభక్తుఁడే కిన్నరబ్రహ్మ
దేవుఁ డాతని దేవదేవుండుగూడి
కొనియెంబో, యతనికిఁ గూర్చువారలకుఁ
జనునె యేడ్వంగ సంసారుల పగిది
భాషదప్పటయు సద్భక్తిగాఁబూన్చి
భూషింపనేరము పొచ్చెంబు లాడి
తో డేడ్వనేరము దురటిల్లి యట్ల
పాడంగనేరము వనుపుచు రిత్త
వనరంగనేరము వచ్చి మాచేయు
[4]పనియేమి ? దానికి బసవఁడ చాలుఁ
బొమ్మన్న [5]బడిపాఱి భోరన వచ్చి
యమ్మహాగణరాజి కంతంతమ్రొక్కి
కొంకుచు, వణఁకుచుఁ, గొనరుచు, మేను
శంకింప కరతలాబ్జంబులు [6]మొగిచి
మాచిదేవప్రభు మాటలన్నియును

౧. వాపోదురే. ౨. భంగి. 3. కలినాథుఁ డిపుడు. ౪. షనులేమి. ౫. షణి. ౬. మోడ్చి.

సూచింప బసవన్న శోకంబుబడంగి
బిట్టులిక్కిపడి మదిఁ బిమ్మటఁ దెలిసి
నెట్టణ తనబాన నెఱియ నాటుటయుఁ
బ్రాణంబుఁ గిన్నర బ్రహ్మదేవయ్య
ప్రాణంబునంద సంబంధించె నంతఁ
బ్రాణబంధములగు బాసలు దెలుపఁ
బ్రాణంబుతో నేల బసవయ్య యుండు
నొకటిఁ దలంప వేఱొకటి ఘటించె
నకట! యేమనవచ్చు నఱలేనిభక్తి
మర్త్యకర్త్యము లాడ మాచయ్య యెఱుఁగు
నర్తిలిఁ జను బసవయ్య యెఱుంగు
నటమీఁదిపనులు మహాదేవుఁ డెఱుఁగు
నిలువంటి వెయ్యేడ నెఱుఁగ మేమనుచు
గణకూట మెంతయుఁ గలకలం బెసగ
గణుతింప వినఁ జూడఁగాఁ జోద్య మనుచుఁ
పడిహారి వెండియుఁ బనుచుడు నేఁగి
మడివాలు మాచయ్యాయదుగుల కెఱఁగి
బసవన్నవార్త యేర్పడ విన్నవింప
నసదృశానందాంతరంగుఁడై పొంగి

---

౧. బహంగ. ౨. సెనరుఁ నెఱను.

బాపురే! జంగమ ప్రాణవిలీన!
బాపురే! జంగమ ప్రాణసంధాన!
బాపురే! జంగమ ప్రాణప్రయాణ!
బాపురే! జంగమ ప్రాణసంత్రాణ!
నల్లవో! జంగమానల్పసత్ప్రాణ!
నల్లవో! జంగమానవరతప్రాణ!
చాంగురే! జంగమసంతతప్రాణ!
చాంగురే! జంగమ సహజసంత్రాణ!
మజ బాపు! [౧]జంగమమంగళప్రాణ!
మజ బాపు! జంగమ [౨]మార్గప్రయాణ!
చనుఁజను బసవన్న జంగమప్రాణ
యనఁజెల్లు ననఁజెల్లు నఖిలలోకముఁ
విన[౩]నొప్ప విన[౩]నొప్ప [౪]విస్రుతభక్తి
యనుపమం బనుపమం బంచు నక్షణము
కల్లినాథుని భద్రగజ మిదె యనఁగ
గల్లినాథుని చేతి [౫]కరవాల మనఁగ
గల్లినాథుని రత్నకంఠిక యనఁగ
గల్లినాథుని వీరకటకం బనంగ

---

౧. శ్రీజంగమశుక్లాచార్య. ౨. మహిమ సంత్రాణ. ౩. తెప్ప. ౪. విస్మయ. ౫. కాండితం బనఁగ; కరవాలనంగ.

గల్లినాథుని వీర౧కన్నిక యనఁగఁ
గల్లినాథుని౨యంకకాఁ డితఁ డనఁగఁ
గల్లినాథుని చెలికాఁ డితఁ డనఁగఁ
గల్లినాథునికూర్చు ౩కట్టనుం గనఁగ
మడివాలుమాచయ్య మహనీయ మహిమ
గడుబెడంగని యెన్నఁగా మును విన్న
పరవాదు ౪లదర సద్భక్తులు పెలఁగఁ
బురి భవు ర్దొలఁగ శంభునిమది గలఁగ
వీరత పొంపెక్క విజయంబుదక్క
శూరత మదినిక్క సుజనులు మ్రొక్కఁ
జూపఱు గీర్తింప సురలు శంకింపఁ
౫బాపముల్ గంపింపఁ బ్రభుత౬వర్ధింపఁ
గణఁక వట్రిల్ల నక్కటిక రంజిల్ల
గణములు వొగడంగఁ గవు లుల్లసిల్ల
మృదుభక్తిమేలెల్ల మిన్నుగర్జిల్లఁ
గడుభయంబునఁ బొంద గడుసరు లవిద
౭ [పొడవులు సెడి పాఱ పొందులఁబూరఁ

౧. కన్యక. ౨. లెంక. ౩. కట్టెముఁగనఁగ. ౪. లణఁగ. ౫. పాపులు. ౬. వర్తింప. ౭. కుండలీకరణముచేసిన పంక్తులు వ్రాత ప్రతులలో లేవు. అచ్చుప్రతిలో ఉన్నవి. ఇవిలేకపోతే 'కేలికల్ సేయ' అనేదానికి కర్త కనబడదు. కాని, 'పోడిమిసెడి' అనే పాఠముమాత్రము కనబడుతున్నది. ఛందస్సు చెడుతుంది. అందుచేత 'పొడవులుసెడి' అని కూర్చినాను.—చి. నా.

గడుసంభ్రమంబున గణములు గదలి]
కేలికల్ సేయ సంకీర్తనల్ మ్రోయఁ
గాలు గర్వము వాయ గణకోటి డాయ
నేతేర నాశ్చర్య మింపుసొంపార
ఖ్యాతి దిక్కులఁ గూరఁ గడురయం బార
నాభక్త[1]వరులు నన్యోన్యనమస్కృ
తాభిగమన సుమహాలింగనములఁ
[2]దనిసన వారును దాను హర్షించి
యనుపమరతిఁ దద్గణాజ్ఞాపనమున
మడివాలుమాచయ్య మఱి భక్తతతికిఁ
బుడమి సర్వాంగముల్ వొందంగ మ్రొక్కి
ప్రమథపురాతన భక్తదివ్యాంఘ్రి
కమలాంతరంగుఁడై [3]గ్రక్కునఁ గదిసి,
కిన్నరబ్రహ్మయ్య ! గీర్వాణవంద్య !
సన్నుతకీర్తి ! సాక్షాద్రుద్రమూర్తి !
ప్రాణమిత్త్రుండగు బసవన్నఁ బాసి
యేణాంకధరుపురి కెట్లేఁగవచ్చు ?
బసవండు శివునాజ్ఞ పరిపూర్తిగాక
యసువులు నిముఁగూర్చ నది యెట్లు వచ్చు ?

౧. జనులు. ౨. దనివి సనగవారు. 3. కదిసియు మ్రొక్కి.

దీక్షా ప్రకరణము

గణము లెవ్వారు సెఱుంగకయుండ శివుఁడు
గుణనిధి నిన్నెట్లు గొనిపోవవచ్చు?
బసవండు జంగమప్రాణవ్రతోక్తి
నసలార నీయంద యడఁగు నడంగ
నసమాక్షు భక్తిమహత్త్వ మంతయును
బసవకుమారుని పజ్జన యడఁగు
నట్లైన భక్తిశూన్యంబగు జగతి
నిట్లేల చెల్లు మీాయిచ్చఁ బోవఁ
గావున బసవన్న గలకాలమెల్ల
నీవును బసవసన్నిధి నుండఁ బాఁడి
లే లెమ్మనుడు నవలీలఁ గిన్నరుఁడు
లోలతఁ గలగని [1]మేల్కన్న యట్లు
గ్రమ్మన లేచి యక్కజము వట్టిల్ల
నమ్మాచిదేవుని యడుగుల కెఱఁగ
[2]బసవండు నంతలోపలన యేతెంచి
యసలార మాచయ్యయడుగుల కెఱఁగ
నాముప్పురును నసంఖ్యాతగణాంఘ్రి
తామరసముల కుద్యల్లీల మ్రొక్క
[3]నంత నత్యద్భుతాక్రాంతులై లింగ

౧. మేల్కాన్న. ౨. బసవన్నయుం. ౩. నంతట నద్భు.

వంతు లందఱు మడివాలుమాచయ్య
వీక్షించి సద్భక్తి వెలితి గాకుండ
రక్షింప శిక్షింప రాజవు[౧]నీవ
కలియుగరుద్ర! సాక్షాద్వీరభద్ర!
కలితగుణోన్నిద్ర! కరుణాసముద్ర!
జితభవకదన! సుస్మితచారువదన!
గతమదమదన! సంగతదయాసదన!
శ్రితభక్తవర్గ! వశీకృతభర్గ!
హితవీరమార్గ! బహిష్కృతస్వర్గ
పరవాదిజయశౌండ! బహుళప్రచండ!
శరణరత్నకరండ! శమితవేదండ!
నిహిత బిజ్జళగర్వ! నిచితగాంధర్వ!
మహితగుణాఖర్వ! మన్నేత్రపర్వ!
-ితర్జితసంహార! -ిదళితవికార!
నిర్జితాహంకార! నిఖిలైకవీర!
న్యాయనిష్ఠురవాక్య! నరవరాశక్య!
యాయతౌత్సుక్య కోదాత్తశివైక్య!
దుర్దాంతశీల! విధూతాఘజాల!
మర్దితలయకాల! మా మడివాల!

౧. గాజ. ౨. వ.

సాహిత్యచిత్తౌసఖ్య! సజ్జనముఖ్య!
మాహేశ్వరప్రఖ్య మాచిదేవాఖ్య!
దండితనీచ! విఖండితాశౌచ!
మండితాంతశ్శౌచ! మడివాలుమాచ!
ముదలింప మనసులఁ గదలింప జడత
వదలింప బాసఁ బొదలింప భక్తి
గీలింప శివునాజ్ఞ వాలింప ఖలులఁ
దూలింప భవము లున్మూలింపఁ గీర్తి
రూఢింప బిజ్జలు నోడింప [1]గజముఁ
బీడింప జగము లల్లాడింప దుష్ట
శిక్షింప శిష్టరక్షింపం గ్రమము గ
టాక్షింప వ్రతులఁ బరీక్షింపఁ జాలి
[2]పనివడి వచ్చిన ప్రమథేంద్రమూర్తి!
ఘనతరభువనప్రకాశితకీర్తి!
బసవన్నఁ గిన్నరబ్రహ్మయ్య నిపుడ
యసదృశభక్తమహత్త్వంబు మెఱయ
సంజీవితులఁ జేసి జగతిఁ బేర్గాంటి
ముంజేతికంకణంబున కద్దమేల?
వ్యక్తమయిన భవన్మాన్యయనిష్ఠుర హి

---

౧. జగము. ౨. పనిఁబూని.

శ్లోక్తులు సెవుల కత్యుష్ణంబులయ్యెఁ
బధ్యమై మీఁద[౧]సత్ఫలసిద్ధు లొసఁగుఁ
దథ్యమిట్టిద పదార్థంబులు వచన
కాలంబునం దుడుకనె[౨]తెకతెకన
యోలిఁ బక్వాన్నంబు లుడుకుట మీఁదఁ
జవి సేయుఁగాక [౩]రసము గాల్చుకొంటకె
శివభక్తియుక్తుల శిక్షలు నటుల
యుడికించి విదలించి యుదికి ఘుట్టించి
మడఁచుట మైలలు మడువు సేయఁగను
నలవియ కావున నట్ల మీశిక్ష
మలినంబుఁ బాసి యుష్మత్కీర్తితోన
[౪]తెలుపొందె బసవన్న దీక్షాప్రతిజ్ఞ
కలరించెఁ బ్రమథుల కవిలియ కెక్క
మీయిరువుర వచోమృతమథనమున
నీ యసంఖ్యాత మాహేశ్వరమాన
సాలవాలమున నుద్యచ్ఛివానంద
లాలితకల్పవల్లరిభాసురాంకు
రిత పల్లవిత కోరకిత కుసుమిత ఫ

---

౧. సద్భక్తియొసంగు. ౨. త్రి (త్రె) కత్రి (త్రె)కన. ౩. రసన. ౪. తెలివొందె.

లిత పరంపర లపల్లీల వర్తించె, . . .
నంచు మాచనఁ గొ[1]నియాడుచు [2]నతిప
మంచితరతిఁ బసవయ్య నాత్మీయ
నిరతిశయాపాంగ [3]సర్వద్ధయామృ
తరసపయోధిమధ్యమునఁ దేల్పంగ
[3]బసవేశుఁ డుండె సద్భక్తులుఁ దాను
నసదృశలీల మున్ననుచు నిప్పాట
నాకాంతు నతులసింహాసనాసీను
లై కొలువున మహాభక్తవరులు
దయ నివ్వటిల్లంగ దండనాయకుని
పయిఁ జూడ్కు లందంద పంపుచు నాఁడు
గూడికొనియెఁ జంద్రచూడుండు సూడఁ
జూడఁ గిన్నెర నీవు తోడన యేఁగి
మాచిదేవయ్య సమగ్రదయాన
మీచీనతను వచ్చు డిదియెంత నేఁడు?
జంగమం బేతెంచి చనుమాత్రలోన
నంగదఁ బ్రాణంబు నరిగి యాజంగ
మము [4]గ్రమ్మరుదుఁ దాను మగుడి యేతెంచె

1. నలి. 2. నిత్యాద. 3. బసవుండునుండె. 4. గ్రమ్మరఁగ.

నమితమహాత్త్వ మేమనవచ్చు బసవ!
శివశివ! జంగమ స్వీకృతప్రాణ!
శివశివ! జంగమాశ్రిత నిజప్రాణ!
హరహరహర! జంగమార్పితప్రాణ!
హరహర! జంగమాయతనిజప్రాణ!
బాపురే! జంగమ పరివృత ప్రాణ!
బాపురే! జంగమాభక్త సంత్రాణ!
మజ బాపురే! జంగమస్ఫురత్ ప్రాణ!
మజ బాపురే! జంగమ స్థిరప్రాణ!
నల్లవో! జంగమనందితప్రాణ!
నల్లవో! జంగమోన్నత నిజప్రాణ!
నిత్యజంగమలింగ నిష్ఠితప్రాణ!
సత్యజంగమలింగ సంచితప్రాణ!
భవ్యజంగమలింగ పరిచితప్రాణ!
దివ్యజంగమలింగ దీపితప్రాణ!
ప్రకటజంగమలింగ బంధురప్రాణ!
సకలజంగమలింగ సంయుతప్రాణ!
జంగమైక్యప్రాణ సౌఖ్యసంధాన!
జంగమైక్యప్రాణ సతతావధాన!

---

౧. పరిచితప్రా॥; ప్రాం॥ప్ర॥ మూ॥. ౨. మాన్వి.

ధనము నివేదింపఁ [౧]దావచ్చుఁగాక
తనువు నివేదింపఁ దానెట్లు వచ్చుఁ?
దనువు నీవచ్చుఁబో దాసతా నియతి
మనము నివేదింప మఱి యెట్లువచ్చు?
మనము నీవచ్చుఁ బో మచ్చికవలన
నెనయఁ బ్రాణంబుఁ దా[౨]నెట్లీయవచ్చు
భావింప నిజవీరభక్తివిస్ఫూర్తి
నీవచ్చుఁ బ్రాణంబు నిల నొక్కమాఱు
జంగమంబాద నిజప్రాణచర్య
సంగతంబుగ నెట్లు సంధింపవచ్చు?
వారకమును [౩]టంగుటూరి [౪]మాచయ్య
గారి మువ్వురబాస గడునొప్ప నాఁడు
నుతియింప నరుగును [౫]నులిగె చందయ్య
నుతగుణ[౬]భాష మున్నను జెప్పఁబడియెఁ
గూరిమిమైఁ గొండగుడి కేశిరాజు
గారి బాసయుఁ జెప్పఁగా నిలఁబరగె
నేమించి సత్తేశు చామయ్యబాస
భూమిలో [౭]నదియు నద్భుతమనఁబరగె

౧. ధరమెచ్చు. ౨. నెట్టులీ. ౩. తంగ; తుంగు; దంగ; టంగ. ౪. మార. ౫. నులక. ౬. బాస. ౭. పలను.

లాలనమతిఁ గమలాదేవి బాస
[1]మ్మేలనంబున నొప్పి మేదిని[2]మీఁద
నొసరఁ లింగప్రాణులును బ్రాణలింగు
లును నాఁగఁదొల్లియు వినఁబడుఁగాన
ప్రాణలింగులుగల రాజంగమంబు
బ్రాణంబుగాఁజను భక్తులు గలరె?
భంగిగా జంగమలింగంబు ప్రాణ
లింగమన్ బాస సెల్లెంగదా నీకు
ననుచు వెండియు బసవనదండనాథు
ఘనభక్తమండలి గారవింపంగ
జంగమప్రాణి నా సద్భక్తిఁ బరగె
భంగిగా సంగనబసవన్న నాఁడు
వసుధ జంగమపారవశ్య సద్భక్తి
యసలార నీకు లోకారాధ్య నేఁడు'
అనుచు నవ్వేమనయ్యయు సూరసాని
ఘనుఁ బండితేంద్రు నొక్కటఁ గొనియాడ
బసవపురాణానుభవ [3]సుధాంభోధి
నసమానలీల నోలాడుచు[4]నుండెఁ

* * * * *

౧. మేలుమేలన. ౨. జాడ. 3. సుభాం. ౪. నుండి.

పండితారాధ్య ప్రబంధవిస్తార!
పండితారాధ్య ప్రబంధవిస్తార!
పండితారాధ్య ప్రబంధశృంగార!
పండితారాధ్య ప్రబంధప్రపూర!
పండితారాధ్య ప్రబంధానుసార!
పండితారాధ్య ప్రబంధవిహార!
పండితారాధ్య ప్రబంధోరుహార!
పండితారాధ్య ప్రబంధచిత్సార!
పండితారాధ్య ప్రబంధసత్కార!
పండితారాధ్య ప్రబంధావతార!
సూరకవీంద్ర మందార! శుభప్ర
కార! విన్నిదియు దీక్షాప్రకరణము

* * * * *

ఇది యసంఖ్యాత మాహేశ్వర దివ్య
పదపద్మసౌరభ భ్రమరాయమాన
జంగమలింగప్రసాదోపభోగ
సంగత సుఖసుధాశరధినిమగ్న

పండితారాధ్యచరిత్ర

సుకృతాత్మ పాలుకురికిసోమనాథ
సుకవిప్రణీతభాసురతరదండ
నాయకబసవాంకనఖ్యాతగుణగ
ణాయతకీర్తిదిగంతత్రిలోక
గురుపండితారాధ్య చరితంబునందుఁ
గర మిట్లు ప్రథమప్రకరణ మొప్పారు.

---

౧. పా.

పండితారాధ్య చరిత్ర

పురాతన ప్రకరణము

మల్లికార్జున

పండితారాధ్య చరిత్ర.

పురాతన ప్రకరణము

శ్రీవృషాధీశ సంచితదయా[1]భావ
భావుకమంత్రిశ [2]పాల్కుర్కి సూర
యంత వెండియుఁ బండితారాధ్యదేవుఁ
డంతకాంతకమూర్తి యు ల్లొక్కనాఁడు
క్షిప్రంబ తానును శిష్యవర్గంబు
సుప్రభాతమున నుత్సుకత మేల్కాంచి
మసలి చుక్కలు [3]కాంతి మాయకమున్న
యసమశంఖధ్వను లలరక మున్న
యభవాలయంబుల నలరుదీపములు
ప్రభ సెడి వెలువెల్లఁ [4]బాఱకమున్న
పరగువెన్నెల [5]పరపర గాకమున్న
సరసిజంబులు మొగి విరియకమున్న

---

౧. పాంగ. ౨. పాల్కురి. ౩. దివి. ౪. జాలవాల. ౫. పరంపర.

జిగిసెడి కలువలు మొగుడకమున్న
మొగిఁ జకోరములు నోర్మూయకమున్న
చొక్కి యొక్కొక[౧]యెడ సుఖయింపఁ దలఁచి
జక్కవల్ గవగూడఁ జనకటమున్న
దినమణి దన పూర్వదిక్సతిమీఁద
మనసెత్తి [౨]పదపారి మఱవకమున్న
తొలుకోడి గనువిచ్చి నిలిచి మైవెంచి
జలజల ఱెక్కలు సడలించి [౩]నీఁగి
గ్రక్కునఁ [౪]గాలాఁచి కంఠంబు విచ్చి
ముక్కున [౫]నీఁకలు [౬]నక్కాల్చి కడుపు
[౭]వెక్కించి మెడసాఁచి నిక్కి మిన్ సూచి
కుక్కుటో[౮]కోయని కూయకమున్న
ప్రబ్బతనాథ ప్రబ్బతనాథ యనుచు
[౯]నుబ్బి నీరోళ్లు గూయుడుగకమున్న
ననురాగలీల నాత్మారామమునకుఁ
జని పుష్పములు గోయు సమయంబునందు
వూని కించిద్దళంబున శివుఁ బూన్పఁ
గా సమరేంద్రత్వ మీనుచున్నట్టి

---

౧. చోట. ౨. పదవాలి. ౩. నీడి. ౪. గాలార్చి. ౫. నీకలు. ౬. నిక్కాల్చి. ౭. ఱెక్కించి. ౮. కుక్కుని. ౯. నుబ్బియూఁగోళ్లు.

[1]పరమమహాత్త్వసంపద గలయట్టి
కరవీరపుష్పముల్ గలియంగఁ గోసి,
శ్వేతున కొకపువ్వు సేతప్పి పడుదుఁ
బ్రీతితో [2]నీశ్వరార్చిత మన్నమాత్రఁ
[3]గావలుఁ దనక మోక్షం బిచ్చినట్టి
[4]చేవంతిపుష్పముల్ సెచ్చెరఁ గోసి,
చేతుల శివునందు నేతు లుట్టఁగ వి-
నీతులై పూన్ప దుర్జాతులనైన
ఖ్యాతులకెక్కు సజ్జాతులఁ జేయు
రీతులు గల [5]విరజాదులఁ గోసి,
ముక్కంటి పాదాబ్జముల [6]కర్థిఁ దమ్ము
నెక్కించుమనుజుల నిలఁ దమయట్ల
తెల్లంబు నిర్మలతేజిష్ణుఁ జేయు
మల్లికాపుష్పముల్ మాపటి కునిచి,
యాడటఁ దొలుమేన నంబార్ధదేహు
పాదాబ్జములఁ బూన్పఁ [7]బడయుదుఁ గీదు
జాతులనైనను సన్మతి నగ్ర
జాతులుగాఁ జేయు జాతులు దాఁచి,

---

౧. పరగు. ౨. దాశివా. ౩. గాముకు. ౪. చేమంతి; సేవంతి ౫. విరిజాతుల. ౬. కును. ౭. బదుదును.

త్రెంచివైచిన చెంచుదేవుని పురికిఁ
బంచిన మారేడుఁబత్తిరిఁ గోసి,
యర్కపదంబు దా హరుఁ బూన్ప నిచ్చు
నర్కపుష్పంబు లత్యర్థితోఁ గోసి,
కనకపుష్పసహస్రమున కెనమైన
కనకపుష్పంబు లాకాంక్ష[1]మైఁ గోసి,
హరి యొక్కపుష్పూనకై తనకన్ను
సరిసేసి శివుఁ బూన్పఁ జక్రంబుఁ గన్న
నప్పాడ శివునిచే నిప్పించి మహిమ
నొప్పారుఁ జామర లోకకొన్ని గోసి,
యెల్లపుష్పంబుల నుల్లసమాడు
నల్లఁగల్వలు సమున్నతిఁ గొన్ని గోసి,
పరిమళావృత భృంగపక్షోపనివాతిఁ
[2]జిరిగిన తేకులు ఛిద్రపుష్పములు
సుడిసి తుమ్మెదలు పుష్పాడి గ్రోల వదలి,
పడియున్న యా స్వయంపతితపుష్పములు
[3]దనపపరులఁ దేంట్లు ద్రావ లా[4]వెడలి
మొనలు[5]వోఁ దారిన మొగ్గపుష్పములుఁ

1. తో. 2. జిరివిన. 3. దనుబరుపన. 4. వేది. 5. లో దాల్చిన.

గడివోవ నళు లానఁగా ఱేకులెడలి
యుడిదేనెలైన పర్యుషితపుష్పములు
నపవిత్రమని యవి యాదిగాఁ గలుగు
నుపహాతపుష్పంబు లోలి వర్జించి,
భర్గునిఁ బూన్ప నిష్ఫలముల యనుచు
నిర్గంధయుతపుష్పనిచయముల్ దక్కఁ
యుగ్రునిఁ బూన్ప నయోగ్యంబు లనుచు
నుగ్రగంధపుఁబువ్వు లోలి వర్జించి
యాతతంబుగ బ్రహ్మకై [1]బొంకినట్టి
కేతకిపుష్పముల్ గీడని మాని
యల్లనాఁడు మరున కస్త్రమైనయట్టి
మొల్లపుష్పంబుల [2]ల్లొల్లక మఱియు
నక్కజంబుగఁ జెట్టునంద యున్నేని
నొక్కపువ్వున [3]కగు నొక్కఫలంబు
ఆపువ్వుఁ గోనివచ్చి యభవుఁ బూజింప
నేపారఁ గోటివే లిష్టఫలంబు
లనుచుఁ బుష్పము లన్నియును గోసికొనుచు
ననుపక్తి నేతేర నంత నిక్కడను

---

౧. బొక్కి. ౨. నందర్యోనేని. ౩. నగు.

వెల్లఁగొండ మహాదేవయ్యగారికథ

మహనీయసద్భక్తి [1]మహి వెల్లఁగొండ
మహాదేవుఁ డొక్కింత మనలి మేల్కాంచి
యెవ్వారె నెడనెడ నేఁగి యింతకును
గ్రొవ్విరుల్ గోయుదునో కూడ ననుచు
[2]దాఁటులుగొని లతాంతంబులమీఁద
[3]దేఁటుల [4]పరిగాళ్లఁ ద్రెవ్వునో యనుచు
మలయానిలము వెంట నలి వచ్చివచ్చి
యలిపించు [5]ముసరి మట్టాడునో యనుచుఁ
దుమ్మెదల్ నెమ్మి వాతులు [6]దొల్చితొల్చి
కమ్మని [7]లేగంపు [8]గవియునో యనుచు
విచ్చి షట్పదములు వెసఁ గ్రోలిక్రోలి
యచ్చవాసన [9]వెలివుచ్చునో యనుచుఁ
దనిసన భ్రమరముల్ దఱిఁ బీల్చిపీల్చి
మనుజిగి సూర[10]ంగొనునో మున్న యనుచుఁ
[11]దొడరి భృంగములు పుష్పాళి రాల్పరాల్పఁ
గడివోయి తేకులు గందునో యనుచుఁ

---

౧. మఱినెల. ౨. దాఁటులు. ౩. దేఁట్లపై. ౪. పరిగాండ్ల; పరిబాలి; పరిగాలి. ౫. ముసలిముద్దానునో. ౬. దల్చితల్చి. ౭. లేగుప్వ. ౮. గవి. ౯. పొలి. ౧౦. గొను నొకో. ౧౧. దొడఁగి.

జని పుష్పములు గోసికొని వచ్చునంత-
టన పోవునో శివార్చనము ప్రొద్దనుచు
వంతయుఁ జింతయు వఱలఁ బుష్పముల
కెంతయు సంభ్రమాక్రాంతుఁడై యరుగఁ
గాళ్లు శివార్చోపకరణముల్ దాఁకఁ
గాళ్లను రెండు నక్షుణమ గుత్తులకుఁ
[1]గడికండలుగఁ గొట్టి కలుషంబు వుట్టి
మృదునిముందఱఁ బెట్టి మెఱవడిఁ [2]బెట్టి
భవమున కొఱ [3]గట్టి ప్రతిలేనియట్టి
శివభక్తి దుద [4]ముట్టి చింత వోఁదట్టి
యాసలఁ దల [5]గొట్టి యఱలేనిగట్టి
[6]బాసలు సేపట్టి పరగుచున్నట్టి
[7]తెఱఁగు గలంతయు నెఱిఁగి యద్భుతము
దుఱఁగలింపఁగ భక్తి నెఱక లుప్పొంగ
మతి వీరరస సముద్ధతి నుతికెక్క-
నతి సంభ్రమాక్రాంతుఁడై పండితయ్య
వొదలు భృత్యాచార మిదిగాక, భక్తి

---

౧. ‘ఖడిఖంష’ అని అన్ని వ్రాతప్రతులును. ౨. వట్టి. ౩. గొట్టి. ౪. ముట్ట. ౫. మెట్టి. ౬. బాసయుచే. ౭. తెఱగంత యాను నంత.

యిదిగాక, వీరత్వ మిదిగాక, యుచిత
మిదిగాక, [1]ధన్యత్వ మిదిగాక, నేరు
పిదిగాక, సౌభాగ్య మిదిగాక యనుచుఁ
జనుదెంచి మహాదేవశరణునిఁ గాంచి
కనుఁగవ హర్షాశ్రుకణములు దొరుగ
[2]నాయయ్య కంటిరా నాతండ్రి కంటి
నాయన్న కంటిరా నాస్వామి కంటి
నిట్టుండవలవదా పుట్టినఫలము
నిట్టుండ వలవదా ముట్టినచలము
తిరుగునే ముట్టిన ధీరుండు గలన
సురుగునే ముట్టిన శూరుఁ డెన్నఁలన
బాపురే భక్తప్రతాపవిలాస!
బాపురే భక్తప్రతాప నివాస!
నల్లవో ధర్మసనాతనకీర్తి!
నల్లవో కర్మవినాశనమూర్తి!
వీరభృత్యాచారవిషమైకవర్తి!
[3]చారుభృత్యాచారసంపత్ప్రపూర్తి!
బహుళభృత్యాచార[4]పదచక్రవర్తి!
సహజభృత్యాచారసంయుతానార్తి!

---

౧. భృత్యత్వ. ౨. ముట్టిన. ౩. సార. ౪. పగ.

గహనభృత్యాచారగతభవజార్తి!
విహితభృత్యాచార[1]విషయవిస్ఫూర్తి!
ధీరత నీకొప్పుఁ దెగువ నీకొప్పు
వీరత నీకొప్పుఁ [2]బెంపు నీకొప్పు
సద్వృత్తి నీకొప్పుఁ జలము నీకొప్పు
నుద్వృత్తి నీకొప్పు యుక్తి నీకొప్పు
[3]నెఱవడి నీకొప్పు నేర్పు నీకొప్పు
[4]నుఱుభక్తి నీకొప్పు నుబ్బు నీకొప్పు
నిట్టిభృత్యాచార మిట్టివిచార
మిట్టి సాహసకర్మ మిట్టి సద్ధర్మ
మిట్టి యుదారత్వ మిట్టి వీరత్వ
మిట్టియుద్ధురభక్తి యిట్టియుద్యుక్తి
యీ మహిలో నెన్న నితరుల కున్న-
దే మహాదేవన్న భూమప్రసన్న
సరిలేని భవదీయ చరితంబు జియ్య
పరులకు నగునయ్య భక్తాంఘ్రిశయ్య
యతులభక్తివివేక నుతివావదూక
మతుల కగునె నీక మహి నగుఁగాక
శమితేంద్రియానీక విమలశివైక

౧. వినయ. ౨. వెరవు. 3. నెర. ౪. నుఱు.

సముదితపరిపాక సౌఖ్యాభిషేక
కరుణాన్వి¹తాలోక వరభక్తినూక
విరహితభవిలోక వినమితనాక
పరసమయానీకభంగలుంటాక
పరవాది²కులటాక పటుతరశ్లోక
వీరగణపతాక విగతచార్వాక
ధీరగుణాస్తోక ధిక్కృతనాక'
యని గారవించుచు హరభక్తరాజి
కనుపక్తి సాష్టాంగుఁడై ప్రణమిల్లి
మేదినిఁ దునుకలై మృదుమ్రోలనున్న
పాదఖండములకుఁ బ్రణమిల్లి మఱియుఁ
గరకంజముల నెత్తి యురమున నొత్తి
భరమున నెక్కొల్పి శిరమునఁ దాల్చి
'యీపాదములఁ దాల్చు³టాపరమేశు
శ్రీపాదములు దాలిచినయట్లకాదె
యీపాదధూళి దా నాపరమేశు
శ్రీపాదధూళి ప్రసిద్ధంబ కాదె
యీపాదములకును నాపరమేశు
శ్రీపాదములకును జెప్ప వేర్గలదె

౧. కవిలోక. ౨. కుట్టాక; కులఘాక. ౩. డా.

శ్రీపతి గానక చిక్కనియట్టి
యాపరమేశు పాదాబ్జంబు లివియు
నేపొంద నాచంద్రు నిలఁ బ్రామినట్టి
యాపరమేశు పాదాబ్జంబు లివియు
నోపి గయాసురు వీఁపున నున్న
యాపరమేశు పాదాబ్జంబు లివియు
నాపోవ కబ్జజాం డతిభక్తి నొత్తు
నాపరమేశు పాదాబ్జంబు లివియు
వాపోవ రావణు వసి నొత్తినట్టి
యాపరమేశుపాదాబ్జంబు లివియుఁ
జూపోవ కంధకాసురు మెట్టినట్టి
యాపరమేశుపాదాబ్జంబు లివియుఁ
బైపడి సద్భక్తిపరులు పూజించు
నాపరమేశుపాదాబ్జంబు లివియు
రూపిత వేదాంత రూఢి వెలుంగు
నాపరమేశుపాదాబ్జంబు లివియు
నేపారఁ దీర్థంబులెల్ల వసించు
నాపరమేశుపాదాబ్జంబు లివియు
నాదట మచ్చగా హరిబొమ్మఁ దన్ను
నాదధీచ్యాదుల పాదంబు లివియు

భవునకుఁ గన్నప్పపాదాబ్జమగును
ధ్రువకీర్తి నొక్కశిరోమణి యట్లు
శరణకోటులకు నీచర[1]ణాంబుజములు
ధర శిరోమణులచందంబులై పరగు
నాపాదములు నూక పారుమీఁది పూజ
నీపాదములపూజ లిచ్చుభక్తులకు
నీపాదపద్మంబు లీక్షించుమాత్రఁ
బాపంబులన్నియుఁ బర[2]పర గావె
యీపాదపద్మంబు లిటుఁ దాల్పఁ గనిన
చేపారదే జగద్వ్యాపితకీర్తి
నీపాదధూళిపై [3]నిందుసంతటను
బ్రాపింపదే శుద్ధభక్తిసంయుక్తి
యీపాదములు నుతియించుధన్యాత్వ
మాపోవ కింతంతయన నావశంబె'
యని వినుతించుచు నాడుచుఁ బాడు
చును బాదఖండముల్ సూచి మ్రొక్కుచును
లలి నీశ్వరుండు జలకమాడినట్టి
జలముల యెల్లవిషములకు మందు
భ్రమ లేల యొండు శస్త్రవ్రణసంకు

---

౧. ణాబ్జయుగము. ౨. వర. ౩. నిచీనయం.

లమునకు నీవతైలంబ యౌషధము
గమునిచిత్రము భక్తగణముల కనుచుఁ
దమయుక మృదునీవ తైలంబుఁ దెచ్చి
వడిఁ జేర్చి మును [1]ద్రెంచివైచినయట్టి
యడుగు[2]యందు గుల్ఫాంతంబులందు
గ్రక్కునఁ బూసి తున్కలును గుత్తులును
జక్కొల్పి నిగుడించి సంధించి యొత్తి
యాసక్త భక్తహస్తార్పితభూతిఁ
బూసి పైఁజల్లి యద్భుతము నెక్కొనఁగ
నామహాదేవయ్య యంత భక్తులకు
భూమి సర్వాంగముల్ వొంద మ్రొక్కించి
పాదంబు లీమహాభక్తులు నీకు
నాఁటఁ [3]గృపసేసి రన్న లెమ్మనుచుఁ
గరమర్థి[4]తో నెత్తి కౌఁగిటఁ జేర్చి
యరుదొంద జనులు ఘే యని జయవెట్ట
ధ్రువకీర్తి మల్లికార్జునపండితయ్య
శివభక్తులకుఁ బ్రదక్షిణము[5]గాఁ బనుప
నెరపి చూపులు మ్రొక్కి నిక్కంబు దక్క

---

౧. ద్రుంచి. ౨. దుస్తునుకలు సుస్తులందు. 3. వయ. ౪. శే. ౫. రా.

హరుదయా[1]లతసుట్ట హర్షంబు వుట్ట
దివిఁ బ్రమథులు సూడ ధృతి [2]దులుకాడ
సవినయం బొంద ప్రసన్నత సెంద
వీరత్వ మొలయ నుదారత [3]వెలయ
ధీరత వొంపారఁ దేజంబు గూరఁ
బరసమయులు [4]వ్రాల బంధముల్ దూల
హరభక్తు లుప్పొంగ సురలు గలంగఁ
బండితయ్య నుతింపఁ బ్రత్యయం బింప
దండితనము వోల ధైర్యంబు సాల
భృత్యత సంధిల్ల బిరుదు వట్రిల్ల
సత్యంబు దనర నాశ్చర్యంబు [5]వొనర
నక్షయకీర్తి వాక్షయమూర్తి
యక్షణంబునను [6]ప్రదక్షిణంబుగను
నడచె సద్భక్తులు నడచు తొల్లింటి
నడ యిట్టిదని చూపఁ నడచినయట్లు
నడచె నీశ్వరుఁ బ్రసన్నత సేయఁ బూను
నడ యిట్టిదని చూప నడచినయట్లు
నడచె నద్వైతుల నడుదల మెట్టి

౧. రతులుట్ట. ౨. దొలుఁ; మలు. ౩. మె. ౪. గూ. ౫. లొ
౬. ప్రత్యక్షంబుగాను.

నడచుమార్గముఁ జూచి నడచినయట్లు
నడచెఁ గర్మంబులు నరములై పర్వ
నడచుమార్గముఁ జూచి నడచినయట్లు
నడచె భవాంబుధిఁ [1]గడకాలఁ దన్ని
నడచుమార్గముఁ జూచి నడచినయట్లు
నడచె భక్తగజంబు గమమదోద్వృత్తి
నడచుమార్గముఁ జూచి నడచినయట్లు
నడచెఁ గ్రాలుచు నపునర్భవసరణి
నడచుమార్గముఁ జూచి నడచినయట్లు
దెల్లంబుగా మహాదేవయ్య యంతఁ
దొల్లింటియట్ల యద్భుతలీలఁ దనరఁ
గొంకులువోక లోవంకలు గాక
పొంకంబు దప్పక పొందులు సెడక
కుదికిలంబడక, మొక్కుడు గాక, బిగువు
వదలక, యదికినవాయి [2]సొప్పడక,
నెత్తురు లూరక, నెఱి నీచ[4]వోక,
గుత్తులు వోంగక, [5]గొట్టింత లేక
క్రిక్కిఱువడక, నరంబులు స్రుక్క

౧. నడగాల. ౨. వరుసఁ; దాటు. ౩. సూపడక. ౪. ఘోక.
౫. నెత్తింత.

హరుదయా[1]లతసుట్ట హర్షంబు పుట్ట
దివిఁ బ్రమథులు సూడ ధృతి [2]దులుకాడ
సవినయం బొంద ప్రసన్నత సెంద
వీరత్వ మొలయ నుదారత [3]వెలయ
ధీరత వొంపారఁ దేజంబు గూరఁ
బరసమయులు [4]స్రాల బంధముల్ దూల
హరభక్తు లుప్పొంగ సురలు గలంగఁ
బండితయ్య నుతింపఁ బ్రత్యయం బింప
దండితనము వోల ధైర్యంబు సోల
భృత్యత సంధిల్ల గురుదు వర్తిల్ల
సత్యంబు దనర నాశ్చర్యంబు [5]పొనర
నక్షయకీర్తి వాంఛాక్షయమూర్తి
యక్షుణాంబానను [6]ప్రదక్షిణంబుగను
నడచె సద్భక్తులు నడచు తొల్లింటి
నడ యిట్టిదని చూపఁ గడచినయట్లు
నడచె శిష్యులు ప్రసన్నతసేయఁ బూను
నడ యిట్టిదని చూపఁ గడచినయట్లు
నడచె సద్వ్రతుల నడుదం మెట్టి

---

౧. రతులుప్ప. ౨. దొలుఁ; ములు. ౩. మె. ౪. గూ. ౫. లా.
౬. ప్రత్యక్షంబుగాను.

నడచుమార్గముఁ జూచి నడచినయట్లు
నడచెఁ గర్మంబులు నరములై పర్వ
నడచుమార్గముఁ జూచి నడచినయట్లు
నడచె భవాంబుధిఁ [1]గడకాలఁ దన్ని
నడచుమార్గముఁ జూచి నడచినయట్లు
నడచె భక్తగజంబు గడుమదోద్వృత్తి
నడచుమార్గముఁ జూచి నడచినయట్లు
నడచెఁ గ్రాలుచు నపునర్భవసరణి
నడచుమార్గముఁ జూచి నడచినయట్లు
చెల్లంబుగా మహాదేవయ్య యంతఁ
దొల్లింటియట్ల యద్భుతలీలఁ దనరఁ
గొంకులువోక లోవంకలు గాక
పొంకంబు దప్పక పొందులు సెడక
కుదికిలంబడక, మొక్కపడు గాక, బిగువు ?
వదలక, యదికిన[2]వాయి [3]సొప్పడక,
నెత్తురు లూరక, నెఱి నీచ[4]వోక,
గుత్తులు వోంగక, [5]గొట్రింత లేక
క్రిక్కిఱియవడక, నరంబులు ప్రుక్క

---

౧. నడగాల. ౨. వరుఁ; వాయి. ౩. సూపడక. ౪. పోక.
౫. నెత్తింత.

కొక్కెరోమము పుల్లి, కక్కెజం గుచుఁ
బాదముల్ దొల్లింటి ఘాతిన యమర
నాదట భక్తగణాళి హాస్యించి
ముట్టినచోఁ బ్రాణముం గాశ్రపడక
దట్టమై పాదముల్ వెగఁగొట్టికొన్న
యీమహాదేవయ్య యిద్ధమహాత్మ్య
మేమనికొనియాడ నేమి వర్ణింప
నప్పుడు దుత్తున్నలైనపాదస్పు
లొప్పార శివునిచే నిప్పించినట్టి
యూర్జితపుణ్యుఁ డపార్జిత యశుఁడు
వర్జితాఘుఁడు మల్లికార్జునపండి
తారాధ్యుమహాత్మ్య మది యెట్లు వొగడ
గాశేశ్వరుఁ డైనంగఁ గాక యిక్కరమె

కలియంబ కథ

మున్నానువ త్రైరి మువ్వూరలోన
నెన్నంగఁబడిన మాహేశ్వరోత్తముఁడు
ననఘుండు కళియంబ యను గణనాథుఁ
డనయంబు జంగమార్చన సేయునెడను
నెప్పుడు జంగమం బేతెంచు నింటి

౧. ఉద్యోగ్య. ౨. బట్టి.

కెప్పుడు దా ముట్టి యడుగులు గడిగి
పాదోదకంబులు ప్రాశించికాని
యేదెసఁ గావింపఁ డితరసత్క్రియలు
నాదట భక్తపాదోదకం బీసు
పాదోదకములకు ఫల మెక్కుడనుచు
నాదట భక్తపాదాంబుసేవనము
నాదిమంత్రయపారణంబా ననియు
నాదట భక్తపాదోదకంబులు భ-
వాదురోగములకు నౌషధం బనియు
ననమాత్మభక్త ౧దివ్యాంఘ్రిజలంబు
లసమపాతకరాసు లడఁగించుననియు
నఖిలేశుభక్తది వ్యాంఘ్రిజలంబు
లఖిలధర్మంబుల కాలయం బనియు
నారుద్రభక్త దివ్యాంఘ్రిజలంబు
భూరిసంపదలకుఁ బుట్టినిల్లనియుఁ
బరమేశుభక్తుల చరణోదకంబు
వరగ దృష్టాదృష్ట ఫలహేతు వనియు
సర్వేశుభక్తుల చరణోదకంబు
సర్వజంతువులకు ౨నిర్వాహ మనియు

౧. జనా. ౨. నిర్వాణ.

సకలేశుభక్తుల చరణోదకంబు
సకలతీర్థములకు జనయిత్రి యనియుఁ
బలుతీర్థములఁ గ్రుంకఁ బఱచుటకంటె
నిం భక్తపాదాంబువులు గొను టుఱువు
నెట్లన్నఁ దీర్థంబు లేఁగుట భార
మట్లునుఁగాక స్వర్గాదిఫలంబు
లారుద్రభక్త పాదాంబువుల్ ద్రావ
భార మేమియులేదు ప్రాపించు ముక్తి
యరయ శ్రీపాదోదకన్యాయ మన్మాట
పరపరనయ్యె నీపాదోదకంబు
ద్రావినప్రాస్యంబుగాఁ దల్లిచన్బాలు
గావునఁ బాదోదకము యొక్కుడనియుఁ
బ్రకటమంబగుభక్తపాదోదకంబు
శివతీర్థమని శ్రుతుల్ సెప్పెడిఁగాన
నిప్పాటిల్లఁగ భక్తనిచయపాదాంబు
లెవ్వని ధన్యుగా నేర్పడ్డఁ జేయు
నివ్వటిలఁగ భక్తనిచయపాదాంబు
లెవ్వనిచే భజియింపంగఁ బడును
నివ్వటిలఁగ భక్తనిచయపాదాంబు

---

౧. మతి.

లెవ్వని[౧]కిని మనోహ్లాద్య[౨]మై యొప్పు
నివ్వటిలంగ భక్తనిచయపాదాంబు
లెవ్వని[౩]వంశసమృద్ధిఁ బ్రాపించు
నివ్వటిలంగ భక్తనిచయపాదాంబు
లెవ్వని కిచ్చు నభీష్టార్థసిద్ధి
నివ్వటిలంగ భక్తనిచయపాదాంబు
లెవ్వనియందు ప్రహృష్టతఁ బరగుఁ
జోఁడిగా నిన్నిటఁ బొలుపైనయట్టి
వాఁ డీశుఁ డీశుండు వాని భావించు
వానిచేతన వ్రాలు వానికై క్రాలు
వానివలనఁ జిక్కు వానికి డక్కు
వానియంద వసించు వలపార ననియు
మానిత సద్భక్తిమహిమ దులాకడ
[౪]వానికిఁ బ్రతివోల్ప [౫]వసుధ వా గలదె.
పూని పాదాంబువుల్ పోలు పేమిసెప్ప
గుఱి పుణ్యములకెల్లఁ గొనిచూడ ననుచు
నఱలేక భక్తపాదాంబువుల్ దాల్చు
డిదియ నేమంబుగా నిలఁ బ్రవర్తింప
నది యొక్కవాఁడు భక్తాలి యేతేరఁ

---

౧. కై. ౨. ల్యమొసగు. ౩. వలన. ౪. వానికి. ౫. ధరసెన్నఁ.

బాదముల్ గడుగంగ బానిసకొడుకు
నాదట జంగమంబై యేఁగుదెంచి
పాదముల్ [1]సాఁచఁ దద్భక్తుండు నతని
నాదిదేవుండ కా నర్థి [2]గుడిచించి
పాదంబు లత్యంతభక్తితోఁ గడుగఁ
బాదాంబువులు బోయుచుఁ బతి పిలిచి
మన సిరియాళ కొడుకు మల్లెంపు మల్లి
డనుమాన మొకింతయును వల దిపుడు
చని తెం గొరిగించికొని వచ్చినాఁడు
పనిసేయనోపక భక్తుండు నేఁడు
యిట్టుల మాడెవా యీనక్క కొల్లి
వట్టి కడిగ దెంగ భ్రమసితే చెప్పుము
మహాభక్తి కూఁతు నీ మల్లిని కొల్లి
విహారపరంబుల కూఁతు నీ పిని కొల్లి
కాయంబుల్ భోగ సమ్మానముల కు.
బోమెదే పోషము లో సుగ భంగి
వనితయు నీవు నీశ్వరపురంగుడు
జనిమెదే గుండయ్య ననిస చందనుడఁ
బురివాపలును నీవుఁ గారహారుపురికి

---

౧. మూప. ౨. పలంచి.

పురాతన ప్రకరణము

సరిగాదే పెరియాలుఁ డరిగినపగిది
మూఁగినమూఁకతో ముక్కంటి పురికి
నేఁగదే చేరమ యేఁగినపగిది
యిటుగాని నీభక్తి యెఱుఁగంగరాదె
కటకటా! నగరె లోకంబులవారు
వఱ్ఱికట పెంటల బ్రతిమే బూజ
గొఱ్ఱగరే తంబు యికకొంచి పెంటికైన
సంతత జంగమం బనఁ జనువేని
వింతయవస్థ దాఁచేం భక్తికిని
మన్నించి యిన్ని పన్న పైకొన్న
నున్నపన్నులు వస్త్రరిన్నియు వేల
కొన్న గడుగు విన్నాళ్ళను నీకుఁ
గాన్న నీపట్టులు గడిగ నింతికిఁ
గడిగిరఁ గమిగుదు గాని నేఁ గాల్లు
గడుగ వివిఁ నుదకంబులు వోయ
బంధులు నగుచుండు వరమార్గమనుచు
బంధురంబగు చేత పసిఁడిగలంతి
యవలఁ బెట్టుచుఁ దన నూలిమాటలకు
శివశివా! యని కేలు సెవులఁ జేర్చుచును

---

౧. దు నీవు.

గానవుగాక సాక్షాల్లింగమూర్తి
బానిసకొడుకని భావింపఁగ జనునె
రుద్రావతారునిఁ జూచి చూచి
క్షుద్రకర్మి యిటుగూడునే తెగడఁ
గలియుగరుద్రు నిక్కము సూచిచూచి
మలినాంగి! కూడునే మతిమాలి నుడువఁ
బ్రత్యక్షరుద్రు నేర్పడఁ జూచిచూచి
యిత్యనుచిత మాడఁదగునె దుష్కర్మి
రెండవరుద్రుని క్రియఁ జూచి చూచి
చండాలురాలు! మున్ సనునె నిందింప
రూపుదాల్చిన యీశ్వరుని జూచిచూచి
పాపిరో! కూడునే పలుమాటలాడఁ
గర్తసంహారు దేహగతి సూచిచూచి
కర్తకిఁ గూడునే కారులాడంగ
జంగమలింగరూపు సనఁ జూచిచూచి
వెంగలి! కూడునే లెంగిగాఁ దలఁప
శ్రీమల్లీదళముఖాలి మనలి మిన్నేఱు
మల్లిగాండ్రకు నెందు మౌళిపైఁ గలదె
ఖండమ్ముగాళంబుగతిఁ గిరీటమున

---

౧. దసనా. ౨. మల్లికాదళభాతి.

ఖండేందుఁ డితరుల కుండునే చెప్పుమ
మున్నెందుఁ జటిగ్రేల ముద్రిక యగుచు
నున్నాఁడె యహిహారుఁ డీపన్నలకెల్లఁ
బాలయుఁ గాన్వోగులు లోఁబలి తిమించుఁదునుక
వాలుపుసఁ నాసలిక గ్గలవె మత్త్యులకుఁ
బంషిన నేరేటిసంటి భావమున
నుండునే కుత్తుక నోరుంకు విషము
ప్రకాశింప నిలువ్రట్టి బానిసకొడుకు
నకు నిట్టి సుప్రచిహ్నాలు సంభవించునె
మల్లఁడు వీఁడంచు మఱిగెదు లెంక
మల్లఁడే శ్రీగిరిమల్లఁడు గాక
సిన్ను నీవెఱుఁగక వెన్నెక్కి త్రొవ్వ
కన్నులఁగానక కఱకంఠమూర్తి
నొడలు గగ్గఁగఁ జూచి యొరునిగాఁ జూచి
జడమతిగాఁ జూచి శఠునిగాఁ జూచి
జనితుఁగాఁ జూచి సంసారిగాఁ జూచి
కొనకొని బానిసకొడుకుగాఁ జూచి
యడుగుల కర్ఘ్యపణ్యాంబులు వోయ
కెడ సేసినంతన యెఱుఁగమి, దప్పు,

---

౧. నల్లాయాలు. ౨. మెగ్గు.

పాతక, మొప్పమి, పాపంబు, దుర్ని-
నీతి, యన్యాయంబు, చేటిమి, యెగ్గు,
కర్మ, మకర్మ, మజ్ఞాన, మాగసము,
దుర్మార్గవర్గన, ఘూర్ణితనంబు,
ద్రోహంబు, దోషంబు, దుష్కృతంబు
మోహంబు నేకమై ముం నిరోధకము
నేమి సేసినఁ గోప్ర నే కోం మనుగా
కామిని సం పె సంఁగో , చేసు
చేతుంగట్టి, ప చేగఁ పాఁ వి,
దాతిపై నిడ, నాకీయు న ప్పించఁచి,
మనికర్ణులకు మోపి మోపా పాపి
మనపిడీ గమాఁదంచి మండ ంనంఁ దోష
మనిక్య లకుఁ గి పా మి డీ ను
సని చేతుంబు దూతై యోగ
ముంహరాత్మకుఁ బ నుగ్ర కు
జంములు వోయుసి చేయు కు
నిది పెద్దమే యటంచు మడం గిళ్ళయాబు
ముదము గోంము పు ముప్పిరిగొనఁగ
బసంతి కాళ్ళను జల్లి పగ్గంబుఁ గట్టి

ని. కర్మకిడిపాపి.

అగ

వెడలికి నీడ్పించుఁ దొడఁగి వాచఁజవఁ
గుణవతి యనియెడు కూరిమి లేక
యిలువడి గలదని యెడ ప్రేమ లేక
ప్రజలఁ గన్నది యను పక్షంబు లేక
నిజ మాప్తురాలను నెన రింత లేక
మతి నభిమాని యన్న మన్నన లేక
హితురాలు దన కను హితమును లేక
మాఁటిమాఁటికిఁ జూచు మక్కువ లేక
మాఁటదానిని జంపు టనినీతి యనక
శివభక్తియుక్తి పెక్కువ సతి చేత
అవిచారమున నక్కఁ బాలాల నైచుటకు
హరభక్తు లత్యద్భుతాక్రాంతు లగుచు
నెరయఁ గీర్తింతురు నిజ మల్లకాక
ముసుక లింగంబుగా నిలఁ జేసి నిలిపి
పసులఁ గావఁగఁ బోయి పాలు నిత్యంబు
శివునకు క్షీరాభిషేకంబుగాఁగఁ
బ్రవిమలసద్భక్తిఁ బైఁడి జేటి పిదుక
నేలరా మొదవులుపాలెల్ల నేల

---

౧. పవ. ౨. ...; జేటిపీటి; జేటిదివుక; ...; జంపు పిదుక; జేఁటిపిదుక; ...

పాలు సేసెద వచ్చుఁ గాలఁ దన్నుమును
దంష్ట్ర యనియెనె ముక్కు జాడేశుఁ డపుడు
గంత్రలుగాఁ గొట్టెఁ గాల్లను శిరము
నేటపెంట్రిక నిల్పి యిం లింగమనుచుఁ
బాటించి మేఁకంపాలు నిత్యాం
శివునకు క్షీరాభిషేకంబుగాఁగఁ
ప్రవిమలసద్భక్తిఁ బైజేరి పనిక
నేలరా మేఁకంపాలిచ్చు చేం

పాలు సేసెద వచ్చుఁ గాంచఁ దన్నుమును
దంష్ట్రయనియెనె ముక్కు వెంయును గాళ్లు
గంత్రలుగాఁ గొట్టె గాటకోటంపు
నిష్ఠాహి పెంసియు పెక్సద్భక్తి
సమ్మిళితాచార సార నిస్తత్త్వ
ము స్నిశ్వరాధ్యమై నుతింపఁ బొగ
నున్న పక్వాన్నపా లుపిదకు గాన
రాకుండ వలు పోరవాకిలి గసి
పూరాకాంతుఁ డమకించి యారఁ దొకబూరెః
బట్టి తిప్రునుడు నాంట్రిఁ [illegible] సీక
పట్టి భంజింపఁ దే వరవనిష్ఠురత
మఱియు నట్టుం బోడమండలేశ్వరుఁడు

పురాతన ప్రకరణము

గఱకంఠభక్తుఁ డఖండితకీర్తి
పరరాష్ట్రపతులపైఁ [౧]బడి దాడువోవఁ
దరుణి యాచోడభూవరు నగ్రమహిషి
క్షేమాంబ పుట్టిఁడుఁ గడు మతిమాలి
కామాంగనాశను గాబెలఁ గొల్చి
దనబాంధవులకును దల్లిదండ్రులకు
మురుమిడి కొలువంగ ముక్కంటి వోయి
యలరెడు మాగాదియలు గొల్చి వెనుక
నిల వీటిఁ బోను నీ కెక్కుడి దాడు
మగుడు నావుడుఁ జోడమహీపతి వేగ
మగుడి [౨]యింటికిఁ జని మగువ రావించి
కొట్టుచు [౩]ప్రస్పించి కొలుచు లెవ్వరికిఁ
బెట్టించి తదియేమి పుట్టె నావుడును
దేవ క్షేమాంబైన దేశముల్ విడిచి
నీవరువుల్లెల్ల నిన్ను గుఱించి
[౪]యడలుచుఁ దొంటిరాజాన్నముల్ దలఁచి
వడిగాల్లి మొగములు వాఁచి [౫]వచ్చుడును
క్షేమమైనను జోడ జనపతి యత్త

౧. బ్రతి. ౨. యపుడు ఎన ౩. వి. ౪. యడరుచు. ౫. చ.

మామంపువారెల్ల గమడిసిరి శావిని
నను నసఖ్యాతి నీకగునని యెసంగ
గొని కొనియించితిఁ గొలుము నాప్రభును
నింతి! నీ పుట్టిన యింటివారయ్యు
నంతియు సేం మాయన్నవారయ్యు
చేల దుర్గశనొంద విరకఱ్ఱ నటని
పాలురఁ జేసెద బసవతి రప్పాపు
మనప్రభుఁ గమడి యుజ్జంపుజంపువారిఁ
దనవారిఁ దనతల్లిదండ్రులవారి
నరసు కూచయ్య పెద్దయ్యలవారి
నిరుగిరుటిపారిని పాకూగారిని వారిఁ
జుట్టాలఁ బక్కాలఁ జోసవికసరు
నట్టుకప్పభంగిన యతివ రప్పాన
నన్నరుచు భూమీశుఁ బెండలు నొక్క
యుఖు గొని నడిపించి బూసుగాదయం
దొడ్డలుగొనడ్డ సూర్యప్రభాలు కెంత
పెద్దగాదని పొంగి తద్ద గోపించి
తుంపముల్ దలు పెద్దనియాలుగాఁగ
వంపఁ దిరిగినట్లు వారి వధించి

---

౧. మాఅచిరి. ౨. కేశ; వాంగ; నాల. 3. గగ్గా.

గర్భిణియగు నాతిగర్భంబు [1]విచ్చి
యర్భకునకు [2]నంత నలుగిడు మనుజ
నాథ! వేఁడుమటంచు నాతియుఁ బ్రమథ
నాథుఁ డయ్యర్భకునకు నడ్డపడఁగ
భర్గుభక్తుఁడు బంధువర్గంబు నతివ
వగ్గుగాఁ జోడభూవరుఁడు గొట్టఁడె ?
మఱియును ద్రావిడమండలంబునను
నఱలేని శుద్ధశివాచారపరుఁడు
నరసింగ [3]మొన్నయనా రనురాజు
తరుణి వాల్మీకేశుఁ దా నర్థిఁ జూడఁ
వచ్చుచు నయ్యుమేశ్వరునకు మీఁదు
పుచ్చిన చెంగల్వపువ్వు మూర్కొనుడు
నా[4]చెల్వ నాసికం బవ్వడ కోసి
వైచుమఁ బూజారినమగు రప్పించి
ముట్టినచేయుండ ముక్కేమిసేయుఁ
జెట్టివాఁ డెఱుఁగునే శివభక్తిపథము
నట్టుగాదని పువ్వుముట్టిన చేయి
మొట్టమొదలికిని గొట్టఁడే [5]త్రెవ్వఁ ?

---

౧. వ్రచ్చి. ౨. నట్లువంతన. ౩. మొన్నా; మోనా.
౪. చెలి. ౫. త్రవ్వ; యపుడు.

గావున లింగజంగమదూషకులను"
బోవంగనిత్తురే పొరిఁగొంత్రుగాక
తల్లిదండ్రులైన దయలేక చంపఁ
జెల్లు శైవాగమస్థితి విచారింప
రతి 'మాతరఃపితరశ్చైవ' యనఁగ
హితులౌరా ప్రసంగవచ్చునే నిందకులను
ననుచు భక్తాళిక మాకర్ణియించు
నను గీర్తిసేయు నయ్యవసరంబునను

(శ్లేషవాచకాలు)

లాలితకీర్తి విశ్వయనాయనాను
శ్రీలింగమూర్తి దేశికగుణాధారుఁ
డతులిత ప్రమథగణాన్వయాచారుఁ
డతిశయశుద్ధశైవైకవిస్తారుఁ
డవికల విధినిషేధాగమధారుఁ
డవధూతశైవ వ్యాఖ్యాద ప్రచారుఁ
డుద్ధతరుద్రసముదితావతారుఁ
డిద్ధప్రతాపన దేశాంగవీరుఁ
డవశంబు దనకొత్త హేమాసనంబు
ననముకై మెరుపు ముత్యాలపందిరియు

---

౧. లా. ౨. నిందలకును. ౩. న్వితా; క్రియా. ౪. వైశ్య.

ఘనతరధవళశంఖంబులు ౧మహిమఁ
జను ధవళచ్ఛత్రచామరంబులును
నాతతవేదబాహ్యసమయభూమ
కేతునా మ్రోయు విఖ్యాతకాహళలు
వాతప్రారణములు వడిఁ గ్రాలు వృషభ
కేతనానీకముల్ గీత ౨నాదములు
నేపార నిన్నియు నిద్ధభక్తి ప్ర-
తాపహేతువులయి తనకు నొప్పారఁ
జనుదేరఁ గళియంబ నక్కన నెదురు-
సని భక్తిమైఁ జక్కఁ జాఁగిలి మ్రొక్కి-
యెత్తెఱ మదిగూర నింపుసొంపారఁ
దోడ్తెచ్చి మఱియు భక్తులకట్ల మ్రొక్కి-
పాదముల్ గడిగి తత్పాదోదకములు
నాదటఁ బ్రాశించు నవసరంబునను
నింతవృత్తాంతంబు నెఱిఁగి యంతయును
సంతోషచిత్తుఁడై సంస్తుతింపుచును
గళియంబ నందంద కౌఁగిటఁ జేర్చి
కళియంబ కాంత నక్కడకు రావించి
శివదేవు సద్భక్తసింహంబులకును

---

౧. మరియు. ౨. వాద్య

భువి సమస్తాంగముల్ వొంద మ్రొక్కించి
యనువర్తిఁ బిళ్లనాయ్యారు సద్భక్తి
దనరఁ దానును భక్తతతి కట్లమ్రొక్క
చేతులుఁ దెగిన యచ్చేతులుఁ గూర్చి
భూరిమైఁ జల్లి యద్భుతము సెక్కొనఁగ
"నాతల్లి! నీరెండు సేతులు నెత్తి
భూతిగా మ్రొక్కు మాభక్తుల" కనుడు
హస్తముల్ దోల్లింటియట్ల యొప్పార
మస్తకంబున నెత్తి మగుడయు మ్రొక్క
సకలసమయులు మస్తకతటన్యస్త
ముకుళితహస్తులై మొగిఁ బ్రస్తుతింప
నామెడ నంత భక్తాళియు మెచ్చి
యీయయ్య మహిమకు నిది యొంతపెద్ద
యరయఁ గుమారుని యంశంబునందు
ధరఁ బుట్టి పార్వతీస్తన్య[3]ప్రసక్తి

జలమనికఁ

సర్వజ్ఞుఁ డనఁబడి జైనబౌద్ధాది
చార్వాక[4]వాదుల గర్వం బడంచి
మధురకు నేఁగుచో మఱి వెల్వఁ డొక్కఁ

---

౧. రక్తి. ౨. వై. ౩. ప్రశస్త. ౪. జదులను.

డధముఁడై చిరకాల మటివ నర్థించి
యిలట ముండఁగఁ గూఁతు లేద్వార మొఱఁగి
పిలిపించి యొరులకుఁ బెండ్లిండ్లు సేయఁ
గడవుట్టుకూఁతురి క్రమమెల్ల నెఱిఁగి
"తడయ కెక్కడకైనఁ దనుగొని పొమ్ము
ఆసాసంజ తనయన్నలు నీకు
బాసఁదప్పిరి యొక్కపదుచు నీరైరి"
యనుచు నిర్వురుఁ గూడి యర్ధరాత్రంబు
సనఁజన నతిఘోరసర్పం[1] గఱచి
వెలమఁడు సచ్చిన వేస వేల్వ్యాధులఁ
బలవరింపుచునున్న బాల నాలించి
దయపుట్ట నంతఁ బిళ్లయ[2]నాయనారు
వయిపడి యొసఁగఁడే ప్రాణమాతనికి ?

వాగీశనైనారు కథ

నిదియునుఁగాక వాగీశనైనారు
సదమలసద్భక్తి సంపద మెఱసి
మృదుచేత నొకకూఁతుఁ బడసి యాబాల
నొడయపిల్లకకాని యొరుల కీననఁగఁ
దనయుఁ వెండియును నంతట మృతినొందఁ

---

౧. నాయి. ౨. యెంతయు పెన్ని తా.

దనబాన యెల్లెనఁ దప్పనీ ననుచుఁ
గడువలోపలఁ బెట్టి వడిఁ బోతి యున్న
యెడఁ బిళ్లనాయనా రేఁగుచెంబుమును
నమితసద్భక్తిఁ సాష్టాంగుఁడై మ్రొక్కి
సముచిత సత్కార సంపదఁ దనిపి
యటమున్న తొమ్మిది యబ్దముల్ గాన
ఘటములోపల నెముకలు చిక్కియున్న
తనపుత్త్రి యెస్థు లాస్థానమధ్యమున
నునిచి నీ కిమ్మని యొకకూఁతుఁ గంటి
వచ్చె నాబాన నీ కిచ్చితి బాల
జెచ్చెఱ నేమైనఁ జేసికొమ్మనుచు
ననుమక్తిఁ బిళ్లనైనారు సద్భక్తి
జనమండలికి మ్రొక్కి చనుదెంచి భక్తిఁ
గల్యాంబుఁ దనరారఁ గడువలో నున్న
శల్యముల్ ముట్టి భస్మాంబుఁ జైఁజల్లి
ఘటము వెల్వడి యష్ట కన్యక నిలిచెఁ
బటురూపగుణహావభావంబు లమర
నటుగాన పిళ్లనైనారిమాహాత్మ్య
మిటువంటి దనవచ్చునే యీశ్వరునకు

1. కల చిక్కి. 2. జచ్చె. 3. బాల. 4. కన్నియ.

పురాతనప్రకరణము

ననుచు భక్తావళి యద్భుతంబంది
వినుతింప లోకముల్ విభ్రాంతినొంద
వలికేఁగి పిల్లయనైనారు నాఁడు
గళియుంబకాంతకుఁ గరము లిప్పించె
నప్పాట నీపంజితాదాక్ష్య దేవ్పుఁ
డిప్పించెఁ బాదంబు లీనుచే నేఁడు
దెల్లంబుగా మహాదేవయ్యగారి
కెల్లవారును జూడ నిల నట్లుఁగాక

దసరయ్య కథ

యనమాతృభక్తసంయమి దసరయ్య
యసదృశభక్తిక్రియాధురీణుండు
దళితసంసారుండు దురితదూరుండు
భరితయశుండు సచ్చరితాశ్రయుండు
హింసేతరుఁడు గుణోత్తంసుఁడు శ్రుతివ-
తంసుఁ డాచారవతంసుఁ డుత్తముఁడు
శ్రోత్రాసరితాఘుఁ డుద్యత్సూనృతుఁడు శి-
వోత్సుకావాసుండు నిత్యసుఖాశ్రయుఁడు
ధీరుండు భక్తశృంగారుండు గతవి-
కారుండు లోకానుసారుండు మఱియు

---

౧. విభుడు. ౨. డుత్తముఁడు.

స్వీకృతశరణుఁ డూరీకృతాద్యుఁడు దృ-
ఢీకృతలోకుఁ డప్రాకృతకర్మి
రమణ దయా దాన శమ దమ యమ ని-
యమ ముఖ్యశైవధర్మములు వాటిల్ల
సంతతగురులింగ జంగమార్చన ని-
రంతరభక్తిమై నాచరింపుచును
హరపూజనార్థమై యర్థిఁ బుష్పముల
కరుగంగ నొకనాఁడు కెరవి దర్శనులు
నింపార మనసూర నీశ్వరభక్తి
పెంపున వీరలే పెద్దలువారు
జితకోపులై సర్వజీవదయాప-
రత నతికర్కశ సువ్రతులలే వీరు
నేతత్పదముసుఖం బొల్లఁగక సర్వ
భూతహితము కోరు బుధులలే వీరు
దారు నొచ్చియు నొంపఁ దగవుగా దనక
సైరింపఁ జాలు సజ్జనులలే వీరు
అదిగాక దృష్టించి యది వీరు చూడ
నదిరి చిత్రంబులు సెల్లునో యంచు
నొత్తిలి మాటాడ కొరు లెవ్వరేని
నొత్తురో యని తారు నోడుదురు సెలఁగి

జంతువు లెడనేఁ జచ్చునోయనుచు
నంతంతఁ బరికింప కట యడుగిడరు
పెనసి యడ్డమువాఱు జీవులు వదుకొ
యనుచుఁ జేతులు వీవరటె యేఁగువోట
నిన్నియుఁ జెప్పంగ నేల నీయయ్య
మున్ను దానటె పుష్పములుగోయఁ జెట్లు
హా నొచ్చె నొచ్చితి మనకుండఁ జిమముఁ-
చో నెత్తు రటువంటి సోనలుగాఱు
ని చ్చెట్లు వట్టిన నిట్టువల్కెడిని
ఇచ్చెట్ల నొచ్చించు టిది హింస యనుచుఁ
జెలువంబుగాఁ బూలచెట్టులచుట్టు
నలికి గాలికిఁ జాఱ లడ్డంబుగట్టి
తడవుగా నొంపకుండ ధరఁ దమయంతఁ
బడిన సుమంబు లెప్పుడుఁ గొనివచ్చి
తా నిల్లు సిద్ధుఁబూన్పుఁ గాని యాచెట్ల
నైనను నొప్పింపఁడటె హింసాస్త్ర,
మిది, సర్వసామాన్య మిది, భక్తు లెడకు
మది భక్తి యెట్టిదో, పొదలు విశ్వాస
మెట్టిదో, యింక నహింసాపరత్వ
మెట్టిదో, సైరణ మెట్టిదో, కరుణ

మెట్టిదో, శాంతత యెట్టిదో, క్షాంతి
యెట్టిదో మన మది యెఱుఁగుద మనుచుఁ
జండి నితరనభాస్థలి వ్రేలునట్టి
రెండు చేతులు లేని మొండి గావించి
యప్పుడు దల నున్ననైయుండఁ గోరగి
ముప్పిరియగు దొడ్డ మొలత్రాడు గట్టి
తడిపి భస్మము మేనఁ గం మొగంబునను
గడువట్టముగఁ బూసి కాల్దోయి కడిగి
వెలయఁగా రుద్రాక్షములు దొడ్డపటిక
ములుఁ గట్టి మెఱఁగొక్కెఁ జెల్వారఁ బ్రాకు
రిత్త గద్దెనగరుఁ గుత్కుకఁ గట్టి
మెత్తనిసత్త్రముల్ మీఁదను జుట్టి
చక్కగా నిక్కియ జంగమవేష
మెక్కించి పురిజను లక్కజం బంద
నొంజేమి దసరయ్య యుత్తమాంగంబు
దండైన నీరెండ మొండిచేతులను
బొడువుము వెఱవక, పొమ్మను నతఁడుఁ,
'బొడువుఁ డాయయ్య' నావుడు నతఁ డపుడ
నిఱునిఱ నీల్గుచు నిక్కుచు వీఁపు
నిఱిచికొనుచుఁ గాళ్లు విఱియఁ దన్నుచును

దనుదానచూచుచుఁ దలయుఁ ద్రిప్పుచును
మునుమిడిఁ మ్రొగ్గుచు ముఱికటింపుచును
భుజములు విప్పుచుఁ బొంగుచుఁ దాను
గజిబిజింపుచుఁ జిట్టకంగాలాడుచును
ప్రేళ్లువాఱుచు నీడఁ ¹ప్రేకటించుచును
ప్రల్లఁ బల్కుచు సెస ³మాటలాడుచును
⁴బాసగించుచు. నూపఁ బలుకుచు రెండు
మొగములు గిఱుపుచు దండెఱుమ్ముచునుఁ
గ్రాలుచుఁ బిగియుచుఁ గతులు ద్రొక్కుచును
సోలుచు తాయముల్ సూపుచుఁ గదిసి
శరణార్థి యనఁ బోయి సెఱవడి నాల్క
దిరుగక యల్పాయు నాయు వనుచుఁ
జక్కన యాంతలో జంగమ చేష
మెక్కించికొన్న చెన్నేల భజించు
చో దసరియగారు! ఓ దసరయ్య!
యోదసరయలింగ! యోదసరన్న!
యేమి దేవా మమ్ము నెఱుఁగవే వెనుక
నే మెప్పటంగోల నేఁగుదేరంగ
లెక్కసేయవు పోక చిక్కపు నిలిచి

---

౧. ప్రే. ౨. తిరగింపు. ౩. పాటసా. ౪. బంట్లెగిల్పుచు.

మొక్కఁడవో మొద రెటగార్య మనవు
నలుకవు సరకుసేయవు మహాదేవ
మలసెదు గర్వింతవలెనకొ నీకు
నెల్లెడ నన్ను నీ వెఱుఁగవే మొండి
మల్లలింగం బాత్రు [1]మహి నల్లఁగాక
నచ్చిన ప్రబ్బతనాథునికొమకఁ
గ్రచ్చఱ నేమత్తిగాఁడవే చెపుమ
మరలిచూచినఁ గొంతమానంబు సెమని
శరణార్థియనినఁ బెంపఱుగునే కొంత
గ్రక్కునఁ బఱతెంచి కాళ్లపైఁ బడిన
[2]నక్కలివమునె సియఁయగారిశనము -
మద[3]మఁతె నాతోఁడ మాటఁలాడినను
బిద[4]వగునే భక్తి పెద్దఱికంబు
నేం నీకన్నుల [5]యెదరికి నింగ
సాలమో మమ్ముఁగాక కేలి నేసెదవు
దయయు సైరణయు శాంతతయు సద్భక్తి
భయమును [6]నయము వినయము నిర్ణయము
గలవాఁడవని చూడఁగావచ్చినట్టి

---

౧. మరియాట్లు. ౨. నక్కలి. ౩. ముగ్గి. ౪. దను; పగు. ౫. రెండిటికి. ౬. నయమునభక్తి.

ఫలమొల్లఁ గంటిమి పలుమాట లేల
యంచుఁ దన్నిట్లు [1]ధట్టించుచున్న
సంచితలింగలాంఛన[2]ధారిఁ గాంచి
కర మ్ఝుఁడన కటికపటుఁడు నవక
చిరమదాంధీభూత చేతస్కుఁ డనక
బండఁడనక కడుఁదుండరి యనక
రెండుసేతులు లేని మొండి వీఁడనక
యంగహీనుఁడనక యల్పుండనక
జంగమవేషంబు నంగీకరించి
నిండువిశ్వాసంబు నిజభక్తికలిమి
నొండెఱుంగక యీశ్వరుండని సమ్మి
దేవమనుష్య చర్మావృతరుద్ర
కావవే తప్పులు గల ననంతంబు
తెలియఁగమి నాయెడ నెంతేనిఁ గలదు
గఱకంఠసన్నిభ కరుణింపు దేవ
గర్వంబు నాయెడఁ గలదు నిక్కంబు
సర్వజ్ఞసన్నిభ సైరింపు దేవ
వేయపరాధముల్ నాయెడఁ గలవు
గాయజాంతకమూర్తి కరుణింపు దేవ

---

౧. కట్టించు; దండించు. ౨. ధర.

కడుఁగడుఁదప్పులు గలవెల్లఁ బోవ
నడఁచి రక్షింపవే మృడమూర్తి యనుచుఁ
బుడమి నంతటఁ బొఁగఁబడి మ్రొక్కి మఱియు
నడుగుల కెఱఁగ నాయయ్యశిరంబు
ముడివడఁ దనచెంపు మొఱఁడిచేతులును
బొడుచును ప్రేయుచు నడచుచుఁ గూయు-
కొనుచు ఘట్టించుచు ¹గొముకుమఁ గోప-
మున ²మోరుమోపులు వోవఁ గొట్టంగఁ
గాలంబుల గాలుఁ గట్టి శిరంబు
దూఁటులువోయి నెత్తురు ³లులుకంగ
హా నొచ్చె నొచ్చితి నయ్యయ్యయ్య యనక
యే నీకుఁ జేసిన యెగ్గేమి యనక
వోసిక శరణన్నఁ బొడిచెద ననక
సూవసూ పొడిచిన నయ్యో యికననక⁴
నిరపరాధుఁగఁ గొట్టె పెలిగో యనక
శరణులు విన్నను సైఁతురే యనక

---

౧. సు. ౨. ముగుమొగ్గలు; ము" మొగ్గు. ౩. గ. ౪. వ.
౫. ఈపాదముతరువాత ముద్రితప్రతిలో 'నిను జూచి చేసేల నిల చితివనక, వినుడీక వరదక విసువకరాగ్ని' అను రెండుపాదము లున్నవి. ఇవి వ్రాతప్రతులలో కానరావు. వీనికి సంస్కృతానువాదము లేదు. ద్రావిడ పాఠములలోను ఈపాదములు లేవు.

కదలక మెదలక గ్రుక్కుమిక్కనక
యదరక బెదరక యక్కటా యనక
యులయక సొలయక హాహారాయనక
పలుకక మూల్గక తలవ్రస్సె ననక
నుసుగక నొసగక వసిమాలితనక
విసువక పిఱవక వెండియు నాత్మ
త్ర్యక్షైకమూర్తి నాయం దెగ్గుఁగాంచి
శిక్షించెడినొ కాక చెముట్ట తాఁ
కడుఁగడు వేడ్కయో కాక నాశిరము
వాడిచి పొడిచి [1]మూడ నొడయ [2]నీకెట్లు
గరమిడి గతపూర్వకాయుగా నాదు
శరము నేఁడిదె భక్తకాయుగా నిడిమోఁ
దడవయ్యె నింక నాతలయుఁ గాకున్న
మొడయ నీహస్తంబు లొర్వ వింతటికిఁ
జిత్తజాంతకమూర్తి చేతికి నిదియు
నుత్తమాంగంబేని మెత్తగావలదె
హరుభక్తునకు వంగు శిర మయ్యెనేని
గరములు నొప్పింపఁగా నోడవలదె
తర్కింప నిదియ నా తలయేని నింత

౧. చూడ. ౨. నీకెట్లు.

కర్కశం బగున జంగమము చేతులకు
వలదన్న నొవ్వు దేవరమూర్తి మనసు
వలదనకున్న నొవ్వవె కరాబ్జములు'
అని తలపోయుచు నాపోల్లఁ బడుచు
వినయపూర్వకముగా వెండియు మ్రొక్కి
తనువున మఱియు మస్తనిశాపు లుండఁ
బనుకఁ జేతులు నొవ్వఁ బాఁపుతురే స్వామి!
ఈకఠినపుశిరం బిటుముట్టఁ గడవ
మీకరంబులు నొచ్చునో కదా స్వామి!
ఈఘుట్టియగు తల యిటుసోఁక నిర్ఘ-
తాఘ! నొచ్చునుగదే హస్తాంబుజములు
కర్కశంబగు మస్తకంబు సోఁకుడు స-
కర్కశాత్మక! నొచ్చెఁ గరయుగ్మ మనుచు
నెయ్యం బెలర్ప నాయయ్యహస్తంబు
లొయ్యనొయ్యన దనరయ్య భయంబు
నమఁ బట్టిపట్టి మర్దన సేసి చేసి
చన నొత్తి యొత్తి యొయ్యనఁ దోవింతోమి
మును నిగుడ్చి నిగుడ్చి చనఁ జాఁగఁ దివియఁ
దునిసిన మొండిసేతులు రెండు నపుడ

---

౧. పోట్లు. ౨. తాపు.

మొలచి [1]యంకురములై మోసులు సాఁగి
యలరి కరాంబుజంబులు దొంగలించె
నీవీరమాహేశ్వరాచారమునకు
వావిరిఁ గొమ్ములు వచ్చినయట్లు
భాతిగా శివుఁబూన్న భట్టబాణునకుఁ
జేతులు మొలచి యచ్చెరువగునట్లు
మొఱటదబాకయ్య కఱలేక వట్టి
కొఱట లేఁతచిగురు లంకురితమైనట్లు
దసరయ దివ్యమస్తకసుర ధేను
వెసఁగఁ జేకూనల నీనినయట్లు
దసరయ్య శుద్ధభక్తిసరోవరమున
వెసఁ గరపద్మముల్ వికసిల్లినట్లు
సెన్నయ్యాజివ్హాకుఁ జేతులు వచ్చి
యున్నట్లు గరయుగ్మ మొప్పె నయ్యకును
ఘనతరనద్భక్తికల్పభూరుహము
మునుకొని దసరయ్య మొలవఁబెట్టుమును
వేళ్లుసాగినయట్టి విధిదోస్థలమున
వ్రేళ్లనుఁగూడ నావిష్కృతంబయ్యె
నఖములు భక్తియగ్ర నాతిచెల్వారు

1. యంకురితమై.

ముఖపద్మమున కిడ్డ ముకురంబులట్లు
గర[1] మొప్పె నిటుగూడఁ గరపల్లవములు
వరగంగ నాజానుబాహులై చాల
నవకంబులై సువర్ణంబులై కాంతి-
నివహంబులై కళాన్వితములై మఱియుఁ
బరమేశు శ్రీపాదపద్మంబులట్లు
స్ఫురితాంచితకాంతిపూరంబు లగుచు
హరుపాదనఖరముకురంబులట్లు
వరవినిర్మలయశోభరితంబు లగుచుఁ
బరమమునుల తపోభావంబులట్లు
పురుషార్థములకెల్లఁ బట్టినిల్లగుచు
భసితావలిప్తుల పాదంబులట్లు
మెసఁగు దుర్లేఖా[3]నిరసనంబులగుచు
ధర మణికర్ణికాతటములయట్లు
పరమపావనకళాప్రఖ్యంబు లగుచు
ననుపమశైవాగమార్థంబులట్లు
తనరు దక్షితసత్పథంబులై చనుచు
లలి శివపూజాఫలంబులయట్ల
యలరి యగణ్యపుణ్యాయుతంబు లగుచు

---

౧. మొప్పనటు. ౨. వంతంబు. ౩. నిరసితంబు.

హరుని దానాభయహస్తంబులట్ల
పరగు దానాభయభరితంబు లగుచు
మహానియ్యమగు మూలమంత్రంబులట్ల
సహజశిష్యాళికి సదనంబు లగుచు
విపులభక్తికి స్పర్శవేదులయట్ల
యుపగతపూర్వ వర్ణాంకంబు లగుచు
ధర శివనాగయ్య కరములయట్ల
విరచితామ్నాతరసాన్వితంబు లగుచుఁ
గన్నప్పపాదరక్షలయట్లు మఱియుఁ
గ్రొన్నెలదాల్పు శిరోమణులగుచుఁ
బ్రస్తుతికెక్కు నిప్పాట జంగమము
హస్తముల్ దసరయ్య హస్తసంగతిని
నఱుత గద్దెనగరునందు లింగంబు
నెఱయ నంతటను సాన్నిధ్యమై పరగెఁ
గడుసంతసంబు నక్కజము భక్తియును
దొడరంగఁ జేతులు దొడరి చూచుచును
నఱికిలింగము నంటి యంటి చూచుచును
మఱియును జేతుల మనలి చూచుచును
దసరయ్యఁ జూచుచుఁ [1]దల వంచికొనుచు

---

౧. దలయూఁచుచును.

వసుధ నంగుటమున వ్రాయుచుఁ దొంటి
తప్పులు దలఁచుచు దసరయ్య భక్తి
యొప్పులు దలఁచుచు నుండె జంగమము;
దసరయ్యయును సముద్యన్మహా మహిమ
యనలార నాయయ్యహస్తతలంబు
నటు సాఁగఁ దిగుచుచు [౧]నప్పటిప్రేళ్లు
నెటికలు విఱుచుచు నెమ్మి నొత్తుచును
వెండియు నయ్యకు వినమితుండగుచు
నుండె సద్భక్తినియుక్తి నెంపార
నంత నంతకుమున్న హరభక్తవరులు
వింతవేడుకతోడ వినమితులగుచు
ననమానమహిమ సదాంతర్నివిష్ట
బసవపదాంభోజ ప్రవిమలతేజ
దసరయ్య యిపుడు నీ తల ముట్టఁగాని
యొసగ నెన్నఁడుఁ గాన మిట్టిచోద్యములు
భంగిగా బసవన్న భావసంగతిని
దొంగల చీరల కొంగుల నున్న
సంగకాయలు ప్రాణలింగంబు లయ్యె
సంగతిఁ దొంగలు సద్భక్తులైరి

౧. వప్పటప్పటిఁ.

యంగహీనుండైన యవినీతుండైన
లింగబాహ్యుండు సలింగుండై పరగ
నొండేమి నీదు దోర్దండసంగతిని
మొండివానికి వచ్చె రెండు సేతులును
నంతన చరితార్థుఁ డైన యాలింగ
వంతుని కరపల్లవస్పర్శఁ జేసి
మాయుత్తమాంగంబు మృదునుత్తమాంగ
మైయుండె నెట్లన్న నంతకు నరుదు
వీఁకవైచిన సాంఖ్యవిభు రాలవాట్లు
దాఁకినయట్టి బొందలకయివడిని
బిట్టవ్వకై చేయి వెట్టిఁకై, తట్ట,
కట్టు లొత్తినయట్టి కంట్లచందమున
నొప్పెసు కన్నప్ప చెప్ప[2]రాయఁడిని
జొప్పర నుసిగిన చొల్లభావమునఁ
దడయక[3] సింహము దానమై నిలిచి
పాడిపించుకొన్నట్టి పోటులపగిదిఁ
బొరలి పొరలి పోయి భోగయ్యవెనుక
ధర దాఁకి యొరసిన పొరలచందమునఁ

౧. మై. ౨. అన్ని వ్రాతప్రతులయందును 'రాయఁడి' అని అకారమధ్యమముగానే యున్నది. ౩. సిద్ధము.

జటులతొండనికిఁ దోడు సెలఁకులు మోచు
తతిఁ గ్రుంగియున్న క్రొంతల తెలుంగునను
బోట్లును బొందలుఁ బూర లెత్తియున్న
[1]చొట్లును నుసిగిన చొట్లును గంట్లు
వెలయుచు భక్తవత్సలతానియుక్తి
నలరారుటయు శివుతలయ నీతలయుఁ;
దలఁపంగ నటుగాక ధరఁ దనతలయ
తలయుఁగా మనువానితలయు నీతలయు;
జలజాసనాచ్యుతాదులలోనఁ జెక్క
తలయుఁగా మనువాని తలయు నీతలయుఁ;
తెలువారఁగ "సహస్రశీర్షా" యనంగఁ
దలల నొప్పెడువాని తలయు నీతలయు;
నొగి విశ్వమంతయు నొకతలగాఁగఁ
దగి వెలుంగెడివాని తలయు నీతలయు;
నిలఁ బోక తలరాక తలలేనియట్టి
తలగల కడయింటి తలయు నీతలయుఁ;
దలలేని తలవాని తలయ నీతలయుఁ;
దలమీఁది తలవాని తలయు నీతలయుఁ;
జతురాస్యునాల్గు, దశగ్రీవునీదియు,

---

౧. చోటులు.

శతదశాస్యునివేయు, ఇక్ష్వాకునాలు
దలలెన్న సరియె నీతలతోడ శివుని
తల యీడుగాక (యీతలలును సరియె?)[1]
హరుఁడవు నీవ, శంకరుఁడవు నీవ,
గురుఁడవు నీవ, భక్తుఁడవు నీవ
ఖ్యాపితంబగు శాంతి యను ఖడ్గమునను
గోపమన్ రిపుఁ దెగఁగొట్టి నెవ్వండు,
వాఁడమా నారుండు వాఁడ మాంత్రికుండు
వాఁడ విద్వాంసుండు వాఁడ తపస్వి
యని చెప్ప శైవశాస్త్రార్థంబు నీక
చనుఁగాక యొరులకుఁ జనునయ్య జియ్య!
మొగి 'నహింసా పరమో ధర్మ' యనుట
యగు నీకకాక దురాత్ములకగునె?
యట 'సహంతవ్యః ప్రయత్నతో' యనుట
గుటిలాత్ములకు నెట్లగును నీక కాక;
యగు 'నవిచార్య శివాజ్ఞయా' యనఁగఁ
దగుసూక్తి నీకకా కగున న్యల్పులకు?
ననసేల 'లింగద్వయం నమాఖ్యాత'

---

౧. అన్ని ప్రతులలోను 'నీతలతోడనసరియె' అనియే ఉన్నది. కాని యీపాఠమువలన పునరుక్తి, అర్థక్లిష్టత కలుగుచున్నది.

మనువృత్తి నీకకా [1]కన్యులకగునె?
సంచితాగమ శైవశాస్త్రానుగత స-
మంచిత సద్ధర్మమార్గానుపాల
ప్రమథానుకూల సద్భక్తవిలోల
సముదితశివలీల సంహృతకాల
వరభక్తిమూల భవప్రతికూల
చరలింగసుఖజాల సముదయకాల
నికృతదుర్జనశీల నీతి[2]విశాల
సుకృతమహోత్తాల సుగుణాలవాల
యని పెక్కుభంగుల ననుకీర్తి సేయ
జను లర్థి జయజయధ్వనులతో మ్రొక్క
నటమున్న దనరయ్య కహితంబు సేయఁ
గుటిలలాంఛనధరుఁ గొలిపిన ఖలులు
నంత వెంపీయు భయాక్రాంతస్వాంతులగుచు
[3]సంతంతఁ జాఁగి సాష్టాంగులై మ్రొక్కి
"యపరాధులము గడు నపవిత్రమతుల
మపనీతపుణ్యుల మపగతాత్ములము
గతివచిత్తుల మహంకారవృత్తులము

౧. కనుట యన్యులకు. ౨. విలోల. ౩. సంతంతసాష్టాంగులై పోయి మ్రొక్కి.

శఠులము పాపకర్మఠుల మజ్ఞులము
సంసారులము సదాచారదూరులము
హింసాపరులము భాగ్యేతరాత్ములము
గావునఁ దప్పులు గలిగె న్నెల్ల దనర-
దేవయ్య మాయయ్య కావవే జియ్య
మీమహాత్త్వముపెంపు మృడుఁడ యెఱుంగు
నేమెఱుంగుదు మనఁగా మావశంబె?
నీతి దలంపక నీ కెగ్గు సేసి
నాతఁ డప్పుడ రెండు సేతులు వడసె
నన నేల వేయు నీ కహితంబు సేయఁ
బనిచిన యేమును బ్రదుకంగవలదె?
పోల దుర్జనుతోడి పొందునకంటెఁ
జాల మేలండ్రు సజ్జనవిరోధంబు
నటుగాన నీదుమహాత్త్వంబుఁ దలఁచి
పటుదయామతిఁ గావఁ బాడి మమ్మనుచు
మఱియును మ్రొక్కంగ మనుజులు గొంద
ఱఱిముఱిఁ దమలోన నచ్చెరువంది
సిరి మహాదేవ విచిత్రంబుగాదె
ధర మన నేల మాదనరయ్యఁ బట్టి

---

౧. వయ్య. ౨. పాఠ్య. ౩. ౠో.

దండించుచును దన తండ్రియై చెలువ
మొండి¹మల్లని కప్పు రెండు చేతులును
దా మెచ్చి యిచ్చెఁ బాదములపైఁ బడిన
నేమేమి యిచ్చునో యీయయ్య యనుచు
వారక నుతియించువారును మ్రొక్కు-
వారును గొనియాడువారు నిబ్భంగి
నక్కజంబందంగ నన్యాసర్మ్యములు
మ్రొక్క భక్తావలి మోదంబునంద
నప్పట దనకయ్య గాయయ్య కిచ్చెఁ
జెప్పఁ జిత్రముగాఁగఁ జేతులు రెండు
నచ్చుగాఁ బండితారాధ్యదేవుఁ
డిచ్చెఁ బాదములు దా నిష్ఠ విప్పారఁ
దెల్లంబుగా మహాదేవయ్యగారి
కెల్లవారును జూడ నిల నట్లుఁగాక

పరమభక్తు కథ

పరమసద్గురులింగ పాదారవింద
పరవశీభూత విస్ఫారమానసుఁడు
ధర గురుభక్తి సుధారసాంభోధి

---

౧. మల్లన.

వరగురుభక్తి సువర్ణభూధరము
సిరతరగురుభక్తి వరసురతరువు
గర మొప్ప గురుభక్తి కామదుఘంబు
నెట్టణ గురుభక్తినిధి గురుభక్తి
పట్టబద్ధుఁడు గురుభక్త్యయ్య యనఁగఁ
శ్రుతి "యో గురుః స శివః ప్రోక్త" యనియు
శ్రుతి "య శ్శివ స్స గురు స్స్మృత" యనియు
శ్రుతి "నాస్తి తత్త్వం గురోః పర" మనియు
శ్రుతిఁ "త్రిసంధ్యాసు గురోః పూజ" యనియు
మ్రోయంగ నియతిమై మూఁడుసంధ్యలను
బాయక తన గురుపాదాంబుజాత
పాంసువు దనకు నుత్తమాంగంబుగాఁ బ్ర-
శంసింపుచును జక్క సాగిలి మ్రొక్కి
యనురక్తిఁ బాదమజ్జన మాచరించి
తనశిరంబునఁ దేహమునఁ జల్లికొనుచు
నడుగు లొయ్యన దుకూలాంబరంబునను
దడియొత్తి సాంద్ర చందనపంక మలఁది
చెలువు సిదుల్యాక్షత నర్పించి పూజించి
యలరుచు ధూపదీపాదు లొనర్చి

---

౧. ర. ౨. దొ.

యని 'శరీరం ప్రాణ మర్థం చ' యనియు
విన 'సద్గురుభ్యో నివేదయేత్' త్తనియు
మ్రోయుఁ గావునఁ బ్రాణమునుఁ దనధనము
గాయంబు గురున కాకాంక్ష నర్పించి
లింగసాన్నిధ్యంబు జంగమభక్తి
సంగతంబుగ శివప్రసాదము వడసి
యిట్లు దా వర్తించు టిది గురుభక్తి
యట్లుఁగా కుదరార్థమై తా సఁదప్పి
యూరకుఁ బ్రతిరింపు మాకు జంగమమున
శ్రీగురుస్వామికి నాలింగమునకు
నటుఁగూడ నర్థదేహ ప్రాణముల న-
కుటిలత నిర్వంచకుండు గానట్టి
కట్టడికి మొదలి కాలిక వాపు
ముట్టినలింగంబు మొదలి పుణ్యంబు
పుట్టి తా మసుడినయట్టిచందమున
నిట్టిద గురుభక్తి యుల సల్పఁ గాక
కుంచితుఁడగు ప్రాణవంచకునకు న-
మంచితంబుగఁ దక్కఁ దా[3] లింగభక్తి
సంగతి నర్థవంచకుల కెమ్మెయిడల

౧. టి. ౨. గాన ప్రాణ దేహార్థంబులందు. ౩. గురు

జంగమభక్తి సుసాధ్యంబు గాదు
దనువంచకునకు నె[1]క్కొనదు ప్రసాద
మనిన సద్గురు[2]మూర్తి కాదిదేవునకుఁ
ద్రివిధంబుఁ జూపిన త్రివిధాత్మునకును
ద్రివిధంబు వంచింపఁ ద్రివిధంబు గలదె ?
గురుఁడ వెఱుంగుఁ దద్గురుభక్తిమహిమ
విరచింప శక్యమే వారునకైన
[3]గురుభక్తి యఘపయోధరమారుతంబు
గురుభక్తి మదనవనస్ఫురితదావాగ్ని
గురుభక్తి యజ్ఞానతరుకుఠారంబు
గురుభక్తి యపరాధగుణలవిత్రంబు
గురుభక్తి పాతకగిరికులిశంబు
గురుభక్తి దుఃఖదుస్తరధూమకేతు
గురుభక్తి కర్మసాగరబడబాగ్ని
గురుభక్తి భవగజక్రూరసింహంబు
నుపమింప గురుభక్తి యుక్తి వేయేల
యపునరాగతిహేతు వది యట్లుఁగాక

---

౧. క్కొనునె. ౨. నకు నాదిమూర్తికిని. ౩. ఇక్కడనుండి యీనిమిదిపాదములకును సంస్కృతానువాదమున వాక్యములు వెనుక ముందయినవి; శ్లోకరచనాసౌకర్యముకొఱకైయుండును.

యంజలీకృతహస్తుండై యంత మ్రొక్కి
రంజిల్లు నవ్యపుష్పాంజలు లిచ్చి
మస్తక విన్యస్తహస్తుండై గురువుఁ
బ్రస్తుతింపుచుఁ బదాబ్జంబుల కెఱఁగి
వలగొని వెండియు నిలఁ జాఁగి మ్రొక్కి
యెలమిమైఁ బరిచర్య లెల్లు సేయుచును
గురుపదాంబుజభక్తి గురుకార్యయుక్తి
గురుదాసతాసక్తి గురువచనోక్తి
దనరారఁ దన తనుధర్మముల్ మఱచి
యనయంబు వర్తించు నది యెట్లనినను
నప్రతర్క్యం బభేద్యం బప్రమేయ
మప్రమాణం బగమ్యం బప్రచార
మప్రతిమం బసాధ్యం బప్రచింత్య
మప్రపంచం బనన్యం బనావాన
మసనోప్య శివతత్త్వ, మాశివుఁ డీశుఁ
డనుపముఁ డీశానుఁ డంబికారమణుఁ
డాది భక్తానుగ్రహార్థమై తాన
మోదంబుతో గురుమూర్తి ధరించి
భవపాశములు ద్రెంపఁ బాల్పడ వచ్చి
భువి ముముక్షులనెల్ల బోధించుమతిని

ఘనదయామృతహస్తవనజాతుఁ డగుచుఁ
దనుదాన కాన్పింపఁ దలఁచి యాగురుఁడు
నాది నవాఙ్మనసాతీతు శివు మ-
హాదేవు వాఙ్మనోవ్యాపకుఁ జేసి
యిల సర్వగతు భక్తహృద్గతుఁ జేసి
యిల సర్వమయు భక్తహృన్మయుఁ జేసి
యరయ సర్వాత్ము భక్తాత్ముఁగాఁ జేసి
పరగు సర్వేశుఁ దత్ప్రాణేశుఁ జేసి
యేతఱిని మనోగ్రహితంబుగాని
మూర్తత్వ మొసఁగంగ నరుదు గావునను
దా నీశు సర్వగతత్వాదిగుణవి-
తాను సావయవవిహీనుఁ గావించి
కోరి శిష్యుని నహంకారాది గుణవి
దూరుఁగా నుభయసంస్కారముల్ సేసి
మూర్తుల మిగిలిన మూర్తిని లింగ-
మూర్తిగా నియమించి మును శిష్యుచేతఁ
బెట్టి ప్రాణముఁ దుదముట్టించి యాత్మఁ
బట్టింపఁ దచ్ఛివ్య పరిమితంబుగను
దానికిఁ దగ గురుదక్షిణ శిష్యుఁ
.డీ నెద్దియును లేక యిలఁ దాన కాక

యని 'శరీరం ప్రాణ మర్థం చ' యనియు
విన 'సద్గురుభ్యో నివేదయే' త్తనియు
మ్రోయుఁ గావునఁ బ్రాణమునుఁ దనధనము
గాయంబు గురున కాకాంక్ష నర్పించి
లింగసాన్నిధ్యంబు జంగమభక్తి
సంగతంబగు తత్ప్రసాదము నడపి
యిట్లు దా వర్తించు నిది గురుభక్తి
యట్లగా రుద్రార్థమై బాసవత్వ
మారూఢి వర్తించు మరి జంగమమున
కాగురుస్వామికి నాలింగమునకు
నటుగూడ సర్థదేహ ప్రాణములు న-
కుటిలత నిర్వంచకుండు గానట్టి
కట్టడికి మొదలి కారిక పావు
ముట్టినలింగంబు మొదలి పుణ్యంబు
పుట్టి తా మగుడిన యట్టిచందమున
నిట్టిద గురుభక్తి యిల నల్లఁ గాక
కుంచితుఁ డగు ప్రాణవంచకునకు న-
మంచితంబుగఁ దక్క దా లింగభక్తి
సంగతి సర్థవంచకుల కెయ్యెడల

౧. టి. ౨. గాన ప్రాణ దేహార్థంబులందు. ౩. గురు.

జంగమభక్తి సుసాధ్యంబు గాదు
దనువంచకునకు నో[1]క్కొనదు ప్రసాద
మనిన సద్గురు[2]మూర్తి కాదిదేవునకుఁ
ద్రివిధంబుఁ జూపిన త్రివిధాత్మునకును
ద్రివిధంబు వంచింపఁ ద్రివిధంబు గలదె?
గురుఁడ యెఱుంగుఁ దద్గురుభక్తిమహిమ
విరచింప శక్యమే వారునకునైన
[3]గురుభక్తి యఘపయోధరమారుతంబు
గురుభక్తి మదనవనస్ఫురితదావాగ్ని
గురుభక్తి యజ్ఞానతరుకుఠారంబు
గురుభక్తి యపరాధగుణలవిత్రంబు
గురుభక్తి పాతకగిరికులిశంబు
గురుభక్తి దుఃఖదుస్తరధూమకేతు
గురుభక్తి కర్మసాగరబడబాగ్ని
గురుభక్తి భవగజక్రూరసింహంబు
నుతియింప గురుభక్తి యుక్తి వేయేల
యపునరాగతిహేతు వది యట్లుఁగాక

---

౧. క్కొనుగా. ౨. నకు వాదిమూర్తికిని. 3. ఇక్కడనుండి యీనిమిదిపాదములకును సంస్కృతానువాదమున వాక్యములు వెనుక ముందయినవి; శ్లోకరచనాసౌకర్యముకొఱకైయుండును.

మాతయై కొనియాడు మహి గురుభక్తి
భ్రాతయై ప్రాపగుఁ బటుగురుభక్తి
దాతయై శిక్షించుఁ దాగురుభక్తి
దాతయై రక్షించుఁ [1]దగ గురుభక్తి
వైద్యుఁడై రుజఁ [2]బాపు వరగురుభక్తి
యాద్యుఁడై [2]శోధించునది గురుభక్తి
గురుభక్తి వెలియుగాఁ గోటిభంగులను
హరభక్తిఁ జేసిన నది నిష్ఫలంబు
గురుభక్తి హరభక్తి [3]కిరవు గావునను
గురుభక్తి హరభక్తి [4]సౌరవుగావునను
గురుభక్తి హరభక్తి [5]కోర్కె గావునను
గురుభక్తి హరభక్తి [6]కొలికిగావునను
గురుభక్తి హరభక్తి [7]కరుదుగావునను
సకలసంపదలకు సకలశక్తులకు
సకలమోక్షములకు సకలసిద్ధులకు
సకలేశుభక్తికి సద్గురుభక్తి
ప్రకటింపహేతువు వరమార్గమట్లు
గావునఁ బ్రాణంబు గాయంబు ధనము

---

౧. ధర. ౨. దూన్పు. ౩. కుసురు. ౪. జరపు. ౫. కోర్కె. ౬. కొలిక. ౭. కరణు; కరవు.

భావించి గురుపదార్పణము గావించి
పాయక సద్గురు పరిచర్య భక్తిఁ
జేయుచు సాత్త్విక స్థేయ సంస్థితిని
గురుభక్తితోఁ దన్గొని చూడుచుండఁ
భరితచిత్సుఖగురు [1]భక్తియ్యే నిత్య
తంత్రంబు గురుతత్పర తంత్రకృత్యంబు
మంత్రంబు సద్గురు మంత్రప్రశంస
దపము సద్గురుపద ధ్యానానురక్తి
జపము సద్గురుపద [2]వరణ [3]సంస్మరణ
వ్రతము సద్గురుపాదసత్యవర్తనము
మతము సద్గురుసన్మార్గానుచరిత
నేమంబు సద్గురు నిరతిశయాజ్ఞ
హోమంబు గురుపాద యుగ్మార్చనంబు
ధ్యానంబు సద్గురు తత్త్వచింతనము
దానంబు గురుపాద తనుసమర్పణము-
గా నిరంతరపరమానందలీలఁ
దా నిల్చి గురుభక్తి తత్పరత్వమునఁ
జరియింపుచును వేగుజా మొక్కనాఁడు
గురుపూజనార్థమై కుసుమముల్ దేర

---

౧. భక్తునితలఁపు. ౨. పద. ౩. దీవనము.

నాదట [1]నేఁగుచో నగ్గురునాథు
పాదుకంబులు గురుభక్తయ్య కనదు
చరణముల్ సోఁకుడు హరహర యిట్టి
పరమపాతక మిది ప్రాప్తవ్య మగునె
దురితమ్మున్నదె గురుద్రోహంబుకన్న
వరిఁ 'బాదుకాసనశయ్యాదు' లనియు
ధ్వని 'గురుణా అధిష్ఠిత' మ్మనియుఁ
దగ 'నమస్కుర్వీత తత్సర్వ' మనియుఁ
జెప్పెడు శ్రుతి 'నస్పృశేత్కదాచి' త్తనియుఁ
దప్పదా నింకెట్లు ధరియింపవచ్చు
దండధరోద్దండ దండఫణిహతి
దండింపఁబడు మీఁది దండన కోర్వఁ
గాష్ఠ మృత్తికలుగాఁ గొట్టికొట్టి
త్రోల్లొల్చి మాంసంబుఁ గళ్లఁ గావించి
నెక్కొన్న దొప్పల నెత్తురు నించి
చక్కఁజిచ్చి యెమ్ములు సమిధలు సేసి
తొలి శివాగ్ని కాహుతులు గా[3]వించి
వేలుతు రిదియ తా విధి దీని కనుచుఁ
బాదంబు లొండొండ పట్టి గుత్తులకు

౧. నరుగుచో. ౨. దెవు. ౩. నిట్లు.

ఛేదించి గంత్రలుసేయు నత్తఱిని
దండితపాపుండు దనగురుం డమర
గుండము మల్లనాఖ్యుండు వటుకీర్తి
గంతుసంహరుభక్తగణములుం దాను
నింత వృత్తాంతంబు నెఱిఁగి యేతేరఁ
బొడగని బిట్టులిక్కిపడి [1]సాధ్వసంబుఁ
గడుసంభ్రమము భక్తి దొడిఁబడఁ బెనఁగ
సద్ధర సాష్టాంగుఁడై తన్ను మఱచి
యుద్ధతి నటుమ్రొక్కి నూహింపఁ దడవ
గురుదయామృత సరోవరమధ్య[2]మునను
జరణాబ్జములు వికస్వరమయ్యె [3]నాఁగ
మొలచెఁ గాళ్లును రెండు మును గురుభక్తి
కొంమిఁ గాళ్లను రెండు మొలచినయట్ల
యంత నపాదుండై యా గురుభక్తుఁ
డంతయు భక్తిమై నిలఁ జాఁగిమ్రొక్కి
మస్తకవిన్యస్తహస్తుఁడై గురునిఁ
బ్రస్తుతింపఁగ గురుభక్తునిఁ జూచి
యిదియుఁ దాఁ జోద్యమె యిల గురుభక్తి
విదిత [4]భవద్భక్తివిధిఁ దలపోయఁ

౧. విభీతియును. ౨. ముందు. ౩. గాన. ౪. సద్గురుభక్తి.

గథలేల మొన్ననకావె యెట్లనినఁ
బ్రథిత సద్గురుపాదపరతంత్రమతికి
సద్గురువరంపరిచారణాభిరతికిఁ
దద్గురు కరుణానితాంతసంస్థితికి
దనతోడ శిష్యు లెంతయు సహింప
ననఘుఁ డాగుండదేవుఁ డా గురుభక్తు
నెట్టన గురుభక్తి నిష్ఠాపరత్వ
మెట్టులుండంగ వారి కెఱుఁగింపఁ దలఁచి
పట్టెమంచంబును బఱపును వెనుకఁ
బెట్టించి శిష్యులఁ బిలువంగఁ బంచి
యొక్కఁ డొక్కఁడె కూర్చుండుఁ డేతెంచి
చక్కనఁ బట్టెమంచముమీఁద ననుడు
నిదియేమి విపరీత మిట్టిది గంటె
మది మఱపొందినమాటలు గాక
సరి నున్నతాసనశయ్యాదులందు
గురులసన్నిధి నెట్లు గూర్చుండవచ్చు
నని శిష్యులంట సంభాషణంబు సేయఁ
జనుదెంచి నిజపదార్చన మాచరించు
గురుభక్తు వీక్షించి కూర్చుండు మమ్మ
వరవరఁ బట్టెమంచముమీఁద ననుడు

స్థిరభక్తి సద్గురు శ్రీపాదములకు
శరణి మహాప్రసాదంబుచు మ్రొక్కి
లలి 'గురో రాజ్ఞా నలంఘనీయే' త్యనఁగఁ
తెలుపారు వాక్యంబు శిరమునఁ దాల్చి
వడి 'గురో రాజ్ఞానువర్తన' మ్మనఁగఁ
బడు సూక్తి యది ప్రాణప్రదముగా నెఱిఁగి
సరసరఁ బట్టెమంచంబుమీఁదటను
గురుభర్తఁ దప్పుడు మ్రొక్కుచుఁ గూరుచుండఁ
దఱిఁదఱిఁ శిష్యులందఱు విజృంభించి
వెఱవక మాయెడఁ బ్రేమ మాగురుల
సన్నిధిఁ బట్టెమంచంబుపైఁ గూరు-
చున్నవాఁ డొక్కండైయును లెక్కఁగొనఁడు
మనసులోఁ దెలియంగ మందలించినను
జను నెట్లు పట్టెమంచముమీఁద నుండ
గురువులు మము నిట్లు గూర్చుండుఁ డనిన
గురువులు పంపని కూర్చుంటి మెట్లు
మాయట్టి యధికులు మది భయంబంద
నీయధమునకు నెక్కంగవచ్చు
నిలవేయు టినవేల యీగురుద్రోహి

౧. భక్తులు. ౨. నినిమేల.

తలఁ దున్నిర్వైవక తక్క వేమనుచు
సందడింపఁగ గురుస్వామి సచ్ఛిష్య
బృందంబు భావించి స్వధుభక్తి నిరతు
గురుభక్తుఁ డిగుమని కొంగరి కక్కసను
గురుతరంబుగ నొక్కకొట్టు వాటించి
యతఁడు గురుద్రోహి యనమనుఁ దిట్టగాఁడ
నతులిత గురుభక్తు లనఁగ లేనియును
నెక్కుఁడా యెవ్వరే నీకొట్టు పిరాగి
స్రుక్కక మీాభక్తిఁ జూచెద ననుచుఁ
జనువయ్య పట్టిముంచపంపాడె నెక్కుఁ
డనియెద రొక్కట్టకుఁ దనియెద రాడ
వినుఁ డిట్టిభక్తికి వెఱపును మున్న
వనిచినయతనిన ననుపుఁ జేమేఁ
స్రుక్కక మును మంచ మెక్కినయట్ల
యెక్కునుగాకేమి యిక్కొట్టు ననుచుఁ
బ్రియతరచిరపరిస్ఫీతకానంత్ర-
మయపీడణసుధాబ్ధిమగ్నుఁ గావించి
యమ్మహాత్ముండు నయ్యాపఁ బ్రసాదంబుఁ
గొమ్మంచు నొసగ నెక్కొను నిజదత్తి

౧. వేయక.

చర్వితతాంబూలపరసప్రసాద
సర్వాంగలేపనాస్వాదనుండైన
గురుభక్తునకు [1]నెక్కఁ గొల్చు సూపుదును
గురునకుఁ జాఁగిమ్రొక్కుచు శరణనుచు
సరసరఁ బట్టిమంచంబుపై నెక్క
కరణిఁ గొల్చెక్కఁ జక్కన రాత్రి వెడల
'నోన్నమో సద్గురుభ్యోనమో' యని న-
మస్కృతి మ్రొక్కుచు మున్ను గొల్చార
గించియుఁ గొల్చారగించినట్లుండ
కంచినభక్తిఁ గరాబ్జములు మొగిచి
గురుశరణనుచున్న గురుపాదభక్తు
గురుభక్తు గురునక్తు గురుదయాసక్తు
గురుకృతాజ్ఞాప్రాణు గురువాక్ప్రమాణు
గురుపదాబ్జధ్యానకీలు గురుమంత్రాఖ్యు
నస్తమితాఘు నిరస్తాంగగుణన-
మస్తు మస్తన్యస్తహస్తప్రశస్తు
లోకభీకరుఁ జిత్ప్రభాకరు సద్గు
ణాకరు భవజయు శ్రీకరు శూల
శూలసుఖాసీను శూలసంధాను

---

౧. నెక్క.

శూలాన్వితక్రీడు శూలా*త్ముఁ జూడు
శూలి నంతఃస్థిత శూలిని విశ్వాత్మ
శూలిఁ గుజవరకర్ణాలు వీక్షించి
యమరగుండము మల్లికార్జునుఁ డంతఁ
దమయున్న నివృత్తాగంగాఁ జూచి
యితనిచరిత్రకు నితనిసద్భక్తి
కితనినిష్ఠకు నసహాంతుదు మూడు
వ్యక్తవేదేతిహాసాదులయందు
వ్యక్తసనూతనభక్తాదులందు
నెవ్వరింటిరే యిట్టివంటి విక్రమశక్తి
నెక్కంటిరే యిట్టి దుర్ఘటభక్తియుక్తిఁ
బరువడి మీరును భక్తులమనుచు
విరసంబులాడుచు నిర్భీతిఁ గదకు
భావింప మాకుమా పాత్రలు మూడు
భావింప మా కృపాపాత్రంబు వీఁడు
నెక్కఁ బ్రాణపద మీకాదికి మదాజ్ఞ
మఱికి యనహన్యంబు మాయాజ్ఞ మీకు
సరిఁ ద్వాదివేచ్ఛానుసారులు మీరు

---

* త్ర్యమూడు. ౧. "గుజవరకర్ణాలి" యనియే కవి వ్రాసియుండ వచ్చును. ౨. వింద్రేమి. ౩. కంద్రేమి. ౪. కనుమరు.

సరి మదీయేచ్ఛానుసారి యీతండు
నితనికి మీకును నెన్నిచూడంగ
నతుల ర్ణతపరమాణ్వంతరంబ
యిదసమున్నతి శయ్యాయనియు మున్నెఱుఁగ
ఁడిదయు శూలంబని యెఱుఁగఁ జెప్పుదును
మావచనంబు ప్రమాణంబుగాన
మావచనము పట్టిమించంబుఁ గొల్లు
నిదె యుష్టియునికి కిం కిన్నియు వేల
యిదె ప్రత్యయము సూడుఁ డిందఱు ననుచు
గురుదేవుఁ డతిదయాంకురితాత్ముఁ డగుచు
గురుతరంబైన నీగురుభక్తి యుక్తి
గరగాంకు ప్రేమసుం గవిలియ కెక్కుఁ
గరమొప్ప దగిరిష్టు గ్రక్కున నతఁడు
³దట్టించి పలుకఁ జేతులు నూఁది మొగసి
మిట్టి యల్లంతట మేదిని కుఱికి
సరసిజుఁ జనుదెంచి సద్గురుస్వామి
చరణాంబుజములకుఁ జాఁగిలి మ్రొక్కి
గురుదేవుఁ డర్థి నక్కొన్న గురుభక్తుఁ

౧. నిత్లెన్ని. ౨. భక్తుల. 3. సంస్కృతము: "ప్రతమానసః".

గరమిడి లేనత్తి కౌఁగిటఁ జేర్చి
స్వామిస్వకీయప్రసాదామృతాబ్ధి
నాదట నోదార్చి యగ్గురుభక్తు
లసితదేహంబు శూలాగ్రస్థాలనిహతిఁ
గసుగందకం దొక్కకంటిరంధ్రంబు
వ్రణము నెత్తురుగంటి వాపుఁ గుబ్బిలుట
యణుమాత్రమును లేమి యది ప్రత్యయముగ
భువి సోద్యమనుచు నద్భుతచిత్తు లగుచు
శివసహోదరులు విజృంభణ దక్క
వినుతింప మున్నును వెలయదే నీదు
ఘనగురుభక్తి విఖ్యాపితమహిమ
యిప్పుడు వెలయదే యేమొల్ల నెఱుఁగ
నొప్పె సద్గురుభక్తియుతమహామహిమ
యటుగాన యిట్టి ప్రత్యక్షప్రమాణ
పటుమహిమాకరంపరహేతువైన
సుమహదపారభాసురభవదియ్యా
కమనియ్యాగురుభక్తి కలితైకమహిమ
యేక్రియ నరులేల యీశునకైన
వాక్రువ్వఁ బొగడఁగ వశముగాదనినఁ

---

౧. స్తంభ. ౨. సు.

[౧]బరులెఱ్గుదురె భవపాశవిముక్త
గురుచరణాంభోజ [౨]సరళసద్భక్త
గురుదయామృతరస శరధినిషిక్త
గురుగుణప్రకర [౩]సంస్మరణానుషక్త
గురునిరంతరవరచరణానురక్త
గురుపరతంత్ర నిర్భరగుణోద్యుక్త
గురుకార్యచిరధురంధరకళాయుక్త
గురుమనోజ్ఞాంచితచరిత్రప్రసక్త
గురువరమహామానుగుణగురుభక్త[౪]
....
యంచు భక్తానీక [౫]మచ్చెరువంది
యంచితప్రీతి [౬]దుల్కాడఁ గీర్తింపఁ
దడయక గుఱిక్రపఁ దనపదాబ్జములు
వడసె నీక్రియ గురుభక్తయ్యనాఁడు
ఖండేందుధరు భక్తమండలి వొగడఁ
బండితేంద్రుఁడు నేఁడు వడసెఁ బాదములు
దెల్లంబుగా మహాదేవయ్యగారి
కెల్లవారునుజూడ నిల నట్లుఁగాక

౧. బరులెఱుంగుదురె యీభవపాశముక్త. ౨. పరస. ౩. విస్తరణాను. ౪. ఈపాదముతరువాత ఒకపాద మన్ని ప్రతులలోను లోపించినది. ౫. మరిసోద్య. ౬. దొ.

గురుభక్త్యాండారికథ

స్ఫుటతరగురుభక్తి పుణ్యాసక్తుఁడు
పటుతరగురుభక్తి పాత్రోత్తముండు
లాలితగురుభక్తి లక్షణాన్వితుండు
గీలితగురుభక్తి కృత్యసంయుతుండు
ప్రస్ఫురగురుభక్తి పాలనరతుండు
విస్ఫురగురుభక్తి విజ్ఞానయుతుండు
ప్రాంచితగురుభక్తి పారయుతుండు
రాజితగురుభక్తి రసనిషిక్తుండు
సవిరళగురుభక్తి వివశగాత్రుండు
ప్రవిమలగురుభక్తి భావసుగాత్రుఁ
డనఁగ నొప్పు గురుభక్త్యాండారి వినఁ
జని వేశ్యవాటికాభ్యంముక ప్రవరి
వనిత ప్రౌఢవతినాఁ జనునొక్కవేశ్య
దనదు గృహాంగణంబునను వైచి
యచ్చెరువంద విటావళి నెఱక
లుచ్చిపాఱఁగఁ జూచు నుద్యమ్మల్లసూది
యువిద దృగ్భ్రమలో యొడ్డినయురులొ
ధవళాక్షిచూపులో దావాంకురములొ

౧. సద్భక్తి. ౨. పఁ.

మెలఁతకన్మెఱుఁగులో మెఱుఁగులగనులో
పొలఁతిదృగంశులో పొలయుదీపములో
ముదితవీక్షణములో మోహపాశములో
మదిరాక్షిచూపులో మదనబాణములో
లోలాక్షిదృగ్రుచులో[1] కట్టుబంట్లో
బాలవీక్షణములో పన్నినవలలో
యిలఁ జోద్యమంచు నయ్యింతి దృగ్వీధి-
తులఁ జిక్కులనుబడి యిటుఁ దొట్రుకొనుచుఁ
బసరింప నోండేమి భామకన్గొనలఁ
సుసుమా ప్రవాతికిఁ దా గుఱియైతి, ముఁకి
పోరాదు, వెనుకకు రారాదు, గోలు
పోరాదు తాల్మిఁ, బల్కరాదు సతికి,
నేమి సేయుదునంచు నీశుభక్తుండు
దా మది నూహించి తప్పేమి దీన
నదియును భక్తురా లగునుగాక
వదిగొని మ్రోయు శైవపురాణములను
నీతిదప్పక 'మైథునే రతా' యనియు
సూతసంహితయందు సురుచిరంబుగను
మఱి 'యత్సుఖం తత్సమర్పిత' మ్మనియుఁ
దఱి మ్రోయుఁగావునఁ దనుఁ బొందినట్టి

౧. కనుకట్లో; కట్టుబండ్లో; కట్టుబధులో. ౨. యీ.

సుఖము లింద్రియములఁ జొఁకకయుండ
ముఖమెగ్గి శివున కాసుఖము లర్పించు
క్రమ మెఱింగినఁ జాలు గాఁడు దుర్భటుఁడు
శమదమాత్మాంకాండెఁ జాల నుత్తముఁడు
వీక్షింప భక్తియం దదియును నొక్క
పక్షంబు గావున బ్రాతిమోలనుచుఁ
దన చెలికానిచేఁ దన్వాకి రోయి
పనుపున సరియుఁ దద్భక్తునిఁ జూచి
పలనుగా దనవుడు వాఁడేఁగుదేర
వలవంత వెండియు వానిన పనుపఁ
బాలతి వెండియు నిది వొలుపు గాదనుచుఁ
బలికినవానిన పనిచినఁ జూచి
లలన వెండియు నిడలాగుగా, దేల
పలుమారుఁ జను దేరవలదు వొమ్మనుచుఁ
బడతి యే క్రమమున నోడఁబడకున్నఁ
గడుఁగడుఁ దమకించి వడి తాన యేఁగి
'కటకటా! రోఁగొనఁగా నొల్ల నంటి
వఁట తిన్న బోలంగ విటు లున్నవారి
నాయిూగి సాలకున్నను నొల్లనంటి
వా యేల తలనిల్వువాయనే పసిఁడి
భవివని యొల్లవా పరమభక్తుండ

నవివేకి యనియెదే నటువొందిచూడు
రూపు లేదనియెదే రూపించి చూడు
ప్రాపు లేదనియెదే భక్తులబంట
దొరయుఁ గాఁ డనియెదే దొరకు బిడ్డండఁ
బీరులు లేదనియెదే పురుషార్థపరుఁడ
ధూర్తుండు వీఁడని తోఁచెనో యిట్టి
వార్తయే లేదు నావలన సిక్కుంబు
దక్కువెక్కువయని తన్నొల్లవేని
యొక్క ప్రాయము సూడు మొగి నీకు నాకుఁ
జదురుండు గాఁడని మది నొల్లవేని
మదిరాక్షి చూడు నామాటలయంద
మొకనికి వలచి త న్నొల్లవేనియును
సుకుమారి తనుగూడి చూడొక్కమాఱు
జానొంద గుణములు జాతు లిచ్చలును
యోనిదండంబుల న్యూనాధికములు
సమరతిగాక విషమరతియైన
సమరతి గూర్చునాసనభేదములును
గరణముల్ రతులును గాలవేళలును
బరగు మనోగతభావంబు లెఱిఁగి
బాల యౌవన ప్రౌఢ లోల యనంగఁ

౧. నిట్లు. ౨. మాటు.

దా లలనల వయోవర్ష్మంబు లెఱిఁగి
నెఱయఁ బాదాంగుష్ఠ మఱికాలు గుల్ఫ
సిఱుదొడ గుహ్యంబు మఱి నాభి యొడ్డు
సను మూఁపు మెడ పెక్కు సరి నధరంబు
గనుఱెప్ప ఫాలంబు గచభరంబాను
గటిక్రింద క్రేలిపి యట క్రిందు [illegible]
నిట ద్రిప్రవ్రేయ జే నిఱియంగఁ [illegible]
మూఁట రేఖలు సూపి ముదమున వెంట
నానాఁటను గ[illegible]లింప నవి పేరఁ [illegible]
గళలు దా శుక్లపక్షంబున నెక్కు
వలపట డిగి మున్ను వామభాగమునఁ
బూఁకుచు మన్మథరసాంభోనిధి మునిఁగి
మహితులఁ దముదార మఱువంగఁ జేఁత
యిది యెంతపెద్ద నా కింకఁ దరాని
ముదమున నాకు సన్మఖ మిచ్చి మూఁపు
మాలింగనాద్యుచితాంగములను
లోఁగొన నీవల్పుఁగీ లెఱుఁగంగ
మన్మిలితాక్షివై యుండేమి యకట
మన్మథరసవార్ధి మరులుగొనంగ
వెండి నిన్నెఱుఁగక యుండంగఁ జేయ
కుండితిఁనని నీ కోడినవాఁడ

---

౧. రెంటను.

ననుచు వెండియును దదంగంబులైన
యనున సల్లాపంబులను నేర్పు మెఱయ
నాతి దాఁ జిఱునవ్వు నవ్వుచు భక్తి
నీతి విచారింప నీకును నాకు
వెరవుగాదన్నను వెండియు నేర్పు
విరచింపఁగలవె వివేకి వేనియును
నెఱిఁగెడివాఁడవే నింతలోపలన
మోఱుఁగంగ వలవదే యెదిరిచిత్తంబు
రసికుండవేనియు వసదక్క యాత్మ
మసిలిన మఱి మీఁద నో రెత్తఁగలవె
యే వీడఁ బల్కిన భావంబుఁ జూచి
భావజ్ఞుఁడవయేనిఁ బోవంగవలదె
మిండండవేనియు మీఱి రాఁదగునె
నెంచి గుంబెనతోడ వెఱవు గాదనిన
వితతరతికళాప్రవీణుండవేని
రతిఁ జూపకున్న నీమతి నెగ్గవలదె
తలఁపంగ లింగావధానివేనియును
బాలుపుదక్కినపల్కు వలుకంగఁ దగునె
ప్రౌఢితనములఁ బనియు లే దింక
వేయును నివియేల విచ్చేయు మనుడు

నట్టేలనోదు నే నంబుజ[1]నేత్రి
దిట్టవై యొల్లని తెఱఁగెల్లఁ జెప్పి
మొఱఁబడు మొండేని నోగి నింకఁ బడసి
కుడువవేనియుఁ జేకొను మొండెఁ దన్ను
గాదేని నిది యూదిగా మఁగవారి
నాదటఁ బిల్వ [2]నేసని బాసఁ బల్కు
తక్కుము నీవిప్డు డతి మహాదేవి
యక్కవోలెను విషయ[3]భ్రాంతు లొండె
నరువరువనఁ దలకవ్వ చందమునఁ
గఱుమత్వ మిప్పుడ ధరియింపు మొండె
నేల నిన్నియుఁ జెప్ప నింతులలోనఁ
దాలిమిగల భక్తురాల వేనియును
నీరజోదనిభంగి మారారిఁ గవయఁ
గోరెదేఁ బాడము నతఁడారామమునకు
నూరక పొమ్మన్న నోడబడ నేను
గారణాం[4]బేమేనిఁ గలదేని యున్న
వోను నీవాదాండ నేనాదు నోండెఁ
గాన వేయును నేల కమలాక్షి'యనుడు

---

౧. అన్ని వ్రాతప్రతులలోను 'నేత్రి.' ౨. వేసట. ౩. భ్రాంతి దలిపా. ౪. చిత్తయుక్తగాఁజేని.

సద్దిరామేలువో హరహర యిదియ
[1]దొడ్డవో తనకు నీతోడికూటంబు
బాపురే మిండండ బాపు భక్తుండ
బాపురే బాపురే [2]పసుచులభ్రాంత
నల్లవో [3]భామలయుల్లంబు లెఱిఁగి
గొల్లవాఁడైనను గోరునే కవయ
నొల్లని వెలయాలి నొల్లని నృపతి
నొల్లనిచెలిఁ బాయ నొల్లఁడేనియును
నెఱవం మనసుకే లెఱుఁగు నతండు
నెఱవిటుఁ డంగజుఁ డెఱుఁగవే కథల
లోకంబు వీఱు వివేకులతలల
నీకెలుగట్టితి గాకేమి సెప్ప
నిప్పిప్పిరో మెత్తురే నరిపిటులు
ప్రస్నపక్షను నీకు వత్తురే నతులు
నీడిగింలంబను డిది నీకు భక్తి
పాడిగో మఱి మిండపాశియే చెపుమ
గఱబిఱింపను మాఱుగలుపింప నను
బాఁజాఁగువో మగఁడవో పొందుగావింప
మిసమిసమిడికెదు మేలువో కడవఁ

---

౧. దొడ్డ. ౨. పశులభ్రాంత. ౩. భా[illegible]ల్లంబు.

గుడిచినారమె పండుగులఁ బ్రబ్బములను
రమణఁ గట్టెంబు గిట్టము మాడ మడక
గమియంగ నిచ్చితో కళవళించెదవు
జానొంద నన్ను విచారించి పలికె
దేనియు మదిఁ జూడుమా నిన్ను నీవ
భక్తుండ వల్లయ్యఁ బ్రభుఁడ 1విమ్యార
యుక్తమంతుఁడవు గుయుక్తులు దగునె
జానొందు నన్ను విచారించి పలికె
దేనియు నుదరార్థిఁగా నిట్లు వినుము:
ఇమ్మన గురులింగమిచ్చిన కాయ
కమ్మిడి 1యిట్లయ్యఁ గరకంఠభక్త-
గణములఁ గాని నేఁ గలనైన నెఱుఁగ;
గణుతింప నంగవికారిగా, నిట్లు
వడసిన ధనము డాఁపఁగనేర మున్ను,
నొడయ లెఱుంగుదు రొండేమి సెప్ప
నెన్నడుఁ గనివిని యెఱుఁగము నీవు
నెన్నఁ డెఱుఁగుదు నన్నిట్లు సిక్కింపఁ;
గఱపినవాఁడవో కన్నెర్ర మొడయు;
నెఱపినవాఁడవో నిందుజవ్వనము,

---

1. వల్లయ్య.

పుట్టినవాఁడవో మున్నొక్కమాఱు,
పట్టినవాఁడవో పడయ నంగళ్ళ,
నాపినవాఁడవో యటఁ గొన్నిదినము,
లేపినవాఁడవో యేఁ నీకు వలవఁ,
గలసినవాఁడవో కంచానఁ దొల్లి,
పలచినవాఁడవో వాడపొత్తునను,
నచ్చినవాఁడవో నావారిలోన,
మెచ్చినవాఁడవో మనసుకీ లెఱిఁగి,
కొరపినవాఁడవో పెండ్లిండ్ల నిండ్ల,
నరపినవాఁడవో యప్పు నాకిచ్చి,
కాచినవాఁడవో కని తప్పు సైఁచి,
ప్రోచినవాఁడవో బుజ్జగర్వాలను,
నేలినవాఁడవో యిల జీత మిచ్చి,
చాలినవాఁడవో చంప రక్షింపఁ,
బాపినవాఁడవో భవబంధములను,
జూపినవాఁడవో శూలిసద్భక్తి,
పెంచినకూర్చినవాఁడవో, తక్కు
పిలుపులవాఁడవో యిల నట్లుఁగాక,
నేమే ముందఱిల్లాలనో, మఱి లంజ
నో, మేనవదినియనో, మఱఁదలనో,

యిలువృట్టుఁగొంటినో, యింత నీ కెట్లు
బలువు సేయఁగవచ్చు నిలఁ దేరకాఁప!
చను, వేశ్యకాఁడు దోసం బెగ్గఁ డెంచు
నని యాడుమాట నీయం దేను గంటి
నీతి నతిమోహంబుఁగతి సె టసంగ
నితరేతరుఁడవె? నీవెఱుఁగవె చెపుమ,
ధర మాన మాచంద్ర తారకంబసఁగ
వెరవఱి మానంబు విడుతురే యింత
యీనాఁటనేఁగాని యింతులు లేరె
తా నాఁడుపాడి భువి మానెఁ డమ్మెడిన
జ్ఞానాత్మ శివుఁ గొల్చువానికి నింత
మైనఁ బరేంగితజ్ఞానంబు వలదె?
లజ్జింప విది గడులాఘవం బనవు,
నుజ్జగింపవు పలంబొక్కింత యేని,
వలదన్న మానవు వక్కాణించెదవు,
వలనుగాదన్నఁ బోవవు దగదనుచు,
భక్తియుక్తియు మిండపాడియుఁ జూపి
యుక్తిసెప్పిన నెట్లు నొడఁబడకున్న
మఱి యట్లుగాక మన్మథరతులందు
నెఱి రోఁతఁ బుట్టింప నెలఁతుకఁ దలఁచి

యోపివేఁకుండ! వేశ్యావిడంబనము
నీవెఱుఁగవె మున్ను నిక్క మఁగనలు
మిండెతల్, కత్తికి [౧]మిగిలినగొంట్లు,
గొంటెపుఁగొఱవ్వలు, బాఁడెతల్, మ్రుచ్చు,
లెడపకల్, శఠమతు, లేవంపుఁగొట్టు,
ఱోషపరు, లుపసంతు, ఱోగి నొంటికిట్లు,
దులువలు, దొట్టరుల్, దోపరు, లూర
నొలిచి తింద్లును, దట్ట, లుదరపోషకుఱు
బొంకులపుటికలు, రంకులకొంట్లు,
బంకెతల్, రక్కెతల్, వచ్చిరక్కసులు
రొమ్ములకుంపట్లు, కోఁత ప్రామిండ్లు,
బమ్మెతకత్తెలు, నమ్మనిబోంట్లు
గోషపుంజము, లారగో, లైత్తుబోళ్లు
వాపజాతులు, విసపరులు, వెడ్డరులు,
మాటలమ్రుచ్చులు, మందులమార్లు,
దాటకుల్, దొంగలు, దల్లు, లొడ్డిళ్లు,
గొడవగొంట్లు, ముడియవిడుపులు, సాల
గడుసరుల్, గయ్యాలగచ్చలు, వసిండి,
వాపులు, దుష్టులు, వరటలు, గృత్తి

౧. మీఱిన.

రూపులు, బరులు, విరోధులు, మృత్యు-
కన్నెలు, వంగులగద్దరుల్, రిత్త
వన్నెకత్తెలు వారవనితలు; మఱియుఁ
జపలముల్ దగులముల్ సంచలత్వములు
గుపితలులాయముల్ క్రూరముల్ వాల్గు
వఱచులు వికృతముల్ భ్రమితలు మ్రుచ్చు
లఱికులు మాయావు లవిచారసహులు
గలుకు లాశావంతములు గర్హిమార్గ
ములు బెట్టిదష్టులు మ్రుగ్గంగములు
స్వవశేతరములు గానలములు దాఁఘ
భవనంబు లింద్రియప్రీతిహేతువులు
వా వెఱంగనిగ్రహుల్లు వంచియుఁ గుంచుఁ
దావిచారింపక తగులు పాపిష్ఠు
లపవిత్రములు ధృతాహంకరణములు
నుపతాపబీజంబు లుపిదలదృష్టు
మఱియు వైశికములు మలినమాట్లు
మఱగులు బొంచు లూబరబడిగొల్లు
వచ్చిబొంకులు బహుభావ విమ్మెచ్చు
లచ్చఁగ్రుమ్ములు వారపాచ్చముల్ దొంట్లు
మిన్నకరిత్తలు సన్నట్లు వెక్కు-

వన్నెలు మాయలు వరటలు వట్టి
యుపచారములు కీపు లురు లెఱుంగములు
విపరీతములు మదాన్వితము లనంగు
సప్రస్తుతములు హాస్యైకహేతువులు
విప్రలంభంబులు విషయబీజములు
గడుయంత్రజంత్రముల్ నోదుతరితనము
ఒడియాస లిచ్చలు వెడఁగులు దేఁట
వెడ్డుబడ్డుంబు ¹ప్రడ్డలోడ్డిసములును
²గడ్డ³గొడ్డంబులు ⁴నొడ్డారములును
రెప్పలు దాకలు దపబొట్లు వినఁగ
నొప్పలు కొప్పలు నుచితముల్ హృదయ
శల్యముల్ గడుఁ జేఁగసాఁగులు లేని
లౌల్యంబు లలుకలు లఘువు లాలములు
మానసగోనములు దామితరేతరములు
గానముల్ వెలయాంత్రపానముల్ మఱియు
వితతముల్ మాంద్యముల్ వెలఁదు లస్థిరము
లతిభిన్నములు ద్రిప్పి లల్పముల్ వారలు
మలినముల్ కల్మషంబులు కఠినములు

౧. పడ్డ: పరు: పను, ౨. కొడ్డరొడ్డంబులు బడ్డుపేరెములు,
౩. [illegible], ౪. బడ్డారపములు.

వలువెఱంగులు వెసల్ [1]వలు చందనములు
కలంకలు గొందంకలు గఱకులు మొఱకు
లిలు నపాత్రము లశుచులు నిషిద్ధములు
జడము లొల్లములు తెలజ్జావిహీనములు
నెడమతు లింద్రియహేతుభూతములు
వాతకావాసముల్ వతపాతములు
ఘాతముల్ భంగురంబులు నీరసములు
గపటముల్ నానాముఖములభావములు
గృపణముల్ గండముల్ గలసము లరలు
గుపితాలవాలముల్ గుటిలకారణము
లపరాధరతులు వేశ్యలమానసంబు
లననేల వేయు రూపును నేప్పుఁ గల్గ
వనితలతనువు లైనను బరికింపఁ
గమియంగ శ్లేష్మికగతములు నాసి-
కములు, లాలాకీలితములు వక్త్రములు,
గలయ బాష్పాన్వితంబులు నయనములు,
నిల నమేధ్యాగారములు జఠరములు,
దలపోయ వారకాంతల నితంబములు
వలుపాపముల కున్కిపట్లగు మఱియుఁ

---

౧. చులుక, ౨. నాజ్ఞా.

దొడరి కామాంధులు వడిమెడి ప్రొంద
లెడవడఁ గంపువల్చెడి దుర్వ్రణములు
మొదలఁ దా నరివర్గముల పుట్టినిండ్లు
[1]చదలినయట్టియశౌచభాండములు
నుడుగ కెప్పుడు మూత్రమూరెడుకుంట
[2]లడిపికాంతలను గొట్టువడిమెదుకొండ్లు
నిజరజోదూష్యమా నెత్తురుఁగురుపు
లజహరీంద్రాదుల నడఁచినగుహలు
ధరణిరేతశ్శోణితంబులమడుగు
లరయంగఁ బ్రత్యక్షనరకకూపములు
గులహీను లధములు గులజు లుత్తములు
దొలఁగనికలుఁగొట్టత్రోవలు మఱియు
నందగు సుఖము దా నట్లునుఁగాక
చెంద నిత్యంబని చెప్పను లేదు
సలి[3]తనిరంతరాశ్వత్థపర్ణాగ్ర
సలిలకణక్షణ చలనమాత్రంబు
లింతటికై యొడ లెఱుఁగమిఁ జేసి
యింతులఁ గోరి పోయెదు రాత్మలకు
మానభంగం బొందు, గానమి రెండు,

---

౧. చదికులు. ౨. లపవివారలు. ౩. శానీలాంతరా.

నానసెడుట మూఁడు, నగుబాటు నాల్గు,
మనసుతాపం బైదు, ధనహాని యాఱు,
వెనుకఁ గుముక్తికిఁ బెడబాయు టేడు,
నెప్పాటనైనఁ దా సిర్యోదునెట్లుఁ
దప్పనే వెలయాండ్రఁ దగులువారలకు
గలసిరి సతులని తలఁపోయరాదు
గలియు నూనెయు రెండుఁ గలిసినయట్ల
వట్టిరి దమ్మని భావింపరాదు
వట్టుగా జలగలు వట్టినయట్ల
సరసముగా మాఁని చర్చింపరాదు
వారిపొచ్చెము డుక ఊసరవెల్లులట్ల
మెలుకువ లెఱుఁగుదు మిల నాఁగ రాదు
జలములలోని మత్స్యంబులయట్ల
పిచ్చలవిడి మాటవిం త్రస రాదు
నొచ్చి కట్టిండ్రు రళ్ల జూదరులట్ల
కపిఁ జూపఁ గుంపింఁగా మనరాదు
విడిచినఁ బాఱుదురు వడి జేగలట్ల
వట్టింపరని వెంపి నసరింపరాదు
వట్టి కట్టఁ మదురు వడిఁ గేఁగలట్ల

౧. రాడి.

తేల నర్థంబిచ్చితిమి నాఁగ రాదు
వ్రాలుదుర్ దలలట్ల వరిగింజ సూప
వలతురు సతులని వలపింపరాదు
వలపులన్నియుఁ గార్యవశము లూహింపఁ
గావున నిట్టివేశ్యావిడంబనము
లావనితలమాట లాటలు దృష్ట్లు
భావముల్ మనసులు వరికించిచూడ
నేవముల్గాక యం దెంతసుఖంబు
గామారి భక్తులు గామింతు రెట్లు
వారాంగనాళి నిస్సారసౌఖ్యంబుఁ
జేరికిఁ గైకొంద్రు శివభక్తిసుఖులు
వ్రాలెడువారాంగనాలోకనంబు
లాలముల్గాక శ్లాఘ్యములె భక్తులకుఁ
చవిలివారాంగనానివహంబుమాట
లవశముల్గాక ప్రియములె భక్తులకు
నెసగ వారాంగనావిసరదుర్మతులు
హసనముల్గాక సహ్యములె భక్తులకుఁ
జారువారాంగనాజనదేహాకళల ల-
సారముల్గాక రుచ్యములె భక్తులకు

---

౧. వ్రా.

నాఘోగవారాంగనానుభవములు
బీభత్సములు కాక స్పృహాలె భక్తులకు
భావింప నిట్టి వేశ్యావిడంబనము
లేవముల్ గా కవి హృద్యంబు లగుని
భావింప భక్తిక్రియావిడంబనవి-
భావను లగుమహాభక్తులు కొందు
గాపున భక్తిసంగతుఁడవు, భక్తి
భావనుఁడవు, భక్తిప్రియుఁడవు, భక్తి
పాలనుఁడవు, భక్తిపాత్రుఁడ విరత
యేలయా నిన్ను నీ కేలుఁగకయుంట
యిన్నియు నేల నీవెఱుఁగని త్రోవ
లున్నవే యెఱుఁగంగ నొల్లవుగాక
తామసులము భక్తసామాన్యమతుల
మే మాకువారము గామచర్యులము
మాకంటె హీనమే మీకు లౌకికవి-
వేకంబు భక్తివివేకం బటంచుఁ
బరగు వేశ్యావిడంబనమును గామ-
వారుమహిమావిడంబనమును నట్ల
చెప్పంగ మిందందు సెవి యొగ్గి వినక
యొప్పటిక్రియ మది నేవంబులేక

---

౧. మాలి.

ముదము గోపము పెంపు మది దమకంబు
నుదయింపఁ దన్నొగ్గకున్నఁ గన్నెఱఁగి
యాకమలదళాయతాక్షుఁ డా వంతఁ
బోక వెండి యతని బోధింపఁ దలఁచి
'ఇంపవాడియు లేద మృడుభక్తి లేద
యొండేమి మది నెప మొక్కింత లేద
చన్న పురాతన శరణులమహిమ
విన్నను సద్భక్తి వికసితం బగునె
చెప్ప చూపెదఁగాక శ్వేతాదిమునులు
దప్ప కాప్పులబుద్ధిఁ దా ద్వ్యన్నవిధము
భక్తిసంపూర్ణులై పరగినవిధము
ముక్తులై శివుఁగూడి మున్నున్నవిధము
నని తలఁచి గురుభక్తాంపారిఁ జూచి
'వినుము తొల్లిటిపురాతనులలోపలను
నాప్తుల సద్భక్తు లంగీకరించి
ప్రాప్తి జయించినభక్తులు గలరు
నెఱుఁగుదు రుత్తము లెల్లగార్యంబు
లజిలేక తమయంద నగకేశుకరుణఁ
జెప్పినమాత్రానఁ జేసి కార్యంబు
లెప్పాట మధ్యము లెఱుఁగుదు రవుడ

యార్యులు సెప్పినవైన నర్థములు
గార్య మెఱుంగరు గర్మవశమునఁ
గాన తజ్జులు సెప్పఁగాఁ గార్య మెఱిఁగి
రేనియు మేలకా కెగ్గేమి దాన
నిప్పాట రంభయు హితముఁ దలంచి
చెప్పిన వినఁడె మున్ శ్వేతుఁ డెట్లనిన.

శ్వేతుని కథ

భూరిదవ్యామృతపూరశరీర
సారుత రాప్సరోజనవంద్య రంభ
దనపాలనున్న మదనవికారాంధు
ఘనతరసంచితాఘసమేతు శ్వేతుఁ
గనుఁగొని దరస్మితాననపద్మ యగుచు
మనమునఁ దలపోయ మగువ నీక్షించి
తత్తఁదడికి నిర్నిమిత్తమునఁ దన్ జూచి
చిఱునవ్వు నవ్వెన తెఱఁ గేమి యనుచు
నతిదయాభావన నంత నారంభ
ధృతిఁ బుట్ట నతని బోధింపంగఁ దలఁచి
దురితైకమూలంబు[3] దుది నీచరిత్ర
[4]మరిది దా వివరింప నది యెట్లులనిన

---

౧. వి ౨. యొక్క. ౩. దుష్టవర్తనము. ౪. నరుదార.

నను నీ వెఱుఁగఁజొచ్చిననాఁటనుండి
నిను నీ వెఱుఁగక నీమదోద్వృత్తి
ధరణిఁ ద్రికాల మదగ్రస్తమైన
కరియునుఁ బోలెను గడుఁగడుఁ గ్రొవ్వి
పాయక రేయును బగలుఁ గామినుల
మాయల విషయనిమగ్నతఁ బొంది
గుడిఁ గనినైనను మ్రొక్క శరణనవు
గపటకారులైనను గానవు గురుల
మ్రొక్కవు భక్తుల కొక్కమాఱైనఁ
దక్కవు పాపాగ్ని మొక్కలంబైన
మున్ను సత్పాత్రుల ముట్టి యెఱుంగ
విన్నను దరిఁ జేరఁ గనవు భూతిఁ
బెట్టితిగాని మున్ పుణ్యమన్వార్థి
జుట్టితో కలనైన నెఱుఁగవు, వాక
కర్త్రులు ఖర్త్రులుఁ గామములు నేమ
మర్త్రిని శ్లోకంబు లాగంబులాఁక
నడచుచు మఱియొక్కనాఁడు లంజియకు
వడిఁ బువ్వులు గొనివచ్చు నత్తఱిని
జైనకి[3] పువ్వొకటి యంచితభూప్రదేశ

---

౧. ప్రతి. ౨. ముల్. ౩. పువ్వొక్కటుచ్చిన.

మునఁ వెగిపడఁ బుచ్చికొనఁగ లజ్జించి
యదియు శివార్పితంబని యలవోక
మదిలోన నొక్కింత[1]మాత్రంబుఁ దలఁప
నాపోవ నొండేమి యది దొలుమేని
నీపుణ్యఫలమునఁ బ్రాపించ నట్టి
తలఁపటుగాన తత్ఫలంబును నపుడ
ఫలియించె దేవేంద్రపట్టంబు నీకు
నదియుఁ దదియ్యఫలానుభవమును
నిది యొక్కదినము దా నిట్లుగావునను
నేవిను నరకాగ్ని వేగ నేఁగుటకు
నీ విప్పుడు మదంచి నిన్నెఱుంగమికి
నగపును నగవును నగ్రిలో ననుడు
'నగనంగ నవ్వంగ వనిత నీకేల
పరసతుల్ గలియంగ స్వర్గుఁ డితం డనఁగ
పరివిటుల్ వీఁడవో జాణ యనంగఁ
బ్రదికితి నిప్పుడ త్రిదశేంద్రభోగ
విదితానుభవసుఖవివశుండ నైతి
నదియునుఁగాక మున్నపికల దేవ
సుదతులతోఁ గామసుఖము లందితిని

---

౧. మాత్రదలంప.

రంభ వీ వప్సరోరమణులలోన
శుంభదుదాత్తభాసురకీర్తియుతవు
నిట్టిసీతోడఁ బంచేషుసౌఖ్యంబు
లిట్టులంబుగఁ బొంద విదె యున్నవాఁడ
నల్లెస విజయుండ నిల నేనకాక
యుల్లింటినరకంబు లే లెక్కసేయ
నా పుర్వ్య శివ్రగద్ధు యట్లయ్యోనేని
సూపుష్పఫలమున సమరేంద్రపదవి
గలిగనేనియు నోంముగా నేలవచ్చు
మలహారుసీగియు బిలిబిలియగునె
పుల్లవడఁగ నేల ఫుల్లాంబుజాత
సల్లలితాస్య! రా శయ్యకు ' ననుఁడు
'దానికి వేగమ తల్లడంబేల
నో నోంమువెస కింక నేఁగుదునెట్లు?
నీవు నాసన్నిధి నేఁ ముండి యెల్లి
నోవఁ జూడఁగఁజాల భువి కర్ధోగతికి
నామాట విను వత్స్రి నలకూబరాది
కాముకులను సురౌఘంబు గైకొనిన'
యమరాంగనాసహస్రావళి నిన్ను

౧. విడి.

ప్రమదంబు సస్నేహ భావంబుఁ దనర
ననయంబుఁ గామసుఖామృతాపార
వనధిని దేల్చెడివా రుండ నుంతు
ననువు చెల్పెద నిదె యర్ధరాత్రంబు
సనియె నాయెడ నొకజాము సుఖంబు
గావున నిత్యసుఖావాప్తి నీకు
గావింతు నమ్ము నిక్కమ్మని రంభ
యతని నోషింపజేసి యాతుంగరుద్రాక్ష
యుత దేహు విమలభస్మోద్ధూళితాంగుఁ
గావించి యీశ్వరాగారంబుఁ జూపి
నావామ చెప్పిన యట్ల శ్వేతుండు
ననమాక్షుగుడిలోని కసవులు దుడుచు
వెస నల్కు ముగ్గు లొప్పగ రచించుఁ
బూవుఁ బత్తిరిఁ గోయు వేవేగఁ దెచ్చి
యావియద్గంగాంబు లాదటఁ దెచ్చు
జలకముల్ సేయుఁ బూజాప్రకాండంబు
లలరించు ధూపదీపాదు లొనర్చు
వలగొని చక్కఁ జాఁగిలఁబడి మ్రొక్కుఁ
జెలఁగుచుఁ గీర్తించు నలిరేఁగి యాడు
నుడుగ కెప్పుడు షోడశోపచారములు

పురాతన ప్రకరణము

ఇసువక శివరాత్రి విధి నాచరించు
భాగింగ నతసపాక ప్రతిష్ఠ ప్రొద్దు
నేనిన క్రియఁ బ్రొద్దువేవుడు వచ్చి
నిన్న నింగ్రాంశంప సీపాలు రాత్రి
నున్నవానిని జూపు మోరంభ యనుచు
గాశ్లించున్న గారాకాంబదూతింను
... విపోయు చేసన్నఁ బూ...
... సమంచిని వి-
... మత్రి మొఱపి
సగమశిపోశిన ...
పాగ ... చునున్న సాక్ష్యేతు దాలఁ
... గవి మూడజా సమగిడ సెఱచి
నడిన తన కుడుము వచ్చి కాలునకు
... లిట్లని చెప్ప ... ప్రేసికొనుచు
శ్వేతుఁ ...గుడిలోన శివు భజించెడిని
నేమేమిరా రంభ నేను ...ంచినవె
రామహాదేవ్రస్తే యడ్డ మాతనికి
ననవేంలు యింక నాయధికార మొప్పఁ
గానని...స్తు రుద్రుండు గోపించెనేని

బలివర[1] తప్పఁ దత్పాతిదా ననుచుఁ
బలితెంచు జమురౌద్రభావంబుఁ జూచి
కాలారి యల్గి కరాళ[2] లమునఁ
గాలునివక్షంబు గాఁడిపో వ్రేసె
నమకులు గీర్తింప నంత శ్వేతునకుఁ
బ్రమథ నవైశ్వర్యపట్టంబుఁ గట్టె
రంభోప దేశవిస్రంభకగతిని
శంభుఁ శ్వేతుండు ప్రసన్నుఁగాఁ బడసెఁ
గావున హితలగు కాంతలబుద్ధి
లేవెంట హితమకా కేల యొండగును

మలహణాదికథ

మఱి [3]యట్లుగాక విన్ మలహణుఁ డనఁగఁ
గలికంఠభక్తుండు గవిరాజతనయుఁడు
విటపుంగవుం డొక్క వేశ్యయుఁ దాను
బటుతరాన్యోన్య విస్ఫారానుమతిని
వలరసం బలర సమ్మిళితసౌఖ్యంబు
దళుకొత్త వర్తించుఁ దత్ప్రస్తవమున
నెట్టన నేలకు నింగికి సూత్ర-

౧. తక్కఁ దాపాటిదా. ౨. జృంభితమతిని. 3. యట్టులుమ
గాక.

పట్టె, మోఁకాళ్లను బట్టతలలును |
ముడివెట్టి తనపేడఁ గడవంగఁబాఱి,
వడి నెండమావుల కడగాళ్లు గట్టఁ,
బాయక రెండుగాఁ బాఱెడు నీరు
[1]వ్రేయంగఁ, బులిజున్ను గోయనియమ్మ,
నా నార యొలువఁ, జిత్రాతిపైఁ గ్రుంక,
నేనుంగు పురుడోమ, నిసుకత్రా[2]డ్వేన,
లలిగొన దిశలు దాలములు వాయింపఁ,
జెలఁగుచు[3] రోఁకటఁ జిగురులు గోయఁ,
గలి వెన్న[4]ఁ బిచ్చ, గొండలు దొంతి వేర్చ,
నిల మంచుఁ గుంచానఁ గొలువ, రేవగలు
సేయఁ, నాకసమునఁ జిత్రరూపములు
వ్రాయ, వాయువుఁబట్ట, వడగండ్ల గుండ్లు
గట్ట, వెన్నెలఁ [5]బ్రోవుగాఁ జేయఁ, జచ్చి
పుట్ట, నప్పువ సేర్పు బుద్ధుల ప్రోక
[6]గోలాసక్తియ [7]గొరబన ప్రోడ
యాంజతల్లి దా నల్లుసఁ జూచి

౧ వ్రేయఁబులిజున్ను గోఁగోయని. ౨ ద్వేయ. 3. రోఁకండ్ల. ౪. ప్రవ్వ. ౫. గుంపు; గాయు; గోవు; గోపు; గోక; సేయ. ౬. గోలాట. ౭. గొడ.

చిన్ననాఁటనుగోలె నిన్నకాఁ జెలఁగి
చెన్నడు మాఱిడ్డి గన్నకూఁతిమిని
వంచుట హాసమే, నట్టి [illegible] గోటరాయ
నలుపుట నతియే, [illegible] సగరె,
గాఁదియఁ కొలు [illegible] రవిదనము,
గాదేవి [illegible] గాంగకును,
ముచు [illegible] సుమ [illegible],
గము [illegible] సిద్ధ [illegible] మాఁగు
నె [illegible] మేలుమే [illegible]
[illegible] సిపు [illegible] సును,
వీరి [illegible] వెలఁగలు నాఁవ
హారములో రోముడి [illegible],
యాంగుళీయక [illegible]
జంగమారాధన [illegible] చేసె,
[illegible] మెచ్చ [illegible]
గాంగ చేసెను [illegible],
నరలాకి [illegible] దవసప్రసన్నమను
[illegible] రోముడి గురుకట్న [illegible],

౧. పంతం [illegible]. ౨. దొ [illegible] కవిత. ౩. కొమ్మగుఱ; గొమ్మ
దిడ. ౪. తగుప; చదప. ౫. వరిపట్టల్.

నూలిపున్నమనాఁడు నూపురం బమ్మి
బాలభక్తులు కొప్పెఁ బాదువు సేసెఁ,
బనకరాగ రోయిడి పడతి దివ్వెలకు
మదనారికిని [illegible]మాలిక లెత్తె,
వినవచ్చెఁ [illegible] శివరాత్రి
ముడిగొ [illegible] [illegible]చ్చె ముత్తెపుసరుల,
నెన్నడు వెళ్ళఁగనున్నాఁడ వీళ్ళ
[illegible] [illegible]నాఁటను [illegible] [illegible]గించె,
[illegible]గనే [illegible]గియు నె[illegible]గనియట్ల
[illegible]టుంగ [illegible]ము వచ్చెదుగాక
[illegible]యఁ గద్యాము [illegible]గెలు పిచ్చి చెనఁకి
[illegible] గి[illegible] [illegible]యంబించి [illegible]
వాసినఁ [illegible] [illegible] ప్రుక్కి
[illegible] నా[illegible]కొఁ [illegible] గదిని
[illegible] [illegible] బొక్కినఁ బొక్కి
ముగిచినఁ [illegible]కొని మునుకొన్నఁ [illegible]
మాటలు మరిగి[illegible] [illegible] నించి
కూటమి మ[illegible]చ్చి కూరిమి సానిపి
కళ[illegible]పోఁడి మ[illegible]ంగి కామాంబు నలిపి

౧. పింఛి. ౨. రూలయించి.

వలరసంబున ముంచి లంచఁ జొక్కించి
యలసిన క్రమమార్పి యన్నియుఁ దెలిపి
మలయుచు మురియుచు మగలంజవోలె
మానాతి వలపించి మోసేఁతు నీవు
గానక తలక్రిందుగా నడచెదవు
డక్కులు [1]రేవలు డంబాకంబులును
జొక్కులు నేర్పులు [2]సూటిమాటలును
సంగతి [3]నీకామశాస్త్రముల్ బిడ్డ
[4]కన్గట్టి కాళ్లను గట్టింప నెట్లు
విచ్చేయు నీయోగి వేయును మాకు
[5]వచ్చెఁ దక్కుము చాలు వనిత నీవనుచు
[6]దండించి తర్కించి తనకూఁతు నొక్క
మండలాధిపుపాల నుంపఁ [7]బంచుటను
నంత నిక్కడ మల్హణుఁడు గామాగ్నిఁ
గాంతావియోగదుఃఖం [8]బిస్మరింపఁ
దనుధర్మములు దక్కి తన్వీభావం॥
మనమున నెక్కొన మును [9]బద్మనేత్రి

౧. రంబు. ౨. సొగసు. ౩. పంగా. ౪. కంగటి. ౫. వచ్చెముజాలఁ నీవనితమగూడ. ౬. దండింపకంకించి. ౭. బుద్ధి. ౮. విరహాగ్ని. ౯. తెచ్చి.

పురాతన ప్రకరణము

[1]దవ్వులంబుతోఁ జూచు [2]తలఁపుఁ దలంచుఁ
బవసంపుఁగెమ్మోవి భావంబుఁ దలఁచు
దాసిన హర్షించు తాళంబుఁ దలఁచుఁ
జేసినశృంగారచేష్టలు దలఁచుఁ
జెలఁగుచు సవ్వడుచెన్నుఁ దలంచు
నలయుచుఁ బాలకించు నలువుఁ దలంచు
[3]మాటమాటకుఁ జూచు మక్కువఁ దలఁచు
మాటలఁ [4]బిచ్చిల్లు మధురంబుఁ దలఁచు
సరసంబు లాడెడి[5]జాను దలంచుఁ
గరమొప్ప నెమ్మోము కాంతిఁ దలంచు
నంగదీధితుల యొయ్యారంబుఁ దలఁచుఁ
బొంగారు జారుఁ గో[6]ప్ప సొగసుఁ దలఁచుఁ
గలికి [7]క్రొగ్గన్నులపొలుపుఁ దలంచుఁ
[8]దెలుపారి మెఱఁగెక్కు పలువర్సఁ దలఁచుఁ
గుటిలకుంతల[9]ముల కొమరుఁ దలంచు
బటువగు నెఱివేణి[10]భారంబుఁ దలఁచుఁ
జెన్నుగా నసియాడు నెన్నడ్మఁ దలఁచు

౧. తలిలించితను. ౨. తపులంబు. ౩. మాటిమాటికి. ౪. బిచ్చుర్లు. ౫. జాను. ౬. ప్పొమనొప్పు. ౭. వా. ౮. తెలుపారుపల్వర్స నేట. ౯. కొప్పు. ౧౦. భావంబు.

సన్నుతికెక్కిన జనుసంబుఁ దలఁచు
నెఱపినపాలిండ్ల నిగ్గుఁ దలంచు
నఱగొఱలేని నెయ్యంబుఁ దలంచు
లింగార్చనము సేయు లీలఁ దలంచు
జంగమారాధనాసక్తిఁ దలంచు
మేలైనయాహారదాన ౧పొంపుఁ దలంచు
నాలింగనాకార సౌఖ్యంబుఁ దలంచు
మా[illegible]మొందఁ ౨రతికళామదన సౌఖ్యంబుఁ
దాఁచక [illegible] సేయుఁ దలఁచి చింతించి
యుండెఁ [illegible] యొక్కయెడ [illegible]
మానిత [illegible] సిగ్గు ము[illegible] వదలి
యావేగమున నవిమాట లాడుచును [illegible]
తలఁచిన పంచముల నెంత [illegible]మును మ
దముచే కేళీమాడ[illegible]మున [illegible] కేరి
కుమతిప్రాయ౩ సతిచక్కి [illegible]నుద్ది పెను
పాసీలో[illegible] [illegible]మోచినిపాలు
గొంచక [illegible] కోమలి [illegible]
గ్రక్కునఁ దెఱచి యాత్మకాంతుపై సిగ్గి
పుక్కిలించుటయును నాక్కంత మెఱవ

---

౧. పొలుపుమెఱయఁగ. ౨. పిరి. ౩. పూరిమి; చెలువము.

నెలనాగ గని 'యిది యెవ్వరు మీరు
మలహాణ నీతియే [1]మఱలి యేతేరఁ
[2](దక్కి పోయినమీఁదఁ దనువున జీవి
దక్కినవచ్చునే ధర్మమే యిట్లు)
మెఱచినఁగాని [3]యిమ్మెయిఁ గానరాని
నెఱసిన చీఁకటి నీయున్కిఁ గాన
కుమిసితి పైఁబడనో యగ్గి' యనుచుఁ
దనుకంబువట్టిన దన్వి సెయ్యెచ్చి
చూపలుచు నెపని విటాగ్రమంగనకుఁ
గొనికొని పోయి పైఁబడుము మ్రొక్కుఁడు
గట్టిగ నినుఁ జూచి కాని ప్రాణంబు
నట్టి జాలిక నచ్చె నిపతి నిన్ గంటి
నాతికంతంగఁ జాలు నంతియ కాక
నీతియు పరుఁ ముంప నిను నాకుఁ గవియ
సంతృప్తనటికి పోయిచ్చినవాఁడు
గాంతుండు గాకంచు గమనంబు సేయ
నిట్టింకవలెను నీ కేనును నీకు
నట్టిద నంపు నాయందు గావునను

౧. మగి౩. ౨. కుండలీకరణముచేసిన రెండుపంక్తులును సంస్కృతానువాదము లేదు. ౩. రా.

దమతల్లియర్ధంబు దనియంగనీక
తమకంబెఱుంగదు దర్కించు మనల
నద్భక్తిపరుఁడవు సత్కవీశ్వరుఁడ
వద్భుతకవితాసమగ్రత మెఱసి
పైచని యద్దంబుపై మిన్నగింజ
వైచినఁ బడు నెంతవడి నంతమాత్ర
యిద్ధసమాధిభూయిష్ఠతఁ దగిలి
శుద్ధత నేకాగ్ర సుఖమనోవృత్తి
హరుఁ బ్రశంసింపుమా వరదుఁ డెమ్మోడిని
జిరభుక్తిముక్తులు సిద్ధించు మనకు
ననవుడుఁ జనుమొన నర్థి నావీఁపు
నను మోపి యాలింగనం బాచరించి
యుంచుము నావెన్క నుదు రాజవదన
యొండననేల నే నొక్కపద్యమున
మాటలాడించెద మనతోడఁ జంద్ర-
జూటుఁ బ్రసన్నుఁగా సుదతి కీర్తింతు
ననవుఁడు మఱునాఁడు హరుని నివాస
మున కేఁగి పరమేశు ముందఱ నిలిచి
నెలఁతయు నట్ల తన్నొక్కొని యుండ
మఱిహరుపై దృష్ట్లు నిల్పి సన్మతిని

దనరు సద్భక్తి "గాంతా కచప్రచయ"
యనుచు నుద్యుక్తుఁడై హారుమనం బలరఁ
బ్రస్తుతాలంకార బంధురమధుర
విస్తారమతి మల్హణస్తోత్ర మనఁగ
నద్భుత ముప్పదియాఱు శ్లోకములు
సెప్పినంతట మెచ్చి శివుఁడు మల్హణుని
లంజియచిలుకను లంజియతల్లి
లంజ నతఁడును కైలాసంబునకును
బ్రవిమల కనక దివ్యవిమానములను
భువనముల్ వొగడంగ బొందులతోన
కొనిపోవఁ జనిరి గావున హితలైన
వనితలుంబుద్ధులు వినుట హితంబు

కుమారపాల ఘూర్జరుని కథ

గణుతింప నశ్లీల కఱకంపు భక్తు
లణకించిపలికిన నదియు హితంబు ;
ఎట్లన్న వీరమాహేశ్వరాంకుండు
భట్టుండు దురితఘరట్టుండు ఘనుఁడు
వాలిత సద్భక్తిపరుఁడు గుమార
పాలఘూర్జరుఁ డను పార్థివేశ్వరుఁడు
వానందలీలమై న శ్లోక్కనాఁడు

దానును నతియు నిత్యంబును దలఁచి
గాంత! ప్రసాదు లేకాదశోత్రయము
యంతశ్చతుష్టయా ర్పం గొక్క మూఁడు
నారయ మోహాంబునను నలోకాను
సాకులు నిత్యంపు సారులుగాఁగఁ!
జను పరిపూర్ణప్రసాదావధాని
దనపదినోను నస్తరళాయతాక్షి
వదినోను వేర్పను సంకల్పైఁ జెప్పి
వది నిహారరముంక్ వాడంయంచు
పాపపుణ్యాము లను పాపికల్ నైవఁ
బ్రాపించు ఫలము మొన్నఁబడ దానుముగను
భక్తియు నిశ్చైఁదాఁ బాతెఁ బాష్టనుచు
వ్యక్తినా నిశ్చైఁదు నచ్చిననాఁడు
పరిము నిహాంబనఁ బరగు సీ వాగను
హాసుభక్తి ప్రబంలు నానాఁడు నిర్దాగను
త్రివిధలింగములకుఁ ద్రివిధార్పణంబు
లొసంచు ని త్తిగ యను దాయ మాడుఁ
వలవ దచ్చోక మాటలు నీకు ననుచు
నలఘుఁడు దచ్చోక మని దాయమాడుఁ
బంచేంద్రియములకు భవప్రసాదంబు

పురాతన ప్రకరణము

బంచిపెట్టినమాడ్కిఁ బంచియు వెట్టు
దోసకార్లకు జౌక దుగఁబెట్టునట్లు
గాసిలినాఁడుఁ జౌక దుగంబు వడిన
ననయంబు నీశరణ్యము వీరభద్ర!
యనుచు వీరుఁడు భద్రమను దాయమాడు
నోడలు సత్తా శివయోగుల కనుచుఁ
నడియాక మాడు సత్తా యని పడిన
నాకు నా శివంచనము గెలుపనుచు
నాకాంక్షఁ గీవంచయను దాయ మాడు
నవిగొ మెచ్చవు వంచవైచిన ననుచు
ననఘుఁడు సొవంచి యనుదాయ మాడు
నిక్కై మిన్నాడె నిత్యసులాంతరమె
పాని బ్రాహ్మ్యయుక్తి లేనివారలకు
నంచు నవాంత భక్తావళి వొగడ
నంచితభక్తిసమగ్రత నసర
నాదభక్తి విశుద్ధమైన జ్ఞానపు వి-
నోదంబు భక్తివినోదమై పరగ
వేమక నిష్ఠాడియాడి యాచంద్ర
మాడు భక్తుఁడు దనసుకతి వీక్షించి

---

౧. పంబుగాఁగ.

దరహాసభాసవిస్ఫురితాస్యుఁ డగుచు
నరనాథవల్లభి నలువేసల్ సూచి
యిరువురిమునుదక్క నెవ్వలు లే రిచట
నరయంగ నీకుగాఠిన్యము మున్ను లేద
నేమియకో నెనెం చిరిహాస
ధామునిఁ బిర్విమిత్తము దన్ను మురాఁ
నంచు నీసును కిగ్గి నటు దొక్కొగొన నిం-
మంచితానననిక్కి మల్లిన నిముడిచి
పాకిరల్ నెత్తింపుఁ బలుకుపైఁ నెత్తి
యాసతి యాగట నాట నాగించి
యానఘ! విహ్యారిం హాసంబు నకు
జనియించుకతన నంకేయముల్ల నడయు
ననిత బాహ్యాంతరాస్తి సావధాన
వితత సుఖానంద మగ్నొనుంచినను
దప్పితి నయ్యావధాన నేననియు
యప్పి జేమేని నాయందు నెగ్గెంఁ గనియు
నన్త్రమామట భక్తి నీతి గా దనియు
తత్త్వరండి సాంగ దప్పంజెట్లిసనో
పాసిక లోందంపంచ నిట్ట్రిష్టైచినవో

---

౧. పాఠా.

యీసారె పలుకయు నే గెల్వనని యొ
పాలిండ్లపయ్యెద వయ లువర్చితినో
నేలంపుమాటలు మొలప్రఁ దప్పితినో
పోయినదే రతిఁ బూరిగింపమియొ
కాయజుఁ డెడఁద్రోచ్చి కరముఁ బట్టినన్
నచ్చిన నా రంగా దచ్చుఁ బాపనియొ
పెచ్చెరి ద్వాగుణంబులు నేసి యుబ్బినవొ
సారియుఁ దూరానఁ జయింతి ననియొ
మారక నవ్వినకారణం జేమి
యొకఁబకఁ దత్కార్య మున్నట్లు సెప్పె
కెపఁతి నేని నీయాముగుంబూన
యున వ్రఁదు సిగ్గైనఁ జాటుసాలించి
ఘనుఁడు వెంసేయు నవ్వాను నతికనియొ

౧ఓహింఘుని కథ

వినుము సౌరాష్ట్రంబునను సోమనాథు
ననయంబు భజియించు ననుఁగుభక్తుండు
నోహింఘునాఁగ సమున్నతికెక్కు
మాహాత్మ్యకుండు సన్మార్గానువర్తి

---

౧. మోహింఘుఁడనియుఁ బాఠాంతరము. సంస్కృతానువాదమునుబట్టి 'ఓహింఘుఁ' డనుపాఠము నిర్ణయింపఁబడినది.

యాతనిచారిత్ర మది యెట్టులనినఁ
జేతోభవారికిఁ జెప్పఁ జిత్రంబు
హరు సోమనాథుని యాజ్ఞన వచ్చి
పరమభట్టారకుఁ, బరమేశు, భువన
సేవ్యు, సౌరాష్ట్రంబు శ్రీసోమనాథు
భవ్యుని గని పదాబ్జంబుల కెఱఁగి
యానందబాష్పపూర్ణాననుం డగుచు
మేన ముత్పులకలు మిళితమై పొదరఁ
గంఠంబునందు గద్గదిక నెక్కొన న-
కుంఠితభక్తి భర్గుని నుతింపుచును
మంగళరుద్రాక్షమాలికాధరుఁడు
సంగతభసితసర్వాంగుండు నగుచు
వలి సముద్రోదకంబులను సహస్ర
కలశాభిషేకంబుగా నాచరించి
ప్రీతిమై సచ్ఛిద్రబిల్వపత్రము వి-
నీతుఁడై శివుమీఁద నిండారఁ బూన్చి
యనుపమంబగు మహిసాక్షి గుగ్గులము
దనయొత్తు వెట్టి యంతయు ధూపమిచ్చి
యంచితంబుగ మంగళారతు లెత్తి

---

౧. లిచ్చి.

పంచభక్ష్యాన్నముల్ భవున కర్పించి
వరుసను వేమార్లు వలగొని మ్రొక్కి
హరుఁ బెక్కువిధముల సనుకీర్తి సేసి
పాయక యిమ్మడి భగ్గ సౌరాష్ట్ర-
నాయకు శ్రీసోమనాథునిఁ గొల్చి
యనయంబు మహిసాక్షి యదిమూదిగాఁగఁ
దనయిష్టా నిత్యాన్నఁ దప్ప కర్పింతు
నిదె నియమంబని మది నిశ్చయించి
మననారిఁ గొల్చుచు [౧]మహిని వర్తింప
నార్జితయశుని పూర్వార్జితవిత్త
మూర్జితంబుగ గుగ్గిలోపయుక్తముగ
సమయుము నాస్త్రిలో [౨]సంశయం బుడిగి
శమనియమం బెట్లుఁ దప్పవే యనుచు
నిదనగ లిదిరాత్రి యుదప్రొద్దుఁ బొడుపు
నద మెట్లుపోవచ్చు సపెవికి ననక
యంతఁ బశ్చిమసముద్రాంతికానంత
కాంతారఘోరదుర్గంబుల కేఁగి
గుగ్గిలుతరువుల కూటువ లరసి
యగ్గలంబుగ మహిసాక్షి [౩]సాధించి

౧. మఱియునర్పింప. ౨. సంచలం. ౩. గావించి.

చొక్కంబుగా నటు శోధించి రెండు
దిక్కులు త్రాసల నొక్కొత్తు వెట్టి
చందనతరువుల కందువ కేఁగి
నందితంబై యొప్పు నాలుగుజాఁ
గంధంపుఁ జెక్క లాకాంక్షమైఁ దెచ్చి
బంధించి [1]కావటి పక్కెల్లఁ జేరిచి
వెల్లుగాఁగ నఖండబిల్వపత్త్రియు
మెల్లన శోధించి మృదుతరంబైన
సరసతరంబైన సురుచిరంబైన
పరిపూరితంబైన బంధురంబైన
నడులేతమై సువర్ణప్రష్ఠమైన
కడివోనిదైన యకాఠిన్యమైన
కోమలంబైన యకుంఠితంబైన
యామోదకరమైన యనుపమంబైన
యచ్ఛిద్రమైన శుద్ధాత్మకంబైన
స్వచ్ఛతరంబైన సచ్ఛవిమైన
జంతువర్జితమైన సమరసంబైన
యెంతయుసొంపైన [2]యింపు డంబైన
యపరిమితంబైన యసమానమైన

---

౧. కావళ్లపక్కెలం. ౨. యింపర; యింపడ.

యపరిహార్యంబైన హారయోగ్యంబైన
భాస్వరంబైన వికస్వరంబైన
సుస్వాదితంబైన [1]శోధితంబైన
రాగాంచయుతమైన యపవర్గహేతు
వైన యఖండితంబైన యఖండ
బిల్వపత్రము లతిప్రీతి సద్భక్తి
నలువ వట్రిల్ల ఘనంబుగాఁ గోసి
సజ్జ నిండఁగఁ బెట్టి [2]చాఁకిట నెత్తికి
హాళిజంగపుభక్తిఁ డిల గుగ్గిలంబు
భావించి ధాతుకప్పడమునఁ గప్పి
కావడి తూఁకువగా వడిఁ దాల్చి
సంతసంబు [3]రార జనులు గీర్తింప
నెంతయు నియమమున నేతెంచుచుండ
నంతకుమున్న యొప్పార నాళికులు
గాంతిపూజయును నతాంతపూజయును
గావించి తగినశృంగారంబు సేసి
[4]దేవు శ్రీసోమేశదేవుసన్నిధిని
ననఘులు దాసులు నాదిబాహ్యాత్త-
[5]రి నియోగమున నతిప్రియభక్తిఁ గొలువ

౧. శోధి. ౨. ఎంకిట. ౩. రంగ. ౪. దేవునిశ్రీసోమ. ౫. వి.

నిది యవసరమగు నిదికాదు నాక
మదనారిఁగొలుచునప్పుదము నట్రిల్లి
గ్రక్కున గుడిసొచ్చి కావడి డించి
యక్కజంబుగ సముద్రాంబువుల్ వెచ్చి
స్రుక్కక యటమున్న శోభిల్లు ప్రాజ
జక్కన నటనూఁకి జంకంబు నేసి
సంఘిల్లఁ దడియొత్తి శంభున కిచ్చి
గంధంబుఁ దవిచి యాకాంక్షమై నందు
పల్వగల్ దక్క సద్భక్తి నఖండ
బిల్వపత్త్రిరి నెందాల్పఁ బూజించి
మహిఁ బ్రకటమైయున్న మహిసాక్షిఁ గూడ
దహనాంబకునకు నెంతయు నేఁగమిచ్చి
ధూర్జటి యవధారు సోమపానసరము
దగ్జితభవ యవధారు శివనారు
కారుణ్యమూర్త్యవధారవధారు
సౌరాష్ట్రపతి యవధారవధారు
సోమార్ధశేఖర సోమనామాంక
సోమాగ్నిరవినేత్ర సోమేశ యనుచు
వసుధఁ జాఁగిలిమ్రొక్కి నొసలఁ గేల్మోగిచి

వెస బొబ్బలిడుచు [1]సంప్రీతి నార్చుచును
[2]ఘోషించుచుఁ జాంగుభళా యంచు ఘంట
వాయించుచును గణావళిఁ దలంచుచును
నాడుచుఁ గునియుచు హరు[3] నుతింపుచును
బాడుచుఁ జెలఁగుచుఁ బ్రభువ సోమేశ
భక్త[4]మయ్యోడము నాపాపప్రకరము
లస్త్రత్ర్యైక ధూపాగ్నిచే ననుచు
నోహిళదేవుఁ డత్యున్నతసుఖదు-
డూహింప నేర్పడ [5]గాఁగ మర్పించి
తక్కిన పూజావిధానంబు లెల్ల
దక్కిన[6]వడకుండఁ దా నాచరించి
ప్రతిదినంబును నీప్పాటన నడవ
నతులకోపోద్రిక్తుఁ డగుచు నగ్గౌళ
శంభుసుందరుఁ డూర్ణ గ్రామపురి నిట్టి
చరిత్రములు దొల్లి వినమ కన్గొనము
యొక్కభక్తుండటే యోహళిఁ డనఁగ
నెక్కడనుండియో యేతెంచినాఁడు
గన్నులఁ గానఁడు గర్వమై యెదిరిఁ

౧. నొప్పెసఁగ; సొంపెసఁగ. ౨. ఖే ౩. వలంచు. ౪. మాఁగాక. ౫. గాకుంఠ. ౬. ప్రాపవర్తింప.

దన్ను నెఱుంగఁ డెంతయు మదోద్వృత్తి
నిక్కంబు దా నొక్క నియమస్థుపగిదిఁ
జక్కఁ ద్రొక్కఁడు నేల నొక్కింతయేని
నడవిచెట్టులబంక లాకులు నలము
వెడవట్టి చెక్కలు పెల్లుగా మోచి
కొని[1] తెచ్చు నడిడించు గుడిఁ[2]జొచ్చుఁ బూజ
యును బుచ్చు మఱియిచ్చుఁ దనమెచ్చు పూజ
నచ్చగు తొలుపూజ వుచ్చినఁగాని
చెచ్చెర మఱి పూజ సేయంగరాదె
శివు హరి ప్రభృతులు సేసినపూజ
నవల నూఁకిన భృంగిపూనొ తానిల్లు
సెలఁది మున్నల్లిన శివుమీఁది పూజ
యలిగి నూఁకినకరియగునె తా నిల్లు
సెన్నారఁ దపసి పూజించినపూజఁ
గన్నడి నూఁకినకన్నప్ప యగునె
భూసురుల్ ముదనూరఁ బూన్చినపూజ
[3]గాసిల్లినూఁకిన దాసయ్య యగునె
చనుఁ దొంటిపూజ మెట్ట క[4]రాలఁ బూన్చు
మనసౌఖ్యతొండండగునె యట్లుఁగాక

౧. వ. ౨. జొచ్చిపూ. ౩. గాసిల్ల. ౪. రాల్ల.

యనవసరంబున నభవాలయంబు
నను జొరఁ దన కింత నన వెల్లుగగ్లె
నుపమన్యు గణనాథుఁడో వృషాధిపుఁడో
యుపమింప దూర్వాసుఁడో భృంగిరిటియొ
కాదేని సద్భక్తగణములం దొకఁడొ
యావటఁ దా నెవ్వడైనఁ జొరంగ
హరి సోమనాథు మున్నర్చింపవచ్చి
చొరనోడియుండె నీశుకనాసియందు
మ్మృడునవసరముఁ దాఁబడయునంతకును
గుడివెలి నజుఁడుండె మృడు నుతింపుచును
ననిమిషపతి యిమ్మహాదేవుఁ గొలువఁ
జని కాచికొనియుండుఁ గను తెప్పలిడక
హరు నవసరమగునంతకు రవియు
సరసిజంబులు గొని తిరుగుచునుండు
వేళయౌనంతకు విశ్వేశుఁ గొలువ
పాళిన చంద్రుఁ డేమఱకుండు నెపుడు
నింతింతవారల కీశ్వరావసర
మింత దుర్ఘటమన్న నితఁ డెంతవాఁడు
ననఁనేల యరుగకుమన్నను బ్రెగడ

౧. సుక. ౨. నింతటి.

తనమున్న చెట్టు లీతని; కింతయేల
చొరకుమన్నను గుడి సొర నెట్లువచ్చు
నరుగుమన్నను నిల్వ నది యెట్లువచ్చు
నాది సంతర్వర్తు లగు పోధనుల
కాదట గుడిసొచ్చి యర్చించు [1]పెడిదియుఁ
బరదేశులకు నున్నపరిచారకులకుఁ
జొరఁగరా దీగుడిసొచ్చినఁ దప్పు
గమువడిఁ గొల్చు నాకాంక్ష గల్గినను
గుడి వెలినుండియ కొలువ నిమ్మనుచు
నాజ్ఞాపనము సేసి రాగొళతపసు
లజ్ఞులై యోహిళయ్యను బవలెల్ల
లోపలఁ జొరకుండఁ గాఁపెడి రాత్రిఁ
దాపసుల్ వాకిళ్లఁ దాళముల్ వెట్టి
యరుగుడుఁ దొల్లింటియ ట్లోహిళయ్య
యరుగుడు సోమేశుఁ డర్ధరాత్రంబు
నెఱిఁగి తల్పులు వాఱఁ దెఱచుడుఁ జొచ్చి
వెఱవ కెప్పటియట్ల విభుని భజింప
వేవినఁ దపసు లీవృత్తాంత మెఱిఁగి
భావజహారునకు భక్తుండె వీఁడు

1. టిడియు; నపుడు.

పురాతన ప్రకరణము

నాసక్తి రామేశుఁ డమ్మదునూర
దాసయ్యకును మున్ను దలుపులు దెఱచె
నఱలేక కిన్నరయ్యకుఁ గటకమునఁ
దెఱచెఁ దల్పులు వాఱఁ ద్రిపురాంతకుండు
దిరుమడక్కడయందు దెఱచె మున్ దలుపు
లురుకీర్తి బ్రహ్మేశుఁ డొడయపిళ్లకును
నిమ్మవ్వ [1]కేదుదినమ్ములు శివపు-
రమ్ము తల్పులు శివారమఘుండు దెఱచెఁ
దత్త నింక [2]నితనికిఁ దలుపులు దెఱచెఁ
గఱకంఠుఁ డనుటెల్ల గపటంబుగాదె
మనయాజ్ఞఁ దా లెక్కగొన కర్ధరాత్రిఁ
జనుదెంచి కుటిలుఁ డేచందంబు[3]నందు
గుడిఁ జొచ్చి తొల్లిటివడువునఁ జేయు
నెడమాయములు సేసి వెడలినవాఁడొ
యిదియది యననేల యీయూర నితఁడు
గదలకుండినమీఁదఁ గార్య మెట్లగునొ
పురి వెడలింపమి బుద్ధిగా దొక్క
వెరవున నెట్లైన వెడలింపవలయు
భిక్షుముల్ మనయిండ్లఁ బెట్టకయున్న

---

౧. కైరోడ్డి. ౨. నోక. ౩. నంద.

నుతవాహానుభక్తుఁ డోహిళుఁ డెంకెగి
జలపత్రవాలుకానిలకందమూల
ఫలశిలాహారులై భక్తులు దొల్లి
దపములు సేయుచు నసహ్యాతకాము
నపరిమితప్రీతి నర్చింప రెట్టు
లట్టుల ప్రాణంబు లట వాసి చనిన
మిట్టి శిరము వెగి మేదినిఁ బడినఁ
గొంకునే చాబొంకు చొంకనుఁగాక
శంకరార్చన సేయు సద్భక్తిపరుఁడు
గాన భుక్త్యర్థమై కళవళించినను
దా నవ్వఁడే యుమాధవుఁ డట్లుఁగాక
తలఁపఁగ మాతృకాస్తన్యంబు నందు
నలరిననాఁటిదేహము కాదె యిదియు
నవిగాక యింతంతనవనీతమునను
నవకంబు నొందిన నాఁటిది కాదె
యదియునుఁగాక మితాహారమునను
బొందలినయద్దేహ మిది తాన కాదె
యంతకంతకు మను చాకాంక్ష సేయ
నంతకంతకుఁ బెర్గు నశనేచ్ఛ యొకల
నంతకంతకు మనం బాకాంక్ష దఱుగ

నంతకంతకుఁ దగ్గ నశనేచ్ఛ గాన
నేమించి మదిఁ బరిణామించికొనినఁ
గామించునే యొడల్ దా మించుఁగాక
నీచుల పైది-ముక్ దిగనున్నచోట
పైచి తాగుజ్జు మావడి[2]నున్నయట్టి
కారణంబయ్యె నీసౌరాష్ట్రనాథు
కారుణ్య మిదిగదా కలఘలం[1]బనుచు
నేన యాశ్రిరిపెంపు మానంగనున్న
చో నది దనుదాన మానె మేలయ్యె
మును గుంపుఁగల్లు డాఁచినఁ బొడ్లి సెడునె
చెనసి [3]బిచ్చమ్ము మాన్పిన భక్తి సెడునె
యలయక యుద[4]రార్థినై తిరుగంగఁ
దలఁచుట సోమేశుఁ దలఁచుట యగునె
యిల్లిల్లు దప్పక నేఁగుట ప్రాణ
వల్లభు గుడిచుట్టు వలగొను టగునె
యాత్మార్థమై యొరు నన్న మర్థించు
టాత్మేశుసద్భక్తి నర్థించుటగునె
పెక్కువన్నెలకూడు ప్రీతిఁ దెచ్చుటయుఁ
[5]ప్రెక్కొనఁ బూవుఁ బత్త్రిఁ దెచ్చుటగునె

---

౧. సన్న. ౨. బింక. ౩. తిరిపెము. ౪. రార్థమై. ౫. త్రిక్కకఫ్లా.

౧తద్భక్తి శివపదధ్యానసుధారః-
సాద్భుతాంచితభక్తి ఘనాన కాపునను
సతతబాహ్యాంతరార్పితసావధాన
హితసన్నిహితసంజనితసుఖంబునగు
సప్రాణలింగమహాప్రసాదామృ-
తప్రశస్తానుభవప్రాప్తి లేని
దండి దుర్వ్యాపి యెవ్వండేనిఁ దరిపి-
దిండియు కాక భక్తుండు దాఁగునె'
యనుచుఁ గించిద్దరహసితాస్యుఁ డగుచుఁ
దనురక్షణార్థంబు గొనఁ జేల యింక
నెయ్యది భోగింప నెవ్వనితనువు
నయ్యన కొందుఁ బ్రసాదసౌఖ్యంబు
నెయ్యది భోగింప నెవ్వనిప్రాణ
మయ్యమృతత్వంబు నాపటఁ బడయు
నెయ్యది భోగింప నెవ్వనిమదికి
నెయ్యంబుతోఁ గల్గు నిర్మలత్వంబు
నెయ్యది భోగింప నెవ్వనిమూర్త
శయ్యగా నీశుండు సతతంబు నుండు
నెయ్యది భోగింప నెవ్వనిచరిత

౧. తద్భక్తి. ౨. యిట్లు.

మియ్యకోలై రాశికెక్కు లోకముల
నెయ్యది భోగింప నెవ్వనిహృదయ
మెమ్మెడఁ బొలివోక యీశునిఁ బొందు
నెయ్యది భోగింప నెవ్వనికృతులు
దియ్య౧మై జగముల దీపించుచుండు
నెయ్యది భోగింప నెవ్వని మనుజు
లయ్యయ్య యని కొనియాడుచుందురు
నెయ్యది భోగింప నెవ్వరి సుమహా-
నియ్యత జగముల నిండి వెలుంగు
నట్టి నిర్మాల్యం౨బ యాహారముగను
జట్టన దినములు పలుపుదు నదియు
కల్యాణతరము నైర్మల్యంబు నమృత-
తుల్యంబు గుజనహృచ్ఛల్యంబు మఱి య-
మూల్యంబు సిత్సుధాకుల్యంబు భక్త
లౌల్యంబు దత్తకైవల్యంబు౩ ప్రమథ
లాల్యంబు ౪వరముక్తిమూల్యంబు దత్త్వ-
కల్యాత్మకంబు నిర్మాల్యంబనంగఁ
బరగంగఁ దొలునాఁడు హరుపూజ సేసి
ధర నెలి మఱునాఁడు దరిమినయట్టి

---

౧. లై. ౨. త్వహా. ౩. ముక్తి. ౪. ముక్తికి.

పత్త్రిరి యొక్కింత వాటించి తెచ్చి
యుత్తమసద్భక్తియుక్తి వట్రిల్ల
గాదన కదియ ప్రసాదభావమున
నాదటఁ దా నోహిళయ్య భుజింపఁ
బాపాత్ములై భువిఁ బరగినగౌళ-
తాపసు లెఱిఁగి [1]యాతం డెవ్విధమునఁ
జావండకాఁడె యీచక్కిన [2]వెడలి
పోవండు భిక్షముల్ వుట్టకయున్నఁ
బత్త్రిరిఁ దినఁజొచ్చె బ్రదుకు నెట్లైనఁ
బత్త్రిరిఁ గాల్త మప్పటి[3]కి నప్పటికి
మనపురి భక్షింప మఱి యొండు లేక
చనియెడుఁ గాదేనిఁ జచ్చెడిఁగాక'
యనుచుఁ బత్త్రిరిగూడ నటు ప్రోఁక వెట్టి
యనలంబు దరికొల్పి యార్చుచుఁ గాల్వఁ
బత్త్రిరి గాల్చిన భస్మంబు ప్రోఁగు
నత్తఱి మఱి యోహిళయ్య వీక్షించి
మొదలఁ దానిర్మాల్య మదియు విభూతి
దుది నిట్టిభాగ్యంబు దొరకొనెనయ్య
నెఱి నగ్గి తన్నినఁ బఱపుపైఁ బడిన

---

౧. యీ. ౨. వదలి. 3. కప్పటికిని.

తెఱఁగు నాకయ్యె నోదేవ సోమేశ
పుడమి నుప్పాలికి యిమ్మడియైనయట్టి
వడువు నాకయ్యె నావరద సోమేశ
నెరయఁ బాయసముపై నెయ్యొల్కినట్టి
యురవు నాకయ్యె నాయొడయ సోమేశ
౧పరగఁ దెల్కికి నువ్వు వండినయట్టి
పరుసు నాకయ్యె నాభర్గ సోమేశ
చెలఁగి యావులు దలంచినచోటఁ బూరి
మొలచినట్లయ్యెఁ జిన్మూర్తి సోమేశ
యిచ్ఛమై నాడఁబోయినతీర్థ మెదురు
వచ్చినట్లయ్యె నాప్రభుఁడ సోమేశ
తలఁచినతలఁపు లిద్దర వేయునేల
తలకూడినట్లయ్యె దాత సోమేశ
భావింప నెట్లన్న నావేషమునకు
నావిర్భవించిన యాహారమయ్యె
విస్మయశాతాతపస్మృతిఁ జెప్ప
భస్మాశనప్రణిపత్తి ౨నాకయ్యె
వితత శాతాతపస్మృతిమూలమైన

౧. 'చెఱకునఁ బండు నాచేతికినబ్బి (-నిచ్చి)' దీనికి సంస్కృతానువాదము లేదు. ౨. దానయ్యె.

హితభస్మశయ్య సంగతమయ్యె నాకు
వృద్ధశాతాతపస్మృతిమూలమైన
సిద్ధభస్మచ్ఛన్నసిద్ధి నాకయ్యె
నాయతప్రీతిఁ ద్రియాయుషంబన్న
నాయజుస్సూక్తార్థ మలవడె నాకు
నొందెఁ గాలాగ్నిరుద్రోపనిషత్తు
నం దొప్పు భస్మ మాహాత్మ్యంబు నాకు
జాబాలకైవల్యశాఖాదులందు
ప్రాబల్యమగు భస్మపదవి నాకయ్యె
సంభవిల్లెను మఱి 'సర్వం హ వా ఇ-
దం భస్మ' యనెడి యథర్వోక్తి నాకు
వైమల్యమెసఁగ శైవ స్కాంద కూర్మ
వామన బ్రహ్మకైవర్త పాద్మేయ
నారద బ్రహ్మాండ వారాహ లైంగ్య
గారుడ మత్స్య మార్కండేయ భాగ-
వత భవిష్య [1]బ్రహ్మ వైష్ణ వాగ్నేయ
మిఱిఁ జను పదునెనిమిదిపురాణములఁ
బసరింప నొప్పు శ్రీభసితైకసేవ
యసలార నాకుఁ గృతార్థుండ నైతిఁ

---

౧. బ్రహ్మశి.

బ్రదికితి నాజన్మఫలమెల్ల నేఁడు
దుదిముట్టె ననుచు సంతోషాబ్ధిఁ దేలి
తద్భస్మ మొకకొంత దనువునఁ బూసి
యద్భుతంబుగఁ గొంత యర్థి సేవించి
యయ్యన్నభస్మంబు శయ్యగా నోహి-
శయ్య వర్తించుచు సల్లన కొలువ
నిట్టిచోద్యంబు మేమెఱుఁగము భువిని
బుట్టనిచిత్రముల్ వుట్టె నీయూరఁ
బత్తిరిగాల్చిన భస్మంబు నమలి
నిత్తటి నోహిళుం డిదె యున్నవాఁడు
నిచ్చ భస్మముఁ దిని యెట్టులు బ్రదుక
వచ్చు నూరక యెట్లు వచ్చునుండంగ
భస్మంబుఁ దినెనేని భస్మంబు గాఁడె
భస్మంబుఁ దినఁడేని భస్మంబు గాఁడె
మందులో మ్రాఁకులో మంత్రతంత్రములో
యొందు నభ్యాసాదియోగసాధనలో
కాదేని యెవ్వఁడేఁ గరుణించిపెట్టె
నాదటఁ గుడుచునో యన్నంబు మొఱఁగి
యుత్తరసాధకుం డొక్కఁడు వెట్టె

౧. భోగిం.

నెత్తఱఁ గుడుచునో యేమేని మఱియు
నిట్టిద యనవచ్చునే నిశ్చయించి
యట్టునుఁగాక శివార్చనాసక్తిఁ
దవులు నాహార నిద్రా భయ మైథు-
న వికారములు వొంద వవి స్వేచ్ఛలందు
రసమాత్ముభక్తుల కనుచు నిర్గాలి
పసులగు గౌళతాపసులు నిందింప
నొక్కనాఁ డడవికి నోహిళుం డరిగి
యక్కడఁ దొల్లింటియట్ల గందంబు
చెక్కలుఁ బత్తిరిఁ జక్క నమర్చి
యక్కజంబుగ మహిసాక్షి గుగ్గులము
కావడిఁ దేఁ బడిఁ దా వడిఁ జూపఁ
గావడి నుద్ధతిగావడిగాఁగఁ
బఱతేఱ నొకకొయ్య యఱకాలు గొన్నఁ
జుఱచుఱ నరములు స్రుక్కఁ దివుచుడుఁ
బుడమిఁ ద్రొక్కఁగరాక యడుగిడ రాక
మడువంగరాక మైవడిఁ జూపరాక
యింకనెట్లని యాత్మఁ గొంకక, మనసు
బింకంబు వదలక, పృథుసాహసమున
నొరగాలనేఁగుచు నొకకొంత దవ్వుఁ

భూరిఁ బరుగెత్తుచు భువిఁ గొంతదవ్వు
మడిమయ మోపుచు మఱికొంతదవ్వు
నెడగాల నేఁగుచు నించుకదవ్వు
మునిప్రేళ్ల మోపుచు మొగిఁ గొంతదవ్వుఁ
గొనినకొయ్యయ యూఁదికొని కొంతదవ్వు
నేఁగంగ నేఁగంగ వీఁగక కొయ్య
మీఁగాలఁ బాఁడసూప మృడుఁ డొడయండు
భక్తవత్సలుఁడు సద్భక్తచేతనుఁడు
భక్తయోగక్షేమభావయుక్తుండు
శివుఁడు సౌరాష్ట్రంబు శ్రీసోమనాథుఁ
[౧]డవికలనిత్యదయామతిఁ దాన
చెంచుభావంబున శివభక్తచిహ్నా
నంచితంబై యించుకించుక దోఁప
భువి మసికప్పడమునఁ గప్పఁబడియు
నివిడి వెలుంగు మాణిక్యంబునట్ల
మిక్కుటంపునివుఱు మీఁదగప్పియును
నక్కజంబై మించుననలంబునట్ల
పొనరంగ శుక్తిచేఁ బాదవంగఁబడియుఁ
దనరు ననర్ఘ్యముక్తాఫలంబట్లు

---

౧. దవిరళ.

గమియ మీఁదటఁ బ్రాచి గప్పియుండియును
నమలినంబైన గంగాంబువులట్లు
దుర్మేఘపటలంబు దూరఁ గప్పియును
నిర్మలరవి దివి నిలచినయట్లు
యసలార శబరచర్మావృతుఁ డయ్యు
ననద్భృతైశ్వర్యసమగ్రత దనర
నాదటఁ దనత్రొక్కినచట మూర్కొనుచు
వేదకుక్కురములు వెనుక నేతేర
ధరఁ గమలాసనుఁ దల¹ద్రెవ్వ నేయ
నరుగుదెంచినమృగవ్యాధరుద్రుండొ
నలి నింద్రకీలంబునకు వినోదార్థ
మలనాఁడు వచ్చిన యాకిరాతుండొ
యుద్రిక్తసద్భక్తియుక్తి సో[illegible]న్నయ్య
భద్రమైచను తుంగభద్రోదకములు
నేమంబుగాఁ జని నిచ్చలుఁ దెచ్చి
ప్రేమతో²పులిగరసోమేశ్వరునకుఁ
బ్రీతి వాసననేసి శీతలోదకము
లాతతసద్భక్తి నర్పించుచుండ
నిప్పాటఁ దొంబది యేండ్లు సనంగ

౧. దెగ్రేయ; ద్రవ్వనేయు. ౨. హులి; హాలి.

దప్పక వృద్ధుగదా యెట్టులనక
నడుచుచు రే యొక్కనాఁడు గావటను
గడురయంబున నుదకముఁ దెచ్చి తెచ్చి
గద్దించి మఱియొక్కకాలువ దాఁటి
యద్దరి నిలువ వీఁ పప్పడ విఱుగఁ
గావడి విడువ కక్కట సోమనాథ
దేవ నాయొడలను జీవ ముండంగ
వదలుదునే నిజవ్రతమంచు నచటఁ
గదల నుంకింప నక్షణమాత్ర మంద
పఱతెంచి కావడిఁ బాపి మూపునకు
మఱి మీఁద నల్లెంటిమానంబునొంద
నరుగుడేఁ గరుణించినట్టి ప్రచ్ఛన్న-
హారుఁడ తానను శబరావతారుండో
వెనఁ జెంచెతలలోన విహరింప వచ్చి
మనలిన శ్రీగిరిమల్లికార్జునుఁడో
నిచ్చలు మృగముల నిటలాక్షుపురికిఁ
బుచ్చుఁ దెనుఁగుజొమ్మభూవినుతుండో
యెప్పుడుఁ దిరుకాళి నొప్పుకన్నప్ప
తప్పని యపరావతారుండో మఱియు
శివరాత్రిఫలము సెచ్చెరఁ జూఱగొనుచు

శివపురి కేఁగిన చెంచకో యనఁగ
నొక్కఁడ యేతెంచి యోహిళుఁ జూచి
'యక్కట! శివశివ! యఱకాలఁ గొయ్య
నాటియుండఁగ నెట్లు నడచెద విట్టి
నాటకంబులు దొల్లి నగవుగా దెఱుఁగఁ
దగవుగా దాత్మఘాత, యొకింత యొడలి
బిగువు దప్పిన మఱి పెట్టలే వడుగు
నిటుగాని మెచ్చఁడే యిందుశేఖరుఁడు
గటకటా చూడంగఁ గాదు దోషంబు
నిలునిలు కావడి నిల దింపుదింపు
త్రోలత్రోల యిదియేల చల ముడుగుడుగు
పెఱికికో నీవైన వెఱవక కొయ్య
వెఱతేని నేనైనఁ బెఱికెదఁ జూపు'
మనుచు డగ్గఱ నోహిళయ్య యీవేగ-
మునఁ బోదు ముట్టకు ముట్టకు కాలు
మునుముట్ట నదియేల [3]మొగతనంబు
మునుముట్టవచ్చు రాదని [4]కాన వెట్లు
సెంచెనవచ్చునే శివభక్తిపరుని
నించుక కాల్సోకనీగియ తప్ప

౧. తకమింక నీకు. ౨. వైరివేపెరకని. 3. మొగ్గ. ౪. ఱొగ్గ.

పురాతనప్రకరణము

గావడి ముట్టెడికరముల ¹నాకు
నీవల కాల్మొట్టు ²డిది గడుఁ దప్పు
నడమడించుట దప్పు నాయకోత్తముఁడ.
నడవు మేనెల్లైన నడచెద ననుదు
గుడి సేరరాక కావడి డింపరాక
యెడ నిల్వ³రాక ⁴కాలిడ మున్నరాక
యిన్ని సంకటముల నేల ప్రాపించె
దన్న నీమన సెట్టు లట్ల చేసెదను
అంటక పుచ్చిన నోఁగాదె పాద
మంట నేఁ దంటసంబంధి పుచ్చెదను
నెమ్మికో యీమ్రాన రమ్మంచుఁ దంట-
నమ్మిన నిడి కొయ్య సక్కనఁ బెఱుక
యారగించినభస్మ మంగంబులోనఁ
బూరించి మును దిత్తిఁ బోసిన ట్లునికిఁ
బింజించి వెడలెఁ దాఁ బృథుభస్మధార
వింజనఁ గ్రోళ్లను బింజించినట్టు
లాహారమూర్తియు నంత హర్షించి
యోహిళా యోడకు మోడకు మనుచు
నలరెడిచో మఱి యాకులవల్వ

౧. చేత. ౨. టి. ౩. లే. ౪. మేవడి.

మలహారమూర్తి గ్రమ్మనఁ జించి చుట్టి
గ్రక్కున భస్మంబుగారు రంధ్రంబు
గ్రుక్కిదంబై కట్టుకొని కీలుకొనుడు
నడుపుము సౌరాష్ట్రనాయకు కరుణ
[1]వడయు పొమ్మని యట నడచె నయ్యొఱుక
సోమేశ్వరుండ తా నామీఁది కరుణ
నీమూర్తి ధరియించి యేతెంచెఁగాక
సామాన్యుఁడైనట్టి శబరుని కిట్టి
ధూమంబు నతిదయాధమంబుఁ గలదె
యని [2]వినుతించుచు నంత నోహిళుఁడు
సనుదెంచి తొల్లింటిచందంబు నొంది
కలశంబుచేఁ దల్పు దెఱపించి చొచ్చి
తఱిఁదఱిఁ బూజావిధానంబు సలిపి
[3]పరువగు పెనుధూపపాత్రంబునందు
దరికొల్పి ధూపాగ్నిఁ దాఁ బ్రజ్వలించి
పిడిఘంటకనిపోవునెడ గౌళతపసు
లడర గుగ్గులము దాఁచుడు నోహిళయ్య
సెచ్చెర నేతెంచి చేఘంట మ్రోయ
నచ్చోట మహిసాక్షి యాగుగ్గులంబుఁ

---

౧. వడువు. ౨. నుతియించు. ౩. పరపను.

పురాతన ప్రకరణము

గానక సోమేశు నానతి యిదియు
నేన గుగ్గులముగా కీపూఁట కింక
ననుచు వీక్షించుచో నాధూపవహ్ని
గనలుచుఁ[1] బొనలుచుఁ గణకణ యనుచు
మెఱచుచు వఱలుచు మించుచు దృష్ట్లు
మిఱుమిట్లు గొలుపుచు మీఁది కుబ్బుచును
నీఱువాఱుచు వెండి నిట్టవొడుచుచుఁ
దూఱఁదాఁకుచుఁ బ్రభఁ దురఁగలింపుచును
ధళధళ వెలుఁగుచుఁ దనరుచు నౌష్ణ్య
మలరుచు నిప్పులు [2]మలమల యనుచుఁ
బొగలుచుఁ బొంగుచు భుగభుగయనుచు
నిగుడుచుఁ జిఱుమంట లెగయుచుఁ బేర్చి
ప్రతిలేని ఫాలాక్షు ఫాలనేత్రాగ్ని -
ప్రతిబింబభావనఁ [3]బ్రజ్వలింపంగ
నదరక యదిసూచి బెదరక, డెంద
ముదరక, చిత్తంబు చెదరక, మనసు
గలఁగక, యాత్మలో నలఁగక, బుద్ధి
దొలఁగక, యొంటికిఁ దలఁగక, చలము
డింపక, ఱెప్పలు వంపక, యురముఁ

౧. బొనరుచు. ౨. దు (దు) లదు (దు) ల. ౩. ప్రస్ఫురింగు.

చెంపక, [1]శివకాంతుఁ ద్రెంపక, పదము
గోరక, గుణములు గూరక, యాసఁ
జేరక, [2]తపముల వారక, నొచ్చి
పలుకక, యితరుల కలుగక, తెగువ
కులుకక, ధైర్యంబు [3]నొలుకక, వెనుక
సూడక, తలపు లల్లాడక, జడతఁ
గూడక, హరున కమ్మోడ, కతుణమ
యవధారు సోమేశ యాత్మాంగధూప
మవధరించుటకు మహాప్రసాదంబు
అలరి యిమ్మహిసాక్షియందు సౌరభము
వలువకుండిన నిజవ్రతభంగ మిదియు
మహిలోన ధూపదమాచయ్య దొల్లి
మహనీయకీర్తి సన్మార్గానువర్తి
పురిగొను సర్వాంగములును బద్మంపుఁ
బూసలుఁ బటికంపుఁ బూసలుఁ దులసి-
పూసలుఁ రుద్రాక్షములుఁ దాల్పవలదె?
హరిహరుఁ బూజించు నతగుల కొక్క-
హరిహరలోక మెందైనను వలదె?
యూహింప నిటువంటి వొక్కండు లేమి
నీహరిహరులు దా రేక మెట్లైరి?
యొగి ‘ యథా స్యాపానయో స్సామ్య ’ మనఁగఁ

---

౧. వాతుల.

దగు సూతసంహితార్థము విచారింప
నగునె సమాన మాస్యాపానరంధ్ర-
యుగ మొక్కయెడలన యుండు, నుండియును
నడరు నుత్తమ మధ్యమాధమాంగంబు
లొడ లొక్కటనయుండు, నున్న సమంబె?
హరిహరాంగము లేకమై మేననున్న
హరునిసమాఖ్యమే హరి? యట్లుఁగాక
ధర * హిరణ్యాక్షుఁడన్ దైతేయుఁ ద్రుంప
హరి నరార్ధంబు మృగార్ధంబు ననుట
నరుఁడు సింగంబు [1]నెన్నఁగ నొక్కఁడనినఁ
గరణిమె? [2]సింగంబు నరుఁడు దానగునె?
యానరహరి హిరణ్యాక్షు వధించి
తానహంకారమదగ్రస్తుఁ డగుడుఁ
ద్ర్యక్షుండు నరసింహు హరియింపఁ దలఁచి
పక్షిరూపార్ధ మేర్పడ మృగరూప
మర్ధంబునై నరహరిఁ ద్రుంచెఁ; దత్క్ష-
ణార్ధంబునను శరభాహ్వయం బెసగ

---

* 'హిరణ్యకశిపు' అ. యుండవలెనేమో. కాని యేప్రతి యందును నాపాఠము గానరాదు.

౧. మూల. ౨. నరుఁడుసింగంబు.

హరుఁ డిట్లు నరసింహహరణార్థముగను
ధరియించె మృగపక్షితనువు లంతటన
మృగమును బక్షియు మఱి నొకఁ డనిన
పగిది నమ్మృగమును బక్షియు సమమొ ?
స్ఫుటవీరఘోరతపోనిష్ఠపేర్మి
నిటలాక్షు గౌరి సాన్నిధ్యగాఁ గొలిచి
పతిదేహ మర్ధంబుఁ బడసినంతటను
సతిగాక గౌరి యీశ్వరుని సమంబె ?
కావున హరిహరాంగము గల్గెనేని
వారిరి నొకఁ డనవచ్చునె ? మఱియు
హరిహరవాద శబ్దార్థప్రయుక్తి
హరిహరుఁడన నొక్కఁ డనియె దేన్ వినుము-
కాముని హరియింపఁగాఁ గామహరుఁడో ?
గాముండు హరుఁడు నిక్కం బొక్కరుండో ?
కాలుని హరియింపఁగాఁ గాలహరుఁడో ?
కాలుండు హరుఁడు నిక్కం బొక్కరుండో ?
త్రిపురముల్ హరియింపఁ ద్రిపురహరుండో ?
త్రిపురముల్ హరుఁడును దెల్ల మొక్కండో !
కర్మముల్ హరియింపఁ గర్మహరుఁడో ?
కర్మముల్ హరుఁడు నిక్కం బొక్కరుండో ?

యనయంబు వేదంబు 'హరిగ్ం హరంత
మనుయాంతి దేవ' నా హరి హరించుటను
శ్రుతి 'హర ఇత్యు^౧చ్యసే తతో' యనఁగ
శతశ్రుతిముఖ్యుల సంహరించుటను
మఱియు 'సర్వం విష్ణుమయ' మను హరిని
నఱిముఱి సర్వంబు నటు హరించుటను
హరిహరుండను నామ మయ్యెఁ గా కిట్లు
హరియును హరుఁడు నైక్యముగారు, వినుము—
* [ధర్మంబుగలవాని ధర్మియన్నట్లు
కర్మంబుగలవానిఁ గర్మియన్నట్లు
పాపంబుగలవానిఁ బాపియన్నట్లు
గోపంబుగలవానిఁ గోపియన్నట్లు
కరము గల్గుటఁజేసి కరియన్నయట్లు
[శరము] గల్గుటఁజేసి [శరి] యన్నయట్లు]
హరము గలుగువాఁడు హరియగు, నతని
హరియుపఁ గలవాఁడు హరుఁడగుఁ గాక,
హరిహరనామాంతరాంతరంబైన
నరయంగవలవదే యట్లయ్యెనేని

౧. 'చ్యసే'.

* కుండలీకరణము చేసినపంక్తులకు సంస్కృతానువాదము లేదు

వాదప్రకరణము

హరిగొన్నయర్ధంబు నద్రిజ గొనునె?
హరి యద్రిసుతగొన్న యర్ధంబుఁ గొనునె?
సరి నవినాభావసంబంధ మగుట
గిరిజయర్ధంబు శార్ఙ్గికిఁ గొనరాదు
గిరిజార్ధదేహు దక్షిణభాగ మల్లు
హరికిఁ గొనంగరా దది యసంభవము;
హరునకుఁ దను వర్ధమైన లేకుండ
హరి గూడఁ జేరి యొక్కర్ధంబుఁ గొనునె?
నాఁ డాదిగాఁగఁ బినాకి లేకున్న-
వాఁడో? సాములు గొన్న వనితయు హరియు
ద్రోహిజన్నములో స్వదేహకోపాగ్ని
నాహవనీయాగ్ని నట భస్మముగను
ఒక్కన తన రెండుసగములుఁ గూర్చి
ముక్కంటి దనతొంటి మూర్తిఁ గైకొనెనో?
హరియు హరుఁడు నర్ధమర్ధంబుఁగూడ
ధర వారి యున్నయర్ధము లెందుఁవోయె?
నావడ శివుని దేహార్ధశేషంబు
వాలంతిఁ బార్వతిఁ జేరుఁబో, యట్లుగాక,
సకళనిష్కళ సదైశ్వర్యాంగుఁ డగుట
సకలేశుతనువు శాశ్వత; మెట్లుఁ జెడద;

యక్కట ! కమలాక్షు చిక్కిన దేహ
మెక్కడఁ బడియెనో యిల ? నట్లుఁగాక
నిటలలోచనునకు నీరజాక్షునకు
నటమున్న దేహంబు లర్ధమర్ధములొ ?
యాక్షితి నఱిమేను లిటుఁగొన్న గలవొ ?
లక్షింప హరిహరునకుఁగాని లేవొ ?
ఖలు గుహాసురుఁ జంపఁగాఁ బట్టి యిట్లు
గలసిరో సగము సగముఁ జిక్కనిడిచి ?
కాదేని హరిహరాంగము లవి గలవొ ?
యాదటఁ బుట్టెనో యాక్షణంబునను ?
దప్పేమి పుట్టిన ? ధరఁ దల్లిదండ్రి
సెప్పఁగలరొ ? లేరొ ? చెప్పెడిదేమి ?
హరి యయోనిజుఁడె పూర్వావతారముల ?
ధర లేరె తల్లులుఁ దండ్రులు నాదిఁ ?
బ్రథమ మత్స్య కూర్మ వరాహయుగ్మముల
రతిఁ బుట్టె మత్స్య కూర్మ వరాహతతులు ;
బ్రల్లన ప్రేయఁ గంబముఁ జేరఁ దండ్రి
దల్లియుగాఁ బుట్టెఁ దరువాతియతఁడు ;
వదియునుగాక యింద్రానుజుం డనఁగ
నదితికి నుదయించె నవ్వామనుండు ;

బల్లిదుఁ డనఁబడు పరశురాముండు
డెల్లము రేణుకాదేవికిఁ బుట్టె;
ధరణిఁ గౌసల్యకు దశరథుం డనెడు
నరపతికిని బుట్టె నడిమిరాముండు;
నొగి నొక్కగొల్లెత కుద్భవంబైరి
మొగి బలరాముండు సొగయు కృష్ణుండు
భువి నొక్కజినునకు బుద్ధుండు వుట్టె
నవనీశునకుఁ బుట్టె నటమీఁదఁ గల్కి;
స్రష్ట యధోద్వార సంగతిఁబుట్టె
స్రష్ట నాఁ గౌమారసర్గ నామీఁద;
నాకూతికిని ఋషభుండను నొక్కయతికి
నాకాంతు జనియించె యజ్ఞుండు నాఁగ;
నలి మరుద్దేవికి నాభిరాజునకుఁ
జెలఁగుచు నర్హుఁడన్ జినుఁ డుదయించె;
ననసూయ యనుసతి కత్రి యన్ మునికి
ననురక్తిఁ బుట్టె దత్తాత్రేయుఁ డనఁగ;
బోయెతకడుపునఁ బుట్టెను బాద-
రాయణుం డనఁగ నారాయణుం; డట్లు
ధారుణి వెండియు ధన్వంతరియన,
నారదుండన, నరనారాయణులన,

మును గపిలుం డనుమునియు, మోహినియు,
ననువీర లాదిగా నవతారకోట్ల
కెల్లను దండ్రులు, దల్లులుఁ గలుగఁ
దల్లిదండ్రులు[1] లేరె తొల్లియీహరికిఁ?
దల్లిదండ్రులు లేమి దథ్యమేనియును
గల్గె[2]యీ హరిహరాంగముల జన్మంబు;
దల్లిదండ్రులు నుంట దథ్యంబయేనిఁ
దల్లిదండ్రులుగల వైవాహముందు,
భవపాశబద్ధుండు, బహుకష్టగతుఁడుఁ
దివిరి యుత్పత్తిస్థితిలయవశుండు,
హరి[3]వరాత్పరుఁడె? నిత్యానందమయుఁడె?
పరమతేజఃపుంజ[4]భాస్వరాంగుండె?
పరమస్వతంత్రుండె? పరమేశ్వరుండె?
పరమాత్ముఁ[5]డే పరభట్టారకుండె?
సర్వజ్ఞుఁడే? సర్వైశ్వర్యాతిశయుఁడె?
సర్వేశ్వరుండె? శాశ్వతుఁడె[6]యీశౌరి
హరునితో, నతిదయాకరునితో, మోక్ష-
కరునితో, లోకైకగురునితో, ననను-

౧. వేఱె. ౨. యా. ౩. పరాపర. ౪. భాసు. ౫. డె పరమ. ౬. యా.

నేత్రుతో, నిర్మలగాత్రుతోఁ [1]ద్రిమల
జైత్రుతో, [2]గేయచరిత్రుతో, నిత్య-
కీర్తితో, దూరీకృతార్తితోఁ, జిష్ణు-
పూర్తితో, నురులింగమూర్తితోఁ బోల్పఁ
గలవె యభేద[3]సంగతగుణాంకములు ?
దలపోయ నంతరాంతరములు లేవె ?
ప్రద్యోతనుండును ఖద్యోతములును,
విద్యుల్లతాదులు విస్ఫులింగములు,
పూర్ణచంద్రుండును బాలుచుఁ జుక్కలును,
స్వర్ణాద్రి[4]యును వాయసస్వర్ణశిలలు,
బాడబాగ్నియు[5]శిలోద్భవ కృష్ణవర్త్మ
గూడనె ? [6]యుభవుతోఁ గూర్పఁగవశమె ?
కావున హరిహరాం[7]గము లేకమగునె ?
యేవెంటఁ బొందుగా దిల ; నట్లుఁగాక,
విష్ణుండు శివుఁడు నా వేఱె ? 'శివాయ
విష్ణురూపాయ' నా, వెండియు నంద
విను 'శివరూపాయ విష్ణవే' యనఁగ

౧. ద్రిగుణ. ౨. గీత. ౩. సంగతి. ౪. వాయసవర్ణపుశిలలు. ౫. శిలోచ్చయ; బాడబాగ్నిశిలోద్భవశిఖియును. ౬. యజునవు. ౭. గంబొక్కఁడగునె.

మును మ్రోయుఁ దత్సూక్తి వినవె?' యంటేనిఁ,
దలఁపఁ బ్రస్పష్ట[1]సూక్తముగాక శ్రుతులు
పలుకునె శివుని [2]రూపము విష్ణుఁ డనుచుఁ?
దవిలి మూర్తామూర్త తాత్త్వికంబైన
శివు[3] దివ్యరూపంబుఁ జెప్పెద వినుము,-
* [ధరనట్లు పౌరుషవహస్తంభం బనంగఁ
బరశివతత్త్వంబు పరగు వేదములఁ]
దనరారఁగ 'శివ స్సదాశివ శ్శైవ'
యన, 'మహేశో మూర్తయ [4]స్త్రిధా' యనఁగ,
శివతత్త్వమును సదాశివతత్త్వ మనఁగ
భువి మహేశ్వరతత్త్వమును ద్రివిధంబు;
పరి 'శివమేకం[5]విజానీయ' యనఁగ,
ధర 'సదాఖ్యాం పంచధా భవే' త్తనియు,
సంగతిఁ 'బంచవింశతిభేదకం' బ-
నంగ నొప్పగు మహేశాంగంబునందు
[6]శివు నేకతయు, సదాశివపంచకంబుఁ,

---

౧. సూత్రము; సూక్తులు. ౨. రూపం బెవిష్ణుండు? ౩. తత్త్వ. ౪. ఈశ్వరమూర్తయ స్త్రిధా. ౫. 'విజానీయాత్' అని మూలము : కాని యది గణములకు సరిపోదు. ౬. శివమేకమను.

* కుండలీకరణము చేసినపంక్తులకు సంస్కృతానువాదము లేదు.

దవిలి మహేశభేదము లిర్వదేనుఁ,
దా నంద మును శివతత్త్వ మప్రతిమ,-
మానంద, మవ్యయ, మతులిత, [1]మభవ,
మప్రతర్క్యాం, బచింత్యం, బప్రమాణ్యా,
'మప్రాప్య [2]మనసాసహ' యని ప్రపంచ-
సంగతి 'సత్యాతిష్ఠద్దశాంగుల' మ-
నంగ, 'స్మర్యతే నచ దృశ్యతే' య-
నంగ, వేదములు నెఱుంగనేరని శి-
వాంగము [3]వాఙ్మనసాతీతపూత-
సగుణ తిరస్కార శాంత ప్రభావ-
విగత దేహేంద్రియ విమల [4]విజ్ఞాన-
సత్య స్వతంత్ర శాశ్వత సవైశ్వర్య-
నిత్య వినిర్మల నిజశుద్ధ [5]బుద్ధ-
సర్వజ్ఞ [6]నిర్విఘ్న సచ్చిదానంద-
సర్వగ తైకభాస్వర పరంజ్యోతి-
రంగంబు పంచేంద్రియాతీత మగుట
భంగిగా నిశ్చయింపఁగ లేక, యేక-
మనియును, నణుతరం బనియును, బ్రహ్మ-

౧. విభవ. ౨. మనుమనక్కమ్ప్రపంచంబు. ౩. వాఙ్మా. ౪. ఋ. ౫. శర్వ. ౬. పర్వేశ; నిర్మల.

మనియును, విజ్ఞాన మనియు, నానంద
మనియు, నిరాకార మనియు, సాకార-
మనియుఁ జర్చింప ని ట్లతులితమహిమ
కవకాశమై యాదిశివుఁ డొప్పునట్టి
శివునంద యొప్పారు శివసదాశివము
నది విశ్వతోముఖమని శ్రుతుల్[1] సాట
ముదమున సర్వతోముఖమై వెలుఁగుఁ;
జెనసి తచ్ఛివ సదాశివమూర్తినంగఁ
దనరి యమూర్త సదాశివుం డొప్పు;
శ్రుతు 'లగ్నిమీళే పురోహిత'మ్మనఁగ,
రతి 'నమస్తుంగశిరశ్చుంబి' యనఁగ
మఱి 'లింగమూర్తే రుమాఁతే' రనఁగ
మఱియును "'నాస్తి యస్మాత్పర' మ్మనఁగ,
గతి 'లింగమధ్యే జగత్సర్వ'మనఁగఁ,
బ్రతి* 'లింగబాహ్యాత్పరం నాస్తి'యనఁగ,
నరి 'సనః'[3]మ్మన, 'స్తంభం' బనంగ,
ధరనట్లు 'హుతవహాస్తంభం'బనంగ,

౧. మైత్రాయ. ౨. వాగ్నిస్వభస్మ వపగోయనఁగ. ౩. మనసు..
* 'లింగాద్బాహ్యం పరం నాస్తి' అని సం. అనువాదము.

నాదప్రకరణము

[1]శ్రుతులందు మూలప్రకృతియును [2]వేద-
లతెలిట్లు 'దివ్యమూలస్తంభ'మనఁగఁ,
బరమలింగంబనఁ, బరమేశుఁ డనఁగఁ,
బరమాత్మమనఁ, బరబ్రహ్మంబనంగఁ,
దగ నయ్యు మూర్తి సదాశివువలనఁ
దగు నాదిమూర్తి సదాశివుం డొప్పఁ
బరమతేజఃపుంజభాస్వత్తదీయ-
పరిచితదివ్యప్రభాపటలంబు-
పయి నొక్క శిరము విభ్రాజి[3]తాననము
నయనత్రయంబు నున్నతనాసికంబు
లంబకర్ణంబులు లసితాభరణచ-
యంబులు దీర్ఘదంష్ట్రాంశులుఁ దనరఁ
దళుకొత్తు మూర్తి సదాశివువలనఁ
దలపోయఁ గర్తృసదాశివాఖ్యంబు
నా నొప్ప సంస్థితాననచతుష్కంబు
జానొంకఁ బంచశీర్షములు దత్కళలుఁ
బ్రతి వక్త్రములు ద్రి[4]నేత్రములు దంష్ట్రావి-
తతులును జంద్రావతంసరోచులును
శూలాస్త్ర వీణామాలికా వరద-

---

౧. కృగు. ౨. వేఱ. 3. తాఁజ. ౪. నే.

పాలిత యామ్యాదిగ్భాగహస్తములు,
ఖ్యాత కపాలాహి మాతులుంగాభ-
యాతత వామభాగాంక హస్తములు,
దివ్యలేపనములు, దివ్యాంబరములు,
దివ్యాభరణములు దీప్తమై వెలుఁగఁ
గర్తృ సదాశివాఖ్యమునందు లోక
కర్తృత్వ హర్తృత్వ కారణంబగుచుఁ
గర్త సదాశివాఖ్యము లింగపీఠ
నిర్తంగాకారమై ¹నివుదుచు ²నాద-
బిందు ఘటీకృత పిండితంబగుచుఁ,
జెంపు పంచకళావిశేషత దనర
నెత్తఱి నోరుఁ డెగ్గనే 'చకిత మభి-
ధత్తే' యనుచు వేదశతులు వడంక
నిష్కళ సకళ సాన్నిధ్యైక గుణప-
రిష్కృతుఁడై చను శ్రీ సదాశివుఁడు,
నా సదాశివు సముద్యద్దివ్యదేహ-
భాసురాకార విభాతి యెట్లనినఁ—
బ్రవికాసదర్పణ ప్రతిబింబలీల
నవికల శక్రశరాసన రేఖ

---

౧. నివురు. ౨. నాద.

చర్మ మాంస రుధిర శల్యాది దేహ -
ధర్మవిహీనమై తనరు [1]సన్మూర్తి,
గుందేందుచంద్రికా గోక్షీరఫేన
సుందరామల పరిస్ఫురిత సద్వర్ణ-
భస్మ సమాలిప్త భావజదేహ
భస్మసాత్కరణ విభావసులోచ
న-బ్రహ్మ గీర్వాణ నాకేశవంది -
త-బ్రహ్మయోగి సదా పూజనీయ
సకల నిష్కళవిలసల్లీల నొప్పు
ప్రకట సద్యోజాత పశ్చిమాననము;—
గార విస్ఫార పింగళ కుంకుమ ప్ర -
కారతిలక పాండుగండస్థల ప్ర-
తీక్షణ భ్రూలతా విక్షేపయుత క-
టాక్షేక్షణోత్పలాయత చారుకర్ణ -
లసిత నీలాలకాలంకృతోద్యత్ ప్ర-
హసిత సుస్నిగ్ధ బింబాధరపూర్ణ-
సోమమండల నిజస్ఫూర్తిఁ [2]జెల్వారు
వామదే[3]వోత్తరతరవదనంబు;—

---

౧ సమ్మూ. ౨. వాగెళ. 3. దెవాంచిరి ; దేహోంబరి.

దుంగ[1]నీలాంబుద భృంగాంజ[2]నాంక
సంగతవ్యావర్త పింగేక్షణాతి-
గంభీర తారప్రకాశిత [3]దశన-
శుంభ ద్విదంష్ట్రావశోభి తాహీంద్ర-
సుమహాత్కపాల భాసురతరమహిమఁ
గొమరాజు దక్షిణాఘోరవక్త్రంబు;—
దీప్త[4]తత్ఫాలాగ్ని దివ్యతటిత్ప్ర-
తప్త కన:సముదాత్త తేజోరు-
ణాతి గంభీరస్మితాంశు దశన స-
మాతత ప్రోద్భాసి తాధ రార్ధేందు-
సంగత పింగళోత్తుంగ [5]జటాసు-
[6]రంగ భుజంగ విరాజిత సతత-
[7]వినత సిద్ధామ రావి[8]ర్భావ మహిమఁ
బొనరుఁ బూర్వాంక తత్పురుషవక్త్రంబు ;—
అంచితావ్యక్త సువ్యక్త గుణప్ర-
పంచేతరామల భరిత షట్త్రింశ-
దారూఢ సర్వ తత్త్వాతీత యోగ
చారుతరధ్యేయ శాంత పురాతి-

---

౧. నీలాంబుజ. ౨. నాభ. ౩. వదన. ౪. ఫాలాగ్ని దేదీప్యత టిత్. ౫. జటాంశు. ౬. రంగద్భు. ౭. వినుత. ౮. ర్భవ.

సూక్ష్మక వ్యాప్తి తేజోమయపరమ -
సూక్ష్మతత్త్వోత్తర సుమహదైశ్వర్య
పరిచి తాప్రతిమ ప్రభలఁ బ్రస్ఫురించు
నుపరిశగేశాన నామోర్ధ్వ వక్త్రంబు!
సంచితంబై యిట్లు సన్నుతికెక్కు-
పంచశిరంబులుఁ, బంచవక్త్రములు,
సమ్యోముఖములు సూర్యాగ్నిందు సుమహ -
నియ్యాలోచలు గల్గు నేత్రత్రయంబు,
నుసమకుటెందు సముదిత [1]దామములుఁ
బరమ శాంతోన్నత ప్రభలుఁ, బద్మాస-
నంబు, నంకుశ, పాశ, నాగ, ఘం, టాగ్ని-
సంబంధ వామ ప్రశస్త హస్తములుఁ,
బరశు, ఖ, డ్గాభయపవి, శూలలోల -
సర వర దక్షి-[2]ణో దాత్తహస్తములు
స్ఫటిక మణిద్యుతి స్ఫుటత[3]రాంతర ప్ర-
కట దశాతట సముత్కట దివ్యరుచులు,
దివ్యలేపనములు, దివ్యాంబరములు,
దివ్యాభరణములు, దివ్యచిహ్నమ్ము,
లొలయు పంచబ్రహ్మసూక్తాభినుతులుఁ,

౧. ధా. ౨. ణోత్తరహస్తములును. ౩. రాంగ.

దళుకొత్తంగ గర్భసదాశివుఁ డొప్పు;
నా సదాశివమూర్తియందు సద్వృత్తి-
భాసుర దివ్యవిభ్రాజిత మహిమ
వెలుఁగు మహేశ్వరోద్వ్రహమూర్తి;
యిట్లు ‘యఃపరస్స మహేశ్వరో’ యనఁగ
రతిఁ ‘బహ్మా త్వరకసో బ్రహ్మ’ యనంగ,
స్తుతి ‘యః స్వాహాన్వితో హరి’ యనఁగ,
దుద ‘య స్వరా* స్వరితో ఈశ’ యనఁగ,
నిడగాక ‘తేషాం మహేశ్వరో’ యనఁగ,
ంభాషించె శాఖఁ ‘వశుః’ రీశ్వ-
రో నా’ యన, ‘మహేశ్వరో వా’ యనఁగ
సుహితమహాస్తోత్ర పూర్వాంతరమున
‘న మహేశ్వరిక్కస్తో’ యనఁగ స్వాద-
‘వతులకు మహాదేవాహ్వయమ్ము
వాటిరి నీశ్వరాహ్వయామును గల్గె ?
భావింపఁగా వాసుదేవ్రాదు, బ్రహ్మ
దేవ్రాహు, మఱి సూర్య దేవ్రాహు ననియు,

* ‘పరాన్పదుళ్ళ’ అని యుండవలెను; యుండిన గణభంగము కలుగుతుంది. † ‘తమోరాశైకస్’ అని సంస్కృతానువాదము. ఈ పాదములో ‘తయోః’ అనక ‘తేషాం’ అనుటము గణములకోసము; అయినా అది ప్రాకృతసంప్రదాయవిరుద్ధము.

౧. పాఠ ‘శంభుస్వ్రపై శంకర ఈశ్వగోవా’. ౨. దేవా.

వాదప్రకరణము

శ్రీశ్వరుం డనియు, వాగీశ్వరుం డని, ది-
నేశ్వరుం డనియు, సురేశ్వరుం డనియుఁ
దలపోయ సోపపదంబు లెల్ల
గలుగు చేసియుఁ గల్గఁగాక, కేవలముఁ
గలుగు చే ప్రవేశ కలితనామముల
పొలుపున నిటుగాని పూరితనామ-
ముఖ్యనామం బగు ముదమంద దేవ-
ముఖ్య మహేశ్వరముగా నొప్పు యువ్వాలు,
దివ్య దేహజన్యముఁ బతాంగనలు,
సర్వసాక్షిత్వమ త్రినలిననాంకత్వము,
నిటలంబున బ్రతిభాసు వహ్ని నేత్రములు,
నటదగ్ని సూర్య శశాంక నేత్రములు,
స్ఫుటఫణియష్టాట సముత్కట జటాజూట-
ఘటనాకోటీర పరిచిత ప్రభలు,
ముంగిళని జ్యోత్తుంగి గంగా త-
రంగిత రంగత్తరంగ సంఘములుఁ,
చంద్రకళావతంసంబులు, మహోర-
గేంద్రకుండల సుమహోజ్జ్వలకర్ణములు,
ననమ త్రిశూల దా నాభయ డమరు-

---

౧. భూరిదాన్నామ. ౨. రాశ.

గ-సమేతమై యొప్పు కరచతుష్కంబు,
దివ్యభూషావళుల్ దివ్యాంబరములు
నవ్యయః పరమమహాత్త్వంబుఁ గలుగు
నామహేశ్వర సముద్యన్మహామూర్తి
నేమించి యెవ్వాఁడు నేర్చు వర్ణింప ?
ంలింగ తాదయ్య లీలామహాత్త్వము
నిం నెంచరాదన్న నెట్టు లెంతుని,

పంచవింశతి లీలలు

నాకులత్వముఁ బొందు నమృతాంశుఁ గాచి
యాకళఁ దాల్చుట యది యాదిలీల;
దయతోడ సతి దక్షతనయ వరించి
ప్రియుఁడై యుండుట రెండవలీల;
నొగర ద్యుతియ్య శంభుని వృషభేంద్ర
మును వాహనము నేయుట మూఁడవలీల;
గుఱితలు గజాసురుఁ గూలార్చి తొలిచి
నటనకుఁ జొచ్చుట నాల్గవలీల;
ప్రియవివాహోత్సవాభిరతి భవాని-
కయి వరియించుట యైదవలీల;
వారిశవంబును దొంటి యజుకపాలంబు

---

౧. ప్రతి.

నరిగి యరిగి తాల్చు డాఱవులీల;
హరిపుత్త్రుఁ గాము నేత్రానలశిఖల
నెరియించి మించుట యేడవులీల;
గడఁగి శ్వేతునకయి కాలుని వ్రేలి
మిడిలోనఁ జంపు డెన్మిదయవులీల:
ముక్కంటిచిమ్మన ముప్రోళ్లి నేర్చి
మిక్కుటం బగుడు దొమ్మిదియవులీల;
హరిఁ బట్టి కట్టిన యాజలంధరునిఁ
బరిమార్చి పేర్చుడు పదియవులీల;
యెన్ని 'యహం బ్రహ్మ' యన్నఁ దచ్ఛిరముఁ
గొన్నభాతి పదనొకండవు లీల;
ఖండి¹తామరదక్షు ఘనవీరభద్ర
చండశౌర్యంబు పండ్రెండవులీల;
యదిగాక శరభమై హరిని హరించి
ముదముఁ బొందుట పదుమూఁడవులీల;
యొంటిమై నర్ధనారీశ్వరత్వంబు
గలి ధరించుడు పదునాల్గవు లీల;
రసికత వెలయఁ గిరాతావతార
మొసగఁదాల్చుడు పదియేనవు లీల;

౧. తామర.

ఘనతరాంగుష్టకంకాళదేవ
మనువు దాల్చుట నవమూర్తివు లీల;
వచ్చిన చండీశునకుఁ బ్రసాదంబు
నిచ్చుడు నగుఁ బదియేడవు లీల;
జగములఁ గాల్పు విషముఁ దాల్చి సురల
మిగులఁ గాచుట నష్టాదశయవు లీల;
హరికిఁ జక్రంబుఁ జేకొల్పంగ నిచ్చు
నరయ నేకోనవింశతియవు లీల;
ఇభదైత్యు నడఁచి దానవ్యాఘ్ర నర్వాసు-
భఘ్నుగాఁ జేయు నిర్వదియవు లీల;
లలి నుమాస్కందాకారంబుఁ దనకెక్క
మొనరు జెన్నొందు నేకవింశతియవు లీల;
నయ నేకపాదావతారంబుఁ దాల్చు
క్రియ యొప్ప ద్వావింశతియవు లీల;
వన్నుగా నజ హరి బ్రహ్మాదులు గొలువ
మున్నెక్కి యిరువది మూఁడవు లీల;
మునుల శ్రీగిరి వామార్ధదేవంబు-
నను ప్రేమ జిగి నిరువదినాల్గవు లీల;
గలిత దివ్యోగ్ర లింగస్వరూపంబు

---

౧. చండే.

నలిఁబాల్పు డిరువ దేనవు లీల యదియుఁ
స్మృతిఁ 'బ్రజనన మంస్కృత' మన శ్రుతులఁ
జట్టిగొన 'జాతవేదః స్వాహ' రనఁగ
సరి 'సనం స్తున 'స్తంభం' బనంగ
సరి స్వ 'హుతవహ స్తంభం' బనంగ
వ్యాయో క్తమున 'జ్వాలః స్తంభ రూప.
'మని పిండియు మ్రొయంగ నున్న
నిరిఁ దాతార కర్ణముగా కనిన
హరికిరిచినుగర్వ మణఁగింపఁ దంచి
మనిక యిరువురి మధ్యంబునందు
నసమదన్యోగలింగాకార మెనగ
ననసంభవుఁడును ననజనాభుఁడు
గనుఁగొని యద్భుతా క్రాంతాత్ము లగుచు
నారంగ నిలింగ మావ దుంత్యాంబు
గానఁగనఁ బరి హో తర్థలనుచుఁ
ననర 'బ్రహ్మోత్పాత దివ మాను'
అన, 'వరాహో విష్ణు' రనఁగ, నాతుణము
గోవిందవేధలు గోం మరాళ
భావనఁ గనిగని పాదముల్ మకుట-
మును గానఁజాలక మ్రొక్కుచుఁ జాః

ననుపక్తి లింగాష్టకాదిసూక్తములఁ
బ్రస్తుతింపఁగ నొప్పు భవ్య దివ్య ప్ర-
శస్తోరు లింగ భాస్వన్మహిమఁ,
బురువ దేనవునిద యూ నప్రతిర్వ్య-
హర మది గీర్తింపఁ దరమె? యీ కోటి
వారికిఁ దన్మహేశ్వరమూర్తివలన
శ్రీరుద్రమూర్తి ప్రశస్తమై యొప్పు;

రుద్రాధిక్యము

శ్రుతి 'నమో భగవతే రుద్రాయ' యనఁగ,
శ్రుతి 'నమస్తే అస్తు రుద్రాయ' యనఁగ,
శ్రుతి 'నూర్ధ్వబాహవే రుద్రాయ' యనఁగ,
శ్రుతి 'నేక ఏవ రుద్రో' యన, మఱియు
శ్రుతులు 'విశ్వాధికో రుద్రో' యనంగ
శ్రుతులు 'సర్వోహ్యేష రుద్రో' యనంగ
శ్రుతులు 'మా త్వా రుద్ర! చుక్రుధ' యనఁగ
శ్రుతులు పెండియును 'గద్రుద్రా' యనంగ
మఱి 'నమస్తే రుద్ర మన్యవే' యనఁగ
మఱి 'నమో రుద్రాయ మన్యవే' యనఁగ
నుసలక మఱియుఁ 'ద న్నో రుద్ర' యనఁగ
నెనగ 'రుద్రాయ తే రసవతే' యనఁగ

కో! యని శ్రుతి 'స ఏకో రుద్ర ఉచ్య-
తే'యన, మఱియు 'రుద్రాయ నమో'య-
నంగ 'రుద్రగణానా మధిపతి'యు-
నంగ నిట్లవికలామ్నాయాభివినుతుం-
డై వెల్గు శ్రీరుద్రు నతులితమహిమ
మావశ్యం బగునె ¹ప్రమాణతం దెలుప
శర్వ ²సర్వాధీశు సకలస్వరూపు
గీర్వైభవము పేర్మిం గీర్తింపం దొడంగి
తివిరి సాధ్యులు 'నవతి న మనః కస్య
న వచ' నానెవ్వం డెన్నంగం ³జాలు జగతి

హరిహర తారతమ్యము

నట్టి శ్రీరుద్ర వామాంగంబునందు
పుట్టిన విష్ణుండు వోలునే రుద్రు?
నవిశేషనిష్కళు సకలాంగిమైన
శివుని తత్త్వప్రమాంచిత మూర్తులందు
రూపింప నేమూర్తి రూప మీవిష్ణుం?
డేపార విష్ణుని రూప మేమూర్తి?
విను 'శివరూపాయ విష్ణవే' యనంగం
జెనసి వెంసీయు 'యథా శివమయో విష్ణు'

---

1. సమాఖ్యగావింప. 2. సర్యాచీను. 3. సమర్థుండు.

రస నొక్కచందమే సయ్యోగపురుషు
జన శివవిష్ణుల కెల్ల సమమేని జగతిఁ
వాసనఁ గంధ గాకన్న, రోమమ్ము మచ్చ-
యును దక్క శనుకొనుట నొక్కచందములె.
ముక్కన్ను పక్కన్ను మొగిఁ గన్నులంద-
ఱిక్కన్న యనలాక్షవేత్రయు నొకఁడె!
హా గజవ్యాఘ్రచర్మాంబరాంకలుఁ
గరగ జితాంబరధ్రువులు నొకఁడె!
యందవహా బ్రహ్మ చ్యుతాక్షమాలికలుఁ
గందువు నమాలికాంతులు నొకఁడె!
మా యజ్ఞుషు నసితాజినొత్త-
రీయంబు నిశరోత్తరీయంబు నొకఁడె!
ఖ్యాతికి నభజ జటాజూటమిక్కు-
వికటంబుఁ గాంచూర్నిర్భరంబు నొకఁడె!
హరినేత్ర విచిత్రపాదాబ్జంబు హరుఁడు
గరమర్గి తునియిను కాలెక్క నొకఁడె!
తిగిరి కూర్మకపాల దామోదరంబు
మొగిని దామోదరంబును నొకఁడె తెగునె!

---

౧. లపామ్యంబరమేని. ౨. గిరా. ౩. యజ్ఞ. ౪. కాలుదు.

వా ద ప్ర క ర ణ ము

బహుళశిరోహారోరగ బహుభూషణాభిమణులు
మహిఁ గౌస్తుభంబను మణియును నొకండె?
కన్నిచ్చికొన్న చక్రము విష్ణువీనుఁ
గన్న కాంబున నొక్కఁడేయగునె!
శాం విశాల వక్షస్థల రక్ష-
కేళి విలోల త్రిశూలాంగ సాక్షి;
లాలాస రోచి కీలాంశువాత్ర-
కేళి విలోల త్రి...ంగ సాక్షి,
వ్యాళ దర్వీకర వ్యక్తస్న రుధిర
కేళి విలోల త్రి...ంగసాక్షి;
హరిముఖ్యదష్టావతారసునామంను
హరుఁడు హరించెఁ దా నవియొదు మహావి
భుజుఁ దోః హర నిర్ఘాతసమూలయంద
చక్రి త్రిశూలాదదివ్యాయుధములు
హరుఁడు బలంబున హరియించి తనకుఁ
గలిగించినట్టి చక్రమును సాక్షి;
క్రమఁ గానక దధిచియుఁ బ్రయోగింపఁ
దముదైన చక్రము గలే సాక్షి;
ఆ వేద్యాంత మార్యాసతిఁ బూసి

౧. హరి. ... పరుషం.

¹సన్మతమతిఁ గొన్న చక్రంబు సాక్షి;
కనుఁగొన హరుఁడు మత్స్యమూర్తియు హర్త-
యైన ²నాఁ డచ్చక్రి మున్నాఁగఁ దాఁక
సోలుపుడు హరిచరణాబ్జములయందు
సరిసెను చక్రాయుధాదులు నేఁడె!
క్రాలెడు విష్ణు శంకారాది విధిశ-
పాలాది బహుసంఘమాలికాదులకు
నిత్యత్వమునఁ జేసి బ్రహ్మాయఁ డిదియ
సత్యమన్ క్రియ హోమ శంభుండు నాఁ ప్ర-
సిద్ధిగా నొప్పుగు సర్వదేవాళి
హరి యనిత్యాంగుఁడు నగుట నేఁడుండు!
తార మందార కర్పూర శేషహార
హీర బృందారకాహార హార
గౌరి కటాక్ష చంద్ర వారిజ క్షీర-
నారి పారావార చంద్రకాంత
శారద నీరద చందన కుంద
తారాధరాధర ధవలాబ్జ కుముద
డిండీర మల్లికా షండ మరాళ
పాండుర ³పిండిత స్ఫార దేహంబు

౧. సన్మతి మతి. ౨. నైక్యమేమఁటయు. 3. మండిత; ప్ఫాయవి.

గాండదనీకాంత కాంతభుజంగ
ఘనశిలాభ్ర విపిని జీమూత
కాకాంజనాచల కద్రుల [2]తాళ
కోకిల చక్రష క్రోధకస్తూరి
ప్రమద దూర్జ్ఞాన భల్లూకచర్మ
తమనాగ్ని గిరిగుహాంగార హరిణ
ఘనఘటాకాశ వారాశిరంగ
హాలాహ[3]లాంతి నాదంబును నొకండె!
హింసగాని మునుఁగని యద్రిజాతియును
బరిపురుషుఁడు నొందు పత్నియు నొకండె!
జంతులీలోత్తేజేంద్రము సతనిమూరువుల
గతి గతాగతుఁడగు గరుడుండు నొకండె!
హరిపనందు వుట్టిన యష్టమూర్తులును
సరి మత్స్యకూర్మాది తనువులు నొకండె!
నాద[1]నింతియుఁ దానయైన రుద్రుండుఁ
బ్రహ్మదేవికుఁడు నొక్క పగిదియే? యిట్లు
దను కాంతులును నాయుధములు శౌర్యములు
వనితలుఁ బోడవులు వాహనంబులును
గళలు గుణంబులుఁ గారణంబులును

---

౧. పాప. ౨. కర్దమ. ౩. లాభ. ౪. యంత్రము.

కలిపోయ నొక్కఁడగందమె?—యుల్లంగాక,
పుట్టక యఖిలంబులఁ బుట్టించు భవ్యుఁడుఁ
బుట్టింపఁ బుట్టు ప్రభుండు నొక్కఁడె!
బ్రదుకుచు నఖిలంబుఁ బ్రదికించు శివుఁడు
బ్రదికింపఁ బ్రదుకు శ్రీపతియు నొక్కఁడె?
హాసముగా నఖిలంబు హరియించు హరుఁడు
హరియింప హాసముగ హరియుడు నొక్కఁడె!
[illegible] స్వయంభు [illegible]
[illegible]
శివుఁ [illegible] విరించి [illegible] శివుఁడు
[illegible] నొక్కఁడె!
[illegible]
[illegible] నొక్కఁ[illegible]!
[illegible]
[illegible]!
శ్రుతులను '[illegible]' నా [illegible]
ప్రతి 'జగత్ప్రభుఁ' డనఁ బ్రభువియు నొక్కఁడె!
విష్ణుని దేహంబు విష్ణుని శిరము
విష్ణుని వక్త్రంబు విష్ణు నేత్రంబు

[illegible]

విష్ణుకపాలంబు విష్ణుదంష్ట్రంబు
విష్ణుకంకాళంబు విష్ణుచర్మంబు
నటుగూడ శివునిచే హతమైన విష్ణు-
పటుతరాంగంబు లాభరణంబు లగుచు
నాశివు కరచరణాద్యంగములను
సొగసొప్ప విశ్వస్య హేతుమహత్త్వ
మమరుట ' విష్ణుమయ శ్శివ ' యనిన
పలుకుగ నెఁ జొప్పుమఁగాక, యిట్లు
కమలాక్షు శీర్షముల్ దార చూపఁగ
ప్రమథులు వేదాంతోక్తిఁ ' పశ్యామి '
యని చూపి యున్నట్టి దైక్యమన్నాఁడె
ఘన సంస్తుతించుగాక సహజ మంత్రజుఁడు
నాన్యస్తు వంశే! కూడ ' సోఽహంస్త్రాయో నాత్మ-
జ్ఞాన త్యజ స్వ చ పాపం ... ' యనఁగ
...లింపంగ ' నాషో న కశ్చి ' త్తనంగ,
...ంద ' శాంతి దు...ర్నో ' యనఁగ
ధర ' మహాపాపవతాం పుంస ' యనఁగ
వరి ' నారకాస్తే, న సంశయో ' యనఁగఁ

౧. చక్ర. ౨. గొంతిసొప్పుగ. ౩. ' యర్థాంతరం న. ౪. శివవిష్ణులై.

పరఁగ శ్రుతి 'నకారాం ప్రాప్నోతి' యనఁగ
వరుసఁ 'బాపేభ్యాక్ భవతి' యన, మఱియు
నరి శివునకు విష్ణునకు నభేదంబుఁ
బలుకు నజ్ఞానియుఁ ద్రిశూలండు గాన
¹హరిహరాభేద్యుఁడే యని పల్కుమాట
పెరవట శివరూపు విష్ణురూపనుట
వ్యక్త మనోజ్ఞస్య విస్పష్టంబు, విన న-
జస్టంబు, నరకనిమ్మిష్టంబు, నతిని-
షిద్ధంబుఁ, గావునఁ జెన్నలి² ప్రశ్న
నిష్ఠుర వినఁగూడు నే! యన్యఁగాక,-
శివు నసాధారణాంచిత మహామహిమఁ
దవిలి ప్రస్తుతించు వాదప్రౌఢి హెచ్చుఁ
దర్పించుచో నప్పుడైవంబుఁ గొంకఁ
జేరొప్పనవంపెఁ, దాఁ జేరొప్పనెంత్తె
వాయంగఁ 'బ్రమథేశ్వరాయ నమో న-
మో' యని, 'భృంగీశ్వరాయ నమో న-
మో'యని, 'నందినాథాయ నమో న-
మో' యని, 'బసవేశ్వరాయ నమో న-
మో'యని, వెండి 'శివాయ నమో న-

౧. హరియును హరుఁడును నైక్యంబయనుట. ౨. నిషేధించు.

మో'యని శ్రీగురుమూర్తిఁ దలంపఁ-
గా విహితం బట్లుగావున నన్య-
ద్వైతవాదము [1]ల ప్రశస్తంబు, లుడుగు;—
మద్ద్వ్యమైన వాహనము లుండఁగ
నెద్దునెక్కినవిధం బేమియంటేని
భవుఁ డీశ్వరుండు శ్రీ పార్వతీశ్వరుఁడు
శివుఁ డాది సృష్టి సృజించు నత్తఁడని
రూపింప నస్థూల రూపంబు రోమ-
కూపంబుల నణువు లేపారినట్లు
దలపోయ మునుసూక్ష్మ తత్త్వాబ్ధిలోన
మొలచు తద్బుద్బుదంబుల భావమునను
చెంగి కాలాగ్ని [2]రౌద్రాంగాగ్నిశిఖల
సంగతంబగు విస్ఫులింగంబు లట్టుఁ-
లుండు మామేన బ్రహ్మాండసంఘములు
వెండి యెవ్వం డోపు వేఱ నన్ దాల్ప
ననుచు వేఱొకరూపమై యీశ్వరుండు
దనుదాన ధరియింపఁ దలఁచి [3]సన్మతిని
బూనర ద్వితీయ శంభుం డనుపేరఁ
దనరారు ధర్మావతారరూపమున

---

౧. లు న ప్రత్యస్తముదుకు. ౨. రుద్రా. ౩. సన్మ.

వేదవేద్యుండగు వృషభేంద్రమూర్తి
యాదేవదేవు వాహనమయ్యె నంత;
యోజింప నల్పుండె యుక్తినల్లభుఁడు?
నందీశ్వరుండు ద్వితీయశంభుండు
నెన్నంగ సంసారియే? వృషాధీశుఁ
డున్నతి నెక్కు నయోనిసంభవుఁడు
వికసింపఁ బశురూపమే నందనాథుఁ
డెత్తి పుట్టఁడుఁ జతుర్భుజావతారుండు,
లోకప్రసిద్ధుఁడే గోకులాధిపుఁడు
లోకపావనుఁడుఁ ద్రిలోకవంద్యుండు,
గర్గనో ప్రమథ ప్రగఖ్యుండు, సకల-
ధర్మస్వరూపుఁ డుదాత్తయశుఁడు;
గావున నిట్లాదిగణనాయకుండు
దా వాహనంబుగాఁ దగఁడె? వెండియును,
నతి దుర్మదముపెంట నైరావతంబు
క్షితి గన్నదమునంట శివునివాహనము;
ననలునివాహనం బజనికిఁ బసువు
వినుతింపఁ బశుపతి వృషభనాయకుఁడు;
నరుదగు జముపోతు యమలోకవర్తి

---

౧. శేషిణ్ణు.

సిరకీర్తి వృషభుండు శివలోకవర్తి ;
నరరూపధరుఁడు దా నిర్వృతివాహనము
నరసురవంద్యుండు నందినాథుండు ;
జడపాశసంబంధి జలనాథు వాజి
జడపాశరహితుఁ డీశ్వరుని వాహనము ;
సంతతచరగతి శ్వసనుని యిట్టి
యంగజాంతకుని వాహనము విద్గగణి ;
యుక్తరాశావర్తి విష్ణుహయము
నుత్తమసంతుష్టుఁ డుక్షవల్లభుఁడు ;
నేల వేయును జెప్ప నెఱ్ఱానునంద
నేలిననంది మాహాలాక్షునంది ;
జలజాను విహంస నను జ్ఞానహంస
వెలయు పరమహంస వృష రాజహంస ;
ధరణిఁ జెంతయుఁ గూడ ధరియించునట్టి
ధరణీధరుని నగధరుని శ్రీధరుని
ధరియించి వచ్చుచుఁ దన్నందికేశు
వరమహోచ్ఛ్వాస నిశ్వాసోపహతుల
వఱలు 'నుచ్ఛ్వాస నిశ్వాసనిశ్సై' రనఁగ
నఖిలపురాణాగమసూక్తులు మ్రోయఁ
బోరిఁబోరి వచ్చుచుఁ బోవుచునుండు

గరువెందు గైలాసకందరంబునను
నటుగాన పక్షివాహనుఁ డక్కు పక్షి
స్ఫుటకీర్తియగు నుక్షపుంగవు సరియె?
వాక్రువ్వ నేఁటికి వాహనావళుల
నేక్రియ హరిముఖ్యు లెనయుఁగా రనిన
శ్రుతి 'న ప్రదోషే హరిం పశ్య' యనఁగ
జతి 'ద్వాస్సశాబ్దా వృషభయో' యనఁగ
నతి సుకృతక్షయం బగునట్లుగాఁ
స్మృతియుట్లు నట్లు కశ్చిత్పురాణమున
నాడఁ 'బశ్యేద్ధరి మాదరా'త్తైనఁ బ్ర-
యోదశి హరిఁ జూడఁ గాదని చెప్పె;
సరిఁ 'బ్రదోషేషు వృషస్య' నాఁ గర్మ-
విరహితంబగు నంది వృషణ సంస్పర్శ
స్మృతి 'నంద మా త్రిశ్య తిష్ఠంతి' యనఁగఁ
౧స్మృతి 'వృషణాం తస్య స్పృష్ట్వా' యనంగఁ
ధరమీఁదఁ గల్గు తీర్థంబు లన్నియును
విరచించు వృషభేంద్రు వృషణంబులందు
యొగి నాశ్రయించి మున్నుండుఁ దా మనిన
జగముల నందికేశ్వరుఁడు న్యాల్పుండె?

---

౧ స్మృతి "వృషస్య వృషణం.

వాదప్రకరణము

ధృతి "యత్ర వా దృశ్యతే లింగ" మనఁగఁ
దతి 'సర్వతీర్థాని తత్ర వై' యనఁగ
సంగతంబుగఁ 'దీర్థసమితో వసంతి
లింగమూలే తు' నా లింగంబునందు
నుండుఁ దా నట్లు మహోక్షవల్లభుని
యండంబులం దుండు, నది యట్లుఁగాక,
హరిఁ జూడఁగాఁ బాప మగునటే, పాప-
విరహితుం డగునటే విశ్వేశునంది
వృషణ సంస్పర్శన ?-వేయేమి పొగడ
వృషభేశుమహిమ దా వెండియు శ్రుతులు
దూషక ! వినుము "మా దుష్పతిర్ వృషభ
మా సహాంతి"యనుచు మహి మ్రోయుచుండుఁ
గాన సాక్షాద్రుద్రు (శ్రీ) నందికేశుఁ
గానక పశువని గణుతింప నగునె ?
వరకీర్తియగు నందివాహనత్వంబు
హరునకు నిందయే ? యట్లునుఁగాక,

గరళధారణము

గరళ మేఁటికిఁ దాల్చెఁ గరకంఠుఁ డనిన-
శరనిధిమథనావసరమునఁ బేర్చి
హరివిరించిప్రముఖాఖిలసురని-

కరము దానవసముత్కర మోడి పఱవ
నంతముల్ మునుమిడి యాహూతిఁ గొనుచు
మఱచుచువచ్చు నుద్దండంపువిషము,
మును రుద్రనేత్రాగ్ని కెనయైన విషము,
నను యుగాంతాదిత్యసమమైన విషము,
గాలానలప్రభఁ గపచన్న విషము,
గాలకూటము నాఁగఁ గపచన్న విషము,
నలిఁ 'కృష్ణః కృష్ణో జనార్దనో' యనఁగ
జంజాక్షి నల్లిగాఁ జలిపిన విషము,
నలువగడ్డము మీసములుఁ గమరంగ
నిల విస్ఫులింగంబు లెగసెడు విషము,
నంరి జగద్రక్షణార్థమై దేవ-
తలప్రాణములు గావఁ దలఁచి శంకరుఁడు
గరళంబుఁ దాల్చి శ్రీకంఠుం డనంగ
ధరణిలో నిదియు నింద్యమె? యట్లుఁగాక,

నగ్నత్వము

నగ్నత్వమును ఫణినాథుఁ దాల్చుటయు
నగ్నిఁ జేనిడుటయు నద యెట్టులనిన,-
నలువసుతుండు సనత్కుమారుండు
మలయుచు నద్వైతమతములు వన్ని

వాదప్రకరణము

మునులు దారునుగూడ మును దేవదారు
వనమునఁ దార యీశ్వరులము గాని
యీశుండు వేఱ లేఁ డిదమిథ్య మనుచుఁ
బాశుపతవ్రతపద్ధతిఁ దుడిచి
తమ బుద్ధియోగశాస్త్రంబులఁ బన్ని
భ్రమఁ బొంది వేదవిరహితులై సడవ
ఖ్యాతిగా వికృతవిటాకృతిఁ దాల్చి
యేతేర మునిపత్ను లీక్ష్యగఁ జూచి
కనుకలి నింద్రియస్ఖలనంబుగాఁగఁ
గనుఁగవ గామాంధకారంబు నొందఁ
బరమపతివ్రతాభావముల్ దక్కి
పాను వెనువెంటన యరుగుచునుండ
మునులంకు నస్త్రాస్త్రముల శక్తి దొఱఁగఁ
జనుదెంచువాఁ డెవ్వఁ డని యాగ్రహించి
వారక మఱి పాలుశవాహాది మంత్ర-
భూరిక్రియల నాభిచారంబు వేల్చి
పడసి యుగ్రత్రిశూలంబుఁ బైఁ బఱప
మృడుఁ డాయపస్మారమును బదఁ ద్రొక్కి,
మఱియును సర్వంబు మంత్రించి పనుపఁ
గఱకంఠుఁ డది హస్తకటకంబుఁ జేయ,

నంత నయ్యగ్నిన వారుమీఁదఁ బసుపఁ
జింతింప కలుగుగాఁ జేత ధరింప,
మఱియును బెక్కు దుర్మంత్రముల్ నన్న
నతిముఱి లెక్క సేయక [1]వారుఁ డేఁగి,
తనుఁ గని మ్రొక్కని వనజజుకొడుకుఁ
గనుఁగొని యుగ్రంబుగా శపియింప,
వడవడ వడఁకుచు వచ్చి యమ్మునులు
పుడమి సర్వాంగముల్ వొందఁగ మ్రొక్కి
'యద్వైతమతుల మహంకారయుతుల
మద్వితీయాది [2]సూత్రార్థవాదకుల
మజ్ఞానులము సహస్రాపరాధులము
దక్షేతరులము మా తప్పులు సైఁచి
కావనే యయ్య! శంకర! సదానంద!
దేవదేవేశ్వర! దివ్యలింగాంగ!
తముఁ బొంద మోహశాస్త్రంబు లెవ్వరిని
భ్రమితులఁ జేయవు భక్తవత్సలుఁడ!
యా చతుర్ముఖుఁడు వేదాత్మకుఁ డయ్యు
నేచి మీ మహిమము న్నెఱుఁగక చెడఁడె?

౧. వచ్చివారుఁడు. ౨. సూత్ర.

యతని పుత్త్రుం డిస్వ డద్వైతవృత్తి
మతి నినుఁ గానక మడిసెను దేవ!
వ్యాసుండు విద్యామదాటోపఫలముఁ
జేసెఁ గాఁడె యయ్య! విశ్వేశ!
దక్షప్రజాపతి దలఁ గోలుపడఁడె
యక్షయ! ప్రథమభాగార్హు నిన్ విడిచి?
కాన మేమును దపోగర్వంబు పేర్మిఁ
గానక యద్వైతకర్మంబు లూఁది
చెడితిమి, గరుణ రక్షింపవే' యనుచుఁ
దొడిఁదొడి వేదసూక్తులఁ బ్రస్తుతింప,
విటవేషధరుండు వికృతవేషుండు
స్ఫుట దిగంబర మహోద్భుతవర్తనుండు
దేవుండు గారుణ్యదృగ్విలోచన సు-
ధావార్ధి నోలార్చి తన లింగమూర్తి
ననయంబు నజ్జలయం దిడి కొల్వఁ
డనుచుఁ బ్రసాదించి యద్వైత మణఁచి
ధృతిఁ బశు పాశ పతి జ్ఞానయోగ-
మత ముపదేశింప మఱియును మ్రొక్కి
యనయంబుఁ 'ద్వచ్ఛేఫసోఽపి మాహాత్మ్య'
మనియుఁ దదీయ సూక్తాపరార్థమున

నిల '*యువాం ద్రష్టుం న హి క్షమా'వనఁ బ్ర-
బలి 'సూరయో యత్ర ప్రపశ్యంతి' యనఁగఁ
గ్రాలి 'తద్విష్ణోః పరమ'మన, నట్ల
పోలుగా 'సర్వస్య పూజార్హ ముత్త-
మాంగం' బనంగ వ్యాసాష్టకంబునను
బూని 'సంపూజ్యతే లింగం పరం హ-
రస్య' యనఁగ 'నమో హాస్య జగన్న-
మస్య'యన్ శివలింగమహిమ వేదములఁ
గనుఁగొన శ్రీస్కాంద కాశీఖండ-
మునను వ్యాసాష్టకంబున నట్ల మ్రోయుఁ
గావున ధర్మార్థకామమోక్షములు
కావిరహస్థాన మతులు స్వకీయ-
లింగార్చనము గాన లీల లింగ-
మంగళార్చనఁ జేసి మనుదు మేమనుచు
నా పరమేశుచే నతులు లింగార్చ-
నోపదేశము మునియూథంబు వడసి
నలి దేవదారువనమున లింగార్చ-
నలు సేయఁ దొడఁగిరి నాఁడాదిగాఁగ

* 'ఆవాం' అని సంస్కృతానువాదము. గాను కుదరక 'యువాం' అని మార్పు పొందినది.

వాదప్రకరణము

నాయుధంబయ్యె నాయగ్ని యీశ్వరున
కాయెడ భూషణంబయ్యె సర్పములు
నగ్నత శివునకు నైజమే? మునుల
భగ్నవ్రతులఁ జేయఁ బాటిల్లెఁగాక;
కావున నగ్నముఖ్యప్రకారంబు
లేవెంట నింకయే యిల? సల్లుఁగాక,

దక్షాధ్వర ధ్వంసము

దక్షునిచేయు నధ్వర మేం చెఱచెఁ
బ్రత్యక్షుం డనియు దేని, దక్షుండు గర్వి
యజ్ఞంబు సేయుచు నమ్మునీంద్రులను
నజ్ఞానులను మహేంద్రాది దేవతల
నందఱఁ గూఁతుల నల్లుం బ్రబాధు-
సందోహములను భాషాముఖ్యసతుల
నేగంబ రప్పించి విభవంబు దనర
యాగదీక్షకుఁ జొచ్చు నవసరంబునను
దక్షాగ్రతనయ ఫాలాక్షుని దేవి
యాక్షణంబునన యుద్యత్కోపబాధ
వనజాక్షముఖ్యదేవతలను మునుల
ననుఁగులఁ గూఁతుల నల్లుంబ్రెఁ గూడ
రప్పించి యధ్వరరాజు నీశ్వరుని

రప్పింపవేల నీక్రతువున కనుడు,
నున్న యల్లురభాతి నుగ్రుండు దన్ను
మన్నింపఁడని మదోన్మాది దక్షుండు
దామున్న యీశ్వరు తత్త్వం బెఱుఁగక
నిమామఁగదా యను మందెమేలమున
విపరీతచరితుండు విధినిషేధాత్ముఁ
డపవిత్రుఁ డస్థిచర్మాంబరధరుఁడు
నాగకుండలుఁడు పినాకహస్తుండు
యాగయోగ్యుండుగాఁ డని ధిక్కరింప,
హరనింద సేయఁ జొచ్చునంతలోపలను
స్ఫురిత కోపాటోపపూర్ణాత్మ యగుచు
జగదంబ గాత్రసంజనిత కోపాగ్ని
భగ భగ ధగలు నభోగతి నెగయఁ
దన కోపశిఖఁ దాన దరికొని కాలె
వనజాక్ష ముఖ్యులు వడి వడి వడఁక;
హరిని ద విష్ణు ద్రోహంబు వెంటఁ
దరియింప రా దను తలఁపునఁగాక
సురలఁ దంష్ట్రిని జావఁ జూపఁ జాలకయు

---

౧. దాకీఁగా కవక; దాపిగాఁగవక, ౨. మాన. ౩. ధుగులవ
కోరవ నెగయు. ౪. బొండు. ౫. ధరి.

గిరిజ భస్మంబయ్యె హర హరా యనుచు,
నంత గౌతమ దధీచ్యాది మునీంద్రు
లెంతయు నరిగి శివేతర క్రతువుఁ
జూడంగరాదు, ౧దక్షుండు శివద్రోహి-
తోడ సంభాషింపఁ గూడ, దెట్లనిన—
మనలి 'నమో రుద్ర మన్యవే' యనుచు
ననలార ఋగ్వేదమట్లును మ్రోయ,
మఱి 'నమో రుద్రాయ మన్యవే' యనుచుఁ
దఱి యజుర్వేదంబుఁ దా ౨మ్రోయునట్లు
'ధీయతే రుద్రాయ తే ర*నతే న-
మో' యని యా సామమును మ్రోయునట్లు
మొనసి 'రుద్రాయ నమో అస్తు' అనుచుఁ
బూనర నథర్వణంబును మ్రోయునట్లు
[illegible]కు నియుత వేదములు
మున్ను [illegible] సూక్తములు గల వెట్లు
[illegible] 'యస్మై నమ స్తచ్ఛిరో' యనఁగ
శ్రవము 'తస్మై నమో భవతే' యనంగ
మ్రుక్కుచుఁ గపర్ది మోక్ష సౌఖ్యముల

---

౧. దక్షుని ౨. మ్రోక్కు. *'భవవతే' అని మూలము; గణ
మణోనము మార్పు.

యిక్కయు ముక్కంటి యొక్కండె కాఁడె ?
యూరక్ష్మతో ... 'జ్యోరో... శమివ
[1]ధారమ్మొ ... గనుఁ దగు కిరీటంబు
నిం వచ్చు నే ఫణిభూషణఁ జోరులకుఁ
దంపోయు మకుటవన్నులకుఁ దక్క ?
రతిఁ 'బరాత్పరతరో బ్రహ్మా' యనంగ
[2]స్తుతి 'యత్పరాత్పరతో' హరి ... నఁగఁ
వ్రాద 'యత్పరా...త్పర ... వ' యనఁగ
వదగొను నుపనిష ద్వాక్యముల్ సినఁ ?
కొంకులేక 'శివ ఏకో ధ్యేయః' యనఁగ
నంకించి యుంద 'ఏకం కో' యనఁగ
నన్యసురార్చ్యవం బన్యమే ? 'ఈశా-
నః సర్వవిద్యానాం' [3]నుచున్నట్లుగాక,
యార్ష్వరపతి శ్రుతులందు 'గాజాన-
మధ్యేస్య' యనంగ నాహాస్య మంర
విహితోక్తి 'రుద్రం హవామహే' యనంగ
'సహామహేశపలాశసంకా...' యనఁగ
నమరంగ 'సిద మస్తు హావ్యం' బనంగ

౧. ధారయితుమనంగ ౨. శ్రుతి 'యత్పరా' యని సూచించు
వారిని. ౩. యఖిల.

రమణ 'యజ్ఞేశ్వర స్త్వమసి' నాఁచాలు-
నే? వాం? నేమేం? 'యజ్ఞేశ్వరో హవ్య-
కవ్య నమస్త భోక్తవ్య మాత్మా' యను-
నంగ మెఱంగి యెఱుంగక పలుక
నాంగంబులుగనె యజ్ఞాది కర్మములు?
నంబరుచుఁ 'ప్రథమభాగాహ్వా' యనఁగఁ
గలఁడే ప్రథమభాగకర్త యెక్కడుండు?
పూజ్యులుండంగ నపూజ్యులఁ బెందఁ
బూజలమే క్రతువు దుష్క్రక్రగా ననుచు
నాడె క్రతువున నాచరింపు
నేదమునకు శక్తి లేదు విష్ణ్వాది-
సురలకు మునులకుఁ బరిభవంబుగను
వర మంత్రములు ఫలావాప్తులు దక్కఁ
బాపంబులై, భక్తిబాహ్యులై, యితర
సేవాభ్యులై, ముక్తివిముఖులై, ధర్మ-
విపరీతచరితులై, ద్విజులు భ్రష్టులగను
నపెయించి యమ్మునుల్ జన్నంబు వెడల
నింత వృత్తాంతంబు నెఱిఁగి యాక్షణము
యంతకాంతకుఁడు గోపాక్రాంతుఁ డగుచు

౧. పాల. నేవ్యజః నీవ్యాజ. ౨. పాల. ౩. వ్య.

వీరావతారుని వీరభద్రేశుఁ
గ్రూర నృసింహ విదారణుఁ బనుప
శ్రీ వీరభద్ర గణావలి గొలువ
శ్రీ వీరభద్రుఁ డక్షీయుఁ జేతేరఁ
ద్వారిత దక్షాధ్వర ధ్వంసనోద్యుక్త
పరిచిత క్రోధ విస్ఫురితాభజా-
నిటల నేత్రానలోత్కట చటులాగ్ని-
కణము పరిస్ఫుటోద్భట విస్ఫులింగ
పటుపాతమునను నొక్కట జన్నపుం
జటులు గూడ దరికొన నార్చి భూతములు
దడయక యచట హోతల దర్త్రాస్సుఁ
దొడరి యూపంబులతోడ బంధించి,
యత్యుగ్రహామున నాహవనీయ గార్హ-
పత్య దక్షిణా నామ పరిమితాగ్నులను
నావృతంబైన సాంగాశ్వంబులగంగ-
లో వైచి యుల్లసల్లీలలు సేయ
మలయుచు భద్రరోమజ గణపతులుఁ
గలయ హోమద్రవ్యములు వీటిఁబుచ్చఁ
దలర సాధులను సదస్యుల మునుల

---
౧. గా౧౫. ౨. పా.

నెలుకల నడఁచిన పొలుపున నడప
నిలఁ గులస్త్రీల జారులు [౧]సెచ్చినట్లు
నలినుబ్బి దేవాంగనా సహస్రములఁ
దక్షిఁ దక్షి భూతభేతాళురు సెరుప
నక్షిముక్షి వీరభద్రాధీశుఁ డంతఁ
బశు పాలకుండుఁ బైపైఁ దల్లడిల్లఁ
బశువులఁ ద్రోలినభంగి దేవతలఁ
బాదఁగొని పఱచుచు నదిరి నాసికము
మొదల స్వాహాంగన ముక్కుఁ డాచన్నఁ
గృతి 'నాసికోర్ధ్వోష్ఠ కృంతనం' బనఁగ
నతికోపియై సరస్వతి ముక్కుఁగోసె;
యజ్ఞరక్షకుఁడగు యజ్ఞుని శిరము
'యజ్ఞస్య శిర'ము నా నటు వెగనేసె;
నలిరేఁగి 'దంతవినాశనో' యనఁగ
బలువిడిఁ బూషుని పండ్లువోఁ బొడిచెఁ;
[3]గృతుల 'వహ్నేర్హస్తగత' యనఁ గోసె
హుతవహు జిహ్వాలు నురుబాహుయుగముఁ;
బొడిచె భగునికన్ను పుడమి నల్లంతఁ
బడ 'భగనేత్ర నిపాతకో' యనఁగ,

---

౧. కేప్పి. ౨. గొల్పి. 3 ప్ర.

సోము 'నంగుష్ఠమైన సోమాంగ' యనఁగ
భూమిపైఁ బడవైచి ప్రామెఁ బాదమున
నఱిముఱి జగదాడయగు విష్ణుశిరము
నెఱ్ 'దదా హాహావనీయకే' యనఁగ
నాహవనీయాగ్ని నటు వడఁజేసె,
మాహాత్మ్యమలరార; మఱి యట్లుఁగాక
హరి యమేంద్రాది దేవాంగము ల్గాడ
ధరఁ [1]జెక్కుడెఁ గనంగఁ 'దక్షకో' యనఁగఁ,
ద్ర్యక్షు నిందించిన యతిపాపి యనుచు
దక్షప్రజాపతి తల వెగనేసె,
నుద్రేకమతి వీరభద్రేశుఁ డిట్లు
విద్రుతంబుగఁ జేసె విని సేయు క్రతువు
నాతండు సేసిన యజ్ఞఫలమున
కాతని శుద్ధికి నాభిచారంబు
ప్రాపించె; శివభక్తిబాహ్యులై చేయు
నాహవ నట్టిక్రియలు సాంగమగునె?
ధరణీశుఁ[3] డేలెడు ధరణిలో నొక్క
నరుఁడు గర్వించి యన్యాయంబు సేయఁ
బఱచుట దోసమే? భవుఁడు దాసులను

౧. జెక్కిడి; జక్కడించి యంగతతు. ౨. కపూవ. ౩. డేలేఁడు.

వాదప్రకరణము

బఱచుట దోసమే భక్తిమాలినను?
హరి విరించ్యాదులు నటు దక్షుఁగూడి
పరిభవంబులఁ బొందఁ బ్రాప్త మెట్లనిన
నినుమునంగతిఁ జేసి యిలఁ బావకుండు
వనుగొని మర్దింపఁబడుఁగాన హరుఁడు
దక్షుని సురలను దండించు శివున
కీక్షితి నిందయే? యిల నట్లుఁగాక
చూడఁ దాఁజేసిన యఖిలాండకోట్ల
నాదరింపక చంపఁదగునె యంటేనిఁ,
పశుపతిచేఁ గట్టఁబడిన జీవములు
పశుపతిచే ముక్తిఁ బడయంగలేక
ధర యెల్ల ధూళిగాఁ దగిలింప నెగయు
పరమాణువుల యన్ని భవములఁ బొదొడర
ద్రాగిన మాతృకాస్తన్యముల్ సప్త-
సాగరోదకము లసంఖ్యముల్ గడవ
నరుదగు [3] సృష్టికణానీకసంఖ్యఁ
బరగు మరణములు ప్రాప్తముల్ గాఁగ
యుగకోట్ల నవికలయోగజన్మముల
కగపడి దుఃఖంబు లందుచు నాత్మఁ

౧. దగులంగ. ౨. దవర. ౩. దుష్టగ.

గుందుచుఁ, దలఁపులఁ గందుచు, [1]నాత్మ
వందురుచున్న జీవంబులఁ జూచి,
'కట కటా! [2]భవవిపద్గతిఁ బాయలేక,
పటుతరంబగు ముక్తిఁ బడయంగలేక,
కడిఁదిదుఃఖంబుఁ బొందెడిఁగదే' యనుచు
మృడుఁడు జీవావలిమెడ [3]దయ వుట్టి
వరదుఁడు సర్వజీవదయాపరుండుఁ
గరుణాకరుండును గాన జీవులకు
విరచించె లయము; నివృత్తి [4]యొట్లనిన,

ప్రలయకేళి

హరుఁడు ప్రలయకేళి కభిముఖుం డగుటఁ
బ్రమథులు రుద్రులుఁ బరగు భూతములు
సమసుస్థితివేళ కుత్సవమంది హరుని
ఫాల విశాలకరాల [5]నేత్రాగ్ని
కీలావలీ స్ఫురత్కాలాగ్ని [6]రమ్య
నిది జగద్విప్లవహేతువై తనర
నదియ తా సుఖహేతువగుఁ బ్రమథులకుఁ,
గుమ్మరి దగఁ దరికొల్పిన చిచ్చు

1. మతుల. 2. భవదీయగతి. 3. కృప. 4. కొ. 5. నేత్రో
6. సర్వ.

గ్రమ్మఱఁ గడవ లావమ్ములఁ గాల్చు-
విధమున బ్రహ్మాండ వివిధభాండంబు
లధిగత ప్రలయ కాలాగ్నిచేఁ గాలఁ
జేకొని ప్రలయాగ్ని శిఖలచే నఖిల-
లోకము ల్గాలు, నాలోకాగ్నిలోన
నా మహాప్రమథగణావలి వేర్చి
కౌముదిలో నాడుగతి నాడునంత
జలనిధి[1] ద్వీపాంత సహిత ధరిత్రి
వడి మీఁది [2]కెగురంగవైచి యార్చుచును
మీఁది లోకములతో మించు నాకసము
రా దివ్యుఁ గ్రిందికిఁ బ్రమథేంద్రుఁ డొకఁడు,
బడబాగ్ని నుదుట బొట్టిడుకొని యాడుఁ
బెడసోలుచును గణవిభుఁ డొక్కరుండు;
సకల వారాసుల జలములు ద్రావి
యొక గణనాయకుం [3]డోర్చి నిద్రించు;
సకలగ్రహాదితారకసమూహంబు
నొక గణనాయకుం డొగిఁ బాఱ[4]నూఁకు,
నేచి యాద్వీపంబు లేడు సక్రములు
వైచినగతిఁ ద్రెళ్లవైచు నొక్కయ్య,

---

౧. ద్వీపాద్రి. ౨. కెగయంగ. ౩. డోపఁ ద్రేవ్వు. ౪. నూఁదు.

యలరి యమేంద్రవాహన దంతశృంగ-
ములు దాళములువైచు మున్నొక్కగణము,
నల్క మృత్యువుఁ గోలలటు వెర్కి త్రిప్పి
నుల్కముల్ ద్రిప్పన శ్లోక గణేంద్రుండు,
నక్కరువలి యుష్ట్ర నబ్ధిశు చోఁటి
దిక్కరులను దివి త్రేన్పు నొక్కయ్య,
ధర హిమమేరుమందరముఖ్య గిరుల
వరగణంబులు సూదువట్టు లాడుచుండ,
సురగిరిముఖ్యాద్రి సుఖకేలి నలిపి
యురువడిఁ బొడిసేసి సూడు నొక్కయ్య,
పొదలి యష్టభుజంగముల వ్రేళ్లఁ దాల్చు
నొదవ ముద్రికలుగా నొకగణాధిపుండు,
ఆదివరాహంబు సరఁచి యాదంష్ట్ర
లాదట ధరియించి యాడు నొక్కయ్య
సరి నాదికూర్మపృష్ఠము గాడి పొడిచి
యురగేంద్రునిడి త్రిప్పుచుండు నొక్కయ్య,
నరసింహు జడయుఁ గేసరముఁ గంఠంబు
గిరిజపీఠంబుగాఁ బరపు నొక్కయ్య,
గరుడనిపక్షముల్ శిరమునఁ దాల్చు
నురుమకుటాకృతి నొకగణాధిపుండు,

వాదప్రకరణము

హిమకర రవిమండలము లక్షణముల
క్రమమున నిడి యాడు గణనాథుఁ డొకఁడు,
నుఱుముగా బ్రహ్మాండ మఱచేతఁ బట్టి
పఱియలుగా వ్రేయుఁ బ్రమథేంద్రుఁ డొక్కఁడు,
దెసఁ ద్రివిక్రముని కోలెమ్ము నాదముగ
గొడుగుగా నజుపుఱ్ఱఁ గూర్చు నొక్కరుండు,
నిండఁగ నఖిల నజాండముల్ దాల్చి
నండాభరణుఁడన నలరు నొక్కరుండు,
గుర్వుగాఁ గరములఁ గులగిరుల్ దాల్పుఁ
బర్వతాభరణుఁ డన్ బ్రమథేంద్రుఁ డొకఁడు,
భూరి ప్రళయవేళ మేరువు నడఁచు
మేరుపాతనుఁడను ప్రమథగణం బొకఁడు,
చరణముల్ కరములు పురికొల్పి తాల్చు
హరివేషం శవంబు లఖిల నొక్కయ్యె,
యూరూఢిగాఁ బ్రమథాధిపు లిట్లు
వారక సర్వసంహారంబు సేయ
నోగి దేవ దానవాది గణంబు లడఁగి
గగన మెల్లఁ బ్రమథగణమయం బగును,
నా కమలజ హరీంద్రాది దేవతల
లోకములుఁ బ్రమథలోకంబు లగును,

---

౧. లయ్యె.

ప్రమథాధిపతు లిట్లు బ్రహ్మాండకోట్ల
సమనుప్తిఁ బొందించి సంతసంబునను
వడిఁ బాడవగుచు నప్పాడ యుడ్గి గుజ్జు
బాడవుగ వలముగఁ గడు సన్నమగుచు,
నాడుచుఁ బాడుచు నానందలీలఁ
గ్రీడించు ప్రమథులు క్రీడ లెట్లనిన,-
లంబోష్ఠ లంబాక్ష లంబనాసికులు,
లంబజిహ్వాలు బహు లంబకంధరులు,
నజ గజ హయ వరాహ వ్యాఘ్రకర్ణ,
లజ గజ హయ వరాహ వ్యాఘ్రముఖులు,
శరభ సారంగ మార్జాల గో మహిష-
శరరిపు కరి పురోగమ బహు ముఖులు,
బహువక్త్ర బహునేత్ర బహుకర్ణ వర్ణ-
బహుపాద బహుజాను బహుబాహుయుతులు
బాహూరుముఖ ముఖ[1] బాహూరుతనులు,
బాహుజఠరజాను పాదోరుముఖులు,
ద్విముఖ చతుర్ముఖ త్రిముఖ షణ్ముఖులు,
సముఖ పంచముఖ సహస్రాదిముఖులు,
వెండియు విశ్రుత వివిధరూపధరులు,

౧. బహు బాహు.

వెండియుఁ జారు వివిధరూపధరులుఁ,
బూని శ్రుతుల్ 'స్మర్యతే న చ దృశ్య-
తే' నాఁగ నిట్లు గీర్తింప వెండియును
నవు 'నసంఖ్యాతా స్సహస్రాణి' యనఁగ
భువి 'నేవమేవ త న్నిబోధత' యనఁగ
'నణుశ్చ మహాశ్చ' యనఁగ [1]శ్రీ రుద్ర-
గణములు వర్ణింపఁగారాని దథ్య-
మైనను శివపురాణాగమోక్తముగ
నానేర్చు భంగి వర్ణన సేసినాఁడఁ,
[2]ప్రోడిగఁ బ్రమథగణాడంబరంబు
వేడుకఁ జదివిన విన్న వ్రాసినను
దొరఁకొను శుభములు దురితంబు లడఁగుఁ
జిరభుక్తి ముక్తులు సిద్ధించునట్లు,
యమిత [3]ప్రమథులచే నలరుచు నెలమి
సమసుప్తిఁ బొందించు జగము లీశ్వరుఁడు;
దివిరి యుత్పత్తి స్థితి లయ కారణుఁడు
శివుఁడు వుట్టించు రక్షించు నడంచుఁ;
బుట్టించునప్పు డేపుణ్యా మీశునకుఁ?
బట్టి శిక్షింప నేపాప మీశునకు?

౧. సా ప్రమథ. ౨. ప్రమథ. 3. ప్రతాప్రతా ప్రమథులచేత.

జలముల నస్యాది జంతువు లొప్పాదలు
జలముల నస్వాద జంతువు ల్మడియు,
నిలఁ దజ్జలంబుల కింతన చేసి
ఫలియించు నే పుణ్య పాపంబులెందు ?
నటుగాన లీలార్థమై సృజియించు
నటఁగాన విశ్రమణార్థమై యణఁచు,
నిది హరునకు నిందయే ?—యట్లుఁగాక,

మహాతాండవకేళి

పొదలి తాండవమాడు పోల్కి యెట్లనిన—
జగదండకోట్లు భస్మముగఁ దద్భూతి
నగజార్ధధరుఁడు సర్వాంగము ల్బూసి
హరివిరించిపురోగ మాసురాస్థులను
వర కపాలావలుల్ వలయువోఁ దాల్చి,
భరతోక్తి నానాప్రబంధితాళములు
భరతసంకీర్ణు లేర్పడ నుగ్గడింప
రమణమై నందాధరుఁడు లయనికర
మమర మృదంగంబు లొగ్లు వాయింపఁ
దలకొని మేరుపాతనులచే గిరులు
సెలఁగి చూవజములై ఝుంకృతులిడఁగ,

౧. గీత.

నా కులాద్రులుఁ బర్వతాభరణేంద్రు
లేక శంఖంబుల [1]గ్గలమిఁ బూరింప,
నతి నుబ్బి రుండాభరణులు రుండముల
నతులిత దీర్ఘ కాహళముల గ్గూఁద,
నఁరుచు హరి[2]విరించ్యాది కూర్మాంగ-
ములు వటుపటహ విస్ఫురణ [3]మ్రోయింపఁ,
గాలభైరవు లజు ఘనకపాలంబు
దోలుఁ దప్పటముల లీల [3]విప్పింప,
[4]గాల[5]రుద్రులు హరికొమ్ము లెలమిఁ
గోలాట[6]గొడియల కొమరున నేయ,
నలరి తత్త్వములఁ దత్త్వాభరణేంద్రు
లిల జయఘంటల గ్గలమి వాయింప,
[6]నేల నింగియు మహాకాళులు సిద్ధ-
తాళముల్ [7]గదియించి తారు వాయింపఁ,
దగిలి రుద్రాంగనాతతులు దిగ్వితతి
నోగిఁ [8]గాంస్యతాళంబు[9]లోలి వాయింప,
నతిలీలఁ [10]బ్రమథాంగనావలి [11]వెట్టు

---

౧. హరులా. ౨. వా. ౩. గా. ౪. లీ. ౫. కండె; కొండె.
౬. నేలయు నింగియుఁ గాలాంతకులును. ౭. ల్గాఁగూర్చి; దాయించి;
వాయించి. ౮. వత్త. ౯. నోజ. ౧౦. నమరా. ౧౧. బెట్టు; పెట్లు.

జతులు నానాగీతజాతము ల్గాఁగ
భూత భేతాళాది భూరి భూషణము
భాతి సముద్భటార్భటరావముగను,
నతుల యుగాంత మహాప్రళయాను-
గత జగత్తాండవ కేళనటుఁ జొచ్చె
హరివేధ లిరువెనలందు వాయింపఁ
గరిదైత్యు ద్రొబ్బిన గతి నాడునాఁడు,
బంధురలీల సొప్పడ సుర గ్వాగడ
నంధకాసురు మెట్టి యాడెడునాఁడు,
మఱి మునుల్ వంచిన మహితోరగంబు
గిఱిగిటగాఁ బట్టి క్రియనాడునాఁడు,
వరతపోనిష్ఠకు వ్యాఘ్రవాహనకు
నరుదొందఁ గగణించి యాడెడు నాఁడుఁ,
గమునర్థి గుండయ్య కముపంబు పెనుప
నడరు వాద్యము జతికాడెడునాఁడుఁ,
బిట్టవ్వ దైసేయు వెట్టి మైఁ గట్టి
తట్ట వాయించుచో ధర నాడునాఁడు
వలచి చేరమ చక్రవర్తి వాయింప
నలరి పూజావేళలం దాడునాఁడు,

---

౧. వే. ౨. కళలకు. 3. చందు.

నాపోవకున్న మహాప్రలయంబు
రూపించి యాశంగ రుద్రుండు దోడఁగాఁ
గాకేమి యంచు నక్కజమంది ప్రమథ-
లోకంబు వొగడఁ ద్రిలోచనుం దర్థి
వసుధఁ బుట్టనియట్టి వర్ణన లొలయ,
రసికులఁ జోఁకని ౧రసములు వొలయ,
గడనకెక్కని యలంకారముల్ దోఁపఁ
బసి యిడఁగారాని భావంబు లింపఁ
జూడ నక్కజమగు సుగతులు దవులఁ
బాడ నక్కజమగు ప్రతిజతుల్ నివుడఁ
దలపోఁతలకు రాని తాళంబు లులియఁ
గలలలో వినని ౨యుగ్గడనలు వెలయ,
రాగాఢ్యు లానని రాగముల్ దనర,
నాగరికంబగు నటన లింపొనర,
నంతకాంతకుఁ డుబ్బి యంతకంతకు ని-
తాంత తాండవ సముద్ధతి విజృంభింప,
నరిపాదఘట్టన చప్పుడు దక్కఁ
జరణ సంగతి గానఁ ౩జాలరాకుండఁ,

---

౧. రావిముల్. ౨. యుద్గదనలు. 3. జాలకయుండ.

గరతలగతుల [1]యుగ్గడన దక్కంగఁ
గర సహస్రటన గానరాకుండ,
వఱలు జటాచ్ఛటాధ్వనులు దక్కంగ
నెఱి జటాగ్రములతోఁ గెఱుఁగ రాకుండ
మకుట కోటీర ధామంబుల దక్క
మకుట శిఖర మప్రమాణంబు గాఁగ,
నాద్యంతరహితుఁడై యయ్యద్రిజకు న-
భేద్యుఁడై యుండ నా ప్రియసాధ్వి మ్రొక్క,
'[2]పరమానురాగ! యపరిమితానంద-
భరిత స్వకీయశుంభ న్మహామూర్తి
విస్మయతాండవోద్వృత్తిమైఁ బేర్చి
యస్మదాదులకు భయంకరంబయ్యె
(?) న 'య్యత్యతిష్ఠ ద్దశాంగుళం'బన; ద-
దియ్యాది వేదాంతదృష్టులు గడచె,
'నత్యతిష్ఠ త్సహ[3]స్రాంగులం' బనిన
శ్రుత్యంతరము వేఱ చూపెడు తలఁపొ,
మహి భవత్పరమసూక్ష్మస్థూలరూప—
మహిమయ వేదాగమపురాణములకు

---

౧. యుగ్గడనలు దక్క, ౨. పరమానురాగ. 3. స్రంబులను
మ్రొయ.

హరి విరించ్యాది సురాసురాదులకు
నరు [1]దెఱుఁగనని యత్యద్భుతాటోప-
తాండవాడంబరోద్య న్మహామూర్తి
వెండి యెవ్వరి కింక వీక్షింపవచ్చు?
నాక్రీడ సాలించి యాదిసృష్టికి ను-
పక్రమింపవె, కృపాపర! జగదాది!'
యాచు వెండియు జగదంబ మ్రొక్కఁడు ను-
దంచద్దయామతిఁ దాండవలీల
సాలించి సతికిఁ బ్రసన్నుఁడై యున్న
వేళ 'న బ్రహ్మ న విష్ణు' రనంగ
సూరులు 'నాగ్ని ర్న సూర్యో న చంద్ర-
తారకా' యనఁగ వేదశిరోక్తు లలర
ధ్రువ 'మేక ఏవ రుద్రో' యన మఱియు
నివుడు నానావేద నివహసూక్తులను
బ్రస్తుతింపుచు మహా ప్రమథాధిపతులు
మస్తకవిన్యస్త హస్తులై మ్రొక్క-
ననమాక్షుఁ డాప్రమథాభిమతంబు
లొాఁగుచు [2]స్సృష్ట్యున్ముఖోద్ధతి నిగుడ
నియమితాతీత ప్రలయ [3]గతభూత-

---

౧. దెఱుఁగవని. ౨. సృష్టిలీలోన్ముఖోద్ధతిని. ౩. యుఁగ.

చయ బీజసంచయ స్థానకారణము
లైన నిజాంగంబులందు వీక్షింపఁ
బూని 'స ఈక్షతే మే ను లోకాం శ్చ
లోకపాలాంశ్చ' నాలోచిత, నట్లు
గాక 'స ఈక్షతే లోకానె సృజా' యన-
నంగ వెండియు ఋగామ్నాయంబునందు
సాంగోక్తిఁ 'జక్షుష ఆదిత్య' యనఁగ,
మఱి 'మనస శ్చంద్రమా' యన, నంద
వఱల వెండియు 'ముఖాద్వాచోఽగ్ని' రనఁగ,
నదిగాక 'నాసికాభ్యా' మనుసూక్తి
నదియుఁ 'బ్రాణాద్వాయు'రని [1]సమాసింప
నందిశంబంద 'శిశ్నాద్రేత' మనఁగ,
నందుండి 'రేతస ఆపో' యనంగ
నమరఁ 'బద్భ్యాం భూమి' రనఁ బ్రదేశాంత-
రమునఁ దాల్ శ్రుతియు 'శ్రోత్రాద్దిశా'యనఁగ,
'నాత్మాన మాత్మనో' యనఁగ బొమ్మలము
'నాత్మన ఆకాశ' యనఁ దదంగముల
శివుని వీక్షణమునఁ జేసి జనించె
నఖిలప్రకృతి బీజాష్టమూర్తులును

౧. సమసింప.

నటమున్న శివుని దృగంచలోద్భూత-
పటుఘృణామృతవార్ధిపై వెల్లివిరియ
హరుఁడు మున్ దాల్చిన యజ జనార్దనుల
చిరకపాలములకుఁ జేతన మొదవి
తొలిఁ గీర్తింప నం దొక్కొక్క తలకు
గూలి బ్రహ్మత్వ విష్ణుత్వంబు లొసగ,
శ్రుతి 'నేవ విష్ణోర్జనిత' నాఁగ విష్ణు-
శతపత్రజులు [2]శివు జనితగాఁ బడసి
సత్త్వరజో గుణైశ్వర్యానుపాల-
నత్వంబులకు వారు నాథులై; రంత
భవుఁడుఁ దొల్లిటియట్ల ప్రబలు బ్రహ్మాండ-
నివహముల్ [3]గ్రమ్మఱ నియమించునట్టి
నిగ్రహానుగ్రహోదగ్రైకగుణ స-
మగ్రుఁడై చను లింగవిగ్రహునకును
రమణ ననన్యశరణ్యులై వెలుఁగు
ప్రమథుల మహిమయుఁ, బటు పరాక్రమముఁ
దనర స్వతంత్రతయు, నిత్యతయు, నీశత్వ-
మును, [4]జిదానందత్వమును, నిరవద్య-

---

౧. ం బొంది. ౨. శివజనితులై పరగి. ౩. గమునన్న. ౪. జిరా

మహిమ, యనన్య సామాన్యోరు [1]కీర్తి
బహుళతపెంపుఁ జెప్పన[2]రాక స్వస్తి-
లీలలుఁ దాండవవేళలుఁ బ్రాయ-
కాలముల్, మఱియొక కార్యాంతరములె
గాన, యనిందితైక [3]ప్రవృత్తికి, స-
దానందవర్తికి, నతుల కీర్తికిని
నిందలే యవి మహావిఖ్యాతల్ గాక?
యిందు ధారణముఖాభీష్టవర్తనము
లఖిల వేద వేదాంత పురాణ-
సకలాగమేతిహాస స్మృతిశాస్త్రాలు
ప్రకటించు శబ్దోపపాదితార్థములఁ
బ్రకటించి యున్నట్ల పరికించఁగాని
భక్తి మనోద్రేకభావనఁ బలుకు
[4]నుక్తులు గాకుండ నూహించకుండుఁడు;—
అనుచు నిట్లునుగాక యజుండు 'గృహ్ణామి'
యనఁ 'బరశుం తప్త' మనఁగ నే మట్టుఁ
బట్టుదు [6]హరుమీఁదఁ బ్రతియు లేదనుచు
[7]నట్టుగా కొండుదయ్యము గల యట్టు

౧. కీర్తి. ౨. కాక. ౩. ప్రవర్తి. ౪. వార్తి. ౫. నా.
౬. శివునకు. ౭. నట్టుగానొంకు దైవము.

లయిన ‘ మూర్ధ్నా మే తు’ అనఁగఁ ‘బతిష్య-
తి’ యనఁగఁ దనతల దెగిపడెఁగాన
కడఁగి కేశవుమీఁదఁ గలఁడు లేఁడనుచు
వడి ‘నద్వైవం కేశవాత్పర’మ్మని ప్ర-
శస్తిగఁ జేసె న్తఁ జక్కఁగ ‘నంది-
నా స్తంభితో భుజో’ నాఁ దనచేయుఁ
దెగిపడ్డక్రియ నంచు దేవుని మహిమ
జగములో నిష్ఠించె సరసిజభవుఁడు,
పెనసి వ్యాసుఁడు దన చెయి దెగిపడినఁ
గనుఁగొని వ్యాసాష్టకమున నుతించి
రతి ‘నద్వైవం శంకరాత్పర’మ్మనుచు
కీర్తిఁ బ్రతిష్ఠించె మా శివు మహత్త్వంబు
గావున నేనును గౌరీశుమీఁద
దైవంబు లేఁడని తలయిచ్చి పడయు-
దును, మంటఁబట్టుదు, దొడరిన గెలుతుఁ
బనుగొన వాదజల్ప వితండములను
జెలఁగి, యట్లనుఁగాక శివుమీఁద నొకఁడు
గలఁడన్న నాయజిహ్వ లెత్తి వాని
నడుఁదలఁ దన్నుదు నాకు ప్రతిజ్ఞ

౧. పడప.

యెడపక యేను గాలెత్తితి ననుచు
మానుగా శ్రీ రుద్రమహిమయన్ [౧]శ్రుతి స-
దానందుఁడగు శ్రీ మహాదేవు మహిమ-
నారూఢము[౨] మల్లికార్జున పండి-
తారాధ్యు లాద్యు లొనరఁ బ్రతిష్ఠించె,
ధర నిది నిఖిల శివ్వాస్సభలందు
గరమొప్ప వాదప్రకరణ మనంగ.

* * * *

గురులింగ శివకరోదర పుణ్యజాత,
గురులింగ చరలింగ గుణగణాఖ్యాత,
గురులింగ చరణాబ్జ పరిమళాఘ్రాత,
గురులింగ చరణముకుర పరిస్ఫీత,
గురులింగ గురుదయాంకుర శుభవ్రాత,
గురులింగ హృత్సరోవరజాత జాత,
గురులింగకుల మహీధర సింహపోత,
గురులింగ దివ్యమందర పారిజాత,
గురులింగ నిర్మాల్యగోత్ర సంపూత,
గురులింగ మంత్రావిపూరిత శ్రోత్ర,

౧. కృతి. ౨. ఈ పాదము తరువాత 'గురులింగ దేవానుగుణ గణోపేత' అని అధిక పాఠము కొన్ని ప్రతులలో నున్నది.

వాద ప్రకరణము

వీనుల [1]కింపుగా విను సూర! సావ-
ధానత నిదియు వాద ప్రకరణము-

*   *   *   *

ఇది యసంఖ్యాత మాహేశ్వర దివ్య-
పదపద్మ సౌరభ భ్రమరాయమాణ-
జంగమలింగ ప్రసాదోపభోగ-
సంగత సుఖ సుధాశరధి నిమగ్న-
సుకృతాత్మ పాలకురికి సోమనాథ-
సుకవి ప్రణీత భాసురతర దండ-
నాయక బసవాంకసఖ్యాత గుణగ-
ణాయుత కీర్తి దిగంత త్రిలోక-
గురు [2]పండితారాధ్యచరితంబునందు
[3]గరము తృతీయ ప్రకరణ మొప్పారు.



౧. కింపౌన. ౨. మల్లికార్జున. 3. గరమొప్పు; గరమర్థి.

శ్రీ పండితారాధ్యచరిత్ర

ప్రథమసంపుటము—శుద్ధపత్రము

(తోఁ-ము, ఎసకు, ఒసకు, లలోఁ అరసున్న లేదు. గ్రంథము లో ఆపదములలోఁ ఎక్కడనయినా అరసున్న అచ్చులోఁ కనబడితే దానిని తీసివేయవలెను.)

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౧౪	౬	భవజన	భవిజన
౨౮	౧౨	పిసుకుఁచందపు	పిసుకుచందపు
౩౪	౧౫	బనఁగ'వర్తుల'ము	బనఁగ'నవర్తుల'ము
౩౭	౫	యట్లన	యట్టుల
౪౦	౨౦	దేశాంత	దేశాత్త
౪౮	౨౭	ఈ పాదమునకు ముందు, 'బరఁగి దుష్టగ్రహోగ్రశమన' మనఁగ' అనే జంటపాదమును చేర్చుకోవలెను.	
౫౭	౨౧	మహిమగా	లాగు (లగ్గు) గా
౫౯	౩	వారక	వాయక
౬౯	౧౧, ౧౨	పుత్ర	పుత్త్ర
౭౧	౩	మాఱవయుడి	మాఱుపవడి
౭౧	౧౮	శోత్ర	శ్రోత్ర
౭౭	౧౧	మనఁగఁ	మనఁగ

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౭౮	౯	అపస్మృత్వైవ	అపస్మృతద్వైవ
౮౯	౧౧	మంత్రి 'సేవ'	'మంత్రి' సేవ
౯౭	౧౯	వాశా	నాశా
౯౯	౧౩	వ హి	స హి
౧౦౬	౪, ౬	అటకార్లఁ	అంకార్లఁ
౧౧౦	౧౫	గవాన్సప్తి	గవాక్ష త్సర్తి
౧౧౭	౧౬	నఱుఁగుపై	వరుఁగు
౧౨౪	౪	మత్రిగాను	మత్రి గాఁడు
౧౨౬	౧౧	సంవరింపుము	సంవరింపుము
౧౩౯	౫	సౌపయ్య	[illegible]
,,	౭	నవచిన	పసిచిన
౧౪౨	౧౮	శక్తిహీనులు	శక్తిహీనుల
౧౪౫	౧౨	బాపని	బాఁపని
౧౪౬	౩	పోవంగఁబడెను	పోవంగఁబడుదురు
౧౪౮	౧౦	కలదు	కలిగె
౧౫౩	౧౧	చేగు [illegible]ణ్యం	చేయుపుణ్యం
౧౬౦	౧౭	దల తి	పలేదే
౧౬౨	౭	చేసుకో	చేసికో
౧౭౮	౧౬	వఱుపక	వఱుపక
౧౯౧	౧౧	వఱుప	వఱుప
౨౦౨	౧౧	మోకాలికివి	మోఁకాలికి
౨౨౫	౧౩	మనప్పర్ణవం	మనస్సప్వర్ణం
౨౨౮	౧౪	బోలతి	బోలఁతి
౨౩౯	౧౧	కువకులో	మనకులో
౨౭౦	౯	గొరిగించిరాని	గొఱిగించుకొని

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు.
౨౯౭	౯	రెంపెవ	రెంపెవు
౨౮౬	౬	పైజీటి	పైఁజీటి
౨౯౧	౫	నీయయ్యో	యీయయ్యో
,,	౧౬	పెబై	పెట్టై
౩౨౯	౧౩	వరేఁచు	వనుచు
౩౩౪	౧౪	వొమ్యముచు	సౌమ్యమును
,,	౧౯	వటి	వలు
౩౫౯	౨	గుడివట్ట	ముడిపెట్ట
౪౫౬	౧౦	చిక్కు	సిక్కు
౬౮౨	౫	నుంచు	యుందు
౪౬౫	౧౬, ౧౬	మజ! బాపు!	మజబాపు!
౪౭౫	౯	భక్తి	భక్తు
౫౧౫	౩	గావ్యయ	ఆవ్యయ
౫౨౩	౫	ముప్పదిగాలుతిత్త్వ	ముప్పదిగాలుదత్త్వ
౫౩	౧	స్థిర	స్థిత
౫౭	౧౫	దాస్యపతి	దాస్యపతియు
౬౧౧	౯	తోడఁడు	తోఁడఁగడు
౬౩౯	౧౦	స్వర్గ	స్వర్ణ
౬౭౦	౩	కప్పు, గొమ్ము	కప్పను తొమ్ము

శ్రీ పండితారాధ్యచరిత్ర

ద్వితీయ సంపుటము

విషయసూచిక

పండితారాధ్యచరిత్ర

మహిమప్రకరణము

సంపాదనము సేయ సకలసమయులు
సొంపెద[1] మల్లికార్జునుఁడు గావించు
ప్రశ్నోత్తరముల కా[2] బోద్ధంబు దగిన
ప్రశ్నోత్తరంబుల లాపాదింపలేక
కనుఁగవ మంటలు గ్రమ్మఁ దద్దాన
కాని కాలఁగూడ[3] ముక్కునఁ బొగల్వెడలఁ
దనువునఁ జెమటయుఁ [4]దాతుంబుఁ దనర
మనసుఁ గలంగ బొమ్మలు ముడివడఁగ
మొలకమీస[5]లు రోమములు నిల్వఁబడఁగ
గళము బిగియ నూరు[6]పుల నందడింప
నురుకోపవహ్నిఁ [7]బండు బిట్టిముట్టి [8]గీటు
కరములు శిరమును గడగడవడఁకఁ
కటములు వొంగ మొగంబు [9]గెంపెక్కఁ
దటఁదట డెందంబదర నోష్ఠ[10]ముదరఁ
బలుకులు [11]దొట్రిలపడఁగ నెంతయును
గలుషంబు [12]మదముఁ బెద్దర్పంబు [13]నదర

౧. సాంపెఁగ; సొంపొంద, ౨. రములకా, ౩. గూడి; గూడ
౪. ధాతుంబు, ౫. మీసలు; మీసము. ౬. పులు, ౭. పండ్లొరొంటు; పండ్లొండొంట, ౮. గీటు, ౯. పంపెక్క, ౧౦. ముదరు
ముగల, ౧౧. దొట్రుపడు; దొట్రుబడ, ౧౨. మదము, ౧౩. దవర.

నారాధ్యయాను మల్లికార్జునపండి
తారాధ్యుఁ [1]బర సమయాభేద్యు నాద్యు
నంచితపుణ్యు లోకైకశివరేణ్యుఁ
గ్రించుబౌద్ధుఁడు ధిక్కరించి [3]పల్కుచును
సందడించుచు సభాస్థలి వెలువడియె
వందుచుఁ గందుచుఁ వాదులుఁ దాను;
నంతఁ బండిత మల్లికార్జునయ్యయు జి-
తాంతకుభక్తులు నతులితప్రతిభఁ
బరవాదనిరసనపటుమహత్త్వంబుఁ
బరమేశు మహిమానుపాలనత్వంబుఁ
బరమతత్త్వ ప్రతిపాదనత్వంబు
గరుణాకరత్వంబు ఘనశివభక్తి-
సత్త్వంబు లోకగురుత్వంబుఁ బండి-
తత్వంబు వీరిక తగుఁదగు ననుచుఁ
బౌరులు బుధులు సప్పాటఁ గీర్తింప
నారాధ్యభక్తిసమగ్రత సనరఁ
గ్రియఁగొన విజయలక్ష్మియు వీరలక్ష్మి
[4]యనియతమహిమలక్ష్మి విజకీర్తిలక్ష్మి-

౧. బర, ౨. శరణ్యు, ౩. పల్కుచును. ౪. నియతి.

[1]యును వరువు ళ్లయి యురుకీర్తి [2]సేయఁ
జనుదెంచి రవుకు నిజస్థానములకు
వంత [3]విద్వజ్జను లంతంత నెరవి
చింతమైఁ జేతులు సెక్కిళ్ల [4]నూఁది
'కటకట! పండితుఁ గడవంగఁబలికె
నట మదోన్మత్తుఁడై యధమబౌద్ధుండు,
నేమని తర్కించె నేమని యాడె
నేమని పలికెఁ దా నీపండితయ్య?
నరుఁడె సాక్షాద్భక్తినామూర్తి [5]గాక
ధరఁ బుట్టె మును జగద్రక్షణార్థముగఁ
గాక యొడల్ గొన్న [6]కారణంబునను
బ్రాకృతపురుషుఁగాఁ బండితవిభుని
నోవంగ[7]ఁబలుకుట [8]నొచ్చెనపోదు
పైవచ్చు నీవిజృంభణ మట్లు గాక
తా మున్నుఱాఁగె "యత్సంవిత్తి" యనఁగ
భీమేశుగద్యంబ పీఠిక నైన
శ్లోకంబుఁ దప్పఁగాఁ గైకొని వావ-

౧. యమునదవవరువృద్ధై; యమున వరదృథలక్ష్మి, ౨. సెలయ, ౩. విద్వత్త్రయు. ౪. సూరి, ౫. దాన, ౬. యాకారణమున, ౭. పల కెద, ౮. నొచ్చినఁబోదు; నొచ్చకపోదు.

దూతలుఁ [౧]దారు నిరాకరించుచును
[౨]వారణాసికి సాక్షి గోరి యాశ్లోక
మారంగ గౌళభట్టారకు[౩]కడకుఁ
బనుప 'యత్సంవిత్తి' [౪]యనినశ్లోకాదిఁ
[౫]బొనరు నాల్గక్షరం[౬]బులకు భాష్యముగ
వెరవున నాలుగు[౭]వేలు గ్రంథంబు
విరచించి కర్తగా వారుఁ బ్రతిష్ఠించి
శేషాక్షరార్థ మహా శేషుఁడైనను వి-
శేషించి యిట్లని చెప్పలేఁ డనుచు
ధీరుఁడు గౌళభట్టారకుఁ డతుల-
భూరియశుఁడు వ్రాసి [౮]పుత్తెరఁ దార
చదివి [౯]సిగ్గిలితర్క జాలంబు లుడిగి
మద మేది బౌద్ధులు [౧౦]మగుడరేనాఁడు
మఱియేల [౧౧]తొరలేని మల్లికార్జునుని
[౧౨]దొఱలిపో గెలువంగ? మఱి [౧౩]కల్గ నింక

---

౧. దాను, ౨. వారణాసిని, 3. బుఱప. ౪. యనుచు, యనఁగ, ౫. బొనర, ౬. బులను, ౭. వేల, ౮. పుత్తెంచె, ౯. సిగ్గిడిక్క; సింగడి; సింగిడి; సిగ్గిడి, ౧౦. మదుగరే; మడఁగరే; మడియరే, ౧౧. యుక్తి; దొరఁ; తొరలెక్క; తరలక; ౧౨. దొరలుఁబో; దొరలెఁబో, ౧౩. కల్గు; కల్గె; గలిగెరె యింక,

నెట్టు గా నున్నదో యీ మహాపురుషుఁ
డిట్టిన ఫలము నందిలక పోదనుచుఁ
గొనకొని [illegible]కంగఁ గొన్ని దినములు
నన మున్న మల్లికార్జును ధిక్కరించి
[illegible]లికెఁ దా[illegible]నలువార్ధవా[illegible] దర్పమున
గెలువంగఁజాలక యీ[illegible] నల్లఁ గాక
[illegible]మలయుచుఁ [illegible]ద [illegible]మాటప[illegible] కు
బలిమి వట్రిల్లఁ గా[illegible]ని శ్రీ చెన్న -
మల్లికార్జున [illegible] [illegible]మాలె గంబం[illegible]
నెల్లవారును జూచి నిడ దగదనక
తప్పగు ననక మీఁదటు భా[illegible] మనక
[illegible]చొప్పగా దన[illegible]ద [illegible]యుప్ప[illegible] జన[illegible]
యుక్తిగాఁ దన కార్య [illegible]సఁబడి గనక
భక్తులఁ విన్నఁ [illegible]పక [illegible]తక్క రనక
దోషం బనక శివద్రోహం బనక వి-
శేషించి లోకుల[illegible] సేకొన రనక

౧. పసుపంగ, ౨. పలికివచ్చుగుండు, ౩. నట, ౪. మల[illegible], ౫. దవసభా. ౬. పాలి, ౭. కంథతులు; కంబంబు, గంబములు, ౮. [illegible]; [illegible], ౯. [illegible]ప్పరం; [illegible]ప్పరం, ౧౦. [illegible]ప్పక, ౧౧. [illegible]; తప్పు.

వ్రచ్చి తెప్పించిన [1]వాఁడట వీని
జెచ్చెరఁ జంపక చిక్కులిమేని
యూహింప నాతఁడు ద్రోహి యే మనమ
ద్రోహులమును సభక్తులముఁ గా కనుచు
[2]డట్టమై [3]రేమయ [4]దేవయ లపుడు
గట్టుగ్రలింగ గంకణములు గట్టి
వరుస [5]ఫనానుక [6]వైవంగనున్న
నర కంతియును సద్ధ [7]చయ్యాన నమ్మి
పసు లెఱుంగకయుండ బొద్ధనుక్కడఁచు
[8]నెరవ గెలంచుచు వెనువెంటఁ దవులఁ
[9]జన సముద్రాంతరస్థలి [10]నొక్కలంకఁ
దనరు [11]బౌద్ధాలయ [12]మున ననుదినముఁ
గొంపెక [13]ప్రొద్దుండి కుటిల [14]వౌద్ధుండు
వెండి యే తెంచు [15]తె వ్యాధముఁ [16]దా మెఱిఁగి
యాసముద్రాంతరమందులఁ వసద
వ్రాసిన [16]నేలవో వానికి ననుచు

౧. వాఁడటే; వాఁడట, ౨. ట్టున్న, ౩. రేవయ, ౪. దేవయ, ౫. ఫున్నానుక; మున్నానక; తోడుతిమును, ౬. వయ్యాంగ; వ్రయ్యాంగ, ౭. చక్కగ, ౮. నేరుత, ౯. జన, ౧౦. నొక, ౧౧. బుద్ధా, ౧౨. మునకను, ౧౩. ప్రొద్దున, ౧౪. దినదిన, ౧౫. వాణెఱిఁగి, ౧౬. నెలవోళో.

వీరావతారులు శూరు లేకాంగ-
వీరులు మఱి[౧]నాఁడు[౨]వేగు[౩]జామునను
సరవర లింగావ[౪]సరముఁ జెల్లించి
హరుప్రసాదం బిరువురును భోగించి
జను[౫]లెఱ్ఱకుండఁ బ్రచ్ఛన్న[౬]వేషములఁ
[౭]జని శివాచారం[౮]బు సన వహిత్రముగఁ
దఱిఁదఱి[౯]వననిధుల్ దరియంగఁజొచ్చు
[౧౦]చఱిము— [౧౧]ముసిఁడి [౧౨]చౌఁడయ్య, గజ్జేశు-
జారుత్రిశూలలాంఛన మొత్తి విడువ
నింటిలోన నది యథే[1]చ్ఛాప్రవృత్తిఁ
బంటింప[2]కునికి యాబ్రాహ్మణు లెఱిఁగి
కుక్క యెంగి[3]ళ్లు గైకొను భక్తి గలదె?
యెక్కడ వినమని [4]గొంచి నిందింపఁ
గుక్కయే[5] యిది దీనిఁ గుక్క యన్ త్రాటి-
కుక్కలు భుజింపఁ జెడ్డ కుక్కలుగాక:
యెఱుఁగరే శూలి సమీహిత మహిమ?
మఱి "యగ్నినా పచ్యమానా" త్తనియును
లావుమై నది "ద్రి‌లనిహతస్య" యన
"ధావతి" యనఁగ వేదములు త్రిశూల-
ధారణత్వము మహత్త్వము మీఱ లను[6]చు
నారంగఁ దచ్ఛ్రుతు లందఱు వినఁగ
సారమేయము[7] చేతఁ జదివి[8]ంప రెట్లు:
వారక బ్రాహ్మణుల్ వడిఁ జాఁగి మ్రొక్క
ఘనుఁడు [9]హావినహాళ్ల కల్లిదేవయ్య
[10]శునకంబుఁ జదివించె శ్రుతిచతుష్టయము

౧. ష్ట, ౨. ఘండయా; ఘనికియ, 3. ంళ్లు, ౪. యేఁచి, 〃, యద్రి, ౬. డు, ౭. చేస; కల్ల, ౮. ంచ, ౯. హాలినవాళ్ల (హాళ); హాళిళమహా, ౧౦. శునికిచే.

గారవిం[1]పుచు మహాకాళయ్యగారు
సారమేయంబు[2]ను జదివించెఁ దొల్లి
కుక్కచే వేద[3]సూక్తులు లెస్స నేఁడు
గ్రక్కునఁ జదివింపఁగా మీకచె[4]ల్లె"
ననుచు మస్తన్యస్తహస్తులై భక్తు-
లను గీర్తనలు సేయు నట్లును గాక
యత్యుగ్రపాతకస్ఫురదగణితబ్రహ్మ-
హత్యలు సేయ బ్రాహ్మణులు విధింపఁ
జాలక శ్రుతులు విచారించి చూడ
నేల విచారింప నిది కాదె సూక్తి
మహి శతరుద్రియ్య మధ్యగా యనఁగ
[5]మహానియ్యరుద్రియ్య మధ్యంబునందు
వేయునేల "నమశ్శివాయచ శివత-
రాయచ" యనుచును శ్రావ్యత మ్రోయ
నొందంగ నారాయణోపనిషత్తు
నం "దోం నమశ్శివా[6]య" యనఁగ నట్లు
[7]సరి[8]విరజా[9]వేళ స్వాహాంతముగను

౧. చు, ౨. చే, 3. సంకులములు, ౪. ల్లు, ౫. మహిత రుద్రాధ్యాయ, ౬. యైయనఁ; యనఁగఁదా, ౭. సర, ౮. వీ, ౯. వెళ్ల.

వరుస నం[1]బడ "నమశ్శివాయేతి" యనఁగఁ
జన "ననేన సదృశం జప్యం" బనంగ
ననుషక్తి "నంత్యజో వాఽగ్రజో వాఽపి"
యనఁ "బతితో వాఽపి" యన "యే స్మరంతి"
యన "జపతో వ్యాప్నుయాచ్ఛివం" బనఁగ
నకుటిలము పంచాక్షరీమంత్ర
మొకమాఱు సాలదే యుచ్చరించినను
ధర బ్రహ్మహత్యార్బుదంబు లడంచు
నురుశక్తి[2]మఱియొంటి కున్నదే యనుచు
సర్వకృచ్ఛ్రములుఁ జాంద్రాయణములు
సర్వ[3]స్వ ధనదాన సత్క్రియల్ భూప్ర-
దక్షిణంబునుఁ దద్వ్రితప్రచర్యలును
భైక్షాన్నములు దత్కపాలధారణము
[4]వెలయఁగా నేశ్రుతి విధియింప నేర్చు
నలఘు[5]తర బ్రహ్మహ[6]త్యాఘసమితి
నిదియ ప్రాయశ్చిత్త[7]మిట్లస్యనేని
మొదలివేదాగమ ముఖ్యకృత్యములుఁ

---

౧. దు, ౨. యొండునటున్న దేయుచుచు, ౩. ద్రవిణదాన; ధర్మధురీణ, ౪. వెలియు, ౫. తీర, ౬. త్యారుద్దమున, ౭. మె.

మహిమప్రకరణము

[౧]జను భాట్టీకృత సహస్రన్యాయవిధులు
జన విహితాష్టాదశ స్మృతిక్రియలు
ధరఁ గుదృష్టముం మిథ్యల యెట్టులైన
ధర నెన్ని బ్రహ్మహత్యలు సేయరాదు
నిం నింతటన పాయునే [౩]యెన్ని [౪]మాఱు
లలరి "నమశ్శివాయ" యనంగరాదా
నెంతైన నిటువంటి పెద్దవె ననిన
గొందిఁ [౫]గట్టుమనిన చందము ల్గలవె ?
మెప్పాట వినఁబడ దిది గుదృష్టంబు
సెప్పకుఁడె యప్రసిద్ధాంతంబు విధులు
వినిపూర్వకం బగు విధి గల్గనేని
సిధియిం[౬]పుఁ దొల్లి[౮]రే వినుచుండుఁ[౯] డనుచుఁ
బర[౧౦]ంగు దధీచి శాపంబుచేఁ జెడిన
చిరతమోవృత[౧౧]దృష్టచేతస్కులార !
మును గౌతముని శాప[౧౨]మున భ్రష్టులైన
* [ఘనతమోహాసంగతచిత్తులార !

౧. జన, ౨. యుత, ౩. యిన్ని, ౪. మాటు, ౫. గట్టెఱి మను, ౬. ంపు, ౭. ంప, ౮. ఁడే, ౯. డనుఁడు; ననుచు, ౧౦. గ, ౧౧. దృష్టి, ౧౨. మనను భ్రష్టలైన.

* కుండలులలోని పంక్తులు పూర్వముద్రణమున లేవు.

పలుమాఱు భృగునిశాపంబునఁ జేసియుఁ
బలికి జూడఁగరాని పాషండులార!
పరువడి వ్యాసుశాపంబున జెడిన
నరకాన్వితులు సమున్నతచిత్తులార!
శ్రుతి "నయా మర్త్యో న రోదే" యనఁగ
హితమగు వేదవాక్యంబు శాసనమహిమ]
విధిలేక బ్రాజగద్వేషంబు రాముచేత
విధివశ బ్రహ్మ ... ఖన, ... ంచిన్నిస్త్రీ
పాత్రుఁజేబ పఠించుచు పాపుఁ బ్రతిష్ఠించి
సత్యపంచాక్షరీ జపమునయందు
నరియమాడు పంచాక్షరీసిద్ధ
పాపుఁగూడంగ బ్రహ్మహత్యఁ బొంద
నతతపంచాక్షరీ స్మరణఁ జేయుడు
ధృతిఁబోవునే పాపు ద్వేషి కాంక్షించె?
కాన పంచాక్షరీ కల్పనకంటెఁ
దానున్నదే వి, శ్రీ నల్లఁగాక
శ్రుతి "నేకమేవాఽద్వితీయం" బనంగఁ
దతి "సద్భూతమాయాతస్థ" యనంగ

౧. జెడ్డ, ౨. ప్రు, ౩. శో, ౪. గ, ౫. రాఘవుఁడు, ౬. వా, ౭. ..., ౮. ..., ౯. రి, ౧౦. ంబు, ౧౧. సి.

గూఁకి "న ద్వితీయోఽస్తి కుత్రచి" త్తనఁగ
ను ఱిక "ఏకో రుద్ర ఉచ్యతే" యనఁగ
మునులయనాల్లింగ మని పల్కుచుండ
తెలిసి జగములు శివునాద యనఁగఁ
బాయక మఱి[3] యట్ల "పంచాక్షరేస్థి-
తా" యన నాజగత్త్రి[4] యాకాలమునఁ
దలఁప "వేదాశ్చ శాస్త్రాణి" యనంగ
నిం "నుపమంత్రై ర నేకధా" యనఁగఁ
జఱఁదకి శ్రుతులు శాస్త్రములు మంత్రములు
నెఱఁ* "నార [illegible]పైన నిర్గతా" యనఁగఁ
బరఁగుచు సకల శబ్దప్రపంచాబు
నకున నట్ల "యథా శివ [illegible]" యనఁగ
నపఁ[5]గు జనించు బంచాక్షరి[6]యాను
నపూరు తన్మహిమ ఘోమని ప్రస్తుతింప
నట్టిపంచాక్షరి యతులమహాత్త్వ
మిట్టిద యని యూర లెఱుఁగక భ్రమసి
మదియించి పలుకు దుర్[7]తములు గాక
యది గుదృష్టం బెట్టు లనవచ్చు? మఱియు

౧. దు, ౨. ర, ౩. యు నప్పం, ౪. గిన, ౫. గ, ౬. ర,
౭. తులకు. * జన స్తత్ర వినిర్గతో.

క్షితి "బ్రహ్మహత్యాం చ కృత్వా"యనంగఁ
బ్రతి "ముచ్యతే సర్వపాపై" రనంగ
ఖ్యాతి వేదాంతసంగతి "పాతకోపప-
పాతకేభ్యో" యన "పూతో భవతి" య-
నను ప్రపుండ్రోద్ధూళనమునన చేసి
యనుపమంబగు బ్రహ్మహత్యలు వాయు,
నెనయఁ బంచాక్షరి యింత యేమిటికి
ననియొ యిది గుద్రృష్ట మనుట వెండియును
ధర స్మృతు "లేనాంసి తరతి" యనంగ
వరుస "స రుద్రో భవతి" యన నిట్లు
దనరారు రుద్రాక్ష ధారణంబునను
ననుపమం బగు బ్రహ్మహత్యలు వాయు,
నెనయఁ బంచాక్షరి యింత యేమిటికి
ననియొ యిది గుద్రృష్ట మనుట వెండియును
నవికల్పమతిఁ బాంతకావమం బనఁగ
భువి "బ్రహ్మహత్యాం వ్యపోహతి" యనఁగఁ
దనరారు నిర్మాల్యధారణంబునను
ననుపమం బగు బ్రహ్మహత్యలు వాయు,

---

౧. తి, ౨. వేదోక్త, ౩. యు, ౪. యో, ౫. ధారణ
చేత, ౬. యుపం, ౭. గు, ౮. యిటు- లి, ౯. ర, ౧౦. ప.

నెనయఁ బంచాక్షరి యింత యేమిటికి
ననియొ యిది గుదృష్ట మనుట వెండియును
విన[1]రేమి "పూతో భవే త్పశు" రనఁగఁ
జెనసి "మత్పా[2]దాంబుసేవ[3]నం" బనఁగఁ
దనరు పాదోదకధారణ[4]ంబునను
ననుపమం బగు బ్రహ్మహత్యలు వాయు,
నెన[5]యఁ బంచాక్షరి యింత యేమిటికి
ననియొ యిది గుదృష్ట మనుట వెండియును
మేలుగా "వ్యంహో వ్య మూవేతి" యనఁగ
వ్రాలి "పూతా తే భవంతిత్రి" యనఁగఁ
దనరు ప్రసాదైకధారణ[4]ంబునను
ననుపమంబగు బ్రహ్మహత్యలు వాయు,
నెనయఁబంచాక్షరి యింత యేమిటికి
ననియొ యిది గుదృష్ట మనుట వెండియును
గర "మఘోరా పాపకాశినీ" యనఁగ
ధర "బ్రహ్మహత్యాయుతాని చ" యనఁగఁ
దన[6]రారు శివభక్తదర్శనంబు[7]నను
ననుపమం బగు బ్రహ్మహత్యలు వాయు,

౧. దే, ౨. ద, ౩. నాత్తి, ౪. చేశి, ౫. యుపం, ౬. రును, ౭. నన.

నెనయఁ బంచాక్షరి యింత యేమిటికి
ననియు యిద గుద్రృష్ట మనుమాట వెండియును
దండడి "బ్రహ్మహత్యాంచ" యనంగ
నంద "ఏతే ఘ్నంతి" యనంగ నన్యాదిని
నత్రిఘ్నవర్ణంగా నాపు "సోమః ప-
విత్ర మత్యేతి" నా విశ్వైకజని-
మనుచు యీశు డ "యుమయాసహార్ధ-
" యితి "సోమ" యనంగఁ దనరుఁ గావున ను
మనుగొన సోమార్క నయనగాని నంచిదా
ననుచు మఱి యకు బ్రహ్మహత్యలు వాయు,
నెనయ బంచాక్షరి యింత యేమిటికి
ననియు యిద గుద్రృష్ట మనుట వెండియును
బ్రతిభమై "యద్వైశ్వపరం నామ" యనంగ
రతి "శివ ఇత్యుపరద్వయం" బనంగ
శ్రుతి "యః శివేతిస్మ హే త్ర్యక్షర్" దనంగ
స్మృతి "శివమేవానుచింతనే" సన్నంగ
జని "యః శివేతి వాచం వదే" త్తనంగ
దనరు నిత్యాదసూక్తములు దలంపఁ
బాశుపతం బేల పకిఁకిఁ దొడుగ

౧. చు, ౨. ఈ, ౩. ద, ౪. బుగ, ౫. యా, ౬. గృ.

మహిమప్రకరణము

[1]శివస్మరణ దా నేల హత్యలకు
[2]శివసమర్చనముఁ జేసినఁగాని పోని
శివనామ ముచ్చరించినఁగాని పోని
యంతపాతకము సేయఁగ లేదు మనుజుఁ
డెంతపాతకము నున్నదియు లేద[?]నఁగ
సిద్ధించాతురి[?]ఁ గాని పోని
బ్రహ్మహత్యాకోటి హత్యలున్నపిమ్మ
యొక్క విభూతియు నొక్క రుద్రాక్ష
యొక్క పాదోదక మొక్క నిర్మాల్య
మొక్క ప్రసాదంబును నొక సోమ[?]రన
మొక భక్తదర్శనం బొక్కఁడె యొక్కండు
సకలభవాంబులు సకలదుఃఖములు
సకల హత్యలుఁ బాసిఁ జూంబు సన్నట్టి
వచనముల్ [?]లిఁగా వె "వచనాత్ప్రవృత్తి"
"వచనాన్నివృత్తి" యన్వచనంబు కాన
నిఖిలశాస్త్రార్థనిర్ణయోక్తములు
నిఖిలశివాధిక్యనిర్ణయోక్తములు
నవిరళాచార వర్ణాశ్రమంబులును

---

౧. శివు, ౨. నివ, ౩. స్మరణ, ౪. క, ౫. యు; లు, ౬. లనె కాంచ, ౭. బుగాన ( ).

వివరింప నవియును వేద[1]మూలములు
యవియు మీ[2]కెట్లు దా ననుమతంబయ్యె
నివియు [3]మా కనుమతం బెట్టులు గావు
భువి నిదాఘింతనంబులలో [4]సమాక్షేయ-
కథితలో [5]ప్రత్యక్ష కలితవాక్యములో
కతిపయ స్వసమా[6]య గతసాక్షికములో
[7]స్తుతిసంబంధములో సంస్తుతులో కాదేని
యూని శ్రౌత[8] భూతసూత్ర-
తానముల్ గావో యుక్తతి నిషేధములో
నెఱసి [9]ధర్మాధర్మనిర్ణయంబు[10]లకు
మఱి [11]లేదు వచనప్రమాణంబు [12]గాన
నెఱియు శివాధిక్య నిర్ణయంబులకు
మఱి[13]యొప్ప వచనప్రమాణంబు లధిక్షి-
మహిమం బ్రత్యక్షప్రమాణము లగుప
మహితశివాక్షుకీమహిమ నిష్టంతు
జనులకు నెల్ల దృష్టప్రత్యయముగ

---

౧. మోపి, ౨. ట్టులనను, ౩. మీ, ౪. సమాక్షేయ; గూఢరుషేయ, ౫. ప్రత్యక్ష, ౬ యుగతిపాక్షి; గూగతసాక్షి, ౭, ప్రతి, ౮. వే, ౯. శివాధిక్య, ౧౦. న, ౧౧. లేదు, ౧౨. గాన, ౧౩. ప.

ననుచు ముందఱి బ్రహ్మహత్యాత్ముచేత
నుపవాస[1]ములు మున్న యునిచిన[2]యట్టి
కపిలధేనువునకుఁ గసవు [3]వైపంప
మొదవు[4]దా ముట్టక మూర్కొనకున్న
యదియ[5]ట్లు పె[6]ట్టు పాపాత్మకనివు
నలరి "నమశ్శివాయ" యనుచు శివుని
వలగొని [7]కస పంత వైవ నావుడును
నాయూరఁగ "నమశ్శివాయ నమశ్శి-
వాయ" యనుచు[8]వాఁడు వచ్చి వైచుడును
నెదురుగా నేతెంచి యొప్పటికసవు
మొద వందుకొని మేసె ముదము దలిర్ప
సకలభూసురులు మస్తకతటన్యస్త-
ముకుళితహస్తులై మ్రొక్కంగ నంతఁ
బాటిగా నిజ్జగత్పవిత్ర్యయం[9]గను
దేటపడఁగ శివాధిక్యము మఱియు
శ్రుతిమూలమగు మహాస్తోత్ర మన్ కృతిని
ప్రతి[10]భదలిర్ప సంపాదింపఁ [11]డెట్లు
కావున[12]మీఁదు [13]ప్రఖ్యాపితమహిమ

౧. మట, ౨. మీఁద, ౩. వేయుంప, ౪. సా, ౫. ట్లుచె, ౬. ట్టి, ౭. మఱిమేఁత, ౮. నట్లు, ౯. నసు, ౧౦. దలిర్పంగ, ౧౧. రె, ౧౨. నేఁసు, ౧౩. వి.

నాఁక మొనలిడ్వంగ నువిద వీక్షించి
"యకటకటా!" యంచు "హా" యంచు గర్భ
మడఁచికొంచును "దేవుఁడా" యంచు నేలఁ
బడి పొరలుచు సుతుఁ బసవుచు వాయి
విడిచి యేడ్చుచును గావేరిలోఁ దాను
బడఁగోవుచును శోకపారవశ్యమునఁ
బొడిఁబొడిఁ బొక్కుచుఁ బొగులుచున్నంతఁ
దొడరంగఁ బతియు బంధులు నేఁగుదెంచి
సంబరంబులు సేసి శైవోక్త వైద-
కంబుగా నాముష్మికక్రియల్ సలుపఁ
"గనుఱెప్ప మాళ్కునఁ గనలేదు తల్లిఁ
దనయుండ! నిను బాసి తాళియుండఁగలనె?
చంక డిగ్గిన జీవి సహింపదు తల్లి
నింకిట నిను బాసి యేఁగంగఁ గలనె?
ప్రక్కఁ బాసిన భయపడియెడు తల్లి
నిక్కడ నిను బాసి యే నోర్వఁగలనె?
వెస నిల్లు వెడలిన వెఱఁబడు తల్లి
మొసలి కొప్పించి యిమ్ముల మనఁగలనె?
నెట్టణఁ జెముటయే నెత్తురన్ తల్లిఁ

౧. రఁగ, ౨. నంత, ౩. క్రి, ౪. డు, ౫. రిధ, ౬. దె.

బట్టి నిన్బాసి యేఁ బ్రదుకంగఁ గలనె?
యన నేల వేయు నా[1] యన్న ! నేరంబు
నినుఁ బాసి నిలువంగ నేర్తునే?" యనుచు
నున్న పుత్త్రుని మన్కి యునికియు జూపు-
సన్న పుత్త్రుడు నొక్క చందంబు కాన
యేరాలి సుతుమాట లెవ్వ పాలి[3]చుఁ
గూరిమి సుతుపలుకులు నద్ద తలఁచు,
నేరాలి సుతు నెవ్వ డీక్షించు నపుడ
గారా[2]సుతుని యాకారంబుఁ దలఁచు,
నేరాలి సుతు నెవ్వ డెత్తి ముద్దాడు
నారంగ సుతు ముద్దులాటఁ దలంచు
మఱఁతి వైరియనంగ మఱి యాక్రమమున
నుడుగని పుత్త్రవియోగమహాగ్ని
నందుచుఁ గందుచు వగరుచు నాత్మఁ
గుందుచు డయ్యుచుఁ గ్రుయ్యుచు సుతుఁ ద-
లంచి తలంచి ప్రలాపించు నవిర
సంచలమతినట్లు చరియింపనంతఁ
గడఁగి మఱఁదసుతు గర్భాష్టకమున
వడుగు సేయంగ నవ్వటుకుమారుండు

౧. యున్న, ౨. బుగా, ౩. ంచు.

సరసరఁ జని నమస్కారంబు సేసి
పెరియనంగను స్వర్ణభిక్షగా వేఁడ
భిక్షగా నిఁచి వెట్ట వో సతిక-
టాక్షుం లాము దు బ్రాస్త్రంబు దొరఁగ
నెక్కొన్న శిఁ శికు గన్నులను
గ్రుక్కిక్కొంచును సమాకులతఁ బొంగుచును
నిచ్చట సుఖఁ దల్లి గోష్ఠిఁ దిట్టు
వచ్చనామను గహనయు నొక్కుచుష్క-
యును గొందుఁ గాశేరియుదకాంకుడు
జను ప్రయాఁ ని తొందరి పక్కవిసుతుని
వినవుము చేస్సుమఁ బంసరించుచును
దసయుని బేగొ్క తాఁ ఘ రాచి
"హాసంగి! హాసంబి! హాసంగి! సంగి!
యోసంగి! యోసంగి! యోసంగి! సంగి!
నానంబి! నానంబి! నానంగి! సంబి!
యే నమ్మి యే నమ్మి యే నమ్మి చనితి,"
ననుచు వాచాలవంగ నంతకుమున్న
యనఘుండు సంతతోద్యద్గుణస్ఫూర్తి

---

౧ రేఁజే, ౨. దున, ౩. నం, ౪. జడినుడి, ౫. ద్రవ్య, ౬. చట్టు, ౭. రాచిరాచి.

హృతభవజార్తి దిగంతైకకీర్తి
గతనతజన సముత్కార సంశ్రితార్తి
గమనీయ సకలజగద్వ్యాప్తకీర్తి
ప్రస్ఫురత్ప్రమూర్తి నేకముచక్రవర్తి
యొసఁగయుండిని సుమహోదాత్తయశుని
మ్మొసఁగఁగ మాహాత్మ్యద మహాద్భుతార్థిమస్క
సద్య ప్రసాదభాస్వద్గ్రస్తయుక్తు
హృద్యాగసద్య మహిమసంచరి ప్ర
నతులదృష్టాంతైకమూర్తిమహిము
రతిఁ దిసమ్ముతి దతికళాదక్షుఁ
ప్రత్యక్షకలియుగ ప్రమథగణేశు
నిత్యశివానంద నిరవద్యసౌఖ్యు
వినుతసాక్షాద్వీటనేషితారు ప్ర
ననుపమగానవిద్యాసంపత్తెంప్ర
విత్తేశసఖసఖు వీరసద్భక్త-
సత్తము సర్వప్రసాదసర్వాంగు
విస్మయాభిష్టుత విస్రుతక్రతుని
సస్మితముఖవికస్వరుని భాస్వరుని
శ్రీలింగపరికరు శివపదాచార్యుఁ

౧. సమన్వి(ర్పి)త.

బాలితస్వసమయప్రథితప్రతాపు
సందర్శనము సేయఁ జనుదేర భక్త-
బృందంబు సెలఁగ నంతియు నెదురేఁగి
యాన్యోన్య సందర్శనాన్యోన్యవినమి -
తాన్యోన్య వాగ్బంధురాలింగనాద-
సముచిత సత్క్రియ సత్కారపూర్వ-
కముగఁ జేరమరాయగణనాథుఁ దోడు-
కొనిపోయి భక్తసంఘంబు సహితముగఁ
జెనసి లింగార్చనల్ సేయించుచుఁ గని
శీలసంపన్నుఁడు సేరమవిభుఁడు
"వాలుమా లింగంబు పల్లెరంబునను
వడ్డింపమికి నౌక్క వ్రతము" నావుడును
"వడ్డింపఁగారాని వ్రత మేమి" యనుచు
నంబెన్న లేచి విన్నప మాచరింపఁ
"బంబి యీశుఁడు వ్యాఘ్రపాదాభిమోగ్రాఁ
దాండ³వ మాడ నుదాత్త వెలుఁగఁ
బాండురాంగుని యావ్య పాదదర్శనముఁ
గావించినప్పుడ కాని ⁴వడ్డింప
మీవిధంబున బాస యిద వ్రతం" ⁵బనుడు

---

౧. ంధనా, ౨. దగదొక్క, 3. వంబాషు, ౪. యర్పింప, ౫. బునవ.

నట్టిద కాకంచు నప్పుడు నంబి
నిట్టితాళము వ్రేసి చేసుత్తి మ్రొక్కి
తిరుపాట సేసుఁ బ్రార్థించి [1]నుతించి
"యురుదయాంభోని యిం[2]దొక్క మా చేల
ఒక్కక నిచ్చలుఁ జేరమ ప్రోల
నొక్కొక్కమాఱు సెన్నొయుఁదాండవము
నటియించుచును శివనాథ మన్నాథ
ఘటుకాంతి వెలుఁగు నీపాదంబుఁ జూ[3]పి
రక్షింపవే" యని రా[4]యఁడుఁ దాను
నీక్షితి సాష్టాంగమెఱఁగుడు శివుఁడు
నప్పుడు లింగపూజాంతంబునందు
నొప్పా[5]రు [6]నిజతాండవోద్ధతి నిలిచి
చేర[7]మ [8]మురజల ఝంకృతుల్ [9]సెలఁగ
నానాధ వాద్య [10]చూర్యాదులు మొఱయ
మ[11]లువక చిణిచిణి మణిఘుర్ఘురములు
సెలఁగ నాడుచుఁ దీర్పుచేఁ గాలుసూప
మఱిసంబియును జేరమయు భక్తతతియుఁ

---

౧. వేడుకను, ౨. దొంక, ౩. ప, ౪. యుఁడు, ౫. ర, ౬. సుర, ౭. ము, ౮. యావుజి; యావజ, ౯. దనర, ౧౦ తూర్యా, ౧౧. లయక.

దఱిఁదఱిమ్రొక్కుచుఁ దద్వ్యాళోద్యాప -
నం బాచరించి గణములు సేరమయు
సంబియు లింగార్చ[1]నంబు సెల్లించి
కడుఁబ్రీతి నిష్టలింగప్రసాదంబు
లడరభోగింపుచు నట్లహర్నిశము
శివభక్తితత్త్వగోష్ఠి ప్రసంగమునఁ
దివురుచుండఁగఁ గొన్నిదినములు సనిరాఁ
జక్రవర్తియు నిజాస్థా[2]నంబు సన ను-
పక్రమించుడు సంబి నటుభక్తియుక్తి
వాహనవస్త్ర సువర్ణాభరణ స-
మూహా ద్యభీష్టార్థ ముఖ్యవస్తువు[3]ల
రాజితకీర్తిఁ జేరమచక్రవర్తిఁ
బూజి[4]ంచి తద్భ[5]క్త పుంగవు ల్దాను
ననుషంగ విచ్చే[6]సి యయ్యావలూరఁ
దనరారుఁ గావేరి దరి నొక్కశివగృ-
హోపకంఠమునఁ గొల్వుండఁగ[7] నవల
వాపోవుచున్న య వ్యసిత యార్తార-
వంబును [8]హాహారవంబు నాలించి

౧. నమును జె, ౨. నికిఁ జన, ౩. లు, ౪. ంప, ౫. క్తి, ౬. సెన, ౭. నపుడు; నంత, ౮. నాహా.

"నంబి ! యిదేమిరా నంబెన్న! నంబి !
చెడితిరా" యని యేడిచెడి నొక్కవనిత
గడుఁజిత్ర మరయుఁడు "[1]గ్రమ్మన" ననుడు
దూతలు నని "యేల దుఃఖించె దిచట,
నాతి! యే[2]యూరిదానవు? నామ మేమి?
యెక్కడనుండి నీ వేతెంచి తిప్పు?
డిక్కడ నీ వేల యేడ్చెద?" ననుడుఁ
"బోదురుగాక మీ పోయెడి త్రోవ,
మా దిక్కరయ నేల? మాకును మీకుఁ
గారణం బేమేనిఁ గలదె? మే మాడు
వారము, బ్రాహ్మణవార, మ[3]ట్లయ్యు
నేకతం బొక్కతె యే నున్నయెడకు
మీకు వచ్చెడు ధర్మమే యేఁగుఁ" డనిన
'నోయమ్మ ! యేఁగక యుండఁడ మెట్లు?
వాయెత్తి యేడ్చుచు వాచరచుచును
[4]బనవుచు నఱచుచుఁ బలవరించుచును
బనుఁగొన నెన్నుచుఁ బలుమాఱు నిట్లు
నంబి నంబెన యని నంబిఁ బేర్కొను వి-
ధం బేమి? యెక్కడితల్లివి? నంబి

---

౧. క్రమ్మర; క్రమమున, ౨. పూరి, ౩. ట్లయిన, ౪. బనవుచు.

సుక్కడిసుతుండు? [1]ని దేమియాశ్చర్య?
మిక్కుటయున్నట్టు తెలుఁగింపు' మనిన,
"వారు[2]ఁడు గుంటెనపుచ్చ నట వేయుమాడ
[3]లకుఁ దాఁగాఁ బడిగొను న[4] యనుదినము
నంబి నా నొక్కగణం బంచు జంగ-
మంబు లొక్కఁగ విని మరుఁగొండ నంబి
పేరువెట్టితి నొక్కబిడ్డని, యట్టి
గారా[5]ముపట్టి యిక్కడఁ [6]జెట్టుగట్టి-
కొని [7]నాడుపట్టి [8]యెక్కుడు ముద్దుపట్టిఁ
గోసిపోవఁ [9]గాఁ బుత్త్ర [10]ప్రక్కనఁ [11]బట్టి మొసలి,
[8]నడపాటు ప్రాయమున వఱుతఁగలసె,
నడరఁ బుత్త్రుఁడు వచ్చినయదేఁడు నీకుఁ,
గుంటెనఁ బుచ్చు మిక్కుటపు భక్తుండు
గుంటెనఁ [9]బోవు మిక్కుటపుశంభుఁడుఁ
బడిఁ గొను నంబియుఁ బడివెట్టు శివుఁడుఁ
గమునర్థి నాసుతుఁ గావంగలేరె;
తన పేరి నంబిని దాఁ గావవలదె?

౧. నీ వెక్కడికల్లి (డనంబి), ౨. డు, ౩. ని, ౪. పు, ౫. చరల్; జర్లు, ౬. యిక్కన, ౭. దిట్ట, ౮. నడచాటు (డు); నడుపాటు, ౯. బోవు, ౧౦. బుచ్చు, ౧౧. క, ౧౨. రు.

మహిమ ప్రకరణము

తననంబి నంబిగదా యని శివుఁడు
తననంబి నంబి మున్ దాఁ గావవలదె?
యన నేల సేయుఁ దా నది యెట్లు లుండె,
వినుము నేఁ డే నేచ్చు విధముఁ జెప్పెదను:
నేఁడు నాయోరాలి నిజసుతు వడుగు
వాఁడు వాఁడును నొక్క వయసుగావునను
జెచ్చెర సుతుఁ డున్నఁ జేయనే వేఁడు
నచ్చుగా వడుగంచు నటలు వుట్టుడును
నవ్వోటు వేమ్సుట యవినీతి గాన
యివ్వోటు నొక్కతె నేడ్చెద నంచు
వృత్తాంత మంతయు వినుపింప దూత
లొత్తెత్తి నంబెన్న కల్గి విజ్ఞాప-
నం బాచరింపుడు నంబి నవ్వుచు ర-
యంబున నప్పుడ యతివఁ దద్వారుని
వెసఁ బిలువఁగఁ బంచి ’ "విప్రుఁడ నోసలి
పసుపు నక్షతలును బరి[3]కి[4]గద్దంబుఁ
బసుపు జన్నిదములు పసుపు నిదేమి?
మొస[5]గంగ నింట నేఁ డేమి శోభనము?

---

౧. ని, ౨. బ, ౩. గి, ౪. గంధంబు, ౫. కబ, ౬. మో.

నందను లెందఱు? నామంబు౧లెవ్వి?
వందుచు నేఁడేల వనిత యేడ్చెడిని?”
ననవుడు “నేఁడు నా యనుజు ద్వితీయ-
తనయుని వడుగు, సంతానంబు లేక
పెద్దగాలం౨బు మా ప్రియభార్య యుండ
నిద్దఱు జంగము లేతెంచి నంబి
నంబి యనుచు నొక్క నరుని గీర్తించి
యిం౩బైన బత్తి మా ౪యింటిఁ బైకొలిపి
పుట్టెడుఁ దనయుండు పుట్టెడు ౫నతనిఁ
బెట్టుఁడు నంబెన్న పేరంచు న౬రుగఁ
బుట్టెఁ బేరిడుదునాఁ బుట్టెనో పుత్త్రుఁ
డట్టునుగాక దైవాధీనమునను
౭బుట్టెనో యెఱుఁగము పు౮ట్టుడు నాతి
పెట్టె నా నంబెన్న పేరంత వాఁడుఁ
గావేరిలోఁ ౯జెర్లు గట్టియాడంగ
వారి మొసలి దే వచ్చి భక్షించె
మఱిలేరు పుత్త్రులు, మద్భార్య భ్రమసి
పెఱమనుష్యుని పేరు వెట్టిన నరుఁడు

౧. లేమి, ౨. ము, ౩. బసవ(గొం)డి, ౪. యింటిపై, ౫. నంబి, ౬. డు, ౭. స్త్రై, ౮. రె, ౯. జ(జె)రల్.

మహిమప్రకరణము

గావంగఁ బ్రోవంగఁ గలఁడె వాల్మీక-
దేవునిపే రేల ధృతిఁబెట్టెదవయ్యొ?
హారుఁడు గుంటెనవోవు నటె, వేయుమాడ
లరుదుగాఁబడివెట్టు నటె, నంబి కట్టు
నంబియు గింబి వినాకి గినాకి
నంబి పేరిడ్డ తనయుఁ గావలేరె?
గొడ్డువీఁగి కనినకొడుకు గారాము-
బిడ్డని మొసలి కొప్పించితిఁ గాక,
చెచ్చెరఁ గొడుకున్నఁ జేయనే నేఁడు
నచ్చుగా వడుగంచు నహరహంబునను
నది యాదిగా దుఃఖ మారద యింక;
నది యిట్టు లుండె మా కరుగంగవలయు,
ధర శివద్విజుఁడ స్వాధ్యాయపరుండఁ
బరమపతివ్రత భార్య సద్భక్తి-
యుత, మిథునమునకు [1]యోగ్యుల మేము
రతి నుమామాహేశ్వర ప్రీతిగాఁగఁ
దగిలి పెట్టినయట్టి దాన మనంత
మగు "దాన మణ్వపి చాక్షయం" బనఁగ
ననువు దీపింపఁ దా నర్థి నవ్విప్రుఁ

[1] ద, శి. క్ర.

గనుఁగొని నంబెన్న గన్నుల నగుచు
"నీవు సెప్పినయట్ల భూవిబుధేంద్ర
భావింప నీకొండు పాస లేమిటికి?
నంబి నంబియ నీతనయు మన్నెవేని,
నంబి గింబియ నీతనయు మన్నఁ గేని,
నానంబి శివునంబి యన్యావేనియును
నానంబిఁ బతి శివుఁ డయ్యెవేనియును
హరుఁడు గురుండన నొప్పు నది దథ్యమేని
హరుఁడును బశుపతి యది దథ్యమేనిఁ
నంబి నీతనయుండు బ్రదికెడుఁ గాక!
సంబరపడ నేల? చర్చింప నేల?
నంబియుఁ గలిగి పినాకియుఁ గలిగి
నాంబసద్భక్తి మహాత్మ్యంబుఁ గలిగి
నీయగ్రసుతుని సన్నిధియుఁ గల్గినను
జేయుఁ దా నడుగుఁ జెచ్చెర నేఁడ" యనుడు
"వత్తురే చచ్చినవారిర లేనాఁట
నుత్తములకు సిద్ధి యోగ్యమే యింక
భవభక్తిపరుఁడవు భాగ్యవంతుఁడవుఁ
దవిలి మ మ్ముడుఁగింప ధర్మమే నీకుఁ

---

౧. నంబినంబ, ౨. రు సే.

మహిమప్రకరణము

బాలువుగా నారిన పుం¹స్త్వంబుఁ గోల్పలను
గొలుకిన ప్రియఁ గలుగఁ జేదు సుతుచావు,
వలదా నీ³వడఁకింప నారక మమ్ముఁ,
గెలుపించి దాసంబు వెట్టు వే⁴నదియు
దేనికి రప్పించితి⁵ మహాపురుష!
నుం మని యేము స్తుతిమాలించెదవు,
మేను మహాదేవుని ముట్టంగ గొలిచి
యనుభవించెద ⁷వైహికాదిభోగములు,
ఘనుఁడ మ ముక్తికాని యీవింక
ననుభవింపగ మీద నపవర్గసుఖము?
వేసోల నీయాగి వేయును వచ్చి
బోమొద"మని తాను బోఁతియుఁ బోవ,
"భూసురోత్తమ! నోల పో నుద వింక
సుతుపేరుగొనిన నందనేన,
హరునిగుంటెన వుచ్చ నానంబినేన,
హరునిచేఁ బడిఁగొన్న యానంబినేన
మొసలి మ్రింగినయట్టి మద్దఁదనూజు
నసలార రక్షించు నానంబినేన,

---

౧. ండు, ౨. లి, ౩. వుడి(ది), ౪. య(యి)ది, ౫. వె, ౬. ని, ౭. సై, ౮. తిము; పవు, ౯. యే.

మొసలి పుత్త్రుని దిన్న యును దేవునకును
మసలక యొనుపు నీ మగువ నీక్షణము,
మీూతనూభవు నాఁడు మ్రింగిన మొసలి
యేతెంచి సుతుఁ గ్రక్కి యేఁగెడు, నేఁడ
చేయుము వడు గభిజిత్కాలమున స-
మాఁజియతంఁ గ సుతు” నంచు నర్థిఁ
గమియనిచ్చుడుఁ బులకలు మేన దొడరఁ
బ్రమదాస్రు లడర సంభ్రమలీఁ గ్రాలి
నలరుచు సాష్టాంగు లగుచు మ్రొక్కుచును
నలిఁ జెలంగుచు నమున్నతి మిన్ను ద్రాఁకి
యుపనయనోద్యుక్త యుక్తమై ప్రౌఁ
డపరిమిత ప్రీతి నరిగె నింటికిని;
సతియుఁ బుత్త్రోత్సవాసక్తి నరిగె
సుతుని మొసలి దిన్న చోటికి, నంత
నానందియును నసంఖ్యాత మాహేశ్వ-
రానీకమునకు సాష్టాంగుఁ డై మహాజ-
శంభుండు సేరమచక్రవర్తుల ప-
దాంభోరుహాసక్తుఁ డై తదీయాజ్ఞ
నాలింగమూర్తి నయ్యా! యని పిలిచి

---

౧. డు, ౨. యుతిం బగు

మహిమప్రకరణము

తాళముల్ వ్రేసి సప్తస్వరోదాత్త-
బంధురధ్వనిఁ దిరుపాటఁ గీర్తింప
సంధించి శివునిఁ బ్రసన్నుఁ గావించి
"మొసలి యాహుతి గొన్న ముద్దుఁదనూజు
నొసఁగవే యసమాక్ష ముద్యద్దయార్ద్ర"
యంచు విన్నప మాచరించుడు నయ్యు-
దంచద్దయాకరుం డంతకుఁ దలఁప
నంత నయ్యంతకుం డంతంత మ్రొక్క-
నంతకాంతకుం "డోరి! యంతక! మొసలి
దినినతనూజుఁ డెద్దెస నున్నవాఁడొ
కొనిర[3]మ్ము" నాఁ జిత్ర[4]గుప్తుండు "నీదు
భృత్యుఁడు నంబెన్న పే రౌటఁ[5]జేసి
నిత్యసాయుజ్యసాన్నిధ్యముఁ బడసి
యున్నాఁడుగాని వేఱొండులోకముల
న న్నందనుండు లేఁ" డని విన్నవింప
బ్రహ్మఁ దలఁచుడుఁ బ్రణమితుఁ డగుచు
బ్రహ్మాయు[6]రెండేండ్ల ప్రాయంబునందు
రయమున గ్రాహోదరంబున జీర్ణ

౧ ంచి, ౨. క్రి—, ౩. మ్ము, ౪. గుప్త (ప్రు) ప్రతీ (త్వదీ) య, ౫. యొరిరి, ౬. మూఁడే.

మఱిన యుర్భకుని నధ్యయనవయస్కు-
గర్భాష్టకప్రాప్తుఁ గావించి మొనసి
గిరిజాగనాధ దషిఁ గావేరిలోన
నుదకమధ్యంబున నున్న కాన్మాసలి
యుదరాగ్నిన పుత్త్రుఁ నుదయింపఁ గాంచి
పరిగి "యుదరాగ్నినం దున్న యస్థి
పరపుత్త్రు రప్పింపు వారెవ్వ" రనుచుఁ
గొన యెవర మొసలియు గొంపనఁ బా
యనమున ప్రవాహమున కెదుర్చి
'గనె నిచ్చె 'వచ్చె' నా నక్కుమారుఁ డపుడు
వదనగహ్వరమున నస్థి ధరించి
గడు నొప్పె గర్భాష్టకప్రాప్తుఁ డైన
కొడుకుఁ దన్నెటమున గొనివచ్చి దన
నుద్ధతి నాయూవలూరికి బోయి
వృద్ధాదు లటునున్న వారలకు
కావేరితటమునఁ గల్గిన కల్గి
భావించి విస్మయానందంగఁ దన్మతియు
నుల్లాస సుతుఁ గాంచి హర్షించి మించి
యుల్లంబు దళుకొత్త నురువడి నెయిది,

౧. ప్ర, ౨. ల, ౩. (గ్రస్థ)నాకు, ౪. ప్ర, ౫. నెగెడి; నేఁగి.

"వచ్చితా నంబెన్న ! వరతనూభవుఁడ !
వచ్చితా నంబెన్న ! వడుగ ! నాయన్న !
నాకున్న ! నాపట్టి ! నను గన్నతండ్రి !
నాకుమారుండ ! రా నాకుఱ్ఱ !" యనుచుఁ
గూర్మి నెక్కొన నెత్తికొని కౌఁగిలించి
యర్మిలి నందంద యప్పళింపుచును
జను గనఁ దొరఁగు నాస్తన్యధారలను
గనుఁగవ హర్షాస్రుకణపూరములను
నెన్నార సుతు నభిషిక్తుఁ గావించు-
చున్నయత్తఱిఁ బతియును నేఁగుదెంచి
సుతుని గౌఁగిటఁ జేర్చి సూరెంజనులు
నుతియింప సతియుఁ దానును దనూభవుఁడు
నరుదొంద నంబి పాదాంబుజంబులకు
నరుసఁ జేరమచక్రవర్తికి మ్రొక్కి
యొనరారు సూక్తి "గ్రాహోదరజీర్ణ"
మనఁగ "నంతకముఖాదానీత వా" న-
నంగ మొసలికడుపునను జీర్ణమైన
పింగలి నొకవిప్రు ప్రియపుత్త్రు నంబి
నొనర నంతకముఖంబునన రప్పించి

౧. కూన, ౨. పెంగలి.

కనియెఁ గేవలభక్తగణనిధి మఱియు
హరి గరుడారూఢుఁ డై సుదర్శనము
ధరియించి వైష్ణవోత్తమభటు ల్గొలువఁ
బంచి తత్సాక్షి "స్వార్చాంబుజగ్రా[1]హి-
ణాం" బని శ్రుత్యాయ స్వార్చాంబుజగ్రాహి
యవ్వ గజేంద్రు మొసలియొల్లు వట్టుటయుఁ
దవిలి విష్ణుండు యుద్ధం బాచరించి
కాని గజేంద్రుని గావంగ లేఁడ,
యీశానంబిమహిమ మే మేమందు మనుమఁ
గ్రచ్చఱ నట మున్న గ్రాహోదరంబు
సొచ్చినయప్పుడు వచ్చినజముని
తిపుచ్చినఁ బ్రాణంబు వచ్చిన దనియుఁ
దెచ్చిన పుత్త్రుని వచ్చిన విప్రు
నెచ్చిన వనితకు నిచ్చిన నంబి
[3]నెచ్చినమహిమకు మెచ్చిన [4]భుఁడు
విక్రమభక్త నిర్వక్రక్రమా ప-
రాక్రమార్క్రముఁడు సేరమచక్రవర్తి
విశ్రుతాసంఖ్యాత వీరమాహేశ్వ-
రశ్రేణియును [5]నుబ్బి ప్రస్తుతింపఁగ న-

---

౧. హా, ౨. చ, ౩. వి, ౪. భుజుండు, ౫. వంబి

మస్తమానవులును మస్తకన్యస్త-
హస్తులై జయవెట్ట నంత నాద్విజుండు
"నంబి! నంబెన్న! యానందస్వరూప!
నంబి! నంబెన్న! యున్నతజగద్దీప!
కత లేల మీధర్మకపిలెల మేము
గతియును మఱియు నేడ్గడయు నీ వన్న
దాన మొక్కటి వేఁడఁ దనకు సత్పుత్త్ర-
దాన మిచ్చితి మహాదాని! మహాత్మ!
దేవ! భవన్నామధేయుని నంబిఁ
గావుము ప్రోవుము కరుణాబ్ధి!" యనుచుఁ
దివిరి ద్విజత్వంబు ద్విజులు కేలనఁగ
నవనీసురోత్తముఁ డాశ్చర్య మెసఁగ
నంబెన్నయాజ్ఞాపనంబునఁ జిన్న-
నంబి కప్పుడ యుపనయనంబు సేసె,
"నేత్రయి నంబి మహిమ్మత మఱియుఁ
జిత్రంబు వేయును జెప్పనే" లనుచు
నఖిలభక్తాళిక మంకనల్ సేయ
సుఖలీల మల్లికార్జునవిభుఁ డంత

బసవేశ్వరచరిత్రకథనము

గణములు గొలువను దృప్తిగాఁ బర్వ మపుడు
యొనరంగఁ బెఱుంచి యుచితముల్ దనర
వరవస్త్రభూషణావళులఁ బూజించి
యరయంగ గంధపుష్పాదులఁ దనిప
కర్పూరసహితంబుగా నిడియంబు
లర్పించి భక్తసమగ్రత మెఱసి
గానందగీతంబు లర్థిఁ బాడుచు శి-
వానందలీలలు సందడి యాడుచును
శంకరగీతముల్ సరసతఁ బాడుచును
శంకరలీలలు జతులకాడుచును
బరమశివానందభరితుఁడై మఱియు
హరగణంబుల యున్న యవసరంబునను
బటుభక్తిఁ గర్ణాటభాష యర్థించి
యటమున్న బసవదండాధీశుకడకుఁ
బుచ్చిన జంగమంబును భక్తవరులు
వచ్చి యా బసవన్న పరమహత్త్వంబుఁ
బ్రస్తుతింపుచు సమర్పణ సేయ బసవ-

౧. క, ౨. ప, ౩. వి, ౪. దనర, ౫. వి, ౬. ఘు, ౭. తిమై, ౮. జాగ్రణులు, ౯. ప, ౧౦. యు.

హస్తానుగతభూతియందు నంతటను
గర్ణాటభాష సాంగముగఁ బ్రాణేశుఁ
గర్ణాటగీతసంగతులఁ బాడుచును
మఱియును బసవయ్య మహిమలు వినుచుఁ
దఱిఁదఱి బసవనిన్నఁ దలఁచి మ్రొక్కుచును
వినుకలిసుఖము సిల్వాలివోవునంత
గనుకలినాత్మ ముంగలి దొంగలింపఁ
బాపకురాత్రియ్య బసవాక్షరత్ర-
యోపలాలన పరనోన్ముఖి మనుజ-
రక్షణాపేక్షుఁ బ్రత్యక్షత్రిచక్షు
ద్ర్యక్షప్రసాదపంచాక్షు సాక్షాత్క-
హోక్షు ఫాలాక్షప్రయుక్తఫాలాక్షు
శిక్షితప్రతిపక్షు శివభక్తిదక్షు
నక్షీణకరుణాకటాక్షవీక్షణ సు-
రక్షిత స్వసమయపక్షు నానత ము-
ముక్షు సంస్కృతపాశమోక్షు గుర్జనప-
రోక్షు సితతూరరుద్రాక్షవిహిత-
పక్షుఁ గ్రియావక్షు దక్షమహాధ్వ-
రక్షయురక్షసద్వృక్షు జంగమప-

---

౧. వ, ౨. య్యా, ౩. ని, ౪. కా, ౫. క్తు.

మఱియు బసవగణాధ్యక్షు సద్గుణము
వి ంతు ననువింత వేడ్కమై నంత
స్ఫుటకీర్తి మల్లికార్జునుండు గల్యాణ-
కటకంబునకు నభి[1]గమనంబు సేయ
మారారిసద్భక్తమండలి దాను
నూహూర సద్భక్తు లాగి నెమకొ నంగ
ముదమున నిరుగుడుమునులకు వేతెంచి
గదమలా త్త[2]ము నిరిచాకి[3]రాజయ్య
ప్రవ్యక్తభక్తి సారంగేశు నంద
నవ్య[4]సీమాలంఘునప్రతాప
నతులత్రికాలలింగార్చనా[5]యుక్తి
సతతజంగమపరిచర్యానురక్తి
శివ-భక్తత[6]త్త్వ గోష్ఠీసముద్యుక్తి
యవఘాత పూర్వవర్ణాశ్ర[7]మవ్యక్తి
శ్రుతివోదితాచార సుపథప్రయుక్తి
మతిఁ గొనియాడుచు మండితుల ని-
జాగ్రశిష్యుం డన నమరు [8]దోనయ్య
కగ్రజుండై ప్రతోద్యన్నిష్ఠ వెలయ

౧. గమ్యంబు, ౨. త్తలు, ౩. దేవయ్య, ౪. శివా, ౫. స, ౬. భక్త; తత్త్వ, ౭. వ, ౮. దోనమయ.

నావీరచాకి[1] రాజయ్యచే భక్తి-
భావనమైఁ బ్రణిపత్తిఁ గైకొనుచుఁ
గర మనురాగసంగతిఁ బానుగంటి
కరుగు దేరఁగ శిష్యుఁ డైన బాడరువు-
గోవిందప్రెగడయుఁ గోరి [2]మాహేశ్వ-
రావలియును బురం బభిరమ్యముగను
[3]ల్లైష జా[4]యం బిప్పించి రంగ-
వల్లులు వెట్టించి వాడవాడలను
ముకుళ[5]ల్లవమా[6]లి ముక్తాఫలాది-
మకరతోరణములు మార్గపార్శ్వముల
నుప్ప[7]ర[8]పట్టంబు లొగిఁ [9]గప్పడములు
నుప్పరగుల్లు మహోత్కృపతాక-
ములు వాతపూరణాంబులు నాతపత్ర-
ములు నలంకారించి మొత్తము గ్గాఁ[10]గ
నిర్ఘవాద్యధ్వను లెల్ల మూర్ఛిల్ల
శుద్ధసాళగగీత సూళాదు[11]లులియ
నంతంతఁ గోలాట లంతంత జోఁక
లంతంతఁ గేళిక లభినయింపంగఁ

౧. దేవయ్య, ౨. మ, ౩. వ, ౪. వంటంబు, ౫. గల్ప, ౬. క, ౭. యి, ౮. తాళగ; సాగర, ౯. లా, ౧౦. లోలము, ౧౧. బో.

జాంగుభళా! యనుచు శబ్దముల్ మ్రోయ
పొంగుచుఁ బురజనుల్ విభ్రాంతులుగను
గోవిందప్రెగడయు గురుపాదసరసి-
జాతలోకనవంద్య నాసనానమునిన
నంత ననంతసాష్టాంగంబు లిడుచు
సంతతోత్సవలీల స్వర్ణపాత్రములు
భ్రాజిల్లు దివ్యాభరణసమూహములు
రంజిత [3]కనకాంబరప్రతానములు
నానాఫలంబులు నానాప్రసవవి-
తానంబులును సుగంధద్రవ్యములును
గర్పూరసహితంబుగా విడియంబు
లర్పించి మఱియు సాష్టాంగుఁడై మ్రొక్కి-
యానందజలముల నడుగులు గడిగి
పూని స్వకీయహృత్పుష్పంబుఁ బూన్చి
సతతసద్భక్తి వాసనధూప మిచ్చి
నుత[4]సంస్తవనవాద్యంబు నివాళించి
తనుమనో[5]గతనివేద్యంబు లర్పించి
వినుతానురాగ మన్నడియంబు నిచ్చి
నుత నవరత్నసంగత హేమసల్లి-

౧. ప్ర; పె, ౨. గ, ౩. దివ్యాంబ, ౪. సంస్మర, ౫. ధన.

లిత పుష్పపుష్పాంజలి త్రయం [1]బెత్తి,
క్రమమొంద [2]గురుపదకంజంబు లి[3]ట్లు
సముదతాత్త్రాంగ చేష్టల భజించి,
యధిగతప్రాణ దేహార్థముల్ భక్తి-
విధి “సద్గురుభ్యో నివేదయా” త్తన ని-
వేదించుచును సల్లి ఖినమితుండగుచు
నాదట దర్శించు నలని యన్యోన్య-
సందర్శనాన్యోన్య [4]సంస్పర్శనాన్యోన్య-
సంద[5]నాన్యోన్యవిజ్ఞానచిత్తు లగుచు,
సంతసం బందిత మల్లికార్జున ప్రభుని
గంతుసంహార[6]భక్తగణసమూహంబుల
దోస్త్ర[7]రం బండితేంద్రుండు నప్పురికి
నేత్రరం దళికొత్త నేతెంచునెడను
బుణ్యాంగనలుం గుణాఢ్యపురుషులు నెరవి
గణ్యపద్మాక్షైకగణ్యు జగద్వ-
రేణ్యు సద్గుణమణిపుణ్యు వీరాగ్ర-
గణ్యు సన్నిహితకారుణ్యు సజ్జనశ-
రణ్యు విధూతకార్పణ్యు నగణ్య-

౧. బోసగి, ౨. గుర్వంఘ్రు, ౩ ట్ల, ౪. పన్నాతా, ౫. నా నంద, ౬. విభు, ౭. రు.

పుణ్యు నానతాకృతపుణ్యుఁ జూచుచును
మస్తకవిన్యస్త హస్తాబ్జు లగుచుఁ
బ్రస్తుతింపఁగ నరపతి విని మ్రొక్క-
స్వచ్ఛ సద్గురుభక్తి సంపద మెఱసి
“గచ్ఛతః స్వస్తతో గచ్ఛే” త్రాసంగ,
లలి “గ్గురోశ్ఛాయాం నలంఘునే” త్రనఁగ,
మలువక “గచ్ఛేన్న మస్కృత్య” యనఁగ,
ముంగల నిజ గురుమూర్తి యేఁగంగఁ
బింగ[3]లి గోపింద ప్రెగడ దచ్ఛాయఁ
ద్రొక్కక దాఁటక ప్రక్కనచోటిఁ
ద్రొక్కక దాఁటక తొలఁగి మ్రొక్కుచును
నంతంత మఱియు సాష్టాంగంబు లిడుచు
నంత స్వకీయ గృహాంతరంబునకు
గురునాథుఁ బ్రీతిఁ దోడ్కొనిపోయి యచట
నురుతరసింహాసనోపేతుఁ జేసి
స్వామి శ్రీపాదమజ్జన మాచరించి
శ్రీమతి పాదాంబుసేవనుఁ డగుచు
ఖ్యాపితభక్తి నక్షతగంధపుష్ప-
ధూపదీపాదు లుద్యుక్తి నర్పించి

౧. ప్ర, ౨. రుచ్ఛా, 3. లః ౪.

నలి "స్వగృహం స్వధనం చైవ" యనఁగఁ
గలయంగఁ దమయింటఁ గలయంతవట్టు
ధనము ధాన్యంబు గోధనము వాహనము
లనుపమ చీనిచీనాంబర ముఖ్య-
వివిధాంబరావళుల్ విస్తృతానర్ఘ-
నవరత్నఖచిత నానావిధాభరణ-
ములు[2] సుగంధద్రవ్యములు నటుగూడ
నిలుసూఱగా [3]భక్తి నెలమి నర్పించి
యంత గురుప్రసాదాబ్ధిఁ దేలుచు ని-
రంతర భజనానురక్తి నర్పింప
నిచ్చలు శివభక్త నివహాలయముల
నచ్చుగా దేవకార్యములు విఘ్నాతి-
వీడియంబులు[4]ను వివిధదీక్షలును గ-
ణాడంబరములు మహాపురాతను[5]ల
పండు[6]వుల్ వర్వముల్ వాటిజాతర ల-
ఖండితంబులుఁ గేళికలు నుత్సవములుఁ
జిలివిలిపోవంగ శివతత్త్వగోష్ఠి
నలరుచుఁ బండితయ్యాయు భక్తవరులు

---

౧. తముఖ్య, ౨. ను, ౩. నప్పుడె, ౪. వీరవివిధదీక్షలంగ, ౫. లు, ౬. గ; గుల్.

ననయంబు భక్తిసుధారసాపార-
వనధి నోలాడుచు వర్తింపుచుండ
మహా ధనకేశు నామయ్యగా రంద
సహజైక లింగనిష్ఠావృత్తి నడపఁ
దనతోఁడి తెంకణంబుగని యసహ్యమునఁ
జని “యుదయాచలేశ్వర! నీదు పెద్ద-
తెంక నామనఁ బిస్సి లెక్కసేయుదువు,
గొంకక పెట్టించుకొనియు మీఁదస్వఁ
బాఱంగనైచుఁ దా భక్తుండ ననుచుఁ,
జేసిన నాఁడు, పెజ్జరికొల్లండు,
నండితేంద్రునియొద్ద భక్తులయొద్ద
నుండు నిన్నటఁ గోల నోచింతప్రద్ద,
[2]నష్టారేఁ జూడు భూనాథ! చేఁడెనుఁడు
నమ్మరాశుఁడు “నామ! రప్పని పలిచి
కొమ్మిచ్చుటనె యంచుఁ దప్పువెట్టుడును
[7]దమ్మభూమీశు నొద్దన పాఱవైచి
వరగురుధ్యాన పూర్వక భస్మలిప్త-

---

౧. పూరిత, ౨. నిశిఁజేలుచు, 3 డు, ౪. తెంతయూనసహ్య మూ (ము)న; లుఁగలియుసహ్యామున, ౫. ల, ౬. రా, ౭. నమ్మతే (తే), ౮. డు, ౯. దప్పు.

కరతలుం డగుచు స్రుక్కుక పతిఁ జూచి
"తగవగు సేవకధర్మంబుఁ దలఁప
నొగిఁ దమ్మికైనఁ జేయొగ్గనే కాక
తగునె కేవలభక్తి ధర్మంబుఁ దలఁప
మొగిఁ బ్రసాదేతరంబునకుఁ జేసాఁప?
నర్పింపఁగారాదు హరున కితమ్ము,
నర్పితేతరవస్తు వది గొనరాదుఁ,
జోళవాఙ్కకాక క్షోణీశ లేశ
వేళవాఁకఁ గర్తవే? యటులైన
స్వార్థజంగమపూజనార్థ మీయర్థ
మర్థసంఘటనార్థ మది యదు సేవ
యరయఁ దత్సేవార్థ మంగవిక్రయము,
ధరణీశ! యటుగానఁ దనశరీరంబు
నమ్మినవాఁడఁ గా కాచార[3]నియతి
నమ్మినవాఁడవే" యనవుడు నృపతి
మదిఁ గోపమను చిచ్చు మదమను గాలిఁ
బొదలుచుఁ దరికొన్న భూమీశుఁ డంత
నుడుకుచు "[4]నేమేమి యోరోరి! నామ!
పడవైచితివి దమ్మ భక్తుండ వనియొ

౧. కిఁగా, ౨. లనిన, 3. విరితి, ౪. వంతింతియో.

ధ్రువము నీకొలందిభక్తుల యిలాస్థలిని
నవనీశునకు బంటులైయున్నవారు,
దన్నులుదినువారుఁ దన్నిచ్చువారు
నమ్మినమంత్రులై నా[1]డుచెడువారుఁ
బానలొండేల మాబసవరాజాడ-
గా నడవ[2]రె సేవకప్రకారమున?
భువి వారికంటె నేపాల్కి నీవొక్కఁ
డవయుఁ గడపరానియట్టి భక్తుఁడవె?
లెంక! నామన! భక్తిబింకంబు [3]లుపుగు,
కొంకక పూసారెకును దప్పవట్ట
నేచి[4]మైమెఱుఁగక యిలఁ దప్పఁ బొఱ-
వైచిన తప్పు మైపడి సహించితిని,
రా! యింద! కో! తప్పు, రతినొల్లనేని
మాయొడల్ మాకిష్ట మాటలే"లనుడుఁ
"గొలిచిన నెపమునఁ గొసరక [5]నన్నుఁ
బలికిన భూమీశ! పలికితిగాక
యనఘుల నవిరతానన్య శరణ్యు-
లను భక్తగణనాథులను బల్కఁ జన్నె?

---

౧. డిచెడి; డిచిన, ౨. ర, ౩. లి, ౪. మెయ్యి, ౫. తన్ను; యున్న.

కొలుతురే భవుల భక్తులు, గొల్చిరేనిఁ
గొలిచిరిగాక లోకులయిండ్ల బంల్లె?
సద్గురులింగప్రసాదము వాప-
తద్గత చిత్తుల తమ్మలు దిండ్రె?
యిష్టలింగప్రసాదేచ్ఛానుభవులు
గష్టమానవుల యుచ్ఛిష్టముల్ దిండ్రె?
సంగతలింగ ప్రసాదైకసుఖులు
లెంగి మనుష్యుల యెంగిల్లు [3]దిండ్రె?
బసవయ్య గొలువఁడే భవు ననియెదవు,
బసవయ్యమహిమ యేర్పడ నెర్గ వీవు,
వసుధకు సద్భక్తివర్ధవార్థముగ
బసవని శంభుండు [4]వంచునత్తఱిని
స్ఫటితులాయష్టి సంపుటభూషణాదు
[5]లిటఁ[6]గల్లె లేక యెత్తెఱుఁగంగరాదు,
వరఘూర్వ శుద్ధసు వ[7]ర్ణాంతరంబు
నొరగల్లు లేకున్న [8]నొగినెర్గరాదు,
శోణపాషాణవిస్ఫూర్తి ఘర్షించు
శాణంబులేకున్నఁ జన దట్లుఁగాక,

౧. దముల్, ౨. ంట్లు, 3. దిరె, ౪. పనుచు, ౫. తె, ౬. ట్లు, ౭. ర్ణోత్త, ౮. నెఱుఁగంగ, ౯. కెఱుఁగ.

మెంతచే ఏత, మయిలలచే మడుఁగుఁ,
జండిచే శూరుండు, జాగచే సాధ్వి,
ఖలునిచే [1] ఘనుఁడు, దుఃఖముచేత సుఖము,
నలుపుచే గౌరవర్ణముఁ, బ్రపంచంబు-
చేఁ బరమార్థైకసిద్ధి, వాఙ్మాయ-
చేఁ [2] ణ్యాసంప్రాప్తి, నేఁత్రిచేఁ పు,
సీతుచే నుష్ణంబుఁ, జీకటిచేత
జ్యోతి, యసత్యంబుచేత సత్యంబు,
భవిచేత భక్తుండు బరు[2]వడి మఱియు
పవిదిని బసవయ్య పటుమహత్త్వం-
గుణజ్ఞమైన [4]బలిదూషకునిచేతఁగాని
మెఱయదంచుఁ దలంచి మ్రాపుఁ జెతుణంబ
కంటకాసురుఁ డనఁగా నొక్కదివిజ-
కంటకుఁ బ్రతిపక్షుఁగాఁ బంప, నసురి
వృత్తిపై జనియించి బిడ్డలుఁ గనఁగఁ
బ్రసిత బల్లహపట్టభద్రుఁడై యంత
నెసకఁ గప్పడి సంగమేశ్వరంబేఁగి
బసవయ్యఁ దోడ్తెచ్చి బండాఱువిచ్చి

---

౧. ఖై, ౨. జెంవుఁ జెందంపు (జేదేవు), 3. సంగమునే,
౪. పటు.

యసమ సకలనియోగాధ్యక్షుఁ జేయ
బసవయ్యయును లసద్భక్తిసంయుక్తి
*నరిఁ[1]బేర్చి జంగమార్చనలు సేయుచును
నరపతిరాజ్యం నడపుచునుం[3]డుఁ,
బతియుఁగదాయని పనియేమియనఁడు,
ధృతిఁదక్కఁ జేయఁడు దేవువిన్నపము,
మో[4]డ్వఁడు సేతులు, మ్రొక్కండుసాఁ[5]గి,
కీ[4]డ్వడి గద్దియక్రింద నుండండు,
శివభక్తిపరువయ్య జియ్య యన్నాడిక
నవసిశువంకింపఁ డిట్లునుఁగాక
కదిసిన మిండజంగమమున కధిపు
నెదురను బండరు నిఃఖుసూఱ[6]విడుమ
జంగమంబునకు బిజ్జలు[2]సతి నిచ్చె
వంగక యతఁడెక్కు వాహనం బిచ్చె
ధర నిట్టిశివళధర్మము గ్గాలవె
యురువరుదని నను లద్భు[3]తం బంద

* ఇక్కడ మాద్రిసప్రతిలో "వస్త్రసవాదితనుపుణవర్జితుం డగుచు" అని ఒక్కపాఠమే ఉన్నది.

౧. దే, ౨. తా, ౩. డ, ౪. ద్వ, ౫. గి, ౬. విచ్చి; యిచ్చి (చ్చె), ౭. =ర్థి.

నప్పటికప్పటి కాబిజ్జలుండు
దప్పులు పట్టుచు దండింపఁ గొనుచు
నప్పటికప్పటి కాబసవయ్య
దప్పక శివుమహాత్మ్యముఁ బ్రతిష్ఠింప
నల్లయ్య మధువయ్య యను భక్తవరుల
బ్రల్లదుఁడై రాజు వధియింప, నతని
మాయాత్రైశ్వర్యంబు నణఁగఁ బ్రతాప
మాయుష్యమును భవిష్యము రాజ్యరమయు
నవయఁగఁ జూచి కృత్యలనుపేరు వారుని
కవిసలియఁ దునుమాడి కల్యాణకటక
మీఁదికి భక్తి మహాసిద్ధి పెద్దఁ
బాదుగా శివుఁ బూజించు బసవనమంత్రి
మగలుక జగదేవ ముఖ్యప్రధానులు
వొసపారి బిజ్జలుఁ బొరిగొని రట్లు,
యడపద రేచయ్య యన నొకభక్తుఁ
డడరి రుద్రేశ్వరు సడపం గాడు
నావేఁగిపల్లిభాం డల్లోకర్నాడు

౧. దలఁప, ౨. మధుపయ్య, ౩. ప్లత్రైశ్వర్యమరయు, ౪. లేదు, ౫. జే, ౬. షి, ౭. ంప, ౮. క, ౯. పి, ౧౦. ర.

మహిమ ప్రకరణము

దేవియుఁదాను నతి[1]ప్రియగోష్ఠి
నున్నెడ నం[2]దొక్క ండొక్కయాఁబోతు
జన్నియ సెడఁ[3]గట్టి [4]దున్నంగఁ[5]జూచి
భక్తులు [6]పొడిచిరా పాపాత్ము[7]ననుచు
వ్యక్తిగా యామికుల్ వచ్చి చెప్పుదును
నదియుఁ దానెట్టిద[8]ఁబోతనంగ?
నదిగాక జన్ని[9]య యదియుఁ దానెట్లు?
జన్నియఁ జెడఁజూడు చందంబదెట్లు?
జన్నియ[10]ఁ జెఱచినఁ జంపంగనేల?
యనవుడు నంతర్గృహావాసియైన
వనిఁ గటాక్షించి [10]వరుఁడు నవ్వుచును
బ[11]లుకపై నాఁబోతు భావం[12]బు వ్రాసి
తొలఁగక నా[14]ఁబోతు తొడలింగముద్రఁ
బటు[15]శరంగ వ్రాసి బ[13]లుపంగ [16]నంద
యటుసూ[17]డె నిటుసూ[16]డె [17]ననుచునమ్ముద్ర
సెప[18]వ్రేయఁగని తన చేనున్న సురియ

౧. ప్రీతి, ౨ దొక్కడొక్కట, ౩. చూడు; చూచి; నటు, ౪. డున్నంగ; దున్నెడ, ౫. నెరంగి; నెఱిఁగె; యెఱిఁగి, ౬. దొ, ౭. డె, ౮. ద, ౯. చెసెజూచె, ౧౦. వచ్చి, ౧౧. ల, ౧౨. రయం, ౧౩. ల, ౧౪. చేన, ౧౫ ర, ౧౬. డు, ౧౭. మ, ౧౮. ప్రా.

వడిఁ బాన్పు సా రాజు వనిత బిడ్డలుఁ
నలువొడ్చె నిబ్బ ఓడ్చెననుచు రేచయ్య
కుటిలాత్ము వేఁగీసుఁగూడంగఁ బాడిచెఁ
గాన భక్తులు సేవకస్థితిఁ గొల్చి
కేనిఁ గొల్చిరి గాక యిల సత్ప్రథంబు
విడుతురే నక్కట్టి విధిఁ బ్రాణమైన
విడుతురు గావున సేయును నేల
భక్తులు గొలువరే భవుఁ దొల్లి యనుచు
భక్తులన జపల్లి ప్రతిఁగొల్పఁదగునె!
భవుఁగొల్వఁడే తొల్లి బసవరాజనుచు
భవుఁ గొలిచెడువారు బసవయ్యయట్ల
బంధులఁ బిలుచుఁ దత్ప్రణిపదం
సంధింపవలవదే జంగము బాప?
భవుఁగొల్వఁడే తొల్లి బసవరాజనుచు
భవుఁ గొలిచెడువారు బసవయ్యయట్ల
చేయంగవలవదే, చెప్పరే గన్న
కాయలు ప్రాణలింగంబులుగఁగ?
భవుఁ గొల్వఁడే తొల్లి బసవరా జనుచు

౧. బాచి; జావి, ౨. ట్ర, ౩. ర్చె, ౪. రి, ౫. లా, ౬. యం.

భవిఁ [1]గొలిచెడువారు బసవయ్యయట్ల
యసమాక్షుఁ డేకరూప మైవచ్చి వేఁడ
నొసలికన్ను మూసి కొనంగవలదె?
భవిఁ గొల్వఁడే తొల్లి బసవరా జనుచు
భవిఁ గొలిచెడువారు బసవయ్యయట్ల
మిండయ్య వేఁడుడు మోలుత వస్త్రంబు
లొండొండ మొలవంగ నొలిచియీవలదె ?
భవిఁ గొల్వఁడే తొల్లి బసవరాజనుచు
భవిఁ గొలిచెడువారు బసవయ్యయట్ల
[3]పడఁబోయి దవ్వుల బసవ[4]రో యనినఁ
బడకుండఁ గాళవ్వఁ బట్టంగవలదె ?
భవిఁ గొల్వఁడే తొల్లి బసవరాజనుచు
భవిఁ గొలిచెడువారు బసవయ్యయట్ల
[5]తఱలి దివ్యామృతధారలు వెల్లి
వఱుపంగవలవదే భక్తుని[6]మేన ?
భవిఁ గొల్వఁడేతొల్లి బసవరాజనుచు
భవిఁ గొలిచెడువారు బసవయ్యయట్ల
మిండ[7]జంగము[8]లకు మేదినీశ్వరుని

---

౧. నిగొల్పు, ౨. ల, ౩. పడుచుండి, ౪. రాజ, ౫. తఱఁగి; తలరి, ౬. తలన, ౭. య్యాలకునిచ్చి, ౮. వకు(క్రీ).

బండరు[1]వాసగి తాఁ బడయంగవలదె ?
భవిఁ గొల్వఁ జేతొల్లి బసవరాజనుచు
భవిఁ గొలిచెడువారు బసవయ్యయట్ల
భావజారికి సమర్పణసేసి విషము
ద్రావంగవలవదే ధర?——నట్లుఁ గాక
చూడఁజూడఁ జె[2]నుఁగు బొమ్మయ్య వేఁట
లాడఁ జేయని వేఁటలాడెడువారు
దనచేతఁ జచ్చిన దండిమృగములఁ
దనువుంతోన యుత్పాద్యమానము[3]ల
నిచ్చలు[4]జొ[5]న్నయ్య నిటలాక్షుపురికిఁ
[6]బుచ్చినభావనఁ [7]చ్చంగవలదె ?
కావింపఁ జే హింసఁ గన్నప్పఁ డనుచుఁ
గావలు [8]లై హింసఁ గావించువారు
గన్నప్ప గన్నుఁ దక్కఁగ నిచ్చినట్లు
గన్నిశ్వరునకుఁ దక్కంగ నీవలదె?
వారలచరితలు వారికె చెల్లు
వారలమహిమలు వారికె చెల్లుఁ
గాక వారలప్రతిగట్టి వర్తింప

---

౧. వీపుచే, ౨. ల, ౩. ల, ౪. బొమ్మన్న, ౫. జో, ౬. కై, ౭. నక్కడిసీయ, ౮. క.

మాకొలందిమె యింక మాటలేమిటికి
నొప్పింతు నీకు నీ యొడలు భూనాథ
యొప్పఁగొమ్మనుచు నయ్యుదయావనీశు
చేనున్న సురియఁ జెచ్చెరఁ [2]చ్చుకొనుచుఁ
దానెక్కి గోపురద్వారహర్మ్యమున
ప్రమథపురాతన [1]ప్రత్యగ్రభక్త-
సముదయ శ్రీపాద జలజాత్ముఁ డగుచు
మును మునీంద్రునిశాప ముసలావశేష-
మున [3]న యాదవులు నిస్తూలమైనట్లు
దడయ [4] సురియచేతన వీనివంశ
మడరంగ నిస్తూల మయ్యె[5]డమనుచు
నలుగు[6]పై మంత్రిక్తమగు భూతిఁ జల్లి
తలఁకక లింగార్పితము సేసియంత
నలుగుమోహ[7]ణమున హస్తంబు[8] దొడిగి
ఝుళిపించి నివిడి పార్శ్వంబుల నివిడి
క్రుమ్ముడి వామహస్తమ్మున నిడి ర-
యమ్మున యామ్యహస్తమ్మున నలుగు
గళమున సంధి[10]ంపఁ గరతలంబంద

---

౧. ప్రాక్తన, ౨. ప్తు, ౩. న్న, ౪. దున, ౫. న, ౬. న, ౭. జలి, ౮. హస్త, ౯. ష్మి, ౧౦. ంచికర.

తలస్రేలుచుండె నెంతయు సద్భుతమ్ము
దళుకొత్త ధవళేశ! ధవళేశ! యనుడు
నలి రజతాద్రికి నామయ్య యరిగె
ఘణఘణ యని చేతి ఘంట మ్రోయంగ
బ్రమలింప నోహిళప్రభుం డేగిసట్ల
యింత్తవృత్తాంతము నెఱింగి దూషకజ-
నాంతకమతి మల్లికార్జునారాధ్య-
సత్తమోత్తముఁ డంత శాపోదకంబు
లెత్తి యశేష మాహేశ్వరకోప-
వహ్ని నామసగణ వ్రాతైకకోప-
వహ్నిప్రహారి తావారిధోన్నతశి-
ఖావలిచే "నుదయాభిధానావ-
నీవల్లభశ్చ" నా నెఱి నుదగావ-
నివల్లభుని సమన్వితమహాపాప-
దావమునను "సపుత్రకళత్రమిత్ర-
బాంధవో" యన సుతాత్తకళత్రమిత్ర-
బంధుప్రధానాప్రభట కరితురగ-
బలచమూనాయక ప్రభృతులుఁ దాను

౧. శ్రీ, ౨. యమ్రోయ, ౩. గ, ౪. పోధను, ౫. శాపః దావ, ౬. తా, ౭. స్త.

మహిమప్రకరణము

జెలులు "వినశ్యన్తి క్షిప్రం పరం వి-
దూషకో" యన నిష్ఠ్రుంగాడ"మనుచు
రోషించి మల్లికార్జున పండితయ్య
శాపోదకము లెత్తిచల్లె నక్షణమ
చూపఱకును భీతి సోద్యంబుఁ [3]బొందఁ
గాదింక సీ పానుగంటనుండఁగ మ-
హాదేవ భక్తులకనుచుఁ గట్టలుక
మసలక పండిత మల్లికార్జునుఁడు
వెనఁదలిర్పఁగఁ బురివెడలంగ వెనుక
నక్కజంబుగఁ బూచె నంతఁగల్పొన్న,
[7]కుక్కురోకుజ్జని కూసెఁ గలొక్కడి,
పురి మహోత్పాతముల్ పుట్టె వెండియును
బురము వాడగునని బుధులు గలంగ
విదితశాపోద్ధత నిలయోగ్రవహ్ని
కుదయావనీశుఁ డాహుతియయ్యెఁ బుత్ర-
పౌత్రు లన్యోన్యకళత్రాభిగతిని

---

౧. డున, ౨. ఉలకుభీతి; ఉల్భీతియు, 3. పం, ౪. వ, ౫. జూచె; బూసె, ౬. నక్కలుపొన్న; నంతకల్పొన్న, ౭. కొక్కు, ౮. తొలొక్కడు, ౯. పుట్టంగఁదొడఁగె, ౧౦. ఈ, ౧౧. రతిని; నిర(ణ)తి.

శత్రులై చీకటిచప్పరంబుల్లను
దడయు కా సురియచే తనపురిజనము
నరయంగ నిష్ఫలమై రల్లుగూడ,
సంతానమెల్ల విస్సంతానమయ్యె,

బసవేశ్వరునిగూర్చి పండితారాధ్యుని ప్రలాపకథనము

నంత నిక్కడఁ బండితారాధ్యవిభుఁ డ-
వారితస్ఫురద్వాడ వైప్రరింగానకు
భోరన నేఁగంగఁ బాకహారమూర్తి
బుధపుంగవుఁడు వనిపురిఁ జేరియయ్య
యధిగత భక్తిమహత్త్వంబు దనరఁ
జయ్యన సద్భక్తి సహితుండై గణమ-
హీయ్యత దోలుఁ కాహ నెదుఁ రేఁగుదెంచి
కడు[3] సర్ధిఁ బౌలు లక్కమందు పొగడఁ
దొమకొనివప్పయు భక్తులుఁ దాను[4] హారుని
మంగళశివకథా[5] మహిత సంగత్రి-
నంగతిఁ గొన్నివాసరములు [6] సలిపి
కల్యాణమున కభిగమనంబు సేయఁ
, గల్యాణముసభక్తి[7] గజిబిజి వృట్టి

౧. దు, ౨. క్తి, ౩. భక్తిపా, ౪. వ, ౫. వారు, ౬. మహితప్రసంగ (సద్గోష్ఠి), ౭. మసలి, ౮. గజబిజ.

వ్రీహిమ ప్రకరణము

బల్లహు బిజ్జలు భంజించి రంత
బల్లిదుల్ జగదేవ మల్లె బొమ్మయలు
నేఁగి కప్పడి సంగమేశ్వరంబునకుఁ
దాఁగోరి బసవనదండనాయకుఁడు
నిచ్చమై నాసంగమేశుగర్భాలిఁ
జొచ్చె దేహముతో[1]డన చోద్య మొప్పార,
నిదియుఁ దా నేఁటికి నెనిమిద దినము
ఇది నిక్క మనుమ నొక్కయ్య సెప్పెదను
బంధితేంద్రియం డుల్కపడి శోకవహ్ని
నిండారి మనమున నెక్కొని పర్వ,
"బసవయ్య బసవేశ బసవకుమార
బసవలింగంబ నా [3]బంటారి బసవ
సంగన బసవయ్య సంవిత్ప్రదీప
సంగన బసవన్న చరలింగరూప
సంగన బసవన్న సత్యప్రలాప
సంగన బసవన్న శమితేక్షుచాప
సంగన బసవన్న సన్నుతభూప
సంగన బసవన్న నంహృత[4]పాప
సంగన బసవన్న [5]శాస్త్రప్రతాప

---

౧. డంబో, ౨. రు, 3. వాలినైరంబ, ౪. భూప, ౫. పత్య.

సంగన బసవన్న సరసకలాప
సంగన బసవన్న [1]జగదగ్రగణ్య
సంగన బసవన్న సకల[2]శరణ్య
సంగన బసవన్న శాశ్వతపుణ్య
సంగన బసవన్న సద్గుణా[3]గణ్య
సంగన బసవన్న సద్భక్తగణ్య
సంగన బసవన్న శరణవరేణ్య
సంగన బసవన్న నారనైపుణ్య
సంగన బసవన్న సహజకారుణ్య
సంగన బసవన్న సాంద్రప్రమోద
సంగన బసవన్న సంస్తుహానాద
సంగన బసవన్న శైవవినోద
సంగన బసవన్న సత్యప్రసాద
సంగన బసవన్న సంచితవేద
సంగన బసవన్న జంగమాహ్లాద
సంగన బసవన్న [4]శర్వావిభేద
సంగన బసవన్న శమితపమాద
సంగన బసవన్న సంసారదూర
సంగన బసవన్న జగదేక[5]వీర

---

౧. సకలా, ౨. వరే, ౩. శ్రు, ౪. సర్వాది, ౫. శు.

మహిమ ప్రకరణము

సంగన బసవన్న సంయమాధార
సంగన బసవన్న సౌమ్యశరీర
సంగన బసవన్న సముచితాచార
సంగన బసవన్న సదాయాప్రచార
సంగన బసవన్న సద్భక్తిసార
సంగన బసవన్న శంభుకుమార
సంగన బసవన్న సత్కృపావరణ
సంగన బసవన్న సద్భక్తిశరణ
సంగన బసవన్న శమద[3]మాభరణ
సంగన బసవన్న జలజాతచరణ
సంగన బసవన్న జననప్రహరణ
సంగన బసవన్న శాంతివిహరణ
సంగన బసవన్న స్వసమయోద్ధరణ
సంగన బసవన్న శైవవిస్ఫురణ
సంగన బసవన్న సత్క[4]థాచార్య
సంగన బసవన్న సంస్మితశౌర్య
సంగన బసవన్న సాత్త్వికస్థైర్య
సంగన బసవన్న సంగీతధుర్య
సంగన బసవన్న సముచితధైర్య

---

౧. య, ౨. క్తి, 3. యా, ౪. దా.

సంగన బసవన్న సహజగాంభీర్య
సంగన బసవన్న చరితార్థచర్య
సంగన బసవన్న శాంభవచర్య
సంగన బసవన్న సమ్యక్చరిత్ర
సంగన బసవన్న [illegible]గాత్ర
సంగన బసవన్న మహేశ్వరగిజైత్ర
సంగన బసవన్న స[illegible]పాపాత్ర
సంగన బసవన్న సా[illegible]త్తామిత్ర
సంగన బసవన్న జనిలతాదాత్ర
సంగన బసవన్న శశ్వత్ప[illegible]త్ర
సంగన బసవన్న జంగమక్షేత్ర
సంగన బసవన్న సద్గ్ర[illegible]త్సాంగ
సంగన బసవన్న [illegible]గీతతాభంగ
సంగన బసవన్న శ్రౌత[illegible]ప్రసంగ
సంగన బసవన్న సంహ్వాతానంగ
సంగన బసవన్న సాం[illegible]గాంతరంగ
సంగన బసవన్న సాత్త్వాచ్ఛవాంగ
సంగన బసవన్న సద్గురులింగ

౧ దిశా; ధిశా, ౨. జనిలతాదాప్త్ర; వంస్తుతిపాత్ర; సంహ్వాతానంగ.

సంగన బసవన్న షట్స్థలానంగ
బసవన్న బసవయ్య బసవకుమార
బసవ బసవరాజ బసవలింగంబ
నాయన్న నాతండ్రి నామనోహరుఁడ
నాయయ్య నాజియ్య నాప్రాణనాథ
నామోహవారాశి నాయశోరాశి
నామాత నాభ్రాత ననుబెట్టి నీవు
గాయజసంహరు గర్భంబుఁ జొచ్చి-
తా"యంచు 'హా'యంచు "హా రసంగమేశ
హరివిరించి సురాసురాద్య ప్రమాణ
చిరభక్తి రత్న భూషిత మహాశాన
వ్యాపితోదాత్త సర్వకళాప్రవీణ
ఖ్యాపితాంబుజభవ కంకాళవీణ
నిజభక్తి విరచిత నిఖిలప్రమాణ
సుజనైకసన్నుత సురగిరిద్రోణ
వృషభాధిపసమాణ వీక్షణప్రీణ
విషగళోద్యత్కాంతి విలసనాక్షీణ
యురుతరాజాండ సంయుత గర్భకోణ

---

౧. మనో, ౨. సా, ౩. త, ౪. క్త, ౫. మా, ౬. పురా.

నరనుత[౧]భోగగణ సహస్ర[౨]యాణ
దత్తకరాంబుజద్వయ[౩]భట్టబాణ
వృత్త[౪]దయారసాస్వాతని[౫]ర్వాణ
కృ[౬]త్త [౭]వాణీఘో[౮]ణ గేయ[౯]విత్రాణ
[౧౦]దత్తచోక్ష[౧౧]తి ధవ[౧౨]సతీ[౧౩]ఘోణ
నిహాత మరుజ్జన[౧౪]లసద్ఘ్రాణ
సహజకల్యాణ కృశానుకృపాణ
శర[౧౫]ణాగతత్రాణ సాన్నిధ్యబాణ
వరి[౧౬]వ్రాతాసమబాణ బహ్వర్థబాణ
కృతపూర్వగీర్వాణ [౧౭]ర్వాణమకుట-
ధృత[౧౮]కోణపాషాణ తేజో[౧౯]ఫకీణ
చరణాంకనిర్వాణ సౌఖ్యపాకీణ
పరమమాహేశ్వర [౧౬]ప్రాణమత్ప్రాణ
రాజితలింగతనూజు, [౧౭]స్వాద్దితమా-
నోజు, [౧౮]సుగుణకల్పభూజును, దత్త్వ-
బీజును, భక్తసమాజును, సుగుణ

౧. భాగ; భోజ, ౨. ర్, ౩. వ, ౪. ద్ధయాన, ౫. ర్యా, ౬. ంత; త్తి; ద్ధి, ౭. వణీ, ౮. ణీ, ౯. నిర్వ్యా; నిర్మా. ౧౦. దంత, ౧౧. ర, ౧౨. పాం; రోగ, ౧౩. ంగం, ౧౪. వా, ౧౫. రోణ; రోధి, ౧౬. స్త్రాల, ౧౭. వా, ౧౮. గుణాకల్ప; సకలకల్ప.

నైజును, గతభవవ్యాజును, పుణ్య-
భాజును, నుత కేశిరాజును, సుకృత-
భోజు, [1]దయాత్మి సరోజును, దివ్య-
తేజును, నిత్యవందిత చెన్నబసవ-
రాజు, మహిత మాదిరాజు [3]ధర్మాధి-
రాజును, బూర్వగోరాజును, భక్తి-
రాజును, [4]నతసురరాజు[5]ను, బసవ-
రాజు, నారాజు, నిరస్తచాళుక్య
రాజును, రాజాధిరాజు, రాజాంక!
నీదుగర్భాంతర్విహితుం గావించి-
తే, దేవ! సంగయదేవ! దేవేశ!
[7]బాహునఁ బాడని ప్రమథావతారుఁ
గూడుకొంటివె లింగ! కూడలిసంగ!
* ప్రోడిసాహూగ్రహరుద్రావతారుఁ
గూడుకొంటివె లింగ! కూడలిసంగ!
వేడుక[10]నీయాది వృష[11]భాధినాథుఁ

---

౧. ళి, ౨. గ, ౩. సుధర్మ, ౪. ను, ౫. శ్రీ, ౬. ంకి, ౭. పాదాన; బాహాన, ౮. డి, ౯. వి, ౧౦. నయ్యాది, ౧౧. భావతారు; భేంద్రమూర్తి.

* ఇక్కడ వ్రాతప్రతులలో పాదాలక్రమము అనేకరీతులుగా ఉన్నది. అది అంతా ఇచ్చట చూపలేదు.

గూడుకొంటివె లింగ! కూడలిసంగ!
పాడిదప్పని వీరభద్రావతారుఁ
గూడుకొంటివె లింగ! కూడలిసంగ!
జాడదప్పని మీప్రసాదావతారుఁ
గూడుకొంటివె లింగ! కూడలిసంగ!
యీడులేభక్తిమహిమావతారుఁ
గూడుకొంటివె లింగ! కూడలిసంగ!
తప్పని నిజశివధర్మావతారు
నొప్పుగొంటివె లింగ! కప్పడిసంగ!
త్రిప్పని వీరభక్తస్థలాచారు
నొప్పుగొంటివె లింగ! కప్పడిసంగ!
చొప్పారు జంగమ సుకదప్రకారు
నొప్పుగొంటివె లింగ! కప్పడిసంగ!
యొప్పగు సంతతాభ్యుదయప్రచారు
నొప్పుగొంటివె లింగ! కప్పడిసంగ!
చెప్పఁ జిత్రంబగు శివపతిఘాచారు
నొప్పుగొంటివె లింగ! కప్పడిసంగ!
వరలింగ సామ్రాజ్య పట్టబద్ధుండు
పరభక్తిపట్ట మెవ్వరికిఁ గట్టితివి?

---

౧. ప, ౨. దా, ౩. ద్ధ, ౪. వ్వరిఁగట్టితివు.

యఖిలసద్భక్తిరాజ్యాధి[1]పతి మహితుఁ
డఖిలసద్భక్తిరాజాంకుఁ డెవ్వండు ?
నసమసద్భక్తదేహైకదేహుండు
నెసగ[3]భక్తప్రాణి యింక నెవ్వండు ?
పురహర ! మిముఁబూన్చు పూజాఫలములు
వారిఁబోరి నొప్పించు పురుషుఁ డెవ్వండు ?
శంకర ! నీగణా[4]స్థానంబుజ్యోతి
యింక నెవ్వాఁడు దాసి జగత్త్రయిని ?
సర్వాంక ! మీకూర్చు శరణులచేతి
దర్పణం బెవ్వఁడు త్రైలోక్యమునను ?
బ్రాణేశ ! మీమహాభక్తవర్గంబుఁ
బ్రాణమెవ్వఁడు జగద్భువనాంతరమున ?
నింక నీ వీరమాహేశ్వరాచార-
సంకులం బనకు చెనయు దిక్కు వేది ?
యెవ్వఁడు వీరమాహేశ్వరసమయ
మివ్వసుంధర వెలయింపంగనోపు ?
నెవ్వండు వీరమాహేశ్వరశ్రేణి
ద్రెవ్వఁడుండంగఁ బ్రతిష్ఠింపనోపు ?

---

౧. తి; ము, ౨. సు, ౩. చర, ౪. ణ, ౫. క, ౬. నీ, ౭. ల, ౮. ర్య, ౯. నొద్ది, ౧౦. సర.

నెవ్వాఁడు వీరమాహేశ్వరమహిమ
నివ్వటిల్లఁగ భువి నిల్పింపనోపు?
నెవ్వాఁడు వీరమాహేశ్వరారాహితుల
క్రొవ్వడంగఁగఁ జెగుంటఁగూల్పంగనోపు?
నెవ్వాఁడు వీరమాహేశ్వరకోట్ల
మవ్వారి దరికొత్త ముచ్చింపనోపు?
నెవ్వాఁ డఖిలజంగమేచ్ఛానువర్తి?
యెవ్వాఁడు జంగమాభీష్టప్రదాత?
సాక్షాచ్ఛివుం డని జంగమవ్రజము
వీక్షించు సద్భక్తిచిత్తుఁ డెవ్వాఁడు?
జంగమార్చను శ్రీలింగమన్ బాస
భంగిగా వర్తించుభక్తుఁ డెవ్వాఁడు?
సముగమును జంగమార్పితవితతిఁ
దడయక యొసగు మహాదాత యెవ్వాఁడు?
నిర్వ్యాజభక్తి నిఖిలభక్తులకును
సర్వార్థములఁ దన్పు స్వామి యెవ్వాఁడు?
నెగడ నెల్లింటికి నేఁటి కెల్లనిన
వగ నెఱుంగని లింగవంతుఁ డెవ్వాఁడు?

---

౧. ర, ౨. ము, ౩. ర్వ, ౪. మాటలివి, ౫. ంపు, ౬. త, ౭. ఘు, ౮. ఱ.

మ హి మ ప్ర క ర ణ ము

ముట్టిన బయలైన మూర్తిఁ గావింప
నెట్ట[1]ణ చాలెడు నిపుణుఁ డెవ్వాఁడు?
పట్టిన పదమైనఁ బసిఁడిఁగావింప
నెట్ట[1]ణఁ జాలెడు నిత్యుఁ డెవ్వాఁడు?
తలఁచినభక్తవితానంబు దలఁచు
తలఁపులఁ దలకూర్చు దాత యెవ్వాఁడు?
వంగకాయలు ప్రాణలింగముల్ గాఁగ
సంగతి దయఁజూచు శరణుఁ డెవ్వాఁడు?
సజ్జనులకు లింగ జంగమభక్తి[2]
నొజ్జయై కఱపెడు నొడయఁ డెవ్వాఁడు?
హరుప్రసాదంబుగా నత్యుగ్ర విషము
ధరియించి పడసిన ధన్యుఁ డెవ్వాఁడు?
పేర్కొన్న సద్భక్తబృందంబు మతుల
కోర్కులు సెల్లించు కుశలుఁ డెవ్వాఁడు?
సత్యసద్భక్తి నిష్ఠను శివరాత్రి
నిత్యంబుఁ జెల్లించు నియతుఁ డెవ్వాఁడు?
పెలుచ[3] జంగమజాతి భేదభావంబుఁ

౧. వ్రా; ణలేపెడు, ౨. క్తి, ౩. భక్తుల,

కలనైన నెఱుఁగని [1]గరువ మెవ్వాఁడు ?
శిరముటఁ బాపిన శివభక్తతతికి
శర[2]ణన్న మఱవని శరణుఁ డెవ్వాఁడు ?
పట్టిన వ్రతములు ప్రాణంబుఁ బోనఁ
దట్టిన విడువని [3]దక్షుఁ డెవ్వాఁడు ?
యతనిసామర్థ్యం [4]బతనిమహాత్మ్య
మతనిచరిత్రం బల్పుల కగునె ?
ప్రమథాగ్నిపుంజ కల్లిఁ బ్రాణంబగు [6]శివు,
ప్రమథులప్రాణంబు బసవలింగము,
సర్వోపాయములుఁ బ్రసాదోపాయములు,
సర్వాంగకళలుఁ బ్రసాదాంగకళలు,
కరణంబు లిష్టలింగము కరణములు,
శరణాబ్జములు ముక్తిసతి పుట్టినిండ్లు,
భక్తిరసజ్ఞానములు భక్తిబీజములు,
[7]ప్రియులు దేశికేశ్వరులకు గురులు,
పశుపతివేదంబు గరిష్ఠవాంగుళము,
వరయ నవాంగాంశు లమరధేనువులు,

---

౧. ఘనుఁడు ౨. ౨. ణులు; ణని, ౩. సమ్యక్, ౪. పాదు,
౫. మా, ౬. గుణాగ్రసల్, ౭. ముఖ గురుచరే,

దలఁపుల[1]కొనలు సింతామణిగనులు,
వఁకులతీ[2]పులు వరతత్త్వ[3]లతిక,
ఏకతనిలింగపసా[4]యి తాఖ్యశస్త్రంబు
[5]తి ముత్తెములుగురిసిన దివ్యశుక్తి,
యాతని లింగపసా[6]యితాఖ్యశస్త్రంబు
కి తిప్పతి యష్ఠ మిచ్చిన శైవలక్ష్మి,
యసఁమ లింగపసా[4]యి తాఖ్యశస్త్రంబు
కిగ మమృతంబు గావించిన మందు,
ననమలింగపసా[7]యి తాఖ్యశస్త్రంబు
నొసలిక స్త్రీశుఁ గొసగిన వేల్పు,
నలుసు లింగపసాయితాఖ్యశస్త్రంబు
సెలువ కంబరము లిచ్చిన పేటికంబు,
ధరణి లింగపసాయితంబను వాలు
హిరియనాగయకుఁ బా లిచ్చినసురభి,
సారంబు లింగపసాయితాయుధము
సోదులకును భక్తి సూపిన గురువు,
నదరు లింగపసాయితాహ్వయాయుధము
నదకుండఁ గాళవ్వఁ బట్టిన కరము,

౧. దొ, ౨. వు, ౩. లతిలు, ౪. . . ౫. తుల, ౬. యా, ౭. దు, ౮. తాహ్వయాయుధము,

సంగతి లింగప్రసాయితాయుధము
జంగమప్రాణాభిసంగతికీలు,
నలరు లింగప్రసాయితావ్యాయామాయుధము
నెలమి బిజ్జలు శపియించిన జిహ్వ,
జననుత లింగప్రసాయితాయుధము
ఘనమగు తెంతెఫ్లు కల్పభూరుహము,
బసవనిమూర్తి సెబ్బంగిగ గీర్తింప ?
బసవని మహిమ సెబ్బంగి నుతింప ?
బసవండ   గు దా బసవన్న చరిత;
పసమె మొవ్వర్వకైన వర్ణింపల్ నీయ ?
బసవాక్షరత్రయ ఫలము మాహాత్మ్య
మసమాన, మెల్లన్న స ర్వోక్కమాయు
'బ' యన్న లింగసంబంధసౌఖ్యంబు,
'స' యన్న సగ్గు సత్కృపోన్నతియు
'వ' యనిన ప్రసాదవహనంబుఁ బొందు,
వాయార నటు 'బసవా!' యనిరేని;
ససలారఁ బ్రస్థలోద్యద్భక్తియుక్తి
బసవన్న కేవలభక్తుఁడే దేవ!

---

౧. తి. ౨. వ సేయు, ౩. ఫలమువార్త్యంబె (బు), ౪. కి,

విను "తవ పుత్త్రో భవిష్యామి" యనుచు
ము[1]ను శిలాదుం డను మునివల్లభునకు
శుంభదుదాత్తవిస్ఫూర్తి ద్వితీయ
శంభుఁడనఁగఁగాఁ బె జనియించి తీవు?
నగమాతృభక్తిహితార్థమై నీవ
బసవఁ డన్ పేర సంభవమైతి కాదె?
యనఘా! యటుగాన హరుఁడన్న నీవ
బసవండనఁగ నీవ పానలొంకేల?
విశ్వేశ! యయ్యాదివృషభేంద్ర[2]మూర్తి
విశ్వమండితకీర్తివిస్ఫూర్తి బసవ-
లింగంబు నీదివ్య లింగగర్భ-
సంగతాభంగురోత్తుంగతరంగ-
రంగసంగతమూర్తి యంగీకరించి
భంగిగా నం[3]ద వెలుంగె, ముల్లోక-
గురుఁడ! యెట్టులు గూడుకొంటి సద్భ[4]క్త-
నరగణాధీశు[5]లెవ్వరుఁ గానకుండ?
మడివాలు మాచయ్య మా[6]ఱుగు వర్చితివో
బడ[7]గర బ్రహ్మయ్యఁ బని[8]కిఁ బంచితివో

---

౧. ని, ౨. రూప, ౩. ద, ౪. క్తి, ౫. నె, ౬. దు, ౭. వ, ౮. యు,

మాదిరాజయగారి మరులు గొల్పితివో
మాదయ్య మల్లయ్యన పులకలిచ్చితివో
కిన్నరి బ్రహ్మయ్యకు శ్రీ క్కరించితివో
కన్నడ బ్రహ్మయ్యకు గనుము అంగితివో
కొండద బ్రహ్మయ్యకు జూపు దప్పితివో
మోళిగ మారయ్య మోహపుచ్చితివో
[illegible] యగారి [illegible] లు పచ్చి [illegible] వో
కలకేత బ్రహ్మయ్యకు [illegible] చ్చితివో
కక్కయ్యకు గల్లయ్యకు దక్కు వెట్టితివో
చిక్కయ్య లింగయ్యకు అక్కువరి త్తివో
గజ్జేశు మసనయ్య బుజ్జగించితివో
యజ్జదాసయగారి నాగడించితివో
కొడ్డల బాచయ్య వెడ్డువెట్టితివో
వెడ్డునాగయగారి వెడంగు వచ్చితివో
డసగణ సింగయ్య [illegible] దండు వెట్టితివో
ముగ్గసుండి చౌండయగారి [illegible] ము స్న మర్చితివో

౧ డా, ౨ వల్ల, పకల, ౩. వలంత, ౪. శేక, ౫. డు, ౬-౭. డక్కు ముంచితివో; డక్కు వచ్చితివో, ౮. గలంత, ౯. డి, ౧౦. దక్కు, ౧౧. సిడి (డి), ౧౨. ముందు పట్టితివో; మోపపరచి.

గురుభక్తదేవని గ్రమ్మఱించితివో
సురగి చౌండయగారిఁ జొక్కు వెట్టితివో
నాచిదేవయగారి నవ్వు సేసితివో
గూచెన్నబసవన్న నవ్వులఁబుచ్చితివో
యేకాంతరామయ్య నేమఱించితివో
కాక వారున్నను గన్నను విన్న
సంగడబసవన్న సద్భక్తతిలకు
గ్రుంగనిత్తువె నన్ను సంగమేశ్వరుఁడ!
నిచ్చ గుంచెఁపు పాలు నిన్నుఁ ద్రావింప
మెచ్చి మాగొండిగూచి మ్రింగినయట్లు,
మ్రుచ్చిలి ఘటసాధ్యమున నిన్నుఁ గొలువ
మెచ్చి ఒల్లివ్వాను మ్రింగినయట్లు,
లిచ్చ శివాసక్య మిలఁ బ్రతిష్ఠింప
మెచ్చి బాచరసును మ్రింగినయట్లు,
లచ్చుగా జైనబౌద్ధాదులఁ ద్రుంప
మెచ్చి యొడయపిళ్ల మ్రింగినయట్లు
మెచ్చక యితరనామోచ్చారుఁ ద్రుంప
మెచ్చి యర్యమరాజు మ్రింగినయట్లు,

---

౧ క్రి, ౨. క.

వచ్చి నీ సందర్శనము సేయురతికి
మెచ్చి తిర్నాళ్కోవ ప్రోంగినయట్లు,
మచ్చిక దృఢభక్తి మానసంబునకు
మెచ్చి వాగీశ్వరు ప్రోంగినయట్లు
నెచ్చెలిఁ బాడంగి సిద్ధబుద్ధయల
మెచ్చి యందఱుఁ జూచి ప్రోంగినయట్లు,
గ్రచ్చఱ నిర్వాచకత్వంబునకును
మెచ్చి సాంబసన్న ప్రోంగితే నేఁడు!
[1]దాసయ్య, శంకర దాసయ్య, [2]దాస-
కేసయ్య, ధూర్జటి దేవరాజయ్య,
దారయ్య, గోగయ్య, కసదయ్య, శివకు-
మారయ్య, దోచయ్య, మలయరాజయ్య,
మోహిలిఁ, ఇద్దటుఁ, ముత్తుంగవోడుఁ,
పాహంతి [3]మల్లిదేవయ్య, [4]మల్లయ్య,
మఘపయ్య, జగదేవ మల్లిబ్రహ్మయలు,
నిధనయ్య, గవళయ్య, నేమద మైలి,
వీరశంకరదాసు, నిర్వపదమల్లయ్య,

---

౧. ఖ్లాపా; ప్రద; ప్రద; ద. ౨. దాసదాసయ్య; దాసయ్యదాస, ౩. దేవమల్లయ్య, ౪. ఱు.

వీరభద్రయ్య, గోవిందభట్టార-
కుండు, భల్లాణదే[౧]వుండుఁ, గుమార-
[౨]పాంఘురాడ్జైతుండు, [౩]బొప్పహావామనయ్య,
గాలకంధరుండుఁ, జిక్కయదేవుఁ డాది
ప్రచురపురాతన ప్రఖ్యాతభక్త-
నిచయంబు [౪]కుక్షి నిండియున్నాడు,
సాలదే బసవన్న శరణాగ్రగణ్యు
నేల మ్రింగితి చెప్పవే బసవేశ!
పసువుఁ దనంగ నాలించినజిహ్వ
కపిపోవకున్న[౫]దే కంకాళమూర్తి ?
నాఁటిమృగావ- నమలిననోరి
తీఁటపోకున్న[౬]దే దివ్యలింగాంగ ?
గొన్నెభక్తుణ! కుత్తుకఁ బ్రుల్లు
పోకయున్న[౬]దే భోగవత్సంగుఁడ ?
ఏక లోకములు సేవించినపొల్లె
ప్రాకు పోకున్న[౬]దే ప్రళయాగ్నిరుద్ర !
మ్రింగనఁ[౯]గొండివై మ్రింగితి బసవ-

౧. వ, ౨. ఘా, ౩. బొ (చొ)ప్పయ, ౪. క్యు. ౫. దా; వా, ౬. టి, ౭. వా, ౮. పల్లె; కదటు, ౯. గొండవై; గొండిమై,

పండితారాధ్యచరిత్ర

లింగముమాఱుఁ బాశశివాచారుఁ
గురుణాత్మలింగ జంగమభక్తియుక్తుఁ
బాలించెనాఁ గలఁచివేఁ? భూస్థలినిఁక
దయయే లేని మంత్రము, విద్యా
భవము లేనట్టి ... మూహారాం,
దానము లే... మానా గిరా, గాఫు)
లేని ప్రవృత్తి, ... లేని
నానక్రమము. ... మానగానము లేని
మానిని, ... లేని దేహము,
శాంతి లేని యతి, భజన లేని ...ము,
గాంతి లేని ..., సి...ము లేని ...కు,
ఖని లేని నిధి, ... లేని ...
*(బసులకాంతి లేని పసునిదవారాము,
రసలేని ... ...,)
బసవన్న ... ... లోకంబు
... లింగాంగ!

---

౧. వి, ౨. గ్ర. ౩. విశేషము లేని మూలము: ... లేని
పగలు,

* ఈరెండు పాదములున్ను పంపాద్రి గ్రంథములో అను
వాదము లేదు.

మహిమ ప్రకరణము

కప్పడిసంగ! సంగనదయాపాంగ!
విగతాభిషంగ! విచిత్రభుజంగ!
[1]యుగసుతాఙ్గాంగ! భక్తాత్మాబ్జ భృంగ!
పరిహృతానంగ! శుభగుణోత్తుంగ!
యుగాంతరంగంగాతరంగోత్తమాంగ!
నిమలింత్రసుకరంగ! [2]వేదాంతశృంగ!
ప్రమథాంతరంగ! అభంగ! యోలింగ!
చూడనే బసవన్న సుకృతావతారుఁ
జూడనే బసవన్న సుజనమందారుఁ
జూడనే బసవన్న సు[3]గుణవిస్తారుఁ
జూడనే బసవన్న సురుచిరాకారుఁ
జూడనే బసవయ్య శ్రుతిమతాచారుఁ
వరదుచే [4]నెవ్వ రెవ్వరు గొండ్రొ వరము
[5]సూచెద మనుచున్న మాడ్కి [6]నంతంత
ప్రాచి [7]యెంతయు నొప్పు పుష్పవాటికలుఁ
గనుగొంచుఁ బొగడుచుఁ గ్రక్కున వచ్చి
తన రారు తత్పురాంతర్వీథులందు
గ్రందార నొక్కొక్క గములుగాఁ [8]గూడి
చిందులు వెట్టుచుఁ జిత్తంబు లలరఁ
జెలఁగుచు నల[9]రుచుఁ జెరలు వొడ్డుచును
బొలయుచు మ[10]లయుచుఁ బోరి నంతసిలుచు
మూఁగుచు నేఁగుచు మూఁకలు గొనుచు

---

౧. యది, ౨. లిన్ని, ౩. లిన్న. ౪. గొందు రెవ్వరకో వరంబు; నెవ్వరెవ్వరు గొంద్రు పదము, ౫. మాచేతనను చున్న మాడ్కి, ౬. యున్నంత; కందలద, ౭. వెండియు, ౮. జూచి; ౯. దు, ౧౦. రి.

వీఁగుచు [1]నాఁగుచు విస్మితు లగుచు
నుక్కుచు [2]నిక్కుచు నుల్లసిల్లుచును
స్రుక్కుచు [3]దక్కుచు సుగతి నిల్చుచును
నాఁడుచుఁ బాడుచు నట్ల మ్రొక్కుచును
గూడుచుఁ జాటుచుఁ గో యని యార్చు-
చును, జప్పటులు వెట్టుచును, [4]సరి [5]పదము-
లను సంఘటింప నాళతులు సేయుచును,
[6]సమ్మదంబున [7]నిట్లు సనుదెంచు [8]పరుస
యమ్మహేశ్వరనగం బఱిముఱి [9]నెక్క-
భావింప నుత్తరభాగ మంతయును
ద్రోవలు [10]గట్టి యద్భుతము నట్రిళ్ళఁ
జెట్టును గట్టు[11]ను శిలలును సెలలు
[12]మెట్టును [13]బల్లము [14]మీఁదును గ్రిందు
నటుగూడఁ బరుస[15]నై యుం[16]రె విచిత్ర-

---

౧. గ్రాఁగు, ౨. నక్కుచు, ౩. నిక్క, ౪. దుడి; దరి, ౫. పద, ౬. సమ్మ, ౭. నిట్లుచను, ౮. పరస (ఇక్కడ 'పరుస'కు బదులు పరస అని కొన్ని ప్రతులలో తక్కినచోట్లను గలదు. ఈ పాఠాంతరములను అన్నిచోట్లను చూపలేదు), ౯. నెక్క, ౧౦. గట్టన, ౧౧. చు, ౧౨. మెట్టయు, ౧౩. మల్లముల్, ౧౪. మీఁదను గ్రింద, ౧౫. నై, ౧౬. రు; రి.

పటుమ త్రిత్వ ర్వాత పతిఁ గప్పినట్లు,
సురగిరిఁ బెగడెడు శిఖరగిరిమైన
సిరిగిరి యంతయు నరగిరి యయ్యె,
నక్కజం బనుచు నిక్కుచు, నెడలఁ
జిక్కుచు, నొండొరుఁ జేయూఁది కొనుచు,
ప్రక్కుచు, నేచుచు మల్లడిగొనుచుఁ,
ద్రొక్కుచు, నట ద్రోపుఁద్రోపు లాడుచును,
నంతంత జయజయాయత రావముల న-
గాంతరంబుల దిక్కు లద్రువ ఘూర్ణిల్లఁ
జక్కన త్రిపురిపు తొట్టి సుగతి
కిక్కయై చను నగం బెక్కి తత్క్షణమ
నర నిజధారాప్రవాహ ఝుత్కార-
విరచిత ధ్వానంబు విన్నయంతటన
భూరిపాతకకోట్లఁ బొలియించు రుద్ర-

౧. హర, ౨. బలర, ౩. చుక్కెదల, ౪. యూఁదు, ౫. మసక్కుచు (చే), ౬. నెక్కుచు, ౭. ద్రొక్కుచు, ౮. లు, ౯. నిజా ధార; నిత్యధార; నిజతారా, ౧౦. ఝుళాత్కార, ౧౧. రావంబు, ౧౨. పొలి (ర) యించి.

[1]ధారాంబువులఁ గృతస్నానులై [2]వరుస
యామహేశ్వరదేవు నర్థి భజింపఁ
దా మున్న సమయోచితక్రియల్ [3]సలిపి
పండితారాధ్యేంద్ర [4]మండితపాద-
పుండరీకాంతరంగుండు దోనయ్య
శ్రీమహేశ్వరదేవు శివునుతి[5]ంపుచును
గామించి [6]తద్భక్త [7]గణ [8]సంఘమునకుఁ
బ్రవితత భక్తిమైఁ బర్వాంబు సలిపి
యవిరళప్రీతి గుర్వర్పణసేసి
ధర[9]గూడ సప్తపాతాళముల్ [10]గాఁడి
యురుతరంబై మీఁద [11]నుమువీథిఁ గడచి
పరగు శృంగంబులు[12]ఁ బస సాప్రముఖ్య-

౧. సారాంబువుల ('స్నాన' శబ్దము తప్పను అభిప్రాయముతో ఈ పాఠమును తరువాతివారు కల్పించియుంటారు. కాని, సంస్కృతానువాదములో 'రుద్రధారా' అని ఉండడముచేత యతిస్థానములో 'స్నాన' అనేపాఠమును గ్రహించినాను.— చి. నా), ౨. జనులు, ౩. సలుప, ౪. పండిత, ౫. ంచు, ౬. సద్భక్త, ౭. ఘన, ౮. సమూహికిని, ౯. మూడ (త; ది); మూత, ౧౦. గూడి; గాది, ౧౧. మరువిధి, ౧౨. భ్రమరాద్రి (మ్ల; ము); ఫ (ప) లితాద్రి.

పర్వత ప్రకరణము

తరు [౧]గుల్మదివ్యలతా[౨]వితానములు
నందుల బహు[౩]మర్కటావలి [౪]సెరలు *
నందుఁ[౫]గాకులు దక్క నలరు[౬]పక్షులును
[౭]రుద్రధారయ పెక్కు రూపంబులై [౮]స-
ముద్రక్త్రిఁ దొరఁగు సమాన[౯]ధారలును
శ్రీకుబేరేశ్వర సిద్ధేశ్వరాద్య-
నేకలింగములు[౧౦]మాహేశ్వర బిలముఁ
గనుగొ[౧౧]ంచు నద్భుతాక్రాంతాత్ముఁడగుచు
ఘనమగు తన్నగాగ్రము[౧౨]శివపురము
మహిమయుఁ దద్ద్వారమహిమయుఁ దీర్థ-
మహిమయు వినుచు ధీమణి దోనమయ్య
మనమున హర్షించి మల్లికార్జునము
సన సభిముఖుఁడుగా సాఁతుననలరి
సూరెల జయవెట్టుచును సంతసిలుచు
[౧౩]భోరన నగమధ్యమున దిగఁ[౧౪]జాఁగి

---

౧. దివ్యగుల్మ, ౨. విమా, ౩. శర్కటా, ౪. చరులుఁ సెలలు, ౫. గాగుల, ౬. పక్షములు, ౭. రుద్రుధారయు, ౮. స-ముద్ర (వ్య) క్త్రి(త్రి), ౯. ధార, ౧౦. మహేశబిలములు, ౧౧. నియ, ౧౨. శివ్ర, ౧౩. భోరున, ౧౪. జారి.

* ఈ పాదమునకు సం. గ్రంథములో అనువాదములేదు.

రతిఁ గల్పవృక్షంబుఁ బ్రాఁకెడు కల్ప-
లతయును [1]బోలె [2]నల్లన కుర్వఁ జేరి
యక్కజం బంద స్వర్గాపవర్గము[3]లు
నెక్కొని [4]నిల్చిన నిశ్శ్రేణులట్లు
నెక్కొన్న యారెండు నిచ్చెనల్ గడచి
[5]గ్రక్కున తన్నగాగ్రంబెక్కి చనఁగఁ-
జనఁగ దూర్పునను బాచక్రోశమాత్ర-
మున రమ్యమగుచు[6]ను మునుబచ్చిమమునఁ
గడునొప్పున[7]గు బిల కల్పోక్తి నెసఁగఁ
బను శ్రీచతుర్ముఖ బసవేశ్వరాగారము

చతుర్ముఖ బసవేశ్వరదర్శన కాండము

నాదేశదేవు మహాత్మ్య మెల్లనిఁగ,-
నాదిసర్గంబు కాదియగు వ్యాపిసర్గ
సభవృందు శివుండు లీలం[8]ధ్యైపై సృష్టి
[9]కభిముఖుండై శ్రీస్వపాధీశుఁ జూచి,
“చనుము గో[10]రం మాత్స్యగాచకములో భద్ర-
యును నందయు సుశీలయును సుమనసయుఁ

౧. బోలు, ౨. నల్లన, ౩. ల, ౪. నిల్పిన, ౫. గ్రక్కున, ౬. వాదిదిశమున, ౭. గి, ౮. రంబు, ౯. నశ్శే, ౧౦. వాత్ర(స్రు).

గొనుచుంబొ, మ్మమరులకు సురభి [1]నసుఖు,
[2]మొనర ధరిత్రిఁ బశురూప్యత్రి[3]ఁ బడయు,
శ్రీకుధరోత్తర శృంగంబునను స-
దేకాంతమున వసియించు నావుడును
జనుదెంచి యిల సహస్ర ధనుఃప్రమాణ-
మునను గ్రిక్కట్ట కొక్క పురముఁ [4]గల్పించి
భావినా న్నృషభపురమునను జతుర్ము-
ఖన్నపుఁ భేర్వగపల్లి [5]దాంతుఁ గొల్చుచును
నాల్గుముఖంబులై నాల్గుదిక్కులను
నాల్గువేదములు పలవరించుచును
దొడరి గోమాతృచతుర్ముఖంబందు
నటసేదాఁ బశురాశిఁ బడపె వానికిని
ప్రతిరూపంబుగాఁ బిల్వ పర్వతంబందు
నృపతికి వెడలించు బిలముఁ గావింప
నవియును [10]వెడలెఁ గన్యాసిద్ధనాథు
భవనాంతరమునఁ [12]దళ త్పశువులు వెడలఁ-
గా నంత మునికన్యకలు వచ్చి హేమ

---

౧. నిలుపు, ౨. మొనరంగధరణి, ౩. పడయు, ౪. గావించి, ౫. దు, ౬. రాశి, ౭. బిల, ౮. బనఁగ, ౯. లింప, ౧౦. వెడలంగ పాసిద్ధ, ౧౧. నోత్తర, ౧౨. దత్పశ్రీపశువులు.

ధేనువు[౧]లను గొన్ని ధృతిఁ గొనిపోవఁ
జిక్కిన పశురాశి సృష్టిపై నిలిచె,
నక్కజంబుగ నంత నఖిలలోకముల
వృషభేశుఁ [౨]డాసృష్టి విరచి[౩]ంప నదియు
వృషసర్గ నా వేదవి[౪]దిత[౫]మై [౬]నసరె,
మూలమై యాచతుర్ముఖ [౭]వృషభేశు
నాలుగు ముఖము[౮]లు సందిశంబయ్యెఁ
గనుగొన ధర్మార్థ కామమోక్షముల-
కును గారణంబులై కూడు శ్రుత్యుక్తి,
నదిగారణము మునులందఱు నదియు
మొదలుగా శ్రీచతుర్ముఖ [౯]వృషభేశుఁ
బరమేశు వృషభేశుఁ బాతాళవృషభ-
పురవరాధీశు శ్రీ భూధరావాసు,
నర్చింతు రట్ల కన్యాసిద్ధనాథు
నర్చింతు [౧౦]రందును నందు ముప్పొద్దుఁ,
గడు నర్థి మునికన్యకలు త్రికాలంబు
నెడపక యావృషభే[౧౧]శు లింగంబు

౧. లకు; లత, ౨. డా, ౩. ంచినారియు, ౪. హి, ౫. స్మై, ౬. చనియె, ౭. బసవేశు, ౮. ల, ౯. బసవేశు, ౧౦. రందుల వందుల ప్రొద్దు, ౧౧. శ.

నతమునియూథుఁ గన్యాసిద్ధనాథు
వ్రతరూప మెసగ నివాళింతు రర్థి,
నది యూదిగాఁగఁ గన్యాబిలం బయ్యె,
నది [1]గారణముగఁ గన్యాసిద్ధనాథుఁ
డన నో[2]ప్పె నణిమాది లష్టసిద్ధులకు
[3]నునికిపట్టైయంత జనులు గీర్తింప
నక్షీణతరకీర్తి యాలింగమూర్తి
దక్షిణంబున సముద్యన్మహామహిమ
నెకొని దిక్తటశ్లోకిని, పుణ్య-
పాకిని, హితచక్రవాకిని, [4]సితప-
తాకిని, నిర్ధూత [5]ఘాకిని, యమృత-
సేకిని, దివ్యమందాకిని యొప్పెఁ,
గావున మును బిలకల్పోక్తమైన
యావృషభేశ్వరం బలరారె మున్ను
వెలయఁ జతుర్ముఖ వృషభేశు పేర
నిలఁ జతుర్ముఖ బస[6]వేశ్వరుం డొప్పెఁ
బసరింప నా వృషభ[7]పురంబు పేర
వసుధపైఁ బరగె నా బసవపురంబు,

---

౧. యాదిగాఁగఁ, ౨. ప్పు, ౩. మనికి, ౪. ష్టశతటాకిని, ౫. ఘాకిని, ౬. వేసుఁడు నొప్పె, ౭. బిలంబు.

సీ. చతుర్ముఖబసవేశు భజింప [1]
నాచతుర్ముఖవృషభాంకలింగంబు
భజియింప నభిమతఫలములు వొందు,
నిజ[2]భుక్తిముక్తులు నెక్కొనం జెందు,
నట్టి శ్రీబసవేశ్వరాంకము బాగం
గట్టనేరను [3]గాంచి ఘనుండు పోనయ్య
దండయ[4] యిష్టార్థ దాత[5]గా నెన్నం-
[6]బడిన చతుర్ముఖ బసవలింగము
నత్యర్థిసమాచితాభ్యర్చనం జేసి
నిత్యలింగార్చన నియమములు [illegible]
పండితార్చనముగా భక్తమాహేలిక
బాహుళ్యము సేయ నా సంగయు వల[7]రి
యందుండి సంప్రదాయములు గూడుచును
జిందులు పాడుచుం జెంగగిపాడుచును
జప్పట్లువెట్టుచు సఖులం బట్టుచును
నుప్పొంగి పేర్చుచు నుబ్బియార్చుచును
[8]మనికులం బిలుచుచు మతులం [9]గలయుచు
వినుతులు సేయుచు [10]విమతులం బాయుచును

౧. భక్తి, ౨. బొ (జి)ందు, ౩. గాంచె, ౪. వా, ౫. బడయు, ౬. గు, ౭. రే, ౮. మను, ౯. గలంచుచు, ౧౦. విరతి.

పర్వత ప్రకరణము

బద్యముల్ సదువుచుఁ [1]బ్రభల నొధవుచు
వాద్యముల్ గూర్చుచు వడ్డి[2]దనర్చుచును
దాళముల్ [3]వెట్టుచు దమము [3]దట్టుచును
నాళెముల్ సూపుచు జడత[4]వాపుచును
కమణం [5]వికు_చు[6]బయనములు ద్రొక్కుచును
ప్రమదిఁ[7]బల్చుచు సమభంగి నిల్చుచును
[8]పాటలఁ బ్రాలుచును నాటకతుల [9]సోలుచును
స్తుతుల [11]బ్రాంచచు భక్తిగతులఁ దేలుచును
నొసగులు సెప్పుచు యుక్తి [12]తెప్పుచును
బసవేశునకు సమర్పణ[13]ము సేయుచును
నోలిఁ బ్రమథుల నాద్యులఁ గలంచుచును
లీల సమ్మోహనల గేళికలు సేయుచును
చేసెంచి శ్రీబసవేశునర్చించి
ఖ్యాతిగా నిష్టార్థఫలసిద్ధిఁ బొందె
రచక దోమరాజయ్యఁగారు
బసవేశు మహిమ[15]ను బ్రస్తుతింపుచును

౧. బ్రబలి, ౨. నదర్చుచును, ౩. బట్టుచు, ౪. పట్టుచు, ౫. జొ (ద్రొ)క్కుచు, ౬. బయనములు, ౭. బోల్చుచు, ౮. లు, ౯. గ, ౧౦. నొలయుచును, ౧౧. దాలుచు, ౧౨. చెప్పుచును, ౧౩. మయానను, ౧౪. లి, ౧౫. యు; యే.

శ్రీగి౧ల్లి మల్లికార్జున దేవు పురవ-
రాశీముఖుండవు యరుగగ నంతంత

పరుసవసిలు

నంత౩సంబునఁ బరిమళో౪త్కటియును ని-
ర్ఱంతర౫గతిఁ ౬దొంటియట్ల చూపుచును
నాడుచు నలఁజెక్కు ౬పదములఁ బరుసఁ
గూడి౭కొనుచు౮ వాద్య ఘోషగాంబెసగ
బహు౯జనకీర్తనగను ప్రసరింపఁ దోఁచ
బహుళభాగీరథీ ఘోషణ [illegible]
బరఁగ౧౦వాద్యవిహారి నటింప యుప్పొంగఁ
జరియించు సత్యములఁ ౧౧జని మెరిపోఁగ
బవుల నిండిన పాతకము లెఱుంగింపఁ
జెడిపిన కొండలు ౧౨వ్రతులు నరి
వాడిన౧౩లతలు వడిఁ బల్లవింపఁ
గూడిఁ దారిసయట్టి గుల్మములు వొడమఁ
౧౪జేఱు(?)వ నుండిన శిలలు గఱగ

౧. ల్ల, ౨. నవంరిటవ, ౩. తెంబున, ౪. ర (త) తి, ౫. వొంగి, ౬. పదములు వరుస, ౭. కొచ్చుము, ౮. వార్థి, ౯. వద, ౧౦. పదావళి, ౧౧. చిరి; చిరి; జల, ౧౨. జిను, ౧౩. తీవ (గ), ౧౪. కేరిన చెందిన; కేరి చెందినయట్టి.

౧నాఱుపులను గిరి మూఁతెడు వెఱుఁగఁ
గనిసి౨పైఁ బాఱు మేఘములు రంజిల్ల
నవకాశ౩మగు౪బయు ౫బార్ద్రత్వం బొంద
భంగిగా శ్రీగిరి పనసరాకకును
ఉ౬ంగి సర్వాంగముల్ ౭పులకించినట్లు
సనుదెంచు పనస౮లోఁ జనుదెంచు భక్త-
జనములు సనుదెంచు చాళయె ట్లనినఁ

జంగమకోట్ల నడిలు

బొడ౮వటు ౯సంబాప్రల్ ౧౦బెడగగు పసిఁడి
గొం౧౧డగులుఁ బానలుఁగూడ లోహం౧౨బు-
పా౧౩నలు, దంతంబుపా౧౩నలు, రాగి-
పా౧౩వలు, ౧౪వాగెలపాదరక్షలును
౧౫దొడిక్కొను పదనఖద్యుతు౧౬లు సర్వణము
లపి౧౭ర శిష్యా౧౮లికి నిడినట్లు వెలుఁగఁ
చందన౧౯కాష్ఠలు స౨౦రిసాటికావు

---

౧. ఆరిన చిగురులు; ఆరించినవసుగిరుల్; ఆరిచినను గిరుల్, ౨. మైనారు, ౩. మును, ౪. జయ, ౫. బాప్రవం; బాన్ద్రతం, ౬. రెంగించు, ౭. తో, ౮. గ, ౯. సంబ, ౧౦. పొడగను, ౧౧. డు, ౧౨. పు, ౧౩. గ, ౧౪. వాగాల, ౧౫. దొడు, ౧౬. లు, ౧౭. రి, ౧౮. వలికిడి, ౧౯. కోళ్లు, ౨౦. వాటు.

లంపటంబు లగు కల[illegible]ము కా[illegible]బును
[1]వలిపా[illegible]ంబును గాక్షీ[illegible]-
ములు మీఁద[3]గూఁ[illegible]లుఁ గాను[illegible],
[4]నెలి[5]జైరెములు [6][illegible]కులు గొ[illegible][7]వోఁ[illegible]
[8]బలు[illegible]ని [9]కోమకుప్పసమాలు [illegible],
[illegible]
వట్టితొంగల్లునుఁ [illegible]లును
[illegible] *
[illegible] మీఁద [illegible],
[illegible]
[illegible]లును
బా[illegible] [illegible]-
మాహా[illegible]ముల్ [illegible],
[illegible]

౧. [illegible] ౩. [illegible]; సుంప, ౪. నెలి, ౫. [illegible] ౬. వోవ, ౭. బలు[illegible]; పలుక[illegible]బలుకు, ౮. [illegible]ట్టు, ౧౦. టి, ౧౧. బొంద, ౧౨. న, ౧౩. మేడ, ౧౪. ఫు, ౧౫. నను, ౧౬. సుకే, ౧౭. క్రాంతి.

* ఈపాదము తరువాత కొన్ని ప్రతులలో, "[illegible]త్రివళు ([illegible])లు- కెంది (క్రిక (ల); [illegible]ప్రక;) [illegible] ([illegible])" — అనే పాదము ఎక్కువగా కనబడుతున్నది.

[౧]తావు[౨]మాణిక్యు [౩]ఖండంబు దోఁకృప్తులును
దసరాయి[౪]పల్లిడాల్ పట్టి పచ్చడమ్ము-
లును, రత్నకంబళంబులును, వెలి[౫]పొత్తి-
పచ్చడములు, [౬]బూరి[౭]వడములుఁ, బట్టు
పచ్చడంబులు, పలిపట్టు పైఁడిబొట్లు
మఱియు నెప్పరముపంచల [౧౦]పటికంబు
సాయముల్ రుద్రాక్షవలయముల్ మీఁదఁ
గం[౧౧]కణముల్ మీఁదఁ గంచుగుబ్బలును
గొలుకులుఁ జంద్రసూర్యులు గల్గు చీర-
మకుటముల్, కరిగి[౧౨]తి మకుటముల్, [౧౩]నంది-
మకుటముల్, పులితోలు మకుటముల్, [౧౪]గంచు-
మకుటముల్, రుద్రాక్షమకుటముల్, రాగి-
మకుటముల్, [౧౫]నగనచెన్న మకుటముల్, సోగ-
[౧౬]తత్పరంబులు, [౧౭]బోడి[౧౬]తత్పరంబులును,
గొప్ప[౧౮]తొప్పరములుఁ [౧౯]గోమరొప్పఁ దాల్చి,

౧. తావి, ౨. మాంజిష్ఠ, ౩. పవళంబు, ౪. బల్లిపా—౫. పొత్తు; ౬. జార; జాస, ౭. వడములు, ౮. జెట్టి, ౯. యు, ౧౦. పటికంపు; పట్టికంబు, ౧౧. క, ౧౨. ఠ, ౧౩. సంది, ౧౪. గంసు, ౧౫. వర, ౧౬. తత్ప, ౧౭. బోడ, ౧౮. తొప్పరములు; తత్పరములు, ౧౯. కొమ్మరార(ఉగా).

శుద్ధ సువర్ణ సన్నద్ధ ప్రసిద్ధ-
శుద్ధస్ఫటిక [1]పరిస్రుతకుండలములు,
మండిత రుద్రాక్ష మణి హేమ రజత-
కుండలంబులు, రాగికుండలంబులును,
నందికుండలములు, నాగకుండలము
లందమై కర్ణంబులందు [2]నింపెల్లారఁ
బలు [3]వన్నె బెత్తముల్, [4]వలిబెత్తములును,
[5]వలయంబు బెత్తముల్, [6]మలక బెత్తములు,
[7]గక్కు బెత్తములును, గౌరిబెత్తములుఁ,
[8]జక్కవి వెదురు పాంజాయ బెత్తములు,
[9]పైరణఁ గోలలు, గండసంబులును,
[10]గైరంబు లాకులుఁ, [11]గనుపు దండములు,
[12]వనసులకోలలు, [12]వనసుల మొగడ,
[13]లనసుల సందుల జను లాకులములు
జల[14]పోసనముల [15]మీఁదుల విలాసములుఁ
గలశముల్ పట్టెఁ గుచ్చులుఁ జిత్తరువులుఁ

౧. పరి, ౨. కల్హార, 3. వన్న, ౪. వలియబెత్తములు, ౫. వలియంపు, ౬. వలిక, ౭. క్రక్కు, ౮. జక్కవములు, ౯. పారణ కోలలు; పైరకోలలుమంను, ౧౦. గైరంపు లాకులు, ౧౧. కనపు, ౧౨. వను, ౧౩. లను, ౧౪. పోశ, ౧౫. వెన్నెల; వన్నెల.

ఘనసాంగమగు వెలిగొడుగులుఁ [౧]భీలి-
గొడుగులు, ముత్యాలగొడుగులు, [౨]బిరుదు-
గొడుగులు, వెలి[౩]పట్టుగొడుగులు, [౪]మోద్దు
గొడుగులు నిడి[౫]తోడ[౬]గుడ్డ [౭]లేతేరఁ,
గళుకులుఁ, జిత్రముల్, [౮]గమలముల్, బంధ-
ములు [౯]సందాలునుగూడ జల[౧౦]పోసవములు
గర మొప్పఁజేకుల గద్దెసంగరులు
సరిఁ గామసజ్జల సజ్జసగరు[౧౧]లు
సనువుగద్దె[౧౨]సగరు [౧౩]లంకుసాంకులును
[౧౪]ఘనకరతలముల గద్దెసఁగరులుఁ
జెలువారఁ పట్టుకుచ్చు[౧౫]లు, శివసూత్ర-
ములును, వెండిపసిండి గొలుసు[౧౬]లు నమర,
సుస్థిర[౧౭]నియతిఁ గరస్థలంబుల, ను-
రస్థలంబులను,[౧౮]గళస్థలంబులను,
నాభిస్థలములఁ, గంధర దేశముల, శి-

౧. భీరి, ౨. బిబు (బి; ఖ), ౩. వంక, ౪. మోద్దు; మెట్టి, ౫. తోడ, ౬. సుద్దు, ౭. లు, ౮. కములుగా, ౯. సందు, ౧౦. పోశ(వ), ౧౧. ల, ౧౨. స, ౧౩. లంగసాంకులును (ప్రాదులును), ౧౪. కవకతలముగద్దె గరులునమర, ౧౫. ల, ౧౬. వ, ౧౭. మతి దగ్గర, ౧౮. వక్ష.

తోభాగముల, భక్తి రూఢి వలిర్య
బాయని లింగసంబంధ నిష్ఠాన-
పాయత్త్వములు సంప్రాప్తిగాఁ జేసి,
ప్రభుశక్తిఁ ద్రిభువనపావనోద్యక్తి
శుభ్రైక్యయుక్తి సత్క్రమమహాభక్తిఁ
గని పరివేష్ఠోటి సంగమభక్తి క్రైక్యఁ
జనుదెంచు మకుటవర్యం జంగమాళి
రాగికుండలములు, రాగిదండెలును,
రాగినూలులు, దోర్దండ రాగికంకణులును,
రాగియుంగరములు, రాగికాసెలును,
రాగిజన్నిదములు, రాగిముక్కెరలు,
వలుద కొక్కెటిములు, బాహులఁ, దామ్రఘటన
నెలకొను [illegible]పెణల్, కేసరాగులును
గిలుకుంగొల్కులు, రాగి క్రిక్కిరిముఖముల్,
గ్రాలుగజ్జెలు, రాగికటకముల్, రాగి-
పెనకంగోలను, తామ్రబాహుబంధుర స-

---

౧. వృత్తి, ౨. గూఢి, ౩. గని, ౪. కంటు, ౫. వలద, ౬. ములు, ౭. బో, ౮. ని, ౯. పరిపణుల్; సురపణుల్; రప పణుల్; పరిపణిల్, ౧౦. కొర్కులు; కొక్కులు, ౧౧. ల, ౧౨. వందుల; పందుల, ౧౩. హస్త.

ముదితప్రభం[౧] నొప్ప నొడ్డియాణములుఁ
బటుతరామలిసనసంపద నొ[౨]ప్ప దొడ్డ-
కటిసూత్రములు ధౌతకౌశేయములును
సంచిదిన గు[౩]ల్ఫాంత మగు భూతి క్రింద
సంలితనిజకాంతిఁ జను [౪] డాల్దములు
ఖచిత[౫] [illegible]ములు సయన[౬] [illegible]
ముఖ*విలాసములు సము[౭]న్నత[౮]కలలు
[illegible] [౯] [illegible]లితశిర[౧౦]రూచములు
వసన[illegible]లు దిశాతలములం [illegible]
[౧౧] [illegible]లు వెట్టిన [౧౨]చిట్టి-
[౧౩] [illegible] నల్లాలు[౧౪] సితచామరములు
* [illegible] [illegible] లమరులా[illegible]ములుఁ
[౧౫] [illegible]లు కంబళముల గద్దియలును

౧. ల, ౨. నొప్ప(ప్పి), ౩. ల్ఫా (ల్పా), ౪. వేరాబ్దములు౹ ౫. వికా, ౬. గ్రా, ౭. వ, ౮. ములును, ౯. గుంప, ౧౦. ప(పు)ట్టు విలాసముల్; పుట్టువిలాసములును, ౧౧. చిట్టె(ట్టు), ౧౨. చిట్ట, ౧౩. వల్లంబులు; వల్లెలుసిత, ౧౪. సేత, ౧౫. జలితోల్కంబటులు; బలితో లుకంబళ్ళములు.

* ఈపాదమునకు సరియైనపాఠము దొరకలేదు. "నవ (వు) సుల (లు) గలకములమరునా (లా; లొ) కులను (లును); నవసులాక (స) వశయు." అనే పాఠము లున్నది.

ధరఁ జోద్యముగఁ గరస్థలములమీఁద
వరుసఁ[1]జుట్టిన బహువర్ణపత్రములు
[3]మొల్లనిసవపులుగు మృదుభాషణములు
నల్లిభవ్యములుఁ [4]కీర్తి[5]శ్లాఘము[6]లును
భక్తిశృంగారముల్ ప్రభిగక్తులును వి-
రక్తిభావములు నారాజ్యసంపదలు
జనమనోహరమగు శాసనమహిమఁ
బూనరారు లాంఛనంబులు నైజముగను
పూనుగా నొక్కొక్కమండలి యనఁగఁ
బూని మొనసెయు గతుర్వింశతి దనర
నభిరమ్యలీల దనరుచుండగ నిట్టు
లుభయజంగమకోటి లోకొనుట నమునఁ

వృక్షశిలాగనుల వర్ణనలు

జనలేక [2]కాల్లిన్న నగమట్టలు విసి-
సిన ప్రాంతములగు నూనె చట్టులును
[10]గుట్టిన గుడ్డలు [11]గోర్వసంబులును

౧. బు, ౨. వర్గ, ౩. మొల్లమిరిసుపులు; మొల్లనిరస్త్రముల్ (వవపులు; వడుపులు), ౪. కేతో, ౫. మునసు, ౬. యంతయు, ౭. కాల్లిడ్డ, ౮. వినిద (ఓ), ౯. లజు, ౧౦. కుంటెన, ౧౧. గొరుప.

[1]గట్టిన [2]యడిప్రాంతకచ్ఛడంబులును
జింపి[3]గోఁడుగులు గ్రుస్సినశరీరములుఁ
[4]దెంపిజన్నిదము లు[5]త్తెరలును, [6]జాల
వంగినవీఁపులు [7]వణఁకెడుతలలు
భంగురంబుగఁ బ్రాఁకు[8]వట్టిన[9]పండ్లు
[10]నడరంగ వీఁపుల [11]నంటుకొన్నట్టి
కడుపులుఁ బెడతలఁ బడిన కన్నులును
వెల్లిగా నరసిన [12]యుల్లి[13]గడ్డములు
[14]గ్రుల్లుఁగ్రుల్లున [15]నుక్క[16]సిల్లు దగ్గుటలు
స్రుక్కిల్లఁగొన్నట్టి పుక్కిళ్లు, వయసు-
వెక్కిళ్లు[17],జవముల [18]తక్కిళ్లు, ఘర్మ-
జలములఁ జెమ[19]రుపూఁతలు గట్టినట్టు
లలఁదిన తొంటి సర్వాంగభూతులును,
వలరు తద్భూతి[20]పై నన్ని[21]గందువులఁ
బొలుపారు చారుత్రిపుండ్ర రేఖలును,

౧. కట్టిన, ౨. నడి (డి), ౩. డ, ౪. దెంపు, ౫. తెరలును, ౬. జార; జాప, ౭. వణకెడి, ౮. పట్టెడు, ౯. పళ్లు, ౧౦. అడియంగ, ౧౧. నంటి, ౧౨. యల్లి, ౧౩. గడ్డలును, ౧౪. క్రుళ్లుక్రుళ్లున, ౧౫. నుక్కు, ౧౬. సిల్లుటల్లాల, ౧౭. జప(ర)ముల, ౧౮. తక్కు (క్కు)ళ్లు, ౧౯. లు, ౨౦. పై, ౨౧. గన్దువులు.

౧ముడిలేక ౨సంపదలే ౩ముడిచినై మకుటును
చూడి౪దొడి ౫జేతుల యుపస్త్రీలు జపలు,
భూతిపాత్రంబులు భోజనాగారాలు
ఖ్యాతి ౬మైనొప్పు పటకాయపట్టెలును,
౭నూతనంతయ ౮గాద్దిని ౯ఱంక పెపెంబదూల
నూతులుగా ౧౦నిద్ద ఘూంటీనోలును,
౧౧సమనాంగములు జగ౧౨తేజ్యావనాపణులు
నతేర విల్లిపయించి యతిపాపములు
మహిం "సర్వతీర్థ సమాగతి" యనుట
సహజమై తనకు౧౩ శ్రీశైల మోంక
౧౪సరసరం ౧౫దక్షముల్ సరియుపటల
వారిఘూరి వృక్షతపోధనుల్ పంప

మింపజంగముల నడకలు

మిక్కిలి౧౬ శక్యముల్ మేలిమి ౧౭సనగ మ-
౧౮సాపక్కులు ౧౯నాసావృత్తి చికిత్సలును

౧. వసిపవ్వ(కవ్వ); ముడిలేక, ౨. సంపాలు, ౩. ముడిచి, ౪. చు, ౫. శ్రీలు, ౬. తకులు, ౭. తమైమిమి, ౮. గాయవజ్జములు, ౯. జితో(తో)ంత, ౧౦. గాది, ౧౧. నాపయట్లు, ౧౨. వింజ, ౧౩. తావ్వరణా, ౧౪. సిక, ౧౫. పగిలిపి, ౧౬. కట్టముల్, ౧౭. తు, ౧౮. పాపక్కలు, ౧౯. పరివృత్తి; నరివృత్తి; పలువృత్తి.

గస్తూరి మొదలుగాఁ గలుగు-సుగంధ-
వస్తువులనుగూడ వాళ్లించికట్టి - ..
కరిమొప్పు బాగాల కై[1]రిగుళియల
[illegible]లు [illegible] [2]కరటాలు నిడిన
యడ[illegible]త్తులు మ్రూఁపులందు[3]ధరించి
[illegible]సను[4] [illegible]బెళల్ [illegible]సంకెల నిచికి
[illegible]నాఁకులు [7]మడచి యిచ్చుచును
[illegible] [illegible]ల వెనుక[illegible]వేతేరఁ
[illegible] [illegible]కొ[illegible]ముం[10]లుఁ గుసుల్లఁ
[illegible] [11] [illegible] [illegible]కమాలికలు
[illegible] [illegible]లుఁ [illegible] నమర
[illegible][13][illegible]పులఁ గ్రాల్పుబిగోళ్లఁ,
[illegible], [illegible]పు[illegible] మెరుపులు, గిలుఁ-
[illegible]లు, మా[illegible][14]మొప్పులు, నొ[15]సలి
[illegible]ముల్, [16]నొంటిము త్రియములు, [17]నూల్లఁ

౧. కై[illegible]ల; కళియుగళియల: కైరావగులుల, ౨. కరటలు, ౩. ధరించి(నా), ౪. సెను, ౫. సంబళుల్, ౬. సంకెల, ౭. తుడిచి, ౮. కుంచె, ౯. కొనితేర, ౧౦. లనుగూర్ల, ౧౧. ంపుల, ౧౨. కఫరని; కవలయ్యు, ౧౩. పొనుపుల, ౧౪. నొప్పులు; కప్పులు, ౧౫. న, ౧౬. తోంటె, ౧౭. నులులు.

[1]గొలందిచొక్కట్లు, వ్రేగులు, పవ్రసరులు,
సజలు నానా[3]సఖ ప్రణచుంబనములు,
నెఱిభక్తులకు [4]మాటు[5]వఱుపకుండుటలు,
[6]బగుతులచేత [7]దాంపంగ నిచ్చినట్లు
జగిలి ధట్టించి యర్థములు మెచ్చుటలు,
'హరహరా బగుత తేరా [10]లంజ'యనుచు
[11]నారంగ ప్రియమున [12]ఒకడిగి మెచ్చుటలు,
'బసవన్న కరుణ[13]రా, [14]బగుత!' [15]మీర'యనుచు
ననమిచ్చుచును ధనం బడిగి మెచ్చుటలుఁ,
'కలియుగబసవండ వీవు' యనుచు
సంభరించి భక్తుల నడిగి మెచ్చుటలుఁ,
ప్రకటంబుగవచ్చు పణ్యాంగనలను
త్రికరణంబుల మెలిసె[16]యుంచుటలు,
సరి[17]సత్కృమంజులు పైచుటలుఁ,
కొరలాడుటలు, నాటి కీరలెంచుటలు,

౧. క్రొలది, ౨. మఱా(ద్రా)లు (వ), ౩. ము(వ)ఖ, ౪. పాట, ౫. పఱ(ల)ప, ౬. బగ, ౭. దాపఁగ, ౮. ట్టు (ట్లు), ౯. భక్త; బగత, ౧౦. లంజె, ౧౧. నాలంజ, ౧౨. కరికి. ౧౩. గా, ౧౪. బగత; బగుత, ౧౫. మీరనుచు, ౧౬. యుంచుట, ౧౭. సర.

పద్యతి ప్రకరణము

వే[౧]ంబు లడుఁగుచు [౨]వెనుక నేఁగుటలు,
నాలోలమతి విడియంబు లిచ్చుటలు,
[౩]మిండాటముల [౪]వ్రీల్లు మెఱయఁ [౫]దోమాల-
[౬]దండలుఁ, [౭]గురువేరుదండలు [౮]సమర,
కరిహాసమిచ్చా[౯]లను దండలుఁ, దగిన
వరభూషణావళిల్ [౧౦]వాలిక[౧౧]గ్రోల్లు
వివిధవిచిత్ర ననినవస్త్రము[౧౨]లు
నవధరించిన లింగవినహాంబు[౧౩]హారాయలు
[౧౪]మిలుకాపు ద్వగ్దీధితులు దంత[౧౫]ధావ-
ములు నిజదేహాద్యుతులు సాంగముగను
ప్రతిలేని దేశాధీశులు భావ[౧౬]మున
ధృతిపెక్కి నిశాసల ధర్మ్మరింపుమను,
నరసల్లి[౧౭]పటవేష [?]హాజమదాంధ-
గంధసింధురములగతి మలయుచును,
[౧౮]భూమిగో[౧౯]నాదుల పొలుపున నెదిరి

౧. కుచు, ౨. జనక, ౩. మెండాల(ట) ముల(లు), ౪. యాట్లు: వట్లు(ల్లు), ౫. కోనాల, ౬. దండెముల్, ౭. సురివేలి, ౮. నలగు, ౯. లునుద్దండనముల్, ౧౦. వాడి(రి)క, ౧౧. జోల్లు; గోల్లు, ౧౨. లు, ౧౩. ంఫ, ౧౪. నొలు, ౧౫. ధావనలు, ౧౬. సము; ముల, ౧౭. నిట, ౧౮. భూవి, ౧౯. వాథుల.

కాముకులను గని కాలుద్రవ్వుచును,
బాసరుకస్తురిమృగంబుల క్రమంబునను
జనులకు దేహావాసనలొసగుచును,
దేవదేవేశు భోగానతాంతముల
భావనభక్తుల ప్రాపున నెసఁగఁ,
ఘనమనోహరము [illegible] పుచును
[illegible] లింగ విరాజిత నాన-
ధాన [illegible] -
[illegible] -
[illegible] మెఱఁ
[illegible] నమువఁ,

[illegible]

[illegible] గూర్చి
[illegible] లు [illegible]
[illegible] జనుల
[illegible] దాఁగి

౧. [illegible], ౨. [illegible], ౩. కోటి, ౪. నే, ౫. పలక, ౬. వానులు; వానల; [illegible] వల, ౭. నంది, ౮. పట్టులు, ౯. మార్చి, ౧౦. ముడి, ౧౧. కొసంగు, ౧౨. [illegible].

భావించి ముందఱ భక్తులు సనఁగఁ
దా వెన్క వారిపాదములు సూచుచును,
నలి "నభక్తాలోకనా చ్చైవ" యనఁగ
వలెఁ "బదార్థాని వివర్జయే" త్తనఁగఁ
బోలుచు రేఖలు లేని [౧]బోనపుభాండ-
ములు [౨]సిన్న చట్టువంబులు [౩]నిడి మీఁదఁ
జుట్టును గాసెసల్ [౪]సుట్టిన [౫]బోన-
పుట్టికల్ సంధించినట్టి కావళ్లఁ
[౬]బలుకలు [౭]నెరయ నేర్పడిన పదార్థ-
ములఁ [౮]జెంచులును [౯]మొకరెల యిన్పమొలలు
[౧౦]వడివెట్టువస్త్రముల్ నంశపాత్రములఁ
దడియొత్తువస్త్రముల్ దగినగుగ్గుల[౧౧]ము-
[౧౨]చంచులును, విభూతి[౧౨]చంచులు, ముగ్గు-
చంచు, [౧౩]లారతిజోళ్ల [౧౨]చంచులు, నూదుఁ-
గ్రోళ్లను, దింగ[౧౪]కుదుళ్లఁ, బాదములు

---

౧. పాలుపున, ౨. విన్న; భిన్న, ౩. నిది, ౪. చుట్లను, ౫. బోమ, ౬. పలకల, ౭. నెలయ; నేర, ౮. లచెంచులును, ౯. మోకరిలు; మోగ్లగల, ౧౦. పడిపె(వె)ట్టు, ౧౧. ళు, ౧౨. సంచు, ౧౩. లారపిజోళ్ల (పింపి), ౧౪. నుదుళ్లు.

¹గ్రోళ్లను వుప్పించుకొను గోరుగండ్లుఁ,
గలయంగ మేల్కట్టు గట్టెడువస్త్ర-
ములుఁ, దెరగట్టుచీరలు నాదిగాఁగ
నతిసువిధానంబు లగు నుపకరణ-
తతులు గంట్లపు ²బెల్లు దమ్మశోడ ³పడువ
పనసులు ⁴వెట్టిన ⁵యుంగతి లాకులము
లొనరంగఁదాల్చి ప్రశోద్యుక్తి ⁶దనరు
వేషముల్ భక్తి సుభాష⁷లు ⁸నిత్య-
⁹భూషణ వినయవిభూషణములుగఁ
గాంతుగ వ్రాసేశుఁ గాననిజగముఁ,
జింతింతు రాత్మేశుఁ జింతింపఁ గొంపు,
మఱియుఁ బంచాక్షరీమంత్రంబుఁ గాని
¹⁰మఱచియుఁ దలఁపఁగు మంత్రంబు లొండు,
దలఁ¹¹తురు వ్రాసేశుఁ దలఁప రన్యంబు,
వలతురు భక్తికి ¹²వలవ రొంటికిని,

౧. గోర్లను వుప్పించు గోరుగండులును; గోర్లుయుప్పించులు నాలుగోరుగ (గొ) ండ్లు, ౨. డె, ౩. పడవ, ౪. పెట్టున; పట్టున, ౫. యునుదిశా (యూ, రో) కులము, ౬. వమురు, ౭. ల, ౮. స, ౯. భావలునవినయవి; భావలునవినయా, ౧౦. మఱియును ౧౧. పట, ౧౨. వలుర.

బలుకుదు రన్నట్లు వలుకరు బొంకు,
లలుకుదు రొడయల కలుక రన్యులకు, *
నడుతు రాచారంబు నడువ రనీతి,
విడుతురు దైన్యంబు విడువరు చలముఁ,
గొందురు ప్రసాదంబుఁ గొన రనర్పితము,
విందురు భక్తులకీర్తి విన రొంరుకీర్తి,
నిప్పాట సజ్జను లెల్ల నుతింపఁ
దప్పక సద్భ[౧]క్త దాస[౨]హానియతి
సన్ను[౩]త శ్రుతిమతాచారసంపత్తి
పెన్నారఁ జనుదెంచు శీలవంతులును

విరక్తుల నడకలు

బరమశాంతత్వంబు భసితంబు[౪] నెనయఁ
బొరిఁబొరి సర్వాంగములఁ బూసికొనుచు,
శమి[౫]తశబ్దాదివిషయములకచ్చ-
డములను వీడకుండఁగఁ గట్టికొనుచుఁ,
బంచాక్షరంబులుఁ బరహితాలాప-
సంచితాక్షరములు జపముసేయుచును,

---

* ఈ పాదముతరువాత, "నడుగుదురొడయల-నడుగరు భవుల" అని ఒకప్రతిలో అధికపాఠ మున్నది.

౧. క్తి, ౨. దా, ౩ తి, ౪. లెనయఁ గలయు, ౫. తేంద్రియాది.

సమర లాకులము[౧]ల [౨]నంతర్ముఖేంద్రి-
యముల నేప్రొద్దుఁ బాయక ధరించుచును,
నయమొంద నిత్యమనస్సమాధాన-
నియతి[౩]యన్ యోగపట్టె[౪]యు ధరించుచును,
[౫]దులుకాడు పరమసంతుష్ట [౬]చారిత్ర-
ములు మొలచుట్టును మొగిఁ జుట్టుకొనుచుఁ,
దప్పని స్వసమయోత్సాహంబు గంత-
[౭]కుప్పసంబులు గెడగూడఁ దాల్చుచును,
నిరశనభి[౮]క్షులు నిష్క్రియామ్నాతముఁ
దరి సీశ్వరున కర్పితము సేసికొనుచు,
యమనియమాది వ్రతాహూషు లగుచు
శమదమాన్విత [౯]సదాచారవర్తి[౧౦]నల
నచలితపరమపరానందలీలఁ
బచరించుబుధులు విభ్రాంతులై [౧౧]పొదలఁ,
దనుధర్మములు ద్రుంపఁ దపములు పెంప,
మనసు[౧౨]లు మర్దింప మదము[౧౨]లు [౧౩]డింపఁ,
గోపం[౧౪]బు లడఁగింపఁ గోర్కులు [౧౩]త్రెంపఁ,

౧. లు, ౨. ళం, ౩. యమయోగ, ౪. యు, ౫. తో, ౬. చ, ౭. కుప్పసంబుల, ౮. క్షులు, ౯. వ్రత, ౧౦. మలు, ౧౧. పొగడ, ౧౨. ల, ౧౩. డింప, ౧౪. బడంగింప.

బాపముల్ హరియింప భక్తిమై [1]నింప,
మును జగంబులలోన ముక్తి [2]లీలఁబూన
ఘనతరంబుగ దానకారణం బైన
యవిరళలింగార్చనానురక్తియును
సవిశేషజంగమాసక్తియుక్తియును
సతతలింగాసమర్పితవిరక్తియును
శ్రుతి గోప్య [3]భవవిరక్తియుఁ బ్రాణమైన
తను గాంచి సద్భ[4]క్తతతి గొనియాడ
రమణ నేతెంచు విరక్తజంగములు

శివయోగుల లక్షణములు

బాహుతలంబుల ఘంటంబులను స-
మాహిత హల తోరణాంబుజ మత్స్య-
కలశ [illegible] శంఖ ఛత్ర ముఖ్య-
విలసితపుణ్యరేఖలు వాలుపార
నయనాబ్జరుచులు నున్నతనాసికములుఁ
ప్రసు[5]మితాలాపముల్ [6]పృథుజఘనములుఁ
జానుభుజములు విశాలవక్షములు
సారసంస్మితముఖాబ్జములు [7]గొదర్లు (?)

---

౧. నింప, ౨. లు (ల) బూన్ప, ౩. శివ, ౪. క్తిఁదము, ౫. మ, ౬. పీనవక్ష, ౭. గో(గా)దర్లు; గొందరటి.

సర[1]సాంగ[2]కళలు నాజానుబాహు[3]ఘులుఁ
గరమొప్ప శ్రీకారకలిత[4]కర్ణములుఁ
గృతులకు [5]దేశాధిపతులకు భక్తి-
మతులకు శివయోగ [6]రతులకు నొప్ప
వినమితాఖిలసుధాన్వితాంతకుణాంక.
వినుతావయవరాజి వెండియు సమరి,
మలినదర్పణములమాడ్కి జీమూత-
ములలోని చంద్రుని [7]పొలుపున మెఱయఁ
గాలియు మోపింగని త్రాళ్లపగిద
నోలి దేహములు లోకాలికిఁ జూపఁ
గలిగియు సహజసంగ[8]తగుణావళులు
గలుగపిసరసాంగములు సహించి
యతిశయఖండాంబు[9]లగు[10]కక్ష లుడిగి
ప్రతి నఖండితదిగంబరధరు లగుచుఁ
గామితాపర దేశికత్వంబు లుడిగి
గ్రామైకవాససంగతచర్య లగుచు
యాచితభిక్షంబు లనుభవింపక యా-
యాచితాకామకృతాహారు లగుచు

౧. పాంగ, ౨. గళలు, ౩. లును, ౪. వర్ణ, ౫. దేవా,
౬. పత్తు, ౭. పొలుపున, ౮. తి, ౯. వలియు, ౧౦. ఖండి.

పర్వత ప్రకరణము

బహుజనోపాస్యప్రపంచంబు లుడిగి
సహా[1]గణోపాస్య [2]ప్రసంగతు లగుచు
లోకాంతగోష్ఠీవిలోలత లుడిగి
యేకాంతగోష్ఠీ మహిష్ఠితు లగుచు
పరసుఖార్థశిరోజ [3]వ్యసనంబు లుడిగి
సరి ముక్తకేశమస్తకధరు లగుచు
నార[4]సకామ కామ్యాదులు లేమి
వైరాగ్య సంసార వర్జితు లగుచుఁ
వరమిడి విధినిషేధ క్రియల్ లేమిఁ
బరిచింత్యభయకర్మపరిహారు లగుచు
ఫలితదృష్టాదృష్టఫలకాంక్ష లేమి
సలరి స్వర్గాద లోకాతీతు లగుచు
*హఠయోగ రాజయోగాది విభ్రాంతిఁ
బెంపావగు పశుయోగబంధంబు లేమి
సవిరత నిరతిశయానంద హేతు-
వవు నిత్యశివయోగవివశాత్ము లగుచుఁ
దానును నెదురు, నిందయును సంస్తుతియు,
మానావమానముల్, మఱి యూరు నడవి,

---

౧. జను హో, ౨. వి, ౩. వస, ౪. స.

* ట, శ, ప్రాసము.

సలియు నన్నంబు, విష మమృతంబు,
వలపు నొల్లమి,యెల్ల వనితలు దల్లి,
[1]సుట్టాలు వగతులు, సుఖము దుఃఖంబుఁ,
బట్టెమంచము నేల, పసిఁడియుఁ బెంచు,
సమమగా నిర్ద్వంద్వ శమితసంసార-
సముదితశివయోగ సౌఖ్యానుభవన
సంగంబులును లింగ మై యంగలింగ-
సంగతిఁ బ్రాణంబు సరిఁ బ్రాణలింగ-
సంగతి మనసు భాస్వన్మనోమార్గ-
సంగతి దృష్టులా లింగైకదృష్టి
నడఁగ సమస్తేంద్రి[3]యములను మనసు
నడఁగు "సర్వేంద్రియాణాం నయనం ప్ర-
ధానం" బనఁగ నంత దను ధర్మములు వి-
లీనంబులగు ప్రాణలింగంబునందుఁ
గాన తల్లింగసంగతదృష్టి భువిఁ బ్ర-
[4]ధానంబు లత్తనుధర్మంబు లడఁపఁ
దను ధర్మహీనతఁ దనరు సద్భక్తి
ఘనభక్తి శివుకృపఁ గలుగుఁ గావునను

౧. చుట్టలు; చుట్టములల్, ౨. మగ్నతల, 3. యంబుల, ౪. దానంబులను ధర్మహీనతదనరు.

పర్వతప్రకరణము

దివియక వీక్షించు దృష్టికి హేతు-
[1]వవు కరస్థలము సింహాసనంబుగను
రమణఁ దక్షియకరస్థలలింగ-
సమనిరీక్షణనిత్య సంగతి నిట్లు
వెలిమాంసదృష్టులు వీక్షించు జగము
దలఁప దృష్టులు సూచుఁ దన్నును మఱచి-
యున్న నిక్కపుశివయోగులఁ దవులఁ
[2]గన్నయంతట మ్రొక్కు ఘనతరాసక్తి
శివునిలోఁ గాయంబు శివు నాత్మలోన
శివునిలోఁ బ్రాణంబు శివు మదిలోన
శివునిలో నింద్రియవివిధవర్తన[3]లు
శివుని జిత్తములోన శివులోన దృష్టి
యుక్తంబుగా "యుజి ర్యోగే" యనఁగఁ బ్ర-
యుక్తిఁ గూర్చుట శివయోగంబు గాన
శివశాసనస్థులు శివయోగరతులు
శివమంత్రసిద్ధులు శివయోగరతులు
శివపరిజ్ఞానులు శివయోగరతులు
శివతత్త్వవేత్తలు శివయోగరతులు

---

౧. శివు, ౨. గన్నంతటన, ౩. లః ము.

శివధర్మతత్పరుల్ శివయోగరతులు
శివపదధ్యానులు శివయోగరతులు
శివపదారాధకుల్ శివయోగరతులు
శివభక్తి[1]యుక్తులు శివయోగరతులు
శివశరణాగతుల్ శివయోగరతులు
శివప్రసాదాప్తులు శివయోగరతులు
గాక యద్వైతసంగతి నది దానఁ
గాకేమి యనుటెల్ల గాకు గాకుటకి
జీవుండు శివుఁ డెండ్రె శివయోగ[2]రతులు
సేవావిహీనుడే శివయోగరతులు
వైవనాస్తికులె యుక్తిమయోగరతులు
భావనాశూన్యులె పరాపరయోగరతులు
సద్వైతనిష్ఠలే హరియోగ[3]రతులు
సద్విధి(ధ)ప్లై యీశ్వరయోగ[3]రతులు
బహుయోగులే పశుపతియోగ[3]రతులు
పశివేతరులె మహేశ్వరయోగ[3]రతులు
నోపగ వియోగసంయోగంబు[4]లనఁగఁ
జనుమాట లైనను జర్చించి చూడ
నోగి[5]రెంటి[6]కూటంబు యోగమో, రెండు

౧. ము, ౨. ఁ, ౩. మ, ౪. లెనఁగ, ౫. రెండు, ౬. కూటము.

నాఁగి 'నాస్తి' యను[1]డిది యోగమో, రెండు
నాఁగి నొక్కఁడై యున్కి యోగమో, కాక
యొగి నం దొకఁడు లేమి యోగమో, తలఁప
సిద్ధాంతపక్షసంచితశివయోగ-
సిద్ధి యన్యుల కేల సిద్ధించుఁ దలఁప?
శివయోగి నే యని చెప్పెదుఁ గాన
శివుఁడు దా నేఁగుదెం[2]చెనొ కాకయనఁగ
ననిమిషయ్యాయ యున్ని యంగము ల్దాల్చి
చనసి శ్రీగిరికి వచ్చెనొ కాక యనఁగఁ
ప్రభావు లేనకు యున్ని భావముల్ దాల్చి
యభిమతి శ్రీగిరి కని వచ్చె[3]ననఁగ
నజరగిమదేవ్రుఁ డీ యనతాంముసను
భజియింప వచ్చెనో పర్వతనాథు
నిమహేయ[4]ముగ స్థిరాముఁ [5]డీ గిరికి
నముదాత గతి విప్లు ననుచెంచె నొక్కొ!
భృంగీశ్వరుం డిప్లు వెక్కురూపముల
సంగడ శ్రీగిరి కని వచ్చెనొక్కొ!
యుపమన్యు [6]రుచు వసిష్ఠ పవిత్రపాణి-
కపిల భృగు కణాద గౌతమాగస్త్య-

---

౧. టి, ౨. చెనుగాక, ౩. నొక్కొ, ౪. గణ, ౫. మగు, ౬. శ్రీ సుపిరి; పిగ్గిరికి, ౭. సురు.

శుకనామదేవశౌనకపురోగామ[1] ము-
నికదంబ మిమ్మూర్తి [2]నికరంబుఁ దాల్చి
కరమర్థి మర్త్యలోకం[3]బు భక్తులను
సిరిగిరిఁ జూడఁ జెచ్చెర [4]వచ్చెనో కొ—!
భువిఁ జోద్య మంచు సద్భావము వలర్ప
శివయోగు[5]లను బుధశ్రేణిఁ [6]గీర్తింప
నేగి "దర్శనాచ్ఛివయోగినో" యనఁగఁ
దగిలి తన్ దర్శించు ఘనోత్కృష్టమునకు
ననువక్తి "సర్వతీర్థాభిషేకేభ్య"
యనఁ దమతో మాటలాడు పుణ్యులకు
మొదలఁ గంగాస్నాన ముఖ్యసమస్త-
విదిత తీర్థస్నాన [7]విపులఫలాదు
లొసఁగుచు ననమున ముల్లాసమహిమ
లెసఁగుచు శివయోగు లెలమి నేతేర—

అభ్యాసమానసుల పనికలు

మల[8]కల వ్రాలు దా మడమల నొత్తి
తెలి[9]గాలి[10]బాఁప వా[11]తెలుఁ బూరడించి

---

౧. ముని-నికరంబు, ౨. నికరముల్, ౩. పు, ౪. వచ్చి నార్కొ—, ౫. లు, ౬. కీర్తి, ౭. వివిధ, ౮. కర, ౯. గారి; గాది, ౧౦. పాఁప; బాఁప, ౧౧. తెలఁ బూరించి; తెలబూరవింప.

[౧]తనుదమ్మిదొంతులఁ దలపంపు [౨]లుడిపి
[౩]నునుబవడం[౪]బుప్రా గొన[౫]లు ముద్రించి
[౬]జంట వెంగ్గులు మా[౭]న్చి కుంచెనల్ సిక్క
[౮]వింటివెంట[౯]న మింటి [౧౦]చంటికి నెయిది
వెన్నెల నవివన్నె వెన్నెలల్[౧౧]సూపి
[౧౨]మిన్నెటిదాఁపల మీఁది [౧౩]యుల్వారసి
[౧౪]నడివోవ [౧౫]నిడితల వాకి [౧౬]టనొక్క
వడి నిరంతరవరాభ్యాస పక్వము[౧౭]ల
నలరునాకుంచనా యతవాయుప్రాప్తిఁ
[౧౮]జులుకనై దేహముల్ సొక్క[౧౯]కు [౨౦]లట్టు
లొక్కింత [౨౧]యిల మోచియును మోవకునికిఁ
ద్రొక్కినయరజలు దోపకుండుటలు
[౨౨]భంగిగా దీపప్రభాపటలముల
సంగతిఁజిక్కు [౨౩]పతంగంబు ల[౨౪]ట్లు
నడరు చతుర్గోళకాభ్యంతరమున

---

౧. తినతమ్మి, ౨. లుడిచి, (సీ), ౩. సన; నున, ౪. పుఁబ్రా, ౫. ల, ౬. చంట, ౭. న్పి, ౮. వింటి, ౯. ను, ౧౦. జంట (టి), ౧౧. చూచి, ౧౨. మిన్నెది; మిన్నెక్కు, ౧౩. యిల్దరసి; యుల్వాపసి, ౧౪. పడ, ౧౫. నిది, ౧౬. లొకొక్క, ౧౭. ను, ౧౮. చులకనై (మై), ౧౯. రు, ౨౦. లట్లురొ, ౨౧. యూను, ౨౨. భంగిదివ్య ప్రభాపటల భారములు; భంగిగాదివ్య ప్రభాపటలములు, ౨౩. ప్రసం, ౨౪. ట్ల.

ముడివ[1]డి యంత్రన ముదితవిజ్ఞాన-
కలితదీపప్రభాగారంబు సొచ్చి
వెలుపల గానని వీక్షణంబులును
నగపడి నిజ[2]భక్తి [3]యాసమై వలలఁ
దగిలిన మత్స్యవితానంబు ల[4]ట్ల
ముంచిన ఖేచరీముద్రానుగత స-
మంచితామ్నాత[5]శక్తి సడ[6]గు జిహ్వాలును
నాలోలవృత్తి నాదామృత[7]బాని
యోలిఁ దమ్మెఱుఁగని యురగంబులట్ల
విరచితానాహతవివిధనాదముల
మరిగి యొండెఱుఁగని మహితకర్ణములు
ప్రసరించు చంపక ప్రసవసౌరభము
పస కేఁగి ముడిసిన భ్రమరంబులట్ల
వ్యాపితాంతర్యోగవాసనానియతి
వ్యాపించుచున్నట్టి వరనాసికములు
గరణీసుసంయోగ కలితసౌఖ్యముల
ధరఁ[8]గట్టువడిన మాతంగసంఘములఁ
[9]జాళిఁ బ్రాణా[10]పానసంయోగసుఖవి-

---

౧. దవంతస, ౨. భక్తి, ౩. యాశ (వ), ౪. ట్లు, ౫. శు. ౬. పస, ౭. న, ౮. గట్టిపడిన, ౯. జాలి, ౧౦. హీవ.

శాలతఁ జనిన యాసర్వేంద్రియము[1]లు
భంగిమాతంగభుజంగపతంగ-
భృంగమత్స్యాదు[2]లిబ్భంగి నొక్కొక్క
విషయంబులై చెడ విజయు[3]లైయిట్లు
విషయపంచకసుఖవిభ్రాంతు లుడిగి
శివపదధ్యాననిశ్చేష్టితావస్థ
సవికలవిషయేంద్రియంబుల[4]నోలిపి
హాకుని సంశర్బహిర్యాగ సత్క్రియల
[5]నరుదుగాఁ బడసియు [6]సర్వతాసిద్ధి
కీర్తిఁ "త్రిలోకే స్థానాని చిహ్నాని" యనఁగ
ధృతిఁ "దాని చిహ్నాని దేహతో" యనఁగ
నండస్థ[7]లగుచిహ్నా[8]లతిసూక్ష్మభాతిఁ
బిండస్థమై సమభిజ్ఞానదృష్టి
నుర్వీ[9]వ(జ)లాగ్ని వాయు[10]వ్యోమ[11]భూత-
సర్వపర్వతనదీసాగరద్వీప
భువనతారాగ్రహ నివహాదు లాత్మ
భవనంబు[12]లును గాన[13]బడు నందులోనఁ

---

౧. ల, ౨. శీభంగి, ౩. డై, ౪. వరసి, ౫. వరదు, ౬. పర్వతా, ౭. మగు, ౮. లవి, ౯. జ్వాలాగ్ని, ౧౦. వ్యోవ్యోమ ౧౧. వితతి, ౧౨. లును బూన్పు; లనకొాన, ౧౩. బడు.

శ్వాసలక్షణము

జంద్రుఁ డిడానాడి సవ్యభా[1]గమున
సాంద్ర షోడశకలాసహి[2]తుఁడై యుండు
నాదిఁ బింగళినాడి నాదిత్యుఁ డుండు
ద్వాదశకళల[3]తోఁ దత్క్షణంబునను
లీల [4]సూర్యేందు [5]నాడీ [6]ప్రచర్యాను-
[7]పాలనం బై యుండుఁ బంచభూతములు
నందు దూర్పున [8]మీఁద సకలతత్త్వంబు
గ్రిందు దా జలతత్త్వ [9]మొందఁ బశ్చిమము
నర[10]య లోఁ గప్పి యుత్తరమది పృథివి
యుడు[11]వాటముల వాయు వెలి దక్షి[12]ణంబు
నడుమాకసం[13]బట్లు [14]నాడి[15]యుగమున
నెడపక భూతంబు లేను వర్తించు
వరుసన యిరువది శ్వాసముల్ ప్రాణ
మరయఁ దత్ప్రాణంబు లా ఱొక్కగడియ
యొక్కొక్కగడియ కొక్కొక్క[16]భూత వేళఁ
జక్కన సూర్యుండుఁ జంద్రుఁడు నడవ

---

౧. వ, ౨. తమై, ౩. (దాఁ), ౪. సూర్యేందు, ౫. నాడి (లి), ౬. ప్రచార్యాను, పునర్యాన, ౭. వా, ౮. మీఁదు, ౯. మొందు, ౧౦. యుఁగో (తో) గప్పి, ౧౧. పోటముల, ౧౨. ణమున, ౧౩. బట్లు, ౧౪. నాడి, ౧౫. యుగంబు, ౧౬. భూత.

[౧]నడచు నొక్కొక్కనాడియుం బైదునేసి
గడియలై చను నైదు గడియలుగూడ
నది[౨]యుఁ దా నొక్కలగ్న మట్టిలగ్నంబు
లొదవంగఁ జంద్రుండు నొక్కదినం బందు
వెరసి యిర్వదియొక్క వేయు నార్నూఱు
స్వరము లా స్వరము[౩]ల సంవత్సరంబు[౪]
గడియలై చనునట్టి గడియ లర్వది[౫]ట
నడిఁ[౬]బాలుగొనఁగను వచ్చు[౭]లబ్ధములు
దినము, లా దినములు దిప్పుటఁ జంద్రుం[౮]ట
మన పిడి పాళ్గొన్న మాసంబు లగును
నడిగనునట్టి మాసధ్రువప్రోక్తి
నడచు నా దిన వార నక్షత్ర యోగ-
[౯]కరణముల్ గ్రహపురోగమకాలచక్ర-
[౧౦]సరణియు స్వరచక్ర[౧౦]సరణి నేకముగ
దినశశిప్రకటంబు [౧౦]దినశశితిథులు
దినశశిప్రహారంబు దినశశిఘటిక
దినశశిగ్రహములు హితమైన[౧౧]నాళ్లు

౧. నడెరు, ౨. యఁ తా, ౩. లు, ౪. యా, ౫. చాలు, ౬. లబ్ధంబు, ౭. దు, ౮. కరణగ్రహాణ, ౯. క, ౧౦. క్షిప్ర, ౧౧. నాడ్లు.

నను విషామృతసమస్వరసంగమము[1]లు
హా[2]నివృద్ధులును రుజారుజాదులును
మానావమానముల్ న్యూనాధికములు
నతులజయాపజయమా[3]లాభలాభ-
గతులు గా[4]లజ్ఞానకాలవంచనలు
కలితహృత్పద్మోపకార దీ[5]ప్తప్ర-
వళ[6]జీవ హింస[7]సంధానఫలములు
ననయంబు నా[8]శ్వోదయంబంద కాంచు
ననుభవసిద్ధియు నాస్త్యసిద్ధియును
వర[9]వలీపలితవివర్జితాంగములు
సురుచిరాకారముల్ సుకుమా[10]తలును
యమ నియమాదులు నణిమాది సిద్ధు
లమరు దశప్రత్యయములు సాంగముగ
జరి[11]జలుగ జిందులుగ క్షేపదల్ మోగ-
పరిభావ లల్లనగ బాడుచు మంది
చొతల కేగ కేకాంతపతుముల
నంతంత నడచు సభ్యానయోగులును

౧. లు, ౨. లాప, ౩. లా, ౪. పా; ప్తో, ౫. జవ, ౬. పదానస్థలములు, ౭. ఫలితచ్ఛవి, ౮. తములు; ములును, ౯. రస, ౧౦. టి; త, ౧౧. నా (నో) పగల్; ఛీపదల్.

పుణ్యాంగనల నడకలు

గుజు[౧]వేరి [౨]కట్నముల్ [౩]గొంగులక్రిందఁ
జెజుఁగులు నొడిచుట్లు [౪]సిక్క [౫]నిండించి
చెలువగు [౬]పైనంబు చెప్పులు మెట్టి
[౭]పలుచని [౮]తొల్లుకుప్పసములు వ్రాఁకి
పదఁపడి [౯]యలఁతిదుప్ప[౧౦]ట్లు గొంగె[౧౧]డలు
వదలకుండఁగ మీఁద వల్లరుల్ [౧౨]సుట్టి
తొడవులు నిజతనుద్యుతులకు మాటు-
వమసని యాత్మలో [౧౩]భావించి తొడక
మొదలిమంగళసూత్రము[౧౪]లు దా[౧౫]ల్చినట్లు
పొదలు మంగళసూత్రములు ధరియించి
యలసియు నలయనియట్ల నా[౧౬]థులకు
బలిబలి [౧౭]లావుల బిగువు సూపుచును
గొమరుదలిర్ప నె[౧౮]క్కుళ్ల డి[౧౮]గ్గుళ్లఁ
దమతమ పతులహస్తము లూఁదికొనుచుఁ

---

౧. సేరి, ౨. కటక; కట్లముల్ (ముం), ౩. గొంకు (ందు) ల, ౪. చక్క, ౫. విరించి, ౬. పైనంపు, ౭ పల, ౮. డొల్లు, ౯. యలది, ౧౦. ట్ల, ౧౧. ద, ౧౨. సాటి, ౧౩. బంధించి, ౧౪. ల (న), ౧౫. ల్పి, ౧౬. పలుకు, ౧౭. తోషుల, ౧౮. గ్గడ.

గరముప్రతి[1]లు నాళికంబుల చెమటఁ
గరతలాంగుళములఁ గమిచివైచుచును
జంధనాదత్మాజ [3]చలనసంభూత-
మందానిలంబు[4]చే మతు[5]లఁ దేలుచును
గ్రాలు తుమ్మెదల తెక్కల [6]వీఁకఁ దాఁ[2]కి
రాలుపుప్పొడికి శిరంబు లొగ్గుచును
జూతవటాదుల జొంపముల్ [7]గన్న
శీతలచ్ఛాయలఁ జిక్కఁగోరుచును
బ్రహ్మమరబహువిధ ప్రసవసౌరభ్య-
లసితవాసనల నుల్లముల [8]సోలుచును
బింబాధరంబుల బీఁట లడఁగఁ
దాంబూలసారామృతములఁ దన్పుచును
వదనపద్మంబులు వాడకుండంగఁ
బాదలి తలిర్చు లేఁజాద [9]డ్డ మిడుచుఁ
గరతలంబులను రక్తము [10]లూరకుండఁ
గరతలంబులు రొండ్ల గదియించుకొనుచు
బిగిసి పెండొడలు వొంపిరి రాయకుండ
నొగి రాజహంసల [11]య్యానఁ జనుచు

---

౧ [illegible] ౧, ౨ [illegible] ౧, ౩. చలిత, ౪. ల, ౫. ఱు, ౬. ఱు, ౭. డ, ౮. గమ్మ, ౯. దొప్పుచును, ౧౦. జాఁ.

సమ్లింబులను గమ నోపతాపము[౧]ల
మల్లడిగొనకుండ 'మల్లయా'యనుచుఁ
బటు[౨]తరరోధర సము[౩]ద్భటనిదాఘాగ్ని
సిటులుగొనకయుండ 'సిరిగిరి'యనుచుఁ
బాలిబాలి స్త్రీక్రియఁ బురుషులుఁ దాథ
[౪]నరలిపుణ్యాంగనా [౫]నికర మేతేరఁ

జోసుల నడకలు

[౬]జుక్కలుబొట్లును జుక్కి[౭]వెంద్రుకలుఁ
జక్కని[౮]పాపటల్ జంగాళములును
నినుపనేవళములు నిత్తడిసరి[౯]గ-
లును, వెంద్రుకలదండ లును, దగరం[౧౦]బు-
పిల్లాంమ్ల మట్టెలుఁ, బెక్కువన్నియల
[౧౧]తోల్లుకుప్పసములు, నల్లగాజులును,
గలయుంగఁ జెవ్వుల[౧౨]సంకంబుపూసలును,
బలుపూసపేరుల బన్నసరములుఁ,
[౧౩]గుటిలం[౧౪]బు[౧౫]చూపులుఁగొయ్యకా[౧౬]టుకలుఁ,

---

౧. లు, ౨. శీర, ౩. త్కట, ౪. నెరవి, ౫. నివహ, ౬. చుక్కబొట్లును జిక్కచిక్క, ౭. వెంట్రు, ౮. పాపటల్; పాటలు, ౯. లి, ౧౦. ంపు, ౧౧. డొల్లు, ౧౨. సక్కంత్రి; సంకంపు, ౧౩. కుటుబ(ల)ంపు, ౧౪. ంపు, ౧౫. కన్నులత్; [illegible]సులు, ౧౬. కాటికలు.

[౧]బటికంబు ముక్కాలిల్ భారమై తనరఁ,
జిలుకల, దుప్పుల, నెలుకల,[౨]నేదు-
కలఁ[౩]గ్రోతులను,[౪]బిచ్చు కల,[౫]గొరవకల,
నక్కల, నుడుతల, నమిళులఁ, బంది-
కొక్కులఁ,[౬]గోళ్లను, గుక్కకూనలను,
సింగి[౭]రిక్కల,[౮]లేళ్ల, ముంగిసలను, ని-
జాంగనల్[౯]గొనివెన్క నరుగు[౧౦]దేరంగఁ
[౧౧]బలువన్నెకోక బొంతల నట్ట[౧౨]నడిమి
తోలుల కుప్పసము[౧౩]లు దూర్చిన మెడలు,
[౧౪]విసురూపముల జాలువెంట్రుకల్ [౧౫]వెడఁద
నొసలి [౧౬]యిట్టుకబొట్టు పసపులుఁ గన్ను-
గవకాటు [౧౭]కలు దరకాయకప్పెరలుఁ
జెవులు[౧౮]పీఁకెలు మొల[౧౯]చెడి[౨౦]బోర[౨౧]ముండ్లుఁ
జాఁకిట తిత్తులుఁ జక్రముల్ నిదుర-

౧. పటుకంపు, ౨. నేదు, ౩. గ్రొంతు, ౪. చిచ్చు, ౫. గొరవంక; గొరంకలను, ౬. గొందును, ౭. లి, ౮. వ, వేండ్ల, ౯. గని, ౧౦. దేరఁగను. ౧౧. వలు, ౧౨. వదిమి, ౧౩. లు, ౧౪. విసరూపములు చూపు; విసపురూపులబూజు, ౧౫. వెనద, ౧౬. యిట్టిక, ౧౭. లేపద, ౧౮. పింక; పీక, ౧౯. వడి, ౨౦. బోద; చోర, ౨౧. ముద్దు.

తోఁక కచ్చడములు వాఁక[1]పొట్టలును
నొడ్డుఱొమ్ములు దొడ్డయూరులు బిగువు
నొడ్డాణములు నిన్పయుంగరంబులును
గడియముల్ మురువులుఁ గఱ్ఱ[2]చేతులును
గొడుగులు [3]గుదియలుఁ గోకజల్లెడలు
వద్దుమొగంబులు [4]వలిపంబు జముక-
బద్దెలఁ గూర్చిన పచ్చడంబులును
మురిపెం[5]బు [6]నడపులు [7]మూఁపు తిత్తులును
విరసంబు మాటలు వికృత వేషములుఁ
బల్లిమీసంబులుఁ బరి[8]కి [9]గడ్డములు
సల్లిమేనులు గుబ్బ నారసంబులును
నత్తిముఱితనముల [10]హాంకరైచుటలుఁ
గఱక[11]త్రాళ్ళల నెంద్రుకలు సాంగముగను
బనుగొనఁ దముఁ జూచి భవులు భవు లనఁ
బెనుశీలవంతులు వెట్టు సత్త్రముల
నొక్కొక్క లింగంబు నొగిఁ జూడకున్న

౧. బొట్టు, ౨. చేతు, ౩. గుడి, ౪. వలిపెంపుటెముక, ౫. ంత్రు, ౬. నడు, ౭. ముద్ర, ౮. కె, ౯. గె, ౧౦. హంక, ౧౧. త్రాళ్ళలవెంట్రుకలు; త్రాళ్ళ వలెంట్లుగడు.

[1]సక్కఁట ! చొరగనీ రక్కెలల యనుచు
గళములు[2]గద్దైనగరు[3]లు దోఁపంగ
నలరుచు [4]భుక్త్యర్థ మై ధరియించి
జోగి[5]నుల్ దారును జోగివేషముల
జోగులు గొలువంగ జోగు లేతేర

పిచ్చుకకుంటుల వచకలు

వ్రేళ్లు[6]ను లేనట్టి కాళ్లును, బిల్ల-
వ్రేళ్లుఁ[7]బెక్కఁగు నట్టి కాళ్లును, [8]మట్టి-
కాళ్లును,[9]రాటమ్రోఁకాళ్లును, దోలు-
కాళ్లును, నెండిన కాళ్లును, మలక-
కా, ళ్లీ చపోయిన కాళ్లును, [10]గుజ్జ-
కాళ్లును, నా[11]దొడ్డికాళ్లును, [12]మడఁగు
[13]పిఱుఁదులు, నెండిన[13]పిఱుఁదులు,[14]నోదురు*

---

౧. చక్కఁదనఁబాగనీ, ౨. గట్టివ, ౩. లునుదోఁప, ౪. భ, ౫. జోలుమదారు, ౬. వ్రేళ్లుసులేవరి, ౭. పెక్కాఁనరి, ౮. పిల్ల, ౯. పోటు, ౧౦. గుజ్జ, ౧౧. నైరూంటి; నాండొంటి, ౧౨. మణు(గా)ళ్ళు మడచు, ౧౩. పిఱుఁదులు పెరగులు, ౧౪. నాదుక.

* ఈ రెండుపాదములకుబదులుగా ఒక ప్రతిలో, "పెడు నఖరు వ్రేళ్లను పెరుగులు పెరుపిం, పెరుగులు బల్లచేతలు లేకంగ" అని ఒక అసంపూర్ణపాఠ మున్నది.

[౧]పిఱుఁదులు, [౨]నొండొంటి [౧]పిఱుఁదులుఁ, [౩]బిల్ల-
చేతులు, లోవంక చేతులుఁ, దోలు
చేతులు, నొండొంటి చేతులుఁ, జాలఁ-
గుఱుచచేతులు, ఱొమ్ము [౪]పొఱఁదులు, వీఁపుఁ-
బొఱఁదులు, విఱిగినభుజములు, [౫]నంటు-
[౬]మెడలును, బొందుగు పొడవైనమ్రక్క-
మెడలును, గదుఁగదు నిడుదమూఁపులును,
[౭]ముడుఁగుమోములు, ముఖ[౮]మొండెముల్, బండి-
[౯]బెడఁగురూపంబులుఁ, బెడఁగు[౧౦]లు, సొట్ట
లటు గ్రిందు దప్ప [౧౧]మీఁ దంతయు[౧౨] నొప్పి
పటురూపసౌందర్యభావాతిశయతఁ
బరగు దేహంబులు వాటి[౧౩]ల్లినట్లు
దరుణులు నాప్తులుఁ దముఁ[౧౪]జూపి బ్రదుక
గళముల లింగం[౧౫]బు గద్దె నంగరులు
[౧౬]నలఁతి విభూతిరుద్రాక్షలుఁ వలుఁద-

౧. పిఱుఁదులు; పిరుదులు, ౨. నొంటొంటి, ౩. బల్ల, ౪. కొరతలు, ౫. సందు; నట్టి, ౬. వెడగు (లు) బొంతలుగు (గ) లుకు, ౭. ముడిగి, ౮. మొండెముల్, ౯. వెడగు, ౧౦. లుపుంది; తో, తొక్క, ౧౧. మీఁమీఁ, ౧౨. నొప్పు, ౧౩. ల్ల, ౧౪. జూచి, ౧౫. బం, ౧౬. పొలయురుద్రాక్షలు భూతియు.

మకుటముల్,[1] గాహళల్, మఱి[2]వ్రేలుజపలుఁ
బ్రకటితంబుగ[3]దాల్చి బడి[4] గీనవృత్తిఁ
గనుఁగొన నిప్ప[5]చిడ్గలఁ గట్టియున్న
యెనుఁబోతు[6]లను గజ్జె[7]పెక్లను నెక్కి
తమి జగత్పావనత్వము నివ్వటిల్ల
నమరుదృష్టును గరుణా[8]రసం బొదవఁ
బదపడి యాత్రక్రియఁ [9]బగ లెల్లఁ[10]గడచి
వెదకుచు[11] మాపట వేలముల్ సేరి
చనఁజన ముందఱ వెనుకను దోడి
"జను లెల్లఁ [12]దారి మొసంగరా"[13]యనుచు
"నేలయా [14]యిందులో నెవ్వరేఁ గరుణ
నాలించి యక్కటా యనుచు మాయట్టి
కీనుల మఱి[15]యొక్క దేశంబులకును
బోనీక వృత్తులు భూములుఁ [16]గన్న-
దానములు, హిరణ్యదానముల్, వస్త్ర-

---

౧. గోహళల్, ౨. ఱొక, ౩. దాల్చు, ౪. పది, ౫. చిడ్గుల; చీదుల; చిగ్గుల, ౬. లును, ౭. పెద్దుల, ౮. వృత్తిరొుద(దు)వ, ౯. బల్లవుల్, ౧౦. నడచి, ౧౧. మాపటి, ౧౨. దాన, ౧౩. యనఁగ, ౧౪. యెవ్వరినిందులో, ౧౫. యొక, ౧౬. గన్య; గోవు.

దానముల్, మఱి[1]యన్నదానంబు లెక్కఁ
బోతుల[2]నెడ్లను [3]బోలుగ నిచ్చు
దాత మాబసవనదండనాయకుని
భూమిలోఁ బోలె[4]డుస్వామి[5]భక్తుండుఁ
దా మఱి యొకఁడు లేఁ[6]డే మల్లినాథ!
తార మొసంగ[7]రే ధర్మాత్ములార!
'రారో!' యనుచు మమ్ముఁ జేరంగఁ బిలిచి
యేలయా[8]యిందులో [9]నెవ్వరేఁ గరుణ
నాలించి యక్కటా! యనుచు మాయట్టి
దీనులకును గృహదానంబు, భూమి
దానంబు, లభిమతదానంబు లిచ్చు
సిరియాలసెట్టి[10]ని, గరికాలచోడు,
నరియమరాజు, నేణా[11]ధినాథయ్యఁ,
జేరమ[12]రాయని, సింధుబల్లహు[13]ని,
[14]వీరచోడని, గరయూరిచోడనిని,
శివలింగ[15]దేవుని, సిద్ధ[16]రామయ్య,

---

౧. యున్న, ౨. హయముల; నెడ్లయు, ౩. బోలగ; బోగళ్ల; బొగడగ, ౪. డి, ౫. ఖసుకుండు, ౬. డా; .దా, ౭. .రా, ౮. యొడ్ల; యిండ్ల, ౯. నివ్వానే, ౧౦. నీ, ౧౧. దిరాము, ౧౨. రాజయ్య; రాజును, ౧౩. ను, ౧౪. వేర, ౧౫. దేవర, ౧౬. రామునిని; రామునికి.

నవ[1]ందనాచయ్య, సామవేదులను
భూమిలోఁ బో[2]లెదు స్వామిభక్తుండుఁ
దా మఱియొక్కఁడు లేఁ[2]డే మల్లినాథ !
తార మొసంగ[3]రే ధర్మాత్ములార !
రా[4]రో ! యనుచు మమ్ముఁ జేరంగఁ బిలిచి
యేలయా యిందులో నెవ్వరేఁ గరుణ
నాలించి యుక్కటా ! యనరయ్య, మాకు
పీవంగఁ జేతులు లేవయ్య, [5]నడచి
పోవంగఁ గాళ్లును లేవయ్య, యంధ-
కులమయ్య, పిచ్చికగుంటులమయ్య,
తల[6]పోయ నభ్యాగతులముసుం డయ్య,
యగ[7]పడ్డ[8] వెడఁగుల మగు మమ్ముఁ బ్రోవఁ
దగవగుఁ[9]బాండయ్య, దయగల్గుఁడయ్య,
పరమమహేశుండు బసవయ్యకరుణ.
సిరిగిరినాథుని కరుణ[10]యా ! [11]మాకు
సుంకర[12]బింకయ్య సురియ[13]చౌఁడయ్య
శంకరదాసయ్య తెంకమంచయ్య

౧. వర, ౨. డా, ౩. రా, ౪. మనికి, ౫. వంగ, ౬. మిడ్డు మము, ౭. వెడ(గ)గు వెరవు, ౮. బాండయ్య, ౯. భవిలా, ౧౦. యూ, ౧౧. మా, ౧౨. బింకయ్య, ౧౩. చమకియ్య.

దేవరదాసయ్య కే[1]లుఁగుజొమ్మయ్య
బాప్రారిబ్రహ్మయ్య బాచిరాజయ్య
భూమిలోఁబోలెడు స్వామి[2]భక్తుండుఁ
దా మఱి యొకఁడు లేఁ[3]డే మల్లినాథ!”
యనుచుఁ[4]బాడఁ[5] ముంద[6]అను వెన్కఁ దోడి-
జనులెల్లఁ “[6]దార మొసంగరే” యనుచు
నితరధార్మికుల నిల్లిల్లు చు మఱియుఁ
బ్రీతిఁ జూపుచు భక్తిపరుల వేఁడుచును
వచ్చుచుఁ బరుస[7]భావసము సేయుచును
బిచ్చుకకుంటు[8]ల పెల్లేఁగుదేర,

చెంచుధర్మాత్ములనడకలు

సలరంగ నమగడు గశ్వమేధంబు
ఫలము నిజాంఘ్రి సప్తక మంగమా[9]గుట
దనరు శ్రీశైలయాత్రా ఫలంబునకుఁ
దనువులే భువి మానదండంబు[10]లుగను
డాయ సాష్టాంగదండప్రణామములు
సేయుచుఁ జెలఁగి చెచ్చర[11]వచ్చువారు

౧. న్న, ౨. బసు (గ)కుఁడు, ౩. డా, ౪. బాడుగ, ౫. లుము, ౬. దాన, ౭. భావణముః బావనము, ౮. లు, ౯. త్రే, ౧౦. మనుట, ౧౧. లగుట, ౧౨. వేఁగు.

భోగయ్య వెన్క శంభుఁడు మును[౧] సన్న
బాగిది యన్నట్లు భక్తి దలిర్పఁ
జెలఁగి యంగప్రదక్షిణములు నిష్ఠఁ
జలుపుచుఁ బోరిఁబోరిఁ జనుదెంచువారు
గదియంగఁ దమతమ గ్రామముల్ వెడలి-
నదిమొదలుగా మల్లికార్జున[౨] స్వామి
శ్రీపదాబ్జములు దర్శించునంతకును
జూపఱు[౩] నుతియింపుచును గొనిచూడ
నాది నిరాహారుఁడై పర్వతుండు
గావె యీశ్వరుఁ బొందఁ[౪] గాంచెదననుచు
నిత్యోపవాసైకనిష్ఠా[౫] వికల్ప-
సత్యవ్రతో[౬]క్తిమైఁ జనుదెంచువారు
గొడుగులుఁ జెప్పులుఁ గుంచెలు[౭] మంచి-
కడవ[౮] సంబులు నేఁతల కప్పడంబులును
గుప్పసంబులుఁ[౯] గట్టి గుడ్డలు బోడ-
తెప్పరంబులుఁ గమం[౧౦]డలములు గద్దె-

---

౧. గన్న, ౨. దేవు, ౩. సంస్తుతించుచు, ౪. గా గాంచె వచుచు, ౫. ది, ౬. మించి, ౭. నం, ౮. కచ్చ, ౯. పట్టు, ౧౦. డలువులు.

కంబళ్లుఁ, గప్పె[1]డు కంబళ్లు, [2]దోర్వ-
డంబులు, యోగదండములు, దండియలుఁ,
[3]బాత్రిపంచెలుఁ, గరతిత్తులు, నడప-
తిత్తులు, నూనెసిద్దియలును, యోగ-
పట్టెలు, నారతి[4]పలుకలు, నాల-
వట్టముల్, నిలువుల[5]పల్లికల్, వెదురు-
[6]సలుగులసంబెలల్, సాన[7]లు, మ్రుగ్గుఁ-
బలుకలు, పగంబములు, విభూతి-
పూసలు, రుద్రాక్షములుఁ, బటికములు,
గ్రాసదండంబులుఁ, [8]గావి గద్దెనంగరులు,
శివసూత్రములుఁ, [9]గవుసెనవస్త్రములును,
వివిధోపకరణముల్, విసనకఱ్ఱలును,
గందం[10]బుచిప్పలుఁ, గర[11]వడంబులును,
గందంబు[12]చెక్కలుఁ, [13]గప్పడంబులును,
మఱియును నుచితాభిమతపదార్థములుఁ
బెఱుకలకావళ్లుఁ [14]బెంపారఁ(దె)చ్చి

౧. డి, ౨. గోర్ప, ౩. పాత్రియంబులునన; పాత్రములును-గర, ౪. పల, ౫. పరుసపల్లెకలు, ౬. సలలిత; సరుగుల, ౭. ము, ౮. గాని, ౯. గవి, ౧౦. పు, ౧౧. వటం, ౧౨. చిప్పలు, ౧౩. గంధివస్త్రములు; గంధివస్తువులు, ౧౪. పెంపొంద.

యడిగినచోటన యడిగినవారి
కడిగినవస్తువు లర్థి నిచ్చుచును
వలసినచోటన వలయువారలకు
వలయుపదార్థముల్ [1]వారి కిచ్చుచును
వలసినచోటన యన్నపానాదు
లలసిన[3]వారల కపుడ యిచ్చుచును
జలిపందిరులు సత్త్రశాలలు[4]గుంపిళ్లఁ
[5]చెలిమలు సంతంతఁ జేయఁబంచుచును
సంతంతఁ బాదరు లంతంత మఱుఁగు
లంతంత విడిదల లనువు సేయుచును
భంగిఁగాఁ[6]దెంచు సద్భక్తు[7]లమ్మాడ్కిఁ
జంగమారాధనల్ గలుపుచు నడువ-

పరుసలింగార్చన

మఱి పరిసతోఁ గోటి మతుల హర్షింపఁ
దఱిఁదఱిఁ బరపదార్థంబు లిచ్చుచును
నుదకంబు లుదకంబు లుదకంబు లనుచు
నుదకముల్ వోయుచు నొగివచ్చు వారుఁ
బుష్పముల్ పుష్పముల్ పుష్పంబు లనుచుఁ

---

౧. కే, ౨. వారి, ౩. వారికిని, ౪. గాళ్లు, ౫. చలి,
౬. చరించు భక్తు; చేయూడు భక్తు, ౭. ౦.

బుష్పంబు లిచ్చుచుఁ బోరివచ్చువారుఁ
గర్జముల్ గర్జముల్ గర్జంబు లనుచుఁ
గర్జంబు లిచ్చుచుఁ గమ[1]నించువారు
[2]విడియముల్ [2]విడియముల్ [2]విడియంబులనుచు
[2]విడియంబు లిచ్చుచు వెస వచ్చువారు
[3]నడవఁజాలని వారి నడిపించుకొనుచు
నెడనెడ[4] నల్లన యేతెంచువారు
మఱియు నీక్రియ జంగ[5]మములు భక్తులును
దఱిదఱి నేతేరఁ దండతండములు
ననునయించుచుఁ గొని[6] చూచుచు వారి
కను[7] భక్తి మ్రొక్కుచు నరుగుచున్నంత
నాఁకొని మధ్యాహ్న మగుటను బరువ
వీఁకతో నొక్కొక్క వేలముల్ గాఁగ
సందడించుచుఁ దరుచ్ఛాయలఁ బొదల
[8]గొందుల [9]గోవల గుహల శైలముల
మఱుఁగులఁ గొండలమాటుల నదుల
కుఱువల, బిలముల [10]గుండ్లమొత్తులను

౧. కించు, ౨. వీడె, ౩. నదుక, ౪. నొయ్యనవే, ౫. మము భక్తతతికి(యు), ౬. యాడెదు, ౭. రక్తి, ౮. గొందుమ, ౯. దోవ, ౧౦. గుడ్లు; గుండ.

జక్కన తమతమ చక్క[౧]ట్ల విడి[౨]సి
యొక్కొక్కచరులఁ [౩]గ్రియ్యాటలఁబొద[౪]ల
బావులఁ గుంటలఁ బద్మాకరముల
వావిరి[౫]ధారల [౬]వఱుతఁబుగ్గలను
వ్రంతల నేఱుల [౭]వ్రాఁగుల సెలలఁ
గ్రొంతెలఁ [౮]జెలమలఁ గూపాదులందు
నుత్తిలంబులఁ, [౯]కపాత్రలు, [౧౦]కల్ల-
తిత్తుల, రాగిబిం[౧౧]దెలఁ, [౧౨]చెంబులను,
గుండలఁ, కలఁ[౧౩]తులు, [౧౪]గుళ్లగోరలను,
[౧౫]గిండులు, [౧౬]దొన్నెగమండ[౧౭]లంబులను,
కరి[౧౮]గల, [౧౯]బుఱ్ఱ వులఁ, గావళ్లఁ [౨౦]గూషఁ
కరతిత్తులను, నుదకంబులు గొనుచు
ఘనతరం బగుఁ దేవ[౨౧]గందలి, [౨౨]దవన-
మును, రుద్రజడ, మర్వము, సఖండ[౨౩]బిల్వ-
పత్త్రి, [౨౪]నాపుసఁబత్త్రి, [౨౫]మాచి-

౧. ళ్ల, ౨. చి. ౩. గ్ర, ౪. లు, ౫. వోరల; పోరల, ౬. పలఁతి; వరత, ౭. వాగుల, ౮. జలమ (ము) ల, ౯. పాత్రి, ౧౦. కల్ల; కట్ల, ౧౧. దయ, ౧౨. చెరువులను, ౧౩. తేల, ౧౪. గోళ్ల, ౧౫. గొండు, ౧౬. దొండల, ౧౭. లువులను, ౧౮. గ. ౧౯. ట, ౨౦. ళ్లు, ౨౧. కందలి, ౨౨. దసర, ౨౩. ండి, ౨౪. నావుదు; మావుసు; పావురు, ౨౫. పచ్చ; మంచి.

పత్త్రిరి, [1]నేరేడుంబత్త్రిరి, జమ్మి-
పత్త్రిరి, కాంచనపత్త్రిరి, వచ్చ-
పత్త్రిరి, మారేడుంబత్త్రిరి, [2]వెలంగం-
బత్త్రిరి, వావిలిపత్త్రి, రుమ్మెత్త-
పత్త్రిరి, గన్నేరుపత్త్రిరి, నెల్లి-
పత్త్రిరి, [3]సంపెంగపత్త్రిరి, ముసిండి-
పత్త్రిరి, [4]సోమిందపత్త్రిరి, గోంగుం-
బుష్పము[5]లు, నశోకపుష్పముల్, వాగడ-
పుష్పముల్, గేదంగిపుష్పముల్, మల్లె-
పుష్పముల్, సేవంతిపుష్పముల్, [6]మొల్ల-
పుష్పముల్, గరవీరపుష్పముల్, దుమ్మి-
పుష్పముల్, ల్లేడుంబుష్పముల్, రేల-
పుష్పముల్, గురివిం[7]దపుష్పముల్, పొన్న-
పుష్పముల్, విరవాదిపుష్పముల్, [8]ములక-
పుష్పముల్, [9]ప్రాకుడుపుష్పముల్, [10]జాది-
పుష్పముల్, [11]దామరపుష్పముల్, [12]గలువ-
పుష్పముల్, గింశుకపుష్పముల్, [13]సురగి-

---

౧. నావురు, ౨. వెలగ, ౩. చిరువెల్లి, ౪. సోమింది; సోమింద, (ంపె), ౫. లాశోక, ౬. ముల్లె. ౭. దె, ౮. మలక, ౯. ప్రాగొంది, ౧౦. జాజి, ౧౧. దామెర ౧౨. గలవ, ౧౩. శు (స) రగి.

పుష్పము, లుమ్మెత్తపుష్పముల్, గ్రోవి-
పుష్పముల్, [1]గుమ్మడుపుష్పముల్, గలివె[2]
పుష్పముల్, దంగేడుపుష్పముల్, [3]ములగుఁ-
బుష్పముల్, గాంచన పుష్పముల్, [4]గంటె-
పుష్పముల్, మారేడుపుష్పముల్, [5]మంగ-
పుష్పముల్, గోరింటపుష్పముల్, [6]గొమ్మి-
పుష్పముల్, సెంగల్వపుష్పముల్, వెలఁగ-
పుష్పముల్, మొదలైనపుష్పముల్ గొనుచు
నొండొరుఁ గదువంగ నుద్వృత్తిఁ జని, య-
* ఖండితమతి నారఁ [7]బండిన రేను

---

౧. గోమయ; గొరవియు, ౨. వి, 3. మునగు; మూల్గు; ములు(స)గు, ౪, గంటె; గంట్లె, గరట, ౫. తుమ్మి; మగ్గ, ౬. వమ్మి, ౭. బండిత రేణు; బండినరేను.

* బ్రౌనుప్రతిలో ఇక్కడ "(౧) చెంద్లో తాలాకుప్రతిలో క్రమమున్న వేరు. (౨) పల్లవిమండలంలో ముత్యాలపేట సుబ్బయ్య గ్రంథములో వ్యత్యాసముగా వున్నది" అని జ్ఞాపిక వున్నది. పండ్లను గురించి బ్రౌనుప్రతిలో గ్రంథాంతమందు ఈ క్రింది పాఠాంతరము ఇవ్వబడ్డది.

* ఖండితతతిమతి వారబండివరేగు
పండ్లును మామిడిపండ్లు నేరేడు
పండ్లు మారలి(వి) పండ్లు పనసఖర్జూర
పండ్లును హింతాలపండ్లును తీసి

[1]పండ్లును, మామిడి[2]పండ్లును, [3]సీడె-
పండ్లును, నేరేడుఁబండ్లును, [4]మొరలి-
పండ్లు, ఖర్జూరం[5]బు పండ్లును, [6]పరికె-
పండ్లు, హింతాలంబుపండ్లును, జీడి-
పండ్లును, [7]జిడిముడిపండ్లును, జాన-
పండ్లును, [8]దానిమ్మపండ్లును, మేడి-
పండ్లును, జిఱునెల్లి పండ్లును, [9]మొలుగుఁ-
బండ్లును, మారేడుఁబండ్లును బలుసుఁ-

పండ్లును శిడిమిడి పండ్లును మేడి
పండ్లును దాడియి పండ్లును నెల్లి
పండ్లును మారేడు పండ్లును బలుస
పండ్లును సారంగ పండ్లును యరంటి
పండ్లును గజనిమ్మ పండ్లును కలవి
పండ్లును కలుజువ్వి పండ్లును ద్రాక్ష
పండ్లును తక్కోల పండ్లును రావి
పండ్లును న్యగ్రోధ పండ్లును బుడమ
పండ్లును జంబీర పండ్లును రేను
పండ్లును మరిపాల పండ్లు లెక్కింప
కాయలు లేవిశి............"

౧. పళ్లును, ౨. పళ్లు; పణ్లు, ౩. యీాదె; నీవ; వేరదు, ౪. మొరవి (ట); మోలి, ౫. ంపు, ౬. పలికి, ౭. సిడిముడి; చిటిముటి, ౮. దాడిమ్మ; దానింప, ౯. మోవి.

బండ్లును, [౧]సిరివిందపండ్లును, [౨]దుమికి-
పండ్లు, నారంగంబుపండ్లును, [౩]ననఁటి-
పండ్లును, గజనిమ్మపండ్లును, [౪]గలివె-
పండ్లును, [౫]గుమ్మడిపండ్లును, [౬]వెలఁగ-
పండ్లును, [౭]గలుజువ్విపండ్లును, ద్రాక్ష-
పండ్లు, మాదిఫలంబుపండ్లు[౮]ను, రావి-
పండ్లు, న్యగ్రోధంబుపండ్లును, వేఁప-
పండ్లును, [౯]గోడపుడుఁబండ్లును, బుడమ-
పండ్లు, జంబీరంబుపండ్లును, [౧౦]బనస-
పండ్లును, [౧౧]వులుపుడుఁబండ్లును, బాల-
పండ్లును, [౧౨]జిలిబిలిపండ్లు[౧౩]ను, నరిగి-
పండ్లును, మొదలైనపండ్లు ;— [౧౪]వెల్లంకి
కాయలు, [౧౫]కేమిడికాయలుఁ, [౧౬]గలివె-
కాయలు, మామిడికాయలుఁ, [౧౭]ఁగురు-
నిప్పపువ్వులుఁ, దేనె లివి యాడగాఁగఁ
దప్పక ఘనవనాంతరములఁ గొనుచు

---

౧. నిలివ (వి) oద, ౨. దుముకి, ౩. నంటి; నరిగి, ననతి,
౪. కలవె (వి), ౫. సుమ్మన; సుమ్మరేన్, ౬. జామ (న), ౭. కల,
౮. వారాది, ౯. గౌడ, ౧౦. దవన; దనవ, ౧౧. పులు (ల) సుదు,
౧౨. పిలిలిక, ౧౩. వసంటి; మపనస, ౧౪. మెల్లంకి; మవెలుఁగ.
౧౫. కేవిడి (టి), ౧౬. గలవి. ౧౭. జిగిరి; ఓగురు.

వేగంబ తమతమ వేలంబులకు స-
మాగతులై యీశ్వరార్చనఁ [౧]జేసి
ఫలములుఁ గజ్జముల్ [౨]బడియోగిరములు
నలి[౩]నభీష్టాన్నపానములు భోగించి
సంబరంబునఁ బరిషత్కోటి యంతఁ
దాంబూలములఁ గొంచుఁ దండతండములు
దొల్లింటియట్ల యుత్సుకతఁ బాడుచును
ద్రుల్లియాడుచుఁ గెడఁ దోడుగూడుచును
మెల్లన [౪]చాఁగుచు [౫]మెట్ల కెక్కుచును
[౬]గొల్లెముల్ [౭]డిగ్గుచుఁ [౮]గుఱువులెక్కుచును
నోలముల్ సొచ్చుచు నుద్ధతిఁ జనుచు
శైలముల్ ప్రాకుచుఁ జరుల [౯]జాఱుచును
గ్రుంతలఁ బాఱుచు గుండ్లు [౧౦]మీఱుచును
[౧౧]వ్రంతల దాఁటుచు వారక చనుచుఁ
బ్రాంతంబులను బూర్వపశ్చిమంబు[౧౨]లను
బంతులు[౧౩]సాఁగిన పర్వతావళులు *

౧. సేయు, ౨. పడి, ౩. నిభహ్యాన్న, ౪. సా, ౫. మెట్టు; మట్టు; పెట్టు, ౬. గొల్లముల్, ౭. దిగ్గుచు, ౮. కురువలె (బె), ౯. మీఱు, ౧౦. మాఱు; మూఱు, ౧౧. వంతలవారుచు, ౧౨. న, ౧౩. శై. * ఈ పాదము తరువాత "గంతలై యున్ననగ్రప్రతానములు" అని ఒక అధికపాఠ మున్నది.

గుంపులుగట్టిన కుధరసంఘములుఁ
[1]బొంపిరి [2]గొనియున్న భూధరచయముఁ
[3]గూటువల్ గూడిన గోత్రసంఘములుఁ
దూఁటు గట్టిన మహాద్రులసమూ[4]హములుఁ
గూఁడని బ్రహ్మాండ [5]కోటులఁ బెక్కు-
జాడల జంగమ స్థావర [6]ప్రతతి
యటుగూడ సద్రిమయం బైనమాడ్కి-
నటయిట [7]గ్రింద ముందట వెన్క నడుమ
నే[8]వెసఁ జూచిన నెన్నిక మిగిలి
యూవెసఁ దనరు మహాద్రుల నడుమఁ
సేవా[1]రతిని దోడి [2]చెలువలుఁ దాను
శివుఁ గొల్చి మఱియు విశేషవినోద
వివిధోత్సవంబుల వేడ్కఁ జల్పుచును
గొండొకప్రొద్దుండి కోమలి యరిగె
నుం[3]డ సైకతపురం బుర్విపై నట్ల
యంత నగ్గౌరి మహాతపోనియతిఁ
గంతుమర్దనుఁ బతిగాఁ బ్రీతిఁ బడసి
హరుఁడును దాను నన్యోన్యానురక్తి
సరి నవినాభావసంబంధ మమర
నానందలీల నోలాడుచు నంతఁ
దా నప్పురం బద్రితనయఁ దలంపఁ
దలఁచినతలఁపుఁ దత్పతి యెర్గి నీవు
దలఁచిన యొకసికతాపురం బదియు
నిక్కంబు పుర మయ్యె నివ్వటిల్లంగ

౧. భరతితోడి, ౨. చెలియలుగాను, ౩. ండె.

నిక్కంబునకుఁ గరు[1]ణించితి ననుడు
శంకరవల్లభి శాంకరిఁ దలఁప
శాంక[2]రీపుర మనఁ జనియె లోకముల
నాశాంకరీపురంబంద నాయునికి
శ్రీశైలమునకు వచ్చితి, వచ్చి యంత
నిర్జితపాపు ననిర్జితమహిము
నూర్జితయశు మల్లికార్జున దేవు
నత్యర్థిమై సమభ్యర్చితుఁ జేసి
నిత్యంబు సత్క్రియావిష్ట ముప్పొద్దు
సంధిల్ల నానాసుగంధప్రసూన
బంధురీపూజానుబంధప్రబంధ-
పటు[3]రభసోద్యుక్తిఁ బరమప్ర[4]శక్తి
స్ఫుటభక్తియుక్తి సంపూజ్యుఁ గావిం[5]చి
[6]తనవారు లిలఁ బుష్పదంతుఁ డంగ
ననయంబు వర్తింప న ప్లోకనాఁడు
పూవులవడుగు లీ పుష్పవాటికలఁ
ద్రోవఁ జూపుడు వచ్చి తుదిశాఖ నున్న
కరవీరపుష్పముల్ గమియంగఁగోయ
నిరవుఁ జూపుచు శాఖ లే నెక్కనెడను

౧. రి, ౨. మ, ౩. తరసా, ౪. శ, ౫. ంప, ౬. తనుజారు

గీతవాద్యము జనాకీర్ణఘోషణము
నాతతంచమహా[1]వాద్యరవము
చప్పుడు దిక్కులఁ గప్పుడు బ్రమసి
యప్పుడు గతికీలు దప్పుడుఁ గ్రింది
కొలనిలో వడఁకుచు గుబ్బ[3]న పడుచు
నల[4]రి నాగాంగన లర్థిఁ దన్ బట్టి
పూర్వజన్మమున సీ భోగనాథున క-
పూర్వపూజాబంధములు విరచింపఁ-
గా నొక్కపద్మంబులో నొక్కతేఁటి
దా నొక్కఁ బున్న యా తప్పునఁ జేసి
భూవలయంబునఁ బుట్టితి దొల్లి
పూవులవడుగవ కావున నట్ల
శివుఁడుఁ గారుణ్యంబు [5]సేసె రమ్మనుచు
నువిదలు గొనిపోవ నురగలోకము[6]నఁ
గలితభోగావతీగంగాప్రవాహ
పులినతలంబునఁ [7]బాడమఁ దత్క్షణమ
దివ్యతేజము[8]న జాతిస్మరత్వమున

౧. శబ్ద, ౨. ౦ ద, ౩. బ్బ, ౪. రు, ౫. జేసి, ౬. ల, ౭. బొరలనక్షణము, ౮. గ.

ఈ పాదమునకు వెనుక "పావకాంబకు భోగవతి శాపమునను" అని ఒక ప్రతిలో అధికపాఠ మున్నది. దీనికి సం. అనువాదము లేదు.

దివ్యాంగనలపల్కు దృఢముగా [1]నెఱిఁగి
శ్రీభోగిరాట్సమర్చితపాదపద్ము
నాభోగనాథు నత్యర్థి భజించి
తరుణాతరారుణా[2]రణివిస్తరణ-
కిరణాపహరణవిస్ఫు[3]రణమాణిక్య-
కలశ విభ్రాజి తాగణితార్బుదప్ర-
భలఁ [4]జెంది లోకసప్తకమును వెలుఁగ
ద్వారాష్టకముల భవంతి పంక్తులను
జారుమండపముల సహజవేదికల
భూరి[5]వప్రముల గోపురముల దివ్య-
తోరణంబుల సర్వతోభద్ర మనఁగ
భ్రాజిల్లు దివ్య విస్ఫార తేజో వి-
రాజితమగుచుఁ దత్ప్రాసాద[6]మమర
నష్టదిక్పతులు మూర్త్యష్టకంబును ని-
జాష్టమహాహి సహస్రముల్ గొలువ
హరివిరించ్యాది సురాసురప్రముఖ-
గరుడగంధర్వసంఘంబులుఁ గొలువ
శుంభత్ప్రమథగణ స్తోమంబు గొలువ

---

౧. నెరిగి; దెలసి, ౨. స్ఫు. ౩. రిత, ౪. గిండె, ౫. భద్ర, ౬. మణర.

రంభయాదిగ నప్సరఃస్త్రీలుఁ గొలువ
శ్వేత దధీచి వసిష్ఠోపమన్యు-
గౌత మాత్రులుఁ గొల్వఁగాఁ దదభీష్ట-
పుణ్యప్రదుండగు భోగనాథుం డ-
గణ్య పుణ్యుఁడు నాకుఁ గరుణింప నట్టు
లందు భజింతుఁ బాయక భోగనాథు
నిం దెప్పుడును శ్రీగిరీశు భజింతు
ననుచుఁ [1]బురంబున కేఁగె నాయయ్య,
విను మట్లు గాక యవ్విపినాంతరమున
కేఁ బత్తిరికిఁ బ్రీతి నేఁగంగ నొక్క-
యూఁబోతు దివ్యసమగ్రతఁ బేర్చి
భవుఁ డెక్క తనవృషభంబున కదియుఁ
గన[3]యుఁగా సృజియించెఁ గాక యన్నట్లు
స్ఫుటతరసౌందర్య భువనైకవినుత-
పటుదేహకాంతి విభ్రాంతి దలిర్ప
నొక్క భక్తుండు సమున్నతప్రీతి
మ్రొక్కి ప్రదక్షిణంబులు వచ్చివచ్చి
మ్రొక్కుచు మ్రొక్కుచు [4]నక్కడ మగుడఁ
జక్కన వృషభంబుఁ జని యాబిలంబుఁ

౧. బ, ౨. కవేష్క, ౩. గాఁగ, ౪. ని.

జొచ్చెడు నిది యేమి సోద్యమో యనుచు
నచ్చటి కేఁగి యా యయ్యకు మ్రొక్కి,
"యెక్కడ నుండుదు రెవ్వరు మీరు
నెక్కడియాఁబోతు మ్రొక్కెద రేల?
యెక్కడఁ కేఁగెద రిం దేమిసిద్ధ
నిక్కంబు సెప్పుమా సీసగాన" యనుఁడు
"వినవయ్య యిది మాదివ్యవృషభంబు గర్మ-
జనులకు వేఱొండుసందమై తోఁచు,
జగములో రెండవ శంభుం డనంగఁ
బొగడంగ నెగడు శ్రీ భూధరాగ్రజుఁడు
ధర్మావతారుండు[1]దాంతుఁ[2]డుదుర్భాత-
కర్ముండు నాల్గుయుగంబులయందు
ధర్మంబు నాల్గుపా[3]దంబుల నడుచు
ధర్మ మమ్మెయి యుగాంతరముల నెఱుఁగి
తద్ధర్మ మీమూర్తి ధరియిం[4]చి యిజ్జ-
గద్ధితార్థం[5]బి జ్జగంబున నుండు
జను లెవ్వ రేనియు సత్త్రాత్రంబు
లనశనవిధి సదైకాగ్రచిత్తమున

---

౧. డుదాత్త, ౨. డుద్భూత, 3. దములుగా, ౪. ంచనజ్జ.
౫. ంబుజా.

నాబిలద్వారంబునం దుండఁగా ద-
యాబ్ధి నా వృషభాంశుఁ డేతేరఁ
దొలఁగ కా వృషభంబు తోఁకఁ బట్టుబడును
బిలములోపలికి సంప్రీతిఁ గొంపోవు
నల మనోవేగంబునను గొనిపోయి
పొలుపారు వృషభేంద్రపురసమీపమున
నావృష[1]భాంశుండు న ట్లదృశ్యముగ
భావించి యావృషభపురంబు [2]నడిమి
వృషభతీర్థంబాడి వేడ్కఁ దత్కృతులు
వృషభేశు నర్చించి [3]వినమితు [4]లగుచు
నావృషభే[5]శుండు నంత ప్రత్యక్ష-
మై వారి కొసగు దృష్టాదృష్టసిద్ధి
వారిలో మోక్షాభివాంఛితు లైన
[6]వారల నందికేశ్వరపురంబునకు
ననుచుఁ దదీయమోక్షా[7]వాససుఖము
ననుభవింపఁగఁ బండె నట్లను[8]గాక
మణిగణాసికముల్ మంత్రముల్ దేవ-
గణికోపభోగముల్ గామరూపములుఁ

౧. భాంకుండు; భేశుండు, ౨. నడుమ, ౩. వినత, ౪. లగను, ౫. భేశ్వరుండంత, ౬. వారక (జ), ౭. దాన, ౮. గాఁగ, ౯. కావిభా.

గామదుఘంబులుఁ గల్పవృక్షములుఁ
గామితాలోకలోకప్రవర్తనలు
సంజీవ సంధాన శల్యాదికరణు
లంజన రస రసాయన ధాతుకళలు
మృగఘోర రాక్షస మృత్యు విషాహి -
ఖగమహోల్కాశని ఖడ్గసేనాగ్ని -
పవన[౧]జలాతప ప్రతిపక్ష[౨]రోగ -
పవి నృపస్తంభన పరిచ్ఛేదకళలు
గారుడాదులుఁ బరకాయప్రవేశ -
భూరిదివ్యౌషధంబులు మొదలైన
దృష్టసిద్ధులు గోచరదృష్టా[౩]ర్థులకును
దృష్టసిద్ధుల నిచ్చు దేవుఁ[౪] డిచ్చుటను
దమనిజావాసముల్ దలఁపంగ నపుడ
విమలాత్మరుచిఁ బొల్చు వృష[౫]భేంద్రమూర్తి
వచ్చుఁ దొల్లిఁటియట్ల వాలంబుఁ బట్టిఁ
దెచ్చు బిలము [౬]వెడలఁజొచ్చు నబ్బిలము
నట్ల[౭]కా నెఱిఁగి యిష్టార్థముల్ వడసి
యిట్లు వచ్చితి నంచు నేఁగె వెండియును

---

౧. బాలా, ౨. రాగ, ౩. త్మ, ౪. డెప్పుడును; డిచ్చుడును, ౫. భైక, ౬. లెల్ల, ౭. యేనేగి.

పర్వత ప్రకరణము

[1]జని [2]నిర్జన ప్రదేశంబున నొక్క
వనమధ్యమున ఫలావళులు [3]నేఁ గోయ
భువినుండి యొక[4]తాడి దివిదాఁకఁ బెఱిఁగి
దివినుండి యట్ల[5] క్రిందికి దిగఁబడఁగఁ
గదల కేఁ దాళవృక్షముఁ జూడఁ బ్రొద్దు
గదియఁ దత్తాళవృక్షముతుట్టతుదిని
శతరుద్రుఁ డొకఁడు శ్రీశైలేంద్రుఁ జూడ
నతులవృషారూఢుఁడై వచ్చె [6]ననఁగఁ
బాలార్కరుచిఁ[7]దనుప్రభలు వొల్పార
దాళాగ్రమున నొక్కతపసియుఁ దోఁచెఁ
దపనుండుఁ [8]గ్రుంకఁ దత్తాళంబుఁ గ్రుంకెఁ
దపసియు ధరఁ[9]జిక్కెఁ దానంతఁ గదిసి
[10]తా డెట్లు దివి కేఁగె ? ధర నెట్లడంగె ?
[11]నోడ కెట్టులు మీఁద నుండితి వీవు ?
నందు నెవ్వారిఁ గంటి ? వగుసిద్ధి యేమి ?"
వొందు డెట్లయ్యె నీ భూజంబు నీకు?
ననవుడు శ్రీగిరియంద యేప్రొద్దు

---

౧. చన, ౨. నిర్జర, ౩. ల, ౪. త్రాడు, ౫. ల్ల, ౬. వాఁగ, ౭. డన, ౮. గ్రుంకుడు దానును, ౯. జిక్కి, ౧౦. తాఁనెట్లు, ౧౧. నూనె.

వనముల నడవుల వర్తింతు నేఁడు
ననఘ యీ ప్రాంత మేకాంతంబు గాన
చనుదెంచి యుదయమజ్జనకాలమునను[1]
జర్చింప లింగవశమున నిచ్చటన
గూర్చుండి యేను లింగార్చన సేయఁ
దుదల నర్కాంశులు దోఁప సితాడి
తుదలయాఁకులు తుట్టతుదలను దోఁచె,
నుదయాద్రిరుచులు దళ్కొ[3]త్త సిప్రాగ
నుదయాద్రిరుచులును దుద[4]లఁ దళ్కొత్తె,
మొద[5]లియాకిరణముల్ మొలవ నక్కజము
మొదలియాకులు మొట్టమొదళులు మొలచెఁ,
గదిసి యాద్యూతులు సాఁగంగ సిద్రుమము
గదిసిన మీఁదటికొమ్మలు సాఁగెఁ,
బొదలుచు రవియును బొండొవు నిత్తరువుఁ
బొదలుచు [7]నినుఁ[8]జూడఁ బొడమెను మునుగఁ
జక్కన్న లింగావసరవేళ గాన
యక్కడిక్కడ సూడ కట్ల యుండితిఁని,
గ్రాలు నంబునుమధ్యజిగ్ణికభాతిఁ

౧. ను, ౨. లు, ౩. ప్తునీతాడి, ౪. లు, ౫. లవా, ౬. వ, ౭. నను, ౮. గూడ, ౯. మి.

దాళాగ్రపత్రమధ్యమున నే నుండ
రవిరథం బేఁగు తీవ్రమున నీతరువు
దివిదాఁకఁ బెరుగుడు రవియు మధ్యాహ్న-
వేళ నీచను తాళవృక్షంబుఁ గదిసి
నాలాంఛనంబును నన్నును జూచి
సముచితసత్కారసంతుష్టుఁ జేసి
యమలాత్మ యీప్సితం బడుగు నావుడును
స్ఖలితసర్వజ్ఞసార్వభౌమాతిశయత
నొలయు శ్రీగిరియు నా కున్కిపట్టని,
సజ హరి [1]యుష్మదా ద్యమరార్చితుండు
త్రిజగన్నుతుండు ముక్తిప్రదాయకుఁడు
సుమహాదపారభాసురదయాంభోధి
ప్రమథనాయకుఁడు శ్రీపర్వత[2]ప్రాణ-
వల్లభుఁడైన శ్రీ మల్లికార్జునుఁ[3]డ
తెల్లంబు నా ప్రాణవల్లభుఁ డేనిఁ,
బన్నగాంకుని వం కనైన్నన నిన్ను
గన్నులారఁగఁ జూడఁగాఁ గంటినేని,
వేఁడ నింతటిమీఁద వేఱొండు[4]వరముఁ
బోఁడిగా నున్న దే భువనలోచనుఁడ

౧. విబుధపా, ౨. షు, ౩, డు, ౪. విధము.

యేమియు నేనొల్ల నీతాళవృత్తి
మీమహీ నుదయింప నేమిగారణము?
ననఁజనఁ గొనసాఁగుశక్తి యీవృత్తి
మున కెట్టు లెసగెను మోచు[1] డేమిటికి?
యెప్పటిభువిఁ గ్రుంకు[4] డేమి [3]విధంబు?
సెప్ప మిం[5]తియ చాలు శివనేత్ర" యనుడు
"శ్రీగిరి దనమహాళి సృజియించెఁ బుణ్య
భాగుం[6]డ మర్త్యుల బ్రదికింపఁ దలఁచి
సూర్యవనంబును సూర్యనగంబు
సూర్యకుండంబును సూర్యేశ్వరంబుఁ
దా వెండియును సూర్యతాళము ననఁగఁ
గావించె నిహపరకాంక్షాపరులకు
సూర్యకుండం బాడి సూర్యేశుఁ గొలువ
సూర్యపదం బగు సూర్యాక్షుకరుణ
ద్వాదశాదిత్యులుఁ దమతమపదవు
లాదిని సూర్యేశు నర్చించి కనిరి,
దా నుదయింప నీ[7]తాడియుఁ బొడుచుఁ,
దా నస్తమింప నీతాడియుఁ గ్రుంకుఁ;

---

౧. శే, ౨. టిదియేమి, ౩. కారణము, ౪. ౧ఠ. ౫. ల, ౬. ంచనప్పుడు, ౭. తాడును.

బురహరుకృపఁ దాళభూరుహం బెక్కి-
యరుగుదెంచినవారి కభిమతం బిత్తుఁ,
దన[1]ర నీగిరిఁ జంద్ర తాళంబుఁ గలదు,
జను[2]లట్లు సను దేరఁ జంద్రుండు నిచ్చు
లీల నక్షత్ర తాళీసమూహములు
శైలంబు[3]నం దిట్లు సరియింపుచుండుఁ
గావున చోద్యముల్ గల[4]విట్టు లొండు
నీవు గామింపవేనియును దప్పేమి*?
మానితాంబుజ రాగమణు లివే కొనుము,
ప్రాని శ్రీగిరినాథుఁ బూజింపఁ బొమ్ము"
ననుచు నంతట సూర్యుఁ[5]డరుగ నీతరువు
సనుదెంచి యట్ల యీజగతిలో నడఁగె
నని చంద్రసూర్యతా[6]ళాది వృక్షముల
ఘనమహత్త్వముఁ జెప్పఁగా వింటి మఱియు
పెండియు నొకనాఁడు విపినాంతరమున
నుండంగఁ దనమ్రోల [7]నొండొండ భీతు

---

౧. దశ్రీ, ౨. లి, ౩. సంధిల్ల, ౪. విట్లునొండు; విట్ల యొండు, ౫. డరిగె, ౬. రా, ౭. నొక్కండు.

* ఈపాదము తరువాత "యేనిత్తునడుగు నీకేదియునైన" అని ఒకప్రతిలో అధికపాఠ మున్నది. దీనికి సం. అనువాదము లేదు.

గొని [1]యురంబున నంటుకొని యొక్క యర్భ-
కునిశవం బుండంగ గుబ్బన పడుచుఁ
జక్కన నేఁ జేరఁ జని "ఓభీతాత్మ!
యెక్కడనుండి నీ వేతెంచి పడితి?
వడఁగ గర్భంబులో[2]పలి పాపనీనుఁ
గుడుగక యురమున నునికి యెట్లను[3]డుఁ
"బురమున నుండి యేఁ [4]బుష్పంబులకును
గర మురునడిఁ బౌఅఁ గడుపు గంగ
జలతీరమునఁ జేతిసజ్జయుఁ [5]బెట్టి
యి[6]నొక్క కొంతద వ్వేఁగి కూర్చు[7]ండి
మావర[8]వాటిక మదిశంక లేక
నొవ్వెత్త్ర కూర్చుండు[9] డుచితమే యనుచు
దగ్గన లేచి [10]సద్దైస[11]లును జూచి
బగ్గించి పలు[12]కుశబ్దం బెట్లు దోఁచె
నిక్కడ నూరు లే దిల్లు లే దనుచు
నక్కడ నొక[13]డాతి [14]నిక్కగాఁ బెట్టి
చక్కన యొక్కింత సని కూరుచుం[15]డ

౧. ఘ్ర, ౨. పల, ౩. నిన, ౪. పువ్వకంబులకు, ౫. బేటి, ౬. నొక, ౭. ంప, ౮. దువాకి, ౯. పెను, ౧౦. నాల్, ౧౧. లను, ౧౨. క, ౧౩. డాయి, ౧౪. నింక, ౧౫. ంపి.

నక్కడ నిట్టల యట్లిక్క వెట్టి
యక్కడకక్కడ కరిగి కూర్చుండ
నక్కడకక్కడ కట్ల వారింప
నిక్కలు వెట్టుచు నిం దూరి వేఁగి
చక్కన మఱి బహిశ్చరణంబు[1] నేసి
శౌచాచమన బ[2]హిస్స్నాన క్రియాను
లాచరించి మహేశ్వరార్చన సలిపి
ఘనతరంబుగ దొప్ప కరము[3] నఁబట్టి
యనుపత్తు నేఁగి యన్యోన్యుక్క లున్న
కందువ[4]లందు “భిక్షాం దేహి”* యనఁగ
సుందరుల్ దమయొడల్ సూప[5]క వచ్చి
యందఱు [6]నతుం[7]దివ్యాన్నదు[8]లన్ని-
గందువలందు భిక్షములు వెట్టుదును
బరమున కారగింపఁగఁ బెట్టి కుడువ
సరసదివ్యాన్నభోజనమాహాత్మ్యమున
నప్పుడు గర్మక్షయంబు నా కగుడు
నప్పరవరము సయ్యన గానవచ్చె
నందు దద్దివ్యకన్యారత్న మొక్క-

౧. దీర్చి, ౨. హుస్నా, ౩. ల, ౪. యుం, ౫. యనిన, ౬. ఁగ, ౭. స. ౮. లిచ్చి.

సుందరి సర్వాంగసుందరి వచ్చి
తనగృహంబునకు నుదాత్తసంప్రీతి
నను గొనిపోయి యున్నతహర్మ్యమునను
నునిచి యభ్యంగక్రియోపేతుఁ జేసి
యనుపమదివ్యాంబరావలు లిచ్చి
బంధురషోడశాభరణసంధాన-
గంధమాల్యాదిశృంగారంబుఁ జేసి
ియలరు దివ్యాన్నపానాదులఁ దనిపి
ియలరు తాంబూలాదు లర్పించి యంత
వరియించి న న్ననవరతసంభోగ
సురతసుఖాంబుధిఁ జొక్కించుచుండ
ననుపమదివ్యవర్షానేకకోట్లు
సనఁగఁ దద్గర్భంబు సతి కైనఁ జూచి
చిక్కె నా కీ [3]సతి దక్కెఁ బొమ్మనుచు
నొక్కింత దలఁపన య్యుగ్మలి యెఱుఁగ
చెచ్చెర గర్భంబు వ్రచ్చి యర్భకుని
బుచ్చి నాపై నటు వొమ్మంచు వైవ
నెప్పుడో వచ్చితా దొప్పన పడితి
నిప్పాట" నని చెప్ప నిది వింటి మఱియు

---

౧. రాంసు, ౨. యమిత, ౩. గ.

నరిగితి [1]నట వినోదార్థమై దూర
మరుగ నరుగ నొక్క గిరికందరమున
నొక్కయ్యె బిలములోనుండి యేతేర
నెక్కడనుండి మీ రేఁగెద రనుడు
నిది పాపబిల మందు రీద్వారమునను
గదలక దినసప్తకం బుండ నొక్క-
యువిద [2]యబ్బిలములోనుండి యేతెంచి
సవినయంబు[3]గఁ దన చాఁకిటిపాప
నిటు వట్టు మన చేతి కిచ్చుచుఁ బోవఁ
గటకట నేడ్చుచుఁ గఱచుచు వ్రచ్చి-
కొనుచు గోళ్లల దుస్సికొనుచుఁ దోల్లొలిచి-
కొనుచుఁ గండలుఁ గొర్కికొనుచు సాధకుని
తనువుమాంసం బెల్ల దరిమిడి కూడఁ
దినఁగ నెమ్ములు దక్క ధృతిపెర్మి నతఁడు
గలఁగక పండ్లిలగఱవక చనక
[4]యఁలుగక యులువక హాయన కచ[5]టు
గదలక మెదలక కర మడ్డ మిడక
యదరక బెదరక [6]యఱఁగలిగొనక

౧. నటు, ౨. యు బిలములో, ౩. న, ౪. నల, ౫. టు,
౬. యక్కటా యనక.

వెక్కక నుసలక వీఁగక మనసు
కొక్కింతయును గొంకకున్నను మెచ్చి
జనని యప్పుడ వచ్చి తనకూఁతుఁ బుచ్చి-
కొని దివ్యదేహ మెక్కుడుకూర్మి నిచ్చి
యూహామ వెండియు నభిమతసిద్ధ
గావించు నని బింకల్కోక్తి నట్లు
తలరక తను వొగ్గి తనమనోరథముఁ
బొలుఁతిచేఁ బడసిరయోఁ బోయిద ననుచు
యోగవాగలు మెట్ట నుద్యుక్తుఁ డగుచు
వాగలు గిరులపైఁ బదిలమే యనుడు
వాగ లూరక రావు వడసితి యోగ -
వాగ లెట్లున్న సిపర్వతాగ్రమునఁ
గరమర్థి శ్రీపాదుకాసిద్ధనాథుఁ
బరగుశూలంబులు వాగలు వెట్టి
యోలమితో వేయును నెనిమిదమార్లు
వలగొని మ్రొక్కుచు వచ్చి కల్కోక్తిఁ
బథమిడిపోవుదోఁ బర్వతాకృతిని
బ్రథితమై యొక్కసర్పంబున్న దాని
వదనంబు బిలమని వడివడిఁ జొచ్చి

---

౧. కే, ౨ డు, ౩. కావు ౪. వ, ౫. సిద్ధి:

యది వాముకడుపులో నాటయొఱుంగి
సర్వజ్ఞభోజునిఁ జంపంగవచ్చు
గర్వనాగంబు నుక్కడంచినసూక్తి
విని "నన్యథా శరణం నాస్తి" యనఁగ
విని "రక్ష రక్ష మాహేశ్వర" యనఁగ
మహామంత్రరాజ సంస్మృతి ననుష్ఠింప
నహంకృతి ప్రక్కలై యఱచుచుఁ ద్రెళ్లె,
వెని యొక్కసర్పంబు వ్రేత్తిఁ దత్క్షణము
గను వెంచి తలఁగి పోఁ జనఁగఁ బచ్చవముఁ
జక్కఁగ్రచ్చి మారొరుప్రక్కలుఁ గూర్చి
ప్రక్కన సంధానకరణి ముట్టించి
యురగము గొనిపోయె నుమిసె సంధాన-
కరణియు నగ్గ వేఁ గని పుచ్చుకొనుచు
నగుచు మఱియొక్క సరపెజాకరము
బాఁప్రొక్క జంతులు ద్రావు నపేక్ష
బుట్టఁ నుదకముల్ ముట్టినచేయి
ముట్టినంతనె ప్రెగి ముందఱఁబడుడుఁ
జట్టనతునుకలు సంధానకరణి
ముట్టింపఁ గరిమెయొప్పె ముట్ట కేనట్టి

౧ ణ, ౨. పింప, ౩. వు, ౪. నె, ౫. ప్ప.

యుదకముల్ [౧]గుళిగలో నొకకొన్ని గొనుచు
గదలి [౨]కర్తరిపాణిగా [౩]నంత యెఱుఁగి
యరుగంగ నెదుర మదాంధగజ[౪]ములు
వరిగొని తనమీఁదఁ బఱతేరఁ గాంచి
కర్తరిపాణి యా కరులపైఁ జల్ల
మత్తేభములు దున్ని మగుడిపాఱంగ
నంటుఱా లంటిన నటు గొన్ని సిక్క
నంటుఱాలకుఁ [౫]జన కం దొక్కగజము
దనతుండమున శి[౬]లోదక మప్డు వెచ్చి
చననీని యంత్రాల సందు[౭]లఁ జల్లఁ
బాసి యేనుఁగు లేఁ[౮]గఁ బట్టిత్తి [౯]మెల్ల
నాశి[౬]లోదకము లేనంత ముంద[౧౦]ఱికి
నరుగంగ నరుగంగ నంటుఱా లంటఁ
దరమిడి తచ్ఛి[౬]లోదకములు నల్ల
విడుచుడు నంటుల వేనవేల్ [౧౧]దాఁటి
పుడమియు దిశలు నభోవీథిఁ గ[౧౨]ప్పి
యోజనోత్సేదంబు యోజనాయతము

---

౧. గలిగిలో; గళగళ; గరిగలో, ౨. కర్తరివాణి, ౩. సెం ౪. ంబు, ౫. బోకయుం, ౬. రో, ౭. ల, ౮. గ, ౯. గోళ్ల; గాళ్ల, ౧౦. టి, ౧౧. దాట; వాట, ౧౨. ప్ప.

యోజనవిస్తీర్ణ మొకవృక్ష మున్నఁ
గనుఁగొని [1]యిదియ మార్గం బని యెక్కఁ
దసీనకాఁడ నొకకోఁతితనువు వాటిల్ల
న[3]మ్మోయి విడువక నామ్రానికొమ్మ
కొమ్మ దప్పక యెఱుకుచుఁ బోవఁబోవ
నాఁకలి పుట్టుడు నం దొక్కఫలము
వీఁకతో నమలంగ వేగం[4]బ తనకుఁ
జిలుకశరీరంబు సిద్ధింప నంతఁ
జిలుక[5]నై యామ్రానఁ జిక్కక యరుగ
శ్రమము దోఁచుడుఁ బుష్పశా[6]ఖపైఁ బుష్ప
సమితియ శయ్యగా శయనించియుండఁ
దన కంతఁ దుమ్మెదతనువు సిద్ధింప
ఘనపుష్పపరిమళకాంక్షఁ జిక్కకయుఁ
గడఁకఁ దద్వృక్షశాఖాతతిఁ గడచి
యుడువీథిఁ జన నొక్క యుర్వీధరంబు
పడఁకువ నొక్కతాపసి యున్న వారి
యడుగులఁ బడుడు భృంగాకార[7]మొదలి
తనకు దివ్యాంగ మా తాపసి యొసగఁ

---

౧. య, ౨. కండః కండ, 3. మ్మేను, ౪. ంబె, ౫. హై, ౬. ఖపైః ఖవై, ౭. ముడిచి.

బెనుపారి ఖేచరీబల మిదే యిందు
ముండెడుమంటలమాడ్కి నెల్లెడల
నుండు మండుచు నవి యోడక త్రొక్కి
వనుపదు నవి యోగవాగ్నులై సికు
ననుచు నేన న్లోఁగి యవ్చోట రెండు-
మంటలు దత్కృపామహిమ మెట్టుడును
బట్టింప కవి యోగవాగ్లై తెసరెఁ
బడసితి నీయోగవాగ ౩లీ క్రియను
బడసి సహస్రాబ్దపరిమితం బయ్యెఁ
బర్వతాధీశుశుంభత్కృపఁ జేసి
సర్వసిద్ధులును సుసాధ్యంబు లయ్యెఁ
గడఁక నీయోగవాగలు మెట్టఁ దలఁపఁ
దడయక ఖేచరత్వంబు సంధిల్ల
నేలోకములకు నా కేఁగంగవలయు
నాలోకములకుఁ జయ్యన కొనిపోవ
భోగవతికి నేఁగి పుణ్యోదకములు
నాగలోకస్వర్ణనళినముల్ దెత్తు
భాగీరథికి నేఁగి భవ్యోదకములు
బాగొందు తత్తటప్రసవముల్ దెత్తు

---

౧. ర, ౨. తే, ౩. తే, ౪. గ, ౫. న.

పర్వత ప్రకరణము

మందాకినికి జేఁగి మహితోదకములు
గెందామరలుఁ దెత్తుఁ గ్రియ దులుకాడ
మానితభక్తి శ్రీమల్లికార్జును స-
దానందుఁ బూజింతు ననుచు నాయయ్యు
ననియె నెచ్చటి[1]కేనిఁ జనుడు సాధకుఁడు
విని యత్తపోధనుఁ గనుఁగొని నగుచు
శ్రీగిరిమీఁద విశేషంబు లెన్న
వాగీశ్వరుఁకైన వశ[2]మట్లు[3]గాదు
నెన్ని యగ్గిరిదరు లన్నిసోద్యమ్ము
లెన్ని యగ్గిరిగిరు లన్నిసోద్యములు
ననుఁ జూడ వినఁ జెప్ప సాధింపఁ బడయ
ననఁ గీర్తిసేయ శక్యమె ? యింత సాలుఁ
జాలుఁ, బోమెద, సివుఁ జాలుదే రమ్ము,
చాలనేఁ జిక్కుము, చనఁ ద్రోవనిమ్ము
జడుఁడనై యొజ్జశిష్యన్యాయమునకు
నోడఁబడ నింక సి యుక్తులు మాను
మెట్టుదుఁ బులినైనఁ దట్టుదు భీతి
ముట్టుదుఁ దుదిఁ జలపట్టుదుఁ గాని
తక్క నాగమనంబుఁ జిక్క నేమిటను

---

౧. కని, ౨. మెట్లు, ౩. గాక.

స్రుక్క నొంటికి, వెన్క ద్రొక్క, నెక్కెనఁ
జొత్తు బిలముఁ, ద్రోచి ఫుత్తు విఘ్నంబు,
లుత్తు నెంపైనను, [1]వత్తుజయించి,
పొదలు నీలాంఛనంబులు నిన్నుఁ జూచి
ముదలించినను బోక ము[2]న్నుంటిఁ గా[3]క
న న్నాఁగ శ్రీగిరినాథుఁడుఁ జాలఁ
డన్న శక్యమె నీకు? నిన్నియు నేల?
పొమ్ము, బిలము సూఱఁ గొమ్ము, జయించి
రమ్ము, [4]మేమును నీవశ మ్మని నమ్ము,
దీవించి పంపు, మింతియ తక్కఁగాని
పోవక నిలువఁ దపోధ[5]న పోవ
నానతి యీమల్లికార్జున దేవు
నాన నీ కింక నొం డాడిన ననుడు
మలకలఁ బడఁడ, నా మాయలఁ బడఁడ,
మలఁకువఁ బడఁడ, నా మాటలఁ బడఁడ,
తక్కులఁ బడఁడ, నా దబ్బలఁ బడఁడ,
చొక్కులఁ బడఁడ, నా చూపులఁ బడఁడ,
మఱుఁగులఁ బడఁడ, నా మతములఁ బడఁడ,

---

౧. న, ౨. న్ని, ౩. ని, ౪. మే మెల్ల నీసొమ్మని నన్ను సొమ్ము నీమమ్ము; మెల్లని గన్నరావించి యపుడు, ౫. నుప్రోవ.

పర్వతిప్రకరణము

వఱుతలఁ బడఁడ, నా వార్తలఁ బడఁడ,
జంకెలఁ బడఁడ, నా [౧]సటములఁ బడఁడ,
ఝంకెఁ జిక్కింప రా దిక్కడ ననుచుఁ
దపసి [౨]యున్నానికిన తా సద్వృశ్యముగఁ
దపసిని కుటిలంబుతపసిగా నెఱుఁగి
తెరు విడి నూరెఁ డుద్వృత్తి వట్రిల్ల
సాఁగంగ సరుగంగ నంతకు మున్న
సరకుసేయక [౩]మీఱి సాధకోత్తముఁడు
సనుదుగా కంచును నాభైరవుండు
బిలమువాఁకిటియందు పృథుతరార్గళము
పొలుపున నొక్క [౪]బెబ్బులిరూపుఁ దాల్చి
తగ్గుచుఁ బొందలుచు బుగ్గలించుచును
మ్రొగ్గుచు మూల్గుచు ముఱకటించుచును
ముక్కువిర్చుచు బొమల్ ముడివెట్టుకొనుచు
[౫]మ్రుక్కుచు, ముందఱ నిక్కుచు, నావు-
లించుచు, జిహ్వ సారించుచు, [౬]మ్రోల-
[౭]గించుచు, నోసలు స్రుక్కించుచు, [౮]నెదురు
దారుచు, [౯]మూరుచు, ధర ము[౧౦]నిగాళ్లు

౧. శర, ౨. ము, ౩. మా, ౪. పెంబులి, ౫. వ్రుక్కుచు, ౬. సేల, ౭. నించుచు, ౮. నెమరు; మ్రోల, ౮. కు, ౯. మీ, ౧౦. ను.

నూలొని చు, [illegible]గల-నోడియుచు, [illegible]
[illegible] ములు. మూలతిలు [illegible]ము, [illegible]
మడమము, [illegible]
నోపెలు గిచ్చుము, [illegible] గింపుచును.
[illegible]
[illegible]
[illegible] మును, [illegible]
[illegible]
సముద [illegible]
[illegible]
మూలయునల్లలు [illegible]
[illegible]
ధర [illegible]
[illegible]
మనిలు [illegible]
[illegible]

౧. క, ౨. వింశతి, ౩. [illegible] దము [illegible] ఒక ప్రతిలో, "[illegible]" అని ఒక అధికపాఠమున్నది. [illegible] సం. [illegible], ౮. [illegible] గించు, ౯. [illegible], ౧౦. [illegible]

పర్వలి ప్రకరణము

యాపులి సాధకుం [1]డత్తఱి డాసి
పులిరక్కసునిచావు నెంకు గానోపు
జ్వాలనాత్మునిచే నాఁడు సచ్చె వేవియును
నిట [2]గ్రామాంతరమున నెల్లెన్న వాఁడు ?
చిరంజీవి కాఁడు గాక యిట్లు డివచ్చె ?
గాండ్ల ఘుంట వాగి [3]యుండెనో కాక
దైవ మాహ్వానించుచు దానఁగాఁ
గాఁక సర్వపులి దాఁక కానోపుఁ
గాఁక పిశాచము గాక దండిమై నిలువఁ
గాంచె నా సుతుని వ్యాఘ్రముల శీఘ్రంబ
తామెఱఁగక మున్నె నన్ను యాకున్నఁ
జిక్కఁగా కిరక నా చేరి వెన్నెన్న
నిక్కమె వచ్చిన నేను పోయిత్తె,
నాకెఱుంగఁ గలికిఁంచు ధగ్గిరాసి యింతు
గాంచిరాశివానయినాను నిన్ను సేయుదును
గాక మానిసే నిర్మించి నది
భీకరాకారంబు నాకుఁ జూపెదిని ?
యీనుడు దగ్గఱాను దా పంపాలోపలను

1. పెంపట, 2. నొండెడెప, 3. యున్నాడాకార (ని). 4 కెట్లెన్న, 5. మండించు; మఱియించు, 6. సేవించు.

దనరా[1]రఁగాఁ బర్వతము వడ్డయట్లు
మండుచు నుల్కంబు మహిఁ బడ్డయట్లు
దండిమృత్యువు మహోద్ధతిఁ బడ్డయట్లు
ఘనఘనాగర్జనల్ గకుబంతములుగఁ
జనువెంచి యమ్మహాశని వడ్డయట్లు
సంగతిఁ బ్రళయాగ్ని శకలముల్ వడ్డ-
భంగి నప్పులి బిట్టు వడుపు సాధకుఁడు
బెదరక బెగడక బిమ్మిటిఁగొనక
యదరక [3]నలఁగక యట యిట నసక
యులుకక యోడక యుత్తలపడక
యలుగక యలయక యఱఁగలిఁగొనక
తలఁగక తరలక ధైర్యంబు సెడక
తొలఁగక [4]కలఁగక [5]తొట్రుపుగొనక
యొకచేతఁ బులిమీస లొడిసి ముస్వట్టి
యొకచేతఁ బులిదాడ లొడిక [6]చొనిపి
చరణముల్ సరణముల్ పురిగొనఁ బెనఁ[7]చి
ధర వెల్లకిల నూఁకి తాటించి యార్వఁ
బులియు నదృశ్యమైపోవ సాధకుఁడు

1. రు తప్పర్వ, 2. టి, 3. నలయక, 4. మె, 5. తొట్టరు, 6. చ, 7. సి.

పర్వత ప్రకరణము

గలఁ గని మేల్కన్నగతిఁ జోద్య మంది
యంత చెరువున దొంటి[1]యట్టుల [2]యరుగ
సంతికంబెను మున్న యాభైరవుండు
మూర్తి గైకొని తాన ముందఱ నెన్ని
వర్తనలను గెలువంగరా దనుచు
సంతెకంతకు [3]బిలం బన్నువసేసి
యంతరంగానను వహ్నినై మండుచుండఁ
దఱిఁదఱిఁ జొచ్చుసానకునకుఁ జొరఁగ
నిఱికటమై యున్న [4]నిల వంగివంగి
పోవంగఁబోవంగఁ బోవరాకున్న
దా వెండి కూర్చుండి ధరఁ బోవఁబోవ
నేలమిఁ గూర్చుండియు నేఁగరాకున్న
నిం [5]డొంగిడొంగి యొక్కింత సనంగఁ
బొరిఁ[6]బొరి డొంగియుఁ బోవరాకున్న
సరసర ధరఁ జక్క సాఁగిలి తాఱి
యంత గట్టదుర దావానలార్చు[7]లును
సంతరింపని ప్రళయానిలశిఖలుఁ
గలకంపు చిచ్చులకంటిమంట[8]లును

---

౧. యట్లన, ౨. న, ౩. బలం, ౪. ట, ౫. డోఁ (డో) దో (దో), ౬. దానుదోం, ౭. ల, ౮. ల.

యొఱపగు [illegible] వట్టినయట్లు
దనరుచుఁ దప్పులాం [illegible]
కనలుచు [illegible] చుఁ గల్లు గట్ట మను
బాంగులుగ భాగభా [illegible]
భా [illegible] చుఁ [illegible] లగియుచుఁ [illegible] -
చును నాలుక [illegible] యుచును [illegible]
చును [illegible] రెక్క [illegible] మను [illegible]
నె [illegible] వారాసు [illegible]
వడువు [illegible] యు [illegible] లు [illegible] రాన్న
[illegible] కిఁ [illegible]
వడిఁబడి దాఁ [illegible]
[illegible] మును [illegible]
[illegible], "మె [illegible]
వచ్చె, [illegible]
లిచ్చెద" నను [illegible] దేమి!
దేఁ [illegible]
పాఁ [illegible] ము నా [illegible] బర [illegible] మేనుఁ [illegible]
నడి [illegible] మహిమ [illegible]

---

౧. తో [illegible] నుండి, ౨. [illegible]; [illegible], ౩. లు, ౪. [illegible], ౫. కె, ౬. ము, ౭. [illegible], ౮. [illegible], ౯. [illegible], ప్రత్యక్షమైనిలువ, ౧౦. [illegible].

పర్వత ప్రకరణము

గను పక్కతెంపు భీకరము సిరూపు
నామైక్యమేనియుఁ జను, రక్త శవ సు-
రా మాంసములు కనారకము నాలయము,
నాలోక్యమేని బిశాచభేతాళ-
రాగ్భూతాదిసంకటము లోకంబు
నిజ గారణమున నియామ మేమిగుమువఁ
ఇదిపి నియామ మేమి యగంటి దృష్టముగఁ,
నిన్నాళ్లి యభిమతిదాత వంపెనిఁ
చెప్పినఁ జెఱుపనఁ గేటువుగాక
పలుములు సాంబు, నిదె సాఁగిపోనిమ్ము,
నలిరింపక్కు నక్కదక్కులము లిక్కు" మనుచు
పూర్వపుమాయాఁగ బహిక సాధకుఁడు
నాతక యింటిపెత్రముగా నియమగ
మ్లానవస్త్రకంబది యొక్క వేష
మృణ్మలుక్రియ మహాభోషణ వసర
తిరగస్తరంగ లుప్పొంగఁ బాతాళ-
గంగ ముదెవ్విచ్చె ననుమయో యనఁగ
పేరుమున కెమ్మెక్కు పృథులప్రవాహ-

---

౧. గస్టె(ట్ట), ౨. క, 3. చెప్పిన(లి), ౪. జెరిపినన్, ౫. పూనెను, ౬. నెక్క, ౭. బడుము; బహెము, ౮. యేగ.

జలము ముందటఁ గాంచి సాధకోత్తముఁడు
నుబ్బుచుఁ దత్ప్రవాహోద్రిస్థలమున
గుబ్బన పడి సాధకుఁడు మున్గి లేచు
నంతన దివ్యాంగ మడుగుతద్దేహ-
కాంతి దిగంతాళి [1]క్రాంతమై వెలుఁగఁ
దను దాన చూచి సాధకుఁడు హర్షించి
చనఁజన నెదుర భాస్వద్రత్నఖచిత-
మైన సువర్ణ దేవాలయోపాంత-
మానిత రమ్యహర్మ్యస్థలంబునను
గాంచనాంచితకాంతిఁ [2]గడు నొప్పు భేరిఁ
గాంచి తద్దివ్యలింగము[3] భజియించి
తవిలి యా భేరి సాధకుఁడు వాయింప
దివిజాంగనలు సముద్వృత్తి నేతెంచి
యతని నైరావతేంద్రారూఢుఁ జేసి
సతులు [4]దోఁకొనిపోయి స్వర్గలోకమున
నదె కల్పభూరుహం బదె కామధేను
వదె యూర్వశీప్రముఖాంగనానీక
మదె యమృతం బదె యజరామరత్వ

---

౧. క్రౌం. ౨. కరమొప్ప, ౩. గంబు భజించి, ౪. చేకొని.

మదె యణిమా [1]మహిమా ద్యష్టసిద్ధి
సదమల దేవేంద్ర సామ్రాజ్యలక్ష్మి
యనె యిందులోన నీ [2]కభిమతం బెద్ది
యది వరియింపు మీ" వనుచుఁ బ్రార్థింప
ముదము [3]మనంబున ముప్పిరిగొనఁగ
సాధకుం డభిమతైశ్వర్యభోగముల
బాధిత సౌఖ్యసంపదఁ దొప్పఁ దేలి
యవికల దివ్యవర్షానేకకోట్లు
వివిధ దేవేంద్రాదివిపులభోగములుఁ
జెంది యంతట [4]మీఁది శివలోకసుఖము
లందు నిట్టివి దా మనంత బిలంబు
లెందు శ్రీనగముపెం పేమని చెప్ప?
నిందుమహాళియ యొగ్గు నిట సూడు మింక
నురుతర శ్రీపర్వతోత్తరద్వార-
వరమహత్త్వంబుఁ దద్ద్వారవాస్తవ్యుఁ
డైన మహేశ్వరోద్యల్లింగమూర్తి
మానితం బగు [5]గుప్త మా[6]హేశ్వరంబుఁ
జరుఁకేశ్వరంబును సంధ్యాసమాధి

---

౧. దికమగునష్ట, ౨. కను, ౩. మదంబున, ౪. మీఁద; లోన.
౫. స, ౬. దే.

గరుడేశ్వరంబును గాళహస్తీశ్వ-
రంబు భస్మీశనాశంబు గణేశ్వ-
రంబు దేవహ్రదేశ్వరంబు విశ్వేశ్వ-
రంబును నింబహ్రదంబును సారంగ
ంబు గోకర్ణాదిభవ్యక్షేత్రములు
మొదలను శ్రీగిరిముఖ్యక్షేత్ర-
సంక్షేత్రములు పృథ్వి పరఁగిన
గ్రామము నిష్ఫలము శాకశక్తి-
సంలింగదర్శనవాదనార్చ్యము
లెట్టన్న శ్రీనాదకేశుండు
మల్లికార్జునదేవుని కా
సాగర త్రి ల్లి కన్న ద్రిక్షేత్రము
ప్రసన్నపార్వతీదివ్య...
మహా...వ్యాళ్లు నవ్యయ విరిగి...
...ప్పు యవ్వన రాజతీప్తి...
శిఖరి మందాకినీతీర్థసమూహ
దివిజవనస్థలి...
పవిత్రపాపారి దల్లింగమూర్తి

---

౧. రంబును కేవలప్రాదంబు, ౨. గత్తి భూజియించి మఱువము, ౩. లు, ౪. మదిమొ, ౫. మునకు.

దూర్పునఁ జూడు సంస్తుత్యమై గుప్త-
మాహేశ్వరం బొప్పు, మహితతల్లింగ-
మాహాత్మ్య మది యవాఙ్మనసాత్మకమ్ము,
సప్తం వేలేశ్వరం బటఁగఁ దూర్పునను
[1]పంచలింగములుఁ గుండములు నగంబులును
* ([2]విమల[3]రత్నచ్ఛాయ వెలుఁగులింగములు
మహి నొప్పుతీర్థముల్ మఱియును గలవు,)
+ గామితస్వర్గమోక్ష ప్ర[4]దోత్తములు
*[5]రామేశ్వరంబు[6]నుమామహేశ్వరము
గంగమేశ్వరమును జరమేశ్వరంబు
సాగమూర్ధస్థాన [7]చంచలేశ్వరము ది-
క్పాలేశ్వరా[8]సిద్ధము లింగేశ్వర గౌత-
మేశ్వరాదులుఁ జూడు మిం శిలాచయము
నేకస్వర్ణమును శ్వేతాద్రి నీల-
మేదినీధర మశ్వమేధశిలోచ్ఛ-

---

౧. నగంబులు లింగములు కుండములును, ౨. విమల, ౩. రత్నప్రభాయ, ౪. దత్త, ౫. మాహేశ్వరంబను రామేశ్వరంబు, ౬. వరాహేశ్వరంబు, ౭. జమరే; జబలే, ౮. సిద్ధి.

* ఈ రెండుపాదములకును సంస్కృతానువాదములేదు. + ఈ పాదమునకు సంస్కృతానువాదములో "అభీప్సితస్వర్గమోక్షదానదక్షాణిచ క్షేత్రా" అని యున్నది. దీనికి సరియైనపాఠము కనబడలేదు.

యంబును లింగశృంగంబుఁ గన్యాన-
గంబు సుమాగిరి గనకనగంబు
గుండశిఖరి రామకుండంబు భీమ-
కుండంబును బ్రయాగకుండంబు వేద-
కుండంబు నుం దివ్యకుండంబు సిద్ధ-
కుండంబును బిశాచకుండంబు గౌరి
కుండంబు మఱి రసకుండంబులును న-
ఖండితలీల వొంగ్కృటుఁ జూచి యొక
నొలయ గంగాప్రవాహోభయపార్శ్వస్థ-
ములును దొమ్మిదిసెపి పుణ్యతీర్థములు
దాని తూర్పున మహేంద్రద్వారంబు
నానొప్ప సకలజనస్తుత్యమగుచు
శతకోటి యను మహాస్థానంబుఁ జూచి
శతమఖు[3] దేశఁ గాణ్యజనితమై యొప్పఁ
దత్తీర్థరాజికి దక్షిణంబున ను-
దాత్త మహిమఁ బ్రఖ్యాతికెక్కు మొప్ప,
నాక్షేత్రమహిమ దా నద మొట్టి దనిన,—
సీత్కృతి సంస్తుత్యుఁజు లిపువ్వని గూర్చి
యతిముఖ్యుఁ బసుకర్త మహాదరింపంగ

---

౧. కృటి, ౨. జేసి, 3. దేశంబు జనితమై.

నెఱిఁగి కుమారగిరీంద్రంబుచుట్టు
దొడుగులఁ [1]బఱువఁ దోడ్తోన ప్రాణంబు
విడిచి యాబల్లి పులికడుపునఁ [2]బుట్టి
జాతిస్మరత్వంబు సంధిల్ల నప్పు
డేతెంచి వృత్తాంత మెఱిఁగించి తమ్ముఁ
బట్టవచ్చినఁ బాఱిపాఱి మున్ దాఁచి-
నట్టికత్తుల నూఁప యచ్చెరువుగను
నాసకలముఁ జూడ [3]నంతరాంత క్షేత్ర -
వాసులై రాజ్యసన్యాసంబుఁ జేసి
జగదభినుత జజ్జు జగదేవు లనఁగ
నెగడి యకల్పిత నిజపూర్వకర్మ -
లలిత కుమార శైల ప్రదక్షిణ వి -
పులఘన మహిమ శంభునిఁ గూడి రట్టి
పృథుల కుమార భూభృత్సార్వభౌము
ప్రథితమాహాత్మ్య మెట్లుఁగ వర్ణింప ?
ఫరఁ "బురారిధ్వజదర్శనం" బనఁగఁ
ద్వారితాగత ధ్వజదర్శనఫలము
సంకీర్తింప నవు దన్న నాకుమారాచ -
లాంకిత శ్రీ త్రిపురాంతకదర్శ -

---

౧. బరవ; బరువ, ౨. బుట్టె, ౩. నంతతక్షేత్ర; నందతి క్షేత్ర.

న స్పర్శనాభ్యర్చనంబులమహిమ
విస్పష్టముగఁ[1] జెప్ప విధికైనఁ దరము
యందుల భజనమహత్త్వంబునకును
గంటెలు నెలుకయు గుడి సాక్షిగాఁగ
గంధవతీనది[2]కి[3] కాళ[4]తీరవాస -
బంధురాభీష్టద ప్రఖ్యాతమహిమ
భువి నొప్పు శ్రీస్వయంభూలింగమూర్తి
యపియు మూలస్థాన మగు త్రిపురాంత -
కంబును [5]నాగేశ్వరంబు సోమేశ్వ-
రంబుఁ గేదారేశ్వరంబు ఖడ్గేశ్వ-
రంబుఁ బాపవినాశనంబు గోకేశ్వ-
రంబును గపిలేశ్వరం బుత్తరేశ్వ-
రము [6]నావిము[7]క్తేశ్వరము మల్లికార్జు-
నమును గన్యాసిద్ధనాథలింగంబు
ననఁగ ద్వాదశసముద్యన్మహాస్థాన-
ఘనలింగమహిమ యక్కజ మదె చూడు,
త త్రిపురాంతక స్థానంబునకు వి-
చిత్రమై యొప్పు దక్షిణమున మఱియు

---

౧. నట్ల విరచింప మరియు, ౨. కి, ౩. దూర్పుగాదరివాన, ౪. దరి. ౫. నాగే; కాశే, ౬. ను, ౭. క్తే.

సిద్ధవటాధ్వ ప్రసిద్ధపార్శ్వముల
సిద్ధగిరియు రససిద్ధేశ్వరంబు
గోశృంగమును రుద్రకోటియుఁ బశ్చి-
మాశాముఖంబును సమ్మృతేశ్వరముఁ బ్ర-
థమమల్లికార్జునోదాత్తలింగంబు
భ్రమరేశ్వరంబును బాపవినాశ-
నంబును సుచిభీశ్వరంబు ముక్తీశ్వ-
రంబును కేత్కేశ్వరంబు నింద్రేశ్వ-
రంబును బ్రహ్మేశ్వరంబుఁ ద్రిగాణేశ్వ-
రంబును ఘమేశ్వరంబును బటహా-
ణ్ణేశ్వరంబు వేకవెలయుఁ గుంభ-
కర్ణేశ్వరము గనకగిరియు జాను-
సర్వలింగము భూతిసర్వాత లింగ-
సర్వాగ్ని మిత్రాక్షపర్వతావలులు
ఘనతరంబగు కర్ణికారవనంబు
నను ఘుటి కాపిద్ధనాథలింగంబుఁ
గములేశ్వరంబు శ్రీ స్కాందసోమేశ్వ-
రమును సాంకేశ్వరమ్మును మత్స్య-
కుండ విభీషణకుండ కుమార-

---

1. కోశం ము, 2. గానేశ్వ.

కుండ రావణకుండ గుప్తకుండములు
భీమేశ్వరమును విభీషణేశ్వరము
రామేశ్వరమ్మును రావణేశ్వరము
సాలంకమత్స్యకేశ్వరమును సోమ
మౌలి నా[౧]యగ్యామ్యాదయోగీశ్వరము[౨]గ
సురుచిర సముద్ర జ్యోతిస్స్థానా[౩]గ-
[౪]శేఖరుని దచ్ఛిగ దక్షిణద్వార-
వరుని జ్యోతిస్స్వవట[౫]నాథు భక్త-
వరదుఁ బెన్నాన[౬]వరతటావాసు
శాశ్వతపుణ్యు దర్శనముక్తి నలుగు
విశ్వైకనుతు శైవవేద్యాభరంగు
దేవశిఖామణి దేవదేవేశు
భావించి చూడు మేర్పడ [౭]వటేశ్వరుని
నందిత వటమూలమందిరుఁ జూడు
మంద మూలస్థాన మైన సిద్ధేశ్వ-
రంబును [౮]వరుణేశ్వ[౯]రంబు యమేశ్వ-

---

౧. యా, ౨. ల, ౩. ంబు, ౪. ధరణి, ౫. సిద్ధనా, ౬. నుత, ౭. రమే. ౮. వరణే, ౯. రమునుదయేశ్వ.

రంబు నాయుదయేశ్వరంబు సిద్ధేశ్వ -
రం బిష్టసిద్ధేశ్వరంబు బ్రహ్మేశ్వ -
రం బిష్టకామేశ్వరంబును జూడు,
[1]చంద్రప్రభావుఁ [2]మాల్యగిరివాస్తవ్యు
నింద్రేశ్వరునిఁ జూడు మింద్రప్రపూజితుని
నందితసురనరవ్రాతు రామేశు
నంద చూడుము త్రిపురాంతకదేవుఁ
బరశురామేశ్వరు బాలకణ్ణేశు
వాసుని శంకరు మల్లికార్జునుఁ జూడు,
కుంతీప్రభునిఁ జూడు కుక్కుటేశ్వరుని
వెండి బ్రహ్మేశ్వరు విమలేశ్వరముల
నగము నరుండును సగము మృగంబు
నగు నృసింహుఁడు హిరణ్యాక్షు వధింపఁ
గా వెండి శ్రీనిలగళుఁ బ్రతిష్ఠించి
నా[3]వాహనము సేయు నది యాదిగాఁగఁ
బూని సంత[4]తమును బూజించునట్టి
నూనరసింహేశ్వరాదిసిద్ధేశ -
దానవేశాదులఁ దఱిఁదఱిఁ జూడు,
దానిపశ్చిమమునఁ దా నొప్పుఁ బ్రమథ-

---

౧. చంద్రానుభావు, ౨. యా, ౩. వ, ౪. స.

నందియు నాకాశనందియుఁ గృష్ణ -
నందియు నా బ్రహ్మానందియు సోమ -
నందియు శ్రీమహానందియు గరుడ -
నందియు భగవతీనందియు భీమ -
నందియునుఁ బినాక నందియు నాగ -
నందియు నా శివనందియు శ్వేత -
నందియు భైరవనందియు గ్రామ -
నందియు మఱి యేకనందియు గౌరి -
నందియు మఱి ముక్తినందియు నింద్ర -
నందియు నా భువనత్రయంబునను
సన్నుతాభీష్టార్థసౌఖ్యకారణము
లన్నందిమండలం బిటుపై దాని జూచు,
ముక్తి గొల్పగుదాని ³యుత్తరంబునను
దూర్వాసతీర్థ ముత్సుకత్వమైఁ జూచు,
తరమిడిదానియుత్తరమునఁ జూచు,
మరుదగు నింద్రేశ్వరాదితీర్థములు
వంచి⁴యంతట బలభద్రరామేశ్వ -
రంబు లాంగూలతీర్థంబును జూచు,
తెల్లంబు గూర్మప్రతిష్ఠితుఁ గూర్మ -

---

౧. భీష్టద, ౨. బం: దేచూడు, ౩. కు, ౪. యత్తరి.

మల్లికార్జును పశ్చిమంబునఁ జూడు,
మాశ్చర్యకర మఘహార మీనగంబు
పశ్చిమద్వార ప్రభావంబుఁ జూడు,
తుంగభద్రాంకి[1]తోత్తుంగ భద్రాత-
రంగిణీచారుతీరమున మోక్షప్ర-
దంబు [2]పేవప్రోణి తత్పశ్చిమమునఁ
బంబి శ్రీవారాహ బ్రహ్మేశ్వరములు
వేదనాదాప[3]తి వృత్తమధ్యప్ర-
[4]వాదితత్థానవిభ్రమపంక్తి[5]లోన
[6]న మరుతీర్థాదిఛాయామల్లికార్జు-
నము గణికాసిద్ధనాథమోక్షేశ్వ-
రము[9]ను భుజంగేశ్వరము నారదేశ్వ-
రమును బ్రహ్మేశ్వర [8]రాజరాజేశ్వ-
[7]రంబు నగ్నీశ్వర రమ్య భోగేశ్వ-
రంబును సోమేశ్వరంబును గలక-
లేశ్వరంబును నాఁగ నెన్నంగఁ జను న-
నశ్వరైకాదశనవ్యతీర్థంబు
లాది శ్రీరుద్రపాదాదితీర్థముల

---

౧. తితుంగ, ౨. భారత. ౩. తీ, ౪. పా, ౫. తో, ౬. లు, ౭. రంబును నగ్నీశ్వరమును భోగేశ్వ, ౮. విశ్వేశ్వ, ౯. ఖు; గ.

కాదిమూలస్థాన మైన బ్రహ్మేశ్వ-
రము బలభద్రేశ్వరముఁ గమలేశ్వ-
రమును బాహువినాశనమును యోగేశ్వ-
రమును సగస్త్యేశ్వరమును నాగేశ్వ-
రము సప్తకోటీశ్వరముఁ గుక్కుటేశ్వ-
రము నశ్వమేధేశ్వరము నకులేశ్వ-
రమును శ్రీరామేశ్వరము నత్రీశ్వ-
రంబును శివకేశ్వరంబు ధర్మేశ్వ
రంబును విమలేశ్వరంబు నింద్రేశ్వ-
రంబును గర్ణేశ్వరంబు వ్యాసేశ్వ-
రంబును వరుణేశ్వరంబు మంతు -
యేశ్వరంబును సుత్రేశ్వరము చన -
లేశ్వర మేలేశ్వ గేశ్వరసంజ్ఞ -
లింగావలులు సప్తలింగము లుభయ -
సంగమేశ్వరములు సకలేశ్వరంబుఁ
గనకేశ్వరంబు స్వర్గద్వారీముఁ
వసరుబ్రహ్మేశ సీతాత్రిపురాంత -
కాదులు నిజమల్లికార్జునంబును ని -
పాదితభస్మేశ పరశురామేశ్వ -
రంబులు హోమకుండంబు సిద్ధేశ్వ -

పర్వత ప్రకరణము

రంబు మలక్షయరసకుండయుగము
ఖ్యాపితలీల నొక్కట (జూడు, మిట్లు
సూఽంగవలె నని చూపితిఁ గాని
హాపురిలింగసహస్రాద్భుతములఁ
...ఁ జెప్పంగ శేషునకు నక్కజము
లెన్నిగోట్లెన్నిగో ట్లెన్ని లింగంబు
లెన్నను బ్రహ్యావాయంబు సద్ధించు
లెన్ని యుగంబుల నొందను విష్ణు
లెన్ని యుగంబుల నొందను బ్రహ్మ
లెన్ని యుగంబుల నొందను జిష్ణు
లెన్ని యుగంబుల నొందను మూను
లెన్ని యుగంబుల నొందను దివిజు
లన్ని యుగంబుల నొంద అంచలును
నిలఁ దమతమ పెల్ల ద్వారములను
గలయ నొక్కొక్క లింగంబును నిల్పి
...చితాభీష్టముల్ వడయంగ భువిని
బరగు లింగంబుల పాటిబండరువు
లది లింగపర్వతం బది లింగనగర
మది లింగమందిరం బది లింగవార్ధి

౧. గను. ౨. న.

యది లింగమంజరి యది లింగరాశి
యదిలింగసురభూజ మదిలింగసురభి
గూడ నిల్లొప్పు శ్రీకుమారస్వామియును
నీడిత ద్వారమహిమాస్థితిప్ర-
కరము దూర్పున జగత్ఖ్యాపితలీల
సరినొప్పఁ గూడలి సంగమేశ్వరము
దనరారు తుంగభద్రయుఁ గృష్ణవేణి-
యును[1] గూడఁ గూడలి యన నొప్పఁ జూచి
దానితూర్పున సముద్రస్నానమహిమఁ
దా నొప్పు దివ్యతీర్థంబు నివ్వటి
మంగళతరతీర్థమహిమానాస్తివ్య
సంగమేశ్వరుఁ జూచి జననాథహారిని
నిట దూర్పునను యజ్ఞేశ్వరుఁ జూచి,
పటుదక్షయజ్ఞప్రసంగజస్థలిని
సమరేశు[3]సప్తర్షితాప్రతిశ్రమును
సమితేశు శ్రీసిద్ధనాథునిఁ జూచి,
మురుతరతత్ప్రవాహోత్తరాశాధి-
హరణు నక్కడఁ జూచు మయ్యాగ[4]స్త్యేశు
నయ్యాగస్త్యేశున కమరేంద్ర పెస మ-

౧. జూడ, ౨. జాపతి, ౩. సత్పర్వ. ౪. స్తీ.

పర్వత ప్రకరణము

హాయ్యాసం ప్రీతి సోమేశ్వరుఁ జూడు,
ఇంపోయ నయ్యుమాశిరణీఖరంబు
వెలువారు నదె సోమశిలఁ జూడు” మనుచు
నంత నాసోమశిలాదిమహేశ్వ -
రాంకతీర్థావలు లట్ల చూపుచుఁ బ్ర -
శస్తమై యొప్పు త్రింశద్యోజనముల
విస్తీర్ణమై భువి వెలయు లోకముల
సకలతీర్థములును సకలలింగములు
నేకమాత్రలోఁ జూపెయును జూపిచూపి
“శ్రీపర్వతప్రదక్షిణమార్గగిరిని
చూపులలింగమూర్తులను తీర్థముల
శ్రీపర్వతంబునఁ జూచితిగదే కలయ
మీపంచశతియ్యాకర్ణిలి నట్ల చెప్ప,
కన్నారఁ జూడఁగఁ గంటి గావునను
జెన్నార గిరిప్రదక్షిణము సిద్ధించె
శ్రీపర్వతప్రదక్షిణాదికోట్లఫలము
శ్రీ[3]పార్వతీశుఁ డర్మిలి దయసేసె
నని చెప్ప మామల్లికార్జునపండి-
తున” కంచు[4]నప్పు డద్భుతము వహించ

౧. ౦. ప, ౨. కోటి, ౩. పర్వ, ౪. నపుడయ.

మానుగా సర్వజ్ఞమల్లికార్జునుఁడు
దా నదృశ్యం బయ్యెఁ దదనంతరంబ
చక్కన హర్షాశ్రుజలకణజాల
మక్కునఁ దొరుఁగ దోఁగియ్యె సర్వజ్ఞ
మల్లికార్జునుఁడె శ్రీమల్లికార్జునుఁడె
తెల్లంబుగా నుపదేశించె ననుచు
మల్లికార్జున మహామహిము శ్రీశైల-
వల్లభు వాయూరి సన్నుగ సేసి
మల్హారుదేవు సమ్యక్కృపాసాగ -
ముగ్గత్రిమహిమామహోర్ధత్రిఁ జేసి
కంటిమి మా శ్రీపర్వతమును గంటిమి
మంటి ధన్యుఁడ నైతి ముక్తి యెల్లఁ గాక
ఉద్ద్వారనికర సద్ద్వారచయ సు-
ఉద్ద్వారమధ్యము ద్ద్వారమార్గ-
మార్గత్త్వద్వారమధ్యాంతరాళ-
[3]దుర్గాటవీ[4]దుర్గంబు దుర్గదేశములు
నట గూడ శ్రీపర్వతాగ్రాధివాస-
నటులింగకోట్ల నేర్పడఁ జూడఁ గంటిఁ
గలయ నిక్కముగాఁ గంటి శ్రీనగము

౧. దు, ౨. మి, ౩. దుర్గాద, ౪. దుర్గంపు.

పర్వత ప్రకరణము

వంగొను శ్రీఫలావాప్తు[1]లుఁ గంటి
నింకఁ జరితార్థుండ నేనకా యనుచు
నలరుచు వెండియు సప్తాంగ మెఱఁగి
పలుమాఱు గంగన్న భావాబ్ధి నాస్యఁ
దంపోల తెలిపోవ తద్గిరి డిగ్గ
వెం[2]గినాగి కేలెంచి పొంగసంతసము
దలఁకొన్నై గొని దవ్వు కర్పించి [3]యుత్తని
నరకుజ్జముల కొరఁ జాఁగిలి మ్రొక్కి
సరినాంగెరంగు పై సంస్తుతి సేసి
వంగొని తెగ పోయివచ్చినవిధము
పలు[4]వంగారి పిన్నపి మాచరించి
యారి పరడెవ మల్లికార్జునారాధ్యుఁ
డింకఁ జరితార్థుండ నేఁ బో[5]యనుచుఁ
గొంకఁ జెఁగిదాఁ పర్వతస్వామి [6]సన్నుఁ
జెంబు[7] దొంగన నిర్మూర్తిశిష్యునికలిమి
నరసు ప్రసాదకటాక్షవీక్ష-
గాంచి తామ్రసాధ్య సాని నోలార్చి
శివలింగమయ మగు శ్రీగిరి [8]యెక్కు-

---

౧. ల. ౨. లూ, ౩. దివ్య, ౪. నల, ౫. యట్లు, ౬. మస్తు, ౭. వంపు, ౮. కె.

పవిసతి యగ్గిరియందుఁ బొందమియు
నవిసతి నెక్కిన నంఘ్రులు సోఁకు
నవయవంబులతోడ నంటఁ బోరాదు
నవయవరహితమై యుండఁగ రాదు
శివశివ యిదియెల్ల సిద్ధించె ననువు
ప్రాణంబు మనసుఁ బర్వినఁ నాసలోఁ బ్ర-
మాణేశ్వరాలి సన్నిధముఁ గూర్చి
మొనసియుండెడువిధం బెట్లకో యనుచు
మనమున నూహించి మఱి విచ్చియించి
తనువు సర్వ్యాపకంబున సమసె
మనసు సద్భావనామగ్నతఁ బూనె
ప్రాణంబునకు నుండఁ బట్టంబు గాదె
ప్రాణేశ శివపదాబ్జంబులు కాక ?
యూర్జితప్రమథాత్మ యొంటెమి మల్లి-
కార్జున పండితుఁ డనఁగ నిక్కోట
నుండుటకంటె నెన్నండకో ప్రమథ -
మండలిలో భవన్మహాజ్ఞఁ జేసి
యుండంగఁ గాంతునొకో యని కోరు
చుండురు నన్నట్లు లునుపఁగదయ్య!

---

౧. నొండేమి, ౨. ౦ప, ౩. ౬, ౪. నొ, ౫. చ.

పర్వత ప్రకరణము

దేవ యీసంసారతీవ్రదుఃఖా[1]బ్ధి
లో[2]వెలి ప్రమథాదిలోకం[3]బెఱుంగ
నావాఁడు వీఁడుసుండీ వేఱుగాఁడు
నా[4]వి[5]న్ననువున గణంబులనడుమఁ
బిన్ననాఁటనుగోలె బిలిబిలి[6]సురల
నెన్నఁడుఁ గలనైన నెఱుఁగుదునయ్యా
గణనాథ భవభక్తిఁ గాదె నాఁ డీశ-
రణు[7]సొచ్చునాడు పుత్రకళత్రసహిత
మెలిమి దాసీపుత్రి మిచ్చినయట్టి
యిలువ్రట్టుదాసినో బెఱుఁగవే దేవ!
చాల వైభవమహోజాలంబుతోడి
జాలి నేఁ బడఁజాలఁ జాల శ్రీశైల -
వల్లభ! నీయాజ్ఞ నచ్చినపనులు
నెల్లఁబెట్టితి భక్తి చేవ దలిర్ప
వాసనతో బసవనయు నిగర్భ -
వాసంబుఁ జొచ్చె దేవా పర్వతేంద్ర!

---

౧ గ్ని, ౨. నతిలార్చి, ౩. జెలర్ప, ౪. వె, ౫. నన్నున్నవే, ౬. నురల, ౭. సొచ్చితినిపుత్రి, ౮. మిత్ర, (దీనితరువాత, "సహితంబుగా నిల సమ్మతిపత్రి, వహి నిచ్చినట్లు నేవంచనలేక", అని ఒక ప్రతిలో అధికపాఠమున్నది.

యెవ్వరివాఁడనై యే నుండువాఁడ ?
నివ్వసుంధర భక్తి కెల్లను [1]ట్టి
గో మ్మిఁక నెవ్వఁడు గోర్కులు సలిపె
నెమ్మి జంగమకోటి కి వివి నమ్మి
నమ్మనివారిం నమ్మింప విస్ఫు -
టమ్ముగా విపి నిస్తేష్టిత్రియములుఁ
ఖూ బిజ్జలు చేఁపుమాపి [2]రూపించి
శివాపితార్కకుంఁ బోఁజోపు సవైది -
కము వీరభక్తిమార్గం బని జంగి -
మము లింగ మని ప్రసా[3]ద మిహా[4]సౌఖ్యాది -
మోక్షసాధక[5]మని ముల్లోకములకుఁ
ద్ర్యక్షుండ పతి య ని యఃలంగు నెఱుఁగ
ఁిన మమృతంబు గాపించి నెపించి
యనద్వశుల్ శివభక్తు లని[6]విసరించి
పరసమయంగుల భంగించి కీర్తి
వరియించి లోకపా వనము గావించి
భవదీయసమయంబుఁ [7]బాలించి ఘోర-

---

౧. సంశయము, ౨. కోపించిలయకాలరుద్ర స్వరూప, 3. దమహిమసౌఖ్య, ౪. సుఖాది, ౫. న, ౬. విరచించి; విచారించి. ౭. భావించి.

భవములు[1]వాటించి పంచినపనులు
భర్గ నిన్ మెప్పించి పంచిన ప్రమథ-
వర్గంబు కవిలియ వ్రాయించి మించి
సలోక లీనమై నిలిచి నీయాజ్ఞఁ
బాలిం[2]చి బండరు బసవ[3]లింగయ్య
నటు గాన నేను దదంఘ్రిపద్మములు
నిటలా కటంబున నెక్కొనఁ దాల్చి
యుండంగఁగోరెద నో పర్వతేశ!
ఖండేందుశేఖరా! నీ గర్భంబులోనఁ
జొర[4]సివె నన్ను నీ పురి యగుచున్న
సిరిగిరి నుండెద శివ శర ణనుచు,
శివ శివ శివ శివ శివ శివ యనుచు
శివ దేవ యనుచు నిన్ జేరఁగోరెదను
జొర నివె నన్ను నీ పురి యగుచున్న
సిరిగిరి నుండెద శివ శర ణనుచుఁ,
[5]దోలి తాఁకెడుపులివోలె నీభవము
[6]దూలంగ[7]మఱి పాఱఁ ద్రోలి వేగంబ
చొర నివె నన్ను నీ పురి యగుచున్న

౧. సాటి(లి)ంచి, ౨. ంచె, ౩. లింగంబు, ౪. నిమ్ము, ౫. ఓలి, ౬. తో, ౭. సు(దు)కు.

సిరిగిరి నుండెద శివ శర ణనుచు,
నఱిముఱి భవలతఁ బెఱికి వేఁటాడి
వెఱవక నను గానఁ బఱతేరు మనుచుఁ
జేర నీవె నన్ను నీ పురి యగుచున్న
సిరిగిరి నుండెద శివ శర ణనుచు,
మెడ సుట్టుకొని నన్ను విడువనిజన్మ
జడ మను పెనుబాము[1]కడమలు వాపి
చేర నీవె నన్ను నీ పురి యగుచున్న
సిరిగిరి నుండెద శివ శర ణనుచుఁ,
గని విని తిని మూఱుకొని[2]ముట్టి[3]చవులఁ
గను[4]కని ఖాఱెడుమనసు నిన్ జేర్చి
చేర నీవె నన్ను నీ పురి యగుచున్న
సిరిగిరి నుండెద శివ శర ణనుచుఁ,
[5]గడచుచుఁ[6]గుడుచుచుఁ గట్టుచు నిట్టు
లొడలికై యిడుమలఁ బడఁబోము ప్రొద్దు
జేర నీవె నన్ను నీ పురి యగుచున్న
సిరిగిరి నుండెద శివ శర ణనుచు,
నెఱిమంట వొడగని యుఱికెడుమిడుత

౧. కడిక (ప) లు సేసి; గం(ౘ)డిక సేసి, ౨. ముట్ట, ౩. చెవుల, ౪. కలి, ౫. గడగుచు; గడుపుచు, ౬. గుడుపుచు.

తెలుఁగున విషయాగ్నిఁ బలుచుపా టుడిగి*
చొర నీవె నన్ను నీ పురి యగుచున్న
సిరిగిరి నుండెద శివ శర ణనుచుఁ,
జిరి[1]మురిపనులకుఁ బొరిఁబొరె నరుగ
పెరవు గా దిది మేలితెరవు రమ్మనుచు
చొర నీవె నన్ను నీ పుర మగుచున్న
సిరిగిరి నుండెద శివ శర ణనుచు,
ఘనుచుఁ గన్నడగౌళ నంకించుపదము
లనురాగమునఁ బాడ నభవుఁ[2]డాలించి
పండితుద్వృజ్ఞనఃపరిపూర్ణుఁ[3]డై య-
ఖండితపర్వతాకారలింగంబు
నిర్భరకారుణ్యనికటకటాక్ష-
గర్భా[4]ర్భకుని నాత్మగర్భస్థుఁ జేసి
యంతలోనన పండితారాధ్యునాత్మ-
సంతతి[5]యును గులసతిసమేతముగ
లింగోదరమునంద లీన మై[6]రట్లు
సంగతం బగుశివాజ్ఞాపత్రి[7]సరణి
శివగణప్రార్థనఁ జిక్కి-నసకల

---

* చి, సి. ౧: మర; మెరి, ౨. దుమెచ్చి, ౩. దగుచ, ౪. ష్ట, ౫. మును, ౬. నట్లు; రట్లు, ౭. సరసి.

భువనపావనునియపూర్వత్తనూజు
దరితసంసారుఁ గేదారయ్యఁ [1]గుణ్యా-
భరితు లోకారా[2]ధ్యపట్టంబుఁ గట్టి
ప్రస్తుతిశంభుఁడా పండితారాధ్య-
[3]హస్తాగ్రజుండు దోసయ్యయు భక్త-
[4]వర్గంబు గొనియాడ వసుధఁ దద్గురుఁడ-
[5]నర్గళభక్తిరాజ్యము సేయుచుండె;
నంతఁ గేదారయ్య యాత్మసంతాన
సంతతియును శైవసంతానసంత-
తియు భువనారాధ్యతేజోవిభాతిఁ
గ్రియఁగొని యతులభాగీరథీతీర్థ-
భావన లోకముల్ వరమపావనము
గావింప మఱి యట్లు గాక దయ్య-
కేదారదేశికు గీతచరిత్రు
గాదిలిసుతచతుష్కముఁ జెప్పనొప్పు
మనుమపండితుఁడు భీమనపండితయ్య-
యును మహాదేవయ్యయునుఁ జెన్నవిభుఁడు

---

౧. ధుర్య, ౨. లోకుఁడా, ౩. హస్తయ్యయును శివసమూహము గొనియాడ, ౪. వసుధతద్గురుమనోవాంఛితమునను, ౫. రసికతనర్గళభక్తిరాజ్య, ౬. నన, ౭. వాహ, ౮. క, ౯. త్ర, ౧౦. బీ.

పర్వత ప్రకరణము

సనఁగ గురుచతుష్క మాత్రసంతాన
తనయపరంపరోత్తరపరంపరలుఁ
బరిచితగురుపరంపర దేజరి[1]ల్లు
ఁగ వృషభేం[2]ద్రపాదచతుష్క [3]సరణి
ప్రౌవపురుషార్థచతుష్కవిస్ఫురణ
సవిశేషభవ్యమోక్షచతుష్క హే[4]ల
* వాలారు శ్రీనగద్వారచతుష్క-
లెం[5] వార్ధిచతుష్క వేలాధరిత్రి
సముదితమహిమఁద శైవసంతాన-
విమలాంబునిధిమధ్య విభ్రమానర్ఘ్య-
నాయకరత్నంబు నాలోకగురుస
మాయత[6]స్ఫీతి నొప్పారివటువారి
సోమనాథయ్య విశ్రుతవీరభక్తి
భూమాభిరామవిస్ఫురణ వెలుంగ
వారిపుత్త్రులు భక్తివర్ధనపరులు
సూరీశ్వరుండు లోకారాధ్యపద వి-
హారుండు విశ్వనాథప్పయ్యఁగారు

---

౧. ల్ల, ౨. ంద్ర, 3. భరణ, ౪. ళి, ౫. ప్రథిత, ౬. కరులు.
* 'వివిధవేదాంత వివేకత దనరి' అని ఒకపాదములో ఉన్నది.

గారుణ్యనిధులు ౧పింగణమంచిగారు
ననఁగ గురుత్రితయాన్వయాననయ
తనయపరంపరలో నైరపరంపరలుఁ
బ్రభూతరగురుపరంపర దేజరి ౨ల్లెఁ
ద్రిభువనంబులఁ బర్వెఁ బ్రథగభాతి
వేదత్రయవిభాతి విస్రుతాగ్నిత్రి-
యోదతకలితమహోన్నతఖ్యాతిఁ
దా విట్లు గృతిసమాప్తం బయ్యె నంత
మానుగాఁ బాదపంచమప్రకరణము
నరయ నీకృతిసార మగుచతుర్థప్ర-
కరణమధ్యమున సంకలితమై వెలుఁగు
నవ్యగణసహస్రనామస్తవంబు
భవ్యముగఁ బఠించువారలేశమునను
నైహికాముష్మికాగ్గ్రఫలసంపన్న-
మాహితాభీష్టసౌఖ్యము లొందఁగా నవినఁ
ప్రమథపుద్రాది పురాతననూత-
న మహాగణాభివర్ణనము లోకముల
నారూఢమతి మల్లికార్జునపండి-
తారాధ్యచరిత మాద్యాంతంబు వినినఁ

౧. లింగన, ౨. ల్లుఁ; ల్లి.

పర్వతి ప్రకరణము

ఫలశ్రుతి

చదివిన వ్రాసిన సంగ్రహించిన స-
ముదితాభిమతఫలంబులు వొందు డగుదె ?
కావున నక్కృతి గారవించినను
వారికి జదివిన వ్రాసిన వినిన
నందొంద వారలు నభిమతార్థములు
గనుచుందు శివుండు మంగళమహాశ్రీలు *

---

౧. [illegible], ౨. [illegible].

ఇట్టివి ఫలశ్రుతి పద్యములు లున్నవి. ఇవి మూలములోనివై [illegible].

— శ్రీ[illegible] [illegible] ఫలు [illegible]
[illegible]
[illegible] పవిత్ర[illegible]
[illegible] బాల్కురికి సోమయాజికిన్ ప్రస్తుతింతున్.

౨. శ్రీ[illegible] నియమితుండ శ్రీచెన్నమల్లేశ్వరుండ
[illegible] బుధ
[illegible] పండితారాధ్యుల
గావింతు నన్నతి రయింబుగ [illegible] కామ్యార్థసంసిద్ధికిన్.

పండితారాధ్యచరిత్ర.

ఇది యథాభ్యాగమాహేశ్వరచరణ సరస సరసీరుహాగ్ర
భ్రమరాయమాణ జంగమలింగ ప్రసాదోపజీవి
సంగీత సుఖసుధాశరధినిమగ్న సుకవితాప్ర
వీణ పాల్కురికి సోమనాథసుకవి ప్రణీతంబగు
[illegible]
[illegible]
పండితారాధ్యచరిత్రంబునందు
నవమపదంబు [illegible]
[illegible]

శ్రీ

---

౧. మాణ, ౨. పాలు.

అనుబంధము-౧

పండితారాధ్య చరిత్రలో వచ్చు

సంజ్ఞావాచకపదముల పట్టిక.

పండితారాధ్య చరిత్ర

సంజ్ఞావాచకపదముల పట్టిక

(ఈ క్రిందివాటిలో కుండలీకరణము చేయబడిన అంకెలు సంపుటమునకును, తక్కినవి పుటలకును చెందునవి)

సంజ్ఞావాచకపదముల పట్టిక

బా

రాగములు: 108

అన్నశైలింగాళి, అర్ధపంచమము, ఆందోళి, ఉత్పలి, ఋషభి, కన్నడిక, కర్ణాట, కర్ణాటవరాళి, కర్ణారి, కాంభోజి, కాంభోది, కురంజి, కైతకి, కోలాహలి, కౌశికి, గంధకామోది, గాంధారి, గాంధారిగుర్తి, గుజ్జరి, గౌళ, గౌళి, గౌళిక, ఘంటారవము, చిత్రవేళాప్రి, చిత్రాంగి, ఛాయాహరి, టక్క, తరంగిణి, తుంబప్రియ, తురకతోడి, తోడి, త్రిశ్రేణి, దివిమేఘరంజి, దేశ్యావళి, దేవకృతి, దేవప్రియ, దేశాక్షి, దేశాళి, దేశి, దేసాళిగౌళ, ద్రవిళగుజ్జరి, ద్రావిళగౌళ, ధన్యాసి, ధైవతి, నందయంతి, నటనారాయణి, నర్తకి, నాగదివికురంజి, నాగవరాళి, నాట, నాగోత్తరి, పంచమ గాంధారి, పదపంజర, పూర్వనాట, పౌరాణి, బంగాళ, బహుళి, బృహతి, బ్రహ్మిణి, భిన్నతకాళింది, భిన్నపౌరాణి, భూపాళ, భైరవి, మధుకరి, మధుమాధవి, మధ్య, మధ్యమగాంధారి, మలహరి, మహారవరాళి, మాహురి, మాళవ, మాళవగౌళ, మాళవి, మేఘధ్వని, రంగవరాళి, రక్కటి, రక్తగాంధారి, రామక్రియ, రూప, లలిత, వసంత, విభిన్న, వేళావళి, వ్యాధిధారి, శ్యామలింది, శంకరాభరణ, ప్రవరాళి, నవసాహిని, ప్రతాప, శ్రీ, శ్రీకంఠి, శ్రీకౌశికవస్త, సాధారణపట్, సామ, సామగౌళ, సారంగభైరవి, సారంగనాట, సింధువరాళి, సోమరాగ, సౌరాష్ట్రి, సౌవీరి, సౌరాష్ట్రి, హంస, హా[illegible], హిందోళవసంత, హిందోళగౌళ, హిందోళ.

వీ

శీ

శు

శూ

సా

అనుబంధము-౨

పండితారాధ్య చరిత్రలో వచ్చే

అచ్చికపదముల పట్టిక.

పండితారాధ్య చరిత్ర

ఆచ్ఛికపదముల పట్టిక

(ఈ క్రిందనాటిలో రుంపలీకరణము చేయబడిన అంకెలు సంపుటమునకును, తక్కినవి పుటలకును చెందుతవి)

ఇ

ఊ

ఎ

ఐ

ఒ

60 శ్వాసములు = 1 ప్రాణము
6 ప్రాణములు = 1 గడియ
5 గడియలు = 1 లగ్నము
12 లగ్నములు = 1 దినము

త

బ

శ

స

శ్రీ పండితారాధ్యచరిత్ర

ద్వితీయసంపుటము—శుద్ధపత్రము

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౧౦	౬	పరియంగ	పఱియంగ
౧౪	౪	పచ్చినా	దచ్ఛినా
౧౬	౧	వయి	పయి
౨౫	౧౭	రమ్మనుచు	రంపెనుచు
౫౯	౫	పంగ్నాఁటి	వల్నాఁటి
౭౪	౯	యరవత్తు	యఱువత్తు
౮౭	౧౧	గన్నపె	గన్నద
౧౭౩	౯	మేవాడు	మేనూఁడు
౨౧౯	౧౩	కాపరి	కాఁపరి
౨౨౩	౬	కొరలు	కొఱఁగు
౨౩౭	౧౦	పీఁగుఁబర్వతు	పీఁగుపర్వతు
౨౭౦	౪	ముత్పులుకలు	ముత్పులకలు
౨౯౫	౧౧	పొగమచుఁ	పొగడుచు
౩ ౦	౫	నల్లప	నల్లన
౩౦౬	౯	బెపగు	బెపెఁగగు
౩౧౦	౧౪	సంమల జను	సందులఁ జను
౩౧౧	౨	సజ్జనగరులు	సజ్జనఁగరులు
,,	౯	గద్దనగరులు	గద్దనఁగరులు
౩౧౬	౭	సంకట	సంకిట

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు.
౩౧౩	౬	ఒందుకే గ్రి	[illegible]ందుగీ గ్రి
౩౨౩	౫	ప్రా[illegible]నలు	[illegible]నలు
౩౩౪	౧౧	మఠికి	మరిగ
౩౪౧	౧౧	కన్ను	కన్నుం
౩[illegible]	౧	[illegible]గా	[illegible]గా
,,	౫	[illegible]ద్దవగలు	గ్గావగలు
౩౪౬	౧	[illegible] మొసంగరాయము	[illegible]
౩౪౭	౬	తా మొసంగ	తా ముసోగ
౩[illegible]	౪	,,	,,
౩౫౧	౧౧	సాత్రములు	సాత్రములు
౩౬	౩	కాలువల్	[illegible]లువల్
,,	౫	[illegible]	[illegible]
౩౬౨	౪	నాడకీలు కొల్ల	నాకీలు గాల్ల
,,	౧౫	[illegible]లుము	[illegible]లుము
౩౬౪	౫	చెల్వ	[illegible]ల్వ
౩౭౨	౧	జమూతల	జమిలి
,,	౧౭	బాలుము	బాలుము
౩౭౩	౧	[illegible]	[illegible]
,,	౭	వాహ్య	వాత్య
౩౯౫	౪	తేకుగు	[illegible]
౪౦౨	౧	వారి	[illegible]
౪౧౮	౧౩	బసుపులు	బసపులు
౪౧౭	౩	[illegible]లుకుంభాగ్యల	[illegible]లుకుపుణ్యాల
౪౧౯	౧౪, ౧౬	నేటికి	నేటికి
౪౨౪	౫	పైవసి	పైబసి

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౪౨౪	౯	వేవాత్రి	వేఁబారి
౪౨౮	౨	దీపంబు	ధూపంబు
౪౩౮	౧౩	భోం	భోర
౪౩౯	౩	మోము	మోముఁ
,,	౯	గూఁకటిఁ	గూఁకటి
,,	౭	ముదుకటింపుచును	ముడుకటింపుచును
౪౪౮	౪	కృత్తి, చ్ఛి	కృత్తిశ్చి
౪౫౫	౧౮	గాపించు	గాలించు
౪౬౩	౫	ఇఱుపస	ఇరుదెస
౪౬౭	౭	దుడుముఁగిం	దుడుముకిం
౪౬౯	౧౨	యారుగు	నరుగు
౪౮౨	౫	డిల్లపడక	డిల్లవడక
౪౮౪	౭	గల్గ	కల్గ
౪౮౫	౧౮	సాలిమి	సాలమి
౪౮౯	౧౧	గూఁబోతు	గూఁబోఁతు
౫౦౭	౧౫	సంగానుమధ్యా	సంగాజముష్కక
౫౧౪	౪	నామ్రాని	గూమ్రాని
౫౧౬	౧౮	స్వా	స్వర్ణ
౫౧౯	౧	వఱితలన్	వలుతలన్
౫౨౫	౧౧	వక్కువక్కు	వక్కుతక్కుము
౫౩౧	౭	బఱువ	బరువ
౫౪౪	౧౯	చుంచురు	చుంచుగు
౫౫౧	౧	తనూజు	తనూజుఁ